


వ్యవస్థాపక సంపాదకులు హనుమంత రావుకు జోహార్లు

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

VEEKSHANAM, TELUGU MONTHLY

186

సంపుటి : 15 సంచిక : 1 హైదరాబాద్

జనవరి 2017 పేజీలు : 100 రు. 20

పదిహేనో జన్మదిన ప్రత్యేక సంచిక



EKASHILA PUBLIC SCHOOL

100% RESULTS JANGAON & ALER

SSC 2016 STATE TOPPERS WITH 10 GPA



K.Bhavana Reddy | Ateebha Minhaz | M.Bhargavi | K.Sreeja | K.Deepashika | G.Rishitha | S.Vijay Chandra | B.Sai Kumar



M.Shiva Darshan | K.Sai Krishna | Y.Likitha Reddy | K.Shivani | B.Mamatha | M.Bhavana | B.Sandhya Bai

SSC 2016 లో
అత్యుత్తమ ఫలితాలు
సాధించిన
మా విద్యార్థులకు,
ప్రోత్సహించిన
తల్లిదండ్రులకు,
తీర్చిదిద్దిన
అధ్యాపకులకు,
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు....

EKASHILA FOUNDATION SCHOOL

Hyd. Road, JANGAON
Cell: 9394731020,
9347561003, 9133037090

Advt.




GITANJALI PUBLIC SCHOOL

Vikas nagar, Jangaon-506167,Dist.Jangaon,Telangana
Contacts:9885598333,8885598333



Advt.



వి. హనుమంత రావు

(ఆగస్ట్ 30, 1925 - డిసెంబర్ 13, 2016)

అలుపెరగని అక్షరయోధుడు, ఆరున్నర దశాబ్దాల ప్రజాపక్ష పాత్రికేయుడు,
వీక్షణం రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక వ్యవస్థాపక సంపాదకుడు
వి. హనుమంత రావుకు జోహార్లు

వీక్షణం ఫిబ్రవరి 2017 సంచిక వి. హనుమంత రావు సంస్మరణలో ప్రత్యేక సంచికగా, [illegible] రచనలతో, ఆయన గురించి మిత్రుల స్మృతి రచనలతో వెలువడుతుంది. ఆయనతో తమ అన[illegible] జ్ఞాపకాలు పంచుకోవలసిందిగా ఆయన మిత్రులకు, సహచరులకు విజ్ఞప్తి. రచనలు వీక్షణం కార్యా[illegible] జనవరి 20లోపు అందాలి.

- సం[illegible]

అందరికీ కృతజ్ఞతలు

నూతన సంవత్సర శుభాకాంక్షలు.

వీక్షణం పద్నాలుగు సంవత్సరాలుగా, 185 సంచికలుగా ఒక్క సంచిక కూడా
ఆగిపోకుండా, నిరంతరాయంగా వెలువడడానికి
పాఠకులు, రచయితలు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు.... .
మీలో ప్రతి ఒక్కరూ అందించిన సహకారమే పునాది.

అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు.

పదిహేనో సంవత్సరంలో ప్రవేశిస్తున్న వీక్షణం
ఇక ముందు కూడా ఇటువంటి సహకారాన్నే మీ అందరి నుంచి ఆశిస్తున్నది.

- వీక్షణం ఎడిటోరియ[illegible]

పాఠకులకు, రచయితలకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు, న్యూస్ ఏజెంట్లకు

2017 నూతన సంవత్సర శుభాకాంక్షలు

186 ISSN 2231-6892

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

జనవరి 2017
సంపుటి : 15
సంచిక : 01

పది హేనో జన్మదిన ప్రత్యేక సంచిక వ్యాసాలు

'వీక్షణం' పేరిట రచనలు, ఎం.ఓ.లు, చెక్కులు,డి.డి లు పంపాల్సిన చిరునామా

వీక్షణం VEEKSHANAM
మైత్రి రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029. ఫాక్స్ ఫోన్ : 040-66843495
Email : veekshanam2003@gmail.com
www.veekshanam.wordpress.com

ప్రింటర్స్ : చరితా ఇంప్రెషన్స్
ఆజామాబాద్, హైదరాబాద్. ఫోన్ : 040 - 27678411

వీక్షణం చందా వివరాలు

	సంస్థలకు / లైబ్రరీలకు	వ్యక్తులకు
విడి ప్రతి	రు. 20	రు. 20
సంవత్సరం	రు. 240	రు. 200
మూడు సంవత్సరాలు	రు. 600	రు. 540
ఐదు సంవత్సరాలు	రు. 1000	రు. 900
పది సంవత్సరాలు	రు. 2000	రు. 1700

ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపేవారు మాత్రమే బ్యాంక్ స్లిప్‌లపై 'VEEKSHANAM' అని రాసి వీక్షణం అకౌంట్ నెంబర్ - **013911011002175** ఆంధ్రాబ్యాంక్, గగన్‌మహల్ బ్రాంచ్, హైదరాబాద్ పేరు మీద వేయాలి. ఇతర బ్యాంకులలో వేసేవారు ANDB 000/0139 నెంబర్ రాసి వేయవచ్చు.

యాభై రోజుల గడువు తీరిన అబద్ధాలు

నవంబర్ 8న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెద్దనోట్ల రద్దు నిర్ణయంతో పాటు ప్రకటించిన లక్ష్యాలు, వాగ్దానాలు అన్నీ అబద్ధాలని, అవి కేవలం అమాయకులను భ్రమల్లో ముంచడానికి ఎర చూపుతున్న విషగుళికలని వీక్షణం సంపాదకీయంతో సహా ఎందరో ప్రజాపక్ష మేధావుల రచనలు, వ్యాఖ్యలు ప్రతివాదనలు చేశాయి. సంఘ్ పరివార్ భక్తజనులతో నడుస్తున్న భారీ ఎదురుదాడుల యంత్రాంగం, ఆ వ్యాఖ్యలను ఖండించడానికి అష్టకష్టాలు పడింది. నవంబర్ 8 రాత్రి స్వయంగా ప్రధానమంత్రే పెద్ద విజయాల కోసం కొన్ని త్యాగాలు చేయాలన్నారని, కొన్ని కష్టాలు తప్పవని, ప్రధాని ఇచ్చిన యాభై రోజుల గడువు ముగియగానే దేశంలో పాలూ తేనే ప్రవహిస్తాయని సంఘ్ పరివార్ నాయకులు, వారి మేధావులు పుంఖానుపుంఖాలుగా ప్రవచించారు. ప్రతిరోజూ బ్యాంకుల ముందర, ఎటిఎంల ముందర ఫర్లాంగుల కొద్దీ క్యూలు కనబడుతుంటే, అనారోగ్య బాధితులు, వృద్ధులు ఆ క్యూలలోనే మరణిస్తూ ఉంటే, నిరుపేదలు, మధ్యతరగతి, చిన్నవ్యాపారులు చెప్పరాని ఇబ్బందులు పడుతూ ఉంటే ఈ నగ్నవాస్తవానికి కళ్లు మూసుకుని భవిష్యత్తు ఎండమావులను చూపించడంలో తలమునకలయ్యారు.

కాని ఎంత పెద్ద అబద్ధమైనా, ఎంత నమ్మకంగా చెప్పిన అబద్ధమైనా, దొంగ ఏడ్పులతో, భీకర గర్జనలతో, ఆకర్షణీయమైన కలల వ్యాపారంగా చెప్పిన అబద్ధమైనా ఏదో ఒకరోజు బైటపడక తప్పదు. నరేంద్ర మోడీ తనకు తానే విధించుకున్న యాభై రోజుల గడువు ముగిసి, నవంబర్ 8న ఆయన చెప్పిన మాటలన్నీ వట్టి అబద్ధాలని స్పష్టంగా తేటతెల్లమయింది. ప్రకటిత లక్ష్యాలలో ఏ ఒక్కటీ అంగుళం కూడ ముందుకు కదలలేదు. పదిహేను లక్షల కోట్ల రూపాయల పెద్ద నోట్ల రద్దుతో కనీసం మూడు లక్షల కోట్ల రూపాయల 'నల్లధనం' బైటపడుతుందని చేసిన ఊహాగానం అక్షరాలా అబద్ధమని స్పష్టంగా రుజువైపోయింది. ఏ వారానికి ఆ వారం తన దగ్గర డిపాజిట్ల గణాంకాలు ప్రకటించే ఆనవాయితీ ఉన్న రిజర్వ్ బ్యాంక్ ను రివర్స్ బ్యాంక్ చేసి, ఆ గణాంకాల ప్రకటన ఆపివేసినా, రద్దు చేసిన నోట్ల కన్న ఎక్కువో, సమానమో కాకపోయినా, దాదాపు యాభైవేల కోట్ల రూపాయలు మినహా మిగిలిన ధనమంతా బ్యాంకుల్లో చేరి తెల్లధనంగా మారిపోయింది. ఈ చర్య దొంగనోట్లను, 'తీవ్రవాదాన్ని' అడ్డుకుంటుందని ప్రకటించిన లక్ష్యం అబద్ధమని ఇంకా చలామణీలో ఉన్న, బైటపడుతున్న దొంగనోట్లు రుజువు చేస్తున్నాయి. నవంబర్ 8 తర్వాత విడుదలైన పెద్దనోట్లకు కూడ దొంగనోట్లు తయారై పట్టుబడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఆరు దశాబ్దాల ప్రజా ఆకాంక్షలను చిన్నచూపు చూస్తూ, ఆ ఆకాంక్షల పోరాటాలన్నీ పాకిస్తాన్ ప్రేరేపిత 'తీవ్రవాద' బృందాలు పంపిణీ చేసే దొంగనోట్ల కిరాయి ఆందోళనలు అనే అవమానకరమైన వ్యాఖ్య అబద్ధమని కశ్మీర్ లో ప్రతిరోజూ జరుగుతున్న ఘటనలు రుజువు చేస్తున్నాయి. పెద్దనోట్ల రద్దుతో అవినీతి ఆగిపోతుందని ప్రకటించిన లక్ష్యం ఈ యాభై రోజుల్లో ఒక్క క్షణం కూడ నెరవేరలేదని ప్రతి మనిషికీ అనుభవంలోకి వస్తూనే ఉంది. పైగా పెద్దనోట్ల రద్దు తర్వాత కమిషన్ తీసుకుని కొత్త నోట్లు సరఫరా చేసే పోస్టల్ అధికారుల, బ్యాంకు మేనేజర్ల కొత్త అవినీతి ద్వారం ఒకటి తెరుచుకున్నదని వార్తలు వస్తున్నాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే ఇవాళ ప్రధానమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి వట్టి అబద్ధాలకోరు అని గుజరాత్ అనేకసార్లు చూసిన వాస్తవాన్ని ఇవాళ పెద్దనోట్ల రద్దు మరొకసారి రుజువు చేసింది. సంఘ్ పరివార్ కూ, భారతదేశంలో పాలకవర్గాలకూ ప్రజలను మోసం చేయడం కొత్త కాదు. మళ్లీ మళ్లీ మోసగించడానికి కొత్త కొత్త ఎత్తుగడలు ప్రయోగించడం కూడ కొత్త కాదు. ఇవాళ ఆలోచించవలసిన సమస్య అది కాదు. ఆ పాలకవర్గాలలోనే అధికారంలో ఉన్న ముఠాతో పోరాడుతున్నట్టు నటిస్తూ నిత్యం కీచులాడుతున్నట్టు కనబడుతున్న, ప్రతిపక్షాల పేరు పెట్టుకున్న ఇతర పాలకవర్గ ముఠాలు ఈ మౌలిక సమస్య విషయంలో ఏమి చేస్తున్నాయనేది అసలు సమస్య. అధికారపక్షంతో తమకు పేచీ ఉందని ప్రతిరోజూ ఇల్లెక్కి అరుస్తుంటారు గదా, ప్రజల మౌలిక సమస్య, ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన కీలక సమస్య తలెత్తినప్పుడు, తమ శక్తులను సమీకరించి ఎంత విస్తృతమైన పోరాటం చేయవలసి ఉండింది? ... ఈ చర్య వెనుక అసలు ఉద్దేశాలను, ప్రకటిత లక్ష్యాల అబద్ధాలను ఎంతగా బహిర్గతం చేయవలసి ఉండింది? తమను తాము వామపక్షాలమని పిలుచుకునే పార్టీలతో సహా, పార్లమెంటరీ పార్టీలన్నీ తమ శక్తులలో పదో వంతు కాదు, వందో వంతు కూడ పెద్దనోట్ల రద్దుకు వ్యతిరేక పోరాటాన్ని నిర్వహించడానికి వినియోగించకపోవడం అర్థమేమిటి? కనీసం క్యూల దగ్గరికి, ఇబ్బందులు పడుతున్నవారి దగ్గరికి వెళ్లి మోడీ చర్యను బట్టబయలు చేయలేనంత నిర్లిప్తత ఎందుకు వచ్చింది? వ్యతిరేకతలు, కీచులాటలు పైపైనటనలే తప్ప ప్రజల మౌలిక సమస్యల విషయంలో పార్లమెంటరీ పార్టీలన్నిటి ప్రయోజనాలు ఒకటే అనే ఉదంతం మరెప్పటికన్న ఎక్కువగా రుజువు చేస్తున్నది.

అంతకన్న తీవ్రమైన సమస్య, ప్రజలు యాభైరోజులపాటు ఇన్ని అగచాట్లు పడడానికి, సర్దుకుపోవడానికి, అవసరాలు తగ్గించుకోవడానికి సిద్ధపడ్డారు గాని ఎక్కడా నిరసన ప్రకటించకపోవడం. వెనిజులాలో 100 బొలివార్ల పెద్దనోటు రద్దు చేస్తున్నానని డిసెంబర్ 11న ప్రకటించిన అధ్యక్షుడు నికొలస్ మదురో, వెంటనే దేశవ్యాప్తంగా చెలరేగిన ప్రజాందోళనలు, అల్లర్లు, దుకాణాల, బ్యాంకుల లూటీలకు తలవంచి దిగివచ్చి, ఆ నిర్ణయం అమలును మూడువారాలు వాయిదా వేశారు. అంతకన్న ఎంతో ఎక్కువ పోరాటచైతన్యం, ధిక్కార స్వభావం ఉన్నదని చెప్పుకునే భారత ప్రజానీకం మాత్రం ఈ చర్య వల్ల నూరు మంది చనిపోయినా, జీవితాలు అస్తవ్యస్తమై పోయినా, తమ డబ్బు తమకు ఇవ్వకపోయినా సహనం ప్రదర్శిస్తున్నారు. ప్రకటిత లక్ష్యాలు నిజమవుతాయని ఆశలో, ఏదో జరుగుతుందనే భ్రమలో, నల్లధనం పట్ల, అవినీతి పట్ల ఆగ్రహమో, కర్మ సిద్ధాంతమో, ప్రత్యామ్నాయ నాయకత్వం వహించే శక్తులు లేకపోవడమో, కారణం ఏదైనా అత్యంత దుర్మార్గమైన, ప్రజాకంటకమైన విషగుళికను, దానిని ఇచ్చిన ... ప్రజలు ఆమోదించారు. భారత సమాజంలో ప్రజా పక్షాల ఆలోచనా ఆచరణా శక్తుల కర్తవ్యం ఎంత బృహత్తరమైనదో, ఎంత ... ఈ పరిణామం మరొకసారి చూపుతున్నది.

ప్రైవేటు యూనివర్సిటీలు, ఇష్టారాజ్యపు భూఆక్రమణలు


తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకాలపు ఆశయాలనూ నినాదాలనూ వాగ్దానాలనూ తుంగలో తొక్కిందనడానికి, గత ఆరు దశాబ్దాల ఆంధ్రప్రదేశ్ పాలన కన్న రెండాకులు ఎక్కువ చదివినట్టు దుర్మార్గ పాలన సాగించడానికి కంకణం కట్టుకున్నదని ప్రతిరోజూ ఒక ఉదాహరణ బైటపడుతున్నది. ఆంధ్రప్రదేశ్ పాలన ప్రజాస్వామికంగా, ప్రజానుకూలంగా సాగలేదని, తెలంగాణ ప్రయోజనాలకు భిన్నంగా కొన్ని స్వార్థపర శక్తుల, స్వప్రయోజన బృందాల ఇష్టారాజ్యపు పాలన సాగిందని ఉద్యమక్రమంలో పైనుంచి కింది దాకా అననివాళ్లు లేరు. ఆ స్వప్రయోజన బృందాలలో భూమి-రియల్ ఎస్టేట్ లాబీ, విద్యావ్యాపార లాబీ, కాంట్రాక్టర్ల లాబీ, పోలీసు అధికారవర్గపు లాబీల పాత్ర గురించి ఆ కాలపు సాహిత్యంలో కోకొల్లలుగా అనుభవాలు, వివరాలు, విమర్శలు, విశ్లేషణలు కనబడతాయి. వాటి పట్ల వ్యతిరేకత ఆ లాబీలు కోస్తాంధ్ర, రాయలసీమలకు చెందినవారివి గనుక మాత్రమే కాదు, వాటి ఇష్టారాజ్యం సాగడం ప్రజాస్వామిక, ప్రజాప్రాతినిధ్య పాలన కాజాలదని తెలంగాణ సమాజం భావించి పోరాడింది. తెలంగాణకు చెందిన స్వప్రయోజక, స్వార్థపరశక్తులు అటువంటి లాబీలే ఏర్పరచి పాలన సాగిస్తే అది కూడ ప్రజాస్వామిక, ప్రజాప్రాతినిధ్య పాలన కాజాలదు. తెలంగాణ ప్రజలు కోరుకున్నది అది కాదు. ఈ రెండున్నరేళ్ల పాలనలో కొత్తగా తెలంగాణకు చెందిన చిన్న లాబీలు ఏర్పడడం ఒక అంశమైతే, పాత కోస్తాంధ్ర, రాయలసీమ లాబీల పట్టు చెక్కు చెదరకపోవడం, వారితో తెలంగాణ లాబీలు చెట్టాపట్టాలు వేసుకుని పాలన సాగిస్తుండడం మరొక అంశం. ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటు ప్రయత్నాలు, నిజమైన అవసరం చూపుతూనే ఆ అవసరం కన్న ఎక్కువగా, దుర్మార్గంగా, అమానవీయంగా పెద్ద ఎత్తున భూసేకరణ, భూఆక్రమణ జరపడానికి ప్రయత్నాలు, నీటిపారుదల గురించి ప్రజల్లో ఉన్న నిజమైన తపనను, ఆకాంక్షలను సాకుగా పెట్టుకుని కాంట్రాక్టర్ల లాబీ లాభాల కోసం ప్రాజెక్టు వ్యయాలను ఇబ్బడి ముబ్బడిగా పెంచి చూపడం, పోలీసు అధికారులకు కట్లు తెంచిన, ప్రశ్నలేని అధికారాలు, నిధులు ఇవ్వడం, అందరికీ తెలిసిన నేరాలను కూడ కప్పి పెట్టడం, విద్యారంగంలో, ముఖ్యంగా ప్రాథమిక విద్యలో జరగవలసిన సంస్కరణలు ఎన్నో ఉండగా, అనేక జిల్లాలలో అక్షరాస్యతా శాతం సిగ్గుతో తలదించుకోవలసిన స్థితిలో ఉండగా, విశ్వవిద్యాలయాలు నిధుల కొరతతో, నిర్లక్ష్యంతో కునారిల్లి పోతుండగా కొనేవారికే చదువు కట్టబెట్టే ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, నీటిపారుదల పథకాల పేరిట రైతుల నుంచి భూమి గుంజుకుని, పరిశ్రమ, వ్యాపారం అని దంబాలు పలికే దేశదేశాల రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, బహుళజాతి సంస్థలకు అప్పగించడానికి కుట్రపూరిత చట్టాలు, ప్రతిపక్షాలనూ, ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ నోరు మూయించడానికి ఒకవైపు భావోద్వేగం రెచ్చగొట్టడం, మరొకవైపు ఆంక్షలనూ, పోలీసు జాగిలాలనూ నియోగించడం ? ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ పాలన ఆంధ్రప్రదేశ్ పాలనను పునరావృతం చేస్తున్నది. చరిత్రలో పునరావృతికి అవకాశం ఉంది గాని మొదటిసారి విషాదంగా అంతమైనది, రెండోసారి హాస్యస్పదంగా అంతమవుతుందని చరిత్ర నేర్పిన పాఠం. వీ

ఆదివాసుల నెత్తురు కలిసిన పోలవరం జలాలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇందిరాసాగర్ (పోలవరం) బహుళార్థసాధక ప్రాజెక్టు కీలక నిర్మాణాలను ప్రారంభిస్తూ, 2018 నాటికి నీళ్లు ఇవ్వడం మొదలుపెడతామనీ, 2019 నాటికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందనీ ప్రకటించారు. ఒక లక్షా ఎనభై వేల మంది నిర్వాసితులవుతారనీ, వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామనీ కూడ వాగ్దానం చేశారు. దశాబ్దాలుగా నిలిచిపోయిన ప్రాజెక్టు సరిగ్గా వచ్చే ఎన్నికల నాటికి ఎలా పూర్తి అవుతుందని, ఆయన తగ్గించి చెపుతున్న తప్పుడు లెక్క ప్రకారమైనా నిర్వాసితులకు నష్టపరిహారం అందుతుందా అని, వారికి అర్థవంతమైన జీవన పునరావాసం దొరుకుతుందా అని ప్రశ్నించనక్కర లేదు. అవి తదనంతర ప్రశ్నలు. వాటికన్న ముందు అడగవలసిన ప్రశ్నలు అసలు పోలవరం ప్రాజెక్టు ఎందుకోసం నిర్మిస్తున్నారు అని. అది నిర్మిస్తున్న చోటును బట్టి ఉభయ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు మాత్రమే దాని కాలువల కిందికి వస్తాయి. వాటిలో పశ్చిమ గోదావరి జిల్లాలో అతి కొద్ది ప్రాంతానికి తప్ప ఆ నీళ్లు మరే జిల్లాకూ అవసరం లేదు. అన్ని జిల్లాలలోను స్థానిక నదులు, ఎక్కువ ముంపు లేకుండా ఆనకట్టలు నిర్మించగల అవకాశాలు, గతంలో నిర్మించి నిర్లక్ష్యానికి గురై, ఆయకట్టు తగ్గిపోయి, పునర్నిర్మాణానికి, ఆధునికీకరణకు ఎదురుచూస్తున్న ప్రాజెక్టులు ఎన్నో ఉన్నాయి. అవన్నీ వదిలిపెట్టి, పోలవరం ప్రాజెక్టును ముందుకు తీసుకుపోవడానికి కారణం ఉత్తరాంధ్ర జిల్లాల రైతాంగ అవసరాలు కాదు. భ్రమ పెడుతున్నట్టు రాయలసీమ జల అవసరాలు కూడ కాదు. పోలవరం నుంచి విజయవాడ కృష్ణా బారేజి దగ్గరికి 90 టిఎంసిల నీళ్లు తీసుకువస్తామని, ఆ 90 టిఎంసిలు ఎగువన శ్రీశైలం నుంచి రాయలసీమకు తరలిస్తామని చెపుతున్న మాట అక్షరాలా బూటకం. ఆ నీరు కృష్ణా గుంటూరు జిల్లాల ధనిక రైతాంగానికి మూడో పంటకు, అదనపు లాభాలకు తప్ప రాయలసీమ కరవు పీడిత నెర్రెబారిన భూములకోసం కాదు. అన్నిటికన్న ముఖ్యంగా పోలవరం చెన్నై - విశాఖపట్నం కోస్తా కారిడార్ లో రానున్న బహుళ జాతి సంస్థల పారిశ్రామిక అవసరాలకు నీరు అందించడానికి. అటు మోడీ అయినా ఇటు చంద్రబాబు నాయుడు అయినా బహుళ జాతి సంస్థలకు జీ హుజూర్ జోహుకుం అంటూ తలకెత్తుకున్న అభివృద్ధి నమూనాలో అవిభాజ్య భాగమే పోలవరం. హిందూ బ్రాహ్మణీయ ధర్మానికైనా, సామ్రాజ్యవాదానికైనా తాము చేసే అభివృద్ధి యజ్ఞాలకు బలిపశువులు కావాలి. ఒక లక్షా ఎనభై వేల మంది అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తప్పుడు లెక్క చెపుతున్న ఆ బలిపశువులు, ముప్పై ఏళ్ల కింది లెక్క ప్రకారమే రెండు లక్షల డెబ్బైవేల మంది. ఇప్పుడు ఆ సంఖ్య కనీసం నాలుగు లక్షలు అయి ఉంటుంది. అందులో సగం మందికి నష్టపరిహారం ఇస్తామని వాగ్దానం చేసి, ఆ వాగ్దానంలో సగం కూడ అమలు చేయక, వారిని బిచ్చగాళ్లుగా, దేశాలు పట్టిపోయే అభాగ్యులుగా మార్చడమే పోలవరం వాస్తవ ఫలితం. రేపు బహుళ జాతి సంస్థలైనా, ఆయకట్టు రైతులైనా వాడబోయే ప్రతి నీటి చుక్కకూ ఆదివాసుల నెత్తురు అంటి ఉంటుంది. మరిగిన ఆ నెత్తురు ఎప్పుడో ఒకప్పుడు ప్రశ్నిస్తుంది. వీ

ఇజ్రాయెల్ దుర్మార్గాన్ని అమెరికా అడ్డుకుంటుందా?

పదవి నుంచి దిగిపోవడానికి నెల రోజుల ముందు అమెరికా అధ్యక్షుడు బారక్ ఒబామా ఒక విచిత్రమైన, ప్రజాకర్షక ఎత్తుగడ మొదలుపెట్టాడు. అధికారంలో ఉన్న ఎనిమిది సంవత్సరాలలో తన కళ్ల ముందు పాలస్తీనియన్ల మీద ఇజ్రాయెల్ జరుపుతున్న దుర్మార్గాలను అడ్డుకోవడానికి ఎన్నడూ ప్రయత్నించని ఒబామా, హఠాత్తుగా ఇక ఎలాగూ దిగిపోతానని, తాను ప్రారంభించిన చర్య కొనసాగదని స్పష్టంగా తెలిసినా, ఆ చర్య ప్రారంభించినవాడిగా పేరు తెచ్చుకోవడానికి చౌకబారు ప్రయత్నాలు చేస్తున్నాడు. పాలస్తీనా భూభాగాలలో ఇజ్రాయెల్ ఏర్పాటు చేస్తున్న స్థావరాలను తొలగించాలని తీర్మానం ఐక్య రాజ్య సమితి భద్రతా సమితిలో చర్చకు వచ్చినప్పుడు, ఆ తీర్మానంపై వోటింగ్ లో పాల్గొనకుండా, ఆ తీర్మానం గెలిచేలా చూడాలని అమెరికా నిర్ణయించింది. గత నలభై సంవత్సరాలుగా ఇలా ఇజ్రాయెల్ ను అభిశంసించే తీర్మానం వచ్చినప్పుడల్లా, అది రిపబ్లికన్ పార్టీ ప్రభుత్వమైనా, డెమొక్రటిక్ పార్టీ ప్రభుత్వమైనా, తీర్మానాన్ని వీటో చేసి, గెలవకుండా చూడడం అమెరికా అనుసరిస్తున్న పద్ధతి. అసలు పాలస్తీనా భూభాగాన్ని తుంచి దేశదేశాల యూదులకు స్వదేశంగా, అరబ్ రాజ్యాల పక్కలో బల్లెంలా 1947 లో ఇజ్రాయెల్ ఏర్పాటు చేయడమే సామ్రాజ్యవాద కుటిల నీతి కాగా, ఆ ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనా మీద దాడి చేసి వెస్ట్ బ్యాంక్, ఈస్ట్ యెరుషలేంలను దురాక్రమించి స్థావరాలు ఏర్పరచుకుంది. తనది కాని, పాలస్తీనీయులదైన ఈ భూభాగాన్ని కబళిస్తూ, విస్తరిస్తూ ప్రస్తుతం ఆరు లక్షల మంది యూదులకు అక్కడ నివాసాలు ఏర్పాటు చేసింది. ఈ దురాక్రమణను, నివాసస్థలాల ఏర్పాటును నిరసిస్తూ పాలస్తీనా ప్రపంచాభిప్రాయాన్ని కూడగట్టడానికి ఎన్నో ప్రయత్నం చేస్తున్నది. ఆ ప్రయత్నాల ఫలితంగానే గతంలో ఐక్యరాజ్య సమితి ముందర ఎన్నోసార్లు చర్చలు, తీర్మానాలు ప్రవేశపెట్టడం జరిగింది గాని ఇజ్రాయెల్ కు మద్దతుగా అమెరికా కాలు అడ్డం [illegible] ఆ ప్రయత్నాలన్నీ వీగిపోయాయి. చివరికి, ప్రజాస్వామికవా[illegible] ఒబామా పాలన మొదలయిన ఈ ఎనిమిది సంవత్సరాలలోనే ఇజ్రాయెల్ ప్రభుత్వం ఈ ఆక్రమిత ప్రాంతాలలో ఒక లక్ష మందికి నివాసాలు ఏర్పాటు చేసింది. చివరికి, ఈ ఆక్రమణలు అంతర్జాతీయ న్యాయచట్టాలకు విరుద్ధమైనవనీ, ఈ ఆవాసాలను తక్షణమే సంపూర్ణంగా తొలగించాలనీ ప్రస్తుత తీర్మానం ప్రకటిస్తున్నది. ఈ తీర్మానాన్ని అమలు చేసే యంత్రాంగమేదీ లేదు. అమలు చేయకపోతే ఏ దేశమూ ఇజ్రాయెల్ మీద ఆంక్షలు విధించబోవడం లేదు. అయినా 1967 యుద్ధం తర్వాత జరిగిన ఐదు దశాబ్దాల పాలస్తీనా విషాద చరిత్రలో ఈ [illegible] ఆమోదం పొందడమే ఒక నైతిక విజయం. అనుకున్నట్టుగానే, [illegible] అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ తీర్మానం మీద [illegible] వీటో ప్రకటించాలని అన్నాడు. జనవరి 20న అధికారంలోకి [illegible] ట్రంప్ ఈ తీర్మానాన్ని వెనక్కి తిప్పలేకపోవచ్చు గాని, ఇజ్రాయెల్ [illegible] పదునెక్కిస్తాడనడంలో, పాలస్తీనా సాధించిన నైతిక వి[illegible] చేస్తాడనడంలో సందేహం లేదు. ప్రపంచ రాజకీయాల [illegible] ఎలా పైచేయి అవుతున్నదో, న్యాయం ఎలా దెబ్బ తిం[illegible] తెలుసుకోవడానికి తాజా ఉదాహరణ ఈ తీర్మానం.



వీక్షణం చేస్తున్న కృషి పదికాలాల పాటు కొనసాగాలనే ఆకాంక్షతో మూలనిధికి 2016 డిసెంబర్ నెలలో వచ్చిన విరాళాలు - ఆశాలత, హైదరాబాద్ - రు. 2.000; డి. సుబ్రహ్మణ్యం, గుర్గాం, హర్యానా- రు. 3,000; రాజేశ్ శర్మ, శేరిలింగంపల్లి - రు. 5,000; బి.ఎ. రెడ్డి, హైదరాబాద్ - రు. 1,000; శ్రేయోభిలాషి, విజయనగరం - రు. 5000; మిత్రులకు కృతజ్ఞతలు - సం.

వీక్షణం డిసెంబర్ సంచికలో 'పెద్దనోట్ల రద్దు'పై వచ్చిన వ్యాసాలు పాఠకులకు తెలియని విషయాలు ఎన్నో తెలుసుకునేటట్లు చేశాయి. నల్లధనాన్ని వెలికితీయడం, నకిలీ నోట్లను అరికట్టడం, అవినీతిని నిర్మూలించడం ఈ లక్ష్యాల కోసమే పెద్దనోట్లను రద్దు చేశామని ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించారు. ఈ మూడు లక్ష్యాలు ఎంత వరకు నెరవేరుతాయో, ప్రజలకు ఎంత వరకు ఉపయోగపడతాయో గాని ప్రస్తుతం మాత్రం ప్రజలు కష్టాలతో కాలం గడుపుతున్నారు. స్వదేశంలో ఉన్న నల్లధనం కంటే, విదేశాలలో ఉన్న నల్లధనం వాటా చాలా ఎక్కువ. విదేశాలలో ఉన్న నల్లధనాన్ని తీసుకవచ్చి దేశంలోని ప్రతి ఒక్కరి ఖాతాలో పదిహేను లక్షలు జమ చేస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన నరేంద్రమోడీ ఇప్పుడు పెద్ద నోట్ల రద్దును ముందుకు తెచ్చారు. అవినీతిని, నల్లధనాన్ని ఎక్కడ అడ్డుకోవాలో, ఎలా అడ్డుకోవాలో మూలాలు ఎక్కడ ఉన్నాయో ప్రభుత్వానికి అంతా తెలుసు. పెద్దనోట్ల రద్దుతో అవినీతి రూపం మారుతుంది తప్ప రూపుమాపలేరు. అసలు అవినీతికి మూలమైన పెట్టుబడిదారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లు, వాణిజ్య ఒప్పందాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులు వీరే నల్లధనంను పెంచి పోషించేది. ఈ విషయం ప్రభుత్వానికి తెలుసు. రాజకీయ అవినీతే అన్ని రకాల అవినీతికి మూలం. పాలకులు ప్రజల పట్ల వారి చిత్తశుద్ధిని చాటుకోలంటే ప్రజల నుండి ప్రత్యక్షంగా, పరోక్షంగా దోచుకొని, దాచుకొన్న డబ్బును తిరిగి ప్రజల పరం అయ్యే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

- బి. మధుసూదన్ రెడ్డి,
సిద్దిపేట

డిసెంబర్ సంచికలో నోట్ల రద్దుపై 6 పేజీల వ్యాసం సంపాదకులు రాశారు. నిజానికి ఈ నోట్ల రద్దుపై ప్రజలు ఎన్ని పాట్లు పడుతున్నారో, పాలకులు ఏ ఉద్దేశంతో దీన్ని ప్రవేశపెట్టారో, ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఆదేశాలతో చేపట్టారో సంపాదకులు విస్పష్టంగా, సరళంగా, బహుముఖ కోణాల్లో పాఠకులకు అందించారు. పాఠకుల సందేహాలకి - సంపాదకుల సమాధానాలు శీర్షిక నిర్వహించడం జనం చైతన్యాన్ని పెంపొందిస్తుంది. ప్రగతిని కాంక్షించే పత్రికకి ఉండాల్సిన ప్రథమ లక్షణాలని నా భావం.

- బి.ఎ. నారాయణరావు,
విశాఖపట్నం

వీక్షణం పత్రిక పేజీల నిండా కాలంతో పాటు కదిలించి వెన్నుతట్టే వాస్తవాల వ్యాసాలు అక్షరాలై అంకురిస్తున్నాయి. వీక్షణం ఓ ప్రజా సమస్యల ప్రవాహాల హోరు. ఓ విజ్ఞానపు వేకువ పొలికేక. ప్రతీ కంటికి, ఇంటికీ వీక్షణం అవసరం. వీక్షణం వింటినారి. ఇలాంటి పత్రికను కాపాడుకోవాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో చాలా ఉంది. అందుకు పాఠకులుగా మనం మన మన సంబంధాలలో పత్రికను పరిచయం చేయాలి అప్పుడే పత్రిక లక్ష్యం నెరవేరుతుందని నా అభిప్రాయం.

- చీకట్ల వెంకటేశ్వరరావు,
రాజమండ్రి

వీక్షణం ప్రత్యేక సంచిక తెస్తున్న సందర్భంగా పత్రిక గురించి నాకు కలిగిన కొన్ని ఆలోచనలు మీ ముందు ఉంచుతున్నాను. వీక్షణం పత్రికలో మహిళలు, దళితులు, మైనారిటీ, విద్యార్థులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వ్యాసాలు చాలా అరుదుగా వస్తున్నాయి. ఈనాడు ఈ రంగాలు సామ్రాజ్యవాద ప్రభావం వల్ల తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఆయా రంగాల వారు ఎదుర్కొంటున్న దుర్భరమైన, భద్రతలేని జీవితాల్లోని వాస్తవాలను సమాజం ముందు వీక్షణం లాంటి పత్రికలే ఉంచగలుగుతాయి. కాబట్టి, నేను ఈ విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఆయా రంగాలకు సంబంధించిన గణాంకాల వివరాలు కనీసం ఒక్కో సంచికలో వేయగలరని మనవి. అలాగే వివిధ రంగాల్లో పనిచేస్తున్న స్వానుభవాలను తీసుకొని పత్రికలో ప్రచురిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గతంలో ఇటువంటి ప్రయత్నం వీక్షణం చేసి ఉన్నది. ఆ ప్రయత్నాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి. పత్రికలో క్షేత్రస్థాయి పరిశోధనాత్మక వ్యాసాలు చాలా అరుదుగా ఉంటున్నాయి. ఇప్పుడున్న సామాజిక పరిస్థితుల్లో ముఖ్యంగా ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన తరువాత గ్రామాలలోని పరిస్థితులపై క్షేత్రస్థాయి అధ్యయనాలు వెలువరిస్తే పాఠకులకు నేటి సమాజ స్థితి అవగతమవుతుంది. అట్లాగే వీక్షణంలో ప్రతి సంచికలో విషయాలు వేరైనా రాసేవాళ్లే మళ్లీమళ్లీ రాస్తున్నారు. కొద్దిమంది వ్యాసాల్లో విషయాలు ముందుది వెనక్కు, వెనకది ముందుకు ఉంటున్నాయి. వరుస క్రమంలో చెబితే చదివే వారికి అర్థం కావడం సులభతరం అవుతుంది. నేను సాధారణ పాఠకునిగా ఎన్నైనా చెప్పవచ్చుకాని, ఇన్ని ఇబ్బందుల మధ్య పత్రికను క్రమం తప్పకుండా పద్నాలుగు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని పదిహేనో సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నందుకు వీక్షణం బృందానికి కృతజ్ఞతలు.

- వై. మంజుల
కరీంనగర్

వీక్షణం డిసెంబర్ సంచికలో పెద్దనోట్ల రద్దుపై అచ్చయిన ప్రతి వ్యాసం ఒక్కో అంశాన్ని, ఒక్కో కోణంలో వివరించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలపై ఎటువంటి ప్రభావాన్ని వేసిందో, అది భవిష్యత్ కాలంలో ప్రజా జీవితంపై, ఆర్థిక రంగంపై ఎటువంటి ప్రభావాన్ని వేయనుందో లోతుగా వివరించారు. నల్లధనం, అవినీతి వెలికితీత వంటి అంశాలపై, సామాన్య ప్రజల ఇతిబాధలపై ఈ వ్యాసాల్లో విమర్శనాత్మకంగా చర్చించారు. గత నెలన్నరగా నెలకొన్ని పరిస్థితులపై లోతుగా అధ్యయనం చేసి రచనలు అందించగలరని ఆశిస్తున్నాం.

- బి. నాగరాజు
నల్గొండ

అసహజ మరణాల సూచి జిల్లాల కరస్పాండెంట్లు

తెలంగాణ : ఆదిలాబాద్ - సి.ఎచ్. శ్రీమన్నారాయణ మూర్తి; ఖమ్మం - సి.ఎచ్. గిరిజ; మెదక్ - ఎం. రాజేందర్‌రెడ్డి; మహబూబ్‌నగర్ - మహమ్మద్ ఇక్బాల్;

ఆంధ్రప్రదేశ్ : అనంతపూర్ - కె. నాగేశ్వరాచారి; చిత్తూరు - పలమనేరు బాలాజి; కడప - కొండ్రాయుడు; కర్నూలు - జి.వి. సుధాకర్ రెడ్డి; తూర్పు గోదావరి - కె.ఎస్. ప్రకాష్‌రావు; శ్రీకాకుళం - ఆర్. శ్రీలత; విశాఖపట్నం - పి.వి. రమణ

(ఈ సంచికలోని హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్, నల్గొండ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, విజయనగరం, ప. గోదావరి జిల్లాల అసహజ మరణాల వివరాలు అందిస్తున్నవారు ఎస్. వెంకటేశ్)

నెహ్రూ నుంచి మోడీ వరకు అవినీతి

దేశంలో మొదటి ప్రధాని నుంచి పదిహేనో ప్రధాని వరకూ అరవై ఏళ్లుగా అవినీతి మీద పోరాడుతున్నామని అంటున్నా, వాస్తవ స్థితి ఏమిటో చెపుతున్నారు వి. హనుమంతరావు

ఇందుగలడందు లేడని
అవినీతినెందెందు చూచినా
అందందేగలదు

కొత్త ఇంటికి ఆస్తి పన్ను మదుపు చేసేటప్పుడు చేతిలో బరువు పెడితే, ఆ తర్వాత ఇంటి యజమానికి పన్ను బరువు తగ్గుతుంది. నా పేరున ఉన్న ఇంటి స్థలాన్ని అమ్మి, దానిని కొనుగోలుదారుని పేర రిజిస్ట్రేషన్ చేయించడానికి నెలరోజులు తిరిగినా జరగని పనిని కొనుగోలుదారుడు 'నీకు చేతకాదులే, నేను చేయించుకొస్తానని' రెండు రోజుల్లో చేయించుకొచ్చాడంటే ఎలా చేయించుకొచ్చాడో మీరూహించ గలరు. 50వ దశకంలో నాజర్ బుర్రకథలో 'చేతికి చెవికి కనెక్షన్ ఉంటుందోయ్' అని చప్పట్లు కొట్టించుకునేవాడు. ఇందిరాగాంధీ పాలనలో అవినీతి గురించి ప్రస్తావిస్తే 'ఏ దేశంలో లేదు' అన్నదట. పరిపాలనా వ్యవస్థలో కింద నుంచి పై దాకా ప్రజలకు ఏం కావాల్సి వచ్చినా చేయి తడిపితే గాని పని జరగదు. ఓ వ్యవసాయ కూలీ ఏదో సర్టిఫికెట్ కోసం తాసిల్దార్ దగ్గరకు వెళితే గేట్‌లో ప్యూన్ పది రూపాయలివ్వమంటే, ఆ కూలీ ఇవ్వనంటే తాసిల్దారుకు 50 రూపాయలిస్తావ్ కదా, నాకు పదివ్వమంటే డబ్బుల్లేవంటావా అని అన్నాడంటే, టేబుల్ కింద నుంచి (ఇప్పుడు పై నుంచే అనుకోండి) ఇచ్చిపుచ్చుకుంటేనే ఫైలు కదులుంది. నా వయస్సున్న వాళ్లను (నాకు 86) కదిలించి చూడండి, బ్రిటిష్ పాలనలో బావుండేది అనేవాళ్లు చాలా మంది అంటుంటారు. అలాగని బ్రిటిష్ పాలనలో అవినీతి లేదని కాదు. అయితే అధికారం చెలాయించాలంటే బ్రిటిష్ అధికారులు కడిగిన ముత్యంలాంటి వారని, కింది స్థాయి ఉద్యోగులు 'మామూళ్లు' పేరుతో ఎంగిలిపడేవారని అంటారు. ఏమైనా ఈనాడున్నంత విశృంఖలత ఆనాడు ఎరగమని చెబుతారు.

1956లో రాష్ట్రం ఏర్పడిన కొత్తలో పరిపాలనా యంత్రాంగంలో కింది స్థాయి ఉద్యోగుల్లో ముస్లింలు అధిక సంఖ్యలో ఉండేవారు. సెక్రటేరియెట్‌లో వారితో పని ఉంటే చాయ్, పాన్‌తో పని జరిగిపోయేది. కర్నూలు నుంచి రాజధాని హైదరాబాద్ వచ్చినవారు ఎవరైనా ఇల్లు కట్టుకోవాలంటే, మున్సిపల్ కార్యాలయంలో అప్లికేషన్ ఇస్తే, వచ్చి చూస్తాం అనేవారు కాని త్వరగా వచ్చేవారు కాదు. పదే పదే ఆ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చేది. కాని అప్లికేషన్‌తో పాటు రు. 15 ఇస్తే వారం రోజుల్లో అనుమతి పత్రం ఇంటికొచ్చేది. కర్నూలులో రాజధాని ఉన్నప్పుడు పైరవీలు కింది స్థాయిలోనే గాని పై స్థాయిలో అంటే మంత్రుల స్థాయిలో అవినీతి గురించిన కథలు వినరాలేదు. ప్రకాశం, నీలం సంజీవరెడ్డి, లచ్చన్న నాగిరెడ్డి – ఎవరిని పల్లెత్తు మాట అనడానికి వీలులేని పరిస్థితి. స్వతంత్ర పోరాటంలో అలాంటి [illegible] నగధీరులు. కాని ఇప్పుడో? మోచేతి కంకణాల అద్దమెందుకు?

1950 దశకం పూర్వార్ధ కాలంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులొచ్చాయి. కాంగ్రెస్ అధికారంలో ఉంది. స్థానిక కాంగ్రెస్ నాయకుల వీరి చుట్టూ మూగారు. ఈ ప్రాజెక్టు ప్రధానోద్దేశం గ్రామీణోద్ధారణ. మీ ఊరికి రోడ్డు వేయిస్తాం, నుయ్యి తొవ్విస్తాం అంటూ [illegible] జిల్లా కేంద్రానికి వెళ్లాలి, ఖర్చవుతుంది అంటూ గ్రామస్తుల నుంచి చిన్న మొత్తాల్లో వసూళ్లు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టుల వెనుక అసలు కథ వేరే ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత అమెరికా వద్ద వేయి, లక్షల జీపులుండి పోయాయి. [illegible] మామూలు కార్లతో పోలిస్తే జీపులు ఎటువంటి రహదారులపైనైనా ప్రయాణించగలుగుతాయి. పైన ఉదహరించిన ప్రాజెక్టులను అమలు చేయాలంటే గ్రామాలకు వెళ్లాలి. అప్పట్లో కార్లు కూడా తక్కువ. [illegible] జీపులను వదిలించుకోవడానికి కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌[illegible] పాలకుల తలయాల్లో ప్రవేశ పెట్టింది. ఈ స్వలాభాని గ్రామీణాభివృద్ధి అనే ముసుగు తొడిగింది. అప్పట్లో కొంత మేరకు అభివృద్ధి జరగలేదని కాదు. కాని అదే సమయంలో అవినీతికి అంకురార్పణ జరిగింది. గ్రామ స్థాయిలో ప్రారంభమైతే జిల్లా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అదే రూట్‌లో అడుగు పెట్టారు. శాసన సభల్లో సభ్యత్వం [illegible]. కాంగ్రెస్ నాయకులు మాకు కూడా అధికార పదవులు కావాలని డిమాండ్ చేయడం ప్రారంభించారు. ఇది దేశ వ్యాప్తంగా జరిగి ఇంత మందికి అధికార పదవులు ఎక్కడి నుంచి తేవాలి? బల్వంతరా[illegible] అధ్యక్షతన ఒక కమిటీ వేయగా, ఆ కమిటీ సిఫార్సు [illegible] పంచాయతీల వ్యవస్థ. వేల స్థానాలు లభించాయి. మాకూ అధికా[illegible] కావాలి అనే డిమాండ్‌కు పరిష్కారం లభించింది కాని, [illegible] పునాదులు పడ్డాయి. పెద్ద నాయకులకు జిల్లా పరిషత్తుల్లో అధికా[illegible] లభిస్తే బ్లాక్, గ్రామ పంచాయతీ స్థానాల్లో కింది స్థాయి కార్యకర్తలకు సీట్లు లభించాయి. అభివృద్ధి కార్యక్రమాల అమలుకు [illegible] కాంట్రాక్టర్ల వ్యవస్థ ఏర్పడింది. ఇటు కాంగ్రెస్ నాయకులకు కాంట్రాక్టర్లకు ఇచ్చిపుచ్చుకోవడాలు ప్రారంభమైంది. [illegible] నాయకులే బినామీ కాంట్రాక్టర్లయ్యారు. పులి మనిషి [illegible] రుచిమరిగింది. పంచాయితీరాజ్ కమిటీల్లో శాసన సభ్యులకు, పార్ల[illegible] సభ్యులకు స్థానం కల్పించడంతో పంచాయితీరాజ్ సంస్థలకు సంబంధాలేర్పడ్డాయి. అవినీతికి రాజబాట ఏర్పడింది. అం[illegible]

కార్యక్రమంలో భాగంగా నీటి పారుదల ప్రాజెక్టులు చేపట్టడంతో ఆ స్థాయి కాంట్రాక్టర్లకు, మంత్రులకు మధ్య లక్షల్లో ఆదాన ప్రధానాలు ప్రారంభమయ్యాయి. కేంద్రం ప్రవేశపెట్టిన కేంద్ర ప్రతిపాదిత పథకాల కారణంతో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారుల మధ్య మ్యాయ్యాలు చోటు చేసుకున్నాయి. తమ నియోజకవర్గంలోనో, మండలంలోనో, లేకపోతే తమ బంధుమిత్రుల కోసమో కొన్ని పనులు చేయించుకోవాలంటే అధికారుల తోడ్పాటు కావాలి. బడ్జెట్‌లో అందుకు కేటాయింపులు జరగాలి. దీనిని అవకాశంగా తీసుకొని అధికారులు వాళ్లకు అవసరమైన వాటి మీద సంతకాలు మంత్రుల చేత చేయించుకోవడం జరిగిపోతోంది. ఇలా అవినీతిని పెంచి పోషించిన ఘనత కంగ్రెస్ పార్టీదే.

ఇది రాష్ట్రంలో కాంగ్రెస్ చరిత్ర అయితే దేశంలోనే నెహ్రూ హయాంలోనే ప్రారంభమైందని నేటి తరానికి తెలియదు. ఇప్పటి మన్మోహన్ సింగ్ ఆగే ఆనాటి ప్రధానులు కూడా వ్యక్తిగతంగా సచ్ఛీలురే కాని వారి పాలనలో అవినీతిని కప్పి పుచ్చడం లేదా పరోక్షంగా ప్రోత్సహించడం లాంటివి జరుగుతూనే వచ్చాయి. నెహ్రూ హయాంలో కృష్ణ మీనన్ నిర్వహించిన రక్షణ శాఖ ఒప్పందాల్లో జరిగిన కుంభకోణాలతో ప్రారంభించి, ముంద్రా, ధర్మతేజా, నగర్వాలా, అంతులే లాంటి అవినీతి పరుల వ్యవహారాలు వెలుగు చూశాయి. ఇటీవలి సంవత్సరాల్లోకి వస్తే పి.వి. నరసింహారావు అధికారంలో ఉన్న నాలుగు సంవత్సరాల్లో సుమారుగా 18 కుంభకోణాలు వెలుగు చూశాయి. హర్షాద్ మెహతా, బ్యాంకు సెక్యూరిటీలు, రైలింజన్లు, టెలికాం, ఇస్కో బైలదిల్లా, ప్రభుత్వ రంగ షేర్ల అమ్మకం, విద్యుత్ రంగం, చక్కెర, హవాలా - ఇవన్నీ భారీ కుంభకోణాలు. చిన్నా చితకా లెక్కే లేదు. ఎంత అందమైన భారత చిత్ర పటాన్ని కాంగ్రెస్ పాలన ఆవిష్కరించిందో చూడండి. ఉదాహరణకు కృష్ణ మీనన్ లండన్‌లో హై కమిషనర్‌గా ఉన్నప్పుడు ఆయన మీద వచ్చిన ఆరోపణలను పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ధృవ పరిచింది కూడా. కాని ఆయనకు నెహ్రూ రక్షణ ఇచ్చారు. అలాగే కశ్మీర్, పంజాబ్ ముఖ్యమంత్రులకు కూడా నెహ్రూ రక్షణ లభించింది. ఇలా రక్షణ ఇచ్చి నెహ్రూ దేశానికిచ్చిన సందేశమేమంటే 'తప్పుచేసిన వాడు శిక్షింపబడడు' నేడు దేశంలో అవినీతి తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నదంటే దానికి ఈ ఒరవడే ముఖ్య కారణం.

అది 1957వ సంవత్సరం. ముంద్రా ఒక పెద్ద వ్యాపారి. తన శక్తికి మించిన షేర్లు కొని ఇబ్బందులు కొని తెచ్చుకున్నాడు. అప్పటి ఆర్థిక మంత్రి టి.టి. కృష్ణమాచారి ప్రధాన కార్యదర్శి పటేల్‌తో సమావేశమై తనను ఆ గండం నుంచి గట్టెక్కించమని అర్థించడం, ప్రభుత్వం అంగీకరించడం జరిగింది. ప్రజలు భీమా సంస్థలో దాచుకున్న రు. 126 లక్షలు ముంద్రా పరమైపోయాయి. ఈ వ్యవహారాన్నంతా బయట పెట్టింది ఎవరో కాదు, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు రాంసుభాగ్ సింగ్ ఒక కమిటీని నియమిస్తే టి.టి. కెను తప్పుపట్టగా ఆయన రాజీనామా చేశాడు. 1965లో తిరిగి ఆయననే ఆర్థిక మంత్రిగా నియమిస్తే మళ్లీ ఆరోపణలు, మళ్లీ రాజీనామా చేయడం జరిగింది. నెహ్రూ ఎంత దయామయుడో!

తర్వాత తెరమీదకెక్కిన బొమ్మ ధర్మతేజా జయంతి నౌకా సంస్థ స్థాపించి నెహ్రూతో మాట్లాడారు. రు. 20 కోట్లు ప్రభుత్వం నుంచి రుణం సంపాదించాడు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అప్పటి విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి జె.వి. నరసింగరావును బుట్టలో వేసుకొని ఒక విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పుతానన్నాడు. ఈయన లోగుట్టును సోషలిస్ట్ నాయకుడు రాం మనోహర్ లోహియా బయటపెట్టేసరికి అంతా అల్లరల్లరయింది. ఇందిరా గాంధీ కమిటీ వేస్తే కన్నంలో ఎలకలన్నీ బయట పడ్డాయి. 1970లో అరెస్టు చేయగా ఐదేళ్లు జైలులో ఊచలు లెక్కపెట్టి, బయటకు వచ్చిన తర్వాత దొంగ పాస్‌పోర్ట్ సంపాదించి పారిపోయి, మళ్లీ 1983లో దేశానికి తిరిగివచ్చి దర్జాగా తిరిగాడు. ఎన్నికల్లో పోటీ చేశాడు కూడా. ఉన్నత స్థానాల్లో ఉన్నవారి ప్రాపకం రక్షణ లేకుండా ఇదేలా సాధ్యం?

నగర్వాలా అనే వ్యక్తి ఇందిరా గాంధీ పేరు చెప్పి, ఆమె మాట్లాడినట్లు మాట్లాడి స్టేట్ బ్యాంక్‌లో క్యాషియర్ మల్హోత్రా రు. 60 లక్షలు ఇవ్వగా దానితో నగర్వాలా మాయమయ్యాడు. ఇది మల్హోత్రా ప్రాణానికి వచ్చింది. కేవలం ఒక్క ఫోన్ కాల్ ఆధారంగా ఏ క్యాషియర్ అయినా ఏకంగా రు. 60 లక్షలు ఇచ్చేస్తాడా? అలా ఇచ్చేశాడంటే ఆ రోజుల్లో ఇందిరా గాంధీ జమానా ఎలా నడిచిందో అర్థం చేసుకోవచ్చు. డబ్బు ముట్టినట్లు రశీదు కోసం ప్రధాని కార్యాలయానికి వెళితే 'రశీదేమిటి, డబ్బేమిటి' అనే సరికి మల్హోత్రా తెల్లబోయాడు. ఆ తర్వాత జైల్లో పడ్డ నగర్వాలా తాను నేరం చేసినట్లు అంగీకరించాననేది అబద్ధమని, పునర్విచారణ జరపమని జైలు నుంచే కోర్టుకు దరఖాస్తు చేసుకున్నాడు. అలా పునర్విచారణ జరగబోతుండగా నగర్వాలా గుండెపోటు వచ్చి మరణించాడు. ఈ కేసు వ్యవహారం చూస్తున్న ఒక పోలీస్ ఆఫీసర్ కూడా ఒక యాక్సిడెంట్‌లో చనిపోయాడు! ఆ తర్వాత ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమిస్తే సంబంధిత ప్రభుత్వ శాఖలు ఏ ఫైలును సక్రమంగా అందించడం లేదని, వాస్తవం వెల్లడి కావడం ఉన్నత స్థానాల్లో ఉన్న వారెవ్వరికీ ఇష్టం ఉన్నట్లు లేదని జస్టిస్ జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు అంతులే ఇందిరా గాంధీ పేరుతో ఒక ట్రస్టును ప్రారంభించి తన కుటుంబ సభ్యులనే ట్రస్టు సభ్యులుగా నియమించి ప్రభుత్వం నుంచే రెండు కోట్లు, సహకార సిమెంట్ అమ్మకాల్లో మరో మూడు కోట్లు ట్రస్టులో వేసుకున్నాడు. శ్రీమతి గాంధీ ఆ ట్రస్టుకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ కుళ్లు సంస్కృతి బాగా వంటబట్టిన వాడు కాబట్టి ముఖ్యమంత్రి పదవి ఉండవచ్చు ఊడవచ్చు గాని, ట్రస్ట్ మీద అధికారం నాదేకదా అని భరోసా. వ్యవహారం కోర్టుకు వెళితే రాజీనామా ఇచ్చాడు. ఇస్తేనేం? ట్రస్టే కొండంత అండ. కాంగ్రెస్ పార్టీ అతడిని శిక్షించకపోగా పి.వి. స్వయాన అతనికి కేంద్ర మంత్రి మండలిలో మంత్రి పదవి ఇచ్చాడు. అయినా పి.వి. సచ్ఛీలుడే, పెద్ద మనిషే!

కువోసూనే ఒక జపాన్ చమురు కంపెనీ. ఇదో కుంభకోణం. 1980లో ఇందిరా గాంధీ తిరిగి అధికారంలోకి వచ్చి పది రోజులు కాకుండానే బయట పడింది. ఇండియన్ ఆయిల్ కంపెనీ చమురు కావాలని టెండరు పిలిస్తే 12 కంపెనీలు చమురు వాస్తవంగా సరఫరా చేసిన నాటి ధరకు చమురు సరఫరా చేస్తామంటే రెండు కంపెనీలు మాత్రం ఒప్పందం చేసుకున్న నాటి ధరకే సరఫరా చేస్తామన్నాయి. ఆ రెండింటిలో కువోసూనే కంపెనీ ఒకటి. అంతర్జాతీయ విపణిలో చమురు ధర పడిపోతున్న ధర దృష్ట్యా నిర్ణీత ధరకు కొనవద్దని నిపుణులు, అధికారులు చెపుతున్నా, అప్పటి మంత్రి పి.సి. సేథీ ఆ కంపెనీని, మరో కంపెనీని ఎంపిక చేయడం వల్ల ప్రభుత్వానికి తొమ్మిది కోట్ల

భారత సామాజికార్థిక రాజకీయ పరిస్థితి

స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా, రాజ్యాంగం రచించుకొని ఆరున్నర దశాబ్దాలు పూర్తయినా ప్రజలు ఇప్పటికీ ఆ వలసపాలన దాష్టికాలనే అనుభవిస్తున్నారనీ, కనీస ప్రాథమిక హక్కులు కూడా పొందలేదనీ అంటున్నారు ఎ. నర్సింహా రెడ్డి

1947లో, బ్రిటిష్ వలసవాదులు వదలిన చెప్పుల్లో భారత పాలకులు కాళ్లుదూర్చారు. 1935 ఇండియా చట్టాన్ని ఆధారం చేసుకొని భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. నిర్బంధ చట్టాలను అన్నింటినీ యథాతథంగా స్వీకరించారు. ప్రజా ఆందోళనను రాజ్య వ్యతిరేకమైనదిగా, జాతీయ వ్యతిరేకమైనదిగా, చట్ట విరుద్ధమైనదిగా ముద్రవేసే అధికారాలతో సహా - పరిపాలన, న్యాయ, నిర్బంధ వ్యవస్థలన్నింటినీ వారసత్వంగా స్వీకరించారు. ఉద్యమకారులను దేశభద్రతా చట్టంకింద, పిడి చట్టం కింద, ఇతర ప్రత్యేక చట్టాల కింద నిర్బంధించడానికి, దేశంలోని కొన్ని ప్రాంతాలను, లేదా మొత్తం దేశాన్ని అంతరంగిక అత్యవసర పరిస్థితి (చీకటిపాలన) కిందికి తేవడానికి, ప్రాథమిక హక్కులను హరించడానికి, విశాలమైన ప్రాంతాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించి అక్కడ సైనిక, అర్ధసైనిక, పోలీసు పాలనను అమలు జరపడానికి అధికారాలనిచ్చే నిబంధనలన్నింటినీ భారత రాజ్యాంగంలో పొందుపరిచారు.

'26 జనవరి 1950 నాడు వైరుధ్యాలతో కూడిన జీవనంలోకి అడుగుబెట్టబోతున్నాం. రాజకీయ రంగంలో సమానత్వం, సామాజిక ఆర్థిక రంగాలలో అసమానత్వం కొనసాగుతుంది. మనకు రాజకీయ ప్రజాస్వామ్యం వచ్చింది. కానీ సాంఘికార్థిక ప్రజాస్వామ్యం రాలేదు. సామాజికార్థిక ప్రజాస్వామ్య పునాది లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం దీర్ఘకాలం మనుగడ సాగించలేదు. సామాజిక ప్రజాస్వామ్యమంటే అది ఒక జీవన విధానం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే సూత్రాలను ఏదో విడిగా సూత్రప్రాయంగా చూడకూడదు. స్వేచ్ఛను సమానత్వం నుంచి, స్వేచ్ఛను సోదరభావం నుంచి వేరు చేయలేం. సామాజిక, ఆర్థిక అసమానతల్ని సాధ్యమైనంత త్వరగా నిర్మూలించాలి. లేకుంటే అసమానతకు గురవుతున్న వాళ్లు ఈ రాజ్యాంగాన్ని బద్ద[illegible] అని హెచ్చరిస్తూ ఎంతో శ్రమకోర్చి నిర్మించుకున్న ప్రజా [illegible] కుప్పకూలి పోతుందని డా. అంబేద్కర్ ఆనాడే స్పష్టం [illegible]

'విదేశీ ప్రభుత్వం స్థానంలో దేశీయ ప్రభుత్వం [illegible] కూడా పాత దోపిడీ ప్రయోజనాలను ముట్టకుండా [illegible] స్వాతంత్ర్యం నీడగా కూడా ఉండబోదు' అని ప్రధాని [illegible] నెహ్రూ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. అలాగే [illegible] సర్వీస్ భారతీయమైంది కాదని, పౌర సేవ చేసేది కాద[illegible] చేయాలని కూడా అన్నాడు. 'ఆహారానికి అల్లాడుతున్న [illegible] పట్టెడు మెతుకుల కోసం అలమటిస్తున్న కోటాను [illegible] వట్టిమాటలు చెప్పడమంటే అది వారిని వెక్కిరించడమే [illegible] కొంత గుడ్డ, కొంప ఏర్పరచి, ప్రజలకు చదువు [illegible] మందు మాకులు ఇచ్చాక - ఎన్ని కబుర్లయినా [illegible] రాజ్యాంగం పీఠికలో పేర్కొన్న సామాజికార్థిక లక్ష్యా[illegible] కోలేకపోతే అది వ్యర్థమైపోతుందని అన్న నెహ్రూ వ్యాఖ్య[illegible] తరువాత నిజమై నిలుస్తున్నాయి.

పరాయి పాలన ముగిసి స్వపరిపాలన ప్రారంభమై[illegible] రోజులు వస్తాయని, తమ జీవితాల్లో వెలుగు నింపుతా[illegible] బలహీనవర్గాలు, పేదప్రజలు ఎంతో ఆశపడ్డారు, [illegible] పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య కాంక్షతో ఎందరో [illegible] చేసి, బ్రిటిష్ పాలకులను దేశం నుండి తరిమికొట్టారు. [illegible] పీడనపోతే దోపిడీ నుంచి విముక్తి, స్వేచ్ఛ లభిస్తుంద[illegible] అయితే గడచిన 69 ఏళ్లలో ఏం జరిగింది?

నష్టం వచ్చింది. షరా మామూలే ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ ఒక ఫైలు కావాలని కోరింది. సరిగ్గా ఆ ఫైలే మాయమైంది! ఇది పొరపాటేనని ఆనాటి కేంద్ర మంత్రి శివశంకర్ అంగీకరించారు కూడా. అసలు విషయమేమంటే భారతదేశంలో ఆ కంపెనీ ప్రతినిధి శ్రీమతి గాంధీ సుపుత్రుడు సంజయ్ గాంధీ ప్రాణ స్నేహితుడు!

2004 ఎన్నికల ముందు ఎనిమిది సంవత్సరాల పాటు కాంగ్రెస్ నేతలు వనవాసం చేసి ఆకు అలంతిని కాలం గడిపారు. అధికారంలోకి వచ్చే సరికి, అప్పటి వరకూ ఆవురావురుమంటున్నరేమో. అప్పటి నుంచి ఐదేళ్ల పాటు అటు ఇటూ చూడడానికి కూడా వారికి తీరిక దొరకలేదు. ఇదీ కాంగ్రెస్ సుచరిత్ర.

మోడీ విషయానికి వస్తే, కార్పొరేట్లు లంచం ([illegible] విరాళం) ఇస్తేనే గెలిచారు. ఇందుకు గాను మోడీ తిరు[illegible] పేరుతో ఆదాయపు పన్నును 30 శాతం నుంచి 25 శా[illegible] కోట్లు చేతులు మారాయి. తాజాగా ఆయనే నల్ల ధ[illegible] తిరుగుతూ (కార్పొరేట్లు, బడా వ్యాపారులు, భూ కా[illegible] ధనాన్ని కక్కిస్తానని నోట్ల రద్దు ప్రకటించి ఆబాల [illegible] కష్టాల పాలు చేశారు. ఈ రెండు చర్యలతో కాంగ్రెస్ [illegible] తెచ్చుకొని సేద తీరిన తర్వాత ప్రజలారా, తాపీగా [illegible] చర్యలను నెమరు వేసుకోండి.

(రచయిత వీక్షణం వ్యవస్థాపక సంపాద[illegible])

వలసపాలన నాటి పీడన, దోపిడీ, రాజ్యహింస, దారిద్రం, నిరుద్యోగం, అవినీతి, వివక్ష తారాస్థాయికి చేరుకున్నాయి. స్వదేశీయులకు అధికార పీఠాన్ని అప్పజెప్పితే, అధికార పీఠాన్ని అలంకరించిన నేతలు ప్రజల త్యాగాలను, ఆకాంక్షలను విస్మరించి, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ, స్వార్థమే పరమావధిగా భావించి కోట్లకు పడగలెత్తుతున్నారు. మన దేశంలో దళితులు, ఆదివాసులు, మైనార్టీ, బలహీన వర్గాల పరిస్థితిలో ఈ ఏడు దశాబ్దాల కాలంలో చెప్పుకోదగ్గ మార్పేమి రాలేదు. కోటీశ్వర్లు శతకోటీశ్వర్లుగా, పేదలు నిరుపేదలుగా మారుతున్నారు. దేశంలో మూడవ వంతు ప్రజలు పేదరికంలో ఉన్నారని ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయి.

బ్రిటిష్ వలస పాలనాంతరం 1947 ఆగస్టు 15 తరువాత దేశీయ పాలన ప్రారంభమైనప్పటి నుంచి దళారీ బడా బూర్జువా, బడా భూస్వామ్యవర్గాలు పాలకవర్గాలుగా ఉన్నారు. వారి ప్రయోజనాల కొరకు చేపట్టిన అభివృద్ధి నమూనా అంతకంతకు సామ్రాజ్యవాదంపై ఆధారపడడాన్ని పెంచింది. భూసంస్కరణలు అమలు చేయలేదు. ప్రజల కొనుగోలు శక్తిని, దేశీయ మార్కెట్‌ను, స్వావలంబనను అభివృద్ధి చేయలేదు. స్వతంత్ర అభివృద్ధి గురించి మాట్లాడుతూనే విదేశీ బహుళజాతి సంస్థల సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడ్డారు. 1947 ముందు నెలకొల్పిన విదేశీ సంస్థలను స్వాధీనం చేసుకోలేదు సరికదా ఇతర సామ్రాజ్యవాద దేశాల సంస్థలను ఆహ్వానించారు. పెట్టుబడుల కొరకు అంతర్జాతీయ ద్రవ్య సంస్థలపై ఆధారపడ్డారు. ఈ అభివృద్ధి నమూనా సంక్షోభం వైపు నెట్టింది. రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక హక్కులను ప్రజలకు దక్కకుండా చేశారు. ప్రజల మౌలిక సమస్యలు ఏ ఒక్కటి నేటికి పరిష్కారం కాలేదు.

దేశంలో నిరుద్యోగం, నిరక్షరాస్యత, పేదరికం, అనారోగ్యం అత్యధిక ప్రజానీకాన్ని పట్టి పీడిస్తుండగా, పిడికెడుమందిగా ఉన్న సంపన్నులు భోగ లాలసాలతో తేలియాడుతూ అష్టైశ్వర్యాలను అనుభవిస్తూండడం ఏ తరహా ప్రజాస్వామ్యమని సమాధానపడాలి? 1947కు ముందు బ్రిటన్‌కు మాత్రమే వలసగా ఉన్న మనదేశం, ఏడు దశాబ్దాల కాలంలో బ్రిటన్‌తోసహా అమెరికా, ఫ్రాన్స్, రష్యా, జర్మనీ, జపాన్‌వంటి అనేక సామ్రాజ్యవాద దేశాల దోపిడీ ప్రయోజనాలకు నయా వలసగా మారింది. ఇదంతా మన దేశ దళారీ పాలకులు రాజకీయంగా, రాజ్యపరంగా లొంగుబాటు అయ్యాకనే సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థలు, కార్పొరేషన్ల దోపిడీ మనదేశంలో విస్తృతమయింది. పాలకుల ప్రమేయం లేకుండా ఈ స్థితిని ఊహించలేం. మరీ ముఖ్యంగా మనదేశ సార్వభౌమత్వాన్ని మోడీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెడుతుంది. అంతర్జాతీయ ద్రవపెట్టుబడి సంస్థల దోపిడీకి మన సహజ వనరులను, చౌకగా దొరికే శ్రమను, విశాల మార్కెట్‌ను అప్పగిస్తున్నారు.

సమాజ పరిణామ క్రమంలో మధ్య యుగాలనాటి ఫ్యూడల్, భూస్వామ్య, రాచరిక బంధనాల విముక్తి కోసం బాధిత పీడిత ప్రజానీకం సాగించిన సంఘర్షణల్లో ఆధునిక ప్రజాస్వామ్య భావన ఉద్భవించిందనే లోతైన అవగాహనగానీ, 'ప్రజలచేత - ప్రజలకొరకు - ప్రజల పాలన' సాగించాలనే కనీసపాటి ప్రజాస్వామ్య దృక్పథాన్ని గానీ మన పాలకులు ఏమాత్రం లక్ష్యపెట్టలేదు. దానిని ఉద్దేశపూరితంగా విస్మరిస్తున్నారు. ఫలితంగా అసాధారణ అభివృద్ధి, తీవ్రమైన దారిద్ర్యం పక్క పక్కనే సహజీవనం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యమంటే ఐదేండ్ల కొకసారి ఎన్నికలు కాదు, అంతకంటే మించిన ప్రక్రియ. ప్రజలకు స్వేచ్ఛ, జీవనాధారాలు, పౌర ప్రజాతంత్ర హక్కుల కల్పన, దేశానికి సార్వభౌమత్వం, స్వావలంబన ప్రధానం అని గుర్తించాలి. ప్రజలందరికి ఆర్థిక, రాజకీయ, సామాజిక సమానత్వం సాధించాలని భారత రాజ్యాంగం నిర్దేశించింది.

ప్రజా క్షేమమే లక్ష్యంగా ప్రకటించుకున్న రాజ్యం, సామ్రాజ్యవాద ప్రపంచీకరణ నేపథ్యంలో తన వర్గ స్వభావాన్ని మరింత నగ్నంగా ప్రదర్శించుకుంటోంది. ఇవాళ అది దేశీయ, విదేశీ కార్పొరేట్ల తరుపున ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. సాధారణ ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తూ సామ్రాజ్యవాద పెట్టుబడికి దాసోహమంటుంది. ఈ నేపథ్యంలో పాలకులు ప్రజారాశులను సామాజిక సమీకరణాలుగా గుర్తిస్తూ, ఓటు బ్యాంకులుగా చూస్తూ, ప్రజాస్వామ్యమంటే ఓట్లు - ఎన్నికలుగా దిగజార్చారు. పాలకులు - తాము ప్రభుత్వాధికారంలోకి రావడం కోసం వివిధ ప్రజా సమూహాలకు రాయితీలు, తాయిలాలు, ఆచరణకురాని పథకాలు ప్రకటించి, వారిని ప్రలోభాలకు గురిచేసి, కుల - మత - ప్రాంతీయ భావోద్వేగాలను ప్రేరేపించి డబ్బు - మద్యం - రాజ్యాధికారం - గూండాలు - పోలీసుల వంటి మార్గాలనన్నీ ప్రయోగించి అధికార పీఠాలు ఎక్కుతున్నారు. ఎన్నికల్లో పోలైన 60 శాతం ఓట్లలో 50 శాతం ఓట్లు ఏ పార్టీ ఇంతవరకు పొందలేదు. అంటే ప్రభుత్వాలకు మెజారిటీ ప్రజా మద్దతు లేకుండానే ప్రభుత్వ పాలనాధికారం కైవసం చేసుకొని ప్రజాస్వామ్యంగా చలాయిస్తూ అపహాస్యం చేస్తున్నారు.

1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగంలో రాసుకున్న విధంగా 'ప్రజాస్వామ్యం, లౌకిక, సామ్యవాద, సర్వసత్తాక, గణతంత్ర' స్వభావాన్ని నేడు దేశం కలిగి ఉందా? దేశంలో, రాష్ట్రాలలో పాలకులు దీనికనుగుణంగా పాలన సాగిస్తున్నారా? అనే విషయాలను చర్చలోకే రానీయకుండా చాకచక్యంగా పక్కకు మళ్లిస్తున్నారు. ఈనాటికి 10 శాతంగా ఉన్న బడా భూస్వాముల వద్దనే 55 శాతం భూమి ఉంది. వంద మంది కుబేరుల వద్దనే మూడవవంతు జాతీయ సంపద ఉంది. 40 శాతం ప్రజలకు ఎలాంటి జీవనాధారాలు లేవు. ఇది ఏవిధమైన ప్రజాస్వామ్యానికి చిహ్నం? ఏడు దశాబ్దాల కాలంలో భూములు, పరిశ్రమలు, సర్వసంపదలపై యాజమాన్యాన్ని క్రమంగా ప్రజల చేతుల్లోకి బదలాయించకపోగా, ప్రభుత్వ ఆధీనంలోనున్న పరిశ్రమలు, ప్రజా సంపదలన్నిటిపై విదేశీ బహుళజాతి పరిశ్రమలు గుత్తాధిపత్యం సాధించడం ప్రజాతంత్ర వ్యవస్థను సాధించే మార్గమేనా?

మన రాజ్యాంగ ప్రవేశిక సోషలిస్టు తరహా పాలన గురించి మాట్లాడింది. సామాజిక, ఆర్థిక న్యాయం గురించి మాట్లాడింది. ఆదాయాలలో, స్థాయిలో, సౌకర్యాలలో, అవకాశాలలో అసమానతలను తగ్గించడం, పౌరులందరికీ తగిన జీవనోపాధిని కలిగించడం, సంపద పంపిణీ, సంపద మీద అదుపు ఏ కొందరి చేతుల్లోనే పోగుబడకుండా చూడాలనే కర్తవ్యాన్ని ఆదేశిక సూత్రాల్లో (39వ అధికరణ) నిర్దేశించింది. కానీ పాలకులు కేంద్రంలో, రాష్ట్రాలలో ఇందుకు భిన్నమైన ఆర్థిక నమూనా అమల్లోకి తేవడానికి ప్రయత్నిస్తున్నారు. సంపద కొద్దిమంది

చేతుల్లో పెట్టేందుకు తహతహలాడుతున్నారు. ప్రజానుకూల అభివృద్ధి నమూనాను కనిష్టంగానైనా అమలు చేయడానికి ఇష్టపడడం లేదు. కులాన్ని, మతాన్ని తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు వాడుకునేందుకు పాలకులు తెగబడుతున్నారు. మోడీ ప్రధాని అయ్యాక కేంద్రంలో బిజెపి నేతృత్వంలో మతవాద, మనువాద భావజాలాన్ని ప్రజల మీద రుద్దేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తోంది.

కాలక్రమంలో సామ్రాజ్యవాద శక్తుల ఒత్తిడి పెరగడంతో మన పాలకులు వారి ఆదేశాలకు తలొగ్గి 1991 నుంచి సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అభివృద్ధి నమూనాను అమలు చేస్తున్నారు. ఈ విధానాల్లో భాగంగా విద్య, వైద్యం లాంటి సామాజికాంశాలతో పాటు సమస్త ఆర్థిక, వ్యాపార కార్యకలాపాలన్నింటినీ ప్రైవేటీకరించారు. విదేశీ వస్తువుల దిగుమతులపై ఉండే ఆంక్షలన్నింటినీ ఎత్తి వేశారు. పెట్టుబడికి లాభాలు సమకూర్చేందుకు శ్రామిక చట్టాలను మార్చారు. దేశీయ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు, దళారీ బడాబూర్జువాలకు లాభాలు సమకూర్చడానికే సమస్త ఉత్పత్తి, సేవారంగాలను ప్రైవేట్‌కు ధారాదత్తం చేస్తున్నారు. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాల నమూనా ప్రకారం అభివృద్ధి, పెరుగుదల అంతా ప్రైవేట్ పెట్టుబడుల నుండే జరగాలి. ప్రభుత్వం పని అంతా కేవలం పాలకవర్గాల ప్రయోజనాల పరిరక్షణ కొరకు శాంతి భద్రతలను పర్యవేక్షించడమే. పెట్టుబడులను ఆకర్షించడానికి భూమి, నీరు, బొగ్గు, ఖనిజాలు వంటి సహజ వనరులను కార్పొరేట్లకు కారుచౌకగా సమకూర్చి పెట్టడమే ప్రభుత్వం పనిగా మారింది.

భారత ప్రభుత్వం అమెరికా అనుకూల విదేశీ విధానాన్ని అనుసరిస్తోంది. చైనాకు, ముస్లిందేశాలకు వ్యతిరేకంగా ఉపయోగకరమైన భారత పాలకులు అమెరికా సామ్రాజ్యవాదానికి సాష్టాంగ పడుతున్నారు. అమెరికా సామ్రాజ్యవాద ప్రాపకం కింద భారత పాలకులు ప్రాంతీయ ఆధిపత్య దేశంగా ఎదగాలని పాకులాడుతున్నారు. అందువల్లనే సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు నెరవేర్చడానికి భారత ప్రజల ప్రయోజనాలను బలిపెడుతున్నారు.

2005లో అమెరికాతో చేసుకున్న వ్యూహాత్మక సైనిక ఒప్పందం, అణు సరఫరా ఒప్పందం, అణు ఇందన సరఫరాకు అమెరికా, ఫ్రాన్స్, రష్యా, జపాన్‌లతో చేసుకున్న ఒప్పందాలు, అణు ప్రమాదాల సందర్భంలో నష్టపరిహారం చెల్లింపు బాధ్యత నుండి విదేశీ కంపెనీలను మినహాయించే చట్టం, వాతావరణ ఒప్పందం, అమెరికాతో రక్షణ భాగస్వామ్య ఒప్పందం, ప్రపంచ వాణిజ్య సంస్థతో ఒప్పందాలు... ఇవన్నీ భారత ప్రజల ప్రయోజనాలకు హానికరమైనవి. వీటివల్ల తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలేవి ఒనకూరవు సరికదా, తద్విరుద్ధంగా దేశ సార్వభౌమత్వం, స్వావలంబనకు ప్రమాధమే ర్పడుతుంది. ప్రజల ఆర్థిక జీవనం, శాంతి భద్రత నాశనమవుతాయి.

మన పాలకులు ఇప్పటివరకు అనుసరించిన రాజకీయార్థిక విధానాల పర్యవసానంగా సామాజికార్థిక వ్యవస్థలలో వ్యవస్థాగత అపభ్రంశాలు పెరిగాయి. వివిధ ఆర్థికరంగాల మధ్య, వర్గాల మధ్య అంతరాలు పెరిగాయి. ద్రవ్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల మధ్య ఒకదానికొకటి పొంతనలేని స్థితి ఏర్పడింది. ఫలితంగా సంక్షోభాలు తలెత్తుతున్నాయి. సమస్యల పరిష్కారానికి సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు పరిష్కారంగా భావించి విదేశీ పెట్టుబడులను ఆకర్షించే పథకాలు అమలు చేస్తున్నారు. 1990 తర్వాత ప్రపంచ ఆర్థికవ్యవస్థ గొలుసులో భారత ఆర్థిక వ్యవస్థ బిగుసుకు పోయింది. యుపిఎ ప్రభుత్వం అమలు చేసిన, ఎన్‌డిఎ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలలో తేడా ఎక్కడా కనిపించదు. కాబట్టి మొత్తం ఆర్థిక వ్యవస్థలోని వైరుధ్యాలకు మూలం వ్యవసాయ, పారిశ్రామిక, సేవల రంగాల మధ్య వైరుధ్యమే. అందులోని వర్గాల మధ్య వైరుధ్యాలతో అవి బహిర్గతమవుతున్నాయి. గత ఏడు దశాబ్దాల కాలంలో ప్రత్యేకించి గత రెండున్నర దశాబ్దాల కాలంలో అనుసరించిన సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాల పర్యవసానంగా ఈ వైరుధ్యాలు తీవ్రమై విభిన్న రూపాలలో వ్యక్తీకరించబడుతున్నాయి.

మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో(జిడిపి) వ్యవసాయ రంగం వాటా 14 శాతం. ఆ రంగాన్ని ఆధారం చేసుకుని జీవిస్తున్న జనాభా 55 శాతం. పరిశ్రమల రంగం, దాని అనుబంధాల వాటా 26 శాతం కాగా దానిపై ఆధారపడి జీవిస్తున్న జనాభా 35 శాతం. సేవల రంగం వాటా 60 శాతం కాగా, దానిమీద జీవిస్తున్న జనాభా 10 శాతానికి మించడం లేదు. నూటికి 55 మంది 14 రూపాయల ఆదాయం పంచుకోగా, 35 మంది 26 రూపాయల ఆదాయం పంచుకుంటున్నారు. మిగతా 10 మంది 60 రూపాయల ఆదాయాన్ని పంచుకుంటున్నారు. దీన్నే అపభ్రంశపు అభివృద్ధి బాట అంటాం. ఎక్కువ జనాభా తక్కువ ఆదాయం పంచుకోవడం. ఎక్కువ ఆదాయాన్ని అతి తక్కువ జనాభా అనుభవించడాన్ని వైచిత్రి అంటారు. మరోవైపు భూ సంబంధాలలో కూడా అసమానతలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా భూమిలేని దళితులు అత్యధికంగా ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే భూ యాజమాన్యంలో అసమానతలు కన్పిస్తాయి. ఇప్పటికీ కొద్ది మంది దగ్గరనే భూమి కేంద్రీకృతమై ఉంది. గ్రామీణ భారత్‌లో ఎస్.సి. జనాభా 20 శాతం ఉండగా వ్యవసాయ భూమిలో వాటా 9 శాతం మాత్రమే ఉంది. ఇతరులు జనాభా రీత్యా 68 శాతం ఉండగా వ్యవసాయ భూమిలో 78 శాతం వాటా కలిగి ఉన్నారు.

దేశం ఆర్థికాభివృద్ధి చెందుతున్నప్పుడు, వ్యవసాయంలోని మిగులు జనాభాను పారిశ్రామిక రంగం ఇముడ్చుకోవాలి. అలా కాని పక్షంలో వ్యవసాయ మిగులు జనాభా అర్ధాకలితో బతకాల్సి వస్తుంది. మన దేశంలో అదే జరుగుతోంది. మన దేశంలోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు నూతన పరిశ్రమలు స్థాపించడం లేదు. దేశంలో ఉన్న పరిశ్రమలను కొనడం లేదా విలీనం చేసుకోవడం జరుగుతోంది. సంస్కరణలు మొదలు ప్రారంభమైన తర్వాత వ్యవసాయం లాభసాటి కాకపోవడంతో పాటు అందులో జీవిస్తున్న జనాభాకు ప్రత్యామ్నాయ జీవన మార్గం లేకపోవడంతో సాపేక్ష పేదరికం పెరుగుతుంది. మరోవైపున ఆధునిక సాంకేతిక విజ్ఞాన ఆధారితమైన సేవల రంగం, దాన్ని పెంచి పోషిస్తున్న ద్రవ్య పెట్టుబడి కార్యకలాపాల మూలంగా అతి తక్కువమంది అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడపడమేగాక, కోట్ల రూపాయల సంపద పోగేసుకుంటున్నారు. ఇదోరకమైన వైచిత్రి.

సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలు ముమ్మరమైన తర్వాత రానురాను మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ గొలుసు ఇరుక్కుపోయిన తర్వాత ఇతర దేశాల్లోలాగే మన దేశంలో కూడా ప్ర

పెట్టుబడి కార్యకలాపాలలో గుణాత్మకమైన మార్పు వచ్చింది. అంతర్జాతీయ పెట్టుబడులతో దేశీయ పెట్టుబడులను అనుసంధానం చేసే అభివృద్ధి నమూనా ఆర్థికవృద్ధి జరిగినా ప్రజల జీవితాలను మార్చలేకపోతోంది. సంప్రదాయకంగా వస్తున్న ఉత్పత్తి రంగం నుండి, చట్టా వ్యాపారం వైపు పెట్టుబడి మొగ్గుచూపుతూ, అటు పరుగెత్తడంతో వ్యవస్థ పనితీరులోనే గుణాత్మక మార్పు వచ్చింది. పర్యవసానంగా లక్షాధికార్లు కోట్లాధిపతులైనారు, కోటీశ్వర్లు గుత్తదశకు చేరి మన రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థలను భిన్నరూపాల్లో శాసించే స్థాయికి ఎదిగారు. రెండోవైపున దేశ ఆర్థికాభివృద్ధికి గానీ, ప్రత్యేకించి బడుగు, బలహీనవర్గాలకు ఈ పరిణామం మూలంగా చేకూరిన లబ్ధి చెప్పుకోదగి నంతగా లేదు.

మోడీకి ముందు కూడా పన్నుల ఎగవేతలు ఈ దేశంలో ఉన్నాయి. అయితే మోడీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ పన్ను ఎగవేతలు విపరీతంగా పెరిగి పోయాయని లోక్‌సభలో ప్రభుత్వం ఇచ్చిన లెక్కలే తెలియజేబుతున్నాయి. 2016 నవంబరు 18న బిజెపి ఎంపి కంభంపాటి హరిబాబు అడిగిన ప్రశ్నకు (ప్రశ్న నెం.640) కేంద్ర ఆర్థిక శాఖ ఇచ్చిన లిఖిత పూర్వక సమాచారం ఈ కింది విధంగా ఉంది. 2013-14లో వసూలైన ప్రత్యక్ష పన్నులు రు. 6,38,596 కోట్లు కాగా వసూలుకాని ప్రత్యక్ష పన్నులు 6,74,916 కోట్లు. 2014-15లో వసూలైన ప్రత్యక్ష పన్నులు రు. 6,95,792 కోట్లు కాగా వసూలుకాని ప్రత్యక్ష పన్నులు రు. 8,27,690 కోట్లు. 2015-16లో వసూలైన ప్రత్యక్ష పన్నులు రు. 7,42,295 కోట్లు కాగా వసూలుకాని ప్రత్యక్ష పన్నులు రు. 9,29,972 కోట్లు. 2016-17 (సెప్టెంబరు వరకు) వసూలైన ప్రత్యక్ష పన్నులు రు. 3,77,045 కోట్లు కాగా వసూలుకాని ప్రత్యక్ష పన్నులు రు. 9,03,048 కోట్లు. ఈ అంకెలు చూస్తే వసూలైన పన్నులకన్నా వసూలు కాని ప్రత్యక్ష పన్నులు విపరీతంగా పెరిగిపోతున్నాయని స్పష్టమవుతున్నది.

ఏ పాలకపార్టీ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా పెట్టుబడిదారీ, భూస్వామ్య, సామ్రాజ్యవాద ప్రయోజనాలకు ఊడిగంచేసే విధానాలనే అమలుచేస్తున్నాయి. అశేష పీడిత, శ్రామిక ప్రజానీకాన్ని దుర్భర దారిద్ర్యానికి గురిచేస్తూ, పిడికెడుమందిగా ఉన్న ధనస్వాములకు దండిగా ఆదాయాలు సమకూర్చే ఈ క్రమంలో, అధికార రథచక్రాల నడుమ నలిగి ఛిద్రమైపోతున్న అభాగ్య ప్రజానీకపు గోడును అధికార పీఠంపై కూర్చున్నవారెవరూ ఆలకించడంలేదు. పైగా తమ వేదనలను, సమస్యలను, ఆకాంక్షలను నివేదించుకునే ప్రజల ప్రయత్నాలను గూడా పోలీసులను ప్రయోగించి పాలకులు కర్కశంగా అణచివేస్తున్నారు. అంతేతప్ప బాధిత ప్రజల సమస్యలను సావధానంగా విని, సమస్యలను పరిష్కరించి, వారి మనసులను గెలవగలగడం దోపిడీ పాలకులకు అసాధ్యమని స్పష్టమౌతోంది.

కునారిల్లుతున్న వ్యవసాయం

దేశంలో సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాల అమలులో భాగంగా ప్రభుత్వాలు ముందుగా పారిశ్రామిక, సేవారంగాలలో ప్రైవేట్ రంగాన్ని విస్తృతంగా ప్రోత్సహించారు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశారు. దానికి ప్రకృతి ప్రతికూలతలు తోడవ్వడంతో దేశంలో వ్యవసాయం సంక్షోభంలో పడింది. కల్తీ విత్తనాలు, కల్తీ మందులు రైతులను కుంగదీస్తున్నాయి. పెరుగుతున్న సాగు వ్యయం, అరకొర మార్కెటింగ్ సౌకర్యాలు, గిట్టుబాటుకాని ధరలు రాబడిని తగ్గిస్తున్నాయి. అధిక వడ్డీ రుణాలు వారిపై ఒత్తిడి పెంచుతున్నాయి. వీటికి కొన్ని సామాజిక బాధ్యతలు తోడవ్వడంతో రైతన్నలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ప్రభుత్వ సహాయం కోసం వేచి, విసిగి, దిక్కుతోచక అభిమానధనుడైన రైతన్న బలవన్మరణానికి పూనుకుంటున్నాడు. దేశంలో ప్రతి 32 నిమిషాలకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడంటే రైతుల బతుకులు ఎంత దీనావస్థలో ఉన్నాయో ఊహించవచ్చు. ఈ ఆత్మహత్యలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తర్వాత తెలుగు రాష్ట్రాలలోనే అధికం. దేశంలో గత రెండు దశాబ్దాల కాలంలో దాదాపు అన్నిరకాల పంటల ఉత్పత్తి, ఉత్పాదకల వృద్ధిరేటులో తగ్గుదల కనిపిస్తోంది.

గత రెండేళ్లుగా వ్యవసాయ రంగంలో వార్షికవృద్ధి ఒక శాతానికి మించడం లేదు! వ్యవసాయం చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించడానికి 2004లో డా. ఎం.ఎస్. స్వామినాథన్ కమిటీ కొన్ని సూచనలు చేసినా నిధులలేమి అంటూ వాటిని పక్కకు పెట్టేశారు. వ్యవసాయ సంక్షోభం ఆహార సంక్షోభంగా మారే ప్రమాదం దరిదాపుల్లోనే ఉంది.

దేశంలో వ్యవసాయ కుటుంబాల స్థితిగతులపై ఎన్ఎస్ఎస్ఒ సర్వే (70వ రౌండ్) రైతు సాధక బాధకాలను కళ్లకుగడుతోంది. దీని ప్రకారం దేశంలో 63.5 శాతం వ్యవసాయ కుటుంబాలకు సేద్యమే ప్రధాన ఆదాయ వనరు. ఇది ఎపిలో 59.2 శాతం, తెలంగాణలో 86.8 శాతంగా ఉంది. కేవలం 22 శాతం వ్యవసాయ కుటుంబాలకు మాత్రమే ఉద్యోగం లేదా ఉపాధి వేతనాలు ప్రధాన ఆదాయం. ఇది తెలంగాణలో అతితక్కువగా 6.2 శాతం ఉంటే, ఎపిలో 28 శాతంగా ఉంది. దీనివల్ల వ్యవసాయంపై ఒత్తిడి పెరుగుతోంది. 1960వ దశకంలో మొదలైన హరిత విప్లవం సైతం కేవలం సాగునీరు సమృద్ధిగా ఉండే పరిస్థితుల్లో పండే వరి, గోధుమపైనే ఎక్కువగా దృష్టి పెట్టింది. వర్షాభావ, మెట్ట ప్రాంతాలను అక్కడ పండే పంటలను నిర్లక్ష్యం చేసింది.

1990వ దశకంలో మొదలైన ఆర్థిక సంస్కరణలు పంటలకు బీమా, నీటి వసతి, సకాలంలో తగినంత బ్యాంకు రుణాలను అందించలేక పోయాయి. పెద్ద మొత్తంలో రాయితీలు తీసుకునే అమెరికా, ఇంగ్లండ్ వంటి దేశాల రైతులు మార్కెట్లో పత్తి వంటి పంటలను తక్కువ ధరలకే అందించడంతో ఆ చౌక ఉత్పత్తులను తట్టుకొని నిలబడాలంటే అధిక దిగుబడి ఒక్కటే మార్గమని తలచి మన రైతులు సంకర జాతి విత్తనాలను, ఎరువులను, పురుగు మందులను పెద్ద మొత్తంలో వాడడం మొదలు పెట్టారు. వాటి ధరలు ఎక్కువ కావడంతో సాగు వ్యయం పెరిగింది. ఉత్పాదకాల వినియోగం పెరిగినంతగా ఉత్పత్తి పెరగలేదు. మరో పక్క బ్యాంకుల నుంచి రుణాలు అందకపోవడంతో రైతులు వడ్డీవ్యాపారులపై ఎక్కువగా ఆధారపడ్డారు. దానితో అప్పుల భారం పెరిగింది. దేశంలో 52 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లో ఉన్నాయి. 92.9 శాతం వ్యవసాయ కుటుంబాల అప్పులతో ఎపి ప్రథమ స్థానంలో ఉండగా, 89.1 శాతంతో తెలంగాణ ఆ తర్వాత స్థానంలో ఉంది.

రెండు ఎకరాల కంటే తక్కువ భూమి ఉన్న వ్యవసాయ కుటుంబాల

రుణాలలో కేవలం 15 శాతం రుణాలు మాత్రమే సంస్థాగత రుణాలు ఉన్నాయి. కానీ పది ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న వ్యవసాయ కుటుంబాల రుణాలలో 79 శాతం వాటా సంస్థాగత రుణాలదే. అంటే చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకు రుణాలు తక్కువగా అందుతున్నాయి. అందువల్ల ప్రభుత్వాలు అడపాదడపా ప్రకటించే రుణమాఫీ విధానాల వల్ల వీరికి పెద్దగా ప్రయోజనం కలగడం లేదు.

ప్రస్తుత సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, రైతులకు దన్నుగా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకంటూ ఒక జాతీయ విధానం ఉండాలని 2004లోనే స్వామినాథన్ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అయినా ఇప్పటికీ దేశం ఓ వ్యవసాయ విధానాన్ని రూపొందించక సాచివేత ప్రదర్శిస్తోంది. ఇవాళ దేశంలో రైతాంగ సంక్షోభం కొనసాగుతోంది. మూడు లక్షలకు పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరోవైపు ప్రభుత్వాలు దేశీయ, విదేశీ బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు వ్యవసాయ భూములను రైతాంగం నుంచి గుంజుకొనే ప్రక్రియ జోరందుకుంది. నిర్వాసితుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది.

భూ సంస్కరణలు మొదలు నీటిపారుదల, సంస్థాగత రుణాలు, పంటల బీమా, కనీస మద్దతు ధరలు, వ్యవసాయ ఉత్పాదకత, రైతుల్లో పోటీతత్వం వంటి అంశాలపై స్వామినాథన్ కమిటీ ఎన్నో సూచనలను చేసింది. పదేళ్లు దాటినా అవి అమలుకు నోచుకోనేలేదు. వ్యవసాయంపై ఖర్చు అనేసరికి మన ప్రభుత్వాలకు నిధుల లేమి... కొత్త ఆలోచనలు పుట్టుకొస్తున్నాయి! ఒక్క 2014-15 సంవత్సరంలోనే కార్పొరేట్లకు కేంద్ర ప్రభుత్వం వివిధ పన్నుల మినహాయింపు రూపంలో రు. 5.48 లక్షల కోట్లు కట్టబెట్టింది! 2015-16లో రు. 6,11,128 కోట్లు, 2016-17లో రు. 6,67,907 కోట్లు పన్నుల రాయితీలిచ్చారు. కానీ గత పదిహేనేళ్ల నుంచి వ్యవసాయంలో ప్రభుత్వం పెట్టుబడి జిడిపిలో 3 శాతమే ఉంది. పంటల బీమా, పరపతి, గిట్టుబాటు ధర కల్పించడంలో పాలకులు విఫలమయ్యారు. ఫలితంగా మధ్యతరగతి రైతులు పేద రైతులుగా, పేద రైతులు కూలీలుగా, భూమిహీనులుగా, నిరుపేదలుగా దిగజారి పోతున్నారు.

వ్యవసాయ రంగానికి క్రమంగా నిధులు తగ్గుతున్నాయి. వ్యవసాయ ఉత్పాదకాలపై సబ్సిడీలకు కోత విధిస్తున్నారు. కనీస మద్దతు ధర ప్రకటించడం లేదు. రానున్న ఐదేళ్లలో రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న మోడీ ప్రభుత్వం సాగు వ్యయంపై 50 శాతం లాభాన్ని రైతులకు అందేలా కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని స్వామినాథన్ కమిటీ చేసిన సిఫార్సులను అమలు జరపడం కష్టమని... దాని వల్ల మార్కెట్లపై దుష్పరిణామాలు ఉంటాయంటోంది! పెరుగుతున్న జనాభా వల్ల, ఆహార భద్రతా కార్యక్రమాల వల్ల ఆహార ధాన్యాలకు డిమాండ్ పెరుగుతోంది. గ్రానిట్ తార్న్‌టన్-ఫిక్కి అధ్యయనం ప్రకారం ఈ పెరుగుతున్న అవసరాలకు సరిపడా ఆహారాన్ని సమకూర్చుకోవాలంటే ప్రస్తుతం ఉన్న 25.2 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిని 2050 నాటికి 33.3 కోట్ల టన్నులకు పెంచాలి. అలా జరగాలంటే వ్యవసాయాన్ని ప్రస్తుత దుస్థితి నుంచి బయటపడవేయాలి. లేదంటే ఆహారాన్ని దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. అది విపరీత పరిణామాలకు దారితీస్తుంది.

నూతన పారిశ్రామిక విధానం-కార్మిక హక్కులకు తూట్లు

దేశ చరిత్రలో 1991-2016 అత్యంత కీలకమైన కాలంగా పాలకులు గొప్పగా చెప్పుకునే 'ఆర్థిక సంస్కరణలు' అమలు చేయడం ప్రారంభించి రెండున్నర దశాబ్దాలు గడిచింది. ఈ కాలంలో మార్కెట్ల విస్తరణ, పరిశ్రమల ప్రైవేటీకరణ, సాంకేతిక, ఆర్థిక రంగం, విదేశీ పెట్టుబడులను పలు కీలక రంగాలలో సైతం అనుమతించడం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు. ఇలా అనేక రంగాలను సంస్కరణలు చుట్టుముట్టాయి. అనేక బహుళజాతి సంస్థలు చట్టబద్ధంగానూ, చట్టవ్యతిరేకంగానూ ప్రజా వనరులను, ఆర్థిక వ్యవస్థను లూటీచేయడానికి చట్టబద్ధత కల్పించాయి. విదేశీ సంస్థాగత ద్రవ్య పెట్టుబడి (ఎఫ్ఐఐ), విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)ని మించిపోయింది. ఈ కాలంలోనే యాంత్రీకరణ మూసివేతలు, ఖాయిలా, ఔట్‌సోర్సింగ్‌లతో కార్మికులను పని నుండి తొలగించడం పెరిగిపోయింది. నిజవేతనాలు దిగజారిపోయాయి. ఉద్యోగాలకు రక్షణలేదు. నామమాత్రంగా ఉన్న కార్మిక చట్టాలను కూడా నిరంతరం ఉల్లంఘిస్తున్నారు. కార్పొరేట్ల అభీష్టం మేరకు కార్మికులను నియమించుకోవడానికి, తొలగించడానికి వీలుగా కార్మికుల హక్కులన్నీ తొలగిస్తూ కార్మిక చట్టాలకు సవరణలు చేస్తున్నారు.

1991 జూలై 24న ప్రకటించిన పారిశ్రామిక విధానం ద్వారా దేశంలో పారిశ్రామిక రంగంలో మౌలిక మార్పులు తీసుకువచ్చారు. 18 రకాల పరిశ్రమలకు (రక్షణ, వ్యూహాత్మక, భద్రతా సంబంధిత వంటివి) తప్ప మిగిలిన వాటన్నింటికీ పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని తొలగించారు. 1991 ఆగస్టులో ప్రధానమైన 47 రంగాల్లో 51 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు (ఎఫ్‌డిఐలు) అవకాశం కల్పించారు. తత్ఫలితంగా ఎగుమతి ఆధారిత వాణిజ్య సంస్థలు, హోటళ్లు, పర్యాటక వాణిజ్య సంస్థల్లో కూడా ఎఫ్‌డిఐలు ప్రవేశించాయి. ఎంఆర్‌టీపీ చట్టంలో సవరణలు తెచ్చారు. ప్రైవేట్ రంగానికి భారీగా ప్రోత్సాహం అందించేలా చూశారు. పరిశ్రమల్లోకి విదేశీ పెట్టుబడులు వచ్చేందుకు ఒప్పందాలు చేసుకున్నారు. వాణిజ్యంలో వస్తు పరిమాణానికి సంబంధించి నిరోధాలన్నింటినీ ఎత్తివేసి ధరల ఆధారిత వ్యవస్థను తీసుకువచ్చారు.

సంస్కరణల అనంతరం ప్రభుత్వ రంగ సంస్థలకు బడ్జెట్ కేటాయింపులు క్రమంగా తగ్గిస్తూ రావడం, ప్రైవేట్ రంగానికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల నుంచి ప్రభుత్వ వాటా విక్రయించి, తగ్గించడం, ఖాయిలా పడి, నష్టాలు వస్తున్నాయన్న సాకుతో వాటిని మూసివెయ్యడం జరిగింది. పరిశ్రమలు ఉత్పత్తి రంగంగా విదేశీ, ప్రైవేట్ పెట్టుబడులను నియంత్రిస్తున్న 'లైసెన్స్ రాజ్ వ్యవస్థ' తొలగించడంపైనే ఆర్థిక సంస్కరణలు ప్రధానంగా దృష్టి సారించాయి. లైసెన్స్ పద్ధతి తొలగించి అధికార అవినీతిని తొలగిస్తామని బాకా ఊది అది మరోరకంగా విశ్వరూపం దాల్చి రాజకీయ నాయకుల అవినీతి వల్ల దేశాన్నే కొల్లగొడుతున్న పరిస్థితి ఏర్పడింది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2016 జూన్ 21న కీలకమైన రక్షణ విమానయాన, ఫార్మా, సింగిల్ బ్రాండ్ రిటైల్, ఆహార శుద్ధి ప్రాసెసింగ్ తదితర రంగాల్లో 100 శాతం ఎఫ్‌డిఐలను అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. వీటిలో కొన్నింటిలో 74 శాతం దాకా ఆటోమెటిక్ (ప్రభుత్వ అనుమతి అవసరం లేకుండా)నూ, ఆపైన ప్రభు

అనుమతితోనూ విదేశీ పెట్టుబడులను అనుమతిస్తారు.

విదేశీ మదుపుదార్లకు ఎర్ర తివాచీపరచి వాళ్ల లాభాల మెట్లకు నిచ్చెన్లు వేస్తున్నారు. చాలా దేశాలు తమ పరిశ్రమలకు రక్షణ కవచాలు ఏర్పర్చుకుంటూ జాగ్రత్త పడుతుంటే మన పాలకులు మాత్రం అలాంటి ప్రయత్నం చేయకపోగా, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు తలుపులు బార్లాగా తెరిచారు. విదేశీ పెట్టుబడులతో రూపొందుతున్న 'మేక్ ఇన్ ఇండియా' విధానం భారత పారిశ్రామిక రంగాన్ని భూమి, నీరు, విద్యుత్తు, ఖనిజాలు వంటి వనరులన్నింటిని, చౌకశ్రమశక్తిని ఉపయోగించుకొని లాభాలను తమ మాతృదేశాలకు తరలించుకుపోయే విధంగా దిగజారుస్తుంది. పారిశ్రామికరంగంలో ఉత్పత్తి, ప్రతికూల వృద్ధిని నమోదు చేసిందని గణాంక సూచి తెలియజేస్తోంది. ఆర్థిక వృద్ధికి ఉద్యోగాలకు సంబంధం లేకుండా పోయింది. వాస్తవంగా ఉత్పత్తి ఆధారంగా వృద్ధి రేటును గణించకుండా అదనంగా చేర్చిన విలువ ఆధారంగా గణించారు. దీంతో కృత్రిమంగా వృద్ధిరేట్ పెరిగినట్లు బుకాయిస్తున్నారు.

పెరుగుతున్న నిరుద్యోగం

కార్పొరేట్ కంపెనీలు, గుత్త పెట్టుబడిదారులు తమ ఆస్తులు, ఆదాయాలు, లాభాలు పెంచుకునేలా మన రాజకీయార్థిక విధానాలు తయారయ్యాయి. కొత్తగా పరిశ్రమలు రాలేదు. ప్రాజెక్టులు నిర్మించలేదు. ప్రపంచీకరణ విధానాల వల్ల దేశంలో భారీ పరిశ్రమలు పెరగడంలేదు. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలు లక్షల్లో మూతపడ్డాయి. వ్యవసాయం ధ్వంసమవుతోంది. కుటీర పరిశ్రమలు అంతరించిపోతున్నాయి. ఉన్న ఉద్యోగాలు ఊడబెరికి వీధుల పాల్జేస్తున్నారు. దీంతో నిరుద్యోగం తాండవిస్తోంది. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అభివృద్ధి నమూనా ఆరంభించిన 1991 నుంచి అంటే ఈ 25 ఏళ్లల్లో నిరుద్యోగం నాలుగు రెట్లు పెరిగింది. 1991లో సంఘటిత రంగంలో 2 కోట్ల 60 లక్షల మంది ఉండగా 2015 నాటికి 2 కోట్ల 40 లక్షలకు తగ్గింది. మొత్తం ఉద్యోగాల్లో 93 శాతం ఉద్యోగాలను అసంఘటిత రంగమే కల్పిస్తోంది. దేశ జనాభాలో దాదాపు 13 శాతం మంది ఉపాధి దొరక్క నిరుద్యోగులు నైరాశ్యంతో కుంగి పోతున్నారు. 1991లో 4,17,50,000 మంది నిరుద్యోగులు ఉండగా, 2016 నాటికి 16.2 కోట్లకు చేరారు.

ఏడాదికి రెండున్నర కోట్ల ఉద్యోగాలను సృష్టించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తానని 2014 ఎన్నికల ప్రచార సభల్లో నరేంద్రమోడీ వాగ్దానం చేశారు. ఆయన అధికారానికి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచింది. కొత్త ఉద్యోగాలు సృష్టి అలా ఉంచితే ఆయన అధికారానికి రాకముందు ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోయాయి. పది సంవత్సరాల కాలంలో 25 కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న మోడీ వాగ్దానం ఒట్టి బూటకమని, ప్రభుత్వం నిర్వహించే లేబర్ బ్యూరో అందిస్తున్న సమాచారమే స్పష్టం చేస్తోంది. 2015లో సృష్టించిన మొత్తం ఉద్యోగాల సంఖ్య 1.35 లక్షలు మాత్రమే. అదే అంతక్రితం సంవత్సరం 4.93 లక్షల ఉద్యోగాలు లభించాయి. 'మేక్ ఇన్ ఇండియా', 'డిజిటల్ ఇండియా', 'స్మార్ట్ ఇండియా' అన్ని కలగానే మిగిలాయి.

లేబర్ బ్యూరో అందించిన గణాంకాలకు, కేర్ రేటింగ్స్ సంస్థ 2016లో సర్వే జరిపి అందించిన గణాంకాలకు ఇంకా తేడా ఉంది. ఈ సంస్థ దేశంలో ఎన్ని ఉద్యోగాలను సృష్టించారన్న అంశంపై 1072 కంపెనీలకు సంబంధించిన ఉద్యోగాల కల్పనపై సర్వే నిర్వహించింది. ఈ సర్వే ఫలితాలు కూడా అత్యంత నిరాశాజనకంగా ఉన్నాయి. సంఘటిత రంగంలో అత్యంత తక్కువ ఉద్యోగాలను కల్పించారు. ఈ రంగంలో ఏర్పడిన ఖాళీలను కూడా అవుట్ సోర్సింగ్‌కి అప్పగించి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. 2015 లో కాంట్రాక్టు ఉద్యోగాల సంఖ్య కూడా గణనీయంగా పడిపోయింది. ఈ కాలంలో 21 వేల కాంట్రాక్టు ఉద్యోగాలే లభించాయి. 2014లో ఇదే కాలంలో 1.20 లక్షల కాంట్రాక్టు ఉద్యోగాలు లభించాయి.

నిర్లక్ష్యానికి గురవుతున్న వైద్య ఆరోగ్య రంగం

ప్రజారోగ్య ప్రమాణాలలో ప్రపంచంలోని 188 దేశాలలో భారతదేశం 143వ స్థానంలో ఉంది. దేశ ప్రజలకు సార్వత్రిక సేవలందజేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వస్తున్నాయని జాతీయ ఆరోగ్య నివేదిక 2013-14 వెల్లడించింది. ప్రపంచంలో అతి ఎక్కువగా ప్రైవేటీకరించిన వైద్య విధానం భారతదేశంలోనే ఉందని, సాధారణ ప్రజలకు ఇది ఏమాత్రం అందుబాటులో లేకపోగా, కార్పొరేటు ఆసుపత్రులపై ప్రభుత్వాల నియంత్రణ శూన్యంగా ఉందని వెల్లడించింది. సబ్ సహారా ఆఫ్రికా దేశాలు ప్రజా వైద్యరంగంపై వెచ్చిస్తున్న ఖర్చుతో పోల్చినప్పటికీ, భారతదేశం చాలా తక్కువగా తన స్థూల జాతీయోత్పత్తిలో 1.15 శాతం మాత్రమే వెచ్చిస్తోంది. ప్రజలకు వైద్యాన్నందించాల్సిన బాధ్యత కలిగిన రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయంలో 0.75 శాతం మాత్రమే వైద్యానికి ఖర్చు చేస్తున్నాయి. ప్రభుత్వాలు వైద్యరంగంపై వెచ్చించాల్సిన ఖర్చు ఓవైపున తగ్గిపోతూ ఉండగా, మరోవైపున ప్రజానీకం వైద్యం కోసం పెడుతున్న ఖర్చు పెరిగిపోతోంది. దాదాపు 64.2 శాతం వైద్య ఖర్చులను ప్రజలు తమ ఆదాయాల నుండే చెల్లిస్తున్నారని ఆ నివేదిక పేర్కొంది.

ఏడు దశాబ్దాల తరువాత కూడా శిశు మరణాల రేటు మాత్రం ప్రతి వెయ్యి జననాలకూ 38 మరణాలతో ప్రపంచంలోనే అత్యధికంగా ఉంది. దేశంలో సగం మంది పిల్లలు (ఐదేళ్ల లోపు) పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. 60 శాతం మహిళలు రక్తహీనతతో బాధపడు తున్నారు. దేశంలో ప్రభుత్వాసుపత్రుల ప్రమాణాలు, సౌకర్యాలు దయనీయంగానే ఉన్నాయి. ప్రధానంగా సరిపడినన్ని ప్రభుత్వ నిధులు లేకపోవడమే కారణమనేది నిపుణుల విశ్లేషణ. ప్రభుత్వం జిడిపిలో 1-2 శాతం మాత్రమే ఆరోగ్య రంగానికి కేటాయిస్తోంది. ఆరోగ్యం మీద ప్రపంచంలోనే అతి తక్కువగా వ్యయం చేస్తున్న దేశాల్లో మనది కూడా ఉంది. ప్రస్తుతం దేశంలో 381 వైద్యవిద్యా కళాశాలలున్నాయి. వాటిలో ఏటా 30,000 మంది ఎంబిబిఎస్, 18 వేల మంది స్పెషలిస్టు(పిజి) వైద్యులు వెలికి వస్తున్నారు. వీరు గ్రామాలలో పనిచేయడానికి సుముఖంగా లేరు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం ప్రతి వెయ్యి మంది జనాభాకు 3.5 ఆసుపత్రి పడకలు ఉండాలి. భారతదేశంలో ప్రతి వెయ్యి మందికి 0.7 పడకలు మాత్రమే ఉన్నాయి. 17 వందల మంది ప్రజలకు ఒక డాక్టరు మాత్రమే అందుబాటులో ఉన్నారు.

ప్రజారోగ్యం పట్ల తీవ్ర బాధ్యతా రాహిత్యాన్ని ప్రదర్శిస్తున్న పాలకులు అరకొరగానున్న ప్రాథమిక వైద్య కేంద్రాల్ని సైతం పక్కన పడేసి, ప్రైవేట్ వైద్యరంగానికి గేట్లు బార్లా తెరిచారు. ఫలితంగా చిన్నపాటి జ్వరం, ఇతర జబ్బులకు కూడా ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులవైపు నెట్టబడుతున్నారు. లాభార్జనే ధ్యేయంగా, ఎటువంటి ప్రభుత్వ నియంత్రణ లేని ప్రైవేట్ వైద్యరంగం, ముఖ్యంగా కార్పొరేట్ వైద్యరంగం, ప్రజల అనారోగ్యాలనే సాధనాలుగా చేసుకొని తమ లాభార్జనకు వనరులుగా మలచుకుంటున్న తీరు ఘోరంగా ఉంది. గ్రామీణ భారత్‌లో సరైన వైద్య సదుపాయాలు లేనందున ప్రతి ఏటా జలుబు, దగ్గు, డయేరియా, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి అంటు వ్యాధులతో లక్షలాది మంది మరణిస్తున్నారు. దేశంలో ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలంటే పోషకాహారం, రక్షిత మంచినీరు, పరిశుభ్రత, విద్య, ఉపాధి వంటి సామాజిక రంగాల అభివృద్ధిపైనే ఆరోగ్య పరిస్థితి ఆధారపడి ఉంటుంది.

అవినీతి తారాస్థాయికి

అవినీతి అంతకంతకూ పెరిగిపోతోంది. పాలకులే లక్షల కోట్లు దిగమింగుతున్నారు. దేశ సంపదను దోచుకుంటున్నారు. గడిచిన 10 ఏళ్లల్లో అవినీతి తారాస్థాయికి చేరింది. 1990 వరకు కేవలం వేల కోట్లల్లో అవినీతి జరిగితే... ఇప్పుడు లక్షల కోట్లు మించిపోయింది. 2006లో నావీ వార్ లీకేజ్ స్కామ్ వెలుగు చూసింది. ఈ స్కామ్‌లో రు. 18,000 కోట్లు చేతులు మారాయి. 2008లో 2జీ స్పెక్ట్రమ్ స్కామ్‌లో రు. 1,76,000 కోట్ల అవినీతి జరిగింది. 2010లో కామన్‌వెల్త్ గేమ్స్ స్కామ్‌లో 70,000 కోట్ల అవినీతి జరిగింది. 2012లో అభిషేక్ వర్మ ఆయుధాల డీల్‌లో రు. 80,000 కోట్లు నొక్కేశారు. 2012లో రు. 1,85,591 కోట్ల బొగ్గు కుంభకోణం వెలుగుచూసింది. ఈ కుంభకోణంలో అప్పటి ప్రధానికి మసి అంటింది. 2013లో పశ్చిమ బెంగాల్ కేంద్రంగా శారద గ్రూప్ చిట్‌ఫండ్ మోసం బయట పడింది. ఖాతాదారులకు చెందిన రు. 40,000 కోట్లను నిర్వాహకులు నొక్కేశారు. మోడీ పాలనలో కూడా అవినీతి కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో వ్యాపమ్ కుంభకోణం, విజయ్ మాల్యా, లలిత్‌మోడీ వ్యవహారం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇలా దేశంలో ఎన్నో కుంభకోణాలు, అవినీతి, అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. వీటన్నింటి లోనూ పాలకులే దోషులు. ప్రతి రాజకీయ పార్టీకి ఏదో ఒక అవినీతిలో భాగం ఉన్నందువల్లే దోషులపై చర్యలు ఉండడంలేదు. అందుకే రాజకీయాల వర్గస్వభావాన్ని, రాజ్యస్వభావాన్ని అర్థం చేసుకోవాలి.

సంపద కేంద్రీకరణ – పెరుగుతున్న కుబేరులు

దోపిడీని, సొంత ఆస్తిని కాపాడుకోవడానికి దోపిడీదారులకు రాజ్యాధికారం ఎంత అవసరమో, ఆ దోపిడీ నుండి విముక్తం కావడానికి పీడితులకూ అది అంతే అవసరం. ఆర్థిక సంబంధాలు మారాలంటే రాజకీయ సంబంధాలు మారాలి. ఆర్థికాధిపత్యం ఎవరి చేతుల్లో ఉంటుందో రాజ్యాధికారం కూడా వారి చేతుల్లోనే ఉంటుంది. అందుచేత రాజ్యసారం వర్గ దోపిడీ, వర్గాధిపత్యం. ప్రస్తుత రాజకీయ వ్యవస్థను పరిశీలిస్తే విషయమింత సూటిగా, సరళంగా అర్థం కాదు. 'బూర్జువా ఉదారవాద ప్రజాస్వామ్యంలో ఉదారత్వంలేదు, ప్రజాస్వామ్యం లేదు. భూస్వాములు లేని భూస్వామ్య ఉత్పత్తి విధానం, పెట్టుబడిదారీ ఉత్పత్తి లేని పెట్టుబడి వృద్ధి మాత్రమే దేశంలో ఉంది' అన్నారు ఆర్.ఎస్. శర్మ. రాజకీయాలు రూపంలో కనిపించినట్లు సారంలో ఉండవు. సర్వసత్తాక దేశం అంటూనే, స్వావలంబన అంటూనే విదేశీ సాంకేతిక పరిజ్ఞానం మీద, విదేశీ యంత్రాల మీద, విదేశీ పెట్టుబడుల మీద, విదేశీ నిర్వహణా మీద ఆధారపడిన దళారీ బడా బూర్జువా వర్గం స్వతంత్రంగా ఉత్పత్తిని సాగించలేదు.

ఏడు దశాబ్దాల కాలాన్ని ప్రమాణంగా తీసుకుని ఆ కాలంలో ఏ వర్గం ఆధిపత్యం, దోపిడీ, సంపద పెరిగిందనేది పరిశీలిస్తే రాజ్యం ఏ వర్గ దోపిడీలో ఉందనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఆర్థిక సంస్కరణల అమలు తదనంతరం దేశంలో సంపద కేంద్రీకరణ, పేద, ధనిక తారతమ్యాలు వళ్లు గగుర్పొడిచే స్థాయిలో ఉన్నాయి. నేడు ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం పెద్ద ఎత్తున పెరిగింది. అధికారంలో ఉన్న వారు తమ చుట్టూ ఉన్నవారికి సహజ వనరులు, భూములు, ఖనిజాలు విచ్చలవిడిగా, చట్టవిరుద్ధంగా పంచుతున్నారు. ఈ విధానాలు కార్పొరేట్ రాజకీయాలకు తెరతీశాయి. 2009లో 300 మంది కోటీశ్వరులు లోక్‌సభకు ఎన్నికయితే, 2014లో 435 మంది ఎన్నికయ్యారు. కార్పొరేట్ శక్తుల ప్రమేయంతో అవినీతి కుంభకోణాలు పెరిగాయి. ఆర్థిక సంస్కరణలు కుటుంబ సంబంధాలు, మానవ సంబంధాలు, విలువలపై కూడా ప్రభావాన్ని చూపాయి. మనిషిని మిగిలిన సమాజం నుంచి 'పరాయీకరణ' చేసింది.

ఆసియా పసిఫిక్ దేశాలలో అధికంగా సంపన్నులు కలిగిన దేశాల్లో భారతదేశం నాలుగో స్థానంలో ఉంది. న్యూ వరల్డ్ వెల్త్ సంస్థ 'ఆసియా పసిఫిక్ 2016 వెల్త్ రిపోర్టు' పేరిట ప్రచురించిన నివేదికలో భారతదేశంలో 2,36,000 మంది డాలర్ మిలియనీర్లు (ఒక మిలియను డాలర్లు అంటే 650 కోట్ల రూపాయలు) ఉన్నారని పేర్కొంది. వీరి సంపద విలువ 17.7 లక్షల కోట్ల డాలర్లు. డాలరు మిలియనీర్ల సంఖ్య, వారి సంపద మన దేశంలో వేగంగా పెరుగుతూ వచ్చింది. 2012లో వీరి సంఖ్య 1,53,000 ఉండింది. ఇది, 2013లో 1,56,000కు పెరిగింది. 2015లో ఈ సంఖ్య 2,36,000కు అసాధారణంగా పెరిగింది. డాలర్ బిలియనీర్ల సంఖ్య (6 వేల 500 కోట్ల రూపాయలకు పై బడిన ఆస్తులు కలిగిన వారు) 2009లో 52 మంది ఉండగా వీరి సంపద 242.8 బిలియన్ డాలర్లు. 2015 నాటికి వీరి సంఖ్య 100కు పెరిగింది. వీరి మొత్తం ఆస్తుల విలువ 346 బిలియన్ డాలర్లు (20 లక్షల, 76 వేల కోట్ల రూపాయలు). ప్రపంచంలోని డాలర్ బిలియనీర్ల సంఖ్యలో భారతదేశం 6వ స్థానంలో ఉంది.

ఆక్స్‌ఫామ్ వెల్లడించిన గణాంకాల ప్రకారం భారత్‌లో 1 [illegible] 9 శాతం మందిగా ఉన్న ధనికులు జిడిపిలో 48 శాతం సంపద కలిగి ఉన్నారు. గత రెండున్నర దశాబ్దాల్లో ప్రజల ఆదాయాల్లో అసమానతలు ముఖ్యంగా – అత్యంత పైస్థాయి, అత్యంత కిందిస్థాయిల్లో ఉన్నవారి ఆదాయాల్లో అసమానతలు ఘోరంగా పెరిగాయి. గతంనాటి భారీ సంపద ఆధిపత్యం ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రపంచంలో అత్యధిక యువ జనాభా మన దేశంలోనే ఉన్నా వారిలో నైపుణ్యాలు గల, సరయిన విద్య గల

వారు చాలా తక్కువగా ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా భారత్ ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన సమయంలోనే ఐరాస అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి) 'మానవాభివృద్ధి సూచికల'ను గుర్తించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆ దశలో పాతికేళ్ల కిందట మానవాభివృద్ధి సూచికల్లో భారత్ అట్టడుగున ఉంది. రెండున్నర దశాబ్దాల సంస్కరణల అనంతరం కూడా దేశం దాదాపు అదే అడుగు స్థాయిలోనే ఉండడం నమ్మలేని చేదు నిజం.

చీకటి బజారుకు ప్రభుత్వాల అండదండలు

చీకటి బజారు సృష్టించిన నల్లధనం ఎల్లలు దాటిపోతోంది. భారతదేశం సంపదలో 26 శాతం విదేశీ బ్యాంకులకు తరలిపోయిందని ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి. భారత బడా వ్యాపారవేత్తలు లక్షల కోట్ల రూపాయలను స్విస్ బ్యాంకుకు దాట వేశారు. అధికారిక లెక్కల ప్రకారం రు. 33,45,472 కోట్ల నల్లధనం స్విస్ బ్యాంకులో మూల్గుతోంది. జెనీవాలోని హెచ్ఎస్‌బిసి బ్యాంకులో 1195 మంది భారతీయులు రు. 25,420 కోట్లు దాచుకున్నారు. అదే బ్యాంకు స్విట్జర్లాండ్ శాఖలో 782 మంది భారతీయ నల్లకుబేరులు రు. 9,295 కోట్లు దాచుకున్నారు. అధికారంలోకి రాగానే ఈ నల్లధనాన్ని భారత్ రప్పిస్తానంటూ ఎన్నికల ముందు నరేంద్ర మోడీ రెచ్చిపోయారు. అధికారంలోకి వస్తే నల్లకుబేరుల భరతం పట్టేస్తానని పూనకం ప్రదర్శించారు. ప్రస్తుతం ఆ విషయం మర్చిపోయారు. అదేమంటే స్వచ్ఛందంగా నల్లధనాన్ని అప్పగిస్తే శిక్షలుండవని, తక్కువ జరిమానాతో బయటపడవచ్చని సుద్దులు చెబుతున్నారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో అతి కొద్ది మంది జాతి సంపదను కనీవినీ ఎరుగని రీతిలో కొల్లగొట్టి తెల్లదొరలను మించిపోయిన తీరు వర్ణనాతీతం.

విదేశీ మారక ద్రవ్య విధానం విదేశాలకు తీసుకెళ్లే డబ్బుపై అనేక పరిమితులను విధిస్తూ 1973లో 'విదేశీ మారకద్రవ్య నియంత్రణ చట్టాన్ని' రూపొందించారు. వాజ్‌పేయి పాలనా కాలంలో దాన్ని రద్దు చేసి 'ఫారిన్ ఎక్స్ఛేంజ్ రెగ్యులేషన్ మెనేజ్‌మెంట్ చట్టం 1999' తెచ్చారు. ఆ తర్వాత రిజర్వు బ్యాంకు 'లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీం'ను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం విదేశాల్లో నివసించేవారు అక్కడి ఖర్చుల కోసం మన దేశం నుంచి ప్రతి వ్యక్తీ మన కరెన్సీతో 25,000 డాలర్లు కొనుక్కొని తీసుకెళ్లవచ్చు. ఈ నిబంధనను 2004 ఫిబ్రవరి 4న చేశారు. ఆ తరువాత కాంగ్రెస్ ఈ పరిమితిని 50,000 డాలర్లకు, ఆ తరువాత 75,000 డాలర్లకు పెంచింది. దీనివల్ల మనదేశ డబ్బు బ్లాక్‌మనీ రూపంలో విదేశాలకు పోతుందని బిజెపి ఆనాడు గోల పెట్టింది. అసలు ఈ విధానాన్నే రద్దు చేయాలని డిమాండు చేసింది. 2014లో మరలా బిజెపి అధికారంలోకి వచ్చింది. రద్దు చేయడం మాట అటుంచి ఈ మొత్తాన్ని 2014 జూన్ 3న 1,25,000 డాలర్లకు, 2015 మే 26 నుంచి 2,50,000 డాలర్లు (సుమారు రు. 1,70,00,000)కు పెంచారు. అంటే కుటుంబంలో నలుగురు విదేశాలకు వెళితే సుమారు ఏడు కోట్ల రూపాయలు డాలర్ల రూపంలో విదేశాలకు తీసుకెళ్లవచ్చు.

నల్లధన కుబేరులపై ఉక్కుపాదం మోపుతున్నామని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం గంభీర ప్రకటనలు చేస్తున్నా, మరోవైపు ప్రజల సొమ్మును బ్యాంకుల నుంచి రుణాలుగా తీసుకొని ఎగ్గొట్టినవారిపట్ల ఉదారత కొనసాగుతూనే ఉంది. ఘోర ప్రకృతి విపత్తుల బారినపడిన రైతుల రుణాల వాయిదాలపై అనాసక్తి వ్యక్తం చేసినా మోడీ ప్రభుత్వం సంపన్నుల బ్యాంకు పారు బకాయిలను ఏకంగా రద్దుచేయడంతో రైతు వ్యతిరేక ప్రభుత్వమని రుజువు చేసుకుంది. దేశంలోనే అతిపెద్ద మోసగాడిగా వినుతికెక్కిన విజయ్ మాల్యాకు చెందిన కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాలు రు. 1201 కోట్లు సహా 63 మంది ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారుల రు. 7016 కోట్ల బకాయిలను ఎస్‌బిఐ నవంబర్ 16న మాఫీ చేసింది. వీటిని రాని బకాయిల కోసం ఏర్పాటు చేసిన చెత్తబుట్టగా పరిగణించే 'అడ్వాన్స్ అండర్ కలెక్షన్ ఎకౌంట్' (ఎయుసిఎ)కు చేర్చారు. ఎయుసిఎ లోకి ఖాతాలను మళ్లించడం అంటే సదరు బకాయిలపై ఆశను వదులుకున్నట్టేనని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రైతులకు లక్ష రుణమాఫీ చేయలేకపోయిన కేంద్రం కార్పొరేట్లకు లక్షల కోట్లు రుణాలను ఎలా రైటాఫ్ చేస్తుంది. కేవలం తమ రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలను పట్టించుకోవడం లేదన్నది స్పష్టం.

దేశంలో బ్యాంకులకు బాకీ ఉన్న బడా పెట్టుబడిదారుల జాబితా పరిశీలిస్తే మొదటి స్థానంలో రిలయన్స్ అనీల్ అంబానీ ఉంటారు. వివిధ బ్యాంకులకు ఆయన చెల్లించవలసిన మొత్తం రు. 1,25,000 కోట్లు. వేదాంత గ్రూపు అధినేత అనీల్ అగర్వాల్ (రు. 1,03,000 కోట్లు), ఎస్సార్ గ్రూప్ అధిపతి శశి రుయా, రవి రుయాలు (రు. 1,01,000 కోట్లు) తర్వాత స్థానాలలో ఉన్నారు. అదానీ గ్రూప్ యజమాని గౌతమ్ అదానీ రు. 96,031 కోట్లు, జెపి గ్రూప్ అధినేత మనోజ్ గౌర్ రు. 75,163 కోట్లు, జేఎస్ డబ్ల్యూ అధిపతి సజ్జన్ జిందాల్ రు. 58,171 కోట్లు బ్యాంకులకు చెల్లించవలసి ఉంది. గ్రంధి మల్లికార్జునరావు (జిఎంఆర్ గ్రూప్) రు. 47,976 కోట్లు, లగడపాటి మధుసూదనరావు (ల్యాంకో గ్రూప్-లగడపాటి రాజగోపాల్ అన్న గారు) రు. 47,102 కోట్లు, వేణుగోపాల్ ధూత (విడియోకాన్) రు. 45,405 కోట్లు, జీవీకే రెడ్డి (జివికె గ్రూప్) రు. 33,933 కోట్లు బ్యాంకులకు బకాయి ఉన్నారు. వీళ్లందరికీ కానీ, వీరిలో కొందరికి కానీ, వీరిని పోలిన ఇతర పారిశ్రామికవేత్తలకు కానీ ఇప్పుడు వచ్చి చేరుతున్న డిపాజిట్లను కొత్త రుణాల రూపంలో ఇస్తారా? బ్యాంకులను వేధిస్తున్న మొండి బకాయిలను రైటాఫ్ (రద్దు) చేయడానికి ఈ అదనపు నిధులను వినియోగిస్తారా? అంటే, నోట్ల రద్దు ద్వారా బ్యాంకులకు చేరిన డబ్బును పెట్టుబడిదారులకు అప్పగించడం ఖాయమనిపిస్తుంది.

మారని సామాజికార్థిక పరిస్థితి

2011 నాటికి దేశ జనాభా 122 కోట్లు. అందులో గ్రామీణులు 73 శాతం (89.06 కోట్లు). 2015 సెప్టెంబర్‌లో విడుదలైన సామాజిక ఆర్థిక సర్వేలో 40 శాతం మందికి సెంటు భూమి లేదు. 74 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. ఒకవైపున ఆకలి కడుపులు పెరిగిపోతుంటే మరోవైపున శత కోటీశ్వర్లు పెరుగుతున్నారు. వారి ఆదాయాలు కూడా పెరుగుతున్నాయి. జనాభాలో ఒక్క శాతం ఆదాయాలు 2013లో జిడిపిలో 34 శాతం ఉండగా 2014లో 49 శాతానికి పెరిగాయి. ఈ కాలంలోనే పైస్థాయి 10 శాతం జనాభా

చేతుల్లో 2013లో 66 శాతం సంపద పోగుపడితే 2014 నాటికి 74 శాతానికి పెరిగింది. అంటే 90 శాతం జనాభా సంపద జిడిపిలో 26 శాతం మాత్రమే. ప్రపంచ వ్యాప్తంగా 160 కోట్ల మంది కటిక దరిద్రులు ఉంటే వారిలో 44 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నారు. నెలకు రు. 5000 సంపాదించలేని కుటుంబాలు భారత్‌లో 74 శాతం ఉన్నాయి. దేశవ్యాప్తంగా పది వేల రూపాయల కన్నా తక్కువ ఆదాయంతో గుట్టుగా గడుపుతున్న కుటుంబాల సంఖ్య 92 శాతం **(112.24 కోట్లు)**. మొత్తం కుటుంబాలలో 52 శాతం పోషకాహార లోపంతో బాధపడుతున్నాయి.

దేశంలో మొత్తం కుటుంబాలు 24.39 కోట్లు కాగా గ్రామీణ కుటుంబాలు 17.91 కోట్లు. వాటిలో 10.69 కోట్ల కుటుంబాలు ఏదో ఒక లేమితో ఉన్నాయి. మొదటి లేమి గ్రామీణ కుటుంబాల్లో దాదాపు 30 శాతానికి అంటే 5.37 కోట్ల కుటుంబాలకు సాగుభూమి లేదు. రెండవ ప్రధానలేమి విద్య. 23.5 శాతం కుటుంబాల్లో 25 ఏళ్ల వయసు పైబడిన వయోజన నిరక్షరాస్యులు సుమారు 4.21 కోట్లు ఉన్నారు. 89 కోట్ల గ్రామీణ జనాభాలో 36 శాతం నిరక్షరాస్యులు. గ్రామీణ అక్షరాస్యుల్లో ఐదవ వంతుకు పైగా ప్రాథమిక విద్య పూర్తి చేయలేదు. 5.4 శాతం మాత్రమే హైస్కూలు విద్య పూర్తి చేయగా, 3.4 శాతం మాత్రమే ఉన్నత విద్య పూర్తిచేశారు. మూడవ లేమి గృహవసతి, గ్రామాల్లో 94 శాతానికి సొంత ఇళ్లున్నాయి. అయితే 54 శాతానికున్నవి 1 లేదా 2 గదుల నివాసాలు. 13.25 శాతం మంది ఒంటిగది కచ్చా ఇళ్లలో (మట్టిగోడలు, గడ్డి, పెంకులు వగైరా) నివసిస్తున్నారు.

నాల్గవ ప్రధానలేమి స్థిరమైన ఆదాయం లేకపోవడం. 51.14 శాతం శారీరక, క్యాజువల్ శ్రమపై ఆధారపడగా, 30.10 శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 9.68 శాతం కుటుంబాలకు మాత్రమే వేతన ఆదాయం ఉంది. వారిలో 5 శాతం ప్రభుత్వోద్యోగాలు, 1.11 శాతం ప్రభుత్వరంగ పరిశ్రమల్లో ఉద్యోగాలు, 3.57 శాతం ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నారు. మొత్తంగా గ్రామాల్లో 10.69 కోట్ల కుటుంబాలు దారిద్ర్యంలో ఉన్నాయి.

విద్య కార్పొరేటీకరణ – కాషాయీకరణ

బాలలు జాతిసంపద, మనదేశంలో 24 సంవత్సరాల వయస్సులోపు వారు 55 శాతం ఉన్నారు. అయితే, మన సామాజిక వ్యవస్థ దేశంలోని అత్యంత విలువైన మానవ ఉత్పాదక సంపత్తిని ధ్వంసం చేస్తోంది. బాలబాలికలకు మౌలిక విద్యను నిరాకరిస్తుంది. యువత మనుగడ సాగిస్తూ ఉత్పత్తిని అభివృద్ధిచేసే వైపుగా సృజనాత్మకతను అభివృద్ధి పరచవలసిన విద్య, పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు దేశావసరాలకు, మానవ వికాసానికి కాక మార్కెట్ అవసరాలకు, కార్పొరేట్ కంపెనీల దోపిడీకనుగుణంగా, మూర్ఖపు మత మౌఢ్యాన్ని పెంచి పోషించే విధంగా రూపొందించబడుతోంది. 1986 నూతన విద్యా విధానం నుండి, పాలన సాగిస్తూ వస్తోన్న ప్రభుత్వాలన్ని (రాజీవ్ నుంచి మోడీ వరకు) ప్రపంచీకరణ ఎజెండాను స్వీకరించి అమలు చేస్తున్నాయి. 1991 నూతన ఆర్థిక విధానాల ప్రారంభంతో, ప్రజలకు విద్యనందించవలసిన బాధ్యత నుండి ప్రభుత్వం క్రమంగా తప్పుకుంటున్నది. విద్యారంగానికి నిధుల కేటాయింపును క్రమంగా ఉపసంహరిస్తూ వస్తున్నది. మొదట ప్రాథమిక విద్య నెంచుకుంది. పాఠశాలలను ప్రారంభం చేసే బదులుగా, అక్షరాస్యతా కార్యక్రమాన్ని, సర్వశిక్షా అభియాన్ వంటి కార్యక్రమాల నెంచుకొని ప్రైవేటీకరణకు మార్గం వేసింది. ఇప్పుడు ఉన్నత విద్యారంగం వంతు వచ్చింది. బోధన, బోధనేతర ఖాళీలు భర్తీ చేయకపోవడం, మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల క్రమంగా ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడుతున్నాయి.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలతో, లాభాల దాహంతో కార్పొరేట్ల నియంత్రణలో, విద్యా వ్యాపారాన్ని కెజి నుండి పిజి వరకు విస్తరించడం జరుగుతోంది. 'అందరికి విద్య' ఎజెండాలో ప్రపంచ బ్యాంకు ప్రాథమిక విద్యలోకి చొరబాటు వెనకనున్న లక్ష్యం క్లుప్తంగా ఇదీ! ప్రపంచ వాణిజ్య సంస్థ మార్కెట్ అవసరాలకనుగుణంగా ప్రభుత్వం ఉన్నత విద్యారంగాన్నంతా తెరచి ఉంచింది. 2015 డిసెంబర్‌లో నైరోబీలో నిర్వహింపబడిన డబ్ల్యుటిఓ మంత్రులస్థాయి సభలో సంపన్న దేశాల కుటిల విధానాలతో ఉన్నత విద్యారంగంపై భారతదేశ ప్రకటన చాలా ఈ 'అంగీకారం' తిరగదోడ వీలులేనిదిగా పరిణమించింది. ఈ విధంగా భారతదేశంలోని బాలలు, పెద్దలు, యువత అంతా అసమానతల్ని వివక్షను పెంపొందించే బహుళ దొంతరల విద్యావ్యవస్థకు బానిసలుగా ఉండడం మినహా మరోమార్గం లేకుండాపోయింది.

దేశప్రజల అవసరాలను ప్రక్కనపెట్టి, సామ్రాజ్యవాద దోపిడీ అవసరాలను తీర్చే విధంగా ఉన్నత విద్యా రంగాన్ని మార్చి వేస్తున్నారు. ప్రాథమిక, మాధ్యమిక విద్యలో ఇప్పటికే ప్రైవేట్ శక్తుల గుత్తాధిపత్యం నెలకొంది. ఉన్నత విద్యారంగంపై ఆధిపత్యం కోసం విదేశీ విశ్వవిద్యాలయాలు అనేక రకాల ఒప్పందాలను చేసుకుంటున్నాయి. అధికలాభాలకు గల అవకాశాలతో విదేశీ పెట్టుబడిదారులు ఈ రంగంపై కన్నువేశారు. వివిధ ప్రచారసాధనాలలో విద్యారంగ అడ్వర్టైజ్‌మెంట్ల ఖర్చు కార్ల తర్వాత రెండవస్థానంలోకి వచ్చింది. ఒక పద్ధతి ప్రకారం భారత భాషల స్థానంలో ఇంగ్లీషునూ, స్వతంత్ర స్వావలంబన శాస్త్ర సాంకేతిక స్థానంలో పరాధీన సాంకేతికతనూ ప్రోత్సహిస్తున్నారు. మౌలిక శాస్త్రాల, సామాజిక శాస్త్రాల, మానవీయ శాస్త్రాల అధ్యయనాన్ని నిరుత్సాహపరుస్తున్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాన్ని కప్పిపుచ్చుకునేందుకు, వెనుకబడిన వర్గాల విద్యార్థుల కాలేజీ ఫీజుల రీయింబర్స్ వంటి ప్రజాకర్షణ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది.

బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ విద్యావిధానం - 2016 'నైపుణ్య భారత్ మిషన్' ద్వారా పాలకవర్గాల, వారి సామ్రాజ్యవాద ప్రభువుల ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లేందుకు, కోట్లాది మంది మన యువత సొంతం చేసుకున్న నైపుణ్యాలను, విజ్ఞానాన్ని నిర్వీర్యం చేసి నాశనం గావించే కుటిల వ్యూహంతో 'మేక్ ఇన్ ఇండియా'కు జాతీయ విద్యావిధానాన్ని అనుసంధానించింది. అంటే విద్యా వ్యాపారాన్ని కాషాయీకరణను పెంచడంతోపాటు కులాధిపత్య భావజాలంపై ఆధారపడి రూపొందింది. దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల వారిని సాధారణ విద్యకు దూరం చేసి వారిని శ్రామిక విద్యకు పరిమితం చేయడం నూతన విద్యా విధాన లక్ష్యంగా ఉంది. వ్యాపారీకరించబడిన ఈ 'నైపుణ్యాల'తో ధనిక, విలాసవంతమైన, రాజకీయంగా పలుకుబడి గలిగిన కార్పొరేటు విద్యాసంస్థలలో విద్య నభ్యసించిన మధ్య తరగతి

F-3

ఉన్నత తరగతి యువతను కట్టుబానిసల తరహాలో ప్రపంచ పెట్టుబడికి సేవచేసే విధంగా మలచుకుంటున్నది.

మహిళలు

పురుషాధిక్య సమాజంలో మహిళలు నిరంతరం బాధలకు గురవుతున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా వారిపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు జరుగుతున్నాయి. మహిళలు దోపిడీకి, పీడనకు, వివక్షతకు గురి అవుతున్నారు. అక్షరాస్యతలో పురుషుల కంటే వెనుకబడి ఉన్నారు. చట్ట సభలకు మహిళలకు మూడవ వంతు రిజర్వేషన్ కల్పించే బిల్లు 1996 నుంచి చట్ట రూపం పొందకుండా అటకెక్కింది. వరకట్న వేధింపులు, గృహ హింస తప్పడం లేదు. చట్టాలు ఎన్ని ఉన్నా మహిళల రక్షణ అగమ్యగోచరంగానే ఉంది. మతాంతర, కులాంతర వివాహాలు చేసుకున్న యువతీ యువకులు తీవ్రమైన దండనలకు గురవుతున్నారు, చంపబడుతున్నారు కూడా. మహిళలు అనేక విధాల వివక్షకు, పీడనకు గురవుతున్నారు. పని ప్రదేశాలలో, పొలాలలో తీవ్ర దోపిడీకి గురవుతున్నారు. సమానపనికి సమాన వేతనమన్నదే లేదు. మహిళా సాధికారిత పేరుతో సెజ్‌లలో బానిసలుగా తమ చెమటను చిందిస్తున్నారు. మైక్రో ఫైనాన్సు కంపెనీలు వారిని జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్నాయి. లాభాల కోసం మార్కెట్లను పెంచుకోవడంలో భాగంగా అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక జ్ఞానం పురుషాధిక్య సంస్కృతి విధించిన భారాలను తగ్గించడానికి బదులు, ఆడ శిశువులను గర్భంలోనే చిదిమివేయడానికి ఉపయోగ పడుతోంది. మహిళలపై అత్యాచారాలు ఎన్నో రెట్లు పెరగడంతోపాటు, వాటి క్రూరత్వం కూడా పెరుగుతోంది.

గిరిజనులు

అడవిపై అనాదిగా ఉన్న ఆదివాసీల హక్కును బ్రిటిష్ వలస పాలకులు హరించడంతో పాటు, వారిని అడవి నుంచి గెంటివేసే విధానాలను అమలు జరిపారు. వలస పాలకుల నుండి అధికారాన్ని బదలాయించుకొన్న భారత దళారీ పాలకులు అదే విధానాలను అనుసరించడమే కాకుండా మరింత కర్కశంగా వ్యవహరిస్తున్నారు. తరతరాలుగా అడవిలో జీవిస్తూ, అడవి బిడ్డలుగానున్న – ఆదివాసీల జీవితాలు అత్యంత దయనీయస్థితికి చేరుకొన్నాయి. అడవిలో వారి మనుగడ ప్రశ్నార్థకమైంది. పాలకులు ప్రవేశపెట్టిన చట్టాలు, పథకాలు, వారి ఏ ఒక్క మౌలిక సమస్యనూ పరిష్కరించలేకపోయాయి. అడవిలో గిరిజనుల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అడవిపైన, భూములపైన, అటవీ ఉత్పత్తులపైన గిరిజనుల హక్కును గుర్తించకపోవడమే అందుకు కారణం. అడవిపై ఆదివాసుల హక్కును గుర్తించ నిరాకరిస్తున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా గిరిజనోద్యమాలు ముందుకు రావడంతో వాటిని పక్కదారి పట్టించి, చల్లార్చే విధంగా, పరిమితమైన హక్కును కల్పించే చట్టాలు చేసిన పాలకులు, అవి కూడా అమలు కాకుండా బలహీన పరుస్తున్నారు.

గిరిజనులకు చెందవలసిన లక్షలాది ఎకరాల భూములు అన్యాక్రాంత మయ్యాయి. ఖనిజాల తవ్వకాల పేరుతో గిరిజనుల జీవితాలు చిన్నాభిన్న మౌతున్నాయి. తెల్లదొరల పాలనలో ప్రారంభమైన ఆంక్షలు స్వతంత్ర భారతదేశంలోనూ కొనసాగుతున్నాయి. ఈ అప్రజాస్వామిక ఆంక్షలకు వ్యతిరేకంగా అనేక రాష్ట్రాల్లో ఆదివాసీ ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిశాయి. గిరిజనుల పోరాట ఫలితంగా మన రాష్ట్రంలో చేయబడిన 1/70 చట్టం ప్రకారం – షెడ్యూల్డ్ ప్రాంతంలోని భూములు, అటవీ ఉత్పత్తులపై గిరిజనులకే హక్కు ఉండాలి. ఈ చట్టం సక్రమంగా అమలు జరగకుండా నీరుగార్చడం వలన లక్షలాది ఎకరాలు ఇప్పటికీ గిరిజనేతరుల చేతుల్లో ఉన్నాయి. గిరిజనేతర పెత్తందార్ల ప్రయోజనాలను కాపాడే పాలకుల విధానాలు, రెవెన్యూ ఉన్నతాధికారుల అవినీతి కారణంగా 1/70 చట్టం అమలు కావడం లేదు.

గిరిజనలు శతాబ్దాలుగా అనుభవిస్తున్న చారిత్రక అన్యాయాలను తుడిచి పెట్టేందుకే షెడ్యూల్డు తెగల, ఇతర సంప్రదాయ అటవీ నివాసుల కొరకు అటవి చట్టం 2006 (అటవీ హక్కుల గుర్తింపు చట్టం) తెచ్చామని పాలకులు చెబుతున్నారు. దేశంలోని 750 తెగలకు చెందిన సుమారు 8 కోట్ల మంది గిరిజనులు తాము పుట్టి పెరిగిన అడవుల్లోనే హక్కులు కోల్పోయి దారుణ దోపిడీకి గురవుతున్నారు. చిరకాలంగా గిరిజన తెగల జీవన విధానం పోడు వ్యవసాయంపై, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి ఉంది. అడవికీ, గిరిజనులకూ మధ్య విడదీయరాని సంబంధం ఉంది. సంప్రదాయిక గిరిజన జీవితం, అటవీ, పర్యావరణ పరిరక్షణ, జాతీయ అటవీ సంపదకు కాపలాదారులుగా గిరిజనులున్నారు. 2006లో అటవీ హక్కుల గుర్తింపు చట్టం చేస్తూ, ఆ చట్టం ముందు మాటలో 'అటవీ జీవావరణ వ్యవస్థల మనుగడలోనూ, వాటి సుస్థిరతలోనూ భాగస్వాములుగా ఉంటూ వచ్చిన షెడ్యూల్డ్ తెగలు, ఇతర సంప్రదాయిక అటవీ నివాసులకు తరతరాలుగా భూములపైనా, ఆవాసం పైనా సమగ్ర హక్కులను గుర్తించడంలో వలస పాలనా కాలంలోనూ, స్వతంత్ర భారతంలోనూ గిరిజనులకు చారిత్రక అన్యాయం జరిగింది అని పేర్కొన్నారు. ఆ అన్యాయాన్ని సరిచేసేందుకే చట్టం తెచ్చామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నప్పటికీ గడిచిన దశాబ్ద కాలంలో ఆ దిశగా చర్యలు లేవు. ఈ చట్టం ద్వారా 2005 డిసెంబర్ 13 నాటికి గిరిజనుల సాగులోనున్న అటవీ భూములకు గరిష్టంగా 10 ఎకరాలకు హక్కు పత్రాలివ్వాలి. చిన్నతరహా అటవీ ఉత్పత్తుల సేకరణ, ఇతర అవసరాల నిమిత్తం ఊరికి ఉన్న అడవిపై ఉమ్మడి హక్కు పత్రాలను ఇవ్వాలి.'

దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ అమలుజేసిన భూహక్కుల గుర్తింపు గణాంకాలను పరిశీలిస్తే గిరిజనులకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దాలన్న చిత్తశుద్ధి పాలకులకు ఏకోశానా లేనట్లు స్పష్టమవుతోంది. కేంద్రం గత సంవత్సరం విడుదల చేసిన లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 32,37,579 దరఖాస్తులను స్వీకరించగా, 12,79,000 హక్కుపత్రాలు పంపిణీ చేశారు. నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ పంపిణీ జరిగిన భూహక్కు పత్రాల కంటే తిరస్కరణకు గురైనవే ఎక్కువగా ఉండడం గమనార్హం. గిరిజనులకు పోడు భూములకు హక్కులు కల్పిస్తే పర్యావరణం చెడిపోతుందని కొంతమంది గగ్గోలు పెడుతున్నారు. వాస్తవంగా అటవీ సంపదకు గిరిజనులు కాపలాదారులుగా ఉన్నారు. అలాంటి వారి పొట్ట నింపుకోవడానికి సాగులో ఉన్న భూమికి హక్కు పత్రాలివ్వడం ద్వారా పర్యావరణానికి ప్రమాదమేమీ ఉండదు.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధ్వంసకర అభివృద్ధి నమూన అమలులోకి వచ్చిన తర్వాత మైనింగ్ కంపెనీలకు మాత్రం విచ్చలవిడిగా అడవిని కేటాయిస్తున్నారు. ఉన్న అడవుల్ని నాశనం చేస్తుండడం ద్వారా అధికార యంత్రాంగం జాతికి ఏ మేరకు హాని తలపెడుతోందో తలచుకుంటే గుండె చెరువవుతుంది. అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో అటవీ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు, కంపెనీలకు బదలాయించే చర్యలు చేపడుతున్నారు. అటవీ మంత్రిత్వశాఖ గత మార్చిలో విడుదల చేసిన గణాంకాల ప్రకారం గనుల చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత గనుల తవ్వకాల పేరుతో 3.36 లక్షల ఎకరాల అడవుల్ని నాశనం చేశారు. గనుల తవ్వకం కోసం మన ఉమ్మడి రాష్ట్రంలో 49 వేల ఎకరాలు, గోవాలో 46 వేల ఎకరాలు, ఛత్తీస్‌గఢ్‌లో 68 వేల ఎకరాలు, ఒడిశాలో 46 వేల ఎకరాలు, కర్నాటకలో లక్షా 12 వేల ఎకరాల మేర అడవుల్ని అధికారికంగానే కొల్లగొట్టారు. దేశంలోని రిజర్వు అటవీ ప్రాంతంలో 40 శాతం పైగా అడవులు క్షీణించాయని గణాంకాలు చెబుతున్నాయి. పెద్ద పెద్ద కంపెనీలకు యథేచ్ఛగా అటవీ భూములు కేటాయిస్తున్న ఈ ప్రభుత్వాలు గిరిజనుల సాగులోనున్న భూములకు హక్కు పత్రాలివ్వడానికి నిరాకరించడం శోచనీయం.

ఈ నేపథ్యంలోనే సహజ వనరులను సామ్రాజ్యవాదుల కంపెనీలకు, బడాపెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి రూపొందించిన అభివృద్ధి నమూనాలో తమ జీవనోపాధిని, జీవితాలను కోల్పోతున్నవాళ్లు, విస్థాపనకు గురికాబడుతున్న ఆదివాసీలు. భూమిపై, నీటిపై, అడవిపై తమ హక్కులను నిలబెట్టుకోవడానికి, వనరుల విధ్వంసానికి వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటాలు అణచడానికి గ్రీన్‌హంట్ పేరుతో ఆదివాసులపై నేరుగా ప్రభుత్వం యుద్ధమే చేస్తుంది. ఆదివాసులను అణగదొక్కేందుకు పూనుకుంది. ప్రజల ప్రతి హక్కునూ హరించివేసే విధంగా ఈశాన్య రాష్ట్రాలలోను, కశ్మీర్‌లోను సాయుధ బలగాలకు ప్రత్యేక అధికారాలిచ్చి నిర్బంధాన్ని కొనసాగిస్తుంది. ఆ నిర్బంధాన్ని ప్రతిఘటిస్తూనే కశ్మీరీలు, నాగాలు స్వయం ప్రతిపత్తి కొరకు పోరాడుతున్నారు. సామ్రాజ్యవాద తిమింగలాలు మన సహజ వనరులను, ఆర్థిక వనరులను మింగి వేయడానికి మార్గాన్ని సుగమం చేయడమే ఈ నిర్బంధపు లక్ష్యం.

మైనారిటీలు - దళితులపై హిందూత్వవాదుల దాడులు

మనదేశంలో హైందవ సమాజం వేల సంవత్సరాలుగా మనుధర్మంపై ఆధారపడి మనుగడ సాగిస్తోంది. మన సమాజం కుల వివక్షతో కూడిన నిచ్చెన మెట్ల సమాజం. ఈ నిచ్చెనలో అట్టడుగున ఉన్న వారికి ఎలాంటి గౌరవం పొందే అర్హత లేదనే భావజాలం అగ్రవర్ణాలలో పాతుకుపోయి ఉంది. స్వాతంత్ర్యం తర్వాత ఉనికిలోకి వచ్చిన మన రాజ్యాంగ నిబంధనలు, ఇతర చట్టాలు వాస్తవానికి కింది వరకూ ప్రసారం కానే లేదు. దానికి తోడు వారి ఆర్థిక వెనుకబాటుతనం! అత్యధిక అట్టడుగు సామాజిక వర్గాలు ఎలాంటి ఆస్తి హక్కు లేకుండా బతుకుదెరువు కోసం భూమిలేని వ్యవసాయ కూలీలుగా, సమాజంలోని పై పొరల వారి కొరకు హీనమైన పనులు చేస్తూ జీవనం గడుపుతున్నాయి. మైనారిటీలు అణచివేత, వివక్షను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ముస్లింలు తమ ప్రాణాలపై ఆస్తులపై దాడులను ఎదుర్కొంటున్నారు.

కేంద్రంలో మోడీ సర్కారు ఏర్పడ్డ నాటి నుంచి ఆరెస్సెస్ మూకలు చెలరేగిపోతున్నాయి. సర్కారు మాది, లాఠీ మాది, వ్యవస్థ మాది. మమ్మలనేమీ చేయలేరని దళితులపై, మైనారిటీ, మహిళలపై రెండున్నరేళ్లుగా విరుచుకు పడుతున్నారు. ప్రగతిశీల, అభ్యుదయ రచయితలపై దాడులు, హత్యలు చేస్తున్నారు. దళితులపై, మైనారిటీ మతస్థులపై దాడులు రోజురోజుకూ పెరగడమేకాక క్రూరమైన రూపాలను సంతరించుకొంటున్నాయి. అవమానాలు, వివక్షతలు, వెలివేతలు తమ తమ భూముల నుండి, ఇళ్ల నుండి గెంటివేతలు, దాడులు, హత్యలు లేకుండా రోజు గడవడం లేదు. గడిచిన రెండున్నర సంవత్సరాల బిజెపి పాలనలో ఈ దాడులు సంఖ్యలోనూ, తీవ్రతలోను, దురాగత స్వభావంలోనూ పెరుగుదల కనిపిస్తుంది.

బిజెపి, సంఘపరివార్ శక్తులు తమ ఫ్యూడల్, అగ్రకుల తత్వంతో హిందూత్వ, సాంస్కృతిక జాతీయత భావాలను వ్యాప్తి చేయడానికి గోరక్షకులనే పేరుతో దళితులపై, మైనారిటీ మతస్థులపై దాడులను ప్రేరేపిస్తున్నాయి. ముజఫర్‌పూర్ ఊచకోత, 2016 జూలైలో కర్నాటకలోని శాంతిపూరాలో దళితులపై దాడులు, హైదరాబాదులో రోహిత్ వేముల ఆత్మహత్య, జెఎన్‌యూలో కన్హయ్‌కుమార్ తదితరులపై రాజద్రోహం కేసు (ఫిబ్రవరి 9 సంఘటనపై) జెఎన్‌యు విద్యార్థి నజీబ్ అహ్మద్ మిస్సింగ్ (అక్టోబర్ 14 నుంచి) 2015 సెప్టెంబరు ఉత్తరప్రదేశ్‌లోని దాద్రిలో హమమ్మద్ అఖ్లాఖ్‌ను హత్యగావించడం, హర్యానాలోని రోహతక్ పట్టణంలో ఐదుగురితో కూడిన ఒక మూక దళిత యువతిపై రెండోసారి లైంగికదాడికి పాల్పడిన సంఘటన దిగ్భ్రాంతికరమైంది. రేప్ బాధితురాలు తమపై పోలీసు కేసు పెట్టినందుకు, రాజీకి నిరాకరించినందుకు ఆమెపై ప్రతికారంగా ఈ ఘోరానికి పాల్పడ్డారు. మొదటి రేప్ సంఘటన మూడేండ్ల క్రితం జరగగా అధికారుల ఉదాసీనత మూలంగా, నిందితులు పలుకుబడి గల వారైనందున పోలీసులు నిందుతులను అరెస్టు చేసి ఆ తర్వాత బెయిల్‌పై వదిలిపెట్టారు. దీంతో చట్టం తమనేమి చేయలేదన్న ధీమాతో వారు బాధితురాలిపై మరోసారి అఘాయిత్యానికి పాల్పడ గలిగారు. ఇవన్నీ అనేక ఘటనల్లో మచ్చుకు కొన్ని మాత్రమే.

గుజరాత్ రాష్ట్రంలో గిరి సోమనాథ్ జిల్లాలోని ఉనా పట్టణం నుంచి 20 కి.మీ.ల దూరంలో ఉన్న మోట సమధియాల గ్రామంలో జూలై 11న జరిగిన సంఘటన మాటలకందనిది. నలుగురు దళితయువకులు పశు చర్మాలను సమీప పట్టణంలోని మార్కెట్‌కు తరలిస్తుంటే, గోవధకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఇనుప చువ్వలతో, కర్రలతో దాడి చేసి విపరీతంగా కొట్టారు. జీపుకు తాళ్లతోకట్టి పోలీస్ స్టేషన్‌దాకా ఈడ్చుకుంటూ తీసుకెళ్లారు. బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ దాడికి పాల్పడ్డ దుండగులు తమ నిర్వాకాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. అధినాయకులు తమపక్షానే ఉన్నప్పుడు, తమను ప్రశ్నించే, శిక్షించే దెవరన్న భరోసా కాబోలు, వారు తమ దుశ్చర్యలను ధైర్యంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. మనదేశంలో ఉనా ఘటన మొదటిది కాదు. గతంలో కీళవేణ్మని, కారంచేడు, చుండూరు, ఖైర్లాంజీ, లక్ష్మింపేట వంటి ప్రాంతాల్లో అగ్రకులస్థులు దళితులపై దాడులు చేసి ప్రాణాలు తీశారు. సరిగ్గా ఇలాగే హర్యానాలోని జజ్జర్ పట్టణ సమీపంలో దులీనా

పోలీసు అవుట్ పోస్ట్ వద్ద 2002 అక్టోబర్ 15న బాద్షాపూర్‌కు చెందిన ఐదుగురు దళిత యువకులను పోలీసుల కళ్లెదుటే కొట్టి చంపారు. వీరు చనిపోయిన ఆవుల చర్మాలు వలచి కర్నాల్ మార్కెట్‌కు తరలిస్తుంటే, గోవధకు పాల్పడ్డారని వందలాది మంది దాడిచేశారు. వారిని పోలీస్ ఔట్‌పోస్టుకు తరలించినా వదలకుండా వెంటాడి హత్యచేశారు.

ఉనా సంఘటన గుజరాత్ వ్యాప్తంగా దళితులను ఏకం చేసింది. నిరసనలు మిన్నంటాయి. ఆవును చంపారనో, తిన్నారనో, చర్మం వలిచారనో ఆరోపిస్తూ దాడులు పదే పదే చోటుచేసుకుంటున్నాయని పాలకులు గుర్తించకపోవడం ఒక విషాదం. గతంలో కొందరు కేబినెట్ మంత్రులు, ఎంపీలు సంస్కారాన్ని మరిచి ముస్లింలపైనా, మహిళలపైనా చేసిన వ్యాఖ్యలు ఎంత దుమారాన్ని సృష్టించాయో అందరికీ తెలుసు. ఈ పరిణామాలన్నీ అట్టడుగు వర్గాల్లో అభద్రతను సృష్టిస్తున్నాయి.

ఈ ఘటనల్లో గోవధ చేశారనే తక్షణ కారణం కన్నా, వీటి వెనుక సామాజిక మూలాలేవో దాగి ఉన్న దాఖలాలు కనిపిస్తున్నాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతి కాలంలో ఉత్తర భారతంలో దళితులపై దాడులు 19 శాతం పెరిగాయి. ఈ రెండేళ్ల కాలంలో 47,064 దాడులు జరిగాయి. హిమాచల్‌ప్రదేశ్, కశ్మీర్, పంజాబ్‌లలో అరడజను హత్యలు జరిగాయి. గోవులను వధశాలలకు తరలిస్తున్నారని ఆవు పేడను, మూత్రాన్ని తాగించి అవమానపర్చిన ఘటనలున్నాయి. వాస్తవానికి పశు హత్యాపాపం దళితులదేనా అంటే కాదనే చెప్పాలి. దేశంలో 1,623 జంతు వధశాలలున్నాయి. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 285 ఉన్నాయి. మహారాష్ట్రంలో గరిష్టంగా 310 జంతు వధశాలలున్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) 183 ఉన్నాయి. గోమాంసపు ఉత్పత్తిలో ప్రపంచంలోనే మన దేశం అగ్రస్థానంలో ఉన్నది. గోమాంస ఎగుమతి వల్ల ఏటా 30 వేల కోట్లు దేశానికి విదేశీ మారకద్రవ్యం వస్తుంది. దేశంలోని అతిపెద్ద జంతువధ శాలల్లో ఐదు హిందువులవే. మన రాష్ట్రంలోని అతిపెద్ద జంతువధశాల అల్‌కబీర్ యజమాని సతీశ్ ముస్లిం కాదు, దళితుడూ కాదు. గుజరాత్ పశు వధశాలల యజమానుల నుంచి కోట్ల రూపాయలు ఎన్నికల నిధిగా పుచ్చుకున్నట్లు బిజెపి స్వయంగా ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించుకున్నది. పశు మాంసపు ఎగుమతులతో వచ్చిన ఆదాయంతో పాలన సాగిస్తున్న, ఆ కంపెనీలలో పెట్టుబడులు పెట్టే పార్టీ నేతలు, వాటినుంచి విరాళాలు స్వీకరించే బిజెపి పాలకులు గోవధ నిషేధ చట్టాని చేయడం పెద్ద పరిహాసం. బలహీనులను బలిచేసేందుకు ఇలాంటి చట్టాలు ఆయుధంగా పనిచేస్తాయి తప్ప మరెందుకు ఉపయోగపడవు.

ముగింపు

గత ఏడు దశాబ్దాలుగా పార్లమెంట్‌లో చేసిన రాజ్యాంగ సవరణలు గానీ, చట్టాలుగానీ పరిశీలిస్తే అవి దేశ సంపదను దేశీయ, విదేశీ కార్పొరేట్లకు అప్పగించేందుకేనని విధితమవుతుంది. ప్రజాహిత చట్టాలు ఏవైనా చేసినా అవి కాగితాలకే పరిమితమై ప్రజలకు ఉపయోగపడలేదు. మరికొన్ని చట్టాలు శాంతిభద్రతల పేరిట, ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట నియంతృత్వాన్ని నెలకొల్పే చట్టాలను చేశారు. మన దేశంలో సంపద పెరుగుతోంది అదే సమయంలో పేదరికం పెరుగుతోంది. పార్లమెంటరీ ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం గత ఏడు దశాబ్దాలుగా నూతన భూస్వాములను, నూతన ప్రభువులను (కుబేరులను) తయారు చేసింది. ప్రజలకు సంబంధించిన ఏ ఒక్క మౌలిక సమస్యను పరిష్కరించలేదు సరికదా నూతన సమస్యలను (పర్యావరణ, విస్థాపన) సృష్టించింది. సామ్రాజ్యవాదులు నిర్దేశించిన అభివృద్ధి నమూనాను అమలు చేయడం వలన ప్రజల జీవితాలు, ఉపాధి నాశనం కావడమే కాక పర్యావరణాన్ని, సహజ వాతావరణాన్ని కలుషితం చేస్తుంది.

ఇవాళ సామ్రాజ్యవాదం, దళారీ బడా బూర్జువా వర్గం, ఫ్యూడలిజాల కూటమి ఒకవైపు, భారత ప్రజలు మరోవైపు నిలబడడం కనబడుతున్నది. సామ్రాజ్యవాదం – అభివృద్ధి నిరోధక పాలకవర్గాల మధ్య ఐక్యత మరింత నగ్నంగా బయట పడుతోంది. ప్రజలు అంతకంతకూ దాన్ని గమనిస్తూనే ఉన్నారు. బడా బూర్జువా, బడా భూస్వామ్య వర్గాల ప్రభుత్వాలు అన్ని రకాలుగా ప్రజావ్యతిరేక, జాతి వ్యతిరేక, మైనార్టీ వ్యతిరేక, ఆదివాసీ వ్యతిరేక, మహిళా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుండడంతో అవి ప్రజాపోరాటాల తక్షణ లక్ష్యాలుగా ఉన్నాయి. పలు రకాల ఉద్యమాలు దేశ వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. ఆదివాసులు భూమికోసం, జీవిక కోసం, స్వయంపాలన కోసం, దళితులు కులపీడనకు వ్యతిరేకంగానూ, ఆత్మగౌరవం కోసమూ, మహిళలు తమపై హింసకూ, లైంగిక దాడులకూ వ్యతిరేకంగానూ, లింగవివక్షకూ, పితృస్వామ్యానికీ, పని స్థలాల్లో లైంగిక వేధింపులకూ వ్యతిరేకంగా, యువత నిరుద్యోగానికి వ్యతిరేకంగానూ, అర్థవంతమైన జీవితం కొరకూ, కార్మికులు తమ ఉద్యోగాలను రక్షించుకోవడానికీ, హక్కులను సాధించుకోవడానికీ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగానూ పోరాడుతున్నారు. ప్రజలను పోరాటాల నుండి ప్రక్కకు మళ్లించేందుకు, వాళ్ల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు భారత సమాజంలోని ఇతర వైరుధ్యాలను పెంచేందుకు పాలకవర్గాలు కుట్రలు కుతంత్రాలు తీవ్రం చేస్తున్నాయి. మత వివక్షతను, కుల అణచివేతను, విభజనను, సంకుచిత సమీకరణాలను తీవ్రం చేస్తున్నాయి.

ప్రజాస్వామ్యం ముసుగులో, ప్రజలు ఎన్నుకున్నారన్న సమర్థనతో పాలకులు, వారి ఆశ్రితులు సంపదలు పెంచుకుంటున్నారు. కొన్ని తరాలు తిన్నా తరగని సంపదలు పోగేసుకుంటున్నారు. ఏ విధంగా చూసినా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మన దేశంలో ప్రజల ఆశలను, హక్కులను కాలరాస్తున్నది. ఈ నేపథ్యంలో దళితులు, ఆదివాసులు, మైనారిటీ వర్గాలలో వీటికి వ్యతిరేకంగా తీవ్ర నిరసన పెరుగుతూ ఉంది. పాలకవర్గాల వేర్పాటువాద, ప్రక్కదోవ పట్టించే రాజకీయాలను ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారు. ఉపాధిని, హుందాగా జీవించడాన్ని సాధ్యం చేయగల ప్రత్యామ్నాయ రాజకీయ పరిస్థితుల కోసం, భూమి కోసం ఆకాంక్షలు బలం పుంజుకుంటున్నాయి. ప్రజలకు హక్కులు దక్కాలంటే, జీవితాలు బాగుపడాలంటే ప్రజల ప్రతిఘటన మాత్రమే దీర్ఘకాలంలోనైనా దోపిడీ, పీడన రద్దయి హక్కులను, స్వేచ్ఛను పొందగలుగుతారు. దళితులు, ఆదివాసులు, మహిళలు, రైతులు, కార్మికులు, మైనారిటీలు అసమానతలు, వివక్ష, అణచివేతలకు వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటాలకు లౌకిక ప్రజాస్వామిక శక్తులు, ప్రగతిశీల బుద్ధిజీవులు సంపూర్ణ మద్దతును, సంఘీభావాన్ని తెలపాలి.

(రచయిత ఉపాధ్యాయ నాయకులు, రాజనీతి శాస్త్ర విద్యార్థి) వీ

ఫాసిజం, మతోన్మాదం, యుద్ధోన్మాదం

కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి-సంఘపరివార్ ప్రభుత్వం తన అసలు స్వరూపాన్ని ప్రదర్శిస్తూ, ప్రజలపై ఫాసిజాన్ని మతోన్మాదాన్ని, యుద్ధోన్మాదాన్ని రుద్దుతూ హిందూత్వ ఎజెండాను అమలు పరుస్తోందని అంటున్నారు బైరెడ్డి సతీష్

అఖండ హిందూ భారత రాజ్య నిర్మాణమే అంతిమ లక్ష్యంగా పెట్టుకున్న మతతత్వ శక్తులు 1980లలోనే బీజప్రాయంగా మొదలై, 1990ల నాటికి బలంగా అమలుచేయబడిన నయా ఉదారవాద ఆర్థిక విధానాలతో పాటే భారతదేశంలో తమ ప్రాబల్యాన్ని పెంచుకుంటూ వెళ్లాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో తలెత్తిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో, నూతన ఆర్థిక విధానాలు మెజారిటీ ప్రజా బాహుళ్యాన్ని బలహీనపర్చిన సందర్భంలోనే ప్రజల దృష్టిని మరల్చేలా ఆయా దేశాల్లో మతోన్మాద శక్తులు, పెట్టుబడిదారులు ప్రభుత్వాలతో కలగలిసి విచ్ఛిన్నకరమైన పరిస్థితులను సృష్టించాయి.

భారతదేశంలో మైనార్టీలపై, ప్రత్యేకించి ముస్లింలపై దాడులు పెరగడంతోపాటు, సామ్రాజ్యవాద దేశాలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాల పట్ల ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను తగ్గించేందుకు భావోద్వేగాలతో కూడిన సాంస్కృతిక జాతీయవాదం, హిందూ రాష్ట్ర భావన వంటి ప్రజా జీవనంతో సంబంధంలేని అంశాలతో ప్రజలను ప్రభావితం చేయడం మొదలుపెట్టారు. జాతీయవాదం, దేశభక్తి పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ వచ్చిన ఆర్ఎస్ఎస్, విశ్వహిందూపరిషత్ శక్తులు అనేక యాత్రలు చేస్తూ తమ రాజకీయ విభాగమైన బిజెపి, దాని నాయకుడైన అద్వానీ చేత రథయాత్ర చేయించడమే కాకుండా 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీద్ విధ్వంసానికి పాల్పడి మత ప్రాతిపదికన దేశం విడిపోయేలా, విచ్చలవిడి హింసకు దారితీసేలా సాధారణ ప్రజానీకాన్ని రెచ్చగొట్టి బీభత్సాన్ని సృష్టించారు. ఫాసిస్టు తాత్వికతను ఒంట పట్టించుకున్న ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఈ దేశం ముస్లింల, క్రైస్తవుల ప్రవేశానికంటే పూర్వం హిందూ అగ్రరాజ్యంగా వెలుగొందినదని, అటువంటి జ్వాజ్వల్యమానమైన చరిత్ర వీరి రాకతో అంతరించినదని, మొత్తంగా అఖండ భారత్ ముక్కలవ్వడమే కాకుండా ఈ దేశ హైందవ సంస్కృతి మలినమైనదని, పరాయి సంస్కృతి ప్రవేశించినదని తద్వారా హైందవ జాతి అస్తిత్వమే ప్రమాదంలో పడిందని, భారతదేశం ఏకశిలా నిర్మాణమని నమ్ముతూ అంతటి వైభవోజ్వల హిందూ అగ్రరాజ్య పునర్నిర్మాణం జరగాలని ఈ దేశ సంకీర్ణ సంస్కృతిపైన, లౌకికవాదం పైన అన్ని వైపులా అనేక రూపాల్లో దాడి జరుపుతున్నాయి. అందుకు బాబ్రీ మసీద్‌ను ఎంచుకున్నాయి.

విదేశీ ముస్లిం పాలకులు భారతదేశాన్ని ఆక్రమించుకొనే క్రమంలో అనేక దేవాలయాలను, హైందవ సాంస్కృతిక చిహ్నాలను ధ్వంసం చేశారని నేటి తరాన్ని రెచ్చగొట్టే పనికి పూనుకొని బాబ్రీ మసీద్ అంశాన్ని తెరపైకి తెచ్చారు. నిజానికి చరిత్రలో దేవాలయాలపైన జరిగినవని అంటున్న ముస్లిం పాలకుల దాడులన్నీ దేవాలయాలు ఆర్థిక, రాజకీయ కేంద్రాలుగా ఉండడం వల్ల జరిగినవే కానీ మతపరమైన సాంస్కృతిక కేంద్రాలుగా ఉండడం వల్ల జరిగినవి కావని చరిత్ర చెబుతుంది. ఒక వైపు ప్రపంచీకరణ, మార్కెట్ శక్తుల విజృంభణతో ప్రజాపరం కావలసిన సహజ వనరులు, సమస్త సంపద అంతా కూడా ప్రైవేటు పరమవుతున్న నేపథ్యంలో ప్రజల్లో పేర్కొని పోయిన అసంతృప్తి, అసహనాన్ని మతం పేరుతో రాజకీయంగా సొమ్ము చేసుకొనే పనిని మరింత వేగం పెంచాయి మతోన్మాద శక్తులు. జాతీయ సాంస్కృతికవాదమే ఏకైక పరిష్కారం అనేలా దేశంలోని అన్ని జీవన రంగాల్లో తమ పాత్రని, పలుకుబడిని, ప్రభావాన్ని పెంచుకుంటూనే తన రాజకీయ అంగమైన బిజెపిని ఎదిగేలా, అధికార పీఠానికి చేరువయ్యేలా వ్యవహరించింది.

పౌరజీవితంలో సాంస్కృతిక జాతీయవాదం పేరుతో హిందూ మతపరమైన భావజాలాన్ని నూరిపోస్తూనే రాజ్యాధికారాన్ని చేపట్టడానికి మైనారిటీలపై హింస ప్రధాన ఆయుధంగా గుజరాత్ ముస్లింల ఊచకోతతో ఫాసిస్టు స్వభావాన్ని మరింతగా పుణికిపుచ్చుకున్నది.

గుజరాత్ మారణహోమంతో ముస్లింలపై కేవలం హింసను ప్రయోగించి భయభ్రాంతులను చేయడమేకాదు వారి ఆర్థిక మూలాలను ధ్వంసం చేసి వారిని మరింత బలహీనం చేయడం ద్వారా హిందూ మెజారిటీకి బానిసలుగా కట్టిపడేసే ప్రణాళికను అమలు చేయజూసింది. బాబ్రీ విధ్వంసం, ముస్లింలపై దాడులు, హింస గుజరాత్ ప్రయోగంతో పతాకస్థాయికి చేరుకోవడంతో ముస్లింలలో అభద్రతా భావం ఒకవైపు ప్రతిచర్యలు మరోవైపు పెరుగుతూ అనేక దాడులకు కారణమై అనేకమంది ప్రజలు బలైపోయారు. ముస్లింలలోని ఛాందస వర్గం కూడా ఇటువంటి మతోన్మాదానికి ఆజ్యం పోసే చర్యలకు పాల్పడుతున్నది. ఒకవైపు రాజ్యాంగ లౌకికతత్వాన్ని, జ్ఞానంతో వచ్చిన అవగాహనతో కాకపోయినా ప్రజల మంచితనంతో ఆచరణలో ఉన్న లౌకిక విలువలను కుహనా లౌకికవాదంగా, మైనారిటీ వాదంగా ఆర్ఎస్ఎస్ ప్రచారం చేస్తున్నది.

2002 గుజరాత్ ప్రయోగం తర్వాత హిందువుల ఓటు బ్యాంక్‌ను పోలరైజ్ చేయడమే కాకుండా నరేంద్రమోడీ రూపంలో హిందుత్వాన్ని ఎంత రక్తపాతంతోనైనా నిలబెట్టే ఒక 'ఉక్కు పురుషుడు' ఆర్ఎస్ఎస్ చేతికి బ్రహ్మాస్త్రంలా దొరికాడు. ఇటువంటి లక్షణాలే అద్వానీలోనూ కనిపించినప్పటికి ఎక్కడో సంఘ్ పరివార్‌కు అతనిలో [illegible] 'లౌకిక' గుణాలు, మితవాద ధోరణి కనిపించింది. అంతే అతని వదిలించుకొని మరో లోహపురుషుడ్ని 'ధర్మ సంస్థాపనార్థం' పీఠం మీద కూర్చోబెట్టేలా దేశ వ్యాప్తంగా 'అవినీతి' కాంగ్రెస్ విముక్త భారత్ నినాదాల

నలుమూలలా స్వయం సేవకులను పురిగొల్పింది. మోడీ కేవలం హిందూ భారత్‌ను నిర్మించాలనుకునే స్వయంసేవక్ సంఘ్‌కు మాత్రమే ప్రీతిపాత్రుడు కాదు, కార్పొరేట్ కనుసన్నల్లో కదలాడే చెలికాడు, గుత్త పెట్టుబడులకు గుండె నిబ్బరాన్నిచ్చేవాడు, అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేతిలో పెట్టుకొని ఆదిమ కాలపు ఆచారాలను, సనాతన ధర్మాన్ని నిలబెట్టగలిగే గొప్ప ధీశాలి.

పౌర సమాజంలో పనిచేస్తూనే రాజ్యాధికారం అనే బలమైన ఆయుధం చేతిలో ఉంటేనే ఏ శక్తులు అడ్డువచ్చినా హిందూ రాజ్య నిర్మాణం సాధ్యం అవుతుందని, ఇప్పుడున్న రాజ్యాంగం మీద ఎటువంటి గౌరవం లేకపోయినా ఆ రాజ్యాంగ పద్ధతిలో 31 శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చి 69 శాతం ప్రజల మీద పెత్తనం చేస్తున్నది ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి. ప్రజాస్వామ్యం మీద నమ్మకం గానీ, గౌరవం గానీ ఏ మాత్రం లేకున్నా అధికారంలోకి ప్రజాస్వామ్యయుతంగా వచ్చినాం కాబట్టి గొప్ప ప్రజాస్వామికవాదులుగా తమని తాము చూపెట్టుకొనే ప్రయత్నం చేస్తున్నది. రాజకీయ అంశాలకు వచ్చేసరికి పెద్ద ప్రజాస్వామిక పోజు కొట్టినా ప్రజాజీవితాన్ని ప్రభావితం చేసే విధానాలకు సంబంధించినంత వరకు ఆర్‌ఎస్‌ఎస్‌ది ఫాసిస్టు ఎజెండా మాత్రమే.

నిజానికి కేంద్రంలో అధికారంలోకి రావాలంటే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో మెజారిటీ సీట్లను చేజిక్కించుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఆ రాష్ట్రంలో ముజఫర్‌నగర్‌లో జరిగిన చిన్న ట్రాఫిక్ సంఘటనకు మతం రంగు పులిమి, మత ఘర్షణగా చిత్రీకరించి మత కల్లోలాన్ని సృష్టించి దాదాపు 62 మంది, దాంట్లో ఎక్కువగా ముస్లింలు, ప్రాణాలు కోల్పోవడానికి కారణమై, మొత్తంగానే 2014 సాధారణ ఎన్నికల వరకే మత ప్రాతిపదికన ఓటు బ్యాంకును కూడబెట్టినవి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ శిబిరాలు. గుజరాత్ మారణహోమాన్ని గుర్తుకుచేసేలా మెజారిటీ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయంగా లాభపడింది బిజెపి. 2014 ఎన్నికల అనంతరం కూడా ఇదే దూకుడును ప్రదర్శిస్తోంది.

కేంద్రంలో స్వంతంగా అధికారంలోకి వచ్చేవరకు పౌర సమాజంలో కార్యక్రమాలను నిర్వహిస్తూనే ముస్లిం మతం, సంస్కృతిపై విష ప్రచారం కొనసాగించాయి. ఆయా సందర్భాల్లో భౌతిక దాడులను చేస్తూ మెజారిటీ హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజకీయంగా లబ్ధిపొందే చర్యలకు పాల్పడుతున్నది సంఘపరివార్. నరేంద్రమోడీ అధికారపీఠం మీదికి వచ్చాక ముస్లింలతో పాటు దళితులపై కూడా దాడులు పెరిగినాయి. ఒక అధ్యయనం ప్రకారం ఈ దాడులు 25 శాతం పైగా పెరిగినట్టు తెలుస్తున్నది. ముస్లింలు పరాయి దేశస్తులు అనే ద్వేషపూరితభావన వారిపై దాడులకు పురిగొల్పితే, హిందూత్వ భావనను దాని బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలాన్ని అంబేద్కర్ సామాజిక తాత్విక సిద్ధాంత వెలుగులో సవాల్ చేస్తూ సమీకరణ చెందుతున్న దళితులపై దాడులు పెరుగుతున్నాయి.

బిజెపికి రాజకీయ అధికారం కట్టబెట్టారంటే దాని హిందూత్వ ఎజెండా మొత్తం ప్రజలమీద రుద్దమని కాదే! అయితే ఆ అర్థంలోనే ఆర్‌ఎస్‌ఎస్ దాని ఇతర అనుబంధ సంఘాలు వ్యవహరిస్తున్నాయి.

ఈ దేశ చరిత్ర సంస్కృతి వేదాలతోనే మొదలయ్యాయని, తొలి భాష సంస్కృతమని, ఆర్యులు విదేశీ దండ యాత్రికులు కాదని ఈ దేశ మూల వాసులని, సింధూ నాగరికత నిర్మాతలని, విజ్ఞాన ద్రష్టలని తొలి నాగరికతా పునాదులు నిర్మించింది వారేనని, మనది గొప్ప హైందవ సమాజమని ముస్లింల, క్రైస్తవుల దండయాత్రల తర్వాతనే ఈ దేశ సంస్కృతి చరిత్రలు ధ్వంసమయినాయని ఈ 'పరాయి ప్రజల' వల్లనే ఈ దేశ ఔన్నత్యం బయటి ప్రపంచానికి తెలియడం లేదని, దీన్నొక హైందవ అగ్రరాజ్యంగా రూపొందించాలంటే చరిత్రను తిరగరాయాల్సిందే అంటుంది సంఘపరివార్.

ఒకవైపు చరిత్రను తిరగదోడుతూనే, హైందవ సమాజపు మనువాద బ్రాహ్మణీయ తాత్విక పునాదుల్ని పటిష్టం చేస్తూ హిందూ రాజ్య స్థాపనకు అనువైన ఆలోచనల్ని ప్రాథమిక స్థాయిలోనే జొప్పించి అనుకూలమైన మేధో వాతావరణాన్ని ఏర్పరచే ప్రయత్నాలన్నింటిని ముమ్మరం చేసింది. అప్పటికే పౌర సమాజంలో ఇటువంటి తిరోగమన పాత్ర పోషిస్తున్నప్పటికీ 1990 చివర్లలో కేంద్రంలో, కొన్ని రాష్ట్రాల్లోనూ అధికారం సంపాదించాక అధికారికంగా ఈ ఎజెండాను బలవంతంగా అమలు చేస్తున్నది.

సంకీర్ణ ప్రభుత్వ పరిమితులవల్ల అప్పుడు ఆ పనిచేయలేక పోయినా, సంఘపరివార్ ఈ దఫా రెట్టించిన విశ్వాసంతో ముందుకెళ్తుంది. అధికారంతో సంబంధం లేకుండానే విద్యా, సాంస్కృతిక రంగాలలో తన ఎజెండాను కొనసాగిస్తూనే ఇప్పుడు అధికారం అండదండలతో మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నది. విద్యాభారతి గొలుసుకట్టు బడులను దిగువ మధ్యతరగతి వారిని లక్ష్యంగా చేసుకొని, వనవాసి కళ్యాణ ఆశ్రమం పేరుతో హాస్టల్స్ నిర్వహిస్తూ ఆశ్రమాలలో ఆదివాసుల సంస్కృతి, సంక్షేమం, సంప్రదాయాల పాఠాలు కాదు హైందవ పాఠాలతో హైందవంతో సంబంధంలేని ఆదివాసులలో వారి సాంస్కృతిక అస్తిత్వాన్ని ధ్వంసం చేస్తూ వారిని హైందవీకరించడమే లక్ష్యంగా జరుగుతున్నది.

1973లో నెలకొల్పబడిన భారతీయ ఇతిహాస్ సంకలన్ యోజన ఐదువేల సంవత్సరాల భారత చరిత్రను 'తిరిగి రాసే' పనిలో నిమగ్నమైనది. విద్యాభారతి అనుబంధ సంస్థ అయిన భారతీయ అధ్యాపక్ పరిషత్ హిందూత్వ సిద్ధాంతంపై ఉపాధ్యాయులకు శిక్షణను అందిస్తున్నది. అమెరికన్ స్కాలర్ వెండి డోనిజర్ రాసిన 'ది హిందూ : ఆన్ ఆల్టర్‌నేటివ్ హిస్టరీ' అనే గ్రంథం హిందూ మత చరిత్రను వక్రీకరిస్తున్నదని, హిందువుల మనోభావాలకు వ్యతిరేకంగా ఉన్నదని నానా హంగామా సృష్టించి కోర్టుకు వెళ్లి ఆ గ్రంథాన్ని ఉపసంహరింపచేయడంలో కీలకమైన పాత్ర పోషించిన ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తి దీనానాథ్ బాత్రా మొత్తం పాఠ్యాంశాలను పునః సమీక్షించాలని, భారత (హిందు) చరిత్ర, సంస్కృతి వాస్తవికంగా ప్రతిబింబించేలా తిరిగిరాసి ప్రవేశపెట్టాలని బిజెపి ప్రభుత్వానికి అనధికారిక సలహాదారుడిగా వ్యవహరిస్తున్నాడు. పాఠశాలల్లో సూర్య నమస్కారాలు, యోగా విద్య, ధ్యానం వంటివి తప్పనిసరి చేయడం ఇందులో భాగమే. కళాశాల, యూనివర్సిటీలలో వాస్తు, జ్యోతిష్యం, పౌరోహిత్యం వంటి అశాస్త్రీయమైన, అహేతుకమైన అంశాలను పాఠ్యాంశాల పేరుతో ప్రజలపై రుద్దుతున్నారు. ఇతిహాసాలను, పుక్కిటి పురాణాలను వాస్తవ చరిత్రగా ప్రజల మెదళ్లలోకి ఎక్కించే, వాస్తవమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ విద్యారంగానికి సంబంధించిన అనేక ఉన్నత సంస్థలకు పరివార్ వ్యక్తులనే అధిపతులుగా మోడీ ప్రభుత్వం నియమిస్తున్నది.

హిందూ మతతత్వ భావజాల పరివ్యాప్తికి, ఇతర మతాల పట్ల విద్వేషాన్ని రగిలించేలా విద్యను పదునైన పనిముట్టుగా వాడుకుంటున్నది. ఈ దేశానికి బహుళత్వం లేదని, భారతదేశం అనేది బహుజాతుల

సమ్మేళమనే వాస్తవాన్ని వక్రీకరించి ఒకేజాతి, ఒకే సంస్కృతి అదే హైందవ జాతి, హిందూ దేశమనే భావనని బలవంతంగా నమ్మించే ప్రయత్నాలను విద్యారంగ మార్పుల ద్వారా తీసుకురావాలనుకుంటున్నది సంఘపరివార్. సంఘపరివార్‌ది చట్టబద్ధపాలనకంటే (రూల్ ఆఫ్ లా) 'ధర్మ' బద్ధ పాలనను ముందుకు తీసుకుపోవడమే ఎజెండా. ధర్మం అనడంలోనే ఒక యథాతథ వాదం, బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలం నిండి ఉంది. మార్పును వ్యతిరేకించే విశ్వాసాన్నే సత్యంగా ఆచరించే తత్వానికి చెందింది. వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ అత్యంత సహజమని సృష్టి ధర్మమని విశ్వసిస్తున్నది. అందుకే చట్టం, రాజ్యాంగ సూత్రాలకంటే పురాణాల ఇతిహాసాల స్ఫూర్తి గురించే ఎక్కువ మాట్లాడుతుంది. వారి రచనల్లో ప్రవచనాల్లో వాస్తవిక మానవ చరిత్ర ఉదాహరణలకంటే పురాణ పురుషుల ప్రస్తావనే ఎక్కువగా ఉంటుంది. మనుషుల సమిష్టి అనుభవాల్లోంచి నిర్ధారించబడి, ఆమోదించబడి స్థిరపడిపోయిన సూత్రాలకంటే పుక్కిటి పురాణ సూత్రాలే, విలువలే పౌర జీవితాన్ని నిర్దేశించాలని వ్యక్తికి ఆలోచనా స్వేచ్ఛ, ఆచరణ స్వేచ్ఛ ఉండవని ప్రవచిస్తున్నది. సమాజ పురోగమనం మానవ అనుభవాల ఆధారంగా సమిష్టి ప్రయోజనాల కోసం కాకుండా ముందుగానే రూపొందించబడిన మార్పువీలులేని దైవ నిర్ణీతమైన లక్ష్యాలమేరకే ఉండాలని, రాజ్యం బలంగా ఉండి ఉక్కు సంకల్పంతోనే, ఉక్కు మనుషుల ద్వారానే లక్ష్యాన్ని చేరుకోగలమని సంఘపరివార్ విశ్వాసం. అందుకే ఒక జాతి ఔన్నత్యం నిలబడాలంటే ఫాసిస్టు రాజ్యమే పరిష్కారమని చెబుతున్నది.

ముస్సోలిని ఫాసిస్టు సిద్ధాంతానికి ప్రభావితమై, ఆ విధానాలు అవలంబిస్తేనే హిందూ రాజ్య నిర్మాణం సాధ్యమని దాన్నే మోడీ చేతుల మీదుగా కొనసాగిస్తూ మైనార్టీలు, దళితులు, బుద్ధిజీవులు, హేతువాదులు, మహిళలు, స్వేచ్ఛా ఆలోచనాపరుల మీద దాడులు కొనసాగిస్తూ ఆ ఫాసిస్టు నైజాన్ని బట్టబయలు చేసుకుంటున్నది. తనతో అంగీకరించని వారందరిని తన శత్రువులుగా ప్రకటిస్తూ భౌతిక దాడులతో భయ భ్రాంతులకు గురిచేస్తున్నది. తన మార్గమే అందరికి సన్మార్గమని ప్రజ స్వామిక సూత్రాలను కూడా అపహాస్యం చేస్తూ వ్యవహరిస్తున్నది.

రెండున్నర సంవత్సరాల మోడీ పరిపాలన ఫాసిస్టు, జ తోన్మాద యుద్ధోన్మాద నినాదాలతో కూడిన విధానాలతో కొనసాగుతున్నది. అసమ్మతే దేశద్రోహంగా పరిగణించబడుతున్నది. మోడీ భక్త బృందం అంతా వ్యక్తి ఆరాధనలో మునిగి ఆయనపైన ఈగ వాలినా సహించలేక పోతున్నారు. ఆయన ఏం చెప్పినా అదో ఆచరించదగిన సూత్రం, అభివృద్ధి మంత్రం వారికి. ఏ విధానాలు ప్రవేశపెట్టినా అవి తిరుగులేనివి, లోపరహితమైనవి, విమర్శలకతీతమైనవని వారి ప్రగాఢ నమ్మకం. ఎవరు ఏ కోణంలో నుంచి విమర్శించ ప్రయత్నించినా అది ద్రోహమే అవుతున్నది. ఆయన చేతిలో ఒక మంత్ర దండం ఉందని, ఆయనెప్పుడు తప్పు చేయడని ఈ వీరభక్త భజన బృందం నిరంతరం కీర్తిస్తూనే ఉంది. విభేదించే కనీస ప్రజాస్వామిక హక్కును కూడా దేశ ద్రోహంగా పరిగణించే ఫాసిస్టు ధోరణులు అనేక రూపాల్లో, అనేక సంఘటనల్లో వెల్లడవుతున్నాయి. అసహనపూరితమైన భాష, ప్రతీకారేచ్ఛ, బెదిరింపులు వంటివనేకం నిత్యకృత్యమైనాయి. సాంస్కృతిక స్వేచ్ఛపైన దాడుల ఉధృతి పెరిగిపోయింది. ఈ దేశ సంస్కృతి పరిరక్షకులుగా (సెల్ఫ్ స్టైల్డ్ గార్డియన్స్ ఆఫ్ కల్చర్) తమకు తామే ప్రకటించుకొని, స్వదేశీ సంస్కృతిని మంటగలుపుతున్నారని రకరకాల సందర్భాలలో ఏకంగా భౌతిక దాడులకే ఎగబడుతున్నారు. హిందూ మతంతో ముడిపడిన వేడుకలు, ఉత్సవాలు మాత్రమే ఈ దేశ అసలైన పండుగలని, వాటితో ముడిపడిన వస్త్రధారణే భారతీయ వస్త్రధారణ అని వ్యక్తుల అభిరుచుల మేరకు వేసుకొనే వస్త్రాలను సాకుగా చూపెట్టి దేశ సంస్కృతిని మంటగల్పుతున్నారంటూ, మహిళలపైన సైతం దాడులు చేస్తూ వ్యక్తి స్వేచ్ఛలను నియంత్రిస్తున్నారు.

ఈ సంఘపరివార్ శక్తులే స్త్రీలపై జరిగే అత్యాచారాలకు వారి వస్త్రధారణ, పాశ్చాత్య సంస్కృతే ప్రధాన కారణమని ప్రచారం చేస్తున్నాయి. హిందూ జనాభా తగ్గిపోతున్నదని ప్రతి హిందూ మహిళ ఎక్కువ మంది పిల్లల్ని కనాలని స్త్రీలంటే పిల్లల్ని కని పెంచే యంత్రాలన్నట్లుగా పితృస్వామిక భావజాలాన్ని రుద్దుతున్నారు. మోహన్ భగవత్ ఏకంగా మహిళలు పిల్లల్ని కని, సంరక్షించి, భర్తకు సపర్యలు చేయడానికే పరిమితం కావాలని ఉద్బోధించారు. భారతీయ మహిళ బయటకు రాకూడదని, సామాజిక జీవితంలో భాగం కాకూడదని మెత్తగా స్త్రీ అస్తిత్వాన్ని పరదాల చాటుకే పరిమితం చేసే ప్రయత్నం చేస్తున్నారు. మత పరంగా, విశ్వాసాల ఆధారంగా స్త్రీలను న్యూనతకు గురిచేసే, రెండవ శ్రేణి పౌరులుగా చూసే వివక్షాపూరితమైన వైఖరిని సంస్కృతి పేరుతో చట్టబద్ధం చేయబూనుతున్నారు.

మహిళలే కాదు అసలు మానవ హక్కులంటేనే అసహ్యించుకుంటాయి సంఘపరివార్ సంఘాలు. వ్యక్తికి ఏ స్వేచ్ఛ, హక్కులుండవనీ దేశం కోసం ఏ పని అప్పగించినా, ఏ నిర్బంధాన్ని విధించినా సహించడం నేర్చుకోవాలని దేశభక్తి పేరుతో ఉద్బోధిస్తున్నారు. జాతిభద్రత దేశభద్రత అని నినదించడం దేశ భక్తికి చిహ్నామైంది. దేశ ప్రజలకు కనీస రక్షణ భద్రత లేకున్నా దేశ భద్రత గురించి నిరంతరం గుర్తుచేస్తుంటారు. సరిహద్దుల్ని ప్రేమిస్తూ మనుషుల్ని ద్వేషించే మహా దేశభక్తులు వారు. ప్రజల హక్కులు, స్వేచ్ఛలు ఏమైనా పర్వాలేదు కాని, మిలిటరీకి మాత్రం సంపూర్ణ అధికారాలుండాలని వాదిస్తున్నారు. చట్టాలు కఠినంగా ఉండి, శిక్షలు దారుణంగా ఉండాలి. పాలకులు దేశ సమైక్యత, సమగ్రత దృష్ట్యా నియంతలా వ్యవహరించాలి.

అందుకే ఈ శక్తులకు నరేంద్రమోడీ పాలన అంత ఆకర్షణీయంగా అనిపిస్తున్నది. ఆయనలో వీళ్లందరికి ఓ హీ మాన్ కనిపిస్తున్నాడు. ఈ అఖండ వీరులకు జాతుల స్వేచ్ఛ, స్వయం నిర్ణయాధికార కాంక్షల్ని ఉరిశిక్ష విధించాల్సిన నేరాలుగా కనిపిస్తాయి.

సరిగ్గా ఈ ధోరణే కశ్మీర్ నిత్యం రక్తమోడేలా చేస్తున్నది. కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం అంటేనే దేశ భక్తులు. కశ్మీరీల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, వారి కనీస హక్కులు, సైన్యం దురాగతాలను ప్రశ్నిస్తే దేశ ద్రోహుల జాబితాలో చేర్చేస్తుంటారు. సైనిక ప్రత్యేకాధికారాల చట్టాన్ని రద్దుపర్చాలని సైన్యం చేసిన నేరాలపై కనీస విచారణ అడిగినా ఈ దేశ భక్తులు ఒంటి కాలిమీద లేస్తుంటారు. కశ్మీర్ స్వయం నిర్ణయాధికార పోరాటానికి పాక్ మద్దతిస్తేనేమో అది టెర్రరిజంను పెంచి పోషించినట్టు, అదే పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో ప్రజల పోరాటానికి భారత్ మద్దతిస్తే స్వతంత్ర పోరాటాన్ని సమర్థించినట్టు.

బుర్హన్ వనీని సైన్యం చంపేసిన తర్వాత కశ్మీర్ లోయ అంతా అట్టుడికి పోయింది. వందరోజులకు పైగా జనజీవితం అస్తవ్యస్తమయ్యింది. అనేక

మంది ఆర్మీ చేతిలో ప్రాణాలు కోల్పోయారు. ఇంతా చేసిన వీళ్ల హీరో మోడీ వద్ద కశ్మీర్ సంఘర్షణకు పరిష్కారమే లేదు అణిచివేయడం తప్ప.

కశ్మీర్‌లో ఉడి సంఘటన తర్వాత ప్రతీకార దాడులు అన్నట్టుగా సర్జికల్ దాడులు జరిపామని, శత్రువులను మట్టుబెట్టామని గొప్పగా ప్రకటించుకున్నా, ప్రచారం చేసుకున్నా వాటి ఆనవాళ్లు ఏ మాత్రం లేవనేది వాస్తవం. వీటిని ప్రశ్నిస్తే చాలు ప్రాణాలకు తెగించి పోరాడుతున్న వీర సైనికులను అవమానిస్తారా దేశద్రోహుల్లారా అంటూ దేశభక్తుల బెదిరింపులు. ఆర్మీని ప్రశ్నించకపోయినా అధికారంలో ఉన్న పార్టీ విధానాలపైన విమర్శ పెట్టినా ముఖాలమీద దేశద్రోహులనే ముద్రల్ని వేస్తున్నది. సంఘపరివార్‌కి యుద్ధమన్నా, యుద్ధ విన్యాసాలన్నా మహా ప్రీతిపాత్రమైనవి. వీరి గ్రంథాల్లో, ప్రవచనాల్లో యుద్ధ పురుషుల ప్రస్తావన, వారిని కీర్తించడం, ఆరాధించడం ఎక్కువగా కనిపిస్తుంటుంది. మహావీరుల యుద్ధాల్ని, యుద్ధ క్రీడల్ని కూడా పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాలని బలంగా వాదిస్తుంటారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తొలినాళ్ల నుండి దేశ భద్రత పేరుతో రక్షణ రంగానికి బడ్జెట్‌ని ఇబ్బడిముబ్బడిగా పెంచారు. రక్షణ ఉత్పత్తులకు, కొనుగోళ్లకు కేటాయింపులు అమాంతం పెంచేశారు. ప్రపంచవ్యాప్తంగా రక్షణపేరుతో కొనుగోళ్లు అతిఎక్కువ ఆయుధ వ్యాపారం చేస్తున్న ఐదు దేశాల్లో భారతదేశం ఒకటి. ఈ యుద్ధ వ్యామోహం వల్లనే విద్య, వైద్యం, స్త్రీ, శిశు సంక్షేమ బడ్జెట్‌ను తగ్గించి మరీ ఈ పనులు చేస్తున్నారు. జాతి ప్రేమికులు, వీర దేశభక్తులు కదా! వీళ్లకు దేశభక్తి అనేది మతం టోపి పెట్టుకున్నట్టు నిరంతరం కనిపిస్తుండాలి. లేదంటే అనుమానిస్తారు, అవమానిస్తారు. దేశ పతాకాన్నెప్పుడు గుండె చుట్టూ చుట్టుకొని ఉప్పొంగిపోతూ ఉండాలి, జీవితాల్లో ఎంత దుఃఖం, నైరాశ్యం ఉన్నా సరే. అన్నవస్త్రాలు లేకపోయినా అణ్వస్త్రాలను చూసి పులకించిపోవాలి, కడుపునింపుకోవాలి. దేశ భద్రతలోనే స్వేచ్ఛ, దేశ భద్రతలోనే ఆనందం ఉంటాయి వీరి దృష్టిలో. యుద్ధోన్మాది అయిన అజిత్ దోవల్ వీరి దృష్టికి పెద్ద హీరోలా కనిపిస్తాడు. అణగారిన వర్గాలు, అల్ప సంఖ్యాకులు, దళితులు, మహిళల స్వేచ్ఛా స్వాతంత్రాలు, భావ ప్రకటనా హక్కుకోసం నినదించే కన్హయ్య కుమార్ దేశద్రోహి అవుతాడు.

అనవసరమైన, అవాంఛితమైన యుద్ధాన్ని ప్రజల మీద రుద్దైనా మళ్లీ అధికారంలోకి రావడానికి ఈ సంఘ మతోన్మాద శక్తులు ప్రణాళికలు రచిస్తున్నాయనేది విస్పష్టం. మోడీ అధికారంలోకి వచ్చాక మేధోమథన క్షేత్రాలైన విశ్వ విద్యాలయాలను నిర్వీర్యపర్చాలని, నూరు పూలు వికసించే వేయి ఆలోచనలు సంఘర్షించే స్థలాలను గుప్పిటపట్టి ఒక్క 'కమలా'న్ని మాత్రమే వికసింపజేయాలన్న ఉన్నత విద్యపై వికృత కుట్రలను ప్రగతిశీల, దళిత ఉద్యమ విద్యార్థి లోకం దేశ వ్యాప్తంగా ప్రతిఘటించింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిగణించే హైద్రాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఈ బ్రాహ్మణీయ, హిందూ శక్తులు ఓ దళిత పరిశోధక విద్యార్థిని చంపేశాయి. అంటరానివాళ్లకు అక్షరాలెందుకంటూ ఆమడ దూరంలో పెట్టిన ఈ కుల దురహంకారులే విశ్వవిద్యాలయంలో వెలివాడల్ని సృష్టించారు. ఆ అంటరానివాడే అక్షరాల్ని అరచేతిలో ఒడిసిపట్టుకొని వెలగడాన్ని జీర్ణించుకోలేక జీవితాన్నే ఆర్పేసినవి. అయినా ఆ అమరత్వం వృథాకాలేదు. దేశమంతా విద్యార్థి లోకం కాగడాలై మనువాదుల ముఖాలమీద కార్చిచ్చై దహించివేసింది. ఇవాళ రోహిత్ వేముల దేశం నడిబొడ్డున ఆకాశమంత ఆత్మగౌరవ పతాకై ఎగురుతున్నాడు. ఈ అక్కసుతోనే దేశంలోని హిందూ ఫాసిస్టులు దళితులపై భౌతిక దాడులకు తెగబడుతున్నారు.

అంబేద్కర్ సామాజిక తాత్విక సిద్ధాంత వెలుగులో ఆధునిక మనువుల మీద జరుగుతున్న దళిత ప్రతిఘటనా పోరాటాలను సహించలేక అంబేద్కర్‌ను పూర్వపక్షం చేసేలా, ఈ దేశ కుల వ్యవస్థకి ముస్లిం పాలకులు కారణమని, అంబేద్కర్ ముస్లింలను విస్మరించాడనే వికృత భాష్యంతో అంకురిస్తున్న దళిత ముస్లిం ఐక్యతను విచ్ఛిన్నపర్చే కుట్రలను చేస్తున్నవి. గత కొంత కాలంగా దళితులకు హిందూత్వ గుర్తింపును ఆపాదించేందుకు ప్రయత్నిస్తూనే హిందూ బ్రాహ్మణీయ అసమానతలతో కూడిన తాత్విక పునాదిని పెకిలించే అంబేద్కరిస్టు భావనను విస్మరింపజేసే యత్నాలు అంతే బలంగా జరుగుతున్నాయి.

విశ్వాసాలపరంగా, ఆచారాలపరంగా నిమ్నవర్గాల వారికి దగ్గర కావాలని ఆర్‌ఎస్ఎస్ చూస్తున్నది. కానీ సామాజిక అణిచివేత, వివక్షను అంతం చేసే విశాల లక్ష్యంతో కాదనేది సుస్పష్టం. అన్నింటికి మించి సామాజిక వికాసమే లక్ష్యంగా ప్రతిపాదించబడిన రిజర్వేషన్‌ల అంశాన్ని ఆర్థిక ప్రతిపాదికన అమలు చేయాలనే వాదనకు బలం చేకూర్చడానికి అనేక రాష్ట్రాల్లో అగ్రకులాల వారిని ముందుకు తోసి నడిపిస్తున్నది. పటేల్, జాట్, మరాఠీల వంటి అగ్రకుల ఆధిపత్య, రాజకీయ అధికారం కలిగిన శక్తులను సామాజిక, ఆత్మగౌరవ ఉద్యమాలకు విరుగుడుగా భావిస్తున్న సంఘపరివార్ అన్ని రకాల మద్దతును అందిస్తున్నది. మరోవైపు హిందూ అస్తిత్వం పేరుతో ముస్లిం క్రైస్తవులపై వెనకబడిన వర్గాలతోనే దాడులు చేయిస్తున్నది. ఈ దేశం మూలవాసులైన ఆదివాసులు తమ అస్తిత్వాన్ని నిలుపుకొనే, తమ కాళ్లకింద నేలను, నేలలో నిక్షిప్తమైన ఖనిజ నిక్షేపాలను కాపాడుకొనే పోరాటం చేస్తుంటే కార్పొరేట్‌ల ప్రోద్భలంతో, గ్రీన్ హంట్ పేరుతో విచ్చలవిడిగా హింసను ప్రయోగిస్తున్నా, వందలాది ఆదివాసులు చంపబడుతున్నా, లక్షలాదిగా నిరాశ్రయులవుతున్నా తన వనవాసీ కళ్యాణయోజన పేరిట నడిపిస్తున్న విద్యాశ్రమాల్లో హైందవాన్ని ప్రచారం చేస్తూ వారంతా హిందువులని బయటి ప్రపంచానికి చెప్పడమే తమ లక్ష్యం తప్ప వారిని ఉద్ధరించేందుకు, వారి ఉనికిని కాపాడేందుకు కాదనేది నిర్వివాదాంశం.

ఈ దేశంలో కొన్ని సామాజికవర్గాలకి, ముస్లిం మైనార్టీలకు చారిత్రకంగా పశుమాంసాన్ని తినే అలవాటు ఉన్నది. ఇది జీవనోపాధిగా, వ్యాపారంగా కూడా అనేక శతాబ్దాలుగా కొనసాగుతూ వస్తున్నది. మోడీ ప్రభుత్వం అండదండలతో గోరక్షణ దళాలు ఏర్పడి మనుషుల్ని చంపేసి ఆవుల్ని రక్షించే గొప్ప కార్యక్రమంలో నిమగ్నమైనాయి. చనిపోయిన జంతువుల ప్రత్యేకించి పశువుల చర్మం ఒలిచి, చెప్పులు, వాయిద్య పరికరాలు, ఇతర వస్తువుల్ని తయారుచేయడం దేశంలో అసంఖ్యాక దళితులకు కులవృత్తిగా తరాలుగా ఉన్నటువంటిదే. అకస్మాత్తుగా ఈ ప్రభుత్వంలో అది క్యాపిటల్ పనిష్మెంట్ అంత నేరం అయిపోయింది.

గోవు పవిత్ర జంతువని, గోమాతగా పూజిస్తారని దాని పాలు, గోమూత్రం ఔషధ గుణాలు కలిగి ఉంటాయని, దాన్ని చంపడం మహా నేరమని గోరక్ష దళాలపేరుతో హిందూ మతోన్మాదులు ముస్లింలపై, దళితులపై దాడిచేసి ప్రాణాలు తీస్తున్నారు. పశువుల పాలు ఏవైనా ఔషధ గుణాలు కల్గి మనిషికి ఉపయోగపడేవే. మరి ఒక్క ఆవు మాత్రమే

'పవిత్రమైన' జంతువని మిగతా జంతువులు ఏవీ పనికి రావనట్టుగా ప్రచారం చేస్తున్నారు.

నిజానికి పశువుల పాత్రలేకుండా భారత దేశంలో వ్యవసాయాన్ని ఊహించడమే అసాధ్యం. అన్ని రకాల పశువులు ప్రయోజనకరమైనటు వంటివే, ఉత్పత్తిలో శ్రమించేవే అయినప్పుడు గోవు మాత్రమే ఎందుకు పూజనీయం? ఎందుకు పవిత్రమైనది? అది హైందవ విశ్వాసం, బ్రాహ్మణుల ఆచార వ్యవహారాలలో భాగం కాబట్టి మొత్తంగా హిందువులకు పవిత్రమైన ఆవును వధించి తినడం 'మహా పాపం' అని, హైందవ ధర్మానికి 'మహాపచారమ'ని ఈ పాపానికి, అపచారానికి పాల్పడుతున్నది 'విదేశస్తు'లైన ముస్లింలు, బ్రాహ్మణ్యాన్ని అంగీకరించని అంబేద్కర్ వారసులైన దళితులే కాబట్టి వారిపైనా దాడులు చేసి హైందవాన్ని పరిరక్షించుకోవచ్చు అనే ప్రచారంతోనే ఇవి జరుగుతున్నాయి.

ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దాద్రిలో మహ్మద్ అఖ్లాక్ ఆవు మాంసం తిన్నాడని, నిల్వ పెట్టుకున్నాడని బయటకు ఈడ్చుకొచ్చి వందమందితో కూడిన మతోన్మాద మూక పాశవికంగా హత్య చేసింది. బిజెపి నాయకుల ప్రోద్బలంతోనే ఈ ఘటన జరిగిందని మీడియా, ఇతర నిజనిర్ధారణ సంఘాలు నిగ్గుతేల్చాయి. ఒకవేళ గోవును వధించి తినడం నేరం అయినప్పుడు, ఆయా చట్టాల ప్రకారమే శిక్షించే వీలున్నప్పుడు ఈ ఆటవిక న్యాయం ఏంటి? ఈ హింసోన్మాదులకు చట్టాలు, రాజ్యాంగంపట్ల ఎలాంటి గౌరవం లేవు కదా! దేశభద్రత, దేశఐక్యత అని అరిచే ఈ దేశభక్తులు దేశంలోని అంతర్గత అంశాలు చట్టపరిధిలోకి వస్తాయని ఎందుకు గుర్తించట్లేదు? హిందూ రాజ్యం చట్టాలు, రాజ్యాంగం వల్ల రాదని ఫాసిస్టు హింసా ప్రయోగం వల్లనే వస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారా?

చనిపోయిన ఆవు చర్మం వలిచినందుకు గుజరాత్‌లోని ఊనాలో దళితుల్ని నగ్నంగా కట్టేసి కొరడా దెబ్బలు కొట్టి తీవ్రంగా అవమానించిన సంఘటన దేశ వ్యాప్తంగా నిరసనలకి, ఆందోళనలకు దారితీసి గుజరాత్ ముఖ్యమంత్రి పీఠం నుండి ఆనంది బెన్ పటేల్ దిగిపోయేలా చేసింది. ఒక రాష్ట్రానికో, ప్రాంతానికో పరిమితమైనవి కావీ దాడులు. ఒక్క గోరక్షకులే కాదు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు, శ్రీ రామసేన మూకలు నూతన సంవత్సరం రోజును బహిష్కరించాలని, అది విదేశీ విష సంస్కృతి అని క్రైస్తవంతో ముడిపడిన ఆ సంస్కృతిపై దాడిచేయడం ద్వారా క్రైస్తవులు విదేశీయులని ఈ దేశవాసులు కారని ఈ దేశ హైందవ సంస్కృతికి మచ్చలాంటి వారని, వారిని శత్రువులుగా చూడాలని అంతః సందేశం ఈ దాడుల వెనక దాగి ఉంది. ప్రేమికుల దినంగా చెప్పుకొనే ఫిబ్రవరి 14న స్వేచ్ఛగా సంచరించే యువతీ, యువకులపైన దాడులు చేసి, బలవంతపు పెళ్లిళ్లు జరిపిస్తూ వారి హక్కుల్ని హరిస్తున్నాయి. మరోవైపు 'లవ్ జీహాది' పేరుతో ముస్లిం యువకులు హిందూ స్త్రీలను ప్రేమ పేరుతో మోసం చేస్తున్నారని దీన్ని అడ్డుకోకపోతే హిందూ జాతి అస్తిత్వానికే ముప్పు అని హిందూ మత విశ్వాసాలున్న వారిని రెచ్చగొట్టే కల్పితాన్ని ముస్లింలపై ద్వేషం పెరిగేలా ప్రచారం చేశారు. 'ఘర్ వాపసీ' అనే మరో విద్వేషపూరితమైన కార్యక్రమాన్ని రూపొందించింది సంఘ పరివార్. ఇస్లాం ఈ దేశ మతం కాదని ఆ మతంలో 'చేరిన' వారంతా వాపస్ రావాలనే పేరుతో మళ్లీ హిందూ మతంలోకి చేరడమనే తంతును చేపట్టాయి హిందూమత సంస్థలు.

ఇంతకు ఏ కులపు ఘర్‌లోకి రావాలో మాత్రం చెప్పలేదు! ముస్లిం మతంలో ఉన్నవాళ్లంతా ఆయా వెనుకబడిన కులాల వాళ్లే అని చెబుతున్న సంఘపరివార్ వాళ్ల రిజర్వేషన్ల అంశానికి వచ్చేసరికి మాత్రం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చెల్లవు అని వాదిస్తున్నది. హిందూ మతాన్ని, జాతీయతను కలగలిపి హిందూత్వ అంటేనే జాతీయత అనే అగ్రకుల వర్గాలా సంఘ శక్తులు ప్రచారం చేస్తున్నాయి. హిందూ జాతీయత వేరు, ఇండియన్ జాతీయత వేరు. మెజారిటీ మత భావజాలాన్నే జాతీయవాదంగా ప్రచారం చేస్తూ మెజారిటీ అభిప్రాయానికి కట్టుబడి వారి అడుగులకు మడుగులొత్తితేనే మైనార్టీలకు మనుగడ అనే బెదిరింపు ధోరణిని ఆర్‌ఎస్‌ఎస్ ప్రదర్శిస్తున్నది.

2002 లోనే బెంగుళూర్ సమావేశాల్లో సరిగ్గా ఇలాంటి తీర్మానమే చేసింది సంఘం. వన్ నేషన్ వన్ కల్చర్ – ఒకే జాతి, ఒకే సంస్కృతి అదే హిందూ సంస్కృతి అని బహిరంగంగానే ప్రకటిస్తూ ఇతర విశ్వాసాలను, మరే ఇతర సంస్కృతులను గుర్తించం అని తెగేసి చెప్పింది. ఈ నేపథ్యంలోనే కామన్ సివిల్ కోడ్ పేరుతో మైనారిటీలను బెదిరించి తన దారికి వచ్చేలా ప్రయత్నాలను మొదలుపెట్టింది బిజెపి ప్రభుత్వం.

స్త్రీల పట్ల వివక్ష, హింస ఒక్క ఇస్లాం మతంలోనే ఉన్నట్టు మిగతా మతాలన్నీ ప్రత్యేకించి హిందూ మతంలో వారికి ఏదో పెద్దపీట వేసినట్టు, స్త్రీ, పురుష సమానత్వం బ్రహ్మాండంగా అమలౌతున్నట్టు ఉమ్మడి పౌరస్మృతి పేరుతో ఒకే దేశం ఒకే చట్టం అంటూ మైనార్టీలకు ఈ దేశ చట్టాల పట్ల, ఐక్యతపట్ల గౌరవంలేదని అర్థం వచ్చే విధంగా వ్యవహరిస్తున్నది.

గోల్వాల్కర్ తన 'బంచ్ ఆఫ్ థాట్స్' అనే గ్రంథంలో ఈ దేశ సమగ్రత సమైక్యతకు మూడు ముప్పులు పొంచి ఉన్నాయని అవి ఒకటి ముస్లింలు, రెండు క్రైస్తవులు, మూడు కమ్యూనిస్టులని స్పష్టంగానే పేర్కొన్నాడు. అందుకే సంఘ పరివార్ సంస్థల్లో, వ్యక్తుల్లో ఈ మూడు వర్గాల పట్ల ద్వేషం, కోపం నరనరాన జీర్ణించుకొనిపోయాయి. ఒక దేశంలో సమాన ప్రతిపత్తి ఉన్న పౌరుడు తన విశ్వాసాల వల్లనో, సైద్ధాంతిక భావ జాలం వల్లనో శత్రువుగా పరిగణించబడడమే కాకుండా బెదిరింపులకు, దాడులకు గురౌతూ తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన పరిస్థితి. వీరసావర్కర్ తన 'హిందూత్వ – ఎవరు హిందువు?' – అనే పత్రంలో ఈ దేశం హిందువులకు పితృదేశం, పుణ్యభూమి అని పేర్కొంటూ ముస్లింలు, క్రైస్తవులు ఎన్నటికి ఈ దేశవాసులు కాలేరని చెప్పకనే చెబుతున్నాడు. ఆ సావర్కర్ వారసులే మత ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకొని సంకీర్ణ సహజీవన సంస్కృతిని, లౌకిక విలువల్ని ధ్వంసం చేసేపనిలో పడ్డారు. రోజూ దేశభక్తిని చాటుకోవాలని, ఈ దేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే అంటూ, రాజ్యాంగం అనివార్యం చేసుకుని జాతీయ గీతం పాడకపోయినా, జెండా వందనం చేయకపోయినా దేశ ద్రోహమే, భౌతిక దాడులకు అర్హులే! బుద్ధిజీవులు, హేతువాదులు, కవులు, కళాకారులు అంటే అస్సలు గిట్టదు. దేన్నీ ప్రశ్నించకుండా [illegible]కొని ఆమోదించాలి, ఆచరించాలి. కల్బుర్గి, పన్సారే లాంటి వాళ్ల హత్యలను సృజనకారులు, మైనారిటీలపైన జరుగుతున్న దాడులు దేశంలో పెరుగుతున్న అసహనం, భావప్రకటనా స్వేచ్ఛపై నిర్బంధంపై నిరసనగా కవులు, రచయితలు, కళాకారులు తమకు వచ్చిన అవార్డులు, పురస్కారాలను వాపస్ ఇవ్వడం కూడా దేశ ద్రోహంగానే స్వీకరించింది 'దేశభక్త' బృందం. తమిళ రచయిత పెరుమాళ్ మురుగన్ వ్రాసిన నవల

తెలంగాణలో మారని అభివృద్ధి నమూనా

రెండున్నర సంవత్సరాల తెలంగాణ పాలన ఏ మార్పులు తెచ్చిందో, ఏ మార్పులు తేలేదో విశ్లేషిస్తున్నారు

రాజేంద్రబాబు అర్విణి

దేశంలో 29వ రాష్ట్రంగా 2014లో అవతరించిన తెలంగాణ తన ప్రస్థానంలో రెండున్నర సంవత్సరాల మైలురాయి దాటింది. సుదీర్ఘ ప్రజాపోరాటం తర్వాత ఆవిర్భవించిన తమ కొత్త రాష్ట్ర రూపురేఖలు సరిదిద్దడానికి తెలంగాణ ప్రజలు ఉద్యమానికి రాజకీయ నాయకత్వం వహించిన తెలంగాణ రాష్ట్ర సమితికే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారు. ఒక గొప్ప ప్రజాఉద్యమ క్రమంలో అధికారానికి వచ్చిన ప్రభుత్వం గత పాలకుల కంటే భిన్నమైన పాలనా ప్రమాణాలను నెలకొల్పే ప్రయత్నం చేసిందా అన్నది తెలంగాణ ఉద్యమానికి దశబ్దాల పాటు ఇంధనంలా పనిచేసిన ఆలోచనాపరులను నేడు వేధిస్తున్న సమస్య. ప్రజాస్వామ్య సాంప్రదాయ ప్రమాణాల సంగతి అలా ఉంచితే, పాలనాక్రమం పట్ల సామాన్య ప్రజానీకం సంతృప్తిగా ఉన్నారా అన్నది మరోప్రశ్న. ఈ రెండో ప్రశ్నకు సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు 2016 డిసెంబర్ 14న తన నూతననివాసంలోని ప్రగతిభవన్‌లో జరిగిన కలెక్టర్ల సమావేశం లో మాట్లాడిన మాటల్లో సమాధానం దొరుకుతుంది. ఆయన కలెక్టర్లకు సమాచారం ఇస్తూ ప్రభుత్వం ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ప్రజలలో అసంతృప్తి గూడుకట్టుకునే ఉంటుంది. దీనికి కారణాలు ఏమిటో అన్వేషించండి అని సూచించారు. తన రెండున్నర సంవత్సరాల పాలనను నిష్పాక్షికంగా బేరీజు వేసుకుని ముఖ్యమంత్రి ఆ అభిప్రాయానికి వచ్చాడో లేదో తెలియదు కాని, తెలంగాణ ప్రజానీకం మాత్రం 'ఎవరు ప్రభుత్వంలోకి వచ్చినా ఇంతే... మా బతుకులు ఇలాగే ఉంటాయి' అన్న నిర్వేదంలోకి మెల్లమెల్లగా జారుకుంటున్నారన్నది వాస్తవం.

భిన్నమైన సంస్కృతి, సాంస్కృతిక, చారిత్రక అంశాలు కలిగిన ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలతో జతకట్టలేక, అన్ని రంగాలలో మోసానికి, దగాకు గురయి అతి కష్టంతో బయటకి వచ్చిన తెలంగాణ ప్రజానీకం 'ప్రత్యేక తెలంగాణలో ప్రజా రాజ్యం' వస్తుందని ఆశ పడ్డారు. తెలంగాణ రాష్ట్ర సమితి తన ఎన్నికల ప్రణాళిక – 2014 'చట్టబద్ద – పాలన – పౌర హక్కుల'ను వాగ్దానం చేసింది. 'నవ తెలంగాణ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యమే కీలకం. ప్రజాస్వామిక వ్యవస్థలు బలంగా ఉండాలని,

---

మాతోరుబాగన్ నిషేధించాలనే డిమాండ్, రచయితను వెంటాడి, వేధించిన తీరంతా ఈ అసహన సంస్కృతిలో భాగమే. చివరికి కనీ వినీ ఎరుగని రీతిలో 'నాలోని రచయిత మరణించాడు' అని స్వయంగా రచయితే ప్రకటించుకోవాల్సిన దుస్థితి.

సృజనకారులుగా, ఆలోచనాపరులుగా కొత్త ఆలోచనలు కొత్త ప్రశ్నలు వేయకూడదు. సనాతన ధర్మాన్ని కీర్తిస్తూనో 'దైవత్వం' చుట్టూ పేరుకుపోయిన, పాచిబడిన పాతనే పాడాలి తప్ప కొత్త రాగాలు నిషేధం. సాహిత్యం అంటే మతం, దైవం చుట్టే తిరగాలి తప్ప మనిషి కేంద్రంగా అక్షరాల సృష్టి జరగకూడదు. శ్రమ సౌందర్యంపై కవిత్వం కళలూ రాకూడదు. మనిషిని 'సృష్టి'ంచిన దేవుడికే అన్నీ చెందాలి, మిగతాదేదీ చెల్లనేరదు. చెల్లించాలని ప్రయత్నిస్తే 'మూల్యం' తప్పదు. సనాతన జపంతో సమాజమెప్పుడు నిలువనీరులా ఉండాలి. కుళ్లి కంపుగొట్టిన 'చలనా'నికి ప్రయత్నించొద్దనేది సంఘ భావజాలం.

ఇంత చేసినా ఈ వీర 'స్వదేశీ' వాదులు ప్రపంచీకరణ నయా ఉదారవాద మార్కెట్ శక్తులకు దాసులే. కమ్యూనలిజం-మార్కెట్ కలిసి మట్టి మనిషిని పిప్పి పీల్చిచేస్తున్న విధానాలకు ఈ మత ఛందస శక్తులకు ఎటువంటి విభేదం లేదు. నేను హిందూ జాతీయవాదిని అని గర్వంగా ప్రకటించుకొని 'అభివృద్ధి' కోసమే అన్నట్టు ఆ దేశం ఈ దేశం తిరిగి పెట్టుబడిదారులకు తలుపుల్నేకాదు, గోడల్ని కూడా కూల్చేసి మరీ పెట్టుబడులను పిలుస్తుంటే ఈ స్వదేశీయుల స్వరపేటికలేమైనాయి? విదేశీయులు, విదేశీ సంస్కృతి అంటూ దాడులు చేసే ఈ దేశ భక్తులు, విదేశీ పెట్టుబడి, విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, విదేశీ ఆయుధాలు, విదేశీయులకు దేశాన్ని మార్కెట్‌గా అప్పగించడం వల్ల సంస్కృతి పాడవుతుందనే స్పృహలేదా? లేదా మెజారిటీ మతోన్మాద శక్తులు మార్కెట్‌తో మిలాఖత్ అయి స్వదేశీ సహజ వనరులను హారతి పళ్లెంలో పెట్టి అర్పిస్తున్నారా? ఆధ్యాత్మిక పీఠాలను పదిలపర్చుకునేందుకు అధికార పీఠాల్లో కూర్చొని సామ్రాజ్యవాదులకు దాసోహం అంటున్నారెందుకు? ఆర్థిక పీఠాలు-ఆధ్యాత్మిక పీఠాలు కూడబలుక్కొని అల్పజీవుల మీద నోట్ల రద్దు పిడుగుల్ని కురిపిస్తున్నారు. కార్పొరేట్లకు కట్టుబానిసలుగా చేసే కుట్రను 'నల్ల' ధనం, అవినీతి ఉగ్రవాదంపై యుద్ధంగా ప్రజల మెదళ్లలో బంబార్డ్ చేస్తూ దోపిడీని మరచేలా చేయడం మోడీ మార్క్ ఫాసిస్టు పాలన.

సామాజిక తిరోగమన విధానాన్ని, ఆర్థికంగా నయా ఉదారవాద వికృత సాంగత్యంలో ప్రజాజీవితాన్ని అతలాకుతలం చేస్తూ, మరోవైపు సాంస్కృతికంగా అప్రకటిత అత్యవసర స్థితిని విధించింది మోడీ సర్కార్. ప్రగతిశీల ఉద్యమాలు, ఆత్మగౌరవ పోరాటాలు మరింత పదునెక్కకపోతే ఏ పురోగతి ఉండదు కదా మిగిలేదీ అధోగతే!

(రచయిత ఆంగ్ల ఉపన్యాసకులు) వీ

పౌర సమాజం ప్రజా సంఘాలు విద్యార్థి యువజనులు, దళిత బహుజనులు, మహిళలు, అన్ని సమాజిక వర్గాలు కలిసి కట్టుగా నడవాలని టిఆర్ఎస్ కోరుకుంటుంది' అని ఎన్నికల మేనిఫేస్టోలో పేర్కొన్న టిఆర్ఎస్ పార్టీ, ఆచరణలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం కావడానికే దోహదపడింది కాని, అవి బలపడడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థ నిజమైన అర్థంలో మనుగడ సాగించడానికి ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వంగా సహకారం అందించలేదు.

తెలంగాణ పూర్వ వైభవ పునాదుల మీద నిలబడి, ప్రజల దృక్పథంతో ప్రజల ప్రయోజనాలే పరమావధిగా జరిగే అభివృద్ధి క్రమంలో తెలంగాణ పునర్నిర్మాణానికి కృషి చేస్తామన్న మాటపై అధికారం చేజిక్కుంచుకున్న తెరాస తన రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రజలను, మేధావులను దూరం చేసుకుంది. 'తెలంగాణ మేధావుల, విషయ నిపుణుల భాగస్వామ్యంతో, పౌర సమాజం పర్యవేక్షణలో ప్రణాళికను సమగ్రంగా అమలు చేస్తామని' ప్రకటించింది. కాని ఆచరణలో తెలంగాణకు నాయకత్వ కొరతను, నాయకుల కొరతను తెచ్చిపెట్టింది.

తెరాస తన ప్రభుత్వంలో పెద్దపీట వేసింది ఒక్క పోలీసు వ్యవస్థకు మాత్రమే అని చెప్పవచ్చు. అయితే, పోలీసు వ్యవస్థలో కింది స్థాయి ఉద్యోగులు అధికారుల పట్ల అణిగిమణిగి విధేయులుగా ఉండే పరిస్థితి నెలకొని ఉన్నందున పైస్థాయి ఉద్యోగుల అధికారం స్థిరీకరించబడ్డది. కింది స్థాయి ఉద్యోగులు తీవ్ర అణిచివేతకు గురవుతున్నారన్న విషయానికి సబ్ ఇన్స్పెక్టర్ల వరుస ఆత్మహత్యలే నిదర్శనం. నయీం నేర సామ్రాజ్యాన్ని కూల్చడం ప్రశంసనీయమే కాని, రెండు దశాబ్దాలుగా నయీం అంటకాగిన పోలీసు అధికారులలో ఏ ఒక్కరికీ ఇసుమంత కష్టం కూడా కలగకపోవడం ఏ విలువలకు తార్కాణం! పోలీసులపై చర్యలు లేవు, అలాగే నయీంకు ఛత్రం పట్టిన రాజకీయ నాయకులపై కూడా చర్యలు లేవు. నయీం సహచర్యంలో లబ్ది పొందిన ఒకరిద్దరు బడా నాయకులపై చర్యలు తీసుకుంటే సిఎం కెసిఆర్‌కు రాజకీయంగా నష్టమేమీ ఉండదు. పైగా ప్రజలలో మంచి పేరు తెచ్చుకునే అవకాశమూ ఉంటుంది. కాని, రాజకీయ నాయకులపై చర్య తీసుకుంటే, పోలీసు అధికారుల మాటేమిటి అన్న ప్రశ్న ఉదయిస్తుంది. కాబట్టి అందుకు వెనకడుగు వేస్తున్నట్లు కనిపిస్తున్నది.

తెలంగాణ రాజకీయ యవనికపై ఒక్క కెసిఆర్ బొమ్మ మాత్రమే కనిపించాలన్న లక్ష్యంతో తెరాస పనిచేస్తున్నట్లు కనిపిస్తున్నది. పార్లమెంటరీ పార్టీల నాయకుల్లో కూడా లొంగుబాటు తనం చోటుచేసుకుంటున్నది. ఒకప్పుడు బలమైన ప్రభుత్వాధినేతగా పేరున్న వైఎస్ రాజశేఖరరెడ్డినే ముప్పు తిప్పలు పెట్టిన చరిత్ర తెలంగాణ కాంగ్రెస్ నాయకులది. ఆ కాలంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు అసెంబ్లీలో, పత్రికలలో ప్రకటనలకే పరిమితమయ్యారు కాని, కోర్టు కెళ్లింది, వకీళ్లకు పూర్తి సమాచారం అందించింది తెలంగాణ కాంగ్రెస్ నాయకులే. జగన్ అక్రమాస్తుల చిట్టా విప్పింది అప్పటి కాంగ్రెస్ ఎంఎల్ఏ శంకర్రావు అన్న సంగతి మర్చిపోకూడదు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరగబోయే నష్టాలను ఏకరువు పెడుతూ దానికి వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసింది ఖైరతాబాద్ ఎంఎల్ఏ పి. జనార్ధన్ రెడ్డి. వైఎస్‌కు వ్యతిరేకంగా తన చతురోక్తులతో, హాస్యంతో ఎప్పుడూ వార్తల్లో నిలిచేవాడు వి. హెచ్. ఆ వాతావరణం ఇప్పుడు అధికార పక్షంలో అసలు లేదు, ప్రతిపక్షంలోనూ కనుమరుగయింది. వరవర రావు నాయకత్వంలోని ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక సమావేశానికి అనుమతి నిరాకరించడం, ప్రతిపక్షం కాదు తాను ప్రజాపక్షమేనని చెప్తున్న జెఎసి ఛైర్మన్ కోదండరామ్‌కు ప్రజా సమస్యలను నివేదించడానికి కనీసం ఇంటర్వ్యూ కూడా నిరాకరించడం, టఫ్ కార్యాలయానికి తాళం వేసి విమలక్కను వేధించడం లాంటి చర్యలు కెసిఆర్ పాలనలో ప్రజాస్వామ్య విలువలకంటే పోలీసు ప్రమాణాలకే పెద్దపీట అని అర్థం అవుతుంది.

కాలం గడుస్తున్నా కొద్దీ కెసిఆర్ ప్రాధాన్యతలు మారిపోతున్నట్టు కనిపిస్తున్నది. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మారుస్తానని మేనిఫెస్టోలో వాగ్దానం చేశారు. లండన్‌కు థేమ్స్ నది, ఢిల్లీకి యమునా నది లాంటిదే హైదరాబాద్‌కు మూసీ నది అన్నారు. మూసీని ప్రక్షాళనం చేసి సర్వాంగ సుందరంగా మారుస్తామన్నారు. హైదరాబాద్‌లో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమణలో ఉన్నాయి. వందలాది చెరువులు అడుగంటిపోయి ఉన్నాయి. రోడ్ల సంగతి, ట్రాఫిక్ ఇబ్బందుల విషయం కథలు కథలుగా చెప్పుకోవచ్చు.

డా. బి.ఆర్. అంబేద్కర్ మాటల్లో హైదరాబాద్ దేశ[illegible] రాజధాని మనగలిగే హోప్ సిటి. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటి యువకుడు, సమర్థుడుగా పేరున్న కెటిఆర్‌ను మున్సిపల్ శాఖ మంత్రి నియమిస్తే హైదరాబాద్ నగరానికి పూర్వ వైభవం తెస్తాడని ప్రజ ఆశించారు. కాని ఆయన చేసిందేమిటి? జిహెచ్ఎంసి ఎన్నికలలో తెరాసను గెలుపించుకొని, ఇక తనపని అయిపోయిందన్నట్లుగా హైదరాబాద్ రోడ్ల సంగతి, డ్రైనేజ్ సంగతి, ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమణలో ఉన్న ప్రభు భూముల సంగతి గాలికి వదిలేశాడు. కాంట్రాక్టర్లకు, రాజకీ నాయకులకు, మున్సిపల్ అధికారులకు మధ్య ఉండే అనైతిక బంధం చెక్కు-చెదరనట్లుగానే కనిపిస్తున్నది. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మారుస్తానని మాటిచ్చిన కెసిఆర్ ముఖ్యమంత్రి నివాసాన్ని రాజ ప్రసాదాన్ని తలపించే విధంగా మార్చుకొని హైదరాబాద్‌ను మరిచిపోయాడు.

కెజి టు పిజి వరకు ఉచిత నిర్బంధ విద్య అమలు చేస్తానని చెప్పిన తెరాస ప్రభుత్వ రంగంలో ఉన్న యూనివర్శిటీలను పటిష్ఠం చేసేది అటుంచి ప్రైవేట్, విదేశీ యూనివర్శిటీలను అనుమతించేందుకు తొందరపడుతున్నది. విద్యావంతులు, విద్యారంగ నిపుణులు విధానాన్ని రూపొందిస్తారని, ప్రభుత్వం కేవలం దాని అమలు బాధ్యతను మాత్రమే స్వీకరిస్తుందని వినయంగా ప్రణాళికలో [illegible] ఉన్న యూనివర్శిటీలు, విద్యాలయాలు బాగు చెయ్యండని, స్థాయిలలో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయండని, ప్రైవేట్ విద్యా సంస్థలను నియంత్రణలో ఉంచమని విద్యా వంతులు, విద్యారంగ నిపుణులు కంఠంతో ఎలుగెత్తి చాటుతున్నా పెడచెవిన పెట్టడం ప్రభు వంతైపోయింది. విద్యార్హతలున్న నిరుద్యోగ యువతకు కాం[illegible] ఉద్యోగులకు మధ్య వైరుధ్యం పరిష్కరించి అందరికీ ఉద్యో కల్పిస్తామని, కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ చే చేసిన వాగ్దానం నెరవేర్చడానికి ఇంకా ఎంత కాలం పడుతుందో పరిస్థితిలో ప్రభుత్వమే లేదు.

ప్రభుత్వం కొలువుదీరిన తొలినాళ్లలోనే అట్టహాసంగా ప్రారంభించి, దళితులకు 3 ఎకరాల భూమి కార్యక్రమం అత్తెసరుగా ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో 2,236 దళిత కుటుంబాలకు భూ పంపిణీ చేసి చేతులు దులిపేసుకున్నారు. తెలంగాణలో 14 లక్షల దళిత కుటుంబాలు ఉన్నాయని, 54 లక్షల 9 వేల మంది దళితులు ఉన్నారని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. గ్రామాలలో దళితులు ఎదుర్కొంటున్న పలు జీవిత సమస్యలకు ఇదే పరిష్కార మార్గంగా ఎన్నికల ప్రణాళికలో చెప్పిన టిఆర్ఎస్ పార్టీ నీటి వసతిలేని, రాళ్లమయమైన నిస్సారమైన భూమిని కేవలం రెండువేల దళిత కుటుంబాలకు పంచి తన బాధ్యత తీరిపోయిందన్నట్లు మౌనం వహించింది.

ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీటి వసతి కల్పిస్తామని, మొత్తం మీద ఒక కోటి ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పిస్తామని పదే పదే వాగ్దానం చేస్తున్నారు. వాగ్దానం చేస్తున్నప్పుడు మాటల్లో ఉన్న వాడి, వేడి చేతల్లో లేదని ఈ రెండున్నర సంవత్సరాలలో రుజువయింది. వ్యవసాయానికి నీటి పారుదల వసతి కల్పించడంలో కొంత భూమి ముంపుకు గురవుతున్నది. కొంత మంది రైతులు నిర్వాసితులవుతున్నారు. నిర్వాసితులకు సంబంధించి ఇంత వరకు వచ్చిన చట్టాలలో అన్నింటికంటే మెరుగైనది 2013లో పార్లమెంట్ ఆమోదించిన చట్టం అని చాలా మంది అభిప్రాయ పడుతున్నారు. ఈ పరిస్థితులలో తెలంగాణ ప్రభుత్వం నిర్వాసితుల కోసం వేరొక ప్రభుత్వ జిఓ తీసుకురావడం, దానిని గోరంతలు కొండంతలుగా చేసి అబద్దాలు ప్రచారం చేయడం అనుమానాలకు దారి తీసింది. ఈ విషయంలో ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కోరుతున్నదని వ్యవసాయ దారులు నమ్మడం లేదు.

'తెలంగాణ సంస్కృతిని పాఠ్యాంశంగా చేర్చి బోధించడం జరుగుతుంది' అన్న హామీని తుచ తప్పకుండా అమలు చేయడం సంతోషించదగ్గ విషయం. తెలంగాణ ఉద్యమానికి ఉన్న బలమైన సాంస్కృతిక కోణాన్ని గౌరవించి తెలంగాణ సంస్కృతిని వ్యాపింప చేయడానికి తీసుకున్న చర్యలు హర్షణీయం. తెలంగాణలో నియమింపబడే ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ చరిత్ర, ఉద్యమ ప్రస్థానం, సాహిత్య సాంస్కృతిక విషయాలను పరీక్షాంశాలుగా చేర్చడం మంచి పరిణామం. అదే విధంగా మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ దార్శనికతకు ఉదాహరణలే కాని, అవి ఆచరణలో ఏ విధమైన ఫలితాలు సాధిస్తాయో విశ్లేషించడానికి ఈ రెండున్నర సంవత్సరాల కాలం సరిపోదు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా రూపొందించడమే తమ లక్ష్యంగా చెప్పుకున్న కెసిఆర్ గాని, తెలంగాణ రాష్ట్ర సమితి గాని తాము ఎంచుకున్న అభివృద్ధి నమూన ఇతర పార్టీలు ఎంచుకున్న దాని కంటే ఏ విధంగా భిన్నమైనదో ఎక్కడా చెప్పలేదు. తెలంగాణ రాష్ట్రం అమలు పరుస్తున్న పారిశ్రామిక విధానం, వ్యవసాయ విధానం గతంలోని తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలుపరిచిన విధానాలకు ఏమాత్రం భిన్నం కాదు.

డిసెంబర్ చివరి వారంలో రాష్ట్ర శాసనసభ, శాసనమండలిలో హడావుడిగా 'భూసేకరణ, పునరావాసం, పరిష్కారాలలో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు (తెలంగాణ సవరణ) బిల్లు - 2016'ను ఆమోదించాయి. తెలంగాణ రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాలకు ఇది పరాకాష్ట. 2013లో పార్లమెంటు ఆమోదించిన చట్టంలోని అంశాల ప్రకారం ప్రభుత్వానికి భూమిని ధారాదత్తం చేయాలా వద్దా అన్న విషయంలో రైతుకు కొంత వెసులుబాటు ఉండేది. రైతుల దీర్ఘకాల పోరాటాల ఫలితంగా ఆ చట్టం రూపొందించబడింది. ఆ చట్టం రూపకల్పనలో ప్రధానపాత్ర వహించిన రైతుల ఆకాంక్షలు, త్యాగాలు, పోరాటాలను విస్మరించి తెరాస ప్రభుత్వం ఆ సవరణకు చట్టరూపం ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ఈ సవరణ బిల్లులో రైతు స్వేచ్ఛను హరించే క్లాజులు ఉన్నాయని పత్రికల ద్వారా తెలుస్తున్నది. ఈ బిల్లును ఆమోదం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తన విధేయత ను ప్రకటించుకున్నది కూడా. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉనికిలోకి వచ్చిన ఈ చట్టంలోని కొన్ని అంశాలకు వ్యతిరేకంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్డినెన్స్ కూడా తెచ్చింది. బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్తాన్‌లు 2013 భూసేకరణ చట్టానికి తూట్లు పొడిచే సవరణలు చట్ట రూపంలో తెచ్చుకున్నాయి. అదే బాటన కెసిఆర్ ప్రభుత్వం పయనించి నరేంద్రమోడీకి తన స్వామిభక్తిని ప్రకటించింది. రైతు ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరించిన ఏ ప్రభుత్వము తన మనుగడ సాధించలేక పోయిందన్నది చారిత్రిక సత్యం.

తెలంగాణ ప్రజలలో, భౌగోళిక ప్రాంతంలో ఎన్నో అనుకూలతలు, కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. అనుకూలతలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతికూలతల వల్ల వచ్చే నష్టాన్ని తగ్గించుకుంటూ అభివృద్ధి నమూనాను మార్చుకొని ఉత్పత్తి కేంద్రంగా ఉండే పారిశ్రామికీకరణకు ప్రాధాన్యం ఇస్తూ, సమష్టి వ్యవసాయాన్ని ప్రోత్సహించే వ్యవసాయ విధానాన్ని అవలంబిస్తే రాబోయే రెండున్నర సంవత్సరాల కాలంలో అయినా ప్రజలలో పెల్లుబుకుతున్న అసంతృప్తి కొంత చల్లారే అవకాశం ఉంది. పాత పాలనా విధానాలు కాకుండా, ప్రజల ఆకాంక్షలకు ప్రాధాన్యమిస్తూ, ప్రజల అవసరాల ప్రాతిపదికగా పరిపాలన సాగిస్తే తెరాస తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసిన విధంగా సుపరిపాలనకు మార్గం వేసుకోవచ్చు.

(రచయిత జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్) వీ

రచయితలకు సూచన : తక్షణ, సమకాలీన అంశాలపై రచనలు చేసి ఆ సంచికలోనే రావాలనుకొనే రచయితలు 20వ తేదీ లోగా పంపగలిగితేనే మరుసటి నెల సంచిక కోసం పరిశీలించడం సాధ్యమవుతుంది. ఆ తరువాత వచ్చిన రచన, అంశం ఎంత ముఖ్యమైనదైనా పరిశీలించడం, ముద్రణకు సిద్ధం చేయడం అసాధ్యమవుతుంది. రచయితలు గుర్తించగలరు. మరొక పత్రికకు పంపిన, మరొక పత్రిక పరిశీలనలో ఉన్న, మరొక పత్రిక ప్రచురణకు ఆమోదించిన రచనను వీక్షణంకు పంపగూడదు. - సం.

మహత్తర శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం

దేశీయ, అంతర్జాతీయ రాజకీయార్థిక పరిస్థితుల నేపథ్యంలో మావో చైనాలో శ్రామికవర్గ సాంస్కృతిక విప్ల[illegible], ఎందుకు నిర్వహించారో, దాని ప్రభావం భారత విప్లవోద్యమం మీద ఏమిటో వివరిస్తున్నారు వరవర [illegible].

చైనా మహత్తర శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం (1966-76) కార్మిక వర్గ విప్లవాల్లో మూడవదిగా చారు మజుందార్ పరిగణించాడు. ఆయన దృష్టిలో బోల్షివిక్ విప్లవం (1917), జనచైనా విప్లవం (1949) తర్వాత అంతటి ప్రాధాన్యం గల విప్లవమది.

విలియం హింటన్ విశ్లేషణలో గ్రేట్ ప్రొలిటేరియట్ కల్చరల్ రెవల్యూషన్ (జిపిసిఆర్)కు బోల్షివిక్ విప్లవంతో దగ్గరి పోలికలున్నాయి.

సారాంశంలో వర్గపోరాటాలన్నీ దోపిడీవర్గంపై దోపిడీ పీడనలకు గురవుతున్న వర్గాలు చేసేవే అయినప్పటికీ - తిరోగమన భావాలపై పురోగామి భావాలు చేసే పోరాటం కూడ అందులో ఇమిడి ఉంటుంది. వర్తమాన వ్యవస్థలోనే గతకాలపు వ్యవస్థ తాలూకు భావజాలం కొనసాగుతూ ఉంటుంది. అదే సందర్భంలో ఆగామికాలపు పురోగమన భావజాలం కూడా రూపొందుతూ ఉంటుంది. ఎందుకంటే ఏ వ్యవస్థ కూడ అందులో ఉండే ఉత్పత్తి సంబంధాలవల్ల స్థిరంగానూ, అచలంగానూ ఉండేది కాదు. అది నిరంతరం చలనంలోనూ, అంటే ఘర్షణలోనూ, అందువల్ల మార్పు దిశగా సాగుతూ ఉంటుంది. ఇందులో ఘర్షణపడే ఉత్పత్తి సంబంధాలు, వాటి తాలూకు భావజాలం జయాపజయాల మీద సమాజ పురోగతి ఆధారపడి ఉంటుంది. అది సరళరేఖలా సాఫీగా సాగేది కాదు. ప్రజలే చరిత్ర నిర్మాతలయినప్పటికీ ప్రజల స్వీయ మానసిక ఆకాంక్షలకు అనుగుణంగా కూడ చరిత్ర నిర్మాణంకాదు. చరిత్ర గతితార్కిక చలన సూత్రాలకనుగుణంగా, దేశకాల పాత్రలను బట్టి, భౌతిక పరిస్థితుల పరిపక్వతను బట్టి సమాజ పురోగమనం సాగుతూ ఉంటుంది.

వర్తమాన వ్యవస్థలోనే గత, ఆగామి భావాల ఘర్షణ అన్నపుడు లేదా తిరోగమన, పురోగమన శక్తుల సంఘర్షణ అన్నపుడు అది రివిజనిస్టు, విప్లవ భావాల మధ్యన సంఘర్షణ అని అర్థం. ఈ రాజకీయ పరిభాష మార్క్సిజం ఒక తత్వశాస్త్రంగా, శాస్త్రంగా, గతితార్కిక చారిత్రక భౌతికవాద సిద్ధాంతంగా ఆచరణలో రుజువయిన తర్వాత ప్రచలితమవుతున్నప్పటికీ వర్గసమాజంలో వర్గపోరాటాలు ప్రారంభమైనప్పటి నుంచీ ఈ తిరోగమన, పురోగమన భావజాలాల ఘర్షణను రివిజనిస్టు - విప్లవభావాల ఘర్షణగా మనమిప్పుడు విశ్లేషించవచ్చు.

మావో నాయకత్వంలో జిపిసిఆర్ అట్లే, లీ షావ్ చీ నాయకత్వంలోని రివిజనిస్టు భావజాల శిబిరానికి మూలాలు కృశ్చేవ్ సిద్ధాంతంలోనే కాదు, కన్ఫ్యూషియస్ భావజాలంలో కూడ చూసింది. కన్ఫ్యూషియస్ కాలంలో ఆయనను చూసిన రైతాంగం ఆయన గురించి చేసిన పరిశీలన జిపిసిఆర్ కాలంలో చాల ప్రచారంలోకి వచ్చింది. కన్ఫ్యూషియస్ ఎప్పుడూ తన శిష్యులను వెంటేసుకొని బోధిస్తూ నడుస్తూ ఉండేవాడట. ఆయన నడక వేగాన్ని అందుకోలేక వెనుకబడిన శిష్యులు అక్కడ వ్య[illegible] నిమగ్నమై ఉన్న రైతులను ఆయన జాడ అడిగితే '[illegible] చేతులు ఊపుతూ వాగుతూ వేగంగా నడిచే మని[illegible] ఆయనను పోల్చుకోవడానికి అడిగే వాళ్లట. రైతాం[illegible] మనుషులకు చేతులు పనిచేయడానికి ఏర్పడినాయ[illegible] పాల్గొనడం వల్ల ఏర్పడింది. ఆహారాన్వేషణలో భాగంగా ఉత్[illegible] క్రమంలోనే చేతులు ఏర్పడి మెదడు వికసించిందనేం[illegible] కలగక పోవచ్చుగానీ చేతులు పనిచేయడానికున్నాయ[illegible] తెలుసు.

జిపిసిఆర్ ప్రతిపాదించిన ముఖ్యమైన సిద్ధాంత[illegible] - [illegible] అభివృద్ధి, ప్రయోగం, వర్గపోరాటం ప్రాతిపదిక[illegible] పోరాటం ఉత్పత్తి సంబంధాల్లో శ్రమ పాత్ర యొక్క ఉ[illegible] షావ్ చీ నాయకత్వంలో సోషలిస్టు నిర్మాణానికి వ్య[illegible]రేకంగా [illegible] నీరులా ప్రచారమవుతూ అమలవుతూ వస్తున్న భా[illegible] 'అ[illegible] భావజాలం. ఉత్పత్తిలో అభివృద్ధి, ప్రయోగాలు - [illegible] పడి నూరుపూలు వికసించడంగా కాకుండా - కే[illegible] వికసించడంగా ఉద్దేశపూర్వకంగానూ, అనుద్దేశ[illegible] చేసుకున్న భావజాలం. 'ఏ పిల్లి అయితేనేమిటి? [illegible] అనే భావజాలం. జిపిసిఆర్ అభివృద్ధి - ప్రయో[illegible] వర్గపోరాటం కావాలన్నపుడు 'రెడ్ అండ్ ఎక్స్పర్ట్' [illegible] ప్రతిపాదించింది. రివిజనిస్టులు ఎక్స్పర్టైజ్ మీద[illegible]

1904 నుంచి 1917 ఫిబ్రవరి దాకా, [illegible] మెన్షివిక్కులకు, బోల్షివిక్కులకు మధ్యన వచ్చి[illegible] ఆచరణపరమైన భావఘర్షణతో విలియం హింట[illegible] ముఖ్యంగా 1966 నుంచి 71 వరకు జరిగిన [illegible]

జిపిసిఆర్ ఏకకాలంలో రెండు స్థాయిల్లో వర్గ[illegible] వలసి వచ్చింది. ఒకటి - 1917 ఫిబ్రవరి-అక్టోబర్‌ల మధ్య[illegible] నాయకత్వంలోనైనా, కార్మికవర్గేతర దోపిడీ పీ[illegible] పాలన కూడ ఉన్న రోజుల్లో వ్యక్తిగత ఆస్తి భా[illegible] ప్రతిబంధకాలను బోల్షివిక్ పార్టీ అధిగమించడా[illegible] పోరాటం వంటిది శ్రామికవర్గం లేదా జిపిసిఆ[illegible] ప్రసిద్ధులైన రెడ్‌గార్డ్స్ - బూర్జువావర్గంతో, బూర్జు[illegible] చేయవలసి వచ్చిన పోరాటం. రెండవది 1956లో [illegible] ప్రతిపాదించబడిన వర్గసామరస్య సిద్ధాంతంతో పోరాట[illegible]

సరిగ్గా అదే సమయంలో చైనా విప్లవం [illegible]

ప్రవేశించింది. 1949లో చైనా విప్లవం విజయవంతమై జనచైనా ఏర్పడి నప్పటికీ 1949 నుంచి 56 వరకు అది నూతన ప్రజాస్వామిక విప్లవదశ. కార్మికవర్గ నాయకత్వంలో సామ్రాజ్యవాద, భూస్వామ్య దళారీ నిరంకుశ దోపిడీకి గురైన ఇతర వర్గాల పాలన కూడ ఈ ఏడేళ్లకాలం కొనసాగింది. అంటే సన్నకారు చిన్నకారు రైతుల నుంచి ధనిక రైతు వరకు, జాతీయ బూర్జువా వరకు నూతన ప్రజాస్వామిక విప్లవ దశలోని ఐక్యసంఘటనలో కొనసాగుతారు. పూర్తిగా వ్యక్తిగత ఆస్తి రద్దుకాదు. దీనిని రెండు కాళ్ల మీద నడిచే కాలంగా మావో అభివర్ణించాడు. వ్యవసాయం ఒక కాలు, ఆ కాలి నడకకు ఆలంబనగా బలాన్నిచ్చేదిగా సాగే మరొక కాలు పరిశ్రమ. వ్యవసాయాభివృద్ధికి సహాయపడే పరిశ్రమలు నెలకొల్పడం. కమ్యూన్‌లు ఏర్పరచి సహకార, సమష్టి భావాలను కార్మికవర్గ నాయకత్వంలో పెంపొందించడం.

వ్యక్తిగత ఆస్తి ఒక మేరకైనా కొనసాగడమంటే సంచయభావం కొనసాగడమే. వ్యక్తిగత ఆస్తి భావనకు, సమష్టి భావనకు నిరంతరం చర్చ, ఘర్షణ కొనసాగి వ్యక్తిగత ఆస్తి రద్దు వైపు చైతన్యాన్ని పెంపొందించ లేకపోతే కార్మికవర్గ నాయకత్వం బలహీనపడుతుంది.

నూతన ప్రజాస్వామిక విప్లవ దశలో కార్మికవర్గ చైతన్యం ఉన్నవాళ్లే కాకుండా సామ్రాజ్యవాద, భూస్వామ్య దళారీ నిరంకుశ దోపిడీ పీడనకు, అణచివేతకు గురయ్యే వర్గాలన్నీ - జాతీయ బూర్జువావర్గం వరకు, ధనిక రైతు వరకు ఒక ఆదర్శప్రాయమైన సోషలిస్టు వ్యవస్థను కోరుకుంటారు. ముఖ్యంగా పెటీ బూర్జువా వర్గం, బుద్ధిజీవులు, మేధావులు దోపిడీ పీడన అణచివేతలు ఉండని ఆ సామ్యవాద సమాజం గురించిన కలలు కంటారు. ఆ గమ్యంపైన అభిమానంతోనే విప్లవాన్ని సమర్థిస్తారు, విప్లవంలో తమవంతు పాత్ర నిర్వహిస్తారు. కానీ నూతన ప్రజాస్వామిక దశలో ఉత్పత్తి శక్తులు ఉత్పత్తిని, ఉత్పత్తి సాధనాలను స్వాధీనం చేసుకునే దశగా సాగుతున్నప్పుడు కూడ కొనసాగుతున్న వ్యక్తిగత ఆస్తి ఆకర్షణలో చిక్కుపడిపోతారు.

అందుకే బ్రిటిష్ చరిత్రకారుడు మాక్స్‌వెల్ 1971లో నిక్సన్ పర్యటనకు ముందు చైనాకు వెళ్లినప్పుడు కమ్యూన్‌లో పని చేసే ఒక రైతునడిగినప్పుడు రైతు బూర్జువా భావజాలం అనే మాటకు స్వార్థం అని, ప్రొలిటేరియట్ అనే మాటకు స్వార్థ త్యాగమని తాను అర్థం చేసుకున్న పద్ధతిలో భావాన్ని వివరించాడు.

కమ్యూనిస్టులంటే ఒక్క మాటలో అర్థం చెప్పమన్నప్పుడు ప్రజలకు సేవ చేసేవారు అని చెప్పినట్లుగానే కమ్యూనిస్టులంటే కమ్యూన్ భావాన్ని, సమష్టి భావాన్ని కలిగి ఉండేవాళ్లు, కలిగించేవాళ్లు అనే అవగాహన కూడా జిపిసిఆర్ ముందుకు తెచ్చింది. జిపిసిఆర్ ముందుకు తెచ్చిందంటే అదే మొదటిసారి తెచ్చిందని కాదు. పారిస్ కమ్యూన్‌లో 70 రోజుల పాటు కమ్యూనార్డులు ఆచరించిన ఆదర్శం గాని, రష్యా విప్లవంలోను, సోషలిస్టు నిర్మాణంలోను బోల్షివిక్ పార్టీ ఆచరించిన, ప్రచారం చేసిన భావజాలం కూడా అదే.

జిపిసిఆర్ 1966 నుంచి 71 వరకు కొనసాగిన మొదటి దశ అది. ప్రొలిటేరియట్ అంటే శ్రామికవర్గం వర్గ పోరాట ఆచరణలోనే కాకుండా ఆ ఆచరణ ఉపరితలం అయిన భావజాలంలో కూడా ప్రొలిటేరియట్ చైతన్యాన్ని, అంటే శ్రామిక వర్గ చైతన్యాన్ని కలిగించడానికి, పెంపొందించడానికి చేసిన పోరాటమే జిపిసిఆర్.

వర్గపోరాటం అంటే ఉత్పత్తి శక్తులు ఉత్పత్తిని, ఉత్పత్తి సాధనాల్ని స్వాధీనం చేసుకొని శ్రమ ద్వారా, సమష్టి కృషి ద్వారా వ్యక్తిగత ఆస్తి, వర్గం రద్దయ్యే దశగా చేసే ప్రయాణం. వర్గ సమాజం ఉన్నంతకాలం వర్గపోరాటం ఉన్నట్లుగానే వర్గపోరాటం నిర్వహించే కార్మికవర్గ పార్టీలకు వర్గేతర భావజాలం మిగిలి ఉండే, కొనసాగే అవకాశం ఉన్నది గనుక నిరంతరం ఈ అంతస్సంఘర్షణ కూడా కొనసాగించడమే సాంస్కృతిక విప్లవం. ఇది ఏక కాలంలో పునాది, ఉపరితలాల మీద సాగే పోరాటం.

1956లో సోషలిస్ట్ దశలోకి ప్రవేశించే ముందు 'ఒక పెద్ద గెంతు ముందుకు వేయండి' - గ్రేట్ లీప్ ఫార్వర్డ్ - అనే పిలుపు మావో ఇచ్చాడు. విప్లవం అంటేనే నడక స్థాయి ఒక్కసారిగా గెంతుగా మారడం. ఆ క్రమంలో నూరు పూలు ఘర్షణ పడి, నూరు ఆలోచనలు వికసించాలని కూడా పిలుపు ఇచ్చాడు. చైనా ఐక్య సంఘటనలోనూ, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలోనూ మావో సె టుంగ్ తరువాత చాలా పట్టు ఉన్న నాయకుడు లీ షావ్ చీ. ఆయన 'మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలి?' అనే పార్టీ నిర్మాణ సంబంధమైన పుస్తకం రాసినప్పటికీ, ఒక విధంగా పార్టీలో రెండు ధోరణుల మధ్య జరిగిన పోరాటంలో ఆయన ఒక శిబిరానికి ప్రతినిధిగా నిలిచాడు. కనుక 1949 నుంచి 56 దాకా వ్యక్తిగత ఆస్తి కూడా కొనసాగిన కాలంలో ఆ భావజాలానికి, సంచయానికి లోనైన శిబిరం ఒకటి బలపడింది. ఇదే కాలంలో అంతర్జాతీయంగా కమ్యూనిస్టు కేంద్రంగా భావించబడినటువంటి రష్యా నుంచి కృశ్చేవ్ సిద్ధాంతం వచ్చింది. మనం పేర్లుగా చెప్పుకుంటున్నప్పటికీ లెనిన్, మావోల వలెనే కృశ్చేవ్, లీ షావ్ చీలు కూడా ఒక భావధోరణికి ప్రతీకలే తప్ప వర్గసమాజంలో ఎల్లకాలం కార్మికవర్గ భావజాలానికి, వర్గేతర భావజాలానికి ఘర్షణ ఉంటుందని, అది కార్మికవర్గ పార్టీగా చెప్పుకునే కమ్యూనిస్టు పార్టీలో కూడా ఉంటుందని అవగాహన మనకు అనవరతంగా ఉండాలి.

కార్మికవర్గేతర భావజాలం ఎక్కడో కాదు కార్మికవర్గంలోనే, కార్మిక వర్గ అగ్రగామి పార్టీలోనే ఉండే అవకాశం ఉంది. కనుకనే కమ్యూనిస్టు పార్టీలో రెండు పంథాల మధ్య పోరాటం (టూ లైన్స్ స్ట్రగుల్) అనే మాట వచ్చింది అనే అంశాన్ని జిపిసిఆర్‌యే ప్రతిపాదించింది. 1956 నుంచి ఇది ఒక అంతర్జాతీయ కార్మికవర్గపార్టీ భావజాల ఘర్షణగా బహిరంగం గానే బయటికి వచ్చింది. అంటే చైనా కమ్యూనిస్టు పార్టీలోని లీ షావ్‌చీ నాయకత్వంలోని శిబిరానికి అంతర్జాతీయంగా కృశ్చేవ్ నాయకత్వంలోని శిబిరం దన్ను లభించింది. కనుక ఏకకాలంలో మావో సె టుంగ్ నాయకత్వంలోని జిపిసిఆర్ రెండుస్థాయిల్లో పోరాటం చేయవలసి వచ్చింది.

1956 నుంచి వర్గాలు ఉన్నంత కాలం వర్గపోరాటం ఉంటుందనే ప్రతిపాదనతో పదేళ్ల పాటు (1966 వరకు) మహత్తర చర్చ (గ్రేట్ డిబేట్) మావో నాయకత్వంలో అంతర్జాతీయ స్థాయిలో కొనసాగింది. వర్గసామరస్యం పాటించడానికి కృశ్చేవ్ ప్రతిపాదనలు ఏమిటంటే ప్రపంచంలో రెండు పెద్ద దేశాలలో సోషలిస్ట్ రాజ్యాలు ఏర్పడ్డాయి. కాబట్టి మిగతా ప్రపంచంలో సోషలిజాన్ని సాధించడానికి కార్మికవర్గ నాయకత్వంలో వర్గపోరాటం అవసరం లేదు. అది శాంతియుత పరివర్తన ద్వారా సాధ్యమే. అట్లాగే సోషలిస్ట్ ప్రపంచం పెట్టుబడిదారీ ప్రపంచంతో సహజీవనం చేయవచ్చు. పెట్టుబడిదారీ ప్రపంచంతో పోటీ పడవచ్చు.

ఇది 1956 నుంచి 66 వరకు చైనాలో సోషలిస్ట్ దశకే అన్వయించి చూసుకున్నప్పుడు నూతన ప్రజాస్వామిక దశలోని వ్యక్తిగత ఆస్తి భావన కమ్యూన్‌లలో సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రాల్లో కొనసాగవచ్చు. పరస్పర సహకారం, సమష్టి భావన స్థానంలో పోటీ భావనను ప్రవేశ పెట్టవచ్చు. ఈ పోటీ భావన (ఇన్‌సెంటివ్) అనేది పెట్టుబడిదారీ భావన. చైనా సమాజం మొత్తం పురోగమించడానికి, చైనా మానవ జీవన ప్రమాణాలు పెరగడానికి, భావితరం ఇప్పటికన్నా మంచి ప్రమాణాలతో జీవించడానికి, మనం ఇప్పుడు కృషి చేస్తున్నాం. మనం ఇప్పుడు సేవ, సహకార, స్వార్థ త్యాగాల భావాలతో పనిచేస్తున్నాం అనే భావన స్థానంలో ఉత్పత్తిని పెంచడానికి, ఉత్పత్తిని పెంచే క్రమంలో ప్రయోగాలు చేయడానికి పోటీ పడాలనే భావనను ఈ శాంతియుత పోటీ ప్రతిపాదన ప్రోత్సహిస్తుంది, బలపరుస్తుంది. ఒక దశాబ్దకాలంలో బలంగా ముందుకు వచ్చిన భావన ఇదే.

అందుకే, 1966 మే 16న మావో 'కేంద్రాన్ని బద్దలు కొట్టండి' అనే పిలుపు ఇవ్వాల్సి వచ్చింది. అది మొత్తంగా కృశ్చేవ్, లీ షావ్ చీ క్లిక్‌కు మాత్రమే కాకుండా కన్‌ఫ్యూషియస్ కాలం నుంచి కొనసాగుతున్న భావవాదాన్ని ప్రతిఘటించడానికి ఇచ్చిన పిలుపు. ఇది స్పష్టంగా 'ఏటికి ఎదురీదడమే'. ఏటికి ఏటవాలుగా పడి కొట్టకపోవడం కాకుండా ఎదురీదాలని, అందుకోసం ఆలోచించడానికి సాహసించాలని కూడా ఆయన పిలుపు ఇచ్చాడు.

1966లో మహత్తర చర్చ (గ్రేట్ డిబేట్) ముగిసి ఒక వైపు ప్రపంచ వ్యాప్తంగా విప్లవ పోరాటాలు విస్ఫోటనమయ్యే కాలానికి అనుగుణంగానే చైనాలో జిపిసిఆర్ ప్రారంభమైంది. ఆ పదేళ్ల పరిశీలనలో పార్టీలోనూ, నాయకత్వంలోనూ విశ్వవిద్యాలయాల్లో, వ్యవసాయ రంగంలో, పరిశ్రమల్లో, వైద్యరంగంలో, సైన్యంలో మొత్తంగా భావజాలంలోనే గణనీయంగా బూర్జువా భావజాలం చొచ్చుకొనిపోయి వ్యాపిస్తున్నదని భయపడింది. దీనిని క్షాళనం చేయడానికి రెడ్‌గార్డ్స్ ఏర్పడితే దేశవ్యాప్తంగా ఏర్పడిన యూనిట్లలోనూ రెడ్‌గార్డ్స్‌గా తమకు తాము ప్రకటిం [illegible]కున్న వాళ్లలో కూడా ఈ బూర్జువా భావజాలం ఉన్నవాళ్లు తమ [illegible]రవతో ముందుకు వచ్చారని భయపడింది.

విప్లవం విజయవంతం అయి నూతన ప్రజాస్వామిక విప్లవ దశ పరిపూర్తి అయినాక కూడా ఈ స్థితి ఏమిటి అనే ఒక సందేహం ఎవరికైనా కలగవచ్చు. నూతన ప్రజాస్వామిక విప్లవ దశకు అవసరమైన భావజాలానికి, సోషలిస్టు విప్లవ దశకు అవసరమైన భావజాలానికి ఉండే, ఉండక తప్పని వర్గ దృక్పథానికి విలియం హింటన్ ఒక ఉదాహరణ ఇస్తాడు. అది సాంస్కృతిక రంగానికి సంబంధించిందే అయినా పునాది రంగంలోనూ ఆయా దశల్లో ఇప్పటి అనుకూల అంశమే రేపటికి ప్రతికూల అంశంగా ప్రతిబంధకం కావచ్చు అనడానికి సరియైన ఉదాహరణ.

ఫ్యూడల్ భూస్వామ్య అణచివేత తీవ్రంగా అమలవుతున్న కాలంలో, యేనాన్‌లో నూతన ప్రజాస్వామిక విప్లవ రచన సాగుతున్న కాలంలో వైట్ హేర్డ్ గర్ల్ (తెల్ల వెంట్రుకల అమ్మాయి) అనే ఒపెరా (ఒక నాటక ప్రక్రియ) ప్రదర్శించబడేది. జిపిసిఆర్ కాలంలో దానిని సవరించాలని చియాంగ్ చింగ్ (మావో సహచరి) ప్రతిపాదించింది. ఆ ఒపేరాకున్న ప్రసిద్ధ ప్రచారం వల్ల ఇది చాలా సంచలనాత్మక ప్రతిపాదన అయింది.

ఈ ఒపెరా నూతన ప్రజాస్వామిక విప్లవ దశలో బూర్జ్వా బు[illegible] జీవి రచయితల, ప్రదర్శకుల విప్లవ చైతన్యాన్ని ప్రతిఫలిస[illegible] [illegible]మే అది మొత్తం మీద సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య [illegible] భావజాలాన్ని కలిగి ఉన్నది. కానీ వాటితోపాటే అం[illegible] బూర్జువ సెంటిమెంట్లు, అవకాశవాదం కూడా ఉంది. సోషలిస్టు [illegible] కాలం నూతన తరానికి అది స్పష్టంగా కనిపించింది.

తొలి రచనలో ఒక రైతాంగ యువతి తన తండ్రి అప్పు తీ[illegible] ఒక భూస్వామికి లొంగిపోతుంది. ఆ భూస్వామి తన[illegible] పెళ్లి [illegible] డానికి నిరాకరించినపుడే పోరాడడానికి సిద్ధపడుతుం[illegible]. అప్ప[illegible] ఆ గర్భవతి. ఆ భూస్వామి మరొక సంపన్న భూస్వామి కూతుర[illegible] నిశ్చయించుకొని ఈమెను వంటింటికి పరిమితం చేస్తాడు. [illegible] సమయానికి ఈ రైతాంగ యువతి పారిపోయి పర్వతాల్లో ఒక [illegible] దాక్కొని ఒక శిశువుకు జన్మనిస్తుంది. ఈ క్రమంలో కష్టాల [illegible] ఆమె వెంట్రుకలు తెల్లనవుతాయి. ముగింపులో ఆమె [illegible] ఆమెనక్కడ కలుసుకుంటాడు. అప్పటికే అతడు [illegible] సైన్యంలో సైనికుడిగా పని చేస్తున్నాడు. ఆయన [illegible]లో గ్రామ ప్రజలు ఆ హృదయం లేని భూస్వామి పైన [illegible]

జిపిసిఆర్ కాలంలో సవరింపబడిన ఒపెరాలో [illegible] భూస్వామిని తనపై లైంగిక అత్యాచారానికి అను[illegible] నుంచీ అతని కాముక లాలస కబంధ హస్తాల [illegible] బయటపడుతుంది. పర్వతాల్లోకి పారిపోతుంది ఈ క్రమ[illegible] అనుభవించిన క్షోభ, కష్టాల వల్ల వెంట్రుకలు తెల్లనవుతా[illegible]. యువ విప్లవకారులకు ఈ సవరింపబడిన ఒపెరా [illegible] ఆ యోగ్యంగా ఉంటుంది. చైనా రైతాంగ యువత [illegible] వివాహం చేసుకోవడానికి లైంగిక అత్యాచా[illegible], [illegible] అంగీకరించడమే కారణమైతే విప్లవం వచ్చి ఉండేదే కాదు [illegible] రైతాంగం భూస్వాములతో ఒప్పందాలు చేసుకు[illegible] [illegible] కాదు భూస్వాములతో పోరాడారు. పోరాట క్రమంలోనే త[illegible] చేసుకున్నారు. ఈ కొత్త సవరణతో పెటీ బూర్జువా [illegible] విప్లవ కాల్పనికత చోటు చేసుకున్నది. అయితే [illegible] అనేది కేవలం దశలు, కాలానికి సంబంధించిన [illegible] కాలంలో పెట్టుబడిదారీ పంథాకు మార్గం సుగ[illegible] చే[illegible] వారికీ శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవ ప్రతినిధ[illegible] ఘర్షణ, పోరాట ఫలితంగా ఈ మార్పు సాధ్య[illegible].

సైనిక వ్యవహారాల్లో పెంగ్ టే హువాయి [illegible] (ఆధిపత్య స్థానంలో సాంకేతిక జ్ఞానం – సామ[illegible], అనే [illegible] పంథాకు 'రాజకీయాల నిర్దేశకత్వం' (పొలిటి[illegible] జిపిసిఆర్ పంథాకు మధ్యన ఘర్షణ ఇటువంటిదే [illegible] మధ్యన మనిషికి ప్రాధాన్యం, సైనిక శిక్షణలో సాంకేతిక జ్ఞా[illegible] రాజకీయ జ్ఞానానికి ప్రాధాన్యం, రాజకీయ శిక్ష[illegible]లో [illegible] రాజకీయ సమస్యలకన్నా సైద్ధాంతిక విద్యక ప్రాధా[illegible] ఉన్న అనిర్దిష్ట భావాలకన్నా ప్రజల మన[illegible] ఆలోచనలకు ప్రాధాన్యం.

1959లో వృత్తి నైపుణ్యానికి ప్రా[illegible]

నియంత్రించారు. అధికారుల యూనిఫారాలు, ప్రత్యేక సదుపాయాలు రద్దు చేయబడినాయి. సైన్యంలో ఏ స్థానంలో ఉన్నవాళ్లయినా కొంత వ్యవధి వరకు ప్రాథమిక శ్రేణుల్లో పని చేయాలి. ప్రాథమిక శ్రేణుల విమర్శ, పర్యవేక్షణలకు నిలబడాలి. సైనిక శిక్షణ అంటే ప్రజల్లో రాజకీయ కార్యాచరణలో పాల్గొనడం, ఉత్పత్తిలో పాల్గొనడం అనే అంశాలు సైనికుల జీవితాల్లో ప్రధానాంశాలైపోయాయి.

జిపిసిఆర్‌కు చాలా కేంద్ర స్థానంలో ఉన్న అంశాల్లో విద్య ఒకటి. విప్లవ భవిష్యత్తు విద్య మీద ఆధారపడి ఉన్నదని చెప్తూ మావో విద్యా విధానం 'విప్లవ వారసుల'ను తయారు చేసేదిగా ఉండాలన్నాడు. ఈ విప్లవ వారసులుగా విద్యార్థులు రూపొందడానికి వాళ్ల చైతన్యస్థాయిని పెంచేదిగా విద్యా విధానం ఉండాలి. ఇరవయ్యో శతాబ్దపు ఐదో దశాబ్దం, ఆరో దశాబ్దపు ప్రథమార్థం బూర్జువా మేధావి వర్గం తమ వంటి తరాన్నే తయారుచేశారు. కనుక అధ్యాపకులకే మౌలిక పునరధ్యయనం అవసరమైంది. అధ్యయనం, శ్రమ, పరిశోధన, నిర్మాణం, ఉత్పత్తి అనే అంశాలను ఇముడ్చుకుని కొత్త పాఠ్య ప్రణాళికను, బోధనా పద్ధతులను జిపిసిఆర్ రూపొందించింది. అది మాత్రమే సామ్యవాద విధానంగా ఎరుపు, నైపుణ్యం కలిగిన కొత్త శ్రేణులను తయారు చేయగలదు. విద్యా రంగాన్ని బూర్జువా భావజాలం నుంచి విముక్తం చేయడానికి జిపిసిఆర్ తొలిదశలో కొన్నాళ్లపాటు విశ్వవిద్యాలయాలను మూసేయాల్సి వచ్చింది. ప్రొఫెసర్‌లను, పరిశోధక విద్యార్థులను, ఉన్నత విద్యలో ఉన్నవాళ్లను శ్రమ విలువను గుర్తించడానికి కమ్యూన్‌లకు పంపించాల్సి వచ్చింది. రెడ్‌గార్డ్స్ అధ్యాపక, విద్యార్థులకు విద్యను వర్గపోరాటంతో అనుసంధానించే కొత్త పాఠాలు చెప్పాల్సి వచ్చింది.

ఈ సందర్భంలో మావో విద్యా విధానం గురించి రాసిన వ్యాసాలు ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించాయి. పెంగ్విన్ ప్రచురణలు 'మావో ఆన్ ఎడ్యుకేషన్', 'మావో అన్‌రిహార్స్‌డ్' అని రెండు పుస్తకాలు ప్రచురిస్తే విస్తృతమైన ప్రచారం జరిగింది. 1968 డీగాల్ నియంతృత్వ వ్యతిరేక ఫ్రెంచి విద్యార్థి ఉద్యమం, థాయ్‌లాండ్ విద్యార్థి ఉద్యమం జిపిసిఆర్ విద్య విషయంలో చేసిన 'ఆలోచించడానికి చేసిన సాహసం'తో చాలా ప్రభావితమైనవి. 1968 విశాఖ ఉక్కు ఉద్యమం, 1968-69 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు మొదలు 1974లో ఏర్పడి ఎమర్జెన్సీ కాలమంతా భూసంబంధాలు అధ్యయనం చేసి 1978లో 'గ్రామాలకు తరలండి' పిలుపు ఇచ్చే దాకా రాడికల్ విద్యార్థి సంఘం ఆలోచనల్లో, పని విధానంలో, ఆచరణలో జిపిసిఆర్ ప్రభావం ఎంతో గాఢమైనది. నక్సల్బరీ ఉద్యమమే జిపిసిఆర్ ప్రభావంతో వచ్చింది. కనుక శ్రామికవర్గ సంస్కృతిలో భాగమైన విద్య గురించి విడిగా ఇంతకన్న ఎక్కువగా ఇక్కడ ప్రస్తావించనవసరం లేదు.

జిపిసిఆర్ యూనివర్సిటీలను కమ్యూన్‌ల దగ్గరికి తీసుకపోవడానికి తీసుకున్న ఈ అసాధారణ నిర్ణయం ఉదార ప్రజాస్వామ్యవాదులను, సార్త్ర్ వంటి అస్తిత్వవాదులను కూడా ప్రభావితం చేసింది. జయప్రకాశ్ నారాయణ అవినీతి వ్యతిరేక బిహార్ ఉద్యమంలో 1974లో విశ్వవిద్యాలయాలు మూసేసి విద్యార్థులు వీధుల్లోకి రావాలని పిలుపు ఇచ్చాడు. నక్సల్బరీ పిలుపుతో దేశవ్యాప్తంగా యూనివర్సిటీల్లో ఆదివాసీ రైతాంగానికి అండగా పోరాడిన విప్లవ విద్యార్థులు చదువులు వదిలి విప్లవోద్యమంలో చేరిపోయారు. బూర్జువా పదవులు వదిలి విద్యార్థి యువతరం త్యాగాల, బలిదానాల బాట ఎంచుకోవాలని చారు మజుందార్ ఇచ్చిన పిలుపు దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలను, ఐఐటిలను, ఉన్నత విద్యను ప్రభావితం చేసింది.

విద్య అనేది సాంస్కృతిక ఉపరితలంలో ఒక అంశం మాత్రమే. జిపిసిఆర్‌లో పునాది పోరాటమైన శ్రామికవర్గ పోరాటానికి ఎంత ప్రాధాన్యమిచ్చిందో, గతితార్కికంగా దాని ఉపరితలమైన సంస్కృతికీ అంతే ప్రాధాన్యమిచ్చింది. ఇక్కడే మావో, లీ షావ్ చీల నాయకత్వాల్లో రెండు కేంద్రాలు తీవ్రంగా తలపడినాయి. ఎందుకంటే మూడు వేల సంవత్సరాల సంచిత భావజాలం మధ్యన పోరాటమది. అందువల్లనే కుడి ఎడమ రివిజనిజాలను, అభివృద్ధి, ప్రతిభ సిద్ధాంతాలను ఎండగట్టడానికి కన్‌ఫ్యూషియస్ నుంచి కడిగేయాల్సి వచ్చింది. ఇక్కడ కూడ తీవ్రమైన పోరాటం. విప్లవ సందేశాన్ని విప్లవ ప్రజానీకం దగ్గరికి తీసుకువెళ్లే రంగస్థలం మీద జరిగింది. నాటకరంగంలో కూడా ఒపేరా విషయంలో జరిగింది. లీ షావ్ చీ పక్షం ఈ విప్లవ సంస్కరణలకు నామమాత్రపు ఆమోదం తెలుపుతూనే ఒక కొత్త ఒపెరాను కూడా రూపొందించకుండానే పాతవే ప్రదర్శిస్తూ పోయారు. మావో సహచరి చియాంగ్ చింగ్ కొత్త బృందాలను తయారు చేసి సామ్యవాద చైతన్యాన్ని రగిల్చే టేకింగ్ టైగర్ మౌంటెన్ బై స్ట్రాటెజెమ్ (టైగర్ పర్వతాన్ని వ్యూహాత్మకంగా స్వాధీన పరచుకోవడం), రెడ్ లాంటర్న్ (ఎర్ర లాంతరు) వంటి ఒపెరాలు లక్షలాది మంది ప్రజల ముందు ప్రదర్శించింది.

నూతన ప్రజాస్వామిక విప్లవానికి ఇరుసు వంటిది వ్యవసాయ విప్లవం. కనుక వ్యవసాయ రంగాన్ని సోషలిస్టు దశలోకి తీసుకుపోవడానికి జిపిసిఆర్ కృషి ఉపరితల పోరాటాలన్నిటికీ కీలకమైనదవుతుంది. ఇక్కడ స్పష్టంగా రెండు ప్రయోగాలు - సామ్యవాద - పెట్టుబడిదారీ పంథా - టాచయ్ నుంచి నేర్చుకో, టావో యువాన్ నుంచి నేర్చుకో అనే ఘర్షణలో ప్రతిఫలించాయి.

టాచయ్ కమ్యూన్‌లో జిపిసిఆర్ ఇచ్చిన మార్గదర్శకత్వం - సమష్టి వ్యవసాయాన్ని శక్తివంతం చేసింది. చిన్న సమష్టి క్షేత్రాల నుంచి పెద్ద సమష్టి క్షేత్రాల వైపు పయనించింది. ఈ సుదృఢమైన ప్రయాణ లక్ష్యం మొత్తం భూమిని, వ్యవసాయ పెట్టుబడి మిగులును ప్రజల పరం చేసింది. అంటే వ్యక్తివాదాన్ని, వ్యక్తిగత ఆస్తిని రద్దు చేసింది. ఇది వ్యక్తిగత చొరవ, సామర్థ్యం, నైపుణ్యం స్థానంలో సమష్టిని ప్రోత్సహించింది. ప్రైవేట్ ప్లాట్లను విస్తరించి, మార్కెట్‌ను విస్తరించి వ్యవసాయ ప్రణాళికనంతా కుటుంబ స్థాయికి దించి, ఉత్పత్తికి లక్ష్యంగా కుటుంబాన్ని, యూనిట్‌ను చేసి రైతాంగం మనసుల్ని కలుషితం చేసే పెట్టుబడిదారీ పంథా స్థానంలో రైతాంగాన్ని విప్లవకారులుగా మలచి వాళ్ల జీవితాలను, ప్రకృతిని మొత్తంగా ప్రపంచాన్నే విప్లవీకరించేదిగా 'టాచయ్ నుంచి నేర్చుకో' అనే నినాదం, విధానం కృషి చేశాయి.

షాంఘై ప్రావిన్స్‌లో ఒక శిలామయ ప్రాంతంలోని కమ్యూన్‌లోని ఒక బ్రిగేడ్ టాచయ్. స్వావలంబన అనే చైతన్యంతో, ప్రభుత్వం నుంచి ఏ సహాయం తీసుకోకుండా పర్వతాలను, వరదలు కోసిన కయ్యలను, అసమతలాలను, సుక్షేత్రాలుగా మార్చిన బ్రిగేడ్ ఇది. నిరంతర సుదీర్ఘ రాజకీయ శిక్షణ వలన, సమష్టి భావనను రేకెత్తించడం వలన, వ్యక్తివాదానికి, ప్రైవేట్ లాభదృష్టికి వ్యతిరేకంగా పోరాడడం వలన ఇది

సాధ్యమైంది. బ్రిగేడ్‌లోని సభ్యుల జీవన ప్రమాణాలు పెంచి, ప్రభుత్వం నుంచి ఏ రాయితీ కోరకుండా మిగులు ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మి, కరువు కాలానికి నిలవ చేసే జాగ్రత్తలు తీసుకోవడం, గ్రామాల్లో ప్రజలకు గృహవసతి కల్పించడం, కమ్యూనిటీ ప్రాజెక్టులను, కమ్యూనిటీ పరిశ్రమలను నెలకొల్పి వ్యవసాయ ఆదాయానికి తోడ్పాటునందించడం - ఇన్ని రూపాల్లో ప్రజలకు సేవ చేయడం - టాచయ్ నుంచి నేర్చుకోవాల్సింది. సోవియట్ నుంచి నేర్చుకున్న వర్క్ పాయింట్ (పనికి గుర్తింపు ఇచ్చే మార్కులు వేసే పద్ధతి) స్థానంలో ఒక సంవత్సర కాలంలో పనిచేసే శక్తిని బేరీజు వేసే పద్ధతిని ప్రవేశపెట్టారు. సోవియట్ నమూనాలో ప్రతి సభ్యుని పనిని నమోదు చేసి విలువ కట్టే విధానం స్థానంలో టాచయ్ నమూనా సమష్టి చైతన్యాన్ని పెంపొందించి అందరికి చెందిన ప్రాజెక్టులలో పనిచేసే వ్యక్తుల పని సామర్థ్యాన్ని, ఇతరులను తమతో పాటు కలిపి తీసుకుపోయే సామర్థ్యాన్ని గణనలోకి తీసుకుంది.

దండకారణ్యంలో జనతన రాజ్యం అమలు చేస్తున్న భూ సంస్కరణలు, భూమి చదును చేయడం, సహకార, సమష్టి క్షేత్రాలలో వ్యవసాయం చేయడం, అందుకోసం కాలువలు, చెరువులు తవ్వుకోవడం, పర్యావరణాన్ని, అడవిని కాపాడుకోవడం - ఈ అన్నింట్లోనూ రాజకీయాలను కమాండ్‌లో ఉంచుకుని గ్రామ విప్లవ కమిటీల నాయకత్వంలో స్వావలంబన అభివృద్ధి నమూనాను అమలు చేయడం గురించి విస్తృతంగా తెలుగులో సాహిత్యం వచ్చింది. దీన్ని బట్టి నక్సల్బరీ పంథా కొనసాగింపుగా జనతన రాజ్యంపై జిపిసిఆర్ ప్రభావం ఏమిటో విస్పష్టంగా అర్థమవుతుంది.

ఇక్కడ ప్రజల పాత్ర, శ్రమ, సమష్టి భావన లేకుండా ప్రొక్లెయిన్‌లతో చెరువుల పూడిక తీయించి కాకతీయుల కాలం నుంచి ఆసఫ్ జాహీల కాలం వరకు ఉన్న గొలుసు చెరువుల పద్ధతిని, సాగునీటి పద్ధతిని పునరుద్ధరించామని చెప్పుకుంటున్న తెరాస ప్రభుత్వ కాకతీయ మిషన్‌ను ఒక్కసారి టాచయ్‌తో పోల్చి మావోయిస్టు ఎజెండాను వల్లించడానికి, ఆచరించడానికి ఉన్న వర్గ ప్రయోజనాన్ని, వ్యత్యాసాన్ని పోల్చుకోవచ్చు.

వైద్యరంగంలో ప్రజా వైద్యానికి ప్రాముఖ్యతనిచ్చే విధానాన్ని జిపిసిఆర్ అమలులోకి తెచ్చింది. గ్రామ స్థాయిలో అవసరమైన ప్రథమ చికిత్స తక్షణంగానూ, సులభంగానూ, ఉచితంగానూ అందే అవసరం తీర్చడానికి 'పాదరక్షలు లేని వైద్యుల' (బేర్‌ఫూట్ డాక్టర్స్)ను ప్రవేశపెట్టారు. ఐదు నుంచి ఎనిమిది సంవత్సరాల పాటు చదివే వైద్య శాస్త్రంలోని ప్రాథమిక, మౌలిక జ్ఞానాన్ని ఆరు నెలల్లో గరిపి వేలాది మందిని సర్వసాధారణమైన వ్యాధులకు ప్రాథమిక చికిత్స చేయడానికి గ్రామాలకు పంపించారు. అట్లాగే పాశ్చాత్య వైద్యం మీద మాత్రమే కాకుండా ప్రజల వివేకం నుంచి రూపొందిన దేశీయ (ఇండిజినస్) వైద్యాన్ని ప్రోత్సహించి ప్రవేశపెట్టారు. చైనాలో దేశీయంగా చిరకాలంగా ప్రచారంలో ఉన్న ఆకుపంక్చర్‌ను మళ్లీ పెద్దఎత్తున ప్రజావైద్యంలో భాగం చేశారు.

జిపిసిఆర్ కాలంలో చైనాలో వ్యవసాయం, వైద్యరంగాల్లో సాధించిన విజయాలను, ముఖ్యంగా వాటి ఫలితాలను ప్రజల దగ్గరికి, శ్రామిక వర్గం దగ్గరికి తీసుకపోయిన సమష్టి కృషిని, ఈ కృషికి మూలమైన రాజకీయ చైతన్యాన్ని చూసి ప్రపంచం అబ్బురపడింది. సంగీతం మొదలుకొని ప్రతిరంగం గురించి ఈ కాలంలో అందివచ్చిన శాస్త్ర

సాంకేతిక పరిజ్ఞానాన్ని వర్గ పోరాటమనే గీటురాయిపై [illegible] వివేకంతో జోడించి ఉత్పత్తిలో, అభివృద్ధిలో ప్రయోగ [illegible]

1956-66 దశాబ్దానికి మూడు ప్రాథమ్యాలు [illegible] సమాజం నూతన ప్రజాస్వామిక విప్లవ దశ నుంచి [illegible] గెంతు వేసి నూరు ఆలోచనలు ఘర్షణ [illegible] వికసించాలనుకున్నది. కాని అదే కాలంలో అం[illegible] సామరస్య సిద్ధాంతం వచ్చింది. అందువల్ల అంతర్జా[illegible] చైనాలోనూ, చైనా కమ్యూనిస్ట్ పార్టీలోనూ రివిజని[illegible] వర్గపోరాటమే చేయాల్సి వచ్చింది. శ్రామికవర్గ[illegible] కూడా ఇటువంటి పోరాటం చేపట్టిన 1966లో [illegible] దాడి చేసింది. రివిజనిజం అనేది తిరోగమన [illegible] ఉండదు. పెట్టుబడిదారీ పంథాను అనుసరించడం [illegible] అది పెట్టుబడిదారీ అత్యున్నత దశ అయిన సామ్రా[illegible] యుద్ధ స్థాయికి, మృత్యు స్థాయికి చేరుకుంటుంది [illegible] చర్చ ముగిసి, ఇటు జిపిసిఆర్ మొదలయ్యే వరకే [illegible] ఈ దశాబ్దం ఒక్క అమెరికన్ సామ్రాజ్యవాదంతో [illegible] రంగు మార్చకుండా దిక్కుమార్చిన సోవియెట్ సోష[illegible] తలపడడం కూడా చైనా కమ్యూనిస్ట్ పార్టీ నాయక[illegible] విప్లవోద్యమ కర్తవ్యమైంది.

విలియమ్ హింటన్ జిపిసిఆర్‌ను 'టర్నింగ్ పా[illegible] గానీ అది నిజానికి చైనా విషయంలోనే కాదు ప్రప[illegible] పాయింట్ అయింది. అందుకే నక్సల్బరీ వసంత [illegible] తర్వాత వచ్చిన 'లిబరేషన్' సంపాదకీయాలను [illegible] వెలువరించినపుడు వాటికి 'టర్నింగ్ పాయింట్ [illegible]

జిపిసిఆర్ రెండుదశల్లో సాగింది. 1966-71 [illegible] రెండు ధోరణులుగా చూడవచ్చు. ఒక ధోరణి[illegible] ప్రయత్నం, మరొక ధోరణికి దారి తీయవచ్చు [illegible] టు అనదర్ టెండెన్సీ) అని మావో ఆ కాలం[illegible] కూడ. తలనొప్పికి మందును ఎక్కువ ఉపయో[illegible] అతివల్ల వచ్చే నొప్పి బాధ పెరగవచ్చునన్నాడు.

బూర్జువా చదువులకు వ్యతిరేకంగా రెడ్‌గా[illegible] ఉద్యమం, పుస్తకాలు ఎక్కువ చదివితే పుస్తకాల [illegible] ఒక్క రెడ్ బుక్ (మావో సూక్తులు) చదివితే చా[illegible] దారి తీసింది. మావో హోర్డింగ్‌లు పెట్టడం, [illegible] ఉండడం - ఒక ఆరాధనా స్థితికి దారితీసి[illegible] చదువుతూ ఆపరేషన్లు చేస్తే విజయవంతమయ్యా[illegible] గతాన్ని మొత్తంగా తిరస్కరించే స్థితి, షేక్స్పియర్ [illegible] అధ్యయనం కాకుండా మొత్తంగా తిరస్కరిం[illegible] ఇది చైనా కమ్యూనిస్ట్ పార్టీ తొమ్మిదవ కాంగ్రెస్ [illegible] వారసత్వాన్ని నిర్ణయించే దాకా వెళ్లింది. [illegible] స్వీకరించే స్థితి, వ్యక్తిగత ఆస్తిని రద్దు చేసే స్థి[illegible] చేస్తూ వ్యక్తిగత ఆస్తి వ్యక్తీకరణ అయిన [illegible] ఒక్క మాటలో ఇది లెఫ్ట్ సెక్టేరియనిజమ్ ([illegible] ఇది ఎంత దూరం వెళ్లిందంటే జిపిసిఆర్ [illegible] నక్సల్బరీ పోరాటం తర్వాత ఏర్పడిన సి[illegible]

కార్యదర్శి చారు మజుందార్ 'చైనా చైర్మన్‌యే మన చైర్మన్' అనే నినాదం ఇచ్చేదాకా. ఇండియా-చైనా యుద్ధం (1962) తర్వాత దేశంలో సిపిఐలో కూడా వచ్చిన జాతీయోన్మాద సందర్భాన్ని ఎదుర్కోవడానికి ఒక ప్రతిక్రియగా అంతర్జాతీయ శ్రామిక ఐక్యత కోరే పార్టీ ప్రతిక్రియ (అబెరేషన్) గా దీనిని అర్థం చేసుకునే ప్రయత్నం చేసినా ఇది ఒక వాస్తవస్థితిని నిరాకరించే అతివాదమే అవుతుంది.

వ్యక్తివాదాన్ని నిరాకరించి, దానిపైపోరాడి సమష్టికృషిని, కమ్యూన్ భావాన్ని బలంగాప్రవేశపెట్టిన జిపిసిఆర్ తొలిదశలోనే 'ప్రతిభా' సిద్ధాంతం కూడ ముందుకు వచ్చింది. శ్రమలోని సృజనాత్మకతకు, శ్రమ ఉన్నత రూపమైన వర్గపోరాట సృజనాత్మకతకు, అందులో పాల్గొనే ఉత్పత్తి శక్తులు ఉత్పత్తి సాధనాలను పనిముట్లుగానే కాదు ఆయుధాలుగాను మలచుకొని చేసే పోరాటానికి మించిన సృజనాత్మకత, ఒక తలకన్నా నాలుగు తలలు సరిగా ఆలోచిస్తాయన్న ప్రతిభకు మించిన ప్రతిభ ఏదీ ఉండదు.

చైనా కమ్యూనిస్ట్ పార్టీ పదవ కాంగ్రెస్ (1973) ఈ తొలి దశ విప్లవాన్ని సమీక్షించి కుట్రలూ, కుహకాలూ చేయవద్దు. పారదర్శకంగా ఉండాలి. చీల్చవద్దు. ఐక్యంగా ఉండాలి - అని పిలుపు ఇచ్చింది.

అయితే మావో చెప్పినట్లు అతివాద ధోరణిని సవరించడానికి చేసిన ప్రయత్నాలు 1973 తర్వాత మితవాద ధోరణికి దారితీశాయి. కొందరు విశ్లేషకుల దృష్టిలోనయితే సామ్రాజ్యవాదానికి వెదురు తెర (బాంబూ కర్టెన్)గా పిలుచుకున్న చైనా, 1971 దాకా సామ్రాజ్యవాద శిబిరానికి వెలిగా ఉన్న చైనా 1971లో నిక్సన్‌కు స్వాగతం పలకడంలోనే మితవాదం వైపు మొగ్గడం ప్రారంభమైంది. ముఖ్యంగా లీషావ్‌చీ డెంగ్ ముఠా చైనాలో ప్రవేశపెట్టిన కృశ్చేవ్ వర్గసామరస్య ధోరణి, పెట్టుబడిదారీ పంథా జిపిసిఆర్‌పై దాడిలో పైచేయి కావడం 1971 తర్వాత మొదలయింది. ఆ విధంగా చూసినప్పుడు రష్యాలో బోల్షివిక్ పార్టీ నాయకత్వంలో శ్రామికవర్గం మెన్షివిక్కులపై చేసిన పోరాటం గానీ, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఒకవైపు పాశ్చాత్య దేశాల పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూనే సోషలిస్ట్ రష్యా సాధించిన విజయంగానీ చూసినప్పుడు ఆ విజయానికి మూడు దశాబ్దాల చరిత్ర ఉన్నది. 1917 నుంచి 56 దాకా. కాని చైనాలో శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవ ఫలాలు అతికష్టంగా ఒక దశాబ్దకాలం కూడా మనజాలలేదు (1966-76). డెంగ్ నాయకత్వం లో చైనా పూర్తిగా పెట్టుబడిదారీ పంథాలో నడక ప్రారంభించింది.

1956 నుంచి 89 నాటికి రష్యా దిక్కు మాత్రమే కాదు రంగు కూడా బయటపడింది. సుత్తి కొడవలి ఎర్రజెండాను సామ్రాజ్యవాద పద ఘట్టనల కింద తొక్కేశారు. మార్క్స్ విగ్రహాన్ని పడగొట్టారు. గ్లాస్‌నాస్త్, పెరిస్త్రోయికా రూపంలో గోర్బచేవ్ కాలంలో పరాకాష్ఠకు చేరిన ఈ పెట్టుబడిదారీ పయనం ఇప్పుడు అమెరికా ఎన్నికల్లో ఒక జాత్యహంకారి డోనాల్డ్ ట్రంప్‌ను గెలిపించే దాకా పోయింది. కాని 1976 నాటికే స్పష్టమైన డెంగ్ చేపట్టిన పెట్టుబడిదారీ పంథా నలభై ఏళ్లయినా అటు అమెరికన్ సామ్రాజ్యవాదంతో పోటీపడుతూ, మార్చుకున్న దిక్కును కప్పిపుచ్చుతూ కమ్యూనిస్టు జెండానే ఎగరేస్తున్నది.

ఇది వర్గసమాజం ఉన్నంత కాలం వర్గపోరాటాలు ఉంటాయని అటువంటి వర్గపోరాటాలకు నాయకత్వం వహించే చారిత్రక బాధ్యత శ్రామికవర్గం, శ్రామికవర్గ అగ్రగామి పార్టీ చేపట్టాలని మళ్లీ 1966లో విస్పష్టం చేసిన చైనా శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం నక్సల్బరీకి ప్రేరణ అయినందువల్ల కూడా మనం అధ్యయనం చేయవలసిన చరిత్ర.

ఈ వ్యాసంలోను, ఇతర సందర్భాలలోను ప్రస్తావించినట్లుగా భారత విప్లవం మీద జిపిసిఆర్ ప్రభావం చాలా గాఢమైనది. సంకల్పితంగా, అసంకల్పితంగా 1956-66 నుంచి వర్గపోరాటం విషయంలో మహత్తర చర్చ జరిగిన కాలమంతా ఇండియాలోను ఆ చర్చ ఉపరితల స్థాయిలో జరిగింది. పునాది వర్గాల పోరాటాల్లోను ప్రతిఫలించింది. జిపిసిఆర్ ప్రభావం విస్పష్టంగా నక్సల్బరీ వసంత మేఘగర్జనలో ప్రతిఫలించినప్పటికీ ఆ పురిటి నొప్పుల కాలం చాలా సుదీర్ఘమైనది.

వరంగల్‌లో విశాఖ ఉక్కు కర్మాగారం కోసం జరిగిన మిలిటెంట్ విద్యార్థి ఉద్యమం సంకల్పితంగానే జిపిసిఆర్ ప్రభావంలో జరిగింది. వర్గపోరాటం కోసం దారి వెతుక్కుంటున్న వాళ్లకు అది ఒక వ్యక్తీకరణ. అదే కాలంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో వెల్లువెత్తిన విద్యార్థి ఉద్యమాల మీద కూడా దాని ప్రభావం ఉన్నది. ఉపరితల రంగంలో 1965-66, 68 తెలుగు నేల మీద దిగంబర కవులు కాని, బెంగాల్‌లో భూకీ పీడీ, ఫ్రాంటియర్ (ఒక విధంగా తరువాత ఇపిడబ్ల్యూగా మారిన ఎకనమిక్ వీక్లీ కూడా) పత్రిక కాని, 1966లో ప్రారంభమైన సృజన కాని సంకల్పితంగాను, అసంకల్పితంగాను జిపిసిఆర్ ప్రభావంలో వచ్చినవి.

ఇందుకు కారణాలు వెతకడానికి కాస్త వెనక్కి వెళ్లాలి. వర్గపోరాటం దాని ఉన్నత స్థాయి అయిన సాయుధ పోరాటానికి వెళ్లిన రెండు సందర్భాల్లోను భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ప్రజల సంసిద్ధత వలన, శ్రేణుల ఒత్తిడి వలన చైనా విప్లవం వైపే చూసింది. మామూలు పరిస్థితులలో అవిభక్త కమ్యూనిస్టు పార్టీపై ప్రభావం రష్యా, బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీలది. అవిభక్త కమ్యూనిస్టు పార్టీకి సిద్ధాంతకర్తగా బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ రజనీ పామిదత్తే కనిపించేవాడు. కాని తెలంగాణలో దొడ్డి కొమురయ్య అమరత్వం (జులై 4, 1946) తరువాత ఆత్మరక్షణ కోసమైనా సరే సాయుధ పోరాటం ప్రారంభించక తప్పదు అని నిర్ణయం తీసుకున్నప్పుడు 'చైనా మార్గమే మన మార్గం' అని నాయకత్వం కూడా గ్రహించక తప్పలేదు.

అదే సమయంలో దేశంలో అధికార మార్పిడి జరుగుతుందని ఖరారు అవుతున్న సమయంలో నెహ్రూ సోషలిజం తెస్తాడనే భ్రమలు కూడా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఏర్పడ్డాయి. అంటే రెండు పంథాల మధ్య పోరాటం 1946లోనే తీవ్రస్థాయికి పోవడం ప్రారంభమైంది. దేశంలో అధికార మార్పిడి జరిగిన తరువాతనే తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం ప్రారంభించింది (1947 సెప్టెంబర్ 11). కనుక భారతదేశంలో జరిగింది అధికార మార్పిడి మాత్రమేనని, వలస సామ్రాజ్యవాదం వెళ్లిపోతూ తన అధికారాన్ని తన దళారులైన భూస్వామ్య దళారీ నిరంకుశ వర్గాలకే అప్పగించిందని ప్రజలు గ్రహించారు. 1948-51 మధ్య జరిగిన సాయుధ పోరాటంలో తెలంగాణలో వచ్చిన పాటలు, ఇతర కళారూపాలు (విరసం వీటన్నిటినీ రెండు సంపుటాల్లో వెలువరించింది) సుద్దాల హనుమంతు సుప్రసిద్ధమైన 'పల్లెటూరి పిల్లగాడ' పాట గాని, మరో అజ్ఞాత కవి రాసిన 'రంగు రంగుల మారి నెవురయ్య, నీ రంగు బైరంగమాయె నెవురయ్య' వంటి వాటిల్లో స్పష్టంగా అర్థమవు తుంది. ఇక పోలీసు చర్యగా చెప్పబడిన సైనిక చర్యను తెలంగాణలోని పీడిత రైతాంగం, ముఖ్యంగా బీజరూపంలో ఎర్రరాజ్యాధికారాన్ని అనుభవించిన ప్రజలు, వాళ్ల వారసులు ఎన్నడూ క్షమించలేరు.

అయినప్పటికీ రెండు పంథాల మధ్య పోరాటంలో 1951 నాటికే

మొత్తం నాయకత్వమే సాయుధ పోరాట విరమణకు పిలుపు ఇచ్చింది. ఇందులో కూడా తెలంగాణ నుంచి వచ్చిన నాయకత్వంలోని ఒక శిబిరం, శ్రేణులు పోరాటం కొనసాగించే పంథాలోనే ఉన్నారు. తెలంగాణ నుంచి వచ్చిన నాయకత్వంలోనే మావో, లీషావ్‌చీ శిబిరాల వలె విప్లవ, రివిజనిస్టు శిబిరాల నాయకత్వం కూడా 1946-51 మధ్యన ఘర్షణ పడుతూనే ఉన్నది. ఏమైతేనేమి 1956లో కృశ్చెవ్ ప్రతిపాదించిన వర్గ సామరస్య సిద్ధాంతం 1951కే తెలంగాణ సాయుధ పోరాట విరమణకు దేశవ్యాప్తంగా ఆచరణలోకి వచ్చి ఇక్కడి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం గ్లాస్‌నాస్త్, పెరిస్త్రోయికాలకు చాలా ముందుగానే దారులు వేసిందయింది. ఈ దేశంలో కాంగ్రెస్, ముస్లిం లీగ్‌లు తాత్కాలిక ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కాలం నుంచే బలపడుతూ వచ్చిన పార్లమెంటరీ వ్యవస్థ ప్రభావం ఇది. అట్లాగే కుల, మతాల ప్రభావం కూడా ఉంది.

అయితే అటు 1956లో మహత్తర చర్చ ప్రారంభం కాగానే ఇక్కడ కూడా ఆ చర్చను అందుకోవడం చైనా యుద్ధ కాలం నుంచి కనిపిస్తుంది. 1964లో కమ్యూనిస్టు పార్టీ చీలిక శ్రేణుల్లో వర్గపోరాట ఆకాంక్ష ఒక రూపాన్ని దాలుస్తుందనడానికి ఒక స్పష్టమైన నిదర్శనం. నాయకత్వం సిద్ధంగా లేదు కాని శత్రువు మాత్రం భయపడ్డాడు కనుకనే సిపిఎం నాయకత్వం మొత్తాన్ని జైల్లో పెట్టాడు. 1965 నుంచి 67 వరకు చారు మజుందార్ రాసిన ఎనిమిది (తెరాయ్) దస్తావేజుల్లో ఈ రెండు పంథాల మధ్య పోరాటం స్పష్టంగా ప్రతిఫలిస్తుంది.

యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చుకునే వైపుగా ప్రజలను, పార్టీ శ్రేణులను రష్యా, చైనాలలో నాయకత్వం సృజనాత్మకంగా నడిపించి నట్లుగా ఇండియాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సందర్భంలో తప్ప మరెప్పుడూ చేయలేకపోయింది. అక్కడ కూడా ప్రజలు, శ్రేణులు నడిపిన దారిలో తప్పనిసరి అయి నాయకులు నడిచినట్లుగా కనిపిస్తుంది తప్ప దోపిడీ రాజ్యాన్ని ధ్వంసం చేసి కార్మికవర్గ రాజ్యాన్ని నెలకొల్పాలనే ధృఢమైన సంకల్పంతో నాయకత్వం ఇచ్చినట్టుగా కనిపించదు. అందుకే చాలా తొందరగా వర్గసామరస్య ధోరణులు నాయకత్వ స్థానం నుంచే పార్టీలో ప్రవేశిస్తూ వచ్చాయి.

నక్సల్బరీ పంథాలో నక్సల్బరీ విస్ఫోటనం తరువాత దేశవ్యాప్తంగా వచ్చిన విప్లవోద్యమంలో మళ్లీ ఒకసారి చైనా శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం ప్రభావంతో ప్రారంభమైన నూతన ప్రజాస్వామిక విప్లవం భారత విప్లవ గమ్యానికి ఒక స్పష్టమైన పంథాను నిర్దేశించింది. దీనికి సంబంధించిన అన్ని అంశాలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలోనే ఉన్నప్పటికీ భారతదేశం కూడా చైనా వలె ఒక వ్యవసాయ దేశమని, ఇక్కడ అశేష ప్రజానీకానికి ఫ్యూడల్ భూస్వామ్యానికి ఉన్నది ప్రధాన వైరుధ్యమని, కనుక ఇక్కడ వ్యవసాయ విప్లవం అవసరమని స్పష్టత వచ్చింది. ఈ విప్లవ దశ నూతన ప్రజాస్వామికంగా ఉంటుందని, భూస్వాధీనం దీనికి ఇరుసుగా ఉంటుందని కూడా స్పష్టత వచ్చింది. తెరాయ్ దస్తావేజుల్లో చారు మజుందార్ వివరించినట్లుగా భూస్వాధీనం అనే ఆర్థిక పోరాటం, స్వాధీనం చేసుకున్న భూమిని కాపాడుకోవడానికి గెరిల్లా పోరాటమనే సైనిక పోరాట రూపం, భూమిపై అధికారం రావడం అంటే రాజ్యంపై అధికారం రావడం, రాజకీయాలపై అధికారం రావడం, కనుక అన్ని అధికారాలు ప్రజలవే అనే రాజకీయ పోరాటం నక్సల్బరీ పోరాట లక్ష్యంగా ప్రకటింపబడినవి.

అందువల్లనే తెలంగాణ సాయుధ పోరాట కాలంత [illegible] అది ఎంత ఉజ్వలమైన పోరాటంగా, అశేష ప్రజా[illegible] పోరాటంగా కొనసాగినప్పటికీ దానికి స్థల (నల్లగొండ, వరంగల్[illegible] కాల (1946-51) పరిమితులు ఏర్పడినాయి. నక్సల్బరీ పోరాటం 196[illegible] మేలో ప్రారంభమైన దగ్గర నుంచి అది అప్పుడే శ్రీకాకుళం, [illegible] భోజ్‌పూర్ వంటి ఆదివాసి ప్రాంతాలకు రైతాంగ విప్లవం[illegible] దేశవ్యాప్తంగా విస్తరించింది. 1972 నాటికే సెట్‌బ్యాక్‌కు గురైనప్పటికీ [illegible] దీసుకొని ముఖ్యంగా జగిత్యాల జైత్రయాత్ర (1978) నుంచి దేశవ్యాప్తంగా ఒకటి కన్న ఎక్కువ ప్రాంతాల్లో సాయుధ పోరాటంగా కొనసాగుతున్న[illegible] ప్రజలు శ్రామికవర్గ నాయకత్వంలో రాజ్యాధికారానికి రావ[illegible] ఒక స్పష్టమైన అవగాహనతో ఈ వర్గపోరాటం కొనసాగుతు[illegible].

ఎమర్జెన్సీ కన్న ముందటి ఒక అర్ధ దశాబ్దం ఆదివాసులు [illegible] ప్రాంతంలో దళితులు, దేశవ్యాప్తంగా కార్మికులు, [illegible] విద్యార్థులు, పెద్ద సంఖ్యలో స్త్రీలు, గణనీయంగా బుద్ధిజీవులు [illegible] కళాకారులు ఈ విప్లవంలో పాల్గొన్నారు.

నక్సల్బరీ ఉపరితల రంగంలో కూడా విగ్రహ వి[illegible] ప్రవేశపెట్టింది. దీనిని కేవలం గాంధీ, ఈశ్వరచంద్ర [illegible] వాళ్ల విగ్రహాలు పడగొట్టడంగానే కొందరు [illegible] ఆలోచించడానికి సాహసించి విగ్రహమాత్ర[illegible] ప్రశ్నించడంగా ఇది సాంస్కృతిక రంగంలో జరిగిన పోరాట[illegible]

మొదటిసారిగా నక్సల్బరీ పంథా అప్పటిదాకా మనకు [illegible] విలువలన్నిటినీ ప్రశ్నించి తప్ప స్వీకరించడానికి వీల్లేదని [illegible] అర్థం అన్నీ తృణీకరించాలని కాదు. అట్లాగే వర్గపోరాట [illegible] పెట్టకుండా నాయకత్వం ఇచ్చింది గనుక స్వీకరించాల[illegible] ఆలోచించడానికి సాహసించడం అన్నా, ఏటికి ఎదురీ[illegible] కేంద్రాన్ని బద్దలు కొట్టడం అన్నా అర్థం అదే. నక్సల్బరీ తరు[illegible] అన్ని అస్తిత్వ వాదాలు సబాల్టర్న్ స్టడీస్ కూడా ఈ దృష్టికోణ[illegible] ఇవ్వబడిన చరిత్రను ప్రశ్నించడం నక్సల్బరీ నుంచి [illegible] అటువంటి సందర్భాల్లో గతితార్కిక, చారిత్రక, భౌతికవాద [illegible] అవి ఆ కృషి చేస్తే, తప్పకుండా అవి కొంత దోహదం చేసినవి [illegible]

అప్పటివరకు స్థూలంగా జాతీయోద్యమంగా పిలుచు[illegible] కమ్యూనిస్టు పార్టీయైనా మనకు కొన్ని విలువలు [illegible] స్వీకరించమని చెప్పింది. ఆ విలువలను ప్రశ్నించ[illegible] ప్రశ్నించినప్పటికీ అది రెండు పంథాల మధ్య[illegible] కొనసాగలేదు. ఉదాహరణకు, దేశంలో ఒక [illegible] జరిగిందని, దానికి రాజా రాంమోహన్‌రాయ్ [illegible] నాయకత్వమంతా అంగీకరించింది. తన [illegible] జమీందారుగా కార్మికులను వేధించిన రాజా రాంమోహన్‌రాయ్ [illegible] విద్యలోను, గులాంగిరీని ప్రశ్నించడంలోను ఒక [illegible] ప్రవేశపెట్టిన జ్యోతిబా ఫూలే, సావిత్రిబా ఫూలే ఎందుకు [illegible] ప్రారంభకులు కాకూడదని ప్రశ్న వచ్చింది.

ఏ విలువైనా ప్రశ్నించకుండా స్వీకరించకూడదు [illegible] ప్రతిపాదించిన మౌలిక సూత్రం ఇక్కడ కూడా [illegible] ప్రతిఫలించడమే విగ్రహ విధ్వంసం. అందులో [illegible] ఉండవచ్చు. వాటి వ్యక్తీకరణలో పెడధోరణులు [illegible] కాని

స్థాయిలో ఒక పోరాటం ఉపరితలంలో దాని ప్రతిఫలనం నక్సల్బరీ పోరాటపు ఒక ప్రత్యేక లక్షణం. అది ఇవ్వాటికీ కొనసాగుతున్నది.

శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం లోని రెండు పంథాల మధ్య, రెండు శిబిరాల మధ్య పోరాటంగా ప్రారంభమైంది. మన దేశంలో నక్సల్బరీ పోరాటాన్ని ప్రారంభించినప్పుడు కూడా దాని నాయకత్వం సిపిఎం నుంచే వచ్చింది. 1967 ఎన్నికల సమయంలో సిపిఎం చేసిన భూసంస్కరణ వాగ్దానాలకు ఆచరణ రూపం ఇచ్చే క్రమంలో వచ్చింది.

జిపిసిఆర్ విషయంలో చూస్తే అప్పటికే ఆ విప్లవం నూతన ప్రజాస్వామిక విప్లవం దశ నుంచి సామ్యవాదంలోకి ప్రవేశిస్తున్నది. కాని నాయకత్వంలోని ఒక శిబిరమే దానికి ఒక అవరోధంగా పరిణమించి పెట్టుబడిదారీ పంథా వైపుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నది.

ఇండియాలో కూడా అటువంటి ఒక శిబిరం ఎన్నికల ద్వారా అధికారానికి వచ్చి కేంద్రంలోని దళారీ పాలకవర్గంతో కలిసి వర్గపోరాటాన్ని నెత్తురుటేరులో ముంచింది. కనుక జిపిసిఆర్ వలెనే నక్సల్బరీ కూడా రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటంగా కూడా ఒక కీలకమైన పాత్ర నిర్వహించాల్సి వచ్చింది.

బహిరంగ కార్యకలాపాలు ఉండవద్దు, ప్రజాసంఘాల నిర్మాణం ఉండవద్దు, ట్రేడ్ యూనియన్‌లు ఉండవద్దు అనే నిర్ణయం తీసుకోవాల్సిన స్థితి ఒక పదిహేను సంవత్సరాల రివిజనిస్టు ఆచరణ, ఆలోచనవల్ల తప్పలేదు. చైనాలో అది ఒక పది సంవత్సరాల చర్చకావచ్చు కాని, మనదేశంలో అది పదిహేను పదహారు సంవత్సరాల చర్చ, ఆచరణ. పైగా ఈ చర్చపైన, ఆచరణపైన ఒక బలమైన పార్లమెంటరీ వ్యవస్థ ప్రభావమున్నది. ఈ పార్లమెంటరీ వ్యవస్థ ఎన్నికల కారణంగా కులమతాల చీలికపై ఆధారపడి విషప్రాయం అవుతూ వస్తున్నది. ఇది ప్రజలను చీలుస్తూ వస్తున్నది. ఇటువంటి సందర్భాల్లో విప్లవ ప్రజానీకాన్ని సంఘటితంచేసి ఐక్యసంఘటన నిర్మాణం చేసి కార్మికవర్గపార్టీ విప్లవదిశగా తీసుకుపోవడం అనేది రష్యా, చైనా విప్లవాల కంటే కఠినతరమైన పని.

అందువల్లనే నక్సల్బరీ పంథా విప్లవం ఏకకాలంలో పాశ్చాత్య సామ్రాజ్యవాదంతో పాటు మొనగాడుగా ముందుకు వచ్చిన సోషల్ సామ్రాజ్యవాదంతో కూడా పోరాడవలసి వచ్చింది. 1990 నుంచి అది రూపంలో లేకపోయినప్పటికీ రివిజనిజం రూపంలో అది కొనసాగుతూనే ఉన్నది. కనుక రివిజనిజం మీద పోరాటం అనేది శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవ నిరంతర లక్ష్యం అనేది జిపిసిఆర్ మనకు అందించిన ఆదర్శం.

ఒక ధోరణిని సవరించే ప్రయత్నం మరో ధోరణికి దారితీస్తుంది అనే సూత్రీకరణ నక్సల్బరీ విప్లవానికీ, అది నిర్వహించడానికే ఏర్పడిన మార్క్సిస్ట్ – లెనినిస్ట్ పార్టీకీ కూడా వర్తిస్తుంది. వాస్తవానికి నక్సల్బరీ విస్ఫోటనం జరిగినాక రెండేళ్లకు కాని ఆ పంథాను ఆచరించే ఒక మార్క్సిస్ట్-లెనినిస్ట్ పార్టీ ఏర్పడలేదు. అందువల్ల అనివార్యమైన గుణదోషాలు రెండూ ఆ కాలంలో ప్రతిఫలించాయి.

జిపిసిఆర్ మలి దశలో (ముఖ్యంగా పదవ కాంగ్రెస్ (1973) తరువాత) వచ్చిన రివిజనిస్టు ధోరణిని కూడా నక్సల్బరీ పంథాయే ఎత్తిచూపింది. ఆ విషయంలో కూడా ఈనాటికీ ఈ దేశంలోని ఎంఎల్ పార్టీలలో (ప్రపంచవ్యాప్తంగాను) జిపిసిఆర్ పూర్తిగా విధ్వంసపూర్వక మైనది, నష్టదాయకమైనది, అభివృద్ధిని కుంటుపరిచినది అని భావించే పెట్టుబడిదారీ పంథాను బలపరిచేవాళ్లు ఉండవచ్చు. కాదని పూర్తిగా ఎత్తిపట్టే వాళ్లు ఉండవచ్చు.

చైనా కమ్యూనిస్టు పార్టీ పదవ కాంగ్రెస్ చేసిన బేరీజు ఆధారంగా కుడి ఎడమ ధోరణులను విశ్లేషించి 1981 నుంచి సిపిఐ (ఎంఎల్) పీపుల్స్‌వార్ ఒక అవగాహనను రూపొందించింది. అందుకు స్వయంగా చైనా వెళ్లి నాయకత్వంతో చర్చించి అప్పటిదాకా విస్తృత ప్రచారంలో ఉన్న మావో రచనలు ఐదు సంపుటాలు మాత్రమే కాకుండా మొత్తం తొమ్మిది సంపుటాలను ఇంగ్లిష్, హిందీ, తెలుగు, బెంగాలీ మొదలైన భాషల్లో వెలువరించింది. రష్యా, చైనా విప్లవాల విజయాల, వైఫల్యాల పాఠాలు మాత్రమే తీసుకోవడం కాకుండా 1974 నుంచే స్వీయవిమర్శ విధానాన్ని కూడా ప్రవేశపెట్టి నూతన ప్రజాస్వామిక విప్లవ దశకు ఒక స్పష్టమైన పర్‌స్పెక్టివ్‌ను 1980లో రచించుకున్నది. ఆ పర్‌స్పెక్టివ్‌లో చేసిన వర్గపోరాట పురోగమనమే ఇవాళ దండకారణ్యంలో జనతన రాజ్య నిర్మాణం. ఈ క్రమమంతా విమర్శ, స్వీయవిమర్శలతో సాగింది.

ఈ క్రమంలో నేపాల్ అనుభవం కూడా భారత విప్లవం మరిన్ని గుణపాఠాలు తీసుకోవడానికి ఉపయోగపడింది. రష్యాలోని సత్వర తిరుగుబాటు, చైనా దీర్ఘకాల పోరాటం అనే రెండు పంథాలను సమన్వయపరిచి తానొక ప్రచండ పాత్ (పంథా) రూపొందిస్తున్నానని చెప్పిన ప్రచండ నాయకత్వంలోని నేపాల్ మావోయిస్టు పార్టీ ఇవాళ ఎంత పార్లమెంటరీ ఊబిలో కూరుకుపోయిందో చూస్తున్నాం.

ఈ అన్ని విప్లవాల అనుభవాల నుంచి ఒక సరియైన పంథాను రూపొందించుకోవడానికి జిపిసిఆర్ నక్సల్బరీలు ప్రసరించిన వెలుగులే కాకుండా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అనుభవాలు, ముఖ్యంగా ఐక్యసంఘటన ఆదర్శం కూడా ఉండడంవల్ల జగిత్యాల జైత్రయాత్ర కాలం నుంచి ఇవాళ దండకారణ్యంలో జనతన రాజ్యం దాకా భారత విప్లవం ప్రపంచానికే ఒక ఆశాదీపంగా మిగిలింది.

ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి నమూనా గురించిన చర్చలో సామ్రాజ్యవాద ప్రపంచీకరణ గుప్పెడు మంది స్వార్థ ప్రయోజనాల కోసం పై నుంచి అమలు చేస్తున్న విధ్వంసపూర్వకమైన అభివృద్ధికి ప్రతిఘటనగా స్వావలంబన అభివృద్ధి నమూనాను సిపిఐ (మావోయిస్టు) ప్రతిపాదిస్తున్నది. ఇది అట్టడుగుస్థాయి నుంచి దున్నేవారికే భూమి ప్రాతిపదికగా, ప్రజల చేతికి రాజ్యాధికారం వచ్చే దాకా వర్గపోరాటంగా కొనసాగుతుంది. కనుక జిపిసిఆర్ ప్రతిపాదించి ఆచరించిన ఉత్పత్తిలో అభివృద్ధి, ప్రయోగం రెంటికీ వర్గపోరాటం ప్రాతిపదిక కావాలనేది ఇవాళ దండకారణ్యంలో జనతన రాజ్యాన్ని నడిపిస్తున్న గతితార్కిక చారిత్రక సిద్ధాంతం.

జిపిసిఆర్, దాని బాహ్య ప్రేరణతో మన దేశంలో రూపొందిన నక్సల్బరీ పంథా పీడిత ప్రజానీకానికి, నాయకత్వం వహించే కార్మికవర్గానికి ఇస్తున్న సందేశం ఏమిటి అని ఒక్కమాటలో చెప్పాలంటే అది వర్గసమాజం ఉన్నంతకాలం వర్గపోరాటం ఉంటుంది అనేది. అది ఏకకాలంలో పునాది, ఉపరితల రంగాల్లో నిర్వహించవలసిందనేది. ఇది ఒక కొనసాగింపు, ఒక నిరంతర విప్లవం. అందుకే ఇవాళ మనం నూరేళ్ల బోల్షివిక్ విప్లవ స్ఫూర్తిని, యాభై ఏళ్ల జిపిసిఆర్ స్ఫూర్తిని, నక్సల్బరీ యాభై ఏళ్ల సందర్భంగా మళ్లీ ఒకసారి పునర్మూల్యాంకనం చేసుకుంటున్నాం.

(ఆధారం – విలియన్ హింటన్ 'టర్నింగ్ పాయింట్')

(రచయిత విరసం సభ్యులు)

అక్టోబర్ విప్లవ శతజయంతి

రష్యాలో బోల్షివిక్ విప్లవం జరిగి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా ఆ విప్లవ స్ఫూర్తిని, [illegible] వివరిస్తున్నారు బి.ఎస్.రాజు

ప్రపంచమంతా, భూగోళమంతా ఇక్కడనో, అక్కడనో; ఆకుపచ్చని అరణ్యాల్లోనో, ఎడారుల కొండల గుట్టల్లోనో, పట్టణ ప్రాంతాల్లోనో, నగరాల నడివీధుల్లోనో జ్వలిస్తూనే ఉన్నారు. రుధిరత్యాగాన్ని ఎర్రపుత్రులు నిత్యం చిందిస్తూనే ఉన్నారు. ఎర్ర బావుటా చేజారనివ్వక, ఒకరి నుండి ఒకరు అందుకుంటూనే ఉన్నారు. సామ్రాజ్యవాదం, పెట్టుబడి, ఫాసిజపు ముప్పేట దాడిని నిలవరిస్తూన పోరుబాటలో సాగుతూనే ఉన్నారు. సాయుధులుగా పోరాడుతూనే నేల కొరుగుతున్నారు. కొందరు జాతి విముక్తి కొరకు, మరికొందరు దోపిడీ పెట్టుబడి పీడన నుండి విముక్తి కొరకు, సమసమాజ నిర్మాణం కొరకు ఎర్రవీరుల పయనం ఆగక కొనసాగుతూనే ఉంది. నిన్నటి త్యాగాలు, అమరత్వాలు, నిన్నటి జయాపజయాలు ఈనాటి విప్లవ విముక్తి యుద్ధాలకు ప్రేరణలు. 1871 ప్యారిస్ కమ్యూన్ ఓటమి, 1917 అక్టోబర్ విప్లవ వేకువ. 1917 అక్టోబర్ బోల్షివిక్ రష్యన్ విప్లవ విజయానికి నగారా! మొట్టమొదటి ప్రపంచ శ్రామిక విప్లవ రాజ్యస్థాపనకు నాంది. సోవియట్ రష్యాలో రమారమి 5 దశాబ్దాల సమసమాజ నిర్మాణ ప్రయత్నాలకు, మహోన్నత విజయాలకు, వీరోచిత అరుణారుణ చరితకు పునాది. ఈ చరిత్రే మానవాళికి అంది వచ్చిన బోల్షివిక్ సమసమాజ నిర్మాణపు తొలి రూపం.1949లో విప్లవ జనచైనా ఆవిర్భావం, 1976 శ్రామిక సాంస్కృతిక విప్లవం ముగింపు వరకు జనచైనాలో కొనసాగిన అద్భుత సోషలిస్టు ప్రయోగం దాని మలి రూపం. 2017 నవంబర్ నాటికి మహత్తర అక్టోబర్ విప్లవానికి నిండా నూరేళ్ళు. దీనికే మన జేజేలు. ఈ చరిత్ర బాటలో నేలకొరిగిన, ఎర్రపుత్రులకు, ఎర్ర వీరులకు జోహార్లు. వారి త్యాగాల పునాదిపై, బోల్షివిక్ ఆశయాల అరుణిమతో నిర్మించబడ్డ సమసమాజ రూపాలకు జేజేలు.

రష్యాలో 1917 అక్టోబర్ విప్లవానికి పూర్వ రంగం

జార్ చక్రవర్తి పాలనలో రష్యా రైతాంగ స్థితిగతులు చెప్పాలంటే.. 28,000 మంది భూస్వాముల చేతిలో 16 కోట్ల 70 లక్షల ఎకరాల భూమి ఉంటే ఒక కోటి మంది పేద రైతాంగం చేతిలో 19 కోట్ల 70 లక్షల ఎకరాల భూమి ఉండేది. అందునా మేలైన పంట భూమి కమతాలు కులక్కుల (పెద్ద ధనిక రైతులు) చేతుల్లో ఉండేవి. పంటలు బాగా పండే విస్తృత భూకమతాలు జారు పాలక కుటుంబాల, మత సంస్థల పాదాక్రాంతమై ఉండేవి. మొత్తం రష్యన్ జనాభాలో 13 శాతంగా ఉండే భూస్వాముల, కులక్కుల చేతుల్లో 72 నుండి 80 శాతం వరకు ధాన్యం ఉండేది. గ్రామాల్లో పేదరికం, వ్యవసాయ బానిసత్వం విలయతాండవం ఆడుతుండేది. వ్యవసాయానికి కావలసిన దుక్కి పశువులు, నాగళ్ళు, విత్తనాలు లేక, పెట్టుబడులు లేక కొద్దో గొప్పో భూమి ఉన్న చిన్న రైతాంగం కూడా భూస్వాముల వద్ద, కులక్కుల వద్ద కూ[illegible] పనిచెయ్యాల్సి వచ్చేది. ఊళ్లు వదిలి సుదూర ప్రాంత [illegible] బతుకులు ఈడ్చాల్సి వచ్చేది. అలా ఊళ్లు వదిలి వెళ్లా[illegible] ఉండేవి. ఇక వ్యవసాయ మహిళల బతుకులు [illegible] ఉండేవో చెప్పనలవి కాదు.

మొదటి ప్రపంచ యుద్ధం నాటికి రష్యా వ్యవసా[illegible] మొత్తంలోకెల్లా అధమ స్థాయిలో ఉండేది. రష్యా రైతాం[illegible] 10 మిలియన్ల (ఒక కోటి) కొయ్య నాగళ్లతోనే భూ[illegible] అందునా, 30 శాతం మందికి నాగటి పశువులే ఉం[illegible] వద్ద అధిక రేట్లకు దుక్కి గుర్రాలను అద్దెకు తెచ్చు[illegible] రష్యా గ్రామమంటే... ఆకలి, రోగాలు, పేదరికం, [illegible] పుట్ట. అప్పటి రష్యన్ ప్రభుత్వం ఐరోపా ప్రాంత ర[illegible] నుండి తమ దురాక్రమణలో ఉన్న ఆసియా భూభా[illegible] వలసలను పెద్దఎత్తున ప్రోత్సహించారు. ఆసి[illegible] భూభాగాల్లో నివసించే రైతులను వారి సొంత భూము[illegible] 20 లక్షల పైబడి రష్యన్ జాతి రైతులను అక్కడ స్థి[illegible] విప్లవం నాటికి రష్యన్ గ్రామసీమలు అధిక జనాభ[illegible] భుక్తి గడవక లక్షలాది జనాభా పనులు వెతుక్కు[illegible] అంటూ దేశదిమ్మరుల్లా తిరుగుతూ ఉండేవారు.

1905 మొదటి రష్యన్ విప్లవం తరువాత. [illegible] మంత్రి స్టోలిపిన్ పేరు మీద అమల్లోకి వచ్చిన [illegible] ప్రకారం రష్యన్ రైతులు కమ్యూనిటీ భూమి నుండి, [illegible] సొంతంగా సాగు చేసుకునే ఒక సౌలభ్యం సమకూ[illegible] 1[illegible]- మధ్య కాలంలో ఐరోపా ప్రాంత రష్యాలో నివసిం[illegible] 1/5 భాగం ఈ చట్టపు ఆసరాతో 1/8 [illegible] కమతాలను దక్కించుకున్నారు. అయితే వీరిలో 3/5 [illegible] దీనావస్థలో ఉన్నవారు కావడం వల్ల మొదటి [illegible] భూములను గత్యంతరం లేక అయినకాడికి అమ్[illegible] పది లక్షల రైతులు తమ భూములను నిలబెట్టు[illegible] వీళ్లంటే, ధనిక భూస్వాములైన కులక్కులే వీళ్లు. [illegible] ఉపయోగకరంగా కనిపించినా, స్టోల్పిన్ చట్టం, [illegible] మేలు చెయ్యాలో వాళ్లకే మేలుచేసింది. జారు [illegible] పనిచేసే కులక్కు (ధనికరైతు) సామాజిక పొరను [illegible] స్టోల్పిన్ రైతాంగ చట్టపు రాజకీయ వ్యూహం. ఈ చట్ట[illegible] కుదేలైపోతే, కులక్కులు పెట్టుబడిదారీ వ్యవసా[illegible] ముబ్బడిగా పెంచుకున్నారు. కుదేలైన పేదరైతు [illegible] వాడుకుని కులక్కులు రష్యన్ సమాజంలో పెత్తన[illegible] ప్రభ వెలగబెట్టారు.

శక్తివంతమైన ఈ కులక్కుల ముఠానే అక్టోబర్ విప్లవానంతరం, సోవియట్ ప్రభుత్వం చేపట్టిన 'సాంఘిక వ్యవసాయ పథంలో పేద రైతాంగ సమీకరణను' ప్రతి దశలోనూ, అడుగడుగునా అడ్డుకున్నారు. అమాయక నిరుపేద రైతాంగాన్ని భయభ్రాంతులకు గురిచేసి, హింసాత్మకంగా అణచివేసి, చాలాకాలంపాటు వారు సమిష్టి వ్యవసాయం లోకి మళ్లకుండా నిలువరించారు. చిట్టచివరకు సోవియట్ ప్రభుత్వమూ, సోవియట్ రష్యా కమ్యూనిస్ట్ పార్టీ 'కులక్కులను (వాళ్ల వర్గ శక్తిని) ఒక వర్గంగా నిర్మూలించాలనే' కఠిన నిర్ణయాన్ని తీసుకుని అమలుచేసే వరకు వాళ్ల దురాగతాలు, దౌర్జన్యాలు కొనసాగినాయి. ఎంతోమంది మెరికల్లాంటి కమ్యూనిస్ట్ కార్యకర్తలు, నాయకులు వీరి కుట్రలు, కుతంత్రాలను అడ్డుకోవడంలో ప్రాణాలు కోల్పోయారు. ఇటువంటి బలిదానాలతోగాని రష్యన్ పేదరైతాంగానికి కులక్కుల పీడన నుండి విముక్తి లభించలేదన్నది వాస్తవ చరిత్ర. ఈ వ్యవసాయ సాంఘికరణ పోరాటంలో కులక్కుల మరణాలను, భూముల నుండి వెలివేతను పెట్టుబడిదారీ సమాజాలు కథలు కథలుగా ప్రచారం చేశాయి.

1917 అక్టోబర్ విప్లవానికి ముందు రష్యా రైతాంగ, వ్యవసాయ స్థితిగతులు ఇలా ఉండగా, పారిశ్రామిక రంగం ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం: 1861కి పూర్వం రష్యన్ పారిశ్రామిక రంగం ఫ్యూడల్ ఆర్థిక రొంపిలో కూరుకుపోయి ఎదుగు బొదుగు లేకుండా కుంచించుకు పోయింది. అయితే 1890 తరువాత అది కొంత పురోగతిని సాధించింది. యాభై వేల మైళ్ల నిడివి గల రైల్వే లైన్ల నిర్మాణం జరిగి పండిన ధాన్యం ఎగుమతులకు, ఇతర ప్రాముఖ్యతా రంగాలకు తరలడానికి వీలు చిక్కింది. ఇనుము ఉత్పత్తి మూడు లక్షల టన్నుల నుండి 45 లక్షల టన్నులకు చేరుకుంది. ఉక్కు, బొగ్గు, ఆయిల్ ఉత్పత్తులు కూడా ఈ కాలంలో గణనీయంగా పెరిగాయి. జారు చక్రవర్తి పాలన ఆఖరి 20 సంవత్సరాల్లో, వేల సంఖ్యలో కార్మికులు పనిచేసే బృహత్ కార్మాగారాల నిర్మాణం జరిగింది. సుదీర్ఘ పారిశ్రామిక చరిత్ర కల్గిన అనేక పాశ్చాత్య దేశాలు అంచెలంచెలుగా చిన్న తరహా నుండి బడా పరిశ్రమలకు ఎదిగినప్పటికీ, రష్యాలో ఈ దశలు లేకుండానే ఒకే గెంతుతో బృహత్ పరిశ్రమలు వెలిశాయి. 1910 నాటికి రష్యా పారిశ్రామిక రంగంలో పనిచేసే కార్మికుల్లో 54 శాతం 500 మందికి మించి పనివాళ్లు కల్గిన కర్మాగారాల్లో ఉండేవారు. ఇలా ఉండటం అన్నది అప్పటికి ప్రపంచంలో కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఒక్క రష్యాలోనే జరిగింది. అంతేగాక, ఈ బృహత్ పారిశ్రామిక రంగ ఉత్పత్తులు.. ఇనుము, ఉక్కు, చమురు, బొగ్గు, చక్కెర, ఉక్కు దుంగలు, రైలు పట్టాలు వగైరా సరుకులు గుప్పెడు ఆర్థిక, వాణిజ్య కూటముల ఆధ్వర్యంలో కేంద్రీకరించబడి ఉండేవి.

1890 నుండి వేగం పుంజుకున్నప్పటికీ, రష్యా మొత్తం భూభాగాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే, 1913 నాటికి రష్యా రైలుమార్గ నిడివి అమెరికా కన్నా 4 ఇంతలు, జర్మనీ, బ్రిటన్ల కన్నా 12 ఇంతలు తక్కువ. అంటే పారిశ్రామికంగా అది ఇంకా చాలా వెనుకబడే ఉన్నట్లు లెక్క. రష్యా జనాభాతో సాపేక్షికంగా పోల్చినప్పుడు బొగ్గు ఉత్పత్తిలో ఫ్రాన్స్‌తో 5 ఇంతలు, జర్మనీతో 15 ఇంతలు, అమెరికాతో 26 ఇంతలు, బ్రిటన్‌తో 31 ఇంతలు వెనుకబడి ఉంది. కాలం గడిచే కొద్దీ ఇతర పాశ్చాత్య దేశాల పారిశ్రామిక ఉత్పత్తులతో సాపేక్షికంగా పోల్చినప్పుడు రష్యా వెనకబాటు తనం పెరుగుతూ వచ్చింది. ఉదాహరణకు, జనాభా పరంగా రష్యా పౌరుని ఇనుము ఉత్పత్తి 1900 లో ఫ్రాన్స్ కన్నా 3 ఇంతలు తక్కువ ఉంటే, అదే 1913 నాటికి 4 ఇంతలు తక్కువ ఉండింది. 1900ల్లో జర్మనీకన్నా 6 ఇంతలు తక్కువ ఉంటే, 1913 నాటికి 8 ఇంతలు తక్కువగా, అమెరికాతో పోలిస్తే 1910 నాటికి 10 ఇంతలు వెనకుంటే, 1913 నాటికి 11 ఇంతలు వెనక ఉన్నది. రష్యా గ్రామీణ ప్రాంతాలు ఫ్యూడల్ సాంబంధాల కబంద హస్తాల్లో ఇరుక్కుని బయట పడలేకపోవడం వలన రష్యన్ ఆర్థిక వ్యవస్థ మెడకు గుండ్రాయి తగిలించిన చందంగా 1861 తరవాత చాలాకాలం వరకు అది పెట్టుబడిదారీ మార్గం పట్టలేకపోయింది. దేశీయ వాణిజ్యం, పారిశ్రామిక విస్తరణ త్వరిత గతిన జరగలేదు. రైల్వే, నేవీ విస్తరణకై ఆ మాత్రమైనా ఇనుము ఉక్కు పరిశ్రమల స్థాపన జరిగింది. అరకొర వ్యవసాయ పనిముట్లు తప్ప ఇతర యంత్ర ఉత్పత్తులన్నీ, యుద్ధ సామాగ్రితో సహా దిగుమతులపైనే రష్యా ఆధారపడి ఉండేది.

అయితే రష్యా ఇంతగా వెనకబడి ఉంటే, 1890ల్లో వేగం పుంజుకోవడానికి దోహదపడ్డ అంశాలేమిటి? ఈ కాలంలో విదేశీ పెట్టుబడి రష్యాలో వేగంగా చొరబడడం ఒక ప్రధాన అంశం. రష్యా తన నూతన పారిశ్రామిక ఉత్పత్తుల ఉనికిని కాపాడుకోవడం కోసం జర్మనీతో దిగుమతి వాణిజ్య సుంకాల పై ఎడతెరిపిలేని వివాదాలకు గురికావలసి వచ్చింది. పెరుగుతున్న రష్యా ధాన్య ఎగుమతులను ఓర్వలేక ప్రష్యా వాణిజ్యవర్గాలు ఆంక్షలతో భయపెడుతూ ఉండేవి. దీంతో రష్యా పెట్టుబడుల కోసం, ఆర్థిక ప్రణాళిక సమతౌల్యానికి ఫ్రాన్స్‌ను ఆశ్రయించడం మొదలు పెట్టింది. రైలుమార్గాల నిర్మాణం కోసం, ట్రెజరీ నిధుల కోసం తెచ్చుకున్న విదేశీ పెట్టుబడి క్రమేణా అన్ని ఉత్పత్తి రంగాలోనికి చొచ్చుకు పోయింది. ఈ విదేశీ పెట్టుబడులకు 25 నుండి 50 శాతం లాభార్జన, సొంతగడ్డ మీద దొరకనంతగా రష్యాలో లభించింది. 1896-1900 మధ్యకాలంలో రష్యాలో ఏర్పడ్డ కొత్త కంపెనీల్లో 1/4 వ వంతు విదేశీవే. 1900 నాటికి మొత్తం రష్యాలోని పెట్టుబడుల్లో 28 శాతం విదేశీ పెట్టుబడి. 1914 నాటికి అది 33 శాతం చేరుకుంది. రష్యా చమురు ఉత్పత్తిలో 54 శాతం, రసాయన పరిశ్రమల్లో 50 శాతం, బొగ్గు ఉత్పత్తిలో 74 శాతం, విదేశీ పెట్టుబడులకే చెంది ఉండేది. రష్యాలో ఉన్న 6 ప్రధాన బ్యాంకుల్లో 50 శాతం వాటా విదేశీ పెట్టుబడిదారుల చేతుల్లో ఉండేది. ఇవి మొత్తం రష్యన్ బ్యాంకింగ్ వ్యవస్థలో 60 శాతం పెట్టుబడిని, 50 శాతం డిపాజిట్లను కలిగి ఉండేవి.

1905 మొదటి రష్యా విప్లవం తరవాత జార్ ప్రభుత్వం చిక్కుల్లో పడింది. 1906 నుండి మరిన్ని విదేశీ రుణాల సహాయంతో ప్రత్యర్థి శక్తులను అణిచివేసి తాత్కాలికంగా గట్టెక్కింది. దీనికోసం ఫ్రాన్స్-బ్రిటన్ బ్యాంక్‌ల నుండి, ద్రవ్య పెట్టుబడిదారుల నుండి, రష్యా 90 మిలియన్ పౌండ్ల అప్పుతెచ్చుకుంది. ఇక పారిశ్రామిక రంగంలో పనివారి సంఖ్య చూస్తే, మొదటి ప్రపంచ యుద్ధం నాటికి 100 మంది రష్యన్ జనాభాలో కేవలం ఇద్దరు మాత్రమే పరిశ్రమల్లో పనిచేసే వారు. ఇదే కాలంలో, అమెరికా జనాభాలో 11.6 శాతం మంది పరిశ్రమల్లో పనిచేసేవారు. ఒక వైపు పశ్చిమ ఐరోపాలో పారిశ్రామిక ప్రగతి గణనీయంగా పెరుగుతుంటే, రష్యా వెనుకబాటుతో స్వయంపూరక ప్రాంతీయ ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థ నుండి వలస ఆర్థిక విధాన లక్షణాలను సంతరించుకుంది. రష్యా ఆర్థిక వ్యవస్థ విదేశీ పెట్టుబడిపై పూర్తిగా ఆధారపడే దశకు చేరుకుంది. సాంకేతికంగా వెనుకబడి ఉన్న వ్యవసాయం, విదేశీ పెట్టుబడి రథచక్రాలకు కట్టివేయబడ్డ పారిశ్రామిక, ఆర్థిక స్థితి మరింత ఝటిలమై, రష్యన్ సమాజం పెనుకుదుపులకు గురైంది.

1913 నాటికి కేవలం 80 లక్షల మంది పిల్లలు, అంటే 23 శాతం మాత్రమే చదువుకునేందుకు బడులకు వెళ్లేవాళ్లు. 9 సంవత్సరాలు పైబడ్డ పిల్లల్లో కేవలం 27-30 శాతం పిల్లలకు మాత్రమే చదవడం, రాయడం

వచ్చేది. అప్పటికి 17 కోట్ల జనాభా కలిగిన రష్యాలో కేవలం 30 లక్షల వార్తా పత్రికల కాపీలు ముద్రించబడేవి. ఈ కాలంలో ఎందరో రష్యన్ శాస్త్రవేత్తలు, బుద్ధిజీవులు, రచయితలు, కళాకారులు సాహిత్య, విద్యా, వైజ్ఞానిక రంగాల్లో గణనీయమైన కృషి సలిపినప్పటికీ వారంతా జారు చక్రవర్తి దివాళాకోరు విధానాలవల్ల, అణచివేతవల్ల దుర్భర జీవనం గడపాల్సి వచ్చింది. ఇటువంటి సామాజిక పరిస్థితులే 1917 నవంబర్ విప్లవానికి తెరలేపాయి.

పెట్టుబడిదారీ సమాజాల గొలుసులో బలహీనమైన లింక్ వద్ద విప్లవం బద్ధలౌతుందని, రష్యా అటువంటి బలహీనమైన లింక్ అని, అందుచేత రష్యాలో విప్లవం అనివార్యమనీ లెనిన్ మహాశయుడు నిర్వచించాడు. ఆ నిర్వచనం నిజమై 1917 నవంబర్ 7 రష్యన్ కార్మికుల తిరుగుబాటుతో జారు చక్రవర్తి పాలన అంతమై ప్రపంచంలో మొట్ట మొదటి శ్రామిక రాజ్యం అవతరించింది. అది మొగ్గ తొడిగిన 'తొలి-ఉదయం' నుండే ఎన్ని చుట్టివేతలను, యుద్ధాలను, ఊచకోతల ను, ఎగుడు-దిగుళ్లను ఎదుర్కొందో తెలుసుకోవాలంటే మహత్తర అక్టోబర్ చరిత్ర యావత్తు ఎవరికి వారు చదవాల్సిందే, అధ్యయనం చెయ్యాల్సిందే! 100 ఏళ్ల అక్టోబర్ విప్లవం సాధించిన అద్భుత విజయాల గురించి, సమసమాజ నిర్మాణ ప్రయత్నాల గురించి, క్లుప్తంగా తడమటమే, ఈ వ్యాసం ఉద్దేశం, పరిధి.

అక్టోబర్ విప్లవ ముఖ్య ఉద్దేశం

వర్తమాన భారత దేశ, ప్రపంచ 'రాజకీయ-ఆర్థిక-సామాజిక' తలం నుండి గత సోషలిస్టు నిర్మాణ ప్రయత్నాలను, ఆ నిర్మాణాల 'స్థల - కాల - చారిత్రిక' సందర్భాలను దృష్టిలో ఉంచుకుని వాటి మహోన్నత విజయాలను ముందుగా అవలోకించడం, ఇప్పటి పరిస్థితులతో సరిపోల్చుకోవడం, బేరీజు వేసుకోవడం సరైన పద్ధతి. అక్టోబర్ విప్లవ ముఖ్య ఉద్దేశం - భూస్వామ్య, మతతత్వ, పెట్టుబడిదారీ, దళారీ దోపిడీ పీడనలను అంతమొందించి శ్రామిక సమసమాజ రాజ్యస్థాపన కావించడం. ఇది పూర్తిగా బూర్జువా పార్లమెంటరీ వ్యవస్థకు భిన్నమైనది. పైన ఉదహరించిన దోపిడీ శక్తులను రద్దుచేసి, తన అధికారాన్ని సుస్థిర పరుచుకోవడానికి శ్రామికవర్గం బూర్జువా నియంతృత్వం స్థానంలో శ్రామికవర్గ నియంతృత్వాన్ని అమలుచేయడం, సోషలిస్టు నిర్మాణాలు కొనసాగించడం, కమ్యూనిజం అనే ఉన్నత దశకు చేరుకోవాలనే దృఢ చిత్తంతో పని చేయడం. ఇవీ అక్టోబర్ విప్లవ లక్ష్యాలు. దీనికి కేంద్ర బిందువు సమిష్ఠి శ్రమ, శ్రామిక వికాసం, క్రమానుగత వర్గరహిత సమాజ నిర్మాణం. అంతేగాని వ్యక్తిగత సంపాదన, లాభార్జన, పెట్టుబడి పోగువేత, హేతురహిత అశాస్త్రీయ మతమౌఢ్య సమాజ నిర్మాణాలకు, బూర్జువా పార్లమెంటుకు నగిషీలు చెక్కడం, రంగులద్ది మేకప్పులు వెయ్యడం శ్రామిక రాజ్యం పనికాదు. అందుచేత శ్రామిక వర్గరాజ్యానికి తనవైన రాజ్యపాలన, రాజ్య నీతి, చట్టాలు, శిక్షాస్మృతి ఉంటాయన్నది సదా గుర్తుంచుకోవాల్సిన విషయం. ఈ చట్రంలోనే సోషలిస్టు నిర్మాణ చరిత్రను అర్థం చేసుకోవాలి గాని, మరే ఇతర చట్రంతోనైనా, మరే ఇతర కళ్లద్దాలతోనైనా చూడ ప్రయత్నించి గందరగోళ పడటం, నేలవిడిచి సాముచేయడమే అవుతుంది. అంతేగాక అది శుష్క ప్రయాస కూడా!

ప్రథమ సోవియట్ సోషలిస్టు రాజ్యాంగ ప్రకటన

అక్టోబర్ విప్లవం విజయవంతమైన మరుక్షణమే, పెట్టుబడిదారీ సమాజం గడగడలాడేట్లు ప్రపంచంలోనే మొట్టమొదటి సారి సోవియట్ రష్యా రాజ్యాంగ ప్రకటన భూమిని, సమస్త సంపదలను సమాజపరం చేసింది. భూమి ఇక ఏమాత్రం వ్యక్తుల ఆస్తిగా ఉండదు. భూమి అమ్మే సరుకు కాదు. దానిని కొనే, అమ్మే హక్కు ఎవ్వరికీ లేదు. అది ప్రజా ఉపయోగార్థం, సమాజానికి చెంది ఉంటుంది. భూమిని ఏ ఉపయోగించుకోవాలనేది గ్రామీణ, ప్రాంతీయ ప్రజా సోవియట్ ఉన్నత సోవియట్ ప్రభుత్వ అంగాలు, సోవియట్ కమ్యూనిస్టు పా కింది నుండి పై వరకు ప్రజలతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటా ఆ నిర్ణయాలే సోవియట్ పాలసీగా, చట్టాలుగా అమలు చేయబడతా

వ్యవసాయం, పరిశ్రమలు, గృహవసతి, రహదార్లు, ఆరోగ్య కేంద్రా విద్యా-వైజ్ఞానిక సంస్థలు, ఇత్యాది ప్రజోపయోగ కార్యాలకు ఎవరికి ఎంతెంత భూమి అవసరమో, ప్రణాళికా బద్ధంగా, నిర్దిష్టంగా కేటాయింపులు జరుగుతాయి. అంటే ఏమైనట్లు? ఒక్క దెబ్బతో రియల్ ఎస్టేట్ బంద్! భూములతో దందా చేసి బొక్కసాలు నింపుకుని, [illegible] మార్చుకుని రాజకీయ ఆర్థిక సామాజిక అధికారాన్ని చెలాయించే వర్గాల ఆటకట్టు. అక్టోబర్ విప్లవ నగారా మోతకు రష్యాలోని భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గం కోరలు ఊడిపోవడమే కాక యూరప్, తదితర దేశాల్లో పరాన్నబుక్కు పెట్టుబడిదారీ రాజా వలసవాదులు, సామ్రాజ్య వాదులు, వీరికి ఊడిగం చేస్తా [illegible] దేశాధిపతులు బెంబేలెత్తి పోయారు. ఆయా దేశాల్లో కార్మికులు [illegible] ఎక్కడ తిరుగుబాట్లు చేస్తారో, తమ అధికార పీఠాల నుండి [illegible] ఈడ్చి పారేస్తారోనని గజగజ వణికిపోయారు.

భూ ఉపరితలంపైనా, భూగర్భంలోనూ ఉన్న సమస్త సం[illegible] పరాన్నభుక్కుల పెత్తనాన్ని రద్దుచేసి ఆ యావత్ సంపదను సమాజ[illegible] చేసింది సోవియట్ రాజ్యాంగం. అప్పటి వరకు ఉన్న స్థిర [illegible] పరిశ్రమలు, గనులు, నదీనదాలు, కట్టడాలు, ప్రాజెక్టులు [illegible] వ్యక్తిస్వామ్యాన్ని రద్దుచేసి సోవియట్ ప్రభుత్వ ఆస్తులుగా ప్రకటించి అప్పటి వరకు అధికారం చెలాయిస్తున్న భూస్వాములు, పెట్టుబడిదారు జారు చక్రవర్తి అనుయాయులు, పాలక గణం సోవియట్ ప్రభుత్వ ప్రజా సోవియట్ నిర్ణయాలకు లోబడి పనిచేయవలసిందే! 19[illegible] బోల్షివిక్ విప్లవం ఆస్తి సంబంధాలను తలకిందులు చేసింది అర్థమిదే!

'జాతుల తోరణం-భాషల హారం' సోవియట్ యూనియన్

జారు చక్రవర్తి పాలన అంతమయ్యే నాటికీ, [illegible] చరిత్రకెక్కిన ప్రజలు - 50 శాతం, ఉక్రేనియన్లు - 20 శాతం, మి[illegible] 30 శాతం ప్రజలు 200 రకాల విభిన్న జాతులు [illegible] గడ్డపై నివసిస్తూ ఉండేవి. ఇదీ సోవియట్ యూనియన్ [illegible] చిత్రపటం. నవంబర్ 15(నూతన క్యాలెండర్) 1917 [illegible] పెట్రోగ్రాడ్లో బోల్షివిక్లు అధికారాన్ని హస్తగతం చేసుకున్న [illegible] రోజుకు తీసుకువచ్చిన నూతన చట్టం వివిధ [illegible] సూర్యోదయమని చెప్పాలి. రష్యా ప్రజల హక్కుల ప్రకటన ఈ విడుదలయింది. ప్రజా కమిస్సార్ల కౌన్సిల్ అధ్యక్షుడైన లెనిన్, [illegible] ప్రజా కమిస్సార్ 'స్టాలిన్'ల సంతకాలతో వెలువడ్డ నాలుగు అంశాలుగల ఈ హక్కుల పత్రం రష్యాలో నివసించే జాతుల సోవియట్ ప్రభుత్వ విధానాన్ని ధృవీకరించింది. ఆ నాలుగు అం[illegible] 1. రష్యాలో నివసించే ప్రజలంతా సమానత్వ, సార్వభౌమత్వం కలిగి ఉంటారు. 2. రష్యా ప్రజలకు స్వేచ్ఛా స్వయం నిర్ణయాధి[illegible] స్వచ్ఛందంగా విడిపోయి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేసుకునే

ఉంటుంది. 3. జాతి, మత సంబంధిత ప్రత్యేక హోదాలు, సౌకర్యాలు, ప్రజలకున్న ప్రతిబంధకాలు రద్దవుతాయి. 4. రష్యా భూభాగంపై నివసిస్తున్న సకల జాతులు, మైనారిటీ ప్రజలు, ప్రకృతి సహజ స్వయంసిద్ధ ప్రజా బృందాలు స్వేచ్ఛ, అభివృద్ధి హక్కు కలిగి ఉంటారు.

జాతుల ఆకాంక్షల పట్ల, వారి వేష భాషలను గౌరవించడం పట్ల రష్యన్ జాత్యహంకార మనస్తత్వాన్ని ఏ మాత్రం సహించకూడదని, వీరిని గౌరవించి అక్కున చేర్చుకోవాలని లెనిన్ మహాశయుడు సోవియట్ సమాజానికి, కమ్యూనిస్ట్, ప్రజా కార్యకర్తలకు హితబోధ చేశాడు.

1923 కొత్త ఫెడరల్ రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు సోవియట్ రాజ్యం 'ఐక్య సోషలిస్టు సోవియట్ రిపబ్లిక్స్' గా రూపాంతరం చెందింది. ఈ పేరును గమనిస్తే ఓ ఉన్నత ఆశయం మనకు కనిపిస్తుంది. ఆ పేరులో ఎక్కడా రష్యా అని ఉండదు. చాలా అభ్యుదయ ఆలోచనతో సోవియట్ శ్రామిక రాజ్యానికి ఈ పేరు ఖరారు చేశారు. ఇలా చెయ్యడం ద్వారా ఐక్యమైన రష్యా భూభాగాల్లో నివసిస్తున్న అన్ని జాతులు సమాన హోదా కలిగి ఉంటాయని, రష్యన్‌జాతికి ప్రత్యేకహోదా ఉండదని, జార్ చక్రవర్తి పాలనాకాలంలో వివిధ జాతుల మనస్సుల్లో గూడుకట్టుకున్న రష్యన్ ఆధిక్యతా భావంపట్ల భయం, ఏహ్యతలను దూరం చేయడం సాధ్యమైంది.

సోవియట్ యూనియన్ కేంద్ర ప్రభుత్వం – దేశ భద్రత, అంతర్జాతీయ వ్యవహారాలు, వ్యాపారం, రవాణా, తంతితపాలా, టెలీ కమ్యూనికేషన్ వగైరా పరిపాలనా శాఖలను తన అధీనంలో నడుపుతుంది. అంతర్గత భద్రతా పర్యవేక్షణను కూడా తన పరిధిలోనే ఉంచుకుంది. విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయశాఖ, వ్యవసాయం స్వతంత్ర ప్రాంతీయ శాఖలుగా పనిచేస్తూ కేంద్రంతో అనుసంధానమై ఉంటాయి. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ఈ ఫెడరేటెడ్ రిపబ్లిక్కులన్నిటినీ కలిపి ఉంచే సిమెంటుగా పని చేస్తుంది. సోవియట్ యూనియన్ ఏర్పాటు కావడం వలన విభిన్న జాతుల స్వతంత్ర అభివృద్ధి సాధ్యమైంది. విభిన్న జాతుల మధ్య వైషమ్యాలు లేని సుహృద్భావ వాతావరణంలో, గౌరవాదరణలు పెంపొందాయి.

జాతుల కౌన్సిల్ అనేది ఏర్పడింది. పరిపాలనలో అన్ని జాతులకు సమాన హోదాను గ్యారంటీ చేయడానికి ఈ జాతుల కౌన్సిల్ ఏర్పర్చుకున్నారు. ఆల్ యూనియన్ సోవియట్ ఎగ్జిక్యూటివ్‌తో పాటు ఈ కౌన్సిల్‌కు సమానహోదా ఉంది. ప్రతి అటానమస్ రిపబ్లిక్ నుండి ఐదుగురు సభ్యులు ఈ కౌన్సిల్లో ఉంటారు. ఇతర చిన్న జాతుల నుండి ఒక్కొక్క సభ్యుడు ఈ కౌన్సిల్లో భాగస్వాములుగా ఉంటారు. ఈ రకంగా వివిధ జాతులకు అన్ని ప్రజా పాలనా వ్యవహారాలలోనూ విధివిధాన నిర్ణయాలలోనూ, అభివృద్ధి ప్రణాళికల రచనలోనూ భాగస్వామ్యం గ్యారంటీ చేయబడింది.

సోవియట్ యూనియన్లో విభిన్న జాతులకు ఏర్పడ్డ ప్రాముఖ్యత, వాటి అభివృద్ధికై తీసుకున్న చిత్తశుద్ధితో కూడుకుని ఉన్న చర్యలు అందరూ అధ్యయనం చేయదగ్గ అంశాలు.

ఉదాహరణకు లెనిన్ గ్రాడ్ సమీపంలో ఓ ఆసక్తికరమైన 'రాబ్‌ఫాక్' ఏర్పర్చారు. 'రాబ్‌ఫాక్' అంటే పని చేసుకుంటూ విద్యగరిపే వారి కోసం ఏర్పర్చిన విద్యాలయం. ఇక్కడున్న ఈ రాబ్‌పాక్ ప్రత్యేకంగా తూర్పు, ఉత్తర సైబీరియా ప్రాంతాల్లో నివసించే చాలా చిన్న చిన్న జాతుల సమూహాల నుండి ఎంపిక చేసిన అభ్యర్థులకు విద్య, వృత్తి శిక్షణ ఇస్తుంది.

అలా మాస్కోలో తూర్పు ప్రాంత శ్రామిక ప్రజా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు (యూనివర్సిటీ ఆఫ్ ది టాయిలర్స్ ఆఫ్ ది ఈస్ట్). ఇందులో 700 మంది విద్యార్థులు విద్యనభ్యసించేవారు. వారంతా ఎక్కువగా మధ్య ఆసియా, కకాస ప్రాంతాల నుండి వచ్చినవారు. వీరు నాలుగు సంవత్సరాల రాజకీయ అర్థశాస్త్రం, ప్రపంచ జ్ఞానం కోర్సు చదువుతారు. మార్క్స్, లెనిన్‌ల సిద్ధాంతాల్లో సారాన్ని గ్రహించే తర్ఫీదు పొందుతారు. కొరాన్, షరియత్‌లకు బదులుగా నూతన ప్రాపంచిక జ్ఞానాన్ని అక్కడ అందిస్తున్నారు. ఈ జ్ఞానాన్ని వారి వారి ప్రాంతాల్లో, తమ తోటి ప్రజలకు పంచడానికై వీరు తర్ఫీదవుతారు.

సోవియట్ యూనియన్ ప్రత్యేకత వివిధ జాతుల భాషలను సంస్కృతిని గౌరవించి పెంపొందించడంలో కొట్టవచ్చినట్టు కన్పిస్తుంది. విద్య నేర్చుకోవడానికి, న్యాయస్థానంలోనూ, రోజువారీ ప్రజా వ్యవహారాల్లోనూ ప్రాంతీయ భాషల వాడకానికి అత్యంత ప్రాముఖ్యత నిచ్చారు. దీనికితోడు ఒక పెద్ద మైనారిటీ జాతి నీడన నివసిస్తున్న చిన్న చిన్న ఉపజాతులపట్ల కూడా అత్యంత శ్రద్ధతో, స్నేహభావంతో వ్యవహరిస్తూ సమాంతరంగా వారి అభివృద్ధికి దోహదపడ్డారు. ఉదాహరణకి జార్జియా జాతి ప్రజలు రష్యన్ జాతి నీడన ఉండేది. ఇది జార్జియన్లకు ఏవగింపుగా ఉండేది. సోవియట్ యూనియన్ ఏర్పడ్డాక జార్జియన్ లిపి తయారు చేసి దాని వాడకాన్ని వ్యాప్తిచేసారు. ఐతే జార్జియన్ల నీడన నివసిస్తున్న అబ్ఖెజియన్, అడ్జేరియన్ జాతుల ప్రజలు జార్జియన్ నీడలో ఎదగలేమనే అభిప్రాయం కలిగి ఉన్నారు. ఇది గుర్తించి వారి స్వయం అభివృద్ధికి వారికి చిన్న చిన్న స్వతంత్ర రిపబ్లిక్‌లను ఏర్పాటు చేసి జార్జియా ఫెడరేటెడ్ రిపబ్లిక్‌లో చేర్చారు. అలానే ఉక్రేనియా విషయంలో కూడా జరిగింది. రష్యన్ భాష నీడలో ఉంటూ వస్తున్న ఉక్రేనియన్ భాషకు స్వతంత్ర ప్రతిపత్తిని కలుగచేశారు. అంతేగాక ఇక్కడ నివసిస్తున్న యూధులకు వారి భాషకు స్వయం ప్రతిపత్తి కలుగచేశారు.

ఇలా చేయడం ద్వారా వివిధ జాతుల ప్రజలకు వారివారి భాషల్లో విద్య, రోజువారి పాలనా సౌలభ్యం అందుబాటులోనికి వచ్చి విద్యా విప్లవం, వారి స్వయం వికాసం సాధ్యపడ్డాయి. ఒక్క ఉక్రేనియాలోనే ఒకే సంవత్సరంలో 3 కోట్ల 50 లక్షల పుస్తకాలు, మ్యాగజైన్లు, ఉక్రెయినీ భాషలో ముద్రించారు. చెప్పుకోదగ్గ ఇంకొక విషయమేమంటే – జాతుల కేంద్రీయ ముద్రణాలయ స్థాపన. దూరప్రాంతాలలో విసిరేసినట్లున్న చిన్నచిన్న జాతీయ సమూహాలకు వారివారి భాషల్లో విజ్ఞానం అందుబాటు లోకి తీసుకురావడమన్నది ప్రపంచంలో ఎక్కడా కనబడని అంశం. ఈ ముద్రణా కేంద్రం అనేక భాషల్లో మిలియన్ల కాపీలు పాఠ్య పుస్తకాలు ముద్రించింది. 1924 నాటికి వివిధ భాషల్లో, మాండలికాల్లో 1805 అంశాలపై 90 లక్షల కాపీలను ముద్రించి పంచింది. అంతేగాక అయిదు దినపత్రికలను, తార్తార్ భాషలో రెండు, చూవాష్ భాషలో ఒకటి, మోర్డ్వియన్ భాషలో ఒకటి, మర్రైస్కి భాషలో ఒకటి – ఇలా అయిదు దినపత్రికలను ప్రచురించేది. అసలు అక్షరాలు ముద్రించబడ్డ కాగితాలే చూడని ఈ జాతుల ప్రజలు ఇప్పుడు తమసొంత భాషల్లో పిల్లల లాలి పాటల పుస్తకాల నుండి లెనిన్ రచనల వరకు ఎన్నో విద్యా గ్రంథాలను చదువుకునే అవకాశాన్ని పొందారు. కాకేషియన్ పర్వత ప్రాంత ప్రజలకు 16 కొత్తలిపులను తయారుచేశారు. ఇంకా 1924 నాటికి మరికొన్ని లిపులు తయారీలో ఉన్నాయి. కష్టతరమైన అరబ్‌లిపికి బదులుగా సులువుగా నేర్చుకోగలిగే విధంగా కొత్త లిపులు ఉంటున్నాయి. అనాగరికంగా వెనకబడి ఉన్న ప్రజా సమూహాలలో ఇప్పుడు ఓ విద్యా – విజ్ఞాన వెల్లువ వీస్తోందని, ఇది సోవియట్ యూనియన్ ఆవిర్భావ తాత్వికతకు ఉన్నటువంటి ఉన్నతమైన సమానత్వ మానవత్వపు విలువలని చెప్పాలి.

ఇంకొక పక్క జరిగిన అద్భుతమైన మార్పేమిటంటే ఇంతవరకు

క్రిష్టియన్, ఇస్లామిక్ మత ఛాందస భావాలు కలిగిన మతపెద్దల, ముల్లాల నీడన, తెగపెద్దల నీడన బతకాల్సి వచ్చిన ప్రజలకు, జన జాతులకు వారి పీడ విరగడైంది. ప్రజా జీవనంపై వారి పట్టు, శాసనాలు సన్నగిల్లి పోయాయి. చదువు, రాత కోతలు, శాస్త్రీయ విజ్ఞానం అందుబాటులోనికి వచ్చాయి. వారు నిత్యం మాట్లాడుకునే భాషల్లో వీటిని తీసుకురావడం వల్ల ఎన్నో సామాజిక, రాజకీయ మార్పులను రష్యాలోని వివిధ జాతుల ప్రజలు చవిచూశారు. వాటిలో మరీ ముఖ్యంగా ఇస్లామిక్ జాతుల ప్రజల్లో వచ్చిన మార్పులు చెప్పుకోదగ్గవి.

బ్రిటిష్ చరిత్రకారుడు చేంబర్లిన్ ఓ ఆసక్తికరమైన ఉదాహరణ చెప్పాడు. నేనొక వృద్ధ తార్తార్ రైతుతో మాట్లాడేను. ఎక్కడో మూలన ఉన్న పర్వత ప్రాంత గ్రామ సముదాయమది. క్రిమియన్ సోవియట్ రిపబ్లిక్‌కు చెందిన ప్రాంతం. అక్కడంతా తార్తార్‌ఖాన్ సాహెబ్ల హవా నడిచేది. ఇప్పుడు ఈ తూర్పు ప్రాంతపు సోవియట్‌లో ఇస్లాం మతం పట్టు సన్నగిల్లిపోయింది. ఆ వృద్ధ రైతు కమ్యూనిస్టేమీ కాదు. ఇప్పటికే చోటు చేసుకున్న, చేసుకుంటున్న మార్పులను అతని సహజ సిద్ధ ప్రాంతీయ తత్వంతో, క్షేత్ర జ్ఞానంతో ఇలా మాట్లాడాడు -

"ప్రజలు మతగురువును ఇప్పుడేమీ నమ్మడంలేదు. నాలాంటి వృద్ధులం కొంతమంది మసీదుకు ప్రార్థనకై వెడుతున్నాం. మాకున్న ఇద్దరు ముల్లాలు తమపని నుండి తప్పుకున్నారు. వారిని ప్రత్యేకంగా పోషించే పద్ధతి ఇప్పుడులేదు. అంచేత మసీదులో ఖురాన్ చదివేవారులేరు. ఇప్పుడు చూడండి, బుర్ఖా విసిరేసిన ఆడవాళ్లు, మొగవాళ్లు మాట్లాడు కుంటూ వారి మొఖాల మీద నుండే నడిచివెళ్తున్నారు. ఇదివరలో ఇటు వంటిది ఊహించనుకూడా ఊహించలేం" అని ఆయన వాపోయాడు.

ఇంకా 'చేంబర్లిన్' ఇలా వర్ణించాడు. ఈ సోవియట్ తూర్పు ప్రాంత మంతా ఇప్పుడు ఖాన్ పాలకుల విలాస మహళ్ల స్థానంలో కర్మాగారాలు, విద్యుత్ కేంద్రాలు, విద్యాలయాలు వెలుస్తాయి. ఇది తథ్యం. ఎందుకనంటే ఈ ప్రాంతపు ఇస్లామిక్ మహిళలు ఇప్పుడు మాస్కోలో కూడా తమ నిరసన గళం విప్పడానికి వెనుకాడటం లేదు. ఓ 17 ఏళ్ల పాఠశాల విద్యార్థిని మత్లుబా మహమ్మదీవ తమను అణచి ఉంచిన రష్యన్ అధికారులపై ఒక కవిత రాసింది. ఆమె కమ్యూనిస్టు యూత్ లీగ్‌లో సభ్యురాలు. ఆమెకు ఇప్పుడు అటువంటి తిరస్కార భావనను వెల్లడించే భావ స్వేచ్ఛ ఉంది. ఆమె వ్యాసం మార్చ్ 1929 యంగ్ కమ్యూనిస్ట్ 'ట్రూత్' అనే పత్రికలో అచ్చయింది. ఇలా జాతుల విషయంలో మానవాళికి ఆదర్శంగా నిలిచింది సోవియట్ యూనియన్.

భారతదేశంలో నివసిస్తున్న జాతుల విషయంలో మనం ఎక్కడున్నాం? కశ్మీర్ జాతి ప్రజలను 66 ఏళ్ల స్వాతంత్రానంతరం కూడా ఇంతవరకు అక్కున చేర్చుకోలేక పోయాం. వారిని మిలటరీ అణచివేతతో బలవంతం గా పట్టి ఉంచాం. ఈశాన్య భారతాన్నంతా మిలటరీమయం చేశాం. వాటిని అశాంతి నిలయాలుగా మార్చాం. మధ్య, దక్షిణ, తూర్పు భారత అటవీ ప్రాంతాల్లో, రాజస్థాన్, గుజరాత్ ఎడారి ప్రాంతాల్లో నివసిస్తున్న కోట్లాది ఆదిమ తెగల జీవితాలను ఛిద్రం చేసి వారి భూభాగాలను ఆక్రమించి, వారికి నిలువ నీడ లేకుండా చేసి పీడించి పిప్పి చేస్తున్న, రక్త చరిత్ర సృష్టిస్తున్న సందర్భంలో అనేక జాతులు, తెగలు ఈ రోజు మన దేశంలో నికృష్ట జీవులుగా మిగిలి ఉన్నారు. ఇప్పుడు కొత్తగా కార్పొరేట్ ధనదాహం తోడై, సామ్రాజ్యవాదంతో షరీకై ఈ ప్రాంతాల ఖనిజ సంపదను సొంతం చేసుకోవడానికి ఈ జనజాతులను మొత్తానికే తుడిచిపెట్టే మిలటరీ ఊచకోతకు పాలకవర్గాలు ఉరకలెత్తుతున్నాయి.

అమ్మ గర్భం నుండి కాటికి సాగనంపే వరకు

మనం చాలా చరిత్రలు చదివే ఉంటాం! సోవియట్ ప్రజల ఉన్నత తాత్వికత పట్ల మనకు చిన్న చూపు. ఎందుకంటే, అమెరిక అలా చెబుతోంది కాబట్టి. అమెరికా గాడిదను చూపించి ఇదొ గుర్రమంటే, ఎస్! ఇది గుర్రమే అనే బానిస బుద్ధికి అలవాటు పడ్డాం. అమెరికా, యూరప్ సంస్కృతీ సాంప్రదాయాలను నెత్తికెత్తుకు అదే చరిత్రని, అదే వికాసమని, అదే సర్వాంతర్యామని నెత్తిన పెట్టుకుంటున్నాం. మనకు ఏది శ్రేయస్కరమో దానిని కాలదన్ని కొం కల్మషాన్ని ఒంటికి పులుముకుంటున్నాం. అక్టోబర్ విప్లవం సోవియట్ సమాజం ద్వారా మానవాళికి అందించిన ఉత్కృష్ట సమసమాజ తాత్వికతను, శుభ ఫలాలను అజ్ఞానంతో కాలదోషం పట్టినదిగా చిత్రంగా కొట్టిపారేస్తున్నాం!

సోవియట్ సమాజం మానవ అంశను తల్లిగర్భం నుండి కాటి సాగనంపే వరకు అరచేతుల్లో పెట్టుకు పెంచి, భుజాలపై మోసి సగౌరవంగా వీడ్కోలు పలికింది. తల్లిని, బిడ్డను సమాజానికి వెలుగుగా గుర్తించి, గౌరవించి, సాకి, పెంచి, పెద్ద చేసి, విద్యా బుద్ధులు నేర్పించి హేతు, తర్క, విజ్ఞానాలను మానవ మస్తిష్కాల్లో నింపింది. మనిషి జీవనాన్ని, సమానత్వాన్ని, సకల జనుల సౌభాగ్యాన్ని రంగరించి సోవియట్ సమాజాన్ని తీర్చిదిద్దింది. ఎప్పుడూ, ఎక్కడ జరగని మాస సమసమాజ నిర్మాణ ప్రయత్నాన్ని; స్త్రీ, పురుష సమానత్వాన్ని సాధించి చూపించింది. సోవియట్ మహిళను ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సర్వతోముఖంగా ఉన్నత తలంపై నిలబెట్టింది. కష్టాల కడలిలో ఈదుతూ కూడా ప్రపంచంలో అణగారిన ప్రజలకు చేయూతనిచ్చింది. జాతి మత దురహంకారాలను రూపు మాపింది. నిరుద్యోగ పెరుగని శాస్త్రీయ సమాజాన్ని సాకారం చేసింది. అధమ స్థాయిలో, అంధకారంలో దోపిడీ పీడనలో మగ్గుతున్న వ్యవ సాయ కూలీలను, నిరుపేద రైతాంగాన్ని సోవియట్ సమాజం సమిష్టి క్షేత్ర వ్యవసాయం, ప్రభుత్వ క్షేత్ర వ్యవసాయం ద్వారా గౌరవనీయమైన కార్మికుని స్థానంలో నిలబెట్టింది. రైతు కార్మికుల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి శ్రామిక ఐక్యతను సాధించింది. పట్టణాలకు, గ్రామాలకు మధ్య వ్యత్యాసాలను తగ్గిస్తూ వచ్చింది.

'శ్రమ-శ్రామికుడు', 'మనిషి-ప్రణాళిక' కేంద్రంగా సమాజ ప్రగతి సమసమాజ నిర్మాణాన్ని కఠోర దీక్షతో శ్రామిక వర్గ దృక్పథంతో సాకారం చేసింది. 1917 నుండి ఒక అర్థ శతాబ్దం పాటు రెండు ప్రపంచ యుద్ధాలను, హిట్లరు ఫాసిజాన్ని, అమెరికా - యూరప్ దేశాల సకల దుర్మార్గాలను అనన్య త్యాగాలతో, కోట్లాది పౌరుల, ఉన్నత ప్రాణ బలిదానాలతో ఎదురొడ్డి గెలిచి అజేయ శక్తిగా నిలిచింది. శాస్త్ర సాంకేతిక విజ్ఞానంలో ఉన్నత శిఖరాలను అధిరోహించింది. సామ్రాజ్యవాద దుర్నీతితో, వలసవాదంతో రక్తమోడుతున్న ఎన్నో దేశాలకు, ప్రజలకు స్నేహ హస్తం అందించింది. విముక్తి మార్గం చూపించింది.

అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ఉద్యమించి శ్రామిక రాజ్యం ద్వారా విముక్త సమసమాజ భారతాన్ని సాధించుకోవడం, స్థాపించుకోవడం ద్వారానే సకల దోపిడీ, పీడనల జాఢ్యాల నుండి భారత దేశ ప్రజల విముక్తి లభిస్తుంది.

ఇలా తప్ప ఏ ఇతర పార్లమెంటరీ అడ్డదారుల ద్వారా భారత ప్రజల విముక్తి కలుగుతుందనుకోవడం కేవలం ఒక భ్రమ మాత్రమే! భారత విముక్తికి విప్లవ ప్రజా పోరాటమే ఏకైక మార్గం. సోషలిజ ప్రత్యామ్నాయం.

(రచయిత శ్రామిక నేస్తం సంపాదకులు)

F-6

ఒక అడుగు ముందుకీ, రెండడుగులు వెనక్కీ

అవసరమైన సంప్రదింపు గ్రంథాలూ, ఆధారాలూ లేని స్థితిలో జైలులో ఖైదీగా పెద్దనోట్ల రద్దు నిర్ణయం వెలువడిన పదో రోజున (నవంబర్ 20న) ఆ నిర్ణయపు పూర్వాపరాలను విశ్లేషిస్తున్నారు **కోబడ్ గాంధీ**

"భారత రాజ్యం కేవలం చిన్న మనుషులనూ, బలహీనులనూ మాత్రమే శిక్షించగలిగిన బలహీన రాజ్యమా? సంపన్నులు, మంచి సంబంధాలు ఉన్నవాళ్లు తప్పు చేసినా ఎటువంటి శిక్షా లేకుండా తప్పించుకుపోతున్నారు... సంపన్నులూ, సంబంధాలున్నవాళ్లూ అయితే చాలు ఎంత తప్పు చేసినా వారి వెంట ఎవరూ పడరు. అందువల్ల వాళ్లు మరిన్ని తప్పులు చేస్తూనే ఉంటారు. మనం బలమైన సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ఇటువంటి విచారణాతీత, శిక్షాతీత సంస్కృతి ఆగిపోవాలి" అని 2016 జనవరిలో అప్పటి రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నమాట ప్రస్తుత పెద్దనోట్ల రద్దు వ్యవహారంలో మనం చూస్తున్న దృశ్యాలకు సరిగ్గా సరిపోతుంది.

గత నెల రోజుల్లో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు తమకు అత్యవసరమైన ఆహారపదార్థాలు, మందులు కూడ కొనడానికి చేతిలో డబ్బులేక, తమ సొంత డబ్బులు తీసుకోవడానికి ఎటిఎంల ముందూ బ్యాంకుల ముందూ పొడవాటి వరుసల్లో పడిగాపులు పడ్డారు. మరొకపక్క భారతీయ జనతా పార్టీ అగ్రనాయకులు ఒక మాజీ భాజపా మంత్రి జనార్దన రెడ్డి (ఆయన బళ్లారి గనుల మాఫియా నాయకుడిగా కూడ సుప్రసిద్ధుడు) కూతురి ఐదు రోజుల వివాహ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆ ఉత్సవం పెద్దనోట్ల రద్దు తర్వాత నాలుగు రోజులకే జరిగినప్పటికీ ఆయనకు గాని, అతిథులకు గాని తమ నోట్లను మార్చుకునే ఇబ్బందులేమీ కలగలేదు.

సమాజంలోని ప్రతి మూలనా అవినీతి చొచ్చుకుపోయిన భారతదేశం వంటి దేశంలో నల్లధనంపై, అది నిరంతరంగా ఉత్పత్తి అవుతుండడంపై పోరాడడం ఏ ప్రభుత్వానికైనా ప్రధాన కర్తవ్యం అవుతుంది. అవినీతి మురుగుకంపు సాధారణ ప్రజలను ప్రతి అడుగులోనూ ముంచెత్తడం మాత్రమే కాదు, అది ఫలవంతమైన అభివృద్ధిని అడ్డగిస్తుంది. ఎందుకంటే అతి చిన్న పథకాలలో కూడ కేటాయించిన నిధులలో కొన్నిసార్లు సగమో అంతకన్న ఎక్కువో రాజకీయనాయకులు, అధికారులు, మధ్యదళారీలు, కాంట్రాక్టర్లు మింగివేయడంతో ఆ పథకాలు విఫలమవుతాయి. సామాజిక, సంక్షేమ పథకాలు దారి తప్పుతాయి. కేటాయించిన ప్రతి రూపాయిలోనూ కేవలం పది పైసలు మాత్రమే లక్షిత ప్రజానీకానికి అందుతున్నాయని ఒక అంచనా ప్రకారం తెలుస్తున్నది.

భారతదేశం తన వెనుకబాటుతనం నుంచీ, అతి భయంకరమైన దారిద్ర్య స్థాయి నుంచీ బైటపడాలంటే నల్లధనం మీద, అవినీతి మీద పోరాడడం అతి ముఖ్యమనడం నిస్సందేహం. కాని పెద్దనోట్ల రద్దు ఈ లక్ష్యాన్ని సాధించగలుగుతుందా? ఇప్పటికి నిలువ ఉన్న నల్లధనాన్ని వెలికితీయడం అనేది ఒక్కసారే జరిగే పని కాదు. దానితో సమానమైన కర్తవ్యం భవిష్యత్తులో కూడ అది పోగుపడకుండా అరికట్టడం. అయితే ఈ రెండో కర్తవ్యాన్ని పెద్దనోట్ల రద్దు కనీసం ముట్టుకోవడం కూడ లేదు. అందుకు భిన్నంగా, మరింత పెద్దనోటు అయిన రు. 2000 నోటును ముద్రించడం నల్లధనం మరింత ఎక్కువ లావాదేవీలు జరపడానికే వీలు కల్పిస్తుంది.

డబ్బు రూప నిలువలు: నీటిలో తేలియాడే మంచుముక్క

నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్ఐపిఎఫ్‌పి) కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు 2013 డిసెంబర్ లో సమర్పించిన ఒక నివేదిక ప్రకారం, భారతదేశపు స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) లో నల్లధనం వాటా 75 శాతం ఉండవచ్చునని అంచనా వేసింది. అప్పటి ఆర్థిక మంత్రి పి. చిదంబరం ఆ నివేదికను విస్మరించాడు. ప్రస్తుత ప్రభుత్వం కూడ ఆ నివేదికను పట్టించుకోలేదు. ప్రచార మాధ్యమాలు కూడ ఆ నివేదిక గురించి రాయడం పక్కనపెట్టి, ప్రపంచ బ్యాంకు వేసిన లెక్కను ప్రచారంలో పెట్టాయి. జిడిపిలో నల్లధనం వాటా 20 నుంచి 30 శాతం ఉండవచ్చునని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. అసలు సమస్య ఎంత పెద్దదో గుర్తించడానికే మనం సిద్ధంగా లేకపోతే ఆ సమస్యను పరిష్కరించడంలో తీవ్రంగా వ్యవహరించగలమా? నల్లధనం గురించి తీవ్రంగా ఆలోచించేవాళ్లు ఎవరైనా మొట్టమొదట ఆ నివేదికను బైటపెట్టాలి. జిడిపిలో 75 శాతం అంటే, రు. 120 లక్షల కోట్ల నల్లధనం ప్రతి సంవత్సరం పోగుపడుతున్నదన్నమాట.

ఆ అంకెనూ, ప్రస్తుతం ప్రభుత్వం నల్లధనం దాగి ఉన్న రు. 500, రు. 1000 నోట్లను రద్దు చేస్తున్నానని ప్రకటించిన రు. 14.6 లక్షల కోట్లనూ పోల్చి చూడండి. ఈ నోట్లలో 50 శాతం నల్లధనమేనని మనం భావించినా, అది రు. 7-8 లక్షల కోట్లు మాత్రమే అవుతుంది. అంటే ఒక ఏడాదిలో పోగుపడుతున్న నల్లధనంలో కేవలం అది 7 శాతం మాత్రమే. నిజం చెప్పాలంటే, అర్థశాస్త్రవేత్త స్వామినాథన్ ఎస్ అంక్లేసరియా అయ్యర్ రాసినట్టు, "చారిత్రకంగా చూస్తే నల్లధనం నిలువలు డబ్బుల రూపంలో బహుశా 2 శాతం కూడ ఉండవు. ఆ నిలువలన్నీ కూడ బంగారంగా, స్థిరాస్తిగా, దేశంలో కొంత, విదేశాల్లో ఎక్కువగా ద్రవ్యరూప పెట్టుబడులుగా మారిపోయాయి... భారీ నల్లధనం నిలువలన్నీ ఎన్నో యుగాల కిందనే తెల్లధనంగా మారిపోయాయి."

వాస్తవానికి, గ్లోబల్ ఫైనాన్షియల్ ఇంటిగ్రిటీ సంస్థ ప్రకారం 2004 నుంచి 2013 మధ్య, ప్రతి సంవత్సరం రు. 3.3 లక్షల కోట్లు దేశం

దాటిపోయాయి. అంటే పన్నెండు సంవత్సరాలలో దేశం నుంచి బైటికి తరలించుకుపోయిన సంపద కళ్లు చెదిరిపోయేంత భారీ రు. 40 లక్షల కోట్లు అన్నమాట. విదేశాలలో పోగుబడి ఉన్న అక్రమ నిధుల నిలువలు రు. 75 లక్షల కోట్లు ఉండవచ్చునని అనధికారిక అంచనాలు చెపుతున్నాయి. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా ఈ నల్లధనం నుంచి ఒక్క పైసా కూడ దేశానికి తీసుకురాలేదు. పనామా పత్రాలలో పేర్లు బైటపడిన ఒక్క వ్యక్తి మీద కూడ ఏ చర్యా తీసుకోలేదు. ఈ జాబితాలో పెద్ద ఎత్తున బాకీలు ఎగ్గొట్టిన విజయ్ మాల్యా, మాంసం ఎగుమతిదారు మోయిన్ ఖురేషి, లలిత్ మోడి లతో పాటు పేరుమోసిన ఆయుధ వ్యాపారులు సుధీర్ చౌధ్రీ, విపిన్ ఖన్నాలు కూడ ఉన్నారు. రుణాలు ఎగ్గొట్టి మనదేశం నుంచి తరలించిన అపార నిలువలతో వీరు యునైటెడ్ కింగ్ డమ్ లో రాజప్రాసాదాలలో విలాస జీవితం అనుభవిస్తున్నారు. కాని ఇటీవల బ్రిటిష్ ప్రధానమంత్రి భారత్ ను సందర్శించినప్పుడు, మన దేశ ప్రయోజనాల కోసం ఈ నేరస్తులను దేశానికి పంపించమనీ, విదేశాలలోని వారి నిధులను స్వాధీనం చేయమనీ కనీస కోర్కెలను కూడ భారత ప్రభుత్వం ప్రకటించలేదు.

దేశం లోపల కూడ 2జి, బొగ్గు, కామన్ వెల్త్ క్రీడలు, వంటి ఎన్నో కుంభకోణాలు నిశ్శబ్దంగా సమసిపోయాయి. ఆయా శాఖల అధిపతులు నిజాయితీపరులైతే ఆ పదవులనుంచి తొలగించబడ్డారు. ఈ ప్రభుత్వం ఇంకా ఎంత దూరం వెళ్లిందంటే, సహారా మీద ఆదాయపు పన్ను శాఖ జరిపిన దాడుల్లో, బిర్లా గ్రూప్ మీద సిబిఐ దాడుల్లో బైటపడిన పత్రాలను బైటపెట్టకుండా తొక్కిపట్టింది. ఆ పత్రాలలో ఆ వ్యాపార గృహాలు అత్యున్నత రాజకీయ నాయకులకూ, అధికారులకూ ఇచ్చిన లంచాల గురించి సాక్ష్యాధారాలు ఉన్నాయి.

అత్యున్నత అధికారులందరూ తప్పనిసరిగా అవినీతిని సమర్థించారు. రాజకీయనాయకులు కాక, కేంద్ర విజిలెన్స్ కమిషన్, కేంద్ర ఇన్ఫర్మేషన్ కమిషన్, కేంద్ర పరిశోధనా విభాగం, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, కోర్టులు అనే ఐదు వ్యవస్థలు తక్షణ, అర్థవంతమైన తక్షణ నిర్ణయాలు తీసుకోవడంలో అడ్డుపడుతూ దేశాభివృద్ధిని అడ్డుకుంటున్నాయని బొగ్గు శాఖ కార్యదర్శిగా ఉండిన అనిల్ స్వరూప్ రాశారు. ఆర్థిక మంత్రిత్వ శాఖలో పనిచేసిన మరొక కార్యదర్శి "అవినీతి నిరోధక చట్టంతో ఒక సమస్య ఉంది. మౌలికంగా మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా ఒకరికి లాభం చేకూరుస్తుంది, మరొకరి మీద ప్రభావం వేస్తుంది. అందువల్ల మీరు ఏమి చేసినా మిమ్మల్ని వేటాడడం జరుగుతుంది" అని రాశారు.

నకిలీ కరెన్సీ

ఇక నకిలీ నోట్ల విషయానికొస్తే, 2012 నుంచి 2015 వరకూ మొత్తం జప్తు అయిన నకిలీ కరెన్సీ కేవలం రు. 147 కోట్లు. అంటే ఏడాదికి రు. 37 కోట్లు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ కోసం కోల్కత్తాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్టిట్యూట్ 2015లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం దేశంలో చలామణీలో ఉన్న మొత్తం నకిలీ కరెన్సీ రు. 400 కోట్లు. లేదా మొత్తం చలామణీలో ఉన్న నోట్లలో కేవలం 0.022 శాతం. ఆంతరంగిక వ్యవహారాల సహాయ మంత్రి కూడ 2016 నవంబర్ 18న ఈ అంకెను పునరుద్ఘాటించాడు. అంతే కాదు, 2016లో కేవలం రు. 28 కోట్ల నకిలీ నోట్లను పట్టుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం కేవలం రు. 70 కోట్ల నకిలీ కరెన్సీ నోట్లు ఆర్థిక వ్యవస్థ ప్రవేశిస్తున్నాయని అన్నాడు. కచ్చితమైన అంచనాల లేవు గనుక అంకె సరైనది కాదని, వాస్తవం దీనికి వందరెట్లు ఉండవచ్చునని ప్రభుత్వ అనదలచుకున్నప్పటికీ, మొత్తంగా రద్దు చేసిన నోట్లలో ఈ నకిలీ కరె ఒక్క శాతం కూడ కాదు.

ఈ నకిలీ కరెన్సీ పరిమాణం చిన్న, మధ్యతరహా పరిశ్రమల చిల్లర వర్తకుల, టోకు వర్తకుల ఆర్థిక వ్యవస్థకు, [illegible] ఉత్పత్తుల అమ్మలేక, ఉత్పత్తి చేయలేక, విత్తనాలు, ఎరువులు కొనలేక కునారిల్లుతు వ్యవసాయ రంగానికి, కోట్లాది మంది చిన్న దుకాణదారుల వ్యాపారులకు, రవాణావాహనదారులకు ఎంతమాత్రం నష్టదాయకమై కాదు. మరొకవైపు పెద్దనోట్ల రద్దు కేవలం బడా వ్యాపారులకు త మిగిలిన అందరికీ విపత్తులా పరిణమించింది. అంతమాత్రమే కాక కొత్త నోట్లను ముద్రించడానికి, పంపిణీ చేయడానికి ప్రభుత్వం మొత్తంలో, రు. 15,000 కోట్ల నుంచి రు. 20,000 కోట్ల వ ఖర్చు పెట్టవలసి వచ్చింది.

వీటికి తోడు, నకిలీ కరెన్సీ వ్యాప్తికి ఒక పొరుగుదేశపు ప్రభు వైపు ఆరోపణలు ఎక్కుపెడుతున్నారు. మరి ఆ ప్రభుత్వానికి కొత్త నో నకిలీ నోట్లు సృష్టించే శక్తి లేదని అనుకోవడం అమాయకత్వం.

నగదురహిత ఆర్థిక వ్యవస్థ

దేశంలోని మొత్తం కుటుంబాలలో 50 శాతం కంటె త కుటుంబాలకే బ్యాంకులతో సంబంధం ఉంది. మన ఆర్థిక వ్యవస్థ 60 శాతం పైగా అసంఘటిత రంగంలో ఉంది. ఆ రంగంలో పూ నగదు లావాదేవీలే జరుగుతుంటాయి. భారతదేశం వంటి విశాల దేశంలో కేవలం ముప్పై లక్షల మంది మాత్రమే తమ ఆదాయ పన్ను లెక్కలు ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు. అందులో ఇరవై లక్షల మ మాత్రమే పన్నులు చెల్లిస్తున్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల జి నగదుకూ నిష్పత్తి చూస్తే, భారతదేశమే 12 శాతం నగదుతో అగ్రస్థా ఉంది. ప్రపంచ దేశాలన్నిటి సగటు నిష్పత్తి 4 శాతం మాత్ర పారిశ్రామికీకరణ జరిగిన దేశాలలో నగదుతో జరిగే లావాదే 20–25 శాతం ఉండగా, భారతదేశంలో 78 శాతం లావాదేవీలు నగ రూపంలోనే జరుగుతున్నాయి.

ఇక మిగిలిన కారణం చూస్తే, నగదురహిత ఆర్థిక వ్యవస్థ ప్రయాణం ప్రారంభమయిందని, ప్రజలందరూ ఇంటర్నెట్ బ్యాంకి ప్రారంభించాలనీ ఇస్తున్న పిలుపులు చూస్తే, ప్రజల జీవితాలకీ నిర్ణయాధికారశక్తులకూ మధ్య ఎంత అంతరం ఉన్నదో అర్థమవుత తుగ్లక్ నిర్ణయాలతో పోల్చదగిన ఈ సూచన మేరీ ఆంటొయినెట్ గుర్తుకు తెస్తున్నది. ప్రజలకు తినడానికి రొట్టె కొరకరవు తెలిసినప్పుడు ఆ రాణిగారు "అయితే కేకులు తినవచ్చు గదా" అన

చెప్పరాని ఇబ్బందులు, గందరగోళం

అన్నిటికంటే దుర్మార్గమైన విషయమేమంటే, దేశంలో చలామ ఉన్న కరెన్సీలో 86 శాతం రాత్రికిరాత్రి రద్దు చేస్తే ఎంత విధ

జరుగుతుందో, దానితో ఎలా వ్యవహరించాలో ప్రభుత్వం ఎంత మాత్రం సంసిద్ధంగా లేకపోవడం. వాళ్ల సమస్యలు వస్తాయని ఊహించకనైనా పోయి ఉండాలి. లేదా పేద, మధ్యతరగతి జీవితాల పట్ల ఎటువంటి కనికరం లేకనైనాపోయి ఉండాలి.

పెద్ద నోట్ల రద్దు తర్వాత ఐదు రోజుల వరకూ కొత్త రు. 500 నోట్లు సిద్ధం కాలేదు. అప్పటికి కేవలం రు. 2000 నోట్లు మాత్రమే పంపిణీ అయి, మార్కెట్ లో చిన్న నోట్లు లేని పరిస్థితి వచ్చింది. ప్రజలు తమ నిత్య జీవితావసరాలైన ఆహారం, మందులు కొనుక్కోలేని పరిస్థితి వచ్చింది. ఈ నిర్ణయం వల్ల, అప్పటివరకూ ఒక వ్యక్తి చెమటోడ్చి సంపాదించిన డబ్బు రద్దయి పోయింది. కొనుగోలు శక్తి రద్దయిపోయింది. దాని స్థానంలో ప్రత్యామ్నాయం కూడ రాలేదు. ప్రజల జీవితాలు సాధారణ స్థితికి రావాలంటే 50 రోజులు పడుతుందని ప్రభుత్వం స్పష్టంగానే చెప్పింది. ఇక ఆర్థిక మంత్రి అయితే, యథాస్థితి రావడానికి ఒకటి రెండు త్రైమాసికాలు పడుతుందని అన్నాడు! డబ్బు ఎలా మార్చుకోవాలో ప్రజల ప్రతిస్పందనలను బట్టి ప్రభుత్వం ప్రతి రెండో రోజూ ఒక కొత్త నిర్ణయం ప్రకటిస్తోంది.

ఈ నిర్లక్ష్య ధోరణి ఎంత ప్రబలిపోయిందో చూస్తే నమ్మశక్యంగా లేదు. ఇబ్బందులను తగ్గించడానికి ఏవైనా చర్యలు తీసుకుని ఉండవచ్చు. రోజువారి అవసరాలకు ఎందుకూ పనికిరాని రు. 2000 నోట్ల బదులు, రు. 100 నోట్లు ఎక్కువగా విడుదల చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నించి ఉండవచ్చు. కొత్త నోట్ల రూపం, రంగులు మార్చదలచుకున్నప్పటికీ, ఇప్పటికే ఉన్న ఎటిఎంలలో సరిగ్గా సరిపోవడానికి వీలుగా పాత నోట్ల పరిమాణంలోనే, ఆ బరువుతోనే తయారు చేసి ఉండవచ్చు. దానికి బదులుగా ఎటిఎంలను కొత్త నోట్లకు అనువుగా మార్చే పని, నోట్ల రద్దు నిర్ణయం తర్వాత వారానికి ప్రారంభించారు. ఇలా ఎటిఎంలను మార్చడానికి కొన్ని నెలలు పడుతుంది. నిర్ణయాన్ని ప్రకటించడానికి ముందే కొన్ని మామూలు చర్యలు తీసుకున్నా, బదిలీ పని సాపేక్షికంగా సులభమై ఉండేది. కాని, తగిన ఏర్పాట్లేవీ లేకుండా పెద్ద నోట్ల రద్దు నిర్ణయం తీసుకున్నారు. మొత్తం ఉపసంహరించిన నోట్లన్నిటినీ పూరించడానికి ఆరు నెలలు పడుతుందని అంటున్నారు.

అందువల్ల, మొదట ప్రజా జీవితాలలో అపారమైన నష్టం సంభవించింది. ఆ తర్వాత అసంఘటిత రంగ ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణమైన విధ్వంసం జరిగింది. బ్యాంకుల ముందు, ఎటిఎంల ముందు పొడవాటి వరుసల్లో ప్రజలు గంటల తరబడి నిలబడవలసి వస్తోంది. సాధారణంగా వారి వంతు వచ్చేటప్పటికి నోట్లు అయిపోతున్నాయి. రోజువారీ లావాదేవీల కోసం అవసరమైన డబ్బు లేకపోవడం వల్ల వచ్చే ఆదుర్దా, ఆందోళనల వల్ల రోగిష్టుల మీద, వృద్ధుల మీద ప్రతికూల ప్రభావంతో ఎన్నో ప్రాంతాలలో క్యూలలో నిలబడినవారు చనిపోతున్నారనే వార్తలు వస్తున్నాయి. కొత్త నోట్ల పంపిణీ అవసరాలను బట్టి ఎక్కువ గంటలు పనిచేయవలసి రావడంతో బ్యాంకు ఉద్యోగులు వేధింపులకు గురవుతున్నారు. పని చేయించుకునే వారి దగ్గర నోట్ల కొరతతో రోజువారీ కూలీలకు పని దొరకడం లేదు.

వస్తువుల, సేవల సరఫరా గొలుసు దెబ్బతినడంతో ఉత్పత్తి మీద ప్రతికూల ప్రభావం పడింది. వ్యాపారులకు, చిల్లర వర్తకులకు తమ వ్యాపారాలు యథావిధిగా కొనసాగించడానికి అవసరమైన నిధులు రాత్రికి రాత్రి అడుగంటి పోయాయి. వ్యాపారస్తులు తమ దగ్గర ఉన్న నిలువలు అయిపోగానే కొత్త సరుకులు తెచ్చుకునే అవకాశం లేదు. తమ సరుకులను మార్కెట్ కు పంపడానికి రవాణా ఖర్చులు భరించే స్థితి కూడ లేదు. వినియోగదారుల దగ్గర కొనడానికి అవసరమైన డబ్బు లేకపోవడంతో చిల్లర వర్తకుల దగ్గర నిలువలు కదలడం లేదు. వారు వినియోగదారులకు అరువు మీద సరుకులు ఇవ్వడానికి కూడ పరిమితులున్నాయి. వారు తమకు సరుకులు సరఫరా చేసేవారికి డబ్బు ఇవ్వవలసి ఉంటుందిగాని అందుకు కూడ తగినన్ని నోట్లు లేవు. బ్యాంకులన్నీ ఈ బదిలీ లావాదేవీలతో తలమునకలై ఉన్నందువల్ల, కొన్ని నెలల వరకు అవి సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపాలు సాగించే వీలు లేదు.

ఎన్నో ప్రాంతాలలో ఖరీఫ్ పంట ఇంకా పూర్తిగా మార్కెట్లకు చేరలేదు. డబ్బుల కొరత వల్ల వ్యవసాయోత్పత్తిదారులు తమ పంటలను అమ్ముకోలేని స్థితి ఉంది. ఈ గందరగోళంలో ఎందరో వ్యవసాయదారుల ఉత్పత్తులకు అతి తక్కువ ధరలు మాత్రమే పలుకుతున్నాయి. అలా అడ్డికి పావుసేరు అమ్మకపోతే ఆ పంట చెడిపోతుందనే ప్రమాదం ఉంది. సమీప బ్యాంకుల్లో చిన్ననోట్లు గాని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గాని లేనందువల్ల రైతులు రబీ పంట కోసం విత్తనాలు, ఎరువులు కొనలేని స్థితి ఉంది. రబీ పంట ఆలస్యంగా వేస్తే భవిష్యత్ ఉత్పత్తి దెబ్బతింటుంది. మార్కెట్ కొనుగోళ్ల మీదనే పూర్తిగా ఆధారపడిన గ్రామీణ శ్రామికులు, చేతివృత్తులవారు దారుణమైన ఇబ్బందులు అనుభవిస్తున్నారు.

పట్టణ ప్రాంతాలలో నానాటికీ దిగజారుతున్న పరిస్థితి గురించి ప్రచారసాధనాలలో ఎక్కువగానే వస్తున్నది. రాత్రికి రాత్రి కృత్రిమంగా, దారుణంగా తమ కొనుగోలుశక్తి పడిపోవడంతో రోజుకూలీ చేసుకునే పేదలు మాత్రమే కాదు మధ్యతరగతి కూడ తీవ్రంగా ఇబ్బందుల పాలయింది. బ్యాంకుల ముందర పొడవాటి వరుసల్లో వేచి చూస్తూ, చివరికి డబ్బు లేదనే మాటతో నిరాశతో వెనక్కి తిరిగివెళ్తూ లక్షలాది పని గంటలు వ్యర్థమైపోయాయి. దేశమే ఒక కృత్రిమంగా సృష్టించిన ఆర్థిక మాంద్యానికి లోనయింది. ఆర్థిక కార్యకలాపాలు కుంటుపడ్డాయి. దేశ ఆర్థిక వృద్ధిరేటు గతంలో అంచనా వేసినట్టుగా 6.8 శాతం ఉండక పోవచ్చునని, అది నోట్ల రద్దు ఫలితంగా 3.5 శాతానికి పడిపోవచ్చునని ఆంబిట్ కాపిటల్ అనే సంస్థ అంచనా వేస్తున్నది.

నోట్ల రద్దు వెనుక నిజమైన కారణాలు

దేశ ఆర్థిక వ్యవస్థను నష్టపరుస్తూ, ప్రజా జీవితాలలో దారుణమైన గందరగోళాన్ని కల్పిస్తూ, చివరికి వందలాది మంది వృద్ధులూ, రోగపీడితులూ మరణించడానికి కూడ కారణమైన ఈ భయానకమైన చర్యకు ప్రభుత్వం ఎందుకు సిద్ధపడింది? జాతీయవాదం గురించి ఎంతగానో మాట్లాడే ప్రభుత్వం తన సొంత కరెన్సీ మీద ప్రజలకు ఉండే నమ్మకాన్ని ఎలా విధ్వంసం చేసింది? ఆత్మాభిమానం ఉన్న ఏ ప్రభుత్వమైనా, దేశమైనా ఇటువంటి పని చేయగలదా? నవంబర్ 9 ఉదయం మేలుకుని చూసేసరికి తమ దగ్గర ఉన్న నోట్లన్నీ చిత్తు కాగితాలేనని ప్రజలకు చెప్పడం ఒకానొక తీవ్రమైన జాతి వ్యతిరేక చర్య కాదా? క్రెడిట్ కార్డుల్లో, డెబిట్ కార్డుల్లో ఉండే 10-15 శాతం

ఉన్నత వర్గాలకు ఇది సమస్య కాకపోవచ్చు గాని మిగిలిన ప్రజానీకం సంగతి ఏమిటి? ఇదంతా కూడ కేవలం మధ్యతరగతి వారి దగ్గరా, చిన్న వ్యాపారుల దగ్గరా ఉన్న, రు 3 లక్షల కోట్లుగా అంచనా వేస్తున్న నల్లధనాన్ని బైటికి లాగడానికేనా? అదే సమయంలో పిరమిడ్ అగ్రభాగాన ఉన్న పెద్దల దగ్గర భారీగా, కనీసం రు 75 లక్షల కోట్లు విదేశాలలో, ప్రతి ఏటా పోగుపడుతున్న రు. 120 లక్షల కోట్లను ముట్టుకోకుండానే ఈ చర్యలా?

మౌలికంగా ఈ చర్యకు మూడు కారణాలున్నాయి: 1. దేశంలో ఉన్న నల్లధనం మీద తనకే గుత్తాధిపత్యం ఉండాలని, ప్రత్యేకంగా రానున్న శాసనసభ ఎన్నికల సమయంలో, అధికార పార్టీ అనుకోవడం. 2. బడా కార్పొరేట్లు ఎగ్గొడుతున్న భారీ రుణాల వల్ల విపరీతమైన నష్టాలకు గురవుతూ, దివాలా ఎత్తడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులను స్థిరీకరించడం. 3. తాను లెక్కలేకుండా చేసిన అప్పుల నుంచీ, బాధ్యతా రహితమైన లోటు ఆర్థిక వ్యవస్థ నిర్వహణ నుంచీ బైటపడడానికి రు. 3 లక్షల లాభం అప్పనంగా వస్తుందని ఆశించడం (రద్దు చేసిన రు. 14 లక్షల కోట్ల స్థానంలో రు. 11 లక్షల కోట్లే తిరిగి వస్తాయని, రు. 3 లక్షలు మురిగిపోయి తమకు లాభం అవుతాయనీ ఒక అంచనా).

ఈ మూడు కారణాలనూ కాస్త వివరంగా పరిశీలిద్దాం:

బ్యాంకుల దగ్గర ఉన్న డిపాజిట్ల నిధులు గత సంవత్సరం కనీవినీ ఎరగనంత తక్కువస్థాయికి పడిపోయాయి. కాని 2016 జూలై నుంచి హఠాత్తుగా అవి పెరగడం మొదలయింది. ఈ పెరుగుదలకు చెప్పుకోదగిన ఆర్థిక కారణమేదీ లేదు. అందుకు కారణం పెద్ద నోట్ల రద్దు నిర్ణయం 2016 మే లోనే తీసుకోవడం జరిగిందనీ, కొత్త నోట్లు విడుదల చేయడం కొత్త రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ పదవీ స్వీకారం తర్వాత మొదలయిందనీ అనుకోవాలి. కొందరికి ప్రభుత్వం ఈ సమాచారం ముందే ఉప్పందించి ఉండవచ్చుననేదే ఈ డిపాజిట్ల పెరుగుదలకు కారణం. ఈ కారణం మరింత అనుమానాస్పదం ఎందుకవుతుందంటే, పశ్చిమ బెంగాల్ భాజపా శాఖ పాత రు. 500, రు. 1000 నోట్లలో రు. 3 కోట్లను నవంబర్ 1 నుంచి 8 మధ్య బ్యాంకులలో జమచేసింది. ఒక చిన్న రాష్ట్ర శాఖకే జరగనున్న నిర్ణయాలు తెలిశాయంటే ఆ పార్టీ మహామహులకు, వారి స్నేహితులైన పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు తెలిసి ఉండడంలో ఆశ్చర్యం లేదు. అలాగే, అదానీకీ, ముఖేష్ అంబానీకీ కూడ పెద్ద నోట్ల రద్దు నిర్ణయం గురించి ముందే తెలుసునని భాజపా శాసనసభ్యుడు భవానీ సింగ్ రావత్ అన్నాడు. మోడీకి రు. 4 కోట్ల సూట్ కానుక ఇచ్చిన సూరత్ కు చెందిన ఒక వజ్రాల వ్యాపారి, పెద్దనోట్ల రద్దు తర్వాత భాజపాకు రు. 6,000 కోట్ల విరాళం ఇచ్చాడని వార్తలు వచ్చాయి. అలాగే ముంబాయి, ఢిల్లీలలో మూడు ప్రైవేటు రంగ బ్యాంకులు రు. 100 కోట్ల విలువైన పాత నోట్లను మార్చుకోవడానికి వీలు కల్పించాయి, ఈ పనిలో వాటికి ఒక భారీ ప్రైవేటు రంగ కంపెనీ సహాయపడిందని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రాసింది. కేరళలో రు. 8 లక్షలు విలువైన రు. 2000 కొత్తనోట్ల కట్టలతో ఒక వ్యాపారి పట్టుబడ్డాడు. తెలంగాణలో మెదక్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నుంచి విజయా డైరీ రు. 1.2 కోట్లు తీసుకుంది. ఇలా ఘరానాదొంగల ఇష్టారాజ్యం నడుస్తుంటే, మరొకపక్క మోడీ చిన్న డిపాజిట్ దారులను వేటాడుతున్నాడు.

దగ్గర ఎంత డబ్బు ఉన్నదనేదాని మీద ఆధారపడి ఏక ప్రవహించే భారతదేశంలో నల్లధనంపై గుత్తాధిపత్యాన్ని చేజిక్కించుకోవ ద్వారా భాజపా రానున్న ఎన్నికల్లో పై చేయి సాధించాలని ఆశిస్తో

ఇది మొత్తం నిర్ణయానికి ఒకానొక ప్రధాన ఉపఫలితం కావ గాని, ప్రధాన కారణం భాజపా ప్రభుత్వం సృష్టించిన విత్త సంక్షో నుంచి గట్టెక్కడం. ఆ సంక్షోభాన్ని పరిష్కరించకపోతే భారత [illegible] వ్యవస్థే కుప్పకూలిపోతుంది.

భారత బ్యాంకులకు రు. 6 లక్షల కోట్ల మొండి బకాయిలు ఉన్నాయని, అందువల్ల అవి బాగుపడాలంటే తక్షణమే కనీసం 1.25 లక్షల కోట్ల పెట్టుబడి సహాయం అందించాలని మూడీస్ ప్రకటించింది. అలాగే క్రెడిట్ స్విస్ సంస్థ తన 'హౌజ్ ఆఫ్ డెట్' నివేది బకాయిల జాబితా అగ్రభాగాన ఉన్న పది వ్యాపార గృహాల మొ రుణం రు. 7.32 లక్షల కోట్లు అని తెలియజేసింది. ఫ్రెంచి సేవల సంస్థ బి ఎన్ పి పారిబస్ తన నివేదికలో భారత దేశ కార్పొరేట్ సంస్థలు తీసుకున్న రుణాల్లో 16 శాతం, అంటే 17[illegible] డాలర్లు (రు. 12 లక్షల కోట్లు), ఎగ్గొట్టే ప్రమాదం ఉందని, ఇండి దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థ ఆసియా మొత్తానికి [illegible] ఉందని చెప్పింది (టైమ్స్ ఆఫ్ ఇండియా, ఏప్రిల్ 10 2016)

బడా కార్పొరేట్ల మొండి బకాయిల వల్ల, తిరిగి రాని అప్పులు (బ్యాంకింగ్ పరిభాషలో నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్ - పనికిరాని ఆ నిరర్థక ఆస్తులు) 2015 సెప్టెంబర్ లో మొత్తం రుణాల్లో [illegible]1 శా ఉన్నవల్లా, 2016 మార్చ్ నాటికి 7.6 శాతానికి పెరిగిపోయాయి. ఆరు నెలల్లో ఒక్కసారిగా 2.5 శాతం ఎగిరి దూకాయి. ఇందు గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ నష్టాలు చూపుతున్నాయని వార్తలు వచ్చాయి.

బ్యాంకులు కుప్పకూలిపోకుండా అడ్డుకోవడం కోసం ప్రభుత బ్యాంకులలోకి పెద్ద ఎత్తున నిధులను తరలిస్తోంది. గత సంవ మొత్తం రు. 20,000 కోట్లు తరలించారు. ఈ సంవత్సర జూ రు. 23,000 కోట్లు తరలించారు. మరోమాటలో చెప్పాలంటే కార్పొరేట్ల మొండి బకాయిలు రాబట్టడం కోసం వారి ఆస్తులను చేసుకుని, అమ్మివేయడం కాకుండా, ప్రభుత్వం తన దగ్గర ప్రజాధనాన్ని, పన్నుల రూపంలో చెల్లించిన నిధులను వె బ్యాంకులను, బడా కార్పొరేట్ గృహాలను కాపాడ తోంది.

కాని ఈ సంక్షోభం ఎంత లోతయినదంటే. ఇంత ఎక్కువ పెట్టుబడి తరలింపు జరిగినప్పటికీ, అది సరిపోకపోతే డిపాజిట్లు రావడం కూడ బాగా తగ్గిపోవడంతో బ్యాంకుల [illegible] క్షీణించింది. 2015-16లో బ్యాంకు డిపాజిట్ల పెరుగుదలలో అ ముందు 53 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత తక్కువ పెరుగు శాతం నమోదయింది. బ్యాంకు డిపాజిట్లలో ఇంతకంటే తక్క పెరుగుదల రేటు 1962-63లో మాత్రమే ఉండింది.

పరిస్థితి ఎంత క్లిష్టంగా మారిందంటే, 2016 జూలైలో బ్యాంకు పెట్టుబడి సమకూర్చడానికి రు. 4 లక్షల కోట్లు తీసుకుంటామని ప్ర రిజర్వ్ బ్యాంకుకు ప్రతిపాదన పంపింది. అదే జరిగితే, తీవ్రమైన పర్యవసానాలు ఉండేవి. ప్రపంచంలో ఏ ప్రధాన ఆర్థిక వ్యవస అటువంటి దుందుడుకు చర్యకు దిగలేదు.

అప్పుడిక ప్రభుత్వానికి 'యురేకా, కనిపెట్టాను' అని ఎగిరి గంతేసే ఆలోచన వచ్చింది. ప్రజల దగ్గర చట్టబద్ధంగా గాని, చట్టవ్యతిరేకంగా గాని ఉన్న డబ్బంతా లాగేసి, దాన్ని బ్యాంకులు కుప్పకూలిపోకుండా కాపాడడానికి తరలిస్తే ఎంత బాగుంటుంది అనుకుంది. అందుకే, రఘురామ్ రాజన్ ను బైటికి పంపించగానే, కొత్త రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సెప్టెంబర్ 4న పదవి స్వీకరించగానే, ఆయన సంతకం తీసుకుని కొత్త నోట్ల ముద్రణ ప్రారంభించారు. పెద్ద నోట్ల రద్దు ప్రక్రియ అప్పటి నుంచే ప్రారంభమయింది.

మన సొంత డబ్బు వెనక్కి తీసుకోవడానికి ప్రభుత్వం అంతకంతకూ కఠినమైన ఆంక్షలు విధిస్తున్న కొద్దీ, డిపాజిట్ల మీద మాత్రం ఏ ఆంక్షలూ లేనప్పుడు, బ్యాంకుల దగ్గరికి విపరీతంగా నిధులు తరలి రావడం మొదలయింది. తాము చెమటోడ్చి సంపాదించిన డబ్బులను బ్యాంకులలో దాచుకుంటే, అందులోంచి వెనక్కి తీసుకునే మొత్తాల మీద ఆంక్షలు విధించిన ప్రభుత్వం ప్రపంచ చరిత్రలో మరే దేశంలోనూ ఎప్పుడూ లేదు. అటువంటి స్థితి కేవలం బ్యాంకులు కుప్పకూలిపోయిన దేశాలలో, బ్యాంకుల మీదికి ప్రజలు వరదలా వచ్చి పడినప్పుడు మాత్రమే వచ్చింది. అది తప్ప అటువంటి నిరంకుశ ఆంక్షలు విధించడానికి మరొక తార్కిక కారణమేదీ లేదు. ఆ ఆంక్షలు కూడ బదిలీ పరిమితిని మొదట రు. 4,500 ప్రకటించి పదిరోజుల తర్వాత రు. 2000 కు తగ్గించారు. మళ్లీ మళ్లీ బదిలీ చేసుకోవడాన్ని అరికట్టడానికి వేలి మీద చెరగని సిరా ముద్ర వేయాలని కూడ ఆలోచించారు.

ప్రభుత్వం ఈ రు. 2000 కూడ ఆపివేస్తుందని, ప్రజలందరినీ వారి పాత నోట్లతో బ్యాంకు ఖాతాలు తెరవమని నిర్బంధిస్తుందని అంటున్నారు. వివాహ శుభలేఖలు చూపితేనే పెళ్లి ఖర్చుల కోసం రు. 2.5 లక్షలు ఇస్తామని, అంటే పెళ్లి కోసం సొంత డబ్బు తీసుకోవడం మీద కూడ ఆంక్షలు పెడుతున్నారు. బ్యాంకుల దగ్గరికి తగినంత సొమ్ము రావడంలేదు గనుక ఇది కూడ ఇవ్వడం లేదని జనం ఫిర్యాదు చేస్తున్నారు. ఇది రాస్తున్న సమయానికి ప్రభుత్వం గృహిణులకు, చేతివృత్తిదారులకు, జన ధన్ ఖాతాదార్లకు కూడ హెచ్చరికలు జారీ చేస్తున్నది.

ఇటువంటి నిరంకుశ ఆంక్షలతో ప్రభుత్వం ఇప్పటికే తన లక్ష్యాన్ని సాధించింది. మొదటి నాలుగు రోజులలోనే ప్రభుత్వ రంగ బ్యాంకుల దగ్గర రు. 3.5 లక్షల కోట్లు పోగుపడ్డాయి. మొత్తం నాలుగు లక్షల కోట్ల రూపాయలు డిపాజిట్లు రాగా, రు. 50,000 కోట్లు చెల్లింపులు జరిగాయి. ప్రతిరోజూ చెల్లింపుల మీద ఆంక్షలు పెరుగుతున్నాయి గనుక బ్యాంకుల దగ్గర మరింతగా ధనం పోగుపడుతుంది. అలా బ్యాంకులు తమ సంక్షోభం నుంచి గట్టెక్కడం మాత్రమే గాక, కొత్తగా బడా కార్పొరేట్ల కోర్కెలను తీర్చడానికి సిద్ధమవుతాయి.

అంటే, తమ అప్పులు ఎగ్గొట్టినవారి ఆస్తులను జప్తు చేసే బదులు, బ్యాంకులు సాధారణ ప్రజానీకం దగ్గర ఉన్న డబ్బును బలవంతంగా పిండుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఇలా పోగుపడుతున్న భారీ నిధులు కేవలం సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల్లో, కరెంట్ అకౌంట్ ఖాతాల్లో మాత్రమే చేరుతున్నాయి గనుక, ఫిక్స్ డ్ డిపాజిట్లలో కాదు గనుక, వాటికి బ్యాంకులు ఇచ్చే వడ్డీ కూడ చాల తక్కువగా ఉంటుంది. ఫిక్స్ డ్ డిపాజిట్లు అతి తక్కువగా ఉన్న సమయంలో, ప్రభుత్వం ఈ రూపంలో విపరీతమైన డబ్బును, అది కూడ తక్కువ వడ్డీ రేట్ల మీద పోగు వేసుకునే అవకాశాన్ని ఈ నోట్ల రద్దు కల్పించింది. నిజంగా ఇది వరాల వాన.

ఇది ప్రభుత్వ రంగుల బ్యాంకులను స్థిరీకరించడం మాత్రమే కాదు, బ్యాంకుల నష్టాలను లాభాలుగా చూపించడానికి కూడ పనికి వస్తుంది. కార్పొరేట్ సంస్థలన్నీ కూడ రానున్న మూడు నెలల్లో రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను పెద్ద ఎత్తున, 1 శాతం వరకూ తగ్గించాలని కోరుతున్నాయి. తమ లాభాలు పెంచుకోవడానికి ఇటువంటి తక్కువ వడ్డీ రేట్లు ఉండాలనేది బడా వ్యాపార గృహాలు ఎప్పటినుంచో కోరుతున్న కోరిక.

కనుక ప్రజానీకంలో అత్యధిక సంఖ్యాకులు చెప్పరాని ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ, బ్యాంకులు - బడా కార్పొరేట్లు ? ప్రభుత్వం అనే దుష్టత్రయానికి మాత్రం ఇది ఒక గొప్ప అవకాశం. బ్యాంకులు తమ నష్టాలను లాభాలుగా మార్చుకుని స్థిరీకరణ పొందవచ్చు, బడా కార్పొరేట్లు తమ పాత బకాయిలు చెల్లించకుండా, కొట్టివేయించుకోవచ్చు. నిధుల కొరతతో ఉన్న ప్రభుత్వం మరిన్ని నిధులు సంపాదించి బ్యాంకులకు పెట్టుబడిగా తరలించవచ్చు.

ఈ మొత్తం కసరత్తు కూడ మౌలికంగా ప్రభుత్వపు బడా కార్పొరేట్ మిత్రులు తమ రుణాలు చెల్లించకుండా చూడడానికి జరుగుతున్నదే.

భారతీయ జనతా పార్టీ అధికారానికి వచ్చినప్పటినుంచీ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు చాల పెద్ద ఎత్తున రు. 15 లక్షల కోట్లుగా ఉన్నాయి. విత్త లోటు ఆకాశానికి అంటుతూ 2014-15 లో రు. 5.1 లక్షల కోట్లకు, 2015-16లో రు. 5.3 లక్షల కోట్లకు చేరింది. 2016-17 అర్ధవార్షికానికే రు. 4.5 లక్షల కోట్లకు చేరింది. ఈ లోటును భర్తీ చేయడానికి ఊరికే పెద్ద ఎత్తున నోట్లను ముద్రించడం అనే మార్గాన్ని ప్రభుత్వం ఎంచుకుంది. ఈ ప్రభుత్వం అధికారానికి వచ్చినప్పటినుంచీ రు. 5.1 లక్షల కోట్ల విలువైన కొత్త రు. 500, రు. 1000 నోట్లు ముద్రించారు.

అలాగే ఈ పెద్ద నోట్ల రద్దు ద్వారా ప్రభుత్వానికి దాని మొత్తం ఆదాయపు పన్ను రాబడికన్న ఎక్కువ ఆర్థిక ప్రయోజనం దక్కుతుంది. ప్రస్తుతం రద్దు చేసిన పెద్ద నోట్ల విలువ రు. 15 లక్షల కోట్లు కాగా, దాదాపు రు. 3 లక్షల కోట్లు వెనక్కి రావని ప్రభుత్వం ఆశిస్తున్నది. ఇలా తిరిగిరాని, రద్దయిపోయిన డబ్బు రిజర్వ్ బ్యాంక్ కు లాభంగా ఉంటుంది. దాన్ని కేంద్ర ప్రభుత్వానికి లాభంలో భాగంగా బదిలీ చేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వపు విత్త లోటులో 56 శాతానికి ఇది సమానం. తన దుబారా ఖర్చులవల్ల కలిగిన లోటును భర్తీ చేసుకోవడానికి ఇటువంటి తంతే గారెల బుట్టలో పడ్డలాంటి అవకాశం రాత్రికి రాతి వస్తుందని కేంద్ర ప్రభుత్వం కలలో కూడ ఊహించి ఉండదు.

అంటే, బ్యాంకులు, ప్రభుత్వం, పరోక్షంగా బడా కార్పొరేట్లు అందరూ ఈ పెద్దనోట్ల రద్దు వల్ల పెద్దఎత్తున లాభం పొందుతారు. ఈ చర్య పట్ల బిల్ గేట్స్, దీపక్ పరేఖ్ వంటివారితో సహా ఎందరో కార్పొరేట్ పెద్దలు సంతోషం వ్యక్తం చేయడంలో ఆశ్చర్యమేమీ లేదు.

అవినీతి, నల్లధనం సమస్యలను పరిష్కరించడం ఎలా?

చట్టవ్యతిరేక నిధుల నిలువ మీద ఒక్కసారిగా దాడిచేసి పట్టుకోవడం మాత్రమే కాదు, ప్రతి గంటా, ప్రతి రోజూ ఉత్పత్తి పునరుత్పత్తి అవుతున్న

చట్టవ్యతిరేక నిధులను పట్టుకోవడం అనేది అసలు సమస్య. ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి అవినీతి ఉన్న దేశాలలో భారతదేశం ఒకటి. ఆ అవినీతి ఉన్నంతకాలం, అది అతి చిన్న అధికారి కూడ ప్రజలను వేధించడానికి వనరుగా మాత్రమే కాదు, ఏ అభివృద్ధి పథకానికైనా, సామాజిక భద్రతా ప్రయత్నానికైనా అదే పెద్ద అడ్డంకిగా ఉంటుంది.

నల్లధనం ఉత్పత్తికి మూడు ప్రధాన వనరులున్నాయి. మొదటిది, బడా వ్యాపారస్తులు – అత్యున్నత రాజకీయ నాయకులు – అత్యున్నత అధికారుల ముఠా ద్వారా పోగుపడుతున్న భారీ నిధులు. రెండు, ఇచ్చిన ప్రతి కాంట్రాక్టు మీదా, రక్షణ సామగ్రితో సహా ప్రతి కొనుగోలు మీదా పై నుంచి కిందివరకూ అధికారులు, రాజకీయ నాయకులు తీసుకునే భారీ కమిషన్లు. మూడు, కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో విస్తరించిన మహా అధికార యంత్రాంగం సాధారణ ప్రజానీకం నుంచి కొల్లగొట్టే భారీ నిధులు.

పెద్దనోట్ల రద్దు ఎంతవరకు ఈ మూడు వనరుల నల్లధనాన్ని అరికట్టగలదనేది ప్రశ్న. ఇలా పోగుపడిన ధనంలో అతి చిన్న భాగాన్ని ఈ పెద్దనోట్ల రద్దు పట్టుకోగలదనడంలో సందేహం లేదు. కాని సమస్య ప్రధాన వనరులనూ, మూలాలనూ అది కనీసం ముట్టుకోగలదా?

ఈ నల్లధనంలో అతి ఎక్కువ భాగం విదేశాలకు తరలిపోతోంది. మిగిలినది రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రవేశిస్తుంది. మొత్తం జిడిపిలో 11 శాతంగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగంలో 70 శాతం నల్లధనమే. జిడిపిలో 7 శాతంగా ఉన్న బంగారంలో, ఆభరణాలలో ప్రవేశిస్తుంది. ఈ రంగంలో కూడ 70 శాతం నల్లధనమే. జిడిపిలో 2 శాతంగా ఉన్న ఆతిథ్య (హోటళ్ల) రంగంలోకి ప్రవేశిస్తుంది. జిడిపిలో 3 శాతంగా ఉన్న బెట్టింగ్ (పందాల) రంగంలో నూటికి నూరు శాతం నల్లధనమే. జిడిపిలో 2.5 శాతంగా ఉన్న వినియోగ వస్తువుల రంగంలో 50 శాతం నమోదు కాకుండా ఉండడంతో అదీ నల్లధనమే.

ఈ శాఖల అధికారులకు అధికారంలో ఉన్న ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఉండాలనే కఠినమైన చట్టం ఒకటి రావలసి ఉంది. దాన్ని లోక్ పాల్ అంటారా, మరొక పేరుతో పిలుస్తారా, కాని ఆ శాఖకు నాయకత్వం వహించే బృందాన్ని ఒక సుప్రీం కోర్టు న్యాయమూర్తి, ఒక ప్రభుత్వ ప్రతినిధి, ముగ్గురు గౌరవనీయ పౌరసమాజ ప్రతినిధులు నియమించాలి. అవినీతిపరుల మీద కఠినమైన చర్యలు తీసుకున్న ఉదాహరణలు ఇతరదేశాలలో ఎన్నో ఉన్నాయి. కాని భారతదేశంలో ఎప్పుడూ ఏమీ జరగలేదు. పనామా పత్రాలు బైటపడిన తర్వాత ఐస్‌లాండ్ ప్రధానిని తొలగించారు. చివరికి పాకిస్తాన్ లో కూడ ప్రధానమంత్రి న్యాయస్థానం ముందుకు వెళ్లవలసివచ్చింది. చైనా అత్యున్నతస్థాయి మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు జైలుకు వెళ్లారు. రష్యాలో ఇటీవలనే ఆర్థిక మంత్రిని అరెస్టు చేశారు. దక్షిణ కొరియాలో పది లక్షల మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధ్యక్షుడు దిగిపోవాలని కోరారు. కాని ఇక్కడ మాత్రం ప్రధాన అవినీతి నేరాలను పరిశోధించిన సిబిఐ మాజీ అధినేత స్వయంగా అవినీతిపరుడని రుజువయింది. అయినా ఆయనను ముట్టుకోవడం కూడ జరగలేదు. ఆయన కాంగ్రెస్ నియమించినవాడయినా, భాజపా ప్రభుత్వం కూడ ఆయనను ముట్టుకోలేదు. మరొకవైపు భాజపా కాంగ్రెస్ అత్యున్నత నాయకుల అవినీతి గురించి ఇల్లెక్కి అరుస్తుంది గాని ఏ చర్యా తీసుకోదు. జనార్దన్ రెడ్డి కూతురి వివాహానికి కర్నాటక ప్రభుత్వంలోని ఉన్నతస్థాయి కాంగ్రెస్ మంత్రులు కూడ హాజరు కావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు.

రెండో చర్య, అవినీతికి, హవాలా లావాదేవీలకు, నల్లధనం పోగుపడడానికి వీలు కల్పించే అన్ని చట్టాలను, నిబంధనలను రద్దు చేయాలి. అటువంటివి ఎన్నో ఉన్నాయి గాని ఇక్కడ కనీసం మూడు చట్టాలను, నిబంధనలను ప్రస్తావించుకుందాం. మారిషస్ తో డిటిఎఎ ఒప్పందం అక్కడి ముసుగు కంపెనీల ద్వారా దేశంలోకి పెట్టుబడులకు పన్ను మినహాయింపును ఇస్తుంది. మారిషస్, సింగపూర్ పన్నురహిత స్థావరాల నుంచి వచ్చే పెట్టుబడులు ఇక్కడి నుంచే తరలివెళ్లి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా, విదేశీ సంస్థాగత పెట్టుబడిగా తిరిగివస్తున్న హవాలా నల్లధనం తప్ప మరేమీ కాదనేది బహిరంగ రహస్యమే. నిజానికి ఇటువంటి దొడ్డిదారి రాక (రౌండ్ ట్రిప్పింగ్) పెద్దస్థాయిలో జరుగుతున్నదంటే, దేశంలోకి వస్తున్న మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిలో 49 శాతం ఇదే. 2000-2016 మధ్య ఇది ... బిలియన్ డాలర్లుగా (రు. 17 లక్షల కోట్లుగా) ఉంది. హవాలా మార్గం ఉండగానే అదనంగా భాజపా ప్రభుత్వం విదేశాలకు నల్లధనంలో కొంత భాగాన్ని బదిలీ చేసే చట్టబద్ధ పద్ధతి ప్రవేశపెట్టింది.

సరళీకృత చెల్లింపుల పథకం (లిబరలైజ్డ్ రెమిటెన్సెస్ స్కీం) అనే పథకాన్ని అప్పటి భాజపా ప్రభుత్వం 2003లో ప్రవేశపెట్టగా, ... సంవత్సరం దాని గరిష్ట పరిమితిని రెట్టింపు చేసి ఏడాదికి రెండు లక్షల డాలర్లు బదిలీ చేయవచ్చునన్నారు. మన దేశ సంపదను విదేశాలకు తరలించడాన్ని అనుమతించడంలో జాతీయవాదం ఏమిటో! ఈ చర్య తర్వాత విదేశాలకు చెల్లింపులు ఎంతగా పెరిగిపోయాయంటే 2014-15లో 1.3 బిలియన్ డాలర్లు, 2015-16లో 3. ... బిలియన్ డాలర్లు దేశం విడిచి వెళ్లిపోయాయి. ఇలా పెట్టుబడి తరలింపు ప్రతి ... దేశం నుంచి ప్రతి సంవత్సరం మన జాతీయాదాయంలో ... శాతం బైటికి తరలిపోతున్నదని అర్థశాస్త్రవేత్త అరుణ్ కుమార్ అంచనా వేశారు. ప్రభుత్వం దేశంలో ఆరోగ్యరంగం మీద జాతీయాదాయంలో 1 శాతం, విద్యారంగం మీద 2.5 శాతం మాత్రమే ఖర్చు పెడుతుండగా ... శాతం విదేశాలకు తరలిపోతున్నదని పోల్చిచూస్తే అది ఎంత ... అర్థమవుతుంది. ఇటువంటి పనులకు వీలు కల్పించే చట్టాలను, నిబంధనలను అన్నిటినీ తక్షణమే రద్దు చేయాలి.

ఇక పార్టిసిపేటరీ నోట్స్ వంటి కొన్ని ద్రవ్య సాధనాలు కూడా నల్లధనాన్ని స్టాక్ ఎక్స్ చేంజిల్లో బహిరంగంగా మదుపు పెట్టడానికి వీలు కల్పిస్తాయి. యజమాని పేరు చెప్పకుండా లావాదేవీలు జరిపే అవకాశం ఇచ్చే ద్రవ్య సాధనం పార్టిసిపేటరీ నోట్. ఈ పిఎన్ ల ద్వారా ... వేల కోట్ల రూపాయల లావాదేవీలు ప్రతిరోజూ జరుగుతున్నాయి. వాటిలో ఎక్కువ భాగం నల్లధనమే. ఈ సాధనాన్ని రద్దు చేయాలని ... ఎన్నో సార్లు అడిగినప్పటికీ అన్ని ప్రభుత్వాలూ దాన్ని కొనసాగిస్తూ వస్తున్నాయి.

మూడో చర్య, సివిసి, సిఐసి, సిబిఐ, సిఎజి వంటి అన్ని నియంత్రణ సంస్థలను లోక్ పాల్ వంటి బృందం నియమించే విధానం రాగల ...

నాయకత్వంలో ఉంచాలి. ఆ పదవులు కేంద్ర ప్రభుత్వ నియామకాలు కాగూడదు. ఆ సంస్థలు, ప్రత్యేకంగా వారు దేశంలో ఉన్నవారైనా, విదేశాలకు పారిపోయిన వారైనా పెద్ద చేపలను పట్టుకునే పని పెట్టుకోవాలి. మాల్యాలు, లలిత్ మోడీలు, దేశంలోని, విదేశాలలోని ఆయుధ వ్యాపారులు, ప్రభుత్వ రంగ బ్యాంకులకు భారీ మొత్తాలు బకాయి పడినవారు అందరి దగ్గరా పోగుపడిన అక్రమ సంపదలను జప్తు చేసుకుని, ఆ ధనాన్ని చక్రవడ్డీతో కలిపి బ్యాంకులకు అప్పగించాలి. కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న మన బ్యాంకులను తిరిగి బలోపేతం చేయడానికి ఈ పని తక్షణమే చేయాలి. పెద్దనోట్ల రద్దు, ప్రజలు పన్నులు రూపంలో చెల్లించిన ధనం నుంచి బడ్జెటరీ సహాయం పేరుతో బ్యాంకులకు తరలించడం వంటి చర్యలను ఉపసంహరించుకోవాలి.

నాలుగో చర్య, ఆయుధాల కొనుగోలు, రియాక్టర్ల కొనుగోలు, వగైరా అన్ని భారీ లావాదేవీలు, ఉదాహరణకు రు. 50 కోట్లకు మించినవన్నీ, ముఖ్యంగా విదేశీ కంపెనీలతో జరిగేవి, అలాగే భారీ అభివృద్ధి పథకాలు, మొట్టమొదట ఒక స్వతంత్ర బృందం పరిశీలనకు ఇవ్వాలి. పథకాల, కొనుగోళ్ల వ్యయం, అంచనాలను విపరీతంగా పెంచి చూపే భారీ ముడుపులను ఆపివేయాలి. ఈ ముడుపులు, విపరీతమైన అంచనా వ్యయాలు ప్రజాధనాన్ని పెద్ద ఎత్తున లూటీ చేస్తున్నాయి. పెద్ద ఎత్తున నల్లధనాన్ని ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ నల్లధనంలో ఎక్కువభాగం విదేశీ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నది. ఇలా జరుగుతున్న ప్రతి కొనుగోలూ భారత ఖజానా మీద పెను భారం వేస్తూ, భారతీయ, విదేశీ కాంట్రాక్టర్లకు, మధ్య దళారీలకు, రాజకీయ నాయకులకు, అత్యున్నతాధికారులకు ముడుపులు సంపాదించి పెడుతున్నది. అందువల్ల ప్రతి భారీ పథకమూ ఒప్పందం కుదరకముందే స్వతంత్ర బృందం పరిశీలనకు రావాలి.

చిట్టచివరిగా, ఇదంతా అమలు కావాలంటే, న్యాయం పట్ల శ్రద్ధ ఉన్న వ్యక్తులు అధికారానికి రావాలంటే ఒక విశాల ప్రజా ఉద్యమం కావాలి. అది కొంతవరకు ఇవాళ దక్షిణ కొరియాలో జరుగుతున్న ఉద్యమం తరహాలో ఉండవచ్చు. అటువంటి ఉద్యమం మాత్రమే మన ప్రజలు ఇవాళ పెద్దనోట్ల రద్దు వల్ల ఎదుర్కొంటున్న వేదన నుంచి, ఆందోళన నుంచి వారిని రక్షించగలదు. అది మాత్రమే నల్లధనాన్ని అరికట్టడం పేరు మీద జరుగుతున్న ప్రహసనాన్ని బట్టబయలు చేయగలదు. మనదేశ ప్రజలు తమ దైనందిన విషాదం నుంచి విముక్తి చేసే అటువంటి నిజమైన దేశభక్త మార్పును కోరుకుంటున్నారు.

(ఈ వ్యాసంలో కొంత భాగం ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ, 10 డిసెంబర్ 2016 సంచికలో అచ్చయింది)

(రచయిత చెర్లపల్లి కేంద్ర కారాగారంలో ఉన్న రాజకీయ ఖైదీ) వీ

వ్యవసాయ సమస్య - భారత వ్యవసాయరంగ ప[illegible]

రాజకీయార్థ శాస్త్రంలో మార్క్సిస్ట్ ఆలోచనాధారలో నూటయాభై సంవత్సరాలుగా సాగుతున్న వ్యవసా[illegible]య స[illegible]స్య చర్చ నేపథ్యంలో భారత వ్యవసాయరంగ పరివర్తనా క్రమాన్ని వివరిస్తున్నారు **డి. నరసింహారె[illegible]**

అమరులు ప్రొ. ఆర్ ఎస్ రావు గారి గౌరవార్థం స్మారకోపన్యాసం ఇచ్చే గురుతరమైన బాధ్యతను నాకు ఇచ్చిన నిర్వాహకులకు కృతజ్ఞతలు. ఈ బాధ్యతను ఒక గౌరవంగా గుర్తిస్తూనే, దాన్ని నా పరిమిత సామర్థ్యాలతో నిర్వహించడం ఒక సవాల్ అని కూడ భావిస్తున్నాను. మన స్నేహితులు చాలమంది లాగే నేను కూడ ఆయనను అపారంగా గౌరవిస్తాను. ఆయన ఒక అసాధారణమైన ప్రజా మేధావి. గొప్ప సైద్ధాంతిక ప్రజ్ఞతో, సాధారణీకరించే శక్తితో ఆయన మారుతున్న భౌతిక పరిస్థితుల చలనాల పట్ల, పరివర్తన కోసం ప్రజా పోరాటాల పట్ల లోతైన పరిశీలన, ఆలోచన సాగించి వ్యక్తీకరించేవారు. అందువల్ల విప్లవకరమైన అన్ని అంశాలలోనూ ఆయన ఒక ఆశాజ్యోతిగా కనిపించేవారు. ఆయన గతితార్కిక భౌతికవాదాన్ని ఎంతగా మమేకం చేసుకున్నారంటే, ఉపన్యాసంలోగాని, సంభాషణలోగాని, చివరికి రచనల్లో గాని దాని గురించి వాచ్యమైన ప్రస్తావన ఎక్కడా లేకుండానే, పాఠకులూ శ్రోతలూ జాగ్రత్తగా వింటే, చదివితే ఆ సంవిధానం వారికి అందేలా ఉండేది. ఆయన వాచ్యంగా ఎప్పుడూ నొక్కిచెపుతూ వచ్చినది చలనానికీ, మార్పుకూ, మానవ ఆచరణకూ ఉన్న ప్రాథమిక స్థానం గురించి మాత్రమే. ఆయన ప్రేరణ వల్లనే ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులు రాజకీయార్థిక శాస్త్ర మార్గంలోకి వచ్చారు.

1. ఉపోద్ఘాతం

భారత వ్యవసాయంలో ఉత్పత్తి విధానం ఏమిటని 1960లలో, 1970లలో ఉత్సాహకరంగా జరిగిన రాజకీయార్థిక శాస్త్ర చర్చ అసంపూర్ణంగా ముగిసింది. ఇటీవలి కాలంలో భారత వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధి జరిగిందనీ, అది ప్రామాణిక రకమైన పెట్టుబడిదారీ విధానం కాదనీ స్థూల ఏకీభావం ఏర్పడినప్పటికీ ఆ చర్చలో రాజకీయార్థిక శాస్త్ర దృక్పథం వైపు నుంచి తక్కువ జోక్యాలే జరిగాయి. కాకపోతే అవి చాల ఆసక్తికరమైనవి. అవి పొందవలసినంత ప్రాచుర్యాన్ని పొందలేదు. ఈ అవగాహన నుంచే నేను ఇవాళ నా ఉపన్యాసానికి ఈ ఇతివృత్తాన్ని ఎంచుకున్నాను. నా ఉపన్యాసం ప్రధానంగా రెండు భాగాలుగా ఉంటుంది. 'వ్యవసాయ సమస్య' గురించి జరిగిన చర్చ ఎలా మారుతూ వచ్చిందో సమీక్షించడం మొదటి భాగం. అసలు 'వ్యవసాయ సమస్య' అనేదానికి ప్రాముఖ్యతే లేదని బలంగా వినిపిస్తున్న గొంతులు కొన్ని ఉన్నప్పటికీ, చర్చా పరిధులూ ఇతివృత్తాలూ మారుతున్నప్పటికీ, వ్యవసాయ వివాదపు మౌలిక విశ్లేషణా చట్రం భారత దేశం వంటి చిన్న రైతాంగం బలీయంగా ఉన్న దేశాలలో సమకాలీన వ్యవసాయ పెట్టుబడిదారీ విధానాన్ని అర్థం చే[illegible] కి ఉపయుక్తమైనదని చాల మంది ఇతరులలాగే, నే[illegible] చివరిలో వాదించాను.

ఇక రెండో భాగంలో, రేఖామాత్రంగానైనా, భార[illegible]దేశం[illegible] పరివర్తనను విశ్లేషించడానికి రాజకీయార్థిక శాస్త్ర [illegible] దృష్టి మళ్లించడం నా ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాలలో [illegible] సామాజికార్థిక నిర్మాణాలను, ప్రత్యర్థి శక్తుల [illegible] చేసుకోవడానికి ఆ రకంగానే మెరుగైన సూచ[illegible] అనుకుంటున్నాను.

రాజకీయార్థిక శాస్త్రంలో 'వ్యవసాయ సమస్య' అ[illegible] పరిశోధన జరిగిన, వాదవివాదాలు జరిగిన అం[illegible] చర్చ గురించి అతి జాగ్రత్తగా వివరించిన సమీక్షలే [illegible] అయినా ఆ వివాదపు ఫలితాలు నిరాశాజనకంగా ఉ[illegible] కారణం, స్థలంలో దేశపు విస్తృతి దృష్ట్యానూ [illegible] చలనశీలమైన మార్పుల దృష్ట్యానూ, ఆ వైవిధ్యా[illegible] గురించి ఏవో కొన్ని సరళరేఖా భావనల లోకి క[illegible] అందులోనూ, ప్రస్తుత వర్ధమాన ప్రపంచంలో స[illegible] నిర్మితులలో రైతాంగం సమస్యను అర్థం చేసుకో[illegible]

వ్యవసాయ సమస్యలోని 'అంశాల[illegible] సమీక్షించబోయేముందు, ఒక వివరణ ఇవ్వవల[illegible] సమస్య' గురించి మార్క్స్ కథనం ఇంగ్లండ్ లో [illegible] సంచయం' గురించినది. అది రాజ్య సహాయ[illegible] అమలుచేసిన కంచెల పద్ధతి ద్వారా వాస్తవిక సాగ[illegible] తమ భూముల నుంచి వెళ్లగొట్టి జరిగినది. త[illegible] కౌలుదార్లయిన రైతులు, వేతన శ్రామికులు [illegible] వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానానికి దారితీసి[illegible] చెప్పాలంటే పెట్టుబడిదారీ వ్యవసాయ పరివర్త[illegible] అనుకునేదానికన్న చాల ఎక్కువ సూక్ష్మమైన, సం[illegible] కూడినది. అది కచ్చితంగా ఊహించడానికి [illegible] ఒడిదొడుకులతో ఉండేదైనా, చారిత్రకంగా అని[illegible] దాని అంచనాకు, శక్తుల బలాబలాలకు [illegible] వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధి గురించి [illegible] నమూనా ప్రామాణికమైన వ్యవసాయ సమస్య[illegible] ఎన్నెన్నో, అంతకంతకూ పెరుగుతున్న సైద్ధాంతిక [illegible] సంక్లిష్టతలకూ, ఘర్షణలకూ ఇతివృత్తం అయింద్" [illegible]

అన్నాడు. ఇతరచోట్ల వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధి గురించిన విశ్లేషణలో వ్యవసాయ సమస్య భిన్నమైన అర్థాలనూ, కేంద్రీకరణలో మార్పులనూ సంతరించుకుంది. నిజంగానే యూరోపియన్ నేపథ్యంలో 'వ్యవసాయ సమస్య' అనే వ్యక్తీకరణను వాడిన కార్ల్ కాట్స్కీ పెట్టుబడి వ్యవసాయాన్ని తన అధీనంలోకి తీసుకుని విప్లవీకరించడం, పాత రూపాలను పనికిరానివిగా మార్చి, కొత్త రూపాల అవసరాన్ని సృష్టించడం ఎలా చేస్తుందనీ, అసలు చేస్తుందా అనీ ప్రశ్న లేవనెత్తాడు. ప్రామాణిక మార్క్సిజంలో వ్యవసాయ సమస్యకు ఎన్నెన్నో భిన్నమైన అర్థాలున్నాయని బైర్స్ తన విశిష్టమైన గ్రంథం (1991) లో చూపించాడు. అయితే, ఆ అంశాలన్నిటినీ క్రమబద్ధం చేసే పని మాత్రం ఆ తర్వాత బెర్న్ స్టీన్ (1996) చేశాడు. ఈ కృషి అంతా సమకాలీన వ్యవసాయ నేపథ్యంలో విశ్లేషణా చట్రంగా వ్యవసాయ సమస్యకు ఉండే పరిమితుల గురించీ, అవకాశాల గురించీ గణనీయమైన స్పష్టతను ఇచ్చింది.

2. వ్యవసాయ సమస్యలో ఇమిడి ఉన్న అంశాలు

బైర్స్ గుర్తించిన ప్రకారం, బెర్న్ స్టీన్ వివరించిన ప్రకారం వ్యవసాయ సమస్యలో మూడు అంశాలు, లేదా మూడు అర్థాలు ఇమిడి ఉన్నాయి. మొదటి అంశం ఇతర యూరపియన్ దేశాలకు సంబంధించినది. ఇంగ్లండ్ వంటి ప్రామాణిక సందర్భానికి భిన్నంగా, విచిత్రంగా, ఈ దేశాలలో వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధికి సంబంధించినది కాదు. అది పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం ఎలా అభివృద్ధి చెందిందనీ, పారిశ్రామిక కార్మికవర్గం రైతాంగంతో కలిసి ఒక వర్గంగా ఎలా రూపొందగలదనీ చర్చించింది. ఇది ఒక రాజకీయ వ్యవహారం. ఒక సామాజిక శక్తిగా రైతాంగం ఇంకా ప్రాబల్యంలో ఉన్న దేశాలలో రైతాంగంతో పారిశ్రామిక కార్మికవర్గం ఐక్యతను సాధించడానికి వ్యవసాయ సమస్య అధ్యయనం చేయవలసిన అవసరం వచ్చింది. ఇలా వ్యవసాయ సమస్యకు "ప్రత్యక్ష రాజకీయ" రూపం ఇచ్చిన వ్యక్తీకరణ, ఎంగెల్స్ రాసిన 'ది పెజంట్ క్వశ్చన్ ఇన్ ఫ్రాన్స్ అండ్ జర్మనీ' గ్రంథపు ప్రధాన వాదనగా బైర్స్ గుర్తించాడు. ఇంగ్లండ్ లో జరిగినట్టుగా యూరప్ ప్రధాన భూభాగంలో మొదట వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధి జరిగి, దాని ఫలితంగానే పారిశ్రామికీకరణ జరగలేదనే వాస్తవాన్ని చెపుతూ, యూరప్ లో పారిశ్రామిక పెట్టుబడి అభివృద్ధి ఫలితంగానే సామాజిక పరివర్తన కోసం జరిగే పోరాటాల్లో తాము కూడ కలవడానికి రైతాంగాన్ని ప్రేరేపించిందని చూపాడు. ఈ ప్రతిపాదనను వ్యవసాయ సమస్యకు సంబంధించిన రాజకీయ అంశంగా (అగ్రేరియన్ క్వశ్చన్ 1 – ఎక్యు1) ప్రస్తావిస్తున్నారు. దీని మూలాలు ఎంగెల్స్ లోనే ఉన్నాయి.

వ్యవసాయ సమస్యకు సంబంధించిన రెండో అంశం (ఎక్యు2) ప్రత్యక్షంగా వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధికి సంబంధించినది. వ్యవసాయ సమస్యకు సంబంధించిన ఈ అంశం కాట్స్కీ రాసిన 'ది అగ్రేరియన్ క్వశ్చన్' (1899), లెనిన్ రాసిన 'ది డెవలప్ మెంట్ ఆఫ్ కాపిటలిజం ఇన్ రష్యా' (1899) పుస్తకాలతో వెలికివచ్చింది. వ్యవసాయంలో, పరిశ్రమలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిలో ఉండే తేడాలను వివరించడం మీద కాట్స్కీ దృష్టి పెట్టగా, రష్యాలో వ్యవసాయంలో కూడ, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందగలదని, వాస్తవంగా అభివృద్ధి చెందుతున్నదని చూపడం లెనిన్ లక్ష్యం. వ్యవసాయ సమస్యలోని ఈ అంశాన్ని 'ఉత్పత్తి' కోణంగా, ఎక్యు2 గా పరిగణిస్తున్నారు.

ఇక వ్యవసాయ సమస్యలో మూడో అంశం ప్రియోబ్రాజెన్స్కీ రాసిన 'న్యూ ఎకనమిక్స్' (1926) పుస్తకంతో మొదలయింది. రష్యన్ విప్లవం తర్వాత సోషలిస్ట్ పారిశ్రామికీకరణకు అవసరమైన ప్రాథమిక సంచయాన్ని సాధించడం ఎట్లా అనేదే ఈ కోణపు లక్ష్యం. అంటే రైతాంగ వ్యవసాయం నుంచి 'మిగులు'ను పారిశ్రామికీకరణ వైపు బదలాయించడం ఎలా అన్నది ఇక్కడ సమస్య. వ్యవసాయ సమస్యలో ఈ కోణమే కేంద్ర స్థానంలో ఉంటుందని బైర్స్ దానిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాడు. వ్యవసాయ మిగుళ్లు పెట్టుబడిదారీ పారిశ్రామిక అభివృద్ధికి బదిలీ అయ్యే క్రమానికి బైర్స్ 'వ్యవసాయ పరివర్తన' అని కొత్త పేరు పెట్టాడు. వ్యవసాయ సమస్యలోని ఈ కోణాన్ని 'సంచయం' అంశంగా, లేదా ఎక్యు3గా గుర్తిస్తున్నారు.

వ్యవసాయ సమస్యలోని ఈ మూడు అంశాలను గుర్తించడంలో అవి ఒకదానితో మరొకటి సంబంధం లేనివనే అవగాహన ఏమీ లేదు. పైగా, వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధిని విశ్లేషించడంలో, పెట్టుబడిదారీ విధాన స్వభావాన్ని నిర్ధారించడంలో ఎక్యు2కూ, వర్గ సంబంధాల స్వభావాన్ని అంచనా కట్టడంలో, దోపిడీకి గురవుతున్న వర్గాలను పోరాటంలోకి సమీకరించడంలో ఎక్యు1కూ పరస్పర అంతస్సంబంధం ఉన్నదనే స్పష్టమైన అవగాహన ఉంది. ఉత్పత్తి విధానం గురించిన సరైన నిర్ధారణ "దాని పరిష్కారానికి చేపట్టవలసిన వ్యూహాన్నీ ఎత్తుగడలనూ నిర్ణయిస్తుంది గనుక, 'శత్రువు' ఎవరు, ఎవరితో ఐక్యసంఘటన కట్టాలి, పోరాటాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలి అనే విషయాలను నిర్ణయిస్తుంది గనుక అది ఒక రాజకీయ అంశమ"ని కొందరు వాదిస్తున్నారు. (షా 2013). ఈ వాదనన సరైనదే కూడ. కాని, ప్రస్తుత విశ్లేషణలో రెండు కారణాల రీత్యా 'ఉత్పత్తి' (ఎక్యు2) అవగాహననూ, 'రాజకీయ' (ఎక్యు1) అవగాహననూ వేరువేరుగా చర్చించడం జరిగింది. ఒకటి, కాట్స్కీ, లెనిన్ ల ప్రామాణిక విశ్లేషణలోనూ, 1960లు, 70లలో భారతదేశంలో జరిగిన చర్చలోనూ వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానపు ఉనికిని రుజువు చేయడమే ప్రధానాంశంగా ఉండింది. అందుకు భిన్నంగా ప్రస్తుత సందర్భంలో, ప్రత్యేకించి ప్రస్తుత ఆర్థిక ప్రపంచీకరణ సందర్భంలో పెట్టుబడిదారీ విధానం ఉనికి అనే ప్రశ్నకు ఇంకెంతమాత్రమూ తావు లేదు. రెండు, పెట్టుబడిదారీ విధానపు ప్రస్తుత స్వభావం, అది కూడ మారుతున్న స్వభావం, వ్యవసాయ సమస్యకు రాజకీయ పరిష్కారానికి కీలకమవుతుంది.

ఈ మూడు కోణాలను మళ్లీ ఒకసారి వ్యక్తీకరించడంలో ప్రధాన ఉద్దేశం వ్యవసాయ సమస్యపై గత చర్చల సరళిని ఈ కోణాల సహాయంతో గుర్తించడం, అలాగే వ్యవసాయ సమస్యకు ఉన్న విశ్లేషణా స్థలలో సమకాలీన 'రైతాంగ సమస్య'ను అర్థం చేసుకోవడం. కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ చర్చలో జరుగుతున్న మార్పులలో భాగంగా, పైన చెప్పిన అంశాలలో కొన్ని నిర్ధారణ అయిపోయినట్టు, మరికొన్నిటిలో అటువంటి ఏకాభిప్రాయం లేనట్టు భావించే ధోరణి ఉంది. ఆ మూడు అంశాల మీద చర్చలను పరిగణనలోకి తీసుకుని, విశాల రైతాంగ జనాభా

ఉన్న సమకాలీన దేశాల నేపథ్యంలో ఏ కోణం కేంద్రస్థానం వహిస్తుందో చూడడానికి ఇక్కడ ప్రయత్నిస్తున్నాను.

వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధి

అన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలలోను చాలకాలం పాటు విస్తృతంగా చర్చకు వచ్చిన అంశం వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధి. అన్ని సందర్భాలలోకీ, బహుశా 1960లు, 70లలో 'భారత వ్యవసాయంలో ఉత్పత్తి విధానాలు' గురించిన చర్చ దేశంలోనూ విదేశాలనుంచీ కూడ పెద్ద సంఖ్యలో మార్క్సిస్టు అధ్యయనపరుల భాగస్వామ్యాన్ని ఆకర్షించింది. వారి రచనలు రాజకీయ అంశాలతో సహా ఎన్నో విభిన్నమైన, వైవిధ్యపూరితమైన అంశాలను లేవనెత్తినప్పటికీ, ఆ చర్చలో కేంద్రస్థానంలోని అంశం భారత వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధే. ఆ సందర్భంగా వచ్చిన విస్తారమైన సాహిత్యాన్ని ఇక్కడ సమీక్షించే ప్రయత్నం చేయడం లేదు. ఆ చర్చలో మొదటి దశకు సంబంధించిన ప్రధాన నిర్ధారణల గురించి తొలిరోజుల్లో వచ్చిన ఒక సమగ్ర సమీక్ష (థార్నర్ 1982) ను, అలాగే "వ్యవసాయ పరివర్తనపై అధ్యయనాలను పునరుజ్జీవింపజేసే" కోరికతో ఆ చర్చను మళ్లీ లేవనెత్తిన కొన్ని పత్రాలను (షా, హారిస్ వైట్) మాత్రమే ఇక్కడ వినియోగిస్తున్నాను. ఆ చర్చలో ఉత్పత్తి విధానాలలో పెట్టుబడిదారీ విధానం వచ్చిందనేవాళ్లు, పెట్టుబడిదారీ పూర్వదశ ఉందన్నవాళ్లు, అర్థభూస్వామ్యం ఉందన్నవాళ్లు, వలస విధానం ఉందన్న వాళ్లు, వలసానంతర స్థితి ఉందన్నవాళ్లు ఉన్నప్పటికీ, 1980ల తొలిరోజులకల్లా భారత వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానం ప్రబలంగా ఉందని స్థూలమైన ఏకీభావం వచ్చింది. అప్పటికే పరిశ్రమలో అది ప్రాబల్యం వహిస్తున్నది.

ఐతే, భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం మార్క్సిస్టు చలసూత్రాలలో చెప్పినట్టు ప్రామాణిక పెట్టుబడిదారీ విధానం కాదు. ఎందుకంటే, భారత పెట్టుబడిదారీ విధానం ఒక నిర్దిష్ట వలసవాద భూమిక మీద తలెత్తినది. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవసాయపు అభివృద్ధి, దానితో పాటు కలిసి సాగిన ఉత్పత్తి సంబంధాల, దోపిడీ రూపాల పరివర్తన, మిగిలిన చోట్ల జరిగిన ప్రామాణిక పెట్టుబడిదారీ అభివృద్ధి వంటివి కావు. బానిసత్వం, కట్టుబానిసల పద్ధతి, నిర్బంధ శ్రమ పెద్ద ఎత్తున తగ్గిపోయాయి. రోజు కూలీలను వినియోగించి సాగు చేయడమే ప్రధాన మిగులు సేకరణ పద్ధతిగా మారింది. ఐనా యజమాని-సేవక ప్రవర్తనా పద్ధతులు, ఆర్థికేతర నిర్బంధాలు, అధికవడ్డీ పద్ధతులు కొనసాగాయి. ఇంకా భూస్వామ్య, అర్ధభూస్వామ్య ఉత్పత్తి సంబంధాలు కొనసాగిన ప్రాంతాలు ఉండేవి (థార్నర్ 1982).

భారత వ్యవసాయంలో పెట్టుబడి అభివృద్ధి పెరుగుదల గురించి ఇటీవల జరిగిన అధ్యయనాలు ప్రపంచీకరణ తర్వాత ముఖ్యమైన వ్యవస్థాగత మార్పులు వచ్చాయని చూపుతున్నాయి. (లెర్చ్ 2013). జాతీయోత్పత్తిలో వ్యవసాయం వాటా బాగా తగ్గిపోయింది. వ్యవసాయంలో శ్రామిక జనాభా తగ్గిపోయింది. గత దశాబ్ది మధ్యకల్లా, చిన్న, సన్నకారు రైతుల వాటా 85 శాతంగా ఉండగా, సన్నకారు రైతులు ఒక్కరినే చూస్తే వారిలో 63 శాతం కమతాల సగటు విస్తీర్ణం ఒక హెక్టారు కన్న తక్కువ ఉంది. ఉత్పత్తి శక్తులలో, వ్యవసాయ ఉత్పత్తిలో పెరుగుదల ఉంది. కాని ఎగుడుదిగుళ్ల వల్ల ప్రాంతీయ తేడాలు [illegible] పెరిగాయి. నయా ఉదారవాద సంస్కరణల కింద, వ్యవసాయ ప్రభుత్వ వ్యయం తగ్గింది. వ్యవసాయానికి అందే సబ్సిడీలు [illegible] ప్రపంచీకరణ ప్రభావంలో పెట్టుబడి చొరబాటు, మార్కెట్ శక్తుల వి[illegible] భారత వ్యవసాయాన్ని ప్రస్తుత సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానం లోకి అంతకంతకూ ఎక్కువగా తీసుకువచ్చాయి

వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధి గురించి వి[illegible] అవగాహనలు ఉండిన మార్క్సిస్టుల మధ్య కొన్ని అంశాలలో ఏకీభావం ఉంది. వేతన కార్మికుల వినియోగం పెరుగుదల, పరి[illegible] మిగులును వ్యవసాయంలో ఉత్పాదక శక్తుల పెరుగుదలకు తి[illegible] పెట్టుబడులు పెట్టడం గురించి అధ్యయనాలు చేసి వ్యవసాయ పెట్టుబడిదారీ విధానం అంతర్గతంగా పెరుగుతున్నదని వాదించిన మార్క్సిస్టులు (పట్నాయక్ 1990), వలస ఉత్పత్తి విధానపు ప్రక్రియ భాగంగా వ్యవసాయంలోకి పెట్టుబడి ప్రవేశించిందని వాదించిన మార్క్సిస్టులు (బానాజి 1972, ఫ్రాంక్ 1973), భారతదేశంలో అంత[illegible] పరివర్తన ఏమీ లేకుండానే సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ విధా[illegible] ప్రవేశించినందువల్ల అర్ధ భూస్వామ్య, అర్ధ వలస ఉత్పత్తి విధానం ఉం[illegible] సిద్ధాంతీకరించిన మార్క్సిస్టులు (రావు 1984) ఉన్నారు.

సామ్రాజ్యవాద యుగంలో వలసానంతర పెట్టుబడిదారీ వి[illegible] స్వభావం గురించి చేసిన మరొక ప్రధాన సూత్రీకరణ ఉంది. సామ్రాజ్యవాద ప్రయోజనాలకు సేవచేయడానికే ఉత్పత్తి శక్తుల, ఉ[illegible] సంబంధాల వ్యాప్తి, మార్పులు జరుగుతున్నాయని చెపుతుంది (సన[illegible] భట్టాచార్య 2009). ఈ వాదన వివరణలో మొత్తం ఆర్థిక వ్యవస్థ "పోగుచేసుకునే ఆర్థిక వ్యవస్థ", "అవసరాల ఆర్థిక వ్యవస్థ" గా విభజ[illegible] మొదటిది సాధారణ పెట్టుబడిదారీ సంచయ పద్ధతిలో పనిచేస్తున్న[illegible] రెండవది పెట్టుబడి వలయాలకు బైట పనిచేస్తున్నదని అంటా[illegible] వలసానంతర ఆర్థిక వ్యవస్థలన్నీ "ప్రాథమిక సంచయ[illegible]" రూపంలోనే కొనసాగుతున్నాయని, మార్క్స్ చెప్పినట్లుగా పెట్టుబడిదారీ విధానపు తొలి దశ లక్షణంగా కాక శాశ్వత లక్షణ[illegible] ఉందని అంటారు. అవసరాల ఆర్థిక వ్యవస్థ అంతా కుటుంబ వ్యవసాయ, స్వీయ ఉపాధి రూపంలో ఉనికిలో ఉంది. అందువల్ల, దో[illegible] మినహాయింపు ఉండడం ప్రస్తుతం ఉనికిలో ఉన్న వలసానంతర పెట్టుబడిదారీ విధానంలో భాగమేనంటారు. అందువల్ల గత వ్యవసాయ సమస్యలో ఊహించినట్టుగా ఇప్పుడు కొత్తగా పెట్టుబడి విధానంలోకి "పరివర్తన" చెందే ప్రశ్నే లేదంటారు

ఈ వాదనలన్నీ కూడ భారత వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభి[illegible] ఉందని ఏకీభవిస్తున్నాయి. కాకపోతే వ్యవసాయంలో పెట్టుబడి విధానపు స్వభావం ఏమిటనే అంశంపై మౌలిక విభేదం తలెత్తు[illegible] ఇక్కడ కూడ అందరికందరూ ఆమోదించే అంశం, విస్తృత[illegible] సాక్ష్యాధారాలు ఉన్న అంశం ఏమంటే భారతదేశంలో పెట్టుబడి విధానం ఇంగ్లండ్‌లో, యూరపియన్ వ్యవసాయంలో ఉని[illegible] ఉండినటువంటి ప్రామాణిక పెట్టుబడిదారీ పరివర్తనతో [illegible] కాజాలదు. వ్యవసాయ సమస్య మీద ఇటీవలి సమీక్ష భా[illegible] వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానం ఉనికిలో ఉన్నదని నిర్ధారిం[illegible]

ఆ అభివృద్ధి "వేరువేరు వేగాలతో ఉండడం మాత్రమే కాదు, వేరు వేరు ప్రాంతాల వర్గ సంబంధాలను బట్టి విభిన్న ప్రాంతీయ నిర్దిష్ట పద్ధతులలో" ఉంది అని సూత్రీకరించింది. (షా, హారిస్ వైట్ 2011). అందువల్ల, భారత వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి సమస్యగా వ్యవసాయ సమస్య (ఇతర ప్రాంతాల్లో లాగనే) పరిష్కరించబడిన సమస్య. కాని విస్తృతంగా విభిన్నంగా ఉన్న వ్యవసాయ సంబంధాల ప్రత్యేకతలను బట్టి రాజకీయ కార్యాచరణ ఎట్లా రూపొందుతుందనేది ఇంకా పరిష్కారం కావలసి ఉంది. అదే ఎక్యు1 సమస్య. అయితే దానికన్న ముందు మనం ఎక్యు3 ని పరిశీలించవలసి ఉంది.

వ్యవసాయ మిగులు ద్వారా పెట్టుబడిదారీ పారిశ్రామికీకరణ అభివృద్ధి (ఎక్యు3)

వ్యవసాయ సమస్యలో మూడో ప్రతిపాదన, బైర్స్ గణనీయమైన ప్రాముఖ్యత ఆపాదించి, "వ్యవసాయ పరివర్తన" అని సూత్రీకరించిన మూడో అంశాన్ని ఇప్పుడు చూద్దాం. ఈ కోణానికి అర్థం "వ్యవసాయంలో పూర్తిస్థాయి పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి జరిగినా జరగకున్నా" పెట్టుబడిదారీ పారిశ్రామికీకరణలో వ్యవసాయం నిర్వహించే పాత్ర.

"సమకాలీన ఆసియా గురించిన విశ్లేషణతో సంబంధంలో ఉండే స్థూల చట్రం" అనే దానితో బైర్స్ ప్రారంభిస్తాడు. గణనీయమైన వైవిధ్యం ఉన్నదని గుర్తిస్తూనే, అయినప్పటికీ విజయవంతమైన పరివర్తనల చరిత్ర అవకాశాలు సమకాలీన పరిస్థితులలో ముగిసిపోలేదనీ, మరికొన్ని మార్గాలు కూడ ఉండవచ్చుననీ ఆశాభావాన్ని ప్రకటిస్తాడు. ఇప్పటికే తెలిసిన ఇంగ్లిష్, ప్రష్యన్, అమెరికన్ మార్గాలకు తోడుగా ఫ్రెంచి, జపనీస్, తైవానీస్ మార్గాలను కలిపి ఆరు పరివర్తనా మార్గాలను ఆయన గుర్తిస్తాడు. పెట్టుబడిదారీ అభివృద్ధి క్రమాన్ని సరళీకరిస్తూ, దాన్ని రెండు రకాల ప్రక్రియగా చెపుతాడు. అవి 'పైనుంచి పెట్టుబడిదారీ విధానం', 'కిందినుంచి పెట్టుబడిదారీ విధానం'. ప్రష్యా, జపాన్, తైవాన్ లలో లాగ భూస్వాములు, రాజ్యం నడిపే ప్రక్రియలను 'పైనుంచి పెట్టుబడిదారీ విధానం'గా, ఇంగ్లండ్, అమెరికా, ఫ్రాన్స్ లలో లాగ కౌలుదార్లు, వ్యవసాయదారులు నడిపే ప్రక్రియలను 'కిందినుంచి పెట్టుబడిదారీ విధానం' గా నిర్వచిస్తాడు.

ఈ ప్రత్యామ్నాయ మార్గాలను ఆసియా నేపథ్యానికి అన్వయించడానికి ప్రయత్నిస్తూ, బైర్స్ ఇక్కడ ఇంగ్లిష్ మార్గానికి అవకాశం లేదని కొట్టివేస్తాడు. ఆసియాలో అటువంటి భూస్వామ్య వర్గం తలెత్తే అవకాశానికి సూచికలే లేవంటాడు. అలాగే ఒక విశిష్టమైన భూస్వామ్య వర్గం ఉనికితో ప్రత్యేకమైన జపనీస్ మార్గం కూడ ఆసియాకు సంబద్ధమైనది కాదంటాడు. తైవాన్, దక్షిణ కొరియాల మార్గం జపాన్ సామ్రాజ్యవాదంతో ప్రభావితమయిందనీ, అందువల్ల అది జపాన్ ప్రతిబింబమైన భూస్వామ్య వర్గాన్ని సృష్టించిందనీ, దానితో పోల్చదగినది ఇతర ఆసియన్ దేశాలలో లేదనీ అంటాడు. ఇతర ఆసియన్ దేశాలను, ప్రత్యేకించి భారతదేశాన్ని, అధ్యయనం చేసేటప్పుడు వాయవ్య ప్రాంతంలో, మరికొన్ని చోట్ల పెట్టుబడిదారీ పరివర్తన జయప్రదంగా జరిగిన ప్రదేశాలు ఉన్నాయనీ, కాని ఈ పరివర్తన ప్రధానంగా రైతాంగ మార్గంలో, 'కిందినుంచి పెట్టుబడిదారీ విధానం' మార్గంలో సాగిందనీ గుర్తిస్తాడు. ఇటువంటి పరివర్తన రైతాంగ పోరాటాల ద్వారా, 'భూస్వాములకు వ్యతిరేకంగా చర్యల ద్వారా జరిగి ఉండవచ్చునంటాడు. భారత రాజ్యం కూడ రైతాంగానికి అనుకూలంగా ఎన్నో రకాల సానుకూల చర్యలు తీసుకుందని బైర్స్ భావిస్తాడు. ఫ్రెంచి ఉదాహరణలో లాగ, వ్యవసాయంలో పెట్టుబడిదారీ పరివర్తన మెల్లమెల్లగా వ్యాపించవచ్చునని సూచిస్తాడు. "భారత సామాజిక నిర్మితిలో గ్రామీణ ప్రాంతాల్లో సువిశాల భాగాల్లో సుదీర్ఘ కాలం పాటు పెట్టుబడిదారీయేతర రూపాలు కొనసాగుతాయని బలంగా అంచనా వేయవచ్చు" అంటాడు.

"భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు, చర్యల" అవసరం గురించి ప్రేరణాత్మక వ్యాఖ్యలు చేసినప్పటికీ, సాధారణంగా ఆసియా దేశాల గురించీ, ప్రత్యేకంగా భారత దేశం గురించీ ప్రత్యామ్నాయ పరివర్తనా మార్గాల కోసం అన్వేషించిన బైర్స్ తనకు తానే విధించుకున్న పరిమితుల వల్ల చివరికి జవాబులు ఇవ్వడం కన్న ప్రశ్నలతోనే ముగిస్తాడు. ఆయనకు ఉండిన మొదటి పరిమితి, వ్యవసాయ సమస్యను ఆయన చూసిన పద్ధతిలోనే, అంటే పెట్టుబడిదారీ పరివర్తనా క్రమాన్ని కౌలు, పన్నులు, ప్రతికూల వ్యాపార బంధాలు వంటి వాటి ద్వారా వ్యవసాయం వనరుగా ప్రాథమిక సంచయం జరిగే క్రమంగా మాత్రమే చూడడంలోనే ఉంది. వ్యవసాయ పరివర్తన అనేది కేవలం పారిశ్రామికీకరణ కోసం ప్రాథమిక సంచయం జరిగే ప్రక్రియ మాత్రమే అని అభిప్రాయపడినందువల్ల, సామాజిక నిర్మితిలో పారిశ్రామిక, పట్టణ బూర్జువా వర్గపు ప్రాబల్యం ఏర్పడగానే "తీవ్రమైన అంతరార్థాలతో వ్యవసాయ సమస్య అనేదానికి కాలం చెల్లిపోతుంది" అని వ్యాఖ్యానించాడు.

బెర్న్ స్టీన్ విశ్లేషణలో వ్యవసాయ సమస్యను పెట్టుబడికి సంబంధించిన వ్యవసాయ సమస్య (ఎక్యు2, ఎక్యు3) అనీ, శ్రమకు సంబంధించిన వ్యవసాయ సమస్య (ఎక్యు1) అనీ విడదీశాడు. వర్ధమాన దేశాలకు అంతర్జాతీయ పెట్టుబడి ప్రవాహంతో పెట్టుబడి సమస్య పరిష్కారం అవుతుంది. ఇక మిగిలేది శ్రమ సమస్యే (ఎక్యు1) మాత్రమే. దాన్ని జాతీయ సరిహద్దులలోపలే పరిష్కరించవలసి ఉంటుంది.

'భారతదేశంలో ఉత్పత్తి విధానాల చర్చ'కు సంబంధించి తన అంచనాను తానే సమీక్షించుకుంటూ, ఉత్సా పట్నాయక్ చాల సునిశితమైన వివరణ ఇచ్చారు. భారతదేశం వంటి వలసానంతర దేశంలో అప్పటికే ధ్వంసమైపోయిన, వెనుకపట్టు పట్టిన వ్యవసాయ రంగం నుంచి పరిశ్రమ కోసం సంచయాన్ని ఆశించడం ఎలా తప్పో ఆమె వివరించారు (పట్నాయక్ 1990). ఇక్కడ ఆమె చేసిన నిర్ధారణల సారాంశాన్ని వివరిస్తే సరిపోతుంది. మొదట, గతంలో వలసగా ఉండిన భారతదేశపు అభివృద్ధి క్రమం పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలలోని క్రమంతో సమానంగా ఉండజాలదు. రెండు, సంచయానికి సంబంధించినంతవరకు వలసకాలపు, వలసానంతర కాలపు ఉత్పత్తి సంబంధాల మధ్య గుణాత్మకమైన విభజన రేఖ ఉంది. బలవంతపు 'వాణిజ్యం' ద్వారా వలసకాలపు పన్ను లేదా కౌలు, రైతాంగాన్ని నిరుపేదలుగా మారుస్తూనే, మరొకపక్క పరదేశానికి మిగులును బదలాయించి అక్కడ పరిశ్రమలలో మదుపుగా మారి పారిశ్రామికీకరణకు పురికొల్పింది. వలస దేశాలలో మాత్రం వెనుకబాటు తనాన్నే మిగిల్చింది. మూడు, పెట్టుబడిదారీ దేశాలలోలాగ బాహ్య (విదేశీ) రంగం లేనందువల్ల, భారతదేశం వంటి దేశాలలో దేశీయ ప్రాథమిక సంచయం చేయవలసిన కర్తవ్యం ఇతర

దేశాలలోకన్న ఎక్కువగా ఉంటుంది. చివరిగా, వ్యవసాయ ? పారిశ్రామిక సంబంధం గురించి అవగాహనను ఇవాళ మౌలికంగానే భిన్నంగా చూడవలసి ఉంది. దేశీయ మార్కెట్ ను నిర్మించడమనే కర్తవ్యం ప్రాథమిక సంచయం కన్న ముఖ్యమైనది. యూరప్ లోని చాల దేశాలలో కూడ దానికి సంబద్ధత ఉండినప్పటికీ, భారతదేశం వంటి చాల వలసానంతర దేశాల అనుభవం పారిశ్రామిక పెట్టుబడులకు పునాది వ్యవసాయ మిగులు సంచయమేనని చూపడం లేదు. అంటే ఎక్యు3 వంటి పరివర్తనను సూచించడం లేదు. ఈ వాస్తవం ఆధారంగానే కొందరు వ్యవసాయ సమస్యలో ఎక్యు1, ఎక్యు2 అంశాలు మాత్రమే ఉన్నాయని, మూడో అంశం లేదని వాదించడానికి దారితీసింది. (లెర్న్ 2013)

వ్యవసాయ వర్గాల సమీకరణ, పోరాటాల రాజకీయాలు

వ్యవసాయ సమస్యలోని రెండు అంశాలూ, ఒకటి, కాట్స్కీ, లెనిన్‌ల రచనలతో సంబంధం ఉన్న వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానం (ఎక్యు2), రెండు, ప్రియోబ్రాజెన్స్కీ తో సంబంధం ఉన్న వ్యవసాయ మిగులుతో పెట్టుబడిదారీ పారిశ్రామికీకరణకు పరివర్తన (ఎక్యు3) ఇప్పుడు పరిష్కృత సమస్యలుగా చూడవచ్చు. కాని వ్యవసాయ సమస్యలోని రాజకీయ కోణం (ఎక్యు1) ఇంకా సజీవంగా, సవాల్ విసిరే ప్రహేళికలా మిగిలే ఉంది. అంచులలో ఉన్న వ్యవసాయంలో గాని, మొత్తంగా సామ్రాజ్యపు మొత్తంలో గాని పెట్టుబడిదారీ విధానపు స్వభావం మార్పుకు గురవుతున్నది గనుక, మరీ ముఖ్యంగా ప్రపంచీకరణ ప్రారంభం నుంచీ మారుతున్నది గనుక, అంచులలోని వ్యవసాయ సంబంధాల స్వభావం కూడ అంతర్గత చారిత్రక నిర్దిష్టతలతో పాటు ఈ బాహ్య నయా ఉదారవాద ప్రభావాలను ప్రతిఫలించకతప్పదు. ఏది ఏమైనప్పటికీ, ఒక సామాజిక నిర్మితిలో వ్యవసాయ సంబంధాల ప్రాధాన్యతలోని సంక్లిష్టత, బలం తప్పనిసరిగా రైతాంగపు ఉనికి ఎంత ఉందనేదానితో ప్రభావితమవుతాయి. అందువల్ల, వ్యవసాయ సమస్యకు సంబంధించిన రాజకీయాలలో రైతాంగ స్థితి కేంద్రస్థానంలోకి వస్తుంది. వ్యవసాయ సమస్య పరిష్కారం కావడమంటే "రైతాంగ వర్గాలు అదృశ్యం" కావడమేనని తప్పుడు అర్థాలు తీసే అవగాహనలకు భిన్నంగా వ్యవసాయ సమస్య రాజకీయాలు రైతాంగ ఉనికికి సంబంధించినవే.

ప్రపంచవ్యాప్తంగా రైతాంగపు మనుగడలో సాధారణ పతనం కనబడుతున్నప్పటికీ, వారి ఉనికి గణనీయంగా ఉన్న ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. వ్యవసాయ సమస్య 'రాజకీయాలు' రైతాంగ సమస్యకు కీలకమైనవి గానే ఉన్నాయి. ఒక నిశితమైన ఆలోచనలు చేసిన వ్యాసంలో బెర్న్ స్టీన్ (2001), వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధికి సంబంధించిన మార్క్సియన్ విశ్లేషణనూ "రైతాంగాల అదృశ్యం" అనే భావననూ ఒకటిగా చూసే తప్పుడు ధోరణిని స్పష్టం చేశాడు. రైతాంగం అత్యధికంగా ఉన్న ప్రాంతాలు మూడు మాత్రమే ఉన్నప్పటికీ అవే ఎందుకు ప్రధానమైనవో చూపాడు. రైతాంగం గురించి మార్క్స్ చేసిన "కాలం చెల్లిన", "వెనుకబడిన" అనే వ్యాఖ్యలు ఏ చారిత్రక నేపథ్యంలో వెలువడ్డాయో వివరించాడు. మార్క్స్ కు గాని, ప్రామాణిక మార్క్సిజానికి గాని, రైతాంగం అంటే గతించిన ప్రపంచానికి చిహ్నం. గతం అంటే భూస్వామ్య, నిరంకుశ, పరాన్నభుక్కు భూయాజమాన్యం. అందులో రైతుకు వ్యవసాయాన్ని పెంచుకునే అవకాశం నిరాకరించబడి, ఉత్పత్తి శక్తుల్ని అభివృద్ధి చేసుకునే అవకాశం, సాంకేతిక శ్రమ విభజన చేసుకునే అవకాశం నిరాకరించబడ్డాయి. ఆ వ్యవస్థ ప్రధాన లక్షణం భౌతిక, సామాజిక వెనుకబాటుతనం. ఆ వెనుకబాటుతనం ప్రతీఘాత సంస్కృతినీ, రాజకీయాలనూ, సంకుచితత్వాన్నీ, స్తబ్ధతనూ ఉత్పత్తి చేస్తుంది. 'గ్రామీణ మూర్ఖత్వం' అనే సంప్రదాయంలో, 'గాలి చొరబడా వీలులేని సాంస్కృతిక స్థలాన్ని' అది సృష్టిస్తుంది. భూయాజమాన్యాన్నీ ఉత్పత్తినీ కార్మికులకు అప్పగించే ప్రణాళికలు సవాల్ చేసే చిన్నస్థాయి ఆలోచనకు అది పాదు. అయితే, పెట్టుబడిదారీ విధానం వ్యాపించడంతో, సామాజిక సంబంధాల ద్వారా, సంచయక్రమం, శ్రమ విభజన చలనసూత్రాల ద్వారా కూడ రైతాంగాలు రూపొందుతున్నాయి, పునరుత్పత్తి అవుతున్నాయనీ చూడవచ్చు. అందువల్ల వారి "వెనుకబాటుతనం", "కాలం చెల్లినతనం" వంటి ప్రాతిపదికలు లేకుండా మార్క్స్, ఇతర ప్రామాణిక మార్క్సిస్టులు ఉపయోగించిన సిద్ధాంత ప్రతిపాదనలనుంచి, పద్ధతుల నుంచి విశ్లేషించవచ్చు. "భూగోళంపై ప్రస్తుతం సహారా ఎడారి కింది ఆఫ్రికన్ దేశాలు, దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాలు, చైనా అనే మూడు ప్రాంతాల్లో మాత్రమే గ్రామీణ, రైతాంగ ప్రాబల్యం ఉంది" అంటూ, అందువల్ల అది ఒక చిన్న అల్పసంఖ్యాక వర్గమని, రైతాంగం అంతమై పోయిందనడానికి దాన్ని సూచనగా తీసుకోవచ్చునని హాబ్స్ బామ్ చేసిన వ్యాఖ్యను బెర్న్ స్టీన్ తప్పు పడతాడు. "...'రైతాంగ ప్రాబల్యం' ఉన్నదని అంగీకరిస్తున్న ఈ ప్రాంతాలు 1990లలో ప్రపంచ జనాభాలో సగభాగంగా ఉన్నాయి. అంటే రైతాంగం అంతమైపోయిందనే మాట అతిశయోక్తి అని తేలుతుంది...' అని బెర్న్ స్టీన్ జవాబిచ్చాడు. చివరికి 2005లో కూడ ప్రపంచ జనాభాలో దాదాపు 46 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. అందులో అత్యధిక కేంద్రీకరణ ఆసియాలో, ప్రత్యేకించి భారతదేశం, చైనా, బంగ్లాదేశ్, ఇండొనేషియా, పాకిస్తాన్ లలో ఉంది. ఈ దేశాలన్నీ కలిసి ప్రపంచ గ్రామీణ జనాభాలో మూడింట రెండు వంతులు ఆక్రమిస్తున్నాయి. భారతదేశంలో గ్రామీణ జనాభా 84.2 కోట్లు. అది చైనా గ్రామీణ జనాభా (72.5 కోట్లు) కన్న ఎక్కువ. భారతదేశం ప్రస్తుతం మాత్రమే కాక 2030 నాటికి కూడ ప్రపంచంలోనే గ్రామీణ జనాభా నిష్పత్తి ఎక్కువగా ఉన్న దేశంగా ఉండబోతున్నది. గ్రామీణ జనాభా, వ్యవసాయం మీద ఆధారపడిన జనాభా తగ్గుతూ వస్తున్నప్పటికీ గణనీయమైన జనాభాకు, ప్రత్యేకించి పేద రైతులకు వ్యవసాయం ఇప్పటికీ జీవనోపాధికీ, భద్రతకూ, సాంఘిక హోదాకూ, ఆత్మగౌరవానికీ ముఖ్యమైన వనరుగా ఉన్నది. అందువల్ల ఈ ప్రాంతాలలో వ్యవసాయ సమస్య రాజకీయాలలో రైతాంగ సమస్యకు, భూమి సమస్యకు ప్రాధాన్యత ఉంటుంది.

వ్యవసాయ సమస్యపై రెండు విమర్శలు

మానవ జీవితంలోని ప్రతి అంశాన్నీ ప్రపంచ వాణిజ్యవాదం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కమ్మివేశాయనే భావన వల్ల కొందరు, ఇటీవలి సంవత్సరాలలో వ్యవసాయ సమస్య సంబద్ధత గురించి, ప్రత్యేకించి భారతదేశం వంటి దేశాల రైతాంగంపై కేంద్రీకరించి, రెండు వి

విమర్శలు తలెత్తాయి. ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఆ విమర్శలలో ఒకటి విస్తృత స్థాయిలో రైతాంగం ఉన్న ఆర్థిక వ్యవస్థలకు కూడ వ్యవసాయ సమస్య సంబద్ధమైనదని వాదిస్తున్నవారిలో ముఖ్యులైన బెర్న్ స్టీన్ నుంచి వచ్చింది. మరొకటి "ఆహార సార్వభౌమత్వం" ప్రతిపాదిస్తున్న వారి నుంచి "కొత్త వ్యవసాయ సమస్య" పేరుతో వచ్చింది.

మొదట, మొత్తం వాదనను తలకిందులు చేస్తూ "ప్రస్తుత ప్రపంచీకరణ కాలంలో పెట్టుబడికి సంబంధించిన వ్యవసాయ సమస్య కొట్టుబడిపోయింది" అన్నాడు బెర్న్ స్టీన్. ఇక్కడ 'పెట్టుబడి' అన్నప్పుడు ఆయన 'సంచయం' సమస్యగా, ఎక్యు3గా భావిస్తున్నట్టయితే, అందులో ఆశ్చర్యమేమీ లేదు. కాని ఆయన వాస్తవంగా ప్రతిపాదిస్తున్నదేమంటే రైతాంగపోరాటాలకు కేంద్ర స్థానంలో ఉండే వ్యవసాయ సమస్య, అంటే ఎక్యు1 కొట్టుబడిపోయిందని! "గతంలో జరిగిన "రైతాంగ యుద్ధాల" కారణంగా, విభిన్న సామాజిక రాజకీయ శక్తులు వేరు వేరు అవసరాలకోసం "అటూ ఇటూగా సమగ్రమైన భూసంస్కరణలు జరిపాయి. అవి ఎక్కువో తక్కువో మౌలిక మార్గాలలో జరిగాయి. వేరువేరు ఫలితాలు సాధించాయి. యుద్ధానంతర కాలంలో భూసంస్కరణల వల్ల, పెట్టుబడిదారీ పునర్నిర్మాణం, సంచయాల చలనసూత్రాల వల్ల, 1970ల చివరికల్లా ఒక గణనీయమైన ఆర్థిక రాజకీయ శక్తిగా పరాన్నభుక్కు భూస్వామిక ఆస్తి రూపం చాలవరకు అదృశ్యమయిందని నాకనిపిస్తుంది. ప్రపంచస్థాయిలో పెట్టుబడికి సంబంధించిన వ్యవసాయ సమస్య ముగిసి పోయిందనడానికి ఇది ఒక సూచన..." (బెర్న్ స్టీన్ 2006) అని ఆయన వాదించాడు. అంతే కాదు, "భిన్న భావజాలాల ఛాయలన్నీ కూడ సమానంగా ఆమోదించే 'దున్నేవారికే భూమి' అనే పేరిట జరిగిన భూసంస్కరణలు, అత్యంత నాటకీయ సామాజిక విప్లవ సందర్భాలలో మినహా, ఎవరికి భూమి అందిందనే విషయంలో సమగ్రమైన భూపంపిణీకి ఎప్పుడూ దారి తీయలేదు" అని కూడ ఆయన వ్యాఖ్యానించాడు. అసమానతలు కొనసాగుతున్నాయనీ, సంస్కరణలు మధ్యలో ఆగిపోయాయనీ, అర్హులైన ఎందరికో భూమి దక్కలేదనీ వాదన పేదలు, భూమిలేని శ్రామికులు భూమికోసం చేసే పోరాటాలకు వ్యతిరేక వాదనగా అంగీకరించడం సాధ్యం కాదు. కాని బెర్న్ స్టీన్ ఏమని ముగిస్తాడంటే, "ఈ సమయంలో ప్రపంచీకరణ, దాని ఫలితాలు వ్యవసాయ సమస్య మీద వేసిన ప్రభావాన్ని మదింపు చేస్తూ, నేను మరొక వాదన ముందుకు తెస్తున్నాను: అంతకు ముందు నుంచి కాకపోతే, 1970ల చివరినుంచి ఐనా, సమకాలీన పెట్టుబడిదారీ విధానపు ప్రపంచం (ప్రపంచాల) లో "రైతులు" అని మాట్లాడడం, కనీసం రాజకీయార్థిక శాస్త్ర దృక్పథం నుంచి అర్థం లేని మాట. ఒక్కమాటలో చెప్పాలంటే ఇరవై ఒకటో శతాబ్దిలో శ్రమకు సంబంధించిన 'వ్యవసాయ సమస్యలు' అనేవి ఉన్నాయంటే వాటికి గడిచిపోయిన యుగాలలోని 'రైతాంగ సమస్య' తో ఎంతమాత్రం సంబంధం లేదు. ఆ గడిచిపోయిన యుగాలు ప్రపంచస్థాయిలో ఆధునిక పెట్టుబడిదారీ విధానం రూపొందుతున్నప్పటి భిన్నమైన సమయాలూ స్థలాలూ. అలాగే పెట్టుబడికి సంబంధించిన 'ప్రామాణిక' వ్యవసాయ సమస్యతో కూడ వాటికి సంబంధం లేదు." (ఈ ఉటంకింపులో వక్కాణింపు బెర్న్ స్టీన్ దే). ఆసియా, ఆఫ్రికాలలో చాల భాగాలలో వలస పాలన నుంచి ఆ దేశాలు స్వాతంత్ర్యం సంపాదించే సమయానికే, సాధారణీకృత సరుకుల ఉత్పత్తి వ్యాపించిందని ఆధునిక పెట్టుబడిదారీ విధానంలో వ్యవసాయ రాజకీయార్థ శాస్త్రం చూపుతున్నదని కూడ ఆయన వాదించాడు. వ్యవసాయ పెట్టుబడికి గ్రామీణేతర, స్థానికేతర మూలాలు విస్తరించాయి. విభిన్న రైతాంగ వర్గాలలో పెట్టుబడిదారీ, చిన్న సరుకుల ఉత్పత్తితో సహా వేరువేరు రకాల వ్యవసాయ పెట్టుబడి రూపాలు వ్యవసాయేతర రంగాలతో సహా వ్యవసాయ వ్యవస్థల సాధారణ లేదా విస్తృత పునరుత్పత్తి కార్యకలాపాలలో కలగలిసిపోయే అవకాశం ఉంది. ఒకప్పుడు 'శుద్ధ' వ్యవసాయ శ్రామికులుగా, చిన్న సరుకుల ఉత్పత్తిదారులుగా ఉన్నవారు వేరువేరు రంగాలకు వ్యాపించారు. వ్యవసాయం అంటే సాగుకు సంపూర్ణ పర్యాయపదంగా గాని, సాగు మాత్రమే అని చెప్పదగినట్టు గాని లేకుండా పోయింది. ఇతర కార్యకలాపాలతో సమ్మిళితమయింది ? ఇవీ ఆయన వాదనలు.

ఈ ప్రక్రియలు జరిగాయనడంలో సందేహం లేదు. వేరువేరు ప్రాంతాల్లో వేరువేరు స్థాయిల్లో ఈ ప్రక్రియలు జరిగాయని అందరికీ తెలుసు. కాని ఈ పరిణామాలన్నీ కూడ వ్యవసాయ సమస్యలో భూసంబంధాలు, 'రైతాంగం', రైతాంగ పోరాటాలు వంటి కోణాలతో ఇంకెంతమాత్రమూ సంబంధం లేనిది అయిపోయిందని ఎటువంటి పరిస్థితిలోనూ సూచించవు!

వ్యవసాయంలో పెట్టుబడిదారీ అభివృద్ధిని విశ్లేషించడానికి 'వ్యవసాయ సమస్య' ఉపయుక్తమైన విశ్లేషణా చట్రం కాదనే విమర్శ ఒక రాజకీయార్థ శాస్త్రవేత్తల బృందం నుంచి మొదలయింది. ప్రస్తుత నయా ఉదారవాద ప్రపంచీకరణ కాలంలో కార్పొరేట్ వ్యవసాయవ్యాపారం (అగ్రిబిజినెస్) ఒక బలవత్తరమైన శక్తిగా తలెత్తిందని, వ్యవసాయపు 'ఎగువ' 'దిగువ' కార్యకలాపాలు రెంటినీ అదుపుచేస్తూ అది, ఒక కొత్త 'ప్రపంచ ఆహార వ్యవస్థ'ను రూపొందిస్తున్నదని, అది దక్షిణార్ధ గోళపు రైతులను కార్పొరేట్ దోపిడీకి లోబరుస్తున్నదనీ వీళ్లు వాదిస్తున్నారు (విల్కిన్సన్ 2009). వ్యవసాయ సరుకులలో అసమాన వాణిజ్యం, ఆహారధరలపై చట్టా వ్యాపార అదుపు, పర్యావరణ విధ్వంసక సాగు పద్ధతులు, అంతర్జాతీయ కార్పొరేషన్ల ఆహార రవాణా అన్నీ కూడ దక్షిణార్ధ గోళపు రైతాంగ సమూహానికి హానికరంగా ఉన్నాయని వీళ్లు అంటున్నారు. ఈ స్థితిలో సామాజిక నియంత్రణ, పర్యావరణ అనుకూల సాగులతో కూడిన 'రైతాంగ మార్గం' ప్రతిపాదిస్తూ (బొరాస్ 2008), రైతాంగ ప్రతిఘటన ద్వారా ఒక 'నూతన రాజకీయార్థ శాస్త్రం' రావాలని వీళ్లు ప్రతిపాదిస్తున్నారు. (మెక్ మైకేల్ 2006)

వ్యవసాయ సమస్య భారత సందర్భం

ఇరవై ఒకటో శతాబ్ది వ్యవసాయ సమస్యలో రైతాంగ కోణమే అసంబద్ధమైనదనే తీవ్రమైన ప్రతిపాదన వెలుగులో, లేదా 'రైతాంగ మార్గం' పేరుతో రైతు జీవితాన్ని ఘనీభవింపజేసే ప్రతిపాదన వెలుగులో, భారత సామాజిక సందర్భంలో వ్యవసాయ పరిస్థితుల క్షేత్ర వాస్తవాలు ఎంత భిన్నంగా ఉన్నాయో పరీక్షించడం ఆలోచనాస్ఫోరకంగా ఉంటుంది. వ్యవసాయ సమస్య, లేదా భూమి సమస్య, రైతాంగ సమస్య రద్దయిపోయాయని ఊహించడం భారతదేశంలో అసాధ్యం. ఇరవై ఒకటో

శతాబ్దిలో పెట్టుబడికి సంబంధించిన వ్యవసాయ సమస్యే లేదని, అది సమసి పోవడంతో రైతాంగ రాజకీయ సమస్య కూడ రద్దయిపోయిందని బెర్న్ స్టీన్ చేసిన నిర్ధారణకు ఎన్నో విమర్శనాత్మక ప్రతిస్పందనలు రావడంలో ఆశ్చర్యం లేదు. (అక్రమ్ లోధీ, క్రిస్టోబాల్ కే 2010, మోయో 2013, బెనర్జీ 2014 ఆ స్పందనలలో కొన్ని మాత్రమే). ఇరవై ఒకటో శతాబ్ది "పరిస్థితులు వ్యవసాయ సమస్య సంబద్ధత కొనసాగింపును అనుమానించడానికి కచ్చితంగా తప్పుడు ఉదాహరణ కాలం అవుతుందనీ, అలా అనుమానించడానికి భిన్నంగా, వ్యవసాయ సమస్య కొత్త సంబద్ధతను సంతరించుకున్నదనీ, కాకపోతే అది భిన్నమైన సందర్భాలలో విభిన్న రూపాలలో కావచ్చునని అక్రమ్ లోధీ, కే వాదించారు. "సోషలిస్టు అనంతర దేశాలలో సమష్టివ్యవసాయ రద్దు, జీవనోపాధి వ్యూహాల పునర్నిర్మాణం ద్వారా పూర్తి కార్మికీకరణ జరగకుండానే అర్ధ కార్మికీకరణ, శకలీకరణ, గత 40 సంవత్సరాలలో రైతాంగ సాగుదార్ల మొత్తం సంఖ్య ఆశ్చర్యకరంగా స్థిరంగా ఉండడం, దక్షిణార్ధ గోళంలో ఎకువ భాగంలో గ్రామీణ జీవనోపాధులలో చిన్నకమతాల ఆహార ఉత్పత్తే కీలకంగా ఉండడం..." వారు చూపారు. ఐక్య రాజ్య సమితి 2014ను 'అంతర్జాతీయ రైతాంగ సంవత్సరం'గా ప్రకటించడం వెనుక రాజకీయాలు ఉండవచ్చు గాని, ఇవాళ ప్రపంచంలో తమ వర్తమానం గురించీ, భవిష్యత్తు గురించీ ఎన్నెన్నో ప్రశ్నలతో ఉన్న గణనీయమైన రైతాంగం ఉంది.

ఇప్పుడు పెద్దఎత్తున రైతాంగం ఉనికి ఉన్న భారతదేశంలో వ్యవసాయ రంగ మార్పుల గురించి వ్యవసాయ సమస్య దృక్పథం నుంచి క్లుప్తమైన మదింపు చేద్దాం.

భారత వ్యవసాయ పరిస్థితుల గురించి ఏ పరిశీలన ఐనా ఎదుర్కోవలసిన మొట్టమొదటి హెచ్చరిక వాటి వైవిధ్యం. మెరుగైన సహజ వనరులు, అభివృద్ధి చెందిన ఉత్పత్తి శక్తులతో వ్యవసాయకంగా చలనశీలంగా ఉన్న ప్రాంతాలూ ఉన్నాయి. అదే సమయంలో వనరుల లభ్యత విషయంలోనూ, వనరుల అభివృద్ధి విషయంలోనూ చాల వెనుకబడి ఉన్న ప్రాంతాలూ ఎన్నో ఉన్నాయి. ఈ స్థితి విభిన్న రూపాల వ్యవసాయ సంబంధాలలో, ఉత్పాదకతా స్థాయిలలో, మొత్తం మీద వ్యవసాయాభివృద్ధిలో ప్రతిఫలిస్తున్నది. (భల్లా, సింగ్ 2012, చాంద్, పరప్పురత్తు, మొహంతీ, లంకా 2016, లెర్చ్ 2015). అందువల్ల భారతదేశంలో చర్చలు తప్పనిసరిగా వ్యవసాయ సమస్యకు ఉండే భిన్న అర్థాలనూ, వ్యవసాయ సమస్యల బహుళత్వాన్నీ విశ్లేషించవలసి ఉంది. "భారతదేశంలో వ్యవసాయ పెట్టుబడిదారీ విధానం వేరువేరు వేగాలలో అభివృద్ధి చెందడం మాత్రమే కాదు, విభిన్న ప్రాంతీయ వర్గ సంబంధాల పునాదిపై విభిన్న ప్రాంతాల నిర్దిష్ట పద్ధతులలో కూడ అభివృద్ధి చెందవచ్చు" (లెర్చ్ 2013). వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధాన చొరబాటు ఉన్నప్పటికీ భారత వ్యవసాయం మొత్తంగా ఇంకా ప్రామాణిక వ్యవసాయ పరివర్తనను అనుభవించడం లేదు (లెర్చ్ 2013). వేరువేరు స్థాయిలలో కార్మికేతర సంబంధాలు కొనసాగుతూనే ఒక సాధారణీకృత సరుకుల ఉత్పత్తి కనబడుతున్నది.

భూసంస్కరణలు జమీందారీ విధానాన్ని రద్దు చేసి, భూస్వామ్యాన్ని తగ్గించినప్పటికీ, ఒక ధనిక రైతుల వర్గమే ఎక్కువ ప్రయోజనాలు సొంతం చేసుకుంది. రాజ్య మద్దతుతో సాగిన హరిత విప్లవం ఏ స్థాయి జరిగినా ఒకే ఫలితాలు ఇస్తుంది గాని, వనరులను బట్టి ఫలితా మారుతాయి. అందువల్ల అది ఎక్కువగా ధనిక పెట్టుబడిదారీ రైతు అనుకూలంగా ఉండి, గ్రామీణ ప్రాంతాలలో అసమానతలు పెరగడా దారితీసింది. దేశంలోని కొన్ని ప్రాంతాలలో మినహా అర్ధభూస్వా భూయాజమాన్యం చాలవరకు పోయింది.

గతంలో పెట్టుబడిదారీ విధానపు సామ్రాజ్యవాద దశ భారతదేశంలో అందులో భాగం కావడం, స్వాతంత్ర్యానంతర తొలి దశాబ్దాలలో బలమైన రాజ్య జోక్యం, నయా ఉదారవాద సంస్కరణ విస్తృతంగా జరిగిన అంతర్జాతీయ వ్యాపార, ద్రవ్య పెట్టుబడులు కలిసి భారత వ్యవసాయంలో దాని సొంత లక్షణాలతో కూ పెట్టుబడిదారీ అభివృద్ధికి దారి తీశాయి. భారత వ్యవసాయంలో అభి చెందిన పెట్టుబడిదారీ విధానపు అంశాలను ఇక్కడ క్లుప్తంగా ... పోటీతత్వానికి దూరంగా ఉన్న మార్కెట్ల ద్వారా సరుకీకరణ ప్రక్రి నిర్వచనాలకు లొంగనట్టు కనిపించే వర్గాల బాహుళ్యం, ఉత్ప వెలికివచ్చే అదనపు విలువను సంగ్రహించడానికి పరిమితం కా సంచయం, ఆ సంచయంలో ఎన్నో ప్రాథమిక సంగ్రహాల ప్రేరణ ప్రాబల్యంలో ఉండడం వంటివి ఇందులో కనబడతాయి.

సరుకీకరణ

మనుగడ సరుకీకరణ పొందడం భారత వ్యవసాయంలో వేగంగా దాదాపు సార్వత్రికంగా కనబడుతుంది. ఎన్నో దశలుగా వ్యవసా ఉత్పాదకాలలో, ఉత్పత్తులలో, రుణ, పరపతి సౌకర్యాలలో విస్తృత చొరబడిన మార్కెట్ల ద్వారా ఉత్పత్తి ప్రక్రియ జరుగుతున్నా ఉ శక్తులు త్వరితగతిన పెరిగాయి. పంటలలో, పంటల సం... సాంప్రదాయిక పంటల స్థానాన్ని హెచ్చు దిగుబడి వంగడాలు, హై లు ఆక్రమించాయి. పంటల పద్ధతులు ఆహారధాన్యాల నుంచి ... పంటలవైపు, ఎక్కువ విలువ పంటల వైపు మళ్లాయి. ఆహారధాన్యా కూడ ముతకధాన్యాల నుంచి ఎక్కువగా గోధుమ, వరి వైపు మళ్లా 'హరిత విప్లవం' అనేదాని సాంకేతిక పరిజ్ఞానం విస్తరి నీటిపారుదలపైన, రసాయనిక ఎరువులపైన, క్రిమిసంహారకాల ఎక్కువగా ఆధారపడడం మొదలయింది. వ్యవసాయ రుణ పర సౌకర్యాలు వ్యాపించడంతో మార్కెట్లు మరింత లోతుగా చొరబడడా అవకాశం దొరికింది. పంటల ఉత్పత్తికి పెట్టుబడిలో ఉత్పాద కొనుగోలు ఎక్కువభాగం ఆక్రమించసాగింది. అయితే ఈ మార్కె ఏ ఒక్కటీ పోటీతత్వం లక్షణంతో లేదు. వీటన్నిటిలో ఒకే ఒక్క ... ఏమంటే తక్కువ వడ్డీతో ప్రాధాన్యరంగాల రుణ, పరపతి సౌకర్యా కొంతవరకు ఉత్పాదకాల సబ్సిడీలు దొరకడం ... రెండు ... ఉత్పత్తిదారులలో ఎక్కువమందికి, ముఖ్యంగా చిన్న రైతులకు తగినంత అందలేదు. దాదాపు వ్యవసాయేతర పంటలన్నీ, ఆహారపంటల్లో కూ ఎక్కువ భాగం, చిన్న రైతుల విషయంలో కూడ మార్కెట్ కోసమే ఉ అవుతున్నాయి. వ్యవసాయోత్పత్తుల మార్కెట్ల పోటీతత్వం ఉండకపోవడం మాత్రమే కాదు, తీవ్రమైన హెచ్చుతగ్గులతో, ... వ్యాపార, మధ్య దళారీ ప్రయోజనాల చేతుల్లో ఉన్నాయి. కనీస మ

ధర ద్వారా ఉత్పత్తి మార్కెట్లలో జోక్యం చేసుకోవడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నం దేశంలోని చాల ప్రాంతాల్లో, చాల పంటల విషయంలో వాస్తవరూపం ధరించలేదు.

చారిత్రకంగా వ్యవసాయ భూమి సరుకుగా మారడం ఉత్పత్తిదారుల నుంచి ఉత్పత్తి సాధనాలను 'తొలగించడం' ద్వారా జరిగింది. ఉదాహరణకు ఇంగ్లండ్ లో భూమి చుట్టూ కంచెలు నిర్మించడం ద్వారా ఆ భూమి దున్నుకుంటున్న రైతులను తొలగించడం జరిగింది. భారతదేశం జీవనోపాధి కోసం తమ చిన్న కమతాల మీద అధారపడే అత్యధిక జనాభా ఉన్న వ్యవసాయ దేశం. గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన సంఖ్యలో కుటుంబాలు జీవనోపాధి కోసం భూమి ఉంటే బాగుండునని కోరుకునే దేశం.

ఈ చారిత్రక నేపథ్యంలో భూమిలేని నిరుపేదలకు, తక్కువ భూమి ఉన్న పేదలకు భూమి అందించడానికి స్వాతంత్ర్యానంతర ప్రభుత్వం భూసంస్కరణలు ప్రారంభించింది. ఇప్పుడు వెనక్కి తిరిగిచూస్తే ఈ కార్యక్రమం ఎక్కువ విజయం సాధించలేదని తెలుస్తుంది. ఈ చట్టబద్ధ చర్యలు గ్రామీణ పేదలకు భూమిని అందుబాటులోకి తేవడంలో మెరుగైన ఫలితాలు సాధించనప్పటికీ, భూకమతాల మీద గరిష్ట పరిమితి విధించడం, చిన్న రైతులను భూమి నుంచి తొలగించడాన్ని, ఖాళీ చేయించడాన్ని కొంతవరకు అడ్డుకోగలిగింది. అయితే ప్రజా అభివృద్ధి పథకాలకు, ఆ తర్వాతి రోజుల్లో కార్పొరేట్ పథకాలకు కూడ అవసరమైన భూమి సేకరించడం కోసం, రైతులను నిర్వాసితులను చేయడం రూపంలో భూమి నుంచి తొలగించడం జరిగింది. అది లక్షలాది కుటుంబాల జీవనోపాధికి హాని కలిగించింది. అయితే మరింత దారుణమైన సరుకీకరణ రూపం నయా ఉదారవాద పాలనలో ప్రారంభమయింది. ఇప్పుడు వ్యవసాయ భూములను ఎక్కువ ధరలకు అమ్ముకోవడం కోసం చట్టావ్యాపారం లాగ కొనడం, దానితో పాటే కౌలుకు తీసుకోవడం పెరుగుతున్నాయి. భూమి అనే ఉత్పాదక వ్యవసాయ ఆస్తి క్రమంగా అంతకంతకూ ఎక్కువగా లాభాపేక్షాభరితమైన సరుకుగా మారిపోతూ చిన్న రైతు వ్యవసాయానికి పెను ప్రమాదంగా పరిణమిస్తున్నది.

వర్గ విభజన

ప్రస్తుత ప్రపంచ పెట్టుబడిదారీ విధానపు అంచులలో తిరుగాడుతున్న పరాన్నభుక్కు తరహా పెట్టుబడిదారీ విధానం ఆ సామాజిక నిర్మితికి చెందిన ప్రతి అంశంలోనూ రూపంలో, సారంలో కూడ భిన్నంగా ఉండక తప్పదు. పోటీ మార్కెట్లు లేకుండానే సరుకీకరణ జరగడం భారత వ్యవసాయ పెట్టుబడిదారీ విధానపు ఒక అంశం అయితే, పెట్టుబడిదారీ రైతులు, వేతన కార్మికులు అనే ప్రామాణిక వర్గ నిర్మాణం లేకుండానే వర్గ విభజన జరగడం మరొక మారిన లక్షణం. ఒక వ్యవసాయ క్షేత్రంలో ఎంతమంది కూలికి పెట్టుకున్న శ్రామికులు ఉన్నారనే ప్రామాణిక పద్ధతిని పాటిస్తానో, లేదా, సాపేక్షికంగా సులభమైన భూకమతపు పరిమాణం అనే పునాదిపైనో రైతులలో వర్గ విభజన చేయడానికి ప్రయత్నిస్తున్న పరిశోధకులందరూ పరిష్కరించలేని సమస్యలను ఎదుర్కొంటున్నారు. రైతులలో, వ్యవసాయ కార్మికులు అనబడే వారిలో పైకి చూడడానికి కనబడే వర్గాల బాహుళ్యం పరిశోధకులకు ఒక సవాల్. భారత వ్యవసాయంలో చిన్న, సన్నకారు రైతులు అత్యధికంగా ఉండడం సాధారణంగా కొందరు పరిశోధకులు అసలు వర్గ విభజన ప్రయత్నాలనే వదిలేసి, వైరుధ్యాలే లేవని, మొత్తంగా చిన్న సరుకుల ఉత్పత్తి వ్యవహారమేనని నిర్ధారించడానికి దారి తీస్తున్నది.

అయితే, ఎంత సంక్లిష్టత ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి వాస్తవికతలను గనుక పరీక్షించినట్టయితే, భారతదేశంలో రైతాంగవర్గాల మధ్య తప్పనిసరిగా గుర్తించదగిన వర్గ విభజన హెచ్చుస్థాయిలోనే ఉంది. కమతపు పరిమాణాన్ని బట్టి వర్గాలను నిర్ణయించే పద్ధతి అనుసరిస్తే, ప్రస్తుతం మొత్తం వ్యవసాయ కమతాలలో 85 శాతం, మొత్తం సాగవుతున్న భూమిలో సగం కన్న ఎక్కువ ఐదు ఎకరాలకన్న తక్కువ కమతాలతో చిన్న, సన్నకారు రైతులుగానే ఉన్నారు. (ఎన్ ఎస్ ఎస్ ఒ 2014). వ్యవసాయంలో పాల్గొంటున్నవారి ప్రాతిపదికపై వర్గ విభజనను చూస్తే, 38 శాతం మంది సాగుదార్లుగా, 33 శాతం మంది 'వ్యవసాయ శ్రామికులు' గా ఉన్నారు (జనగణన 2011). పెద్ద, ధనిక రైతుల చిన్న భాగాన్ని వదిలేస్తే, ఈ రెండు వర్గాలూ ఒకదానిలో మరొకటి కలిసిపోయినట్టు స్పష్టంగా కనిపిస్తుంది. వ్యవసాయ శ్రామికులలో చాలమంది వారి భూమి ఎంత తక్కువైనా కావచ్చుగాని సొంతంగా కూడ సాగుచేస్తున్నారు. అలాగే చిన్న, సన్నకారు రైతులలో చాలమంది రోజుకూలీ శ్రామికులుగా కూడ పనిచేస్తున్నారు. తమ ఆదాయానికి వేణ్ణీళ్లకు చన్నీళ్లలా మరికొంత ఆదాయం కోసం ఈ రెండు వర్గాలూ కూడ వ్యవసాయేతర కార్యకలాపాలలో పాల్గొంటున్నాయి (రామచంద్రన్, రావల్ 2010, బాసోల్, బసు 2011).

చాలమంది కౌలు రైతులు కూడ ఈ వర్గంలోనే చేరతారు. వారిలో కొందరికి సొంత భూమి ఉండవచ్చు, కొందరికి లేకపోవచ్చు. ఈ సన్న-చిన్నకారు రైతులను, కౌలుదారులను, వ్యవసాయ కూలీలను అందరినీ "పేద రైతులు" అనే ఒక వర్గీకరణ కింద చూస్తే, అన్నిరకాలుగానూ దుర్బలంగా, ఏ దాడికైనా లక్ష్యంగా ఉండే అట్టడుగు వ్యవసాయ వర్గాలలో ఉన్న పేద రైతాంగం వీరేనని వ్యవసాయ సంక్షోభం గురించి జరిగిన అధ్యయనాలన్నీ చూపుతున్నాయి. ఈ "పేద రైతుల"తో పాటు, ఐదు ఎకరాల నుంచి పది ఎకరాల వరకూ ఉన్న అర్ధ-మధ్య తరహా రైతుల వర్గం, ప్రత్యేకించి వర్షాధార వ్యవసాయ ప్రాంతాలలో, ప్రమాదాల అంచులలోనే ఉన్నారు. మొత్తం రైతులలో వీరి కుటుంబాలు దాదాపు ఐదు శాతం ఉంటాయి. వీరు వ్యవసాయం నుంచే తమ ఆదాయం పొందుతారు గాని అది చాలీచాలని ఆదాయమే. ఉజ్జాయింపుగా, పైపైన వేసిన ఈ అంచనాలను జాగ్రత్తగా మెరుగు పరచవలసి ఉంది గాని, ప్రస్తుత విశ్లేషణా చట్రం రీత్యా చెప్పాలంటే, వ్యవసాయ కుటుంబాలలో అత్యధికులు వ్యవసాయం నుంచి మిగుళ్లను పోగుచేసుకోగల శక్తి ఉన్న వర్గంగా లేరనేది వాస్తవం.

ఇక మిగిలేది 'మధ్యతరగతి', 'పెద్ద' రైతుల ఉన్నత వర్గం. అది, మొదటివారు రెండు శాతం, రెండవవారు 0.24 శాతంతో, మొత్తంగా 2.24 శాతంగా ఉంది. ఈ రెండు బృందాలూ వ్యవసాయం నుంచి మిగుళ్లను పోగుచేసుకుంటున్నాయి. వీరిద్దరినీ కలిపి 'ధనిక రైతులు' అని పిలిస్తే అది వ్యవసాయం నుంచి మాత్రమే కాక, బైటి నుంచి కూడ సంచయానికి శక్తిసామర్థ్యాలు ఉన్న పెట్టుబడిదారీ వర్గంగా చెప్పవచ్చు.

సంచయం

సరుకీకరణ, వర్గ నిర్మాణం విషయాలలో జరిగినట్టుగానే సంచయం విషయంలో కూడ భారత వ్యవసాయ పెట్టుబడి వ్యవసాయోత్పత్తిలో అదనపు విలువను విస్తరించే, దాన్ని పోగు చేసుకునే ప్రక్రియగా పూర్తిగా ప్రామాణిక రూపంలో ఉంటుందని ఆశించడం సాధ్యం కాదు. వనరుల అవకాశాల వల్ల, మార్కెట్ల మీద అదుపు వల్ల 'ధనిక రైతులు' పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి, హెచ్చు దిగుబడులు సాధించి, ఎక్కువ లాభాలు సాధించడానికి మెరుగైన ధరలు నిర్ణయించే స్థితిలో ఉండగా, 'పేద రైతులు' పరిమిత వనరుల వల్ల, ప్రతి పంట కాలపు ప్రారంభంలో ఎప్పుడూ ఉండే లోటుతో, రుణాలతో ప్రారంభించడం వల్ల, సరి అయిన ధర కూడ పొందలేని మార్కెట్లకు తమ ఉత్పత్తి చేరుస్తారు. పరపతి, ఉత్పాదకాలు, ఉత్పత్తి మార్కెట్లన్నిటిలో 'పేదరైతులు' ఎదుర్కొనే ప్రతి ఆటంకమూ, పరిమితీ, 'ధనికరైతు'కు, లేదా వారికి అనుబంధంగా ఉండే వ్యాపారికి పోగుచేసుకునే అవకాశంగా, వనరుగా పరిణమిస్తుంది. వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానపు ప్రస్తుత స్వభావంతో సంచయం అదనపు విలువ పోగుచేసుకునే ప్రక్రియను దాటి, ఎన్నో ప్రాథమిక సంచయ రూపాలను సంతరించుకుంటుంది. జీవితానుభవం నుంచి ఎన్నెన్నో కథనాలున్నప్పటికీ, భారతదేశంలో వ్యవసాయ రంగంలో సంచయం గురించి అతి తక్కువ అధ్యయనాలున్నాయి. అటువంటి సందర్భంలో అసాధారణమైన ప్రయత్నం జెన్స్ లెర్చ్ చేశాడు. ఒక స్పష్టమైన విశ్లేషణా చట్రంతో సాగిన ఈ అధ్యయనం కొన్ని ప్రశ్నలను లేవనెత్తింది. ఆ ప్రశ్నలు: "ఎవరు సంచయం చేస్తారు, ఏ క్రమాల ద్వారా చేస్తారు? ఎంత చేస్తారు? అలా పోగుపడిన పెట్టుబడికి ఏమవుతుంది? వ్యవసాయం నుంచీ, వ్యవసాయేతర రంగాల నుంచీ 'ధనిక రైతులు' సాగించే సంచయపు స్వభావం, మార్గాలు ఏమిటి?" ఉన్న ఆధారాలను సమీకరించే ప్రయత్నంలో ఆయన ఒక నిర్ధారణ చేశాడు: "కొందరు వాదిస్తున్నట్టుగా, భారతదేశం మొత్తంగా అన్ని వ్యవసాయ వర్గాలకు వ్యవసాయం నుంచి అందుతున్న లాభాలు తగ్గిపోతున్నట్టు చెప్పడానికి ఆధారాలేమీ లేవు. అలాగే లాభాలు తగ్గిపోతూ పెట్టుబడిదారీ వ్యవసాయం పెరుగుదలను అడ్డుకుంటున్న జాడ కూడ లేదు. పెట్టుబడిదారీ వ్యవసాయం సజీవంగా ఉన్నది, విస్తరిస్తున్నది. గణనీయమైన పెట్టుబడిదారీ రైతుల బృందాల వ్యవసాయ సంచయం కూడ సజీవంగా ఉన్నది, పెరుగుతున్నది. ప్రపంచ వ్యవసాయ వ్యాపారపు కాడి కింద రైతులందరూ నలిగిపోతున్నారనే సూచన ఏదీ లేదు. అందుకు భిన్నంగా, ప్రాంతీయ అసమానతలతో బలోపేతమైన గ్రామీణ వర్గ అంతరాలలో, ప్రధాన పెట్టుబడిదారీ రైతులు ఒక పక్కనా, పేదరైతులూ కూలీలూ మరొకపక్కనా అంతరం మరింతగా పెరుగుతున్నది." (లెర్చ్ 2015)

రైతాంగ పోరాటాల అనిశ్చిత దిశ

వర్గ పొందిక చెల్లాచెదురైన ఇటువంటి స్థితిలో రైతాంగపోరాటాలు చాల తరచుగా భూమి కోసం, వ్యవసాయేతర రంగంలో ఉద్యోగాల కోసం, ఆహారం, ఆశ్రయం వంటి మౌలిక భద్రతల కోసం జరిగే పోరాటాలుగానో, లేదా తమ జీవనోపాధుల మీద జరిగే దురాక్రమణల నుంచి, నిర్వాసితత్వం నుంచి, తొలగింపుల నుంచి తమను తాము రక్షించుకునే పోరాటాలుగానో ఉంటాయి. దున్నేవారికే భూమి అనే ప్రధా నినాదంతో భూసంస్కరణలు జరపాలనే కోరిక పేద రైతాంగపు ప్రధా కోరికల్లో ఒకటిగా, అత్యధిక వామపక్ష పార్టీలు రైతాంగాన్ని రాజకీయంగ సమీకరించే పునాదిగా ఉండింది. చాల వామపక్ష పార్టీ భూసంస్కరణలను, దున్నేవారికే భూమి నినాదాన్ని ఇంకా 'భారతదేశం అసంపూర్ణంగా మిగిలిపోయిన భూసంస్కరణల కర్తవ్యం' చూస్తున్నప్పటికీ, ఆశ్చర్యకరంగా వామపక్ష మొగ్గు ఉన్న మేధావుల నుం రెండు రకాల సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మొదటిది, అసలు భూమి చిన్న చిన్నముక్కలుగా మార్చి ప్రజలకు పంపిణీ చేసే భూసంస్కరణ అవసరమా అని ప్రశ్నలు ఉన్నాయి. ఆ కార్యక్రమం చిన్న తరహా సాగుకు ఉత్పత్తిని ఇంకా కొనసాగించి, భూమి ఉత్పాదకతలో, పేద రైతుల కూలీల ఆదాయాలలో ఎటువంటి మెరుగుదలకు అవకాశం కల్పించ వారు వాదిస్తున్నారు (బెర్న్ స్టీన్ 2006). పెట్టుబడికి సంబంధించి వ్యవసాయ సమస్యే మారిపోయిన సందర్భంలో భూమి ఉత్పాదక అనేది ప్రశ్నే కాదని, పేద రైతాంగానికి సామాజిక న్యాయం అనే అసలు విషయమనీ, అందువల్ల ఆ నినాదం సజీవంగా, సంబద్ధం ఉన్నదనీ ప్రతి వాదనలు కూడ వచ్చాయి (లెర్చ్ 2013)

రెండవ రకం సందేహాల స్వభావం 'దున్నేవారికే భూమి' నినాద మీద కేంద్రీకరణతో భూసంస్కరణల కార్యక్రమం పట్ల అనుమానాల భూ యాజమాన్యంలో అసమానత పెరుగుతున్నదనే అంచనా వ్యాఖ్యానిస్తూ ఈ వాదన వస్తున్నది. అసమానతకు సూచికగా చె జిని కోఎఫిషియెంట్ భూయాజమాన్యం విషయంలో 1992 లో 0.7 ఉండగా, 2003-04 నాటికి అది 0.76 అయింది. అలాగే భూమిలే నిరుపేద కుటుంబాల సంఖ్య 42 శాతంగా, లేదా ఐదు కోట్ల 96 లక్ష కుటుంబాలుగా ఉంది. భూకమతాల గరిష్ట పరిమితిని మించి మిగుల ఉండి అదనంగా సేకరించి పంపిణీ చేయగలిగిన భూమి ఒక కో యాభై లక్షల ఎకరాలు ఉంది. (రావల్ వి 2008). ఆ భూమినీ భూమిలే నిరుపేద కుటుంబాలకు పంచితే ప్రతి కుటుంబానికి 0.35 ఎకరా భూమ వస్తుంది (లెర్చ్ 2013). అందువల్ల ప్రస్తుతం 'దున్నేవారికే భూమి' నినాద 'మనుగడ సంస్కరణ'గా మాత్రమే ఉంటుంది (హారిస్ 2013) ఇల వాదించినప్పటికీ ఈ రచయితలందరూ కూడ సామాజిక న్యాయా పరిగణనలోకి తీసుకుని భూమి పునఃపంపిణీ చేసే భూసంస్కరణల జరగాలనే నినాదం రైతాంగాన్ని రాజకీయంగా సమీకరించగలద బలంగా వాదిస్తున్నారు. కాని, హారిస్ (2013) రాసినట్టుగా, భూమి పునఃపంపిణీ చేసే భూసంస్కరణలు అమలు జరపాలని కోరడాని బలమైన ఆధారం ఉన్నప్పటికీ, "చివరికి భారత కమ్యూనిస్టు పా (మార్క్సిస్టు)తో సహా, ఎవరూ అటువంటి రాజకీయ సమీకరణ చేయబోతున్నట్టు సంకేతాలు లేవు."

పంపిణీ చేయడానికి తగినంత భూమి లేదని, పరిమితి ఉండ వస్తున్న వాదన విషయంలో పునఃపంపిణీకి అవసరమైన అదనపు భూమి లభ్యమవుతుందనే విషయాన్ని గుర్తు చేయవలసి ఉంది. దేశంలో అ పరిమితంగా జయప్రదమైన భూమి పునఃపంపిణీ చరిత్ర చూస్తే అదనంగా లభ్యమయ్యే భూమిలో గరిష్ట పరిమితిని మించిన భూమి ఒకానొక వనరు మాత్రమేనని తెలుస్తుంది. 'సాగుకు లాయకైన' ప్రభు

భూమి, భూదాన్ భూమి వంటి ఇతర వనరులు కూడ ఉన్నాయి. పరిమాణంలో భూదాన్ భూమి అతి తక్కువే కావచ్చు. పేద రైతులకు అప్పగిస్తే, సాగులోకి తేదగిన ప్రభుత్వ భూమి భూగరిష్టపరిమితిని మించిన భూమి కన్న ఎన్నో రెట్లు ఎక్కువ. కాని, అటువంటి భూమి ఎంత ఉన్నదో కచ్చితంగా లెక్కవేయడానికి సరైన ప్రయత్నం ఎన్నడూ జరగలేదు. గరిష్ట పరిమితిని మించిన మిగులు భూమిని సేకరించి పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ భూమిని కూడ పంపిణీ చేసినప్పుడు భూమిలేని నిరుపేదలకు భూమి అందడంలో గణనీయమైన మెరుగుదల కనబడింది.

ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని నిరుపేదలకు, తక్కువ భూమి ఉన్న పేదలకు పంచిన భూమి మొత్తం రాష్ట్రంలో సాగు అవుతున్న భూమిలో 12.5 శాతం. విస్తీర్ణం రీత్యా చూసినప్పుడు ఇది పశ్చిమ బెంగాల్, జమ్ము కశ్మీర్ ల తర్వాతి స్థానం. మొత్తం పంపిణీ జరిగిన 12.5 శాతం భూమిలో, కేవలం 2.5 శాతం మాత్రమే గరిష్టపరిమితిని మించిన మిగులు భూమి, మిగిలినదంతా ప్రభుత్వ భూమే (రెడ్డి, 2013). రాష్ట్రంలో భూమి పునఃపంపిణీ భూసంస్కరణల అవకాశాల గురించి అధికారిక అంచనా ప్రకారం, "ప్రస్తుతం ఉన్న చట్టాలు, కార్యక్రమాలు భూమిలేని ప్రజలకు భూమిని అందించడానికి గణనీయమైన అవకాశం ఇస్తాయి. గ్రామీణ ప్రాంతాలతో చెప్పుకోదగిన అనుభవం ఉన్న ప్రభుత్వాధికారులు, భూమి రెవెన్యూ శాఖ అధికారులు చెప్పే ప్రకారం, ప్రస్తుతం ఉన్న చట్టాలనూ కార్యక్రమాలనూ అర్థవంతంగా అమలు చేయడానికి పూర్తి, గట్టి ప్రయత్నాలు చేస్తే, గ్రామీణ పేదలకు భూమిపై అధికారం, గ్రామాల్లో భూమిపై హక్కులు చెప్పుకోదగిన స్థాయిలో పెరుగుతాయి" (ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పత్రం, 2002). గత ప్రభుత్వపు రాజకీయ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ భూమిని గుర్తించడానికీ, పంపిణీ చేయడానికీ కొన్ని ప్రయత్నాలు జరిగాయి (రాజశేఖర్ 2012). ఆ కార్యక్రమంలో భాగస్తులైన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చెప్పిన ప్రకారం, రాష్ట్రంలో మొత్తం మీద పునఃపంపిణీకి ఉపయోగించదగిన, లభ్యమవుతున్న 'బంజరు' భూమి ఒక కోటీ తొంబై లక్షల ఎకరాలు ఉంది (రాజు 2006).

వ్యవసాయానికి అవతల జీవనోపాధులు రావడం, అవి ఒకదానితో ఒకటి ముడిబడి ఉండడం అనే నేపథ్యంలో తలెత్తుతున్న మరొక సమస్య రైతుల పోరాటాలనూ, చిన్నతరహా సరుకుల ఉత్పత్తిదారుల పోరాటాలనూ సంయుక్తంగా నిర్వహించవలసి ఉంటుందా అనేది. వ్యవసాయ, వ్యవసాయేతర కార్మికులు, చిన్న తరహా సరుకుల ఉత్పత్తిదారులు అందరూ పెట్టుబడిదారీ వర్గ సంబంధాలలో భాగమే అయినప్పుడు, వారందరి పోరాటాలనూ ఒకే సమగ్ర పోరాటంలో భాగంగా చూడాలనీ, ప్రాబల్యం వహిస్తున్న పెట్టుబడిదారీ వర్గాల దోపిడీకి వ్యతిరేక పోరాటంగా చూడాలనీ, ఆయా రంగాలకు ప్రత్యేకమైన, నిర్దిష్ట పోరాటాలుగా చూడగూడదనీ లెర్న్ (2013) ప్రతిపాదిస్తున్నాడు. కొత్త వ్యూహాల వైపుగా ఆలోచించవలసిన అవసరం ఉందనీ, భావజాల, సైద్ధాంతిక వైఖరులు, స్పష్టంగా నిర్వచించుకున్న వ్యూహాలూ ఒకవైపు, అత్యధిక వామపక్ష పార్టీల క్షేత్రస్థాయి ఆచరణలు మరొకవైపు ఉన్నప్పుడు, ఆ రెంటి మధ్య అంతకంతకూ అఖాతం పెరుగుతున్నదనే అనుభవం వెలుగులో ప్రత్యేకించి పునరాలోచన అవసరం ఉందనే గుర్తింపు పెరుగుతున్నది (షా, హారిస్ వైట్ 2011, లెర్న్ 2013).

భారత వ్యవసాయ సమాజపు సామాజిక కోణాలు ఎంత సంక్లిష్టమైనవంటే కేవలం పెట్టుబడి ప్రవేశంతోనే ఏకరూపమైన వర్గ విభజనకు ఆస్కారం ఏర్పడుతుందని ఊహించడం అసాధ్యం. "'కుల అంతరాల అధికారం' తగ్గిపోతున్నదని, గ్రామపు ప్రాధాన్యత తగ్గిపోయిందని చూపే ఆధారాలు ఎన్ని ఉన్నప్పటికీ, భారత రాజకీయాల లోనూ సమాజంలోనూ భూమి ఉన్నవారి అధికారమే ప్రధానమైన శక్తిగా ఉంది" (హారిస్ 2013), "హోదా అంతరాలపై ఆధారపడిన కులం, తెగ, లింగం, తదితర సామాజిక మినహాయింపు, వివక్షా రూపాలు అంతర్గతంగా లేని 'వ్యవసాయ సమస్య' అనేదేదీ భారతదేశంలో లేదు" అనీ, "...భారత సమాజంలో ఆ సమాజపు వ్యవసాయ సమస్య పరిష్కారం కాకుండా పేదరికం, అణచివేత పరిస్థితుల మౌలిక పరివర్తన సాధ్యం కాదు" (రామచంద్రన్ వి కె 2011) అనీ గ్రామీణ భారతాన్ని నిశితంగా పరిశీలించిన పరిశోధకులు అంటున్నారు.

భూమి వినియోగం వ్యవసాయం నుంచి వ్యవసాయేతర రంగాలకు మారడంతో భూమిలో పెద్దఎత్తున చట్టావ్యాపార మార్కెట్ ప్రవేశించింది. సువిశాల భూక్షేత్రాలను వ్యవసాయేతర వినియోగం కిందికి తేవడానికి సేకరించడంతో రైతాంగపు జీవనోపాధి ప్రయోజనాలు దెబ్బతిన్నాయి (బెనర్జీ 2014). దేశంలోని కొన్ని భాగాలలో దోపిడీకి నిలయమైన కౌలు పద్ధతులు విపరీతంగా పెరిగిపోయాయి. భూసంస్కరణల చట్టాల ఆదర్శాల పట్ల ఎటువంటి పట్టింపు లేకుండా భూ కేంద్రీకరణ ధోరణులు పెరిగిపోయాయి. ఈ అన్ని పరిణామాల వల్ల భారతదేశంలో వ్యవసాయ సమస్య సమసిపోయిందని ప్రతిపాదించడం అసంగతమైన విషయం. భారత వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద దశలో ప్రవేశించినందువల్ల వచ్చిన అర్ధభూస్వామ్య సూచికలు, ఆర్థికేతర నిర్బంధాలతో, మినహాయింపులతో కూడిన కుల అంతరాలు చాల లోతుగా వేళ్లూనుకుని ఉండడం, వాణిజ్య, కార్పొరేట్ పెట్టుబడితో మిలాఖత్తు అయిన ధనిక రైతాంగ స్వప్రయోజనశక్తుల రాజకీయ ప్రాబల్యం, గ్రామీణ రాజకీయ పెత్తందార్ల ముఠాలకు దాసోహం అంటున్న రాజ్యాధికారం, నయా ఉదారవాద మార్కెట్ చొరబాటుకూ, ప్రపంచీకరణకూ తలుపులు తెరవడంతో ప్రాథమిక సంచయం, భూములనుంచి తొలగించడం విచ్చలవిడిగా సాగడం, పేద రైతాంగాన్నీ, శ్రామికులనూ అసంఘటిత, బహుళ జీవనోపాధులలోకి నెట్టడం, ఇవన్నీ కలగలిసిన చారిత్రక, సమకాలీన శక్తుల నేపథ్యంలో భారతీయ లక్షణాలతో పెట్టుబడిదారీ విధానం భారత వ్యవసాయంలో అభివృద్ధి చెందుతున్నది. ఈ పరిణామాలన్నీ కూడ వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి, తమలాంటి స్థితిలోనే ఉన్న వారితో ఐక్యసంఘటనలో పేదరైతాంగపు పోరాటాలు అనే విశాల ప్రక్రియలలో భాగమై, వ్యవసాయ సమస్యలో భాగంగా కొనసాగుతాయి.

(ఆర్ఎస్ రావు స్మారకోపన్యాసం 2016 గా హైదరాబాదులో 2016 జూన్ 17న చేసిన ఉపన్యాస పాఠానికి అనువాదం)

(రచయిత రిటైర్డ్ ప్రొఫెసర్, అర్థశాస్త్ర విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం)

References

Akram-Lodhi, A.H. (2016) "Back to the Future? Marx, Modes of Production and the Agrarian Question" in B.B. Mohanty (ed) op. cit.

Akram-Lodhi, A.H. and Chritobal Kay (2010) "Surveying the Agrarian Question (Part 2): Current Debates and Beyond" *The Journal of Peasant Studies*, Vol. 37, No. 1, 177-202.

Banaji, J. (1972), "For a Theory of Colonial Modes of Production" *Economic and Political Weekly*, Vol. VII, No. 52, 2498-2502.

Banerjee, Arindam (2014) "Peasant Classes, Accumulation and Agrarian Crisis in India: Locating Land Question within the Agrarian Question", paper presented at the Conference, "The Return of the Land Question: Dispossession, Livelihoods, and Contestation in India's Capitalist Transition", coorganised by the Faculty of Arts and the Australia India Institute, University of Melbourne, the Institute of Development Studies, Kolkatta, and the Indian Institute of Management, Kolkatta (IDSK March 4-6, 2014).

Basole, Amit and Deepankar Basu (2011) "Relations of Production and Modes of Surplus Extraction in India: Part-I – Agriculture" *Economic and Political Weekly*, Vol. XLVI, No. 14, 41-58, April.

Bernstein, H. (1996), "Agrarian Question: Then and Now", *The Journal of Peasant Studies*, Vol. 24, No. 2, pp. 22-59.

Bernstein, H. (2001), "The 'Peasantry' in Global Capitalism: Who, Where and Why? In Paxitech, L. and Colin Leys (eds.), *Socialist Register*, K.P. Bagchi, Kolkata.

Bernstein, H. (2006) "Is there an Agrarian Question in the 21st Century?, *Canadian Journal of Development Studies*, Vol. XXVII, No. 4, 449-460.

Bernstein, H. (2015) "Some Reflections on Agrarian Change in China", *Journal of Agrarian Change*, Vol. 15, No. 3, July 2015, pp. 454-477.

Bernstein, H. (2016) "Revisiting Agrarian Transition: Reflections on Long History and Current Realities", in B.B. Mohanty (ed) op. cit.

Bernstein, H. and Tom Brass (1994), "Questioning the Agrarians: The Work of T.J. Byres", in Bernstein and Brass (eds.)

Bernstein, H. and Tom Brass (1994), *Agrarian Question: Essays in Appreciation of T.J. Byres,* Frank Cass, London.

Bhalla G.S. and Gurmail Singh (201[illegible] Econo[illegible] Liberalisation and Indian Agricult[illegible] A Distr[illegible] Level Review, Sage, New Delhi.

Borras, S.M., Je., M. Edelman and C. K[illegible] Ed[illegible] (20[illegible] Transnational Agrarian Movemen[illegible] Con[illegible] Globalization, Wiley-Blackwell, Ox[illegible]o[illegible]d.

Bryceson, D.F. et.al. (eds.) (2000), *Disap[illegible] Peasantries? Rural Labour in Africa, A[illegible] L[illegible] America*, The Intermediate Tech[illegible]ology Gro[illegible] London.

Byres, T.J. (1981), "The New Technology, Class Format[illegible] and Class Action in the Indian Count[illegible]yside" *Jour[illegible] of Peasant Studies*, Vol. 8, NO. 4. July

Byres, T.J. (1991), "The Agrarian Questio[illegible]n and Differ[illegible] Forms of Capitalist Agrarian Transition An Es[illegible] with Reference to Asia", in Brem[illegible]n and Mun[illegible] (eds.) Rural Transformation in Asia, Oxf[illegible] University Press, New Delhi.

Byres, T.J. (1995), "Political Economy, Agrarian Quest[illegible] and Comparative Method", *Econom[illegible]c and Politi[illegible] Weekly*, March 11.

Byres, T.J. (1999), "Rural Labour Relations in Ind[illegible] Persistent Themes, Common Processes a[illegible] Differential Outcomes", *Journal of Peasant Stud[illegible]* Vol. 26, Nos. 2 & 3, January-April.

Byres, T.J. (2016), "Foreword", Critical Perspectives Agrarian Transition: India in the Global Deb[illegible] edited by B.B. Mohanty, Routled[illegible]e South A[illegible] Edition, New Delhi.

Chand, Ramesh and Shinoj Parappurathu (20[illegible] "Temporal and Spatial Variation in Agri[illegible]ultu[illegible] Growth and Its Determinants" *Econom[illegible] Political Weekly,* 30 June, Vol. 47, No 26-[illegible]

Frank, Andre Gunder (1973) "On Feudal Modes Mo[illegible] and Methods of Escaping Reality", *Econom[illegible] Political Weekly,* Vol. VIII, No. 1, 3[illegible]

GoAP (2002) Increasing the Rural Poo[illegible]s Ac[illegible] Rights to Rural Land: Operational Ma[illegible]ual. A P R[illegible] Poverty Reduction Project, Society o[illegible] Elim[illegible]inat[illegible] of Rural Poverty, Department of P R an[illegible] R[illegible] Development, Government of Andhra Pr[illegible]de[illegible] Hyderabad.

Harriss-White, B (2012) "Capitalism and the Comm[illegible] Man" Peasants and Petty Productio[illegible] in Af[illegible]rica [illegible] South Asia", Agrarian South: Journal of Politi[illegible] Economy, Vol. 1, No. 2, 109-160 ...

Harriss-White, B (2013), "Does 'Landlordism Still Matt[illegible] Reflections on Agrarian Change in India", *Jour[illegible] of Agrarian Change*, Vol. 13, No. 3, July, 3[illegible]

Hobsbawm, Eric. J. (1994) The Age of Extremes: The Short Twentieth Century, 1914-1991, Michael Joseph, London.

Lerche, J., (1998), "Politics of the Poor: Agricultural Labour and Political Transformation in Uttar Pradesh, *Journal of Peasant Studies*, Vol. No. 2, pp. 182-242.

Lerche, J., (2010) 'From "Rural Labour" to "Classes to Labour": Class Fragmentation, Caste and Class Struggle at the Bottom of the Indian Labour Hierarchy'. In *The Comparative Political Economy of Development*, eds B. Harriss-White and J. Heyer, London: Routledge.

Lerche, J., (2013) "The Agrarian Question in Neoliberal India: Agrarian Transition Bypassed?" *Journal of Agrarian Change*, Vol. 13, No. 3, July, 382-404.

Lerche, J., (2015) "Regional Patterns of Agrarian Accumulation in India" Barbara Hariss-White and Judith Heyer (eds) Indian Capitalism in Development, Routledge, London.

Lerche, Jens., Alpa Shah and Barbara Harriss-White (2013) "Introduction: Agrarian Questions and Left Politics in India", *Journal of Agrarian Change,* Vol. 13, NO. 3, July, 337-350.

Mc Michael, P (2006) "Reframing Development: Global Peasant Movements and the New Agrarian Question", Canadian Journal of Development Studies, Vol. 27, No. 4, pp. 471-483.

Mohanty, B.B. (2016) "Introduction: Agrarian Transition: From Classical to Current Debates" in B.B. Mohanty (ed) op. cit.

Mohanty, B.B. (2016) Critical Perspectives on Agrarian Transition: India in the Global Debate, Routledge, New Delhi.

Mohanty, B.B. and Paresh K. Lanka (2016) "Neoliberal Reforms, Agrarian Capitalism and Peasantry" in B.B. Mohanty (ed) op. cit.

Moyo, Sam., Praveen Jha and Paris Yeros (2013), "The Classical Agrarian Question: Myth, Reality and Relevance Today" *Agrarian South: Journal of Political Economy*, Vol. 2, No. 1, pp. 93-119.

NSSO (2014) Key Indicators of Land and Livestock Holdings in India, NSSO, 70th R, MoSPI, New Delhi.

NSSO (2015) Household Ownership and Operational Holdings, Report No. 571 (70/18.1/1), NSSO, 70th R, MoSPI, New Delhi.

Patnaik, U. (1990), *Agrarian Relations and Accumulation: The Mode of Production Debate in India*, Oxford University Press, New Delhi.

Rajasekhar, B (2012) "Land Para-Professionals as Last Mile Solutions to Land Issues of the Poor", SERP website accessed on 6-12-2012.

Raju, K., K. Akella and K. Deininger (2006) "New Opportunities for Increasing Access to Land: The Example of Andhra Pradesh", paper presented at MoRD and World Bank Workshop on "Land Policies for Sustainable Growth and Poverty Reduction", January, 2006, New Delhi.

Ramachandran, V.K. (2011) "The State of Agrarian Relations in India Today", *The Marxist*, Vol. XXVII, Nos. 1-2, January-June, 51-89.

Rao, R.S. (1984) "In Search of a Theory of Agrarian Relations" in R.S. Rao (1995) Towards Understanding Semi-Feudal Semi-Colonial Society, Perspectives, Hyderabad.

Rawal, V. (2008) "Ownership Holdings of Land in Rural India: Putting the Record Straight", *Economic and Political Weekly*, Vol. 43, No. 10, 43-48.

Reddy, D. Narasimha (2013) "Rural Poor and Access to Land: Andhra Pradesh Experience of Administrative Initiatives in Augmenting Land Resources of Scheduled Castes", Working Paper 5, S.R. Sankaran Chair, National Institute of Rural Development, Hyderabad.

Reddy, D. Narasimha (2016) "Contours of the Agrarian Question: Towards Political Question of 'The Peasantry' in Contemporary India", in B.B. Mohanty (ed) op. cit.

Shah, Alpa (2013) "The Agrarian Question in a Maoist Gorilla Zone: Land, Labour and Capital in the Forests and Hills of Jharkhand, India", *Journal of Agrarian Change*, Vol. 13, No. 3, July, 424-450.

Shah, Alpa and Barbara Harris-White (2011) "Resurrecting Scholarship on Agrarian Transformations", *Economic and Political Weekly*, Vol. XLVI, No. 39, September 24.

Srivastava, R. (1989), "Interlinked Modes of Exploitation in Indian Agriculture during Transition: A Case Study", *Journal of Peasant Studies*, Vol. 16, No. 3, April, pp. 493-522.

Thorner, Alice (1982) "Semi-Feudalism or Capitalism? Contemporary Debate on Classes and Modes of Production in India" (in three parts) Vol. Nos. , December 4, 11 and 18.

Wilkinson, J. (2009) Globalization of Agribusiness and Developing World Food Systems, http://www.monthlyreview.org/090907wilkinson.php [27-2-2014].

ఆంగ్ల నవలల్లో ఉత్పత్తి సంబంధాల ప్రతిఫలనం

భారతీయ ఆంగ్ల నవలల్లో చిత్రణ పొందిన భారత సమాజ స్థితిని, ప్రత్యేకించి ఉత్పత్తి సంబంధాల చర్చ పూర్వరంగంలో విశ్లేషిస్తున్నారు జి.ఎన్. సాయిబాబా

సాహిత్యానికి ఉండే సామాజిక నేపథ్యం

సాహిత్యం గురించి చర్చించిన వాళ్లు సాహిత్యం గురించే మాట్లాడతారు. లేదా దానిలో ఉన్న శిల్పం గురించి మాట్లాడతారు. వస్తువు గురించి కూడా కొంతవరకు మాట్లాడతారు తప్ప కేవలం ఆ నవలలో, కథలో, కవితలో, సాహిత్య ఖండికలో ఉన్న వస్తువు మాత్రమే కాదు, సామాజిక నేపథ్యం ఒకటి ఉంటుంది. ఆ సామాజిక నేపథ్యం మాత్రమే ఆ సాహిత్యాన్ని, ఆ సాహిత్యంలో భాగంగా ఆ నవలను, ఆ కథను సృష్టిస్తుంది. కనుక సామాజిక నేపథ్యాన్ని ఉత్పత్తి చేసేది ఆ సమాజమే, దాన్ని మళ్లీ వినియోగించుకునేది ఆ సమాజమే. ఒక సాహిత్య రచన ఏదైనా, ఒక నవల, సమాజ ఉత్పత్తిగా వస్తుంది. మళ్లీ ఆ నవల ఆ సమాజానికే చేరుతుంది. కనుక ఉత్పత్తి, వినియోగం రెండింటిలో సాహిత్యానికి సమాజంతో సంబంధం ఉంది. కనుక సమాజంతో, ఆ సామాజిక నేపథ్యంతో అధ్యయనం చేయాలి. సమాజం అన్నప్పుడు కూడా, అంటే సమాజం అంటే ఆ సమాజంలో ఎంత మంది మనుషులు ఉన్నారు, ఏమిటి అనేది మాత్రమే కాకుండా ఏ ఉత్పత్తి విధానాలు ఉన్నాయి? ఏ ఉత్పత్తి సంబంధాలు ఉన్నాయి? వాటి ఆధారంగానే ఆ సమాజాన్ని అంచనా కట్టాలి. ఎందుకంటే, ఆ ఉత్పత్తి విధానాలలో, ఆ ఉత్పత్తి సంబంధాలలో ఉన్న మనుషులు ఎట్లా ప్రవరిస్తున్నారో అనేదే నవలకు వస్తువు. నవలలో పాత్రలు అన్ని కూడా సమాజంలో ఉన్న పాత్రలు. సమాజంలో ఉత్పత్తి సంబంధాలలో ఉన్న భాగంగా అవి ఉంటాయి. నవలలో సమాజంలో ఉన్న సామాజిక సంబంధాలలో భాగంగా అవి ఉంటాయి. వాటివల్ల అవి ప్రవరిస్తుంటాయి. వాటి వల్ల అవి మాట్లాడుతుంటాయి. వాటి వల్ల అవగాహన ఉంటాయి. కనుక ఆ ఉత్పత్తి సంబంధాలను అర్థం చేసుకోకుండా, ఉత్పత్తి విధానాన్ని అర్థం చేసుకోకుండా నవలను అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. భారతదేశంలో ఏ సమయంలో చూసినా అనేక ఉత్పత్తి సంబంధాలు ఉన్నాయి. అనేక ఉత్పత్తి విధానాలు ఉన్నప్పుడు ఏ ఉత్పత్తి విధానాన్ని ఈ సాహిత్య వస్తువు స్వీకరిస్తుంది అనేది ఒక సమస్య అవుతుంది. అప్పుడు ప్రధానమైన ఉత్పత్తి సంబంధం ఏమిటి? అనేక ఉత్పత్తి సంబంధాలు ఉన్నప్పటికీ దీనిలో ఏది ప్రధానమైనది అనేది కీలకం అవుతంది. ఆ సాహిత్యం సమాజాన్ని పూర్తిగా పట్టుకోగల సాహిత్యం అయితే ఆ ప్రధాన ఉత్పత్తి సంబంధాన్ని తీసుకోవాలి. ప్రధాన ఉత్పత్తి విధాన వ్యక్తీకరణే సాహిత్యం. డామినెంట్ మోడ్ ఆఫ్ ప్రొడక్షన్ ఏమిటి? డామినెంట్ రిలేషన్స్ ఆఫ్ ప్రొడక్షన్ మల్టిపుల్ మోడ్స్ ఆఫ్ ప్రొడక్షన్, మల్టిపుల్ రిలేషన్స్ ఆఫ్ ప్రొడక్షన్. ఏ ప్రాంతం గురించి సాహిత్యం చెపుతుందో ఆ ప్రాంతపు డామినెంట్ మోడ్ ఆఫ్ ప్రొడక్షన్ ఏమిటి? డామినెంట్ మోడ్ ఆఫ్ సోషల్ ఆర్గనైజేషన్ ఏమిటి? అని ఆర్టిక్యులేట్ చేసి వ్యక్తీకరించేదే సాహిత్యం అవుతుంది. ఏ ప్రాంత[illegible] చెపుతుందో ఆ ప్రాంతం ఏమిటి అని ఆర్టిక్యులేట్ [illegible] సాహిత్యం అవుతుంది. ఇది మొదటి ప్రాతిపదిక [illegible] ఇంగ్లిష్ నవలల్లో వేర్వేరు మోడ్స్ ఆఫ్ ప్రొడక్షన్, వే[illegible] ప్రొడక్షన్ ఎట్లా వచ్చాయి? అనేది తెలుసుకోవాలి.

ప్రధానంగా భారతీయాంగ్ల నవలల్లో [illegible] బ్రాహ్మణీయ దృక్పథం. చాలా మంది భారతీయా[illegible] తెలిసిన జీవితం బ్రాహ్మణ జీవితం. డామినెంట్ [illegible] డామినెంట్ రిలేషన్స్ ఆఫ్ ప్రొడక్షన్ బ్రాహ్మణీయంతో [illegible] కాబట్టి వాళ్లు ఈ బ్రాహ్మణికల్ అవుట్‌లుక్ [illegible] పాయింట్ అఫ్ వ్యూ నుంచి రాశారు. రాజార[illegible] నవలాకారుడున్నాడు. 1930లో 'కాంతాపురా' [illegible] 1960 'సర్పెంట్ అండ్ రోప్' రాశాడు. చాలా [illegible] నవలలన్నీ కూడా బ్రాహ్మణీయ దృక్పథం నుంచి వ[illegible] ఆ బ్రాహ్మణీయ దృక్పథాన్ని చెప్పారు.

అట్లాగే నవలలు రావడం మాత్రమే కాదు, ఆ[illegible] విమర్శ - ఇండియన్ ఇంగ్లిష్ నావల్ క్రిటిసిజం - [illegible] దృక్పథం నుంచే వచ్చింది. ఉదాహరణకు, ప్రముఖ [illegible] నవలా సాహిత్య విమర్శకులు శ్రీనివాస్ అయ్యంగార్, [illegible] గోకక్, అమూక్, నాయక్ ఇటువంటి వాళ్లందరు కూ[illegible] దృక్పథం నుంచే రాశారు. రాజారావు మాత్రమే కా[illegible] రచయితలని పేరుపొందిన ముల్క్‌రాజ్ ఆనంద్, ఆ[illegible] ఈ ముగ్గురూ కూడా ఇండియన్ ఇంగ్లిష్ నవ[illegible] చెప్పబడ్డ వీరి రచనల్లో కూడా ఎక్కువ భాగం బ్రా[illegible] ఎక్కువ భాగం కొనసాగింది. అటు నవలలోను, [illegible] కూడా బ్రాహ్మణీయ దృక్పథం కొనసాగింది. ఈ [illegible] సాహిత్య విమర్శకులకూ కూడా దేశీయ భాషలంటే [illegible] దేశ భాషలను వాళ్లు పట్టించుకోనే లేదు. వాళ్లు [illegible] ఇండియన్ ఇంగ్లిష్ నావల్ అని పెట్టారు. ఇండియన్ [illegible] భాష ఏదైనా ఉంది అంటే అది సంస్కృతం అనుక[illegible] టెక్స్ట్ నుంచి, సంస్కృత పాత గ్రంథాల నుంచి, [illegible] సమాన సమస్కందులను ఎంచుకున్నారు. వాటి [illegible] ఇండియన్ ఇంగ్లిష్ నావల్‌లో చెప్పారు. ఇది ప్రధా[illegible] దృక్పథం ఉన్నదదానికీ, భారతీయ భాషలపై చిన్న[illegible] ఒక నిదర్శనం.

అట్లాగే దానిలోని రెండో అంశం ఈ భాష [illegible] ఉండడం, పాన్ ఇండియన్, సంస్కృత ఇంగ్లిష్, [illegible]

అనే వాటికి మూలంలో ఉన్నది భారత జాతి అనే భావన. ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలో మొత్తం కూడా ఈ భారత జాతి భావన మీద, జాతీయ సాహిత్య భావన మీద ఆధారపడి ఉన్నది. కాని భారత జాతి అనేది లేదు. అది ఇండియన్ ఇంగ్లిష్ సృష్టించింది. వలసవాదం సృష్టించింది. ఈ దేశంలోని పాలకవర్గాల, ఒక దళారీ భూస్వామ్య వర్గాల ఉత్పత్తిగా ఈ భారత జాతి వచ్చింది.

కనుక ఈ ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలో సంస్కృత సాహిత్యంతో సమానం చేసుకోవడం గాని, దేశ భాషలను చిన్నచూపు చూడడం గాని, లేదా భారత జాతి, జాతీయ సాహిత్య భావనలు గాని అన్ని కూడా బ్రాహ్మణీయ దృక్పథానికి చిహ్నం. అసలు భారతదేశం అనే ఈ నిర్వచనం ఎవరు చేశారు? వీళ్లేమో ఒకవైపు బ్రాహ్మణీయ దృక్పథం, రెండో వైపు భారతదేశాన్ని నిర్వచించింది వలసవాదం. అంతవరకు వేరు వేరు దేశాలుగా, వేరు వేరు పాలకుల పాలనలో, వేరు వేరు అస్తిత్వాలలో, వేరు వేరు ఉత్పత్తి సంబంధాలలో, వేరు వేరు సంస్కృతులలో ఉన్న ఉపఖండం ఇది. ఈ ఉపఖండాన్ని ఒకే దేశంగా, ఒకే మార్కెట్‌గా, ఒకే జాతిగా నిర్వచించింది వలసవాదం. వలసవాద మార్కెట్ అవసరాల కోసం. సంస్కృతం సరిపోయింది కాబట్టి, అంటే రాజకీయ పరిభాషలో ఇతరంగా చెప్పినట్టు భూస్వామ్యం, సామ్రాజ్యవాదం మిలాఖత్ అయ్యాయి ఈ దేశంలో. భారతదేశాన్ని నిర్వచించడం అనేదే వలసవాద దృక్పథం, బ్రాహ్మణీయ దృక్పథం. ఈ రెండూ కలిసి ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలో ఉన్నాయి.

ఇది ఇంకో అడుగు ముందుకు వేస్తే ఇదంతా కూడా వలసవాద రాజకీయ ఆధిపత్యాన్ని అంగీకరించడంలో భాగం. ఇండియా అంటే ఒకటి, ఇండియన్‌నెస్, ఇండియన్ లిటరేచర్, పాన్ ఇండియా అని చెప్పడం కూడా ఈ పాన్ ఇండియన్ రూలింగ్ క్లాసెస్ ఆధిపత్యాన్ని అంగీకరించడం. అది ఇంగ్లిష్ వాళ్లు వాళ్ల విద్యను ప్రవేశపెట్టి వాళ్లు ఒక రూలింగ్ పవర్‌గా ఉన్నప్పుడు ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యకారులంతా కూడా, నవలాకారులంతా కూడా ఆ ఇండియన్‌నెస్ అధికారాన్ని అంగీకరించి, దాంతో పాటే ఆ వలసవాదానికి రాజకీయాధికారమే కాదు, సాంస్కృతిక కార్యక్రమం, సాంస్కృతిక ప్రణాళిక కూడా ఉంది. కనుక ఇండియన్ ఇంగ్లిష్ లిటరేచర్ అనేది ఆ వలసవాస సాంస్కృతిక ప్రణాళికలో భాగం. కెఆర్ శ్రీనివాస్ అయ్యంగార్, సిడి నర్సింహయ్య, ఎన్‌కె నాయక్, వికె గోకక్, జీఎస్ అముఖ్, ఎచ్. చెన్నయ్యగౌడ లాంటి భారతీయాంగ్ల నవలా విమర్శకులు కాని, బ్రూస్ కీ, విలియం షెల్ఫ్ లాంటి బ్రిటిష్ సాహిత్యకారులు వీళ్లంతా ఇండియన్ ఇంగ్లిష్ అనే మాట తరువాత తెచ్చారు కాని, ఇదంతా బ్రిటిష్ లిటరేచర్‌లో భాగం అనుకున్నారు. ఇండియా బ్రిటిష్ ఇండియాలో భాగం కాబట్టి, బ్రిటిష్ క్రౌన్‌లో భాగం కాబట్టి ఇదంతా కూడా బ్రిటిష్ సాహిత్యంలో భాగం అనుకున్నారు. ఇది కేవలం సాహిత్యానికి సంబంధించిన విషయమే, నవలకు సంబంధించిన విషయమే కాదు, చరిత్ర రచన దృక్పథంలో కూడా మార్క్సిస్టులు అనుకున్న ఎంఎన్ రాయ్, రజనీ పామిదత్, ఇర్ఫాన్ హబీబ్ లాంటి వాళ్లు కూడా ఇటువంటి భారత జాతి దృక్పథాన్నే అవలంబించారు. కనుక మొత్తంగానే ఇటు మార్క్సిస్టులు అని చెప్పుకున్న వాళ్లు, అటు కలోనియనిస్టులు, ఓరియంటలిస్టులు, ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్య విమర్శకులు, ఇండియన్ ఇంగ్లిష్ నవలాకారులు అంతా ఒకే ఎలీట్ ఇటువంటి భారత జాతి భావనను, జాతీయతా భావనను, జాతీయవాద సాహిత్యాన్ని సృష్టించారు.

ఉదాహరణకు, కె.ఆర్. శ్రీనివాస్ అయ్యంగార్ మొదటిసారి ఇండియన్ ఇంగ్లిష్ నవల అనే ఒక మాట ఖాయం చేశాడు. దాని చరిత్ర చెప్పాడు. దీంట్లో ఎవరెవరు ఉన్నారు అంటే తోరు దత్, బెరోజియో లాంటి నవలాకారులు. లేదా రాజారావ్, ముల్క్‌రాజ్ ఆనంద్ లాంటి నవలాకారులు ఉన్నారు. అయితే, ఈ జాబితాలో గాంధీ, నెహ్రూ, రాధాకృష్ణ, వివేకానంద లాంటి వాళ్లను కూడా ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలో భాగం చేశారు. ఇండియన్ ఇంగ్లిష్ అనేది ఒక నిర్మాణం. ఈ నిర్మాణం ఎంత దూరం పోయిందంటే గాంధీ రాసిన 'హింద్ స్వరాజ్' కూడా ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలో భాగంగా గుర్తిస్తున్నారు. కాని 'హింద్ స్వరాజ్' ఆయన గుజరాతీలో రాశాడు. ఇంగ్లిష్‌లో రాయలేదు. అది తరువాతి కాలంలో ఇంగ్లిష్‌లోకి అనువాదం అయింది. కాని దాన్ని ఇండియన్ ఇంగ్లిష్ అన్నారు. వీళ్లందరినీ ఇండియన్ ఇంగ్లిష్‌లో పెట్టిన వాళ్లు జీవితమంతా ఇంగ్లిష్‌లోనే రాసిన బి.ఆర్. అంబేద్కర్‌ను మాత్రం ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలో చేర్చలేదు. అంటే ఇండియన్ ఇంగ్లిష్ రైటింగ్ అంటే నవల మాత్రమే కాదు. అసలు ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం అనే ఈ మొత్తం ఈ దేశంలో తయారైన ఒక పెద్ద సాహిత్య కలోనియల్ ప్రణాళికలో భాగంగా తయారైంది కాబట్టి, అట్లాగే బ్రాహ్మణికల్ ప్రణాళికలో భాగంగా తయారైంది కాబట్టి దీంట్లో ఆ వలసవాద భావాలను కొంతవరకు అంగీకరించినా, ఈ బ్రాహ్మణికల్ భావాలను అంగీకరించలేదు కాబట్టి అంబేద్కర్‌ను ఈ ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలోకి తీసుకురాలేదు అని సూత్రీకరించవచ్చు.

దీని నుంచి ఇంకొంత ముందుకు పోయి చూస్తే, అసలు ఈ ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం ఏమిటి అని చూస్తే దీనికి రెండు మూలాలు ఉన్నాయి. ఒకటి - ఆధునికత. రెండు - జాతి భావన. ఈ రెండూ కూడా ఆధునికత అనేది, జాతి భావన అనేది మనకు యూరోపియన్లు ఇచ్చినవి, బ్రిటిషర్లు ఇచ్చినవి తప్ప ఇక్కడ ఈ నేలలో పుట్టినవి కావు. ఆధునికతకు యూరోపియన్లు ఇచ్చిన నిర్వచనం వేరు. యూరప్‌లోని ఆధునికతకు అక్కడి పారిశ్రామిక విప్లవం తరువాత, బూర్జువా విప్లవాల తరువాత వచ్చిన ఆధునీకరణ, ఆ ఆధునీకరణ ఆధునికత ఇక్కడ వచ్చిందా అనే చర్చ ఇప్పటికీ జరుగుతూనే ఉన్నది. అది ఆధునికత అవునా కాదా, దాన్ని ఆధునికత అనవచ్చునా, అసలు ఆధునికత అంటే ఏమిటి? జాతి భావన ఉన్నది. ఈ రెండూ కూడా వలసవాదం ఈ దేశంలో ప్రవేశపెట్టినవి. వలసవాదం సృష్టించినవి. వలసవాదంలో భాగంగానే ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం కూడా ఈ పని చేసింది. వీళ్లందరూ ఒకవైపు బ్రాహ్మణవాదులై, మరోవైపు వలసవాద సూత్రీకరణలో, వలసవాద చట్రాన్ని ఎందుకు అంగీకరించారంటే అప్పటి నుంచీ రాజీ, మిలాఖత్‌తో ఈ రెండూ వర్గాల మధ్య అంటే ఈ దేశంలోని భూస్వామ్యానికి, బ్రాహ్మణవర్గానికి బ్రిటన్ నుంచి వచ్చిన వలసవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి ఒక మిలాఖత్ ప్రారంభమైంది. ఆ మిలాఖత్ ఫలితమే ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం.

ఇది కేవలం ఒక రాజకీయ సూత్రీకరణ మాత్రమే కాదు. యూరప్‌లో ఒక పునరుజ్జీవనం వచ్చింది. దాని వల్ల ఆధునికత వచ్చింది. యూరప్‌లో పునరుజ్జీవనం అంటే పెట్టుబడిదారీ విధానం భూస్వామ్యం మీద పోరాడి పాత విలువలన్నిటినీ ధ్వంసం చేసి, రాచరికాన్ని ధ్వంసం చేసి పునరుజ్జీవనం అయింది. ఒక పునర్నిర్మాణం చేసింది. భారతదేశంలో భూస్వామ్యం మీద దాడి జరిగిందా? బ్రాహ్మణీయమే ఈ పునరుజ్జీవనంలో భాగమైంది. బెంగాల్‌లో రాజారామ్‌మోహన్‌రాయ్ నుంచి మొదలు పెడితే

పునరుజ్జీవనకర్తలందరూ బ్రాహ్మణీయానికి, వలసవాదానికి మిలాఖత్ కుదిర్చినవాళ్లే. కనుక ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలో ప్రారంభం నుంచే ఈ రాజీతత్వం, ఈ మిలాఖత్‌తత్వం రెండు పరస్పర భిన్నమైన చారిత్రక దశల మధ్య సంధి కుదర్చడం. ఆ సంధే ఇవాళ్టికీ కొనసాగుతుందని రాజకీయార్థిక అర్థంలో చెప్పుకుంటున్నాం.

దీన్ని ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం కోణం నుంచి చూద్దాం. ఒక సాంస్కృతిక ఉత్పత్తులు, సాంస్కృతిక రంగంలో వచ్చే వేరు వేరు అంశాలు – కళ, సంగీతం, సాహిత్యం – ఇవన్నీ కూడా సమకాలీన సామాజిక నిర్మితికి, దాని రాజకీయార్థిక విధానానికి, ఉత్పత్తి విధానాలకు వ్యక్తీకరణలుగా ఉంటాయి.

అసలు ఆ సమకాలీన ఉత్పత్తి విధానం ఏమిటి? ఆ సమకాలీన ఉత్పత్తి విధానంలో పాలకవర్గాలు ఏం చేయడానికి ప్రయత్నం చేశాయి? అంటే, ఇంగ్లిష్ వాళ్లు వచ్చినప్పటి నుంచి ఈ దేశంలో విద్యా విధానంలో ఇంగ్లిష్ భాష ప్రాధాన్యత పెరిగింది. ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం అనేది ఇంత ప్రధానమైనది ఎందుకు కావాలి? ఈ దేశంలో అనేక భాషలు ఉన్నాయి. గుర్తింపు పొందిన భాషలే కొన్ని వందలు ఉన్నాయి. ఈ వందల భాషల సాహిత్యాల గురించి లేని చర్చ ఇండియన్ ఇంగ్లిష్, ఇవాళ అయితే ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం అనేది భాషా సాహిత్యాల కన్నా ఎక్కువగా అన్ని విశ్వవిద్యాలయాల్లో అధ్యయనం చేస్తున్నారు. దీనికి మూలం ఏమిటి అంటే ఇంగ్లిష్ పాఠకుల, ఇంగ్లిష్ ప్రచురణకర్తల ప్రాధాన్యత, భారతదేశంలో బ్రిటిష్ వాళ్లు వచ్చినప్పటి నుంచి ఇంగ్లిష్ భాష ప్రాధాన్యత ఇవి రెండూ కూడా పెరిగాయి. అట్లాగే ఫౌండింగ్ ఫాదర్స్ ఆఫ్ మాడర్న్ ఇండియా అని చెప్పబడే, ఆధునిక భారతానికి నిర్మాతలు అని చెప్పబడే గాంధీ, నెహ్రూ, రాధాకృష్ణన్ ఈ ఇంగ్లిష్ ప్రాబల్యాన్ని అంగీకరించినవారు కాబట్టి ఈ ఇంగ్లిష్‌కు ఒక లేని ప్రాధాన్యత వచ్చింది. వచ్చి ఈ ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం అనేది ఒకవైపు వలసవాద వారసత్వంగా కొనసాగుతూ, రెండో వైపు పాశ్చాత్య పాఠకుల కోసమే, పాశ్చాత్య పాఠకుల సెన్సిబిలిటీస్, పాశ్చాత్య పాఠకుల అవసరాలు, పాశ్చాత్య పాఠకుల అవగాహనలు వాటిని బట్టి భారత సమాజాన్ని చిత్రీకరించడం ప్రారంభించింది. పాశ్చాత్య పాఠకులు భారతదేశం గురించి ఏం అనుకుంటారో అది చెప్పడమే కాని భారతదేశంలో నిజంగా ఏముందో కాదు. ఇది చేయడంలో భారతదేశంలో వందలాది, వేలాది లిఖిత సంప్రదాయాలు, మౌఖిక సంప్రదాయాలను తొక్కేసి, ఏకైక లిఖిత సంప్రదాయం, భాషల్లో ఉన్న లిఖిత సంప్రదాయాలను తొక్కేసి ఇండియన్ ఇంగ్లిష్ సంప్రదాయాన్ని పైకి తేవడం అనేది ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం చేసిన పని.

అసలు జ్ఞానం అంటే ఏమిటి? 'జ్ఞానం' అనేదానికి ఓరియంటలిస్టులు ఇచ్చిన నిర్వచనం, బ్రిటిష్ వలసవాదులు ఇచ్చిన నిర్వచనం, బ్రాహ్మణులు ఇచ్చిన నిర్వచనం మాత్రమే ప్రధానం చేయడం అనేది ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలో కొనసాగుతూ వచ్చింది. తద్వారానే జాతీయ సాహిత్యం అని తనకు తాను అది పిలుచుకున్నది. ఏ జాతి సాహిత్యం? అసలు భారత జాతి ఉందా అని? భారత జాతి అనబడేదానిలో, భారతదేశం అనబడేదానిలో పదిహేను ఇరవై జాతులు ఉన్నవి అనుకుంటే ఏ జాతికి సాహిత్యం ఉంది. ఈ జాతుల సాహిత్యాలన్నిటినీ తొక్కేసి జాతీయ సాహిత్యం అంటే ఇంగ్లిష్ సాహిత్యం అనబడేది తేవడం ఈ ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యమంతా కూడా జాతీయోద్యమం అనే మరొక, ఇది జాతీయోద్యమా? వలసవాద వ్యతిరేకోద్యమమా? ప్రజల ఉద్యమమా? ఎలీట్‌ల ఉద్యమమా? శిష్టవర్గాల ఉద్యమమా? ఈ చర్చ పది జాతీయోద్యమం గురించి మాట్లాడడమే ఈ ఇండియన్ ఇం సాహిత్యం, లేదా ఇండియన్ ఇంగ్లిష్ విమర్శకుల పని అయిపోయిం

ఈ జాతీయోద్యమాన్ని కూడా ఎట్లా చిత్రీకరించారు అనే రెండు ఉదాహరణలు చూద్దాం. చాలా తొలి ఇండియన్ ఇంగ్లిష్ నవల ఒకటి 1835లో వచ్చింది. ఒకటి 1845లో వచ్చింది. చాలా ఆశ్చర్య వేస్తుంది ఆ నవలలో ఏమి రాసుందో చదివితే. 1845లో శైలచంద దత్ ఒక నవల రాశారు 1945లో పరిస్థితులు. ఒక ప్రాస్పెక్టివ్ నవ – 'ఏ జర్నల్ ఆఫ్ 48 ఇయర్స్ ఇన్ ది ఇయర్ 1945' – సరిగా వం సంవత్సరాల తరువాత భారతదేశం ఎట్లా ఉండబోతుంది అని ఆయ మాటల్లోనే "ది పీపుల్ ఆఫ్ ఇండియా అండ్ పర్టిక్యులర్లీ దోజ్ ఆ మెట్రోపాలిస్ హాడ్ బీన్ సబ్జెక్ట్ ఫర్ ది లాస్ట్ ఫిఫ్టీ ఇయర్స్ టు ఎ స్పీషీస్ ఆఫ్ సబ్‌ఆల్టర్న్ అప్రెషన్. ద డాగర్ అండ్ బౌల్ ... అవుట్ ....". "సాధారణంగా పిరికివాళ్లుగా చిత్రీకరించబ భారతీయులు బ్రిటిష్ వాళ్ల అత్యాచారాలకు, హింసక, ... అ రకాల అణచివేతలకు వ్యతిరేకంగా తిరగబడ్డారు" అని. అంటే 18. కంటే పన్నెండు సంవత్సరాల ముందు ఈ విధంగా నవలలో రాయ చెప్పాడు.

1835లో శశిచందర్ దత్ 'ది రిపబ్లిక్ ఆఫ్ ఒరిస్సా – ఏ పేజ్ ఫ్ర ది ఆనల్స్ ఆఫ్ ది ట్వంటియత్ సెంచురి'. ఇది కూడా పూర్తి భవి నవల. 20వ శతాబ్ది చరిత్ర కథనాల నుంచి ఒరిస్సా గణతంత్ర దేశం ఏర్పడడం గురించి ఆయన రాశాడు. ఈ నవలలో ప్రధానమైన అంశం ఏమిటంటే, 1916లో స్లేవరీ ఆక్ట్ వచ్చిందని, బేలు బాగ్ ఆ ఒరిస్సాకు చెందిన గిరిజన నాయకుడు తన రాజ్యాన్ని స్థాపించుకున్నాడు బ్రిటిష్ వాళ్ల మీద పోరాటం చేశాడని. కాని ఈ సంప్రదాయం 185 తరువాత కొనసాగలేదు. 1857కు ముందు భారతీయుల తిరుగుబాటు గురించి, వేదన గురించి, భారతీయులు పడుతున్న పీడన గురించి రాసిన ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం, 1857 తరువాత 1930 వరకు కూడా బ్రిటిష్ వాళ్లకు అనుకూలమే. బ్రిటిష్ వాళ్ల మీద పోరాడకూడదు, వాళ్ల దోపిడీ, పీడనల మీద పోరాడకూడదు అని వచ్చింది. తోరు దత్ చాలా ప్రముఖమైన రచయిత్రి. ఆమె 1865లోనో లేదా 1875లో వచ్చి ఒక నవలలో 'ఇంగ్లిష్ రూల్ విత్ ఆల్ ఇట్స్ డ్రాబ్యాక్స్ ఈజ్ స్టిల్ బెట దాన్ వాట్ ది మొహమ్మడన్ రూల్ వాజ్' అని రాశారు. అంటే, రాజ ఈ దేశపు పాలకులు అప్పటికి రెండు మూడు వందల సంవత్సరాల నుంచి పాలించిన, పాలిస్తున్న మహమ్మదీయ పాలక వ్యతిరేకత పాలకుల పట్ల వ్యతిరేకత, పాత ఎట్లాగూ బ్రాహ్మణీయంలో ఉంది కాబట్ట గత వైభవ కీర్తి హిందూ రాజ్యాలలో ఎంత అద్భుతంగా నె గిందో హిందూ రాజ్యాలలో అద్భుతంగా సాగినదాన్ని మహమ్మదీయ పాలకులు ఎట్లా చెడగొట్టారు, మళ్లీ బ్రిటిష్ వాళ్లు వచ్చి ఎట్లా బాగు చేశారు అని ఇది మొత్తం ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం దృక్పథంగా ఉంటూ వచ్చింది

కె.కె. సిన్హా అనే రచయిత 1903లో రాసిన ఒక నవల 'సంయుక్తా ది ప్రిన్సెస్ ఆఫ్ ఆర్యవర్త్'. అది పృథ్వీరాజ్ చౌహాన్‌కు మహమ్మద్ గోరీకి జరిగిన యుద్ధం గురించిన నవల. ఆ నవల ఒక స్వతంత్ర పాలకుడు ఒక విదేశీ పాలకుడి మీద చేసిన పోరాటంగా చిత్రించి ఉండవచ్చు. కాని దాన్ని అట్లా చిత్రించడంగా కాకుండా హిందూ ముస్లిం ఘర్షణగా చిత్రించడం, భారత గత వైభవం గురించి చిత్రించడం అంతమాత్రమే కాకుండా దానితో సంబంధం లేకుండా పృథ్వీరాజ్ చౌహాన్

కాలంలో బ్రిటిష్ వాళ్లు లేరు. కాని ఈ నవలలో కెకె సిన్హా "ఇండియా అపీల్స్ టు హర్ నోబల్ మాస్టర్స్ ఫర్ కైండ్‌నెస్ అండ్ సింపథీ, షీ ఈజ్ ఇంపెడెడ్ ఫర్ హర్ రెస్క్యూ ఇన్ ....".

అంటే ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చిందో ఇది తెలియజేస్తుంది. 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అనేక వర్గాలు కలిసి పోరాడాయి. అనేక వర్గాల ఐక్యసంఘటనతో జరిగిన పోరాటం అది. కాని ప్రథమ భారత స్వాతంత్ర్యం సంగ్రామం విఫలం కావడంతో, అపజయం పొందడంతో దానికి నాయకత్వం వహించిన వర్గాలలోనే కొన్ని ఇక నుంచి బ్రిటిష్ వాళ్లతో పోరాటం వద్దు. రాజీ పడదాం అన్నాయి. వాళ్లకు ప్రతినిధులుగానే ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యకారులు కూడా అది రాస్తూ వచ్చారు. అప్పటి నుంచి ఆ మిలాఖత్ కొనసాగుతున్నది. అందుకనే ఈ నవలల్లో గత హిందూ వైభవం, ముస్లిం పాలనలో పతనం అని రాస్తూండడం వల్లనే సమాజానికీ, నవలకూ దూరం పెరిగిపోతూ వచ్చింది.

దీన్నే యూరప్ నవలలతో, యూరప్ పునరుజ్జీవనంతో చూస్తే ఆ నవలలన్నీ కూడా భూస్వామ్య విలువల మీద, పతనమవుతున్న విలువల మీద పెద్దఎత్తున పోరాటం చేశాయి. ఆ నవలలన్నీ మనం చదివితే 17వ, 18వ శతాబ్దాల ఇంగ్లిష్ నవలలు, ఫ్రెంచ్ నవలలు చదివితే చాలా అద్భుతంగా పెరుగుతున్న పెట్టుబడిదారీ విధానం ఎంత ప్రగతిశీలంగా మాట్లాడుతుందో, భూస్వామ్యం మీద ఎట్లా దాడి చేస్తుందో, మూఢనమ్మకాల మీద ఎట్లా దాడి చేస్తుందో కనబడుతుంది. సరిగ్గా అటువంటి సందర్భంలోనే వచ్చిన ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం మాత్రం ఆ యూరోపియన్ సాహిత్యం కన్న పూర్తిగా భిన్నంగా వలసవాద అనుకూల వైఖరి, బానిసత్వ వైఖరి, మిలాఖత్ వైఖరి, రాజీ వైఖరీ తీసుకున్నాయి. కనుకనే యూరప్ నవలకూ, భారతీయ నవలలకూ ఈ తేడా. దీంట్లో భాగమే ముల్క్‌రాజ్ ఆనంద్, రాజారావ్, ఆర్‌కె నారాయణ్ అనే ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్య మూర్తిత్రయం కూడా భారతీయత గురించి, ఒకే జాతి గురించి, జాతీయోద్యమం గురించి మాట్లాడుతారు. ప్రజలు చేసిన జాతీయోద్యమం కాదు, ప్రజలు చేసిన పోరాటాలు కాదు, వేరు వేరు ప్రాంతాల ఆదివాసులు, జాతులు జరిపిన పోరాటాలు కాదు. గాంధీ నాయకత్వంలో భారతీయ కాంగ్రెస్ జరిపిన పోరాటమే ప్రభావితమైనది, అది మాత్రమే తమ నవలల్లో చెపుతూ వచ్చారు.

ఇది 1947తో అయిపోలేదు. 1947 దాకా సాగిందంటే ఒక అర్థం ఉంది. కాని 1947 తరువాత కూడా ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యంలో ఇదే ధోరణి కొనసాగుతూ వచ్చింది. ఆ బ్రాహ్మణ్య, వలసవాద చట్రం నుంచి ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం 1947 తరువాత కూడా బయటపడలేదు. సల్మాన్ రష్దీ దగ్గర నుంచి, కిరణ్ దేశాయ్ దగ్గర నుంచి, అరుంధతీ రాయ్ దాకా కూడా, అరుంధతీ రాయ్ 'గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్' ఒక రకంగా ఈ చట్రాన్ని బద్దలుకొట్టడానికి ప్రయత్నం చేసింది, ఎంత ప్రయత్నం చేసింది, ఎంత ప్రయత్నం చేయలేదు అనేది కూడా పరిశీలించాలి. అంటే మొత్తంగా ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం 1947 తరువాత కూడా ఇటువంటి పాత వలసవాద, పాత బ్రాహ్మణీయ చట్రాన్ని మార్చుకోలేదు.

అసలు ఇంగ్లిష్ సాహిత్య విమర్శలో, ముఖ్యంగా ఫ్రెడ్రిక్ జేమ్సన్‌కు, ఐజాజ్ అహ్మద్‌కు మధ్య ఉత్పత్తి సంబంధాలకు సంబంధించిన చర్చను పరిశీలిద్దాం. ఈ చర్చ సాయంతో ఉత్పత్తి సంబంధాలను చూద్దాం. ఫ్రెడ్రిక్ జేమ్సన్ మార్క్సిస్ట్ సాహిత్య విమర్శకుడు, పోస్ట్ మాడర్నిస్ట్ సాహిత్య విమర్శకుడు. ఆయన భూస్వామ్య సమాజం నుంచి పెట్టుబడిదారీ సమాజంలోకి ప్రవహించే ఒక కాలంలో, సమాజంలోకి అడుగు వేస్తున్న ఒక కాలంలో వచ్చే సాహిత్యం ఒక సంధి దశ సాహిత్యం. అది ఆ పెట్టుబడిదారీ సంబంధాల అభివృద్ధికి దోహదం చేస్తుంది. పెట్టుబడిదారీ అభివృద్ధి సంబంధాలను కీర్తిస్తుంది అని అన్నాడు. ఐజాజ్ అహ్మద్, కాదు పెట్టుబడిదారీ సంబంధాలు వచ్చేశాయి. ఇది ఇంకొక రకమైన పెట్టుబడిదారీ అభివృద్ధి. ట్రాన్స్ లిటరేచర్ అనడానికి వీల్లేదు అని అన్నాడు. ఈ చర్చ ద్వారా మనం తెలుసుకోవాల్సిందేమంటే, ఈ నవలల ద్వారా, ఈ చర్చ ద్వారా అసలు భారతీయాంగ్ల నవల సామాజిక అభివృద్ధిని, అది పెట్టుబడిదారీ అభివృద్ధా, అది భూస్వామ్యంలో ఉందా, అది అర్ధవలస, అర్ధభూస్వామ్యమా అనేది ఈ చర్చ ఏమైనా చేసిందా? అసలు సమాజాన్ని పట్టించుకుందా? పెట్టుబడిదారీ అభివృద్ధి అనేది ఉందా? అని సమాజానికి ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యానికి అసలు సంబంధమే లేదు. సమాజాన్ని పట్టించుకోనే లేదు. అది జాతి పేరు మీద ఎంతో అణచివేత జరుగుతుంటే ఆ అణచివేతలు వినబడకుండా చేయడానికి పాలకవర్గాలు ప్రయత్నాలు చేస్తుంటే, ఈ నవలల్లో కూడా అది వినబడలేదు. అణగారినవర్గాల సాహిత్యం భాషలోను, అనేక రూపాల్లోను, మౌఖిక రూపంలోను వస్తుంటే వాటిని మార్జినలైజ్ చేసి, వాటిని అంచుల్లోకి నెట్టి ఇదే ప్రధానమైన నవలలుగా వచ్చింది.

ఇట్లా కావడానికి కారణం ఓరియంటలిస్టుల దగ్గర నుంచి, మార్క్స్ దగ్గర నుంచి డిడి కోసంబి దాకా చాల మంది భారతదేశంలో ఈ ట్రాన్సిషన్, భూస్వామ్య సమాజం నుంచి పెట్టుబడిదారీ సమాజంలోకి ట్రాన్సిషన్ జరిగిందా లేదా అనే చర్చ, అసలు భారతీయ సమాజం ఎట్లా మారుతుంది అనే చర్చ నవలా చర్చలో భాగం. ఓరియంటలిస్టులు అందరూ ఏమనుకున్నారంటే యూరపియన్లకు, ఇంగ్లిష్ వాళ్లకు ఒక సివిలైజింగ్ మిషన్ ఉంది. తాము వలస చేసుకున్న దేశాలను, సమాజాలను నాగరికులను చేసే కర్తవ్యం ఉంది. ఆ నాగరికతా కర్తవ్యంలో భాగమే ఇంగ్లిష్‌ను విద్యా బోధనలో పెట్టడం, ఇంగ్లిష్ నేర్పడం, ఆ నాగరికతా కర్తవ్యంలో భాగమే ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం రావడం. ఇది ఒక వాదన. ఈ వాదననే కొనసాగించి, మార్క్స్ కూడా తొలి రోజుల్లో ఏషియన్ మోడ్ ఆఫ్ ప్రొడక్షన్, ఈ సమాజాలు అంతవరకు నిలువ నీరుగా ఉన్న సమాజాలు అంతవరకు చలనం లేకున్న సమాజాలు, కదలిక లేకున్న సమాజాలు, అలా స్తబ్దంగా ఉన్న సమాజాలు, అందువల్ల వలసవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి ఈ సమాజాలలో ఒక విధ్వంసకర పాత్ర ఉన్నది. పాతనంతా విధ్వంసం చేయాలి. పాతనంతా కూలదోయాలి. అటువంటి ప్రగతిశీల పాత్ర ఉంది అని చెప్పేవాళ్లు. లేదా పునర్నిర్మాణ పాత్ర గురించి. కనుక ఇక్కడ పెట్టుబడిదారీని పునర్నిర్మించాలి అని. ఈ మూడు రకాల వాదనలు ఉన్నాయి.

ఈ మూడు రకాల వాదనలలో మధ్యలో ఇటీవలి కాలంలో వచ్చిన మరొక వాదన అటు ధ్వంసం చేస్తుంది కాని పునర్నిర్మాణం చేయదు. ధ్వంసం చేసింది పూర్తిగా ధ్వంసం చేయలేదు. కొన్నిటిని ధ్వంసం చేసింది, కొన్నిటిని ధ్వంసం చేయలేదు. ఈ మొత్తం క్రమంలో పునర్నిర్మాణం జరగకపోవడానికి సాంస్కృతి కారణాలే ప్రధానమని, అవి కూడా సామాజిక, ఆర్థిక కారణాలు కాదు, వ్యక్తులలో ఉండే నమ్మకాలు, మూఢ విశ్వాసాలు. కనుక వ్యక్తులే ప్రధానం అనే ఒక వాదన కూడా వచ్చింది.

ఇండియన్ ఇంగ్లిష్ సాహిత్యం ఇట్లా వ్యక్తుల మీద కేంద్రీకరించి సమాజాన్ని పక్కనపెట్టి, రాజకీయార్థిక వ్యవస్థను పక్కనపెట్టి, పునర్నిర్మాణాన్ని, విధ్వంసాన్ని పక్కనపెట్టి, వ్యక్తులలోని మూఢనమ్మకాలు, వ్యక్తులలోని విశ్వాసాలు మారడం, మారకపోవడం మీద మాత్రమే. అంటే ఒకరకంగా ఓరియంటలిస్టుల పునర్నిర్వచనాన్ని మాత్రమే ఇది గమనంలోకి తీసుకుంది. అందువల్ల ఈ ఇండియన్ ఇంగ్లిష్ నవలలో ఇండియన్ సొసైటీ అనేది చాలా కదలిక లేని, పాసిఫైడ్ సమాజం మాత్రమే ఉంది అని రాసింది.

ఈ క్రమంలోనే పెట్టుబడిదారీ అభివృద్ధికి అసలు అవకాశం ఉందా లేదా? ఉంటుందా లేదా? పెట్టుబడిదారీ విధానం తొలి రోజుల్లో ప్రగతిశీల భూస్వామ్య వ్యతిరేక లక్షణాల్ని మిగుల్చుకున్నదా? మిగుల్చుకోకపోవడం వల్ల భూస్వామ్యంతో అది మిలాఖత్ కావడం వల్ల ఇంత చరిత్ర నేపథ్యం నుంచి చెప్పిన తరువాత ఈ మిలాఖత్ వల్ల అది గుత్త పెట్టుబడిగా, ద్రవ్య పెట్టుబడిగా, సామ్రాజ్యవాదంగా మారిన తరువాత అది భూస్వామ్యంతో పోట్లాడుతుందా? కొట్లాడదు అని అనేక సిద్ధాంతాలు చరిత్రలో ఉన్నాయి.

ఇండియన్ ఇంగ్లిష్ నవలల్లో కూడా అదే కనబడుతుంది. స్థానిక పాలక వర్గాలతో సామ్రాజ్యవాద పాలకులు బేరసారాలు చేసుకుంటారు, రాజీ చేసుకుంటారు, మిలాఖత్ చేసుకుంటారు. అది ఇక్కడ వచ్చింది. అందుకే వాళ్లకు భారత జాతి వాదన కావాలి. కింద నుంచి పోరాటాలు జరుగుతున్నాయి కాబట్టి కింది వేరు వేరు జాతుల్లో, వేరు వేరు భాషల్లో పోరాటాలు జరుగుతున్నాయి కాబట్టి, వ్యక్తీకరణలు వస్తున్నాయి కాబట్టి వాటన్నిటినీ రద్దు చేసి ఒకే జాతి ఉంది. ఒకే మార్కెట్ ఉందని చెప్పాలి. ఈ మిలాఖత్ అయిన రెండు వర్గాలకు, రెండు శక్తులకు ఇది ఉమ్మడి అవసరం. కాని, అసలు జాతి అంటే ఏమిటి? అనే లెనిన్ నిర్వచనం – ఆర్థిక నిర్మితినే ఒక జాతిగా చూడాలి. అట్లాంటి జాతి భారతదేశంలో ఏర్పడిందా? 1928లో కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ అసలు స్వతంత్ర పెట్టుబడిదారీ అభివృద్ధికి ఇప్పుడు అవకాశం ఉందా ఈ సామ్రాజ్యవాద యుగంలో? లేదు అని పాక్షికంగా చెప్పింది. అందువల్ల ఇక్కడేదో పెట్టుబడిదారీ సమాజం ఏర్పడింది, ఆధునికత వచ్చింది, ఆ ఆధునికతనే చిత్రీకరిస్తున్నాం అని చెప్పేది కూడా పూర్తి అబద్ధం, వాస్తవ దూరం.

భూస్వామ్య వ్యతిరేకం కాకుండా సామ్రాజ్యవాద వ్యతిరేకం కాదు. ఎవరైనా ఈ జాతివాదం, జాతీయ వాదం చెప్తున్న వారు జాతీయోద్యమం అన్నారు కదా, ఈ జాతీయోద్యమం అసలు జాతీయోద్యమేనా? ఏదైనా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తున్నంత మాత్రాన, వ్యతిరేకిస్తున్నానని చెప్పుకున్నంత మాత్రాన, వలసవాదాన్ని వ్యతిరేకించినంత మాత్రాన, వ్యతిరేకిస్తున్నానని చెప్పుకున్నంత మాత్రాన భారతదేశం వంటి దేశంలో, భారత సమాజం వంటి సమాజంలో విప్లవకరమైనది అవుతుందా? ప్రగతిశీలమైనది అవుతుందా? ఇక్కడ భూస్వామ్యం ప్రధానమైనది అయినప్పుడు భూస్వామ్య వ్యతిరేకం కాకుండా అది ప్రగతిశీలం కాజాలదు. ఇండియన్ ఇంగ్లిష్ నవల భూస్వామ్యానికి ఎప్పుడూ వ్యతిరేకంగా లేదు. కనుక అది ఎక్కడైనా ఒక చోట పెట్టుబడిదారీ విధానం వచ్చింది అని చెప్పినప్పటికీ భూస్వామ్య వ్యతిరేకమైన పెట్టుబడిదారీ విధానం వచ్చిందని మాట్లాడలేదు. ఇక్కడ లేని పెట్టుబడిదారీ విధానం గురించి, తనకు బ్రిటన్‌లో తెలిసిన పెట్టుబడిదారీ విధానం గురించి అది మాట్లాడింది. ఇక ఈ పెట్టుబడి స్వభావం చెప్పాలంటే జిడి బిర్లా 1938లో గాంధీకి ఒక ఉత్తరం రాశారు. భారత బడా పెట్టుబడి ఎంత పెట్టుబడిదారీ కాదంటే పెట్టుబడిదారీ కూడా వీల్లేదంటే దాని మత స్వభావం చెప్పడానికి అది మొదటి నుంచి కూడా కమ్యూనల్‌గా ఉంది. అది మొదటి నుంచి కూడా మత స్వభావంతో ఉంది. "ఐ వండర్ వై వి షుడ్ నాట్ హావ్ టూ ఫెడరేషన్స్. వన్ ఆఫ్ ముస్లిం అనదర్ ఆఫ్ హిందూస్. ఐ ఫియర్ ఇఫ్ ఎనీథింగ్ ఈజ్ గోయింగ్ టు చెక్ అవర్ ప్రోగ్రెస్ ఇటీజ్ ద హిందూ ముస్లిం క్వశ్చెన్. నాట్ బికాజ్ మాన్ బట్ అవర్ ఓన్ ఇంటర్నల్ క్వారల్". సామ్రాజ్యవాదంతో వ్యతిరేకత లేదు. మన అంటే, ఇక్కడి మత భూస్వామ్య స్వభావానికి అనుగుణమైన ఈ జాతీయవాదం అనేది.

అందువల్లనే 1947 తరువాత భూస్వామ్యానికి ఎటువంటి రాయితీలు ఇచ్చాయి, ఈ పాలకవర్గాలు ఇస్తూ వచ్చాయో మెట్‌కాఫ్ చాలా విపులంగా చెప్పారు. కాని ఒక సెక్షన్ ఆఫ్ మార్క్సిస్టులే ఎంఎన్ రాయ్ 19 (లో "దేర్ ఈజ్ నో ఫ్యూడలిజం ఇన్ ఇండియా. ఫ్యూడలిజం ఇన్ ఇండియా ఈజ్ డిస్ట్రాట్. అర్ రాదర్ షేకన్. నాట్ బై ఏ వాయిలెంట్ రెవల్యూషన్ లైక్ ఇన్ యూరప్, బట్ బై ఏ కంపారిటివ్‌లీ పీస్‌ఫుల్ అండ్ స్లో ప్రాసెస్. ది అన్‌సక్సెస్‌ఫుల్ రెవల్యూషన్ ఆఫ్ 1857 నోన్ యాజ్ ది సిపాయ్ రైజింగ్ డెస్ట్రాయిడ్ ద లాస్ట్ ఫ్యూడల్...." అన్నాడు. కాని అది వాస్తవం కాదు. బ్రిటన్‌లో ఉన్న, యూరప్‌లో ఉన్న పెట్టుబడిదారీ విధానమే ఇండియాలో ఉండాలా? ఇది భిన్నమైన పెట్టుబడిదారీ విధానం అని వాదిస్తున్న వారు ఉన్నారు. భిన్నమైన అని అన్నప్పుడే పెట్టుబడిదారీ విధానం అని ఎందుకు అనాలి? భిన్నమైనది అని అన్నప్పుడు అది భూస్వామ్యంతో మిలాఖత్ అయిందా అని విశ్లేషించుకోవాలి.

అసలు భారత సమాజం గురించి మాట్లాడడం అంటే ఒకటి ఇక్కడి జాతుల గురించి మాట్లాడడం, రెండు, ఇక్కడి కుల అణచివేతల గురించి మాట్లాడడం, మూడు ఈ జాతుల అణచివేతకు, కుల అణచివేతకు భూస్వామ్య అణచివేతకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రజా ఉద్యమాల గురించి మాట్లాడడం. ఈ మూడు లేకుండా ఇండియన్ ఇంగ్లిష్ నవల వచ్చింది. దీంట్లో జాతుల సమస్య లేదు అని కిరణ్ దేశాయ్ అనే ఒక నవల రచయిత్రి ఇటీవల కాలంలో 'లాస్ ఆఫ్ ఇన్నోసెన్స్' అనే నవల రాసింది. ఆ నవలలో ఆమె గోర్ఖాలాండ్ ఉద్యమ ప్రస్తావన ఉంది కాని అది వ్యతిరేకంగా ఉంది. భారతజాతిని చీలగొట్టే, విచ్ఛిన్నం చేసే ఒక ఉద్యమంగా దాన్ని చిత్రించారు. ఇది జాతులను అణచిపెట్టి, కుల వివక్షను కొనసాగిస్తూ, ప్రజా ఉద్యమాలు ఎక్కడైనా ప్రజలు తమ అస్తిత్వం కోసం, దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా పోరాడుతూ ఉంటే వాళ్ల గురించి పట్టించుకోకపోవడం ఇండియన్ ఇంగ్లిష్ నవల చేసింది. కనుక ఈ ప్రస్తావన లేనప్పుడు ఆర్‌ఎస్‌రావు అన్నట్లు "కాంక్రీట్ నుంచి, పోరాటాల నుంచి, జాతుల అణచివేతల నుంచి, కుల అణచివేతల నుంచి ప్రారంభించి, ఆ సమాజాన్ని అర్థం చేసుకొని అక్కడి నుంచి అబ్‌స్ట్రాక్షన్స్ చేయవచ్చు. థియరిటికల్ విషయాలు మాట్లాడవచ్చు. మళ్లీ ఆ పోరాటాలను ముందుకు తీసుకుపోవాలో ఎట్లా ఉపయోగపడుతుంది అనే పనిచేయాలి." ఆ పాత్రను ఇండియన్ ఇంగ్లిష్ నవల ఏంత మాత్రం పట్టించుకోలేదు.

(2017 ఆర్‌ఎస్‌రావు స్మారక సదస్సుకు సమర్పించిన పత్రానికి సంక్షిప్త అనువాదం)

(రచయిత ఇంగ్లిష్ అధ్యాపకులు)

తెలుగు ప్రజలకు 1 సంవత్సరాలుగా రాజకీయ, ఆర్థిక, సామాజిక విషయాలపై శాస్త్రీయ విశ్లేషణలను, సమాచారాన్ని అందిస్తున్న ‘వీక్షణం’ మాసపత్రిక, దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ -

అనురాగం వృద్ధాశ్రమం నుండి

భూపతిరాజు సీతమ్మ, చేకూరి నరసమ్మ, చేకూరి సత్యనారాయణ రాజు

తెలంగాణలో మారుతున్న భూ సంబంధాలు

ప్రజా ఉద్యమాల ద్వారా సాధించుకున్న భూములను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో బడా పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తుంటే వాటిని కాపాడుకోవడానికి ప్రజలు మళ్లీ ఉద్యమించాల్సిన పరిస్థితి నెలకొందని అంటున్నారు నలమాస కృష్ణ

'ప్రకృతికి, మానవుడికి మధ్య జరిగే సంఘర్షణ ఫలితంగానే ఉత్పాదకశక్తి, ఉత్పత్తిశక్తులు అభివృద్ధి చెందుతాయి. ప్రకృతిని స్వాధీనంలోకి తీసుకోవడం, అది విధించే పరిమితులలోనే స్వాధీనం చేసుకోవడం అంటే సంపదని, ఆస్తిని పెంపొందించుకోవడమే. శ్రమ విభజన ఈ క్రమానికి కారణమూ, ఫలితమూ కూడా. ఈ అభివృద్ధివల్లే ఆస్తి సంబంధాలలోనూ, ఆస్తి రూపాలలోనూ కూడా మార్పులు వస్తాయి. ఇక్కడ కూడా మార్పులు సంఘర్షణ ఫలితంగానే వస్తాయి. పాత సంబంధాలకి కొత్త సంబంధాలకి మధ్య సంఘర్షణ ఫలితంగా సామాజిక మార్పు సాధ్యమవుతుంది. మన 'అభివృద్ధి' ఈ చారిత్రక క్రమంలో భాగమని మనం గుర్తిస్తే మనదేశంలో సామాజిక సంబంధాలలో వచ్చిన, వస్తున్న మార్పుల నేపథ్యంలో మాత్రమే మనం మన అభివృద్ధి క్రమాన్ని దాని స్వరూప స్వభావాల్ని, అది సృష్టించే వెలుగు నీడలని అర్థం చేసుకోగలం' (పేజీ 79, కొత్తచూపు, ఆర్ఎస్ రావు).

మన దేశంలో భూస్వామ్యానికీ అశేష ప్రజానీకానికీ మధ్య ప్రధాన వైరుధ్యం ఉన్నది. ప్రధాన వైరుధ్యం పరిష్కారం మీదనే ఇతర వైరుధ్యాల పరిష్కారం ఆధారపడి ఉంటుంది. భూమి ప్రైవేటు ఆస్తిగా ఉండరాదని, దాని వల్ల సామాజిక అసమానతలు ఏమాత్రం తగ్గకపోగా మరింతగా పెరుగుతాయని, కనుకనే భూమిని జాతీయం చేయాలని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ స్టేట్ సోషలిజంలో పేర్కొన్నారు. 'రాజ్యాంగ యంత్రం మీద భూస్వామ్య అధికారం ఉండడం వల్ల సామాజిక అవసరాల్ని తీర్చే వ్యవస్థలు, అవి ఎంతగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ఫలితాలయినప్పటికీ, భూస్వామిక వ్యవస్థలుగా మారిపోతాయి' అని ప్రొ. ఆర్ఎస్ రావు అన్నారు. కొందరి అధీనంలోనే భూమి, ఉత్పత్తి సాధనాలు ఉంటూ ఆశేషజనం ఏమీలేని నిరుపేదలుగా ఉండడం ప్రధాన వర్గవైరుధ్యం.

మానవ శ్రమ లేకుండా సహజ సిద్ధమైన ప్రకృతి వనరుగా లభించిన భూమి అసహజంగా ప్రజలది కాకుండా అయింది. అలా ఎందుకు అయినదో ప్రజలకు తెలియదు. ముఖ్యంగా భూమిపై ఏ హక్కు లేకుండా భూమిని నమ్ముకుని బతికేవారికి కూడా తెలియదు. తెలిసినచోట, తెలియజెప్పినచోట తలకిందులుగా ఉన్న భూసంబంధాలను రైతాంగం పోరాటాలతో సరిచేసినారు.

మానవాభివృద్ధికి, మనుగడకు అత్యంత కీలకమైన ప్రధాన ఉత్పత్తి సాధనం భూమి. ఇది సామాజిక పరిణామ క్రమంలో వేర్వేరు వ్యవస్థలలో, వేర్వేరు రూపాలలో తన ప్రాముఖ్యతను వ్యక్తం చేసింది. (కల్పితమైన హిందూ పురాణాలలో మత గ్రంథాలలో కూడా భూమి పాత్రను అనేక సందర్భాలలో చూడవచ్చు) ఇంతటి విశిష్టత గల భూమి గురించి ఎంత తవ్వినా ఇంకా మానవ మేధస్సుకు అందని జ్ఞానం అనంతంగా [illegible] ఉంటుంది. మనం మనుషులుగా భూమిపైన నిలబడి [illegible] భూ ఈ ప్రపంచాన్ని శాసిస్తుంది. భూమి అంటే పంటపొలాలు, రాళ్లు [illegible] అడవులు, భూమిపై ఉండే సమస్త ఖనిజ, జల, ప్రకృతి సంపద [illegible] అర్థం. శ్రమ సాధనాల సహాయంతో శ్రామికులు తమ శ్రమశక్తి [illegible] లక్ష్యాలపైన ప్రయోగిస్తారు. ఫలితంగా శ్రమ లక్ష్యాలు [illegible] వస్తువులుగా మారుతాయి. భూమి అంటే ఉత్పత్తిపై అధికారం [illegible] రాజకీయ అధికారానికి దారితీస్తుందని అర్థం. ఈ నేపథ్యంలో

భూమి సమస్య అధ్యయన ప్రాముఖ్యత

సమస్యను లోతుగా పరిశీలించకుండా దానిని పరిష్కరించడం సాధ్యం కాదు. భూమి కావాలనుకునేవారూ, భూమి సమస్య [illegible] ముడిపడి ఉన్న సమస్యలను పరిష్కరించాలనుకునేవారు [illegible] భూమిపై జీవిస్తున్నామో దాని గురించి తప్పక తెలుసుకో[illegible] భూమి గురించి ఇప్పుడు అధ్యయనం చేయవ[illegible] అవసరమేముందనేది మౌలిక ప్రశ్న. నిజమే. 1940 నుండి 90[illegible] సాగిన రీతిలో భూపోరాటాలు లేవు కదా? మరెందుకు? అనే [illegible] వస్తాయి. వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు కదా [illegible] అభిప్రాయాలు అనేకం చూస్తూనే ఉన్నాం.

కానీ అదే సమయంలో 'నాకు 80 గజాల ఇంటి స్థలం [illegible] కోరుకోవడం ఒక సామాన్య మనిషికి భూమి అవసరాన్ని [illegible] జేస్తుంది.' మా ప్రాణాలు పోయినా మా భూములివ్వమని [illegible] మల్లన్నసాగర్ ప్రాజెక్టు ముంపు రైతాంగ నినాదం, ఎర్రగుం[illegible] ఓపెన్‌కాస్టు పీడితుల నినాదం ఇలా ఎన్నో సందర్భాలు [illegible] బిడ్డలకు ఉన్న విడదీయరాని బంధాన్ని తెలుపుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని కోసం భూముల సేకరణ [illegible] తెలంగాణలో ప్రాజెక్టుల పేరుతో మరే ఇతర పేర్ల మీద [illegible] భూములు కావచ్చు, నినాదం మాత్రం ఆకాంక్షల సారం [illegible] 'మా భూములు మాకే కావాలి'.

'భూ సంస్కరణలను కేవలం పరిమితిని మించి ఉన్న భూమి [illegible] స్వాధీనం చేసుకోవడం - దానిని పేదలకు పంచడం-అనే [illegible] నుంచే చూడకూడదు. భూమినేకాక అధికారాన్ని బదలా[illegible] చూడాలి. భూ సంస్కరణలు అధికారాన్నీ, ఆస్తినీ, సాం[illegible] కూడా ఇస్తాయి. ఒక వర్గం నుంచి చెప్పుకోదగిన చిన్న[illegible] లభించినా పేదవారిలో ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాస[illegible]

తక్కువకామనే భావన కలుగుతాయి.' (పేజీ 12 ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణల కథ, ఎస్ఆర్ శంకరన్)

40 ఏండ్లుగా సాగుచేసుకుంటున్న పోడుభూములను ఆక్రమించాలని చూస్తున్న తెలంగాణ ప్రభుత్వ కుట్రను ఆదివాసీ పోడు రైతాంగం ఎలా ప్రతిఘటిస్తున్నారో చూస్తున్నాం. వెనుకబడిన దేశాలలో, వ్యవసాయం ప్రధాన జీవనాధారంగా అత్యధిక ప్రజలు జీవిస్తున్న భారతదేశం లాంటి మూడవ ప్రపంచ దేశాలలో భూమి సమస్య రగులుతూనే ఉంటుంది. అందుకే తెలంగాణలోనే గాక దేశంలోని వివిధ ప్రాంతాలలో భూమి కోసం, భూమి రక్షణ కోసం పోరాటాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో భూమి చుట్టూ తిరుగుతున్న విషయాలలోని వివిధ సమస్యలు అనేకం ఉన్నాయి. వాటిని స్థూలంగా పరిశీలిస్తే, ఒకటి ఇంటి స్థలం, వ్యవసాయ భూమి, కౌలు అనే డిమాండ్స్ మొదలైన వాటికోసం భూ సాధన పోరాటం కాగా, రెండవది భూముల రక్షణ కోసం పోరాటం పోడు భూములు రక్షణ. ఉదాహరణకు, మల్లన్నసాగర్, ఓపెన్‌కాస్టు బాధితులు, కవ్వాల్, అమ్రాబాద్ టైగర్‌జోన్, మొదలగు విధ్వంసకర ప్రాజెక్టుల కింద భూమిని కోల్పోయేవారు.

తెలంగాణలో భూ పోరాటాలు ఈ రెండు అంశాల చుట్టూ కేంద్రీకృతమై ఉన్నాయి. మొదటి దానికన్నా రెండవ అంశమే ప్రస్తుతం ఎక్కువ మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. భూమి సాధన కోసం పోరాడే వారికి రాజకీయ స్పృహగల సరైన నాయకత్వం అవసరముంటుంది. దీని లోటు వలన ఈ పోరాటాలు అంత ప్రభావవంతంగా ఫలితసాధన దిశలో ముందుకు రాలేకపోతున్నాయి. భూమి సమస్యకున్న స్థానం వల్ల దళితులకు, పేద రైతాంగానికి 3 ఎకరాల భూమి ఇస్తానని టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చేర్చింది. కాని ఈ రెండున్నరేళ్ల కాలంలో పంచినది 9000 ఎకరాలకు మించలేదు. మరోవైపు ఇప్పటికీ గుంజుకున్నది, గుంజుకోవడానికి సిద్ధం చేసిన ప్రణాళిక అంచనా పది లక్షల ఎకరాలు. ఈ క్రమంలో వాగ్దానాన్ని అమలు చేయాలనే పోరాటాలు పెద్ద ఎత్తున ముందుకు రావలసిన సందర్భంలో, ఉన్న భూముల రక్షణ కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితులలోకి రైతాంగం నెట్టబడింది. ఒక్క ప్రయోజనాన్ని ఆశచూపి విశాల అవకాశాలను దెబ్బతీయడమనేది సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనా లక్షణం.

భూ సంబంధాలను గురించి తెలుసుకోవడమంటే భూమికి మనుషులకు మధ్య ఉన్న సంబంధాలను తెలుసుకోవడమే. సంబంధాల మార్పులను, మార్పుల ఫలితాలను తెలుసుకోవడమే.

ఈ పత్రంలో చర్చించబోయే విషయాలు 20వ శతాబ్దంలో తెలంగాణలోని భూ సంబంధాల పరిణామ క్రమాన్ని స్థూలంగా తెలియజేస్తాయి.

ఉచ్ఛస్థాయికి చేరుకున్న భూస్వామ్య దోపిడీ, ఆంధ్రమహాసభ భావవ్యాప్తి, తెలంగాణ సాయుధ పోరాటం, హైదరాబాద్ రాజ్యంపై ఇండియన్ యూనియన్ భూస్వామ్యానికి ఉత్తేజాన్ని ఇచ్చిన దురాక్రమణ, భూమి కేంద్రంగా సాగిన నక్సలైట్ ఉద్యమం, ఇతర రైతాంగ పోరాటాల నేపథ్యంలో భూ సంబంధాలలో వచ్చిన మార్పులు.

1990ల తర్వాత వ్యవసాయం దండుగ, దాని మీద ఆధారపడి జీవించేవారు భూమి కావాలని కోరడం అనవసరమనే సైద్ధాంతిక చర్చకు పాలకవర్గాలు పునాదివేశాయి. రాజ్యానికి ప్రజలవద్ద నుండి నిర్దాక్షిణ్యంగా నైనా సరే భూమిని ఆక్రమించుకునే హక్కు ఉందనే నిరంకుశ రాజ్యాధికార విధానాలను పాలకవర్గాలు ప్రారంభించాయి. ఈ చర్చలు, వాదనల నేపథ్యంలో భూమి పంపిణీ నినాదానికి ప్రాసంగికత, ప్రాముఖ్యత ఎంత ఉన్నదనే విషయాన్ని మనం పరిశీలించాలి.

భూమినివ్వని – భూ సంస్కరణ చట్టాల క్రమం, భూ సంబంధాలు స్వల్పమార్పు – సామాజిక ప్రతిఫలనం, సామ్రాజ్యవాద కుట్రవల్ల ఏర్పడ్డ వ్యవసాయ సంక్షోభం, ఆదివాసులు – భూ పరాయీకరణ, తెలంగాణలో భూమి పంపకానికి ఉన్న అవకాశాలు, భూ నిర్వాసితం – రాజ్య విధానం, సామ్రాజ్యవాద భూస్వామ్యకాంక్షను వ్యతిరేకిస్తూ భూమి ఉన్నంతవరకు భూమిపై హక్కుకోసం పోరాటం ఉంటుందనే విషయాన్ని చెపుతూ భూసమస్య పరిష్కారానికి పోరాటమే మార్గమని చెపుతుంది.

20వ శతాబ్దం ప్రారంభంలో భూ కేంద్రీకరణ

తెలంగాణ ప్రాంతంలోని సుదీర్ఘ సామాజిక అభివృద్ధి క్రమం భారతదేశానికి విడివడిలేదు. 1700 సంవత్సరాల నుండి (అసఫ్ జాహీల పాలన) నిజాం రాచరిక వ్యవస్థ అంతమయ్యేదాక తెలంగాణ అభివృద్ధి క్రమం భిన్నమైనదిగా ఉంది. ఈ క్రమంలో బ్రిటిష్ ఇండియాలో రైత్వారీ విధానం అమలైంది. హైదరాబాద్ రాజ్యంలో కరుడుగట్టిన భూస్వామ్యం బలబడుతూ దాని వికృత దోపిడీ, పీడన రూపాలను ప్రదర్శించుకుంటూ వచ్చింది. హైదరాబాదేతర ప్రాంతాలో బ్రిటిష్ రాకపూర్వం ఏ స్థితి ఉన్నదో అదే స్థితి 1950 నాటికి కూడా తెలంగాణలో కొనసాగింది. దాదాపు 27 రకాల పన్నులు ఏయే రూపాలలో వసూలు చేయబడ్డాయో జగిత్యాల రైతాంగ పోరాట నివేదికలో చాలా స్పష్టంగా వివరించబడింది. 1975 నాటికి కూడా ఇంత క్రూర దోపిడీ అమలు జరిగిందంటే 1920-30 నాటి పరిస్థితి ఇంకా దుర్భరంగా ఉందన్న మాట. '82 రకాల అక్రమ నిర్బంధ వసూళ్లు ఉండేవని నిజాం ఫర్మానాను బట్టి తెలుస్తుంది' (పేజీనెం 9, ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, డా. శ్రీనివాసులు. తెలుగు అకాడమీ, 2012).

డి.డి. కోశాంబి భారతదేశ చరిత్ర అధ్యయనానికి ఒక పరిచయంలో పేర్కొనట్టుగా – 'భూస్వామ్య విధానపు లక్ష్యం ఆర్థిక దోపిడీ, దానికి సాధనం బలప్రయోగం. ఈ క్రమంలో భూస్వామ్య ప్రభువు, భూస్వామి, భూమిలేని పేదరైతు అనే వర్గాలుగా సమాజం విభజించబడుతుంది.' భూస్వామి రకరకాల పేర్లతో పిలువబడుతూ రైతుల వద్దనుండి బలవంతంగా పన్నులు వసూలు చేస్తూ వారి అవసరాలను బట్టి భూములు పోగుచేసుకుంటుంటారు. వీటి రూపాలు జాగీర్లు, సంస్థానాలు ఇనాములు, సర్ఫేఖాస్, దివానీ/ఖాలాసా/మొదలైనవి 1920 నాటికి భూమి 5 ప్రధాన రూపాలలో ఉంది.

జాగీర్లు: నిజాం నవాబు తనకు సేవచేసిన వారికి, తన కింది అనుచరులకు దోపిడీ చేసుకోవడానికి ఇచ్చే లైసన్సును 'జాగీరు' అనేవారు. వీరిలో కొందరు పన్ను కట్టవలసి వచ్చేది. మరికొందరు కట్టనవసరం లేకుండేది. 6535 గ్రామ జాగీర్ల విస్తీర్ణం 40 వేల చదరపు మైళ్లు. 1922లో 1167 జాగీర్లు ఉండగా, 1949 నాటికి ఆ సంఖ్య 1500 పెరిగింది. జాగీర్దార్లు, వతన్‌దార్లు, దేశ్‌ముఖ్‌లు ఇలా అనేక పేర్లతో

పిలువబడే భూస్వాములు ప్రజలపై చేయని అరాచకంలేదు. ఆనాటి నికృష్ట దోపిడీకి అద్దంపట్టే కథలు, చరిత్ర అమానవీయమైన అర్ధభానిస వ్యవస్థకు అద్దంపడతాయి.

సంస్థానాలు: తెలంగాణలో 14 సంస్థానాలుండేవి. ఒక్కో సంస్థానం కింద వందలాది గ్రామాలుండేవి. 497 గ్రామాలు 5030 చదరపు మైళ్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నవి. వీరు నిజాంకు కప్పం (పన్నులు) కట్టి ఉపరాజ్యాలు ఏలుకునేవారు. వీరికి స్వతంత్ర సైన్యం కూడా పరిమిత స్థాయిలో ఉండేది.

సర్ఫేఖాస్: రాజు స్వంత ఖర్చుల కోసం నిర్దేశించిన భూమి. ప్రభుత్వ భూమిగా గుర్తించబడేది. 568 చదరపు మైళ్ల విస్తీర్ణంలో 1374 గ్రామాలలో ఉండేది.

ఇనాం భూములు: గ్రామాలలో వృత్తులు నిర్వహించినందుకు దళిత, శూద్రకులాల వారికి ఇచ్చిన ఇనాం భూములు. ఇవి 8 లక్షల ఎకరాల వరకు ఉంటాయి.

ఖల్సా/రైత్వారీ/దీవానీ: ఈ పద్ధతి కింద 60 శాతం భూభాగంలో వర్తమానంలో వైన్‌షాపులకు, రోడ్డు కాంట్రాక్టు పనులకు టెండర్లు వేసినట్లుగా భూమి శిస్తు వసూలు చేసుకునే అధికారం కోసం వేలం పాట వేసేవారు. అలా వేలంలో పొందిన అధికారంతో 1875 తర్వాత ఈ దళారీవర్గం పెద్దమొత్తంలో భూములను చేజిక్కించుకుంది.

కరువు కాటకాలలో పన్నులభారం మోయలేక రైతాంగం నడ్డివిరిగింది. తెలంగాణ ప్రాంతంలోని నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్లు జిల్లాలలో 500 ఎకరాలకు పైగా భూమి గల పట్టాదారుల సంఖ్య (భూస్వాములు) 550, వీరి యాజమాన్యంలో మొత్తం సాగుబడిలో ఉన్న భూమిలో 60 నుంచి 70 వరకు ఉండేదని 1950-51లోని పరిపాలనా నివేదిక ద్వారా తెలుస్తున్నది. భూస్వాముల దోపిడీ ఏ స్థాయికి చేరిందంటే హైదరాబాద్ సంస్థానం రెవెన్యూ ఆదాయం సంవత్సరానికి 8 కోట్లు కాగా, 110 మంది భూస్వాముల ఆదాయం 10 కోట్ల రూపాయలు. '1901 నుండి 1921 వరకు కౌలుదారుల సంఖ్య 40 వేల నుండి 7. 62 లక్షల వరకు పెరిగింది' (పేజీ నెం11, ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, డా. శ్రీనివాసులు. తెలుగు అకాడమీ, 2012) భూస్వాములు మరింత పెద్ద భూస్వాములుగా ఎదిగే క్రమంలో భూములు కోల్పోయిన రైతులు పెద్ద మొత్తంలో కౌలు రైతులుగానూ, కూలీలుగానూ, దొర గడీలలో పని మనుషులుగానూ మారిపోయారు. 1930 నాటికి తెలంగాణ ప్రాంతంలో వర్గవైరుధ్యాలు పదునెక్కాయి.

ప్రజాపోరాటాలు - విప్లవ భూ సంస్కరణలు క్రమం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో కేవలం 14 నెలల లోనే ఓవైపు భీకరంగా నిజాం సైన్యాలతో, మరోవైపు ఇండియన్ యూనియన్ సైన్యాలతో తలపడుతునే 10 లక్షల ఎకరాలు భూమిని రైతాంగం పంపిణీ చేసుకున్నారు. బీజరూపంలో ప్రజా రాజ్యాధికారాన్ని కూడా స్థాపించి భారతదేశానికి ఒక ప్రత్యామ్నాయ మార్గం చూపించారు. వాస్తవంగా తెలంగాణ చరిత్రే కాదు భారతదేశ చరిత్రలో కూడా అతి పెద్ద భూసంస్కరణ అంటే తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటం ద్వారా జరిగినదే. దానిని రాజకీయ సామాజిక సాంస్కృతిక విషయాలలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అయినప్పటికీ ఇక్కడ భ[illegible] మాట్లాడుకోవాలంటే పద్నాలుగు నెలలలో 10 లక్షల [illegible] జరిగి పేదలకు హక్కు దక్కడం కేవలం పోరాటం ద్వారా [illegible] సాధ్యం కాలగలిగేదని 70 ఏండ్ల పార్లమెంటరీ వ్యవ[illegible] భూ సంస్కరణల అమలు తీరు తెలుపుతుంది.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, దా[illegible] శ్రీకాకుళ గిరిజన రైతాంగ తిరుగుబాటు, కరీంనగర్- ఆ[illegible] పోరాటాలు, గోదావరిలోయ రైతాంగ పోరాటం [illegible] భూసాధన పోరాటాలు ఇచ్చిన ఫలితం ద్వారా సాధించ[illegible] ఇవి పాలకవర్గాలను ధిక్కరించి సాగించిన విప్లవ [illegible] పోరాట విరామం, మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీల నాయ[illegible] కరీంనగర్, ఆదిలాబాద్‌లతో పాటు తెలంగాణలో సాగిన భ[illegible] గోదావరిలోయ ఏజెన్సీలో పోడు భూముల సాధ[illegible] పోరాటాలు. (అడపా దడపా పార్లమెంటరీ కమ్యూని[illegible] ఆక్రమణలు చేసినా వాటి రాజకీయ వైఖరి పరిమితుల [illegible] ఫలితాలులేవు. ఇంకా చెప్పాలంటే ప్రజా పోరాట[illegible] ప్రయత్నంలో భాగంగానే వారి నినాదాలు విధానాలు [illegible] రూపొందబడ్డాయని అర్థమైతుంది).

ఉత్తర తెలంగాణ ఏజెన్సీలో సుమారు 5 నుండి [illegible] భూమిని ఆదివాసీ, ఆదివాసేతర పేద రైతాంగం సాగులో [illegible] 1970ల తర్వాత ఏజెన్సీలోని ప్రవేశించిన విప్లవోద్య[illegible] పెద్ద మార్పులలో ఇది ఒకటి. మైదానంలో ఎమర్జెన్సీ త[illegible] పోరాటాల స్ఫూర్తితోని కరీంనగర్, ఆదిలాబాద్, వ[illegible] మెదక్, నిజామాబాద్ మొత్తం తెలంగాణ జిల్లాలలో [illegible] లక్షల ఎకరాలకు పైగా భూస్వాముల భూములను [illegible] చేసుకున్నారు. వీటిలో మెజారిటీ భూములు [illegible] అనుభవిస్తున్నారు. కొన్ని చోట్ల ప్రజలు ఆక్రమించి[illegible] భూస్వాములు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం పొం[illegible] చోట్ల లొంగిపోయిన భూస్వాములే పట్టాలు చేశార[illegible] తీసుకొని రాసిచ్చిన దాఖలాలు కూడా ఉన్నాయి [illegible] విప్లవోద్యమం బలహీనపడగానే గ్రామ పెత్తందార[illegible] సహాయంతో భూములు అమ్ముకున్న ఉదాహరణలు కు[illegible] దున్నేవారికే భూమి అనే ప్రాతిపదికమీద మొదలయిన [illegible] (భూమి అంటే అధికారం) ఒక రకమైన భూస్వా[illegible] సమాజాన్ని పునర్ నిర్మాణం చేసే రాజకీయ చర్య.

'1947-50ల మధ్య కాలంలో అన్ని రాజకీయ పార్టీ[illegible] రాజకీయంగా వాటిని వాడుకున్నవే. ఎప్పుడు ఒక [illegible] సంక్షోభం వచ్చినా, మళ్లీ భూసంస్కరణల మీద చర్చ జర[illegible] అది ఇందిరాగాంధీ చేసింది. కాని దున్నేవాడికి భూమి [illegible] ఎక్కడ ఉంది, అంతభూమి పంచితే తలసరి వచ్చే భూమి [illegible] కదా అని సందేహం. '50లలోనూ ఆ సందేహమే. [illegible] సందేహమే. అదే చర్చ. '90లలో జనాభా పెరుగుదల [illegible] ఇంకొక అంశాన్ని కలిపింది. (పేజీ నెం92 కొత్తచూపు [illegible]

'ఎక్కడ ఉన్నాయి' భూములు పంచడానికి?' అని [illegible]

'చూడండి, భూములు ఉండనే ఉంటాయి' అంటారు. 'ఎక్కడ ఉన్నాయి సీలింగు భూములు?' అన్నవాళ్లు కూడా ఆ సీలింగ్ చట్టాలని విధించడానికి (అమలు చేయడానికి) ఉపక్రమిస్తారు. ఒకవేళ ప్రజాకోర్టుల ద్వారా ఆ భూములు పంచితే దాన్ని చెన్నారెడ్డిగారన్నట్లు రిజిస్ట్రేషన్ చెయ్యమంటారు.' (పేజీ నెం 93, కొత్త చూపు, ఆర్.ఎస్. రావు)

రెండవ రకం సంస్కరణలు

'ఉమ్మడి ఆస్తి ఇందాక చెప్పిన ప్రభుత్వ ఆస్తి కంటే ఎల్లప్పుడూ భిన్నమైనట్టిది ఫ్యూడల్ ముసుగు కింద కొనసాగిన పాత ట్యుటానిక్ వ్యవస్థ. దీని బలవంతపు ఆక్రమణ, సాధారణంగా సాగు భూమిని పశువుల బీడుగా మార్చడంతో కలిసినట్టిది. 15వ శతాబ్ది అంతంలో ప్రారంభమై, 16వ శతాబ్దిలోకి విస్తరించినట్టు చూసినాము. కానీ, ఆ కాలంలో, ఈ క్రమం వ్యష్టి దౌర్జన్య చర్యల ద్వారా సాగింపబడింది. వాటికి వ్యతిరేకంగా నూటా యాభై యేండ్ల పాటు శాసనాలు నిరర్ధకంగా పోరాడినాయి. 18వ శతాబ్దిలో జరిగిన పురోగతి యేమిటంటే యిప్పుడు న్యాయశాసనావళి ఉప జల భూముల అపహరణకు పరికరమైంది. పెద్ద వ్యవసాయదారులు తమ చిన్న స్వతంత్ర పద్ధతులను కూడా ఉపయోగించినప్పటికీ, దొంగతనానికీ పార్లమెంటరీ రూపం ఏమిటంటే 'ఉమ్మడి భూముల ఆక్రమణల కొరకు చేయబడిన చట్టాలు'. మరొక విధంగా చెప్పాలంటే భూస్వాములు ప్రజల భూములను సొంత ఆస్తిగా తమకే మంజూరు చేసుకోడానికి చేసిన చట్టాలు, ప్రజల ఆస్తిహరణ చట్టాలు, ఉమ్మడి ఆస్తిని ఫ్యూడల్ ప్రభువుల స్థానంలోకి వచ్చిన గొప్ప భూస్వాముల సొంత ఆస్తిగా చూపించడానికి'. (పేజీ 678, కార్ల్‌మార్క్స్ పెట్టుబడి, మొదటి సంపుటం, ప్రచురణ: సెప్టెంబర్, 1996, విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ) నాటి భూస్వామ్య రాజ్యాలు ఎలాంటి చట్టాలు చేసే ప్రయత్నం చేశారో చేస్తారో మార్క్స్ ఆనాడే వివరించారు.

'రాజ్య నిర్దేశిత కుహనా భూసంస్కరణల వల్ల పేద, మధ్యతరగతి రైతులకన్నా భూస్వాములకు, ధనికరైతులకు ఎక్కువ లాభం కలుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో విప్లవాత్మకమైన కార్యక్రమాలను చేపట్టక తప్పదు. వాటివల్ల మాత్రమే విస్తృతమైన రైతాంగ వర్గానికి మేలు కలుగుతుంది'. (పేజీ 21 రైతులు రాజ్యం తెలంగాణలో భూ సంస్కరణలు. ప్రొ. సీతారామారావు)

తెలంగాణ భూ సంబంధాల చరిత్రను పరిశీలిస్తే పేదలకు సొంత భూమిపై కొంత అధికారం రెండు విధాలుగా వచ్చింది. ఒకటి సాయుధ, మిలిటెంట్ రైతాంగ పోరాటాలు. రెండు వీటి ఫలితంగా వచ్చిన చట్టాల ద్వారా మాత్రమే. రూపంలో అవి పాలకులు చేసిన చట్టాలే అనిపించినా ఆ చట్టాలు పేదలకు అనుకూలంగా తయారు కావడానికి, తిరిగి వాటిని అమలు చేయించడానికి సాగిన రైతాంగ పోరాటాలే కారణం. కార్యకారణ సంబంధాలను మూలాల్లోకి వెళ్లి గ్రహిస్తే ప్రతి ప్రజోపయోగ చట్టానికి ముందు పోరాటం ఉంటుంది. ప్రతి చట్టాన్ని బలహీనపర్చే పాలకవర్గ కుట్ర ఉంటుంది. దానికి బాహ్య రూపంగా అనేకసార్లు ఊదరగొట్టే భ్రమలుగొలిపే చట్టాలు కనిపిస్తాయి.

'ప్రభుత్వం ప్రధానంగా నాలుగు రకాల భూసంస్కరణలను చేపట్టింది. మొదటిది: భూమి విషయంలో మధ్య దళారీల తొలగింపు; రెండవది: ప్రభుత్వ భూముల పంపకం; మూడవది: కౌలుదారి సంస్కరణలు; నాలుగవది: భూ గరిష్ఠ పరిమితి' (పేజీ 6, వ్యవసాయం ప్రపంచీకరణ కె.ఆర్. చౌదరి, 2011, వీక్షణం పబ్లికేషన్స్)

ఆ విధంగా ముందుకు వచ్చిన చట్టాలు హైదరాబాద్ సంస్కరణల కమిటి చేసిన సూచనల ఆధారంగా కొన్ని చట్టాలు వచ్చాయి. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా 1950 హైదరాబాద్ జాగీర్ల రద్దు రెగ్యులేషన్ (1358 ఫసలీ) చట్టం వచ్చింది. దీనివల్ల 975 జాగీర్లను 7866 గ్రామాలలో తొలగించి రైతులకు యాజమాన్యం ఇచ్చినట్టు ప్రభుత్వం ప్రకటించింది. 1990 నాటికి జాగీర్లకు రు. 23.97 కోట్ల నష్టపరిహారాన్ని ఇచ్చింది. ఇంకా రు.99.56 కోట్లు ఇవాల్సి ఉందని 1990 నాటి వరకున్న ఆధారాలు తెలుపుతున్నాయి. హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం) కౌలు వ్యవసాయ భూముల చట్టం -1950. దీనికి 1951లో మరికొన్ని సవరణలు చేశారు. హైదరాబాద్ ప్రివెన్షన్ ఆఫ్ ఎలక్షన్ ఆర్డినెన్స్ 1952. హైద్రాబాద్ కౌలు వ్యవసాయ భూముల సవరణ బిల్లు 1955. 1958లో ప్రతిపాదించబడ్డ భూ గరిష్ట పరిమితి బిల్లు మూడు సంవత్సరాలు ఆలస్యంగా 1961లో చట్టరూపం దాల్చడం వల్ల అడ్డదారుల్లో భూస్వాములు భూమి కాపాడుకున్నారు.

భూ సంస్కరణ చట్టాలలో 1961 భూ గరిష్ట పరిమితి చట్టం ముఖ్యమైనది అయినా ఈ చట్టం ప్రకారం కూడా ఐదుగురు సగటున కుటుంబ సభ్యులన్న వారికి 360 ఎకరాల పొలం 2160 ఎకరాల మెట్ట ఉండవచ్చని చట్టమే చెప్తుతుంది. ఇంకా అదనంగా కుటుంబ సభ్యులుంటే విస్తీర్ణం పెరగొచ్చు. కాఫీ, తేయాకు, రబ్బర్, తోటలు పరిశ్రమల అవసరాల కోసం చూసిన భూమి ఎన్నివేల ఎకరాలు అయినా ఉండవచ్చు. కుక్కపేరా పిల్లిపేరా రాసిన బినామీ భూముల సంగతి అటుంచితే చట్టంలోనే ఇంత భూస్వామ్య వర్గ పక్షపాతం ఉంది. ఫలితంగా సోషలిస్ట్ ముఖం చూపిన దున్నేవారికే భూమి అనే 1919 నాటి అమృత్‌సర్ కాంగ్రెస్ తీర్మానం కాగితాలకే పరిమితమైంది.

'భూమిని గురించి 1974-75 ప్రసంగంలో ఆనాటి ప్రభుత్వాధినేతలు జిల్లాలలో బంజరు భూముల లెక్కలు తీసి తక్షణమే వాటి పంపిణీ కోసం చర్యలు చేపడుతున్నామని ప్రకటించారు. 1976-77 ప్రసంగంలో దళితుల, పేదల అభివృద్ధికి సమూల చర్యలు చేపట్టాలని భావిస్తూ భూపంపిణీని అందులో ఉండే మొదటి వరుసలో నిలబెట్టారు. ఇలా భూమి, భూమి పంపిణీ గురించి దాదాపుగా 70ల అంతటా మాట్లాడారు. 1980లకు వచ్చేసరికి ఇక 'భూమి' భూపంపిణీ అనే మాటలు కూడా బడ్జెట్ ప్రసంగాలలో కనపడకుండా పోయాయి.' (పేజీ నెం:307, 308 'పల్లెను మింగిన పెట్టుబడి గ్రామీణ ఆర్థిక ఒక పరిశీలన', ఎన్వి విద్యాసాగర్. 2013. పీకాక్ బుక్స్, హైదరాబాద్)

ఈ చట్టాలు 'ఆస్తి సంబంధాలలో ఎలాంటి మౌలిక మార్పును తీసుకురాలేకపోయాయని ఈ చట్టాలు ఒక కంటి తుడుపు లాంటిదే తప్ప పేద రైతులకు భూమిని ఇచ్చే ఉద్దేశ్యంతో చేసినవి కావని' మొదటి దశ భూసంస్కరణల అమలు గురించి ఏషియన్ డ్రామాలో గున్నర్ మిర్దాల్ అన్నారు. 1955, 1958 పానల్ ఆఫ్ ల్యాండ్ రిఫామ్స్ కమిటీలు, 1960 భూ సంస్కరణల పానెల్ 1963-64 భూసంస్కరణల అమలు కమిటీ, 1966 భూ సంస్కరణల ప్రగతిపై ప్రణాళిక సంఘం సర్వే

మొదలగు నివేదికలు పరిశీలిస్తే అగ్రకుల భూస్వాములు ఎంత పకడ్బందీగా వ్యవహరించారో అర్థమైతుంది.

సర్వోదయ ఉద్యమాన్ని ప్రారంభించి భూ స్వాములలోని మానవతా హృదయాన్ని తట్టిలేపుతానన్న వినోభాబావేకు తెలంగాణ భూస్వాములిచ్చిన భూమి రాళ్లు బోళ్లు, బీడు మొత్తం కలిపినా 2.4 లక్షల ఎకరాలను మించలేదు. వినోభాబావే ఉద్యమం ప్యూడల్, పెట్టుబడిదారీ వర్గ సమాజంలోని మానవతా వాదులను చూసింది. అసమానత్వాల పుట్టుకకు వీరు కారణాలు గ్రహించలేదు. దోపిడీ చేస్తున్న వర్గాలు తమ సంపదలో కొంత భాగాన్ని ధాతృత్వంగా, ఉదారంగా ఇవ్వాలని నిరంతర నైతిక విజ్ఞప్తులు చేస్తూ వచ్చారు.

చరిత్రను పరిశీలిస్తే, పేదరికాన్ని పోగొట్టడానికి, సమాజంలో ఉన్న అర్థిక అసమానతలు తొలగించడానికి ఈ రకంగా చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని తెలుస్తున్నది. లక్ష ఎకరాలు పంచినట్లు నివేదికలు చెబుతున్నాయి. వాటి లెక్కలు 2016 నాటికీ వివాదాస్పదమే. భూదాన్ భూములంటే అన్యాక్రాంత కేంద్రాలుగా మారిపోయినాయి.

మొదటిదశ భూ సంస్కరణలు అమలు కాలంలో కమ్యూనిస్ట్ పార్టీకి ప్రజా పునాదితో పాటు విశ్వసీయత చాలా బలంగా ఉంది. కాని 1951 నాటికే తిరోగమన రాజకీయ వైఖరి అంతర్గత విభేదాల వల్ల కాంగ్రెస్ విధానాలను ప్రతిఘటించే ప్రయత్నం బలంగా జరగలేదని అర్థమౌతుంది. (దాదాపు తెలంగాణ ప్రతి పల్లెల్లోకి కమ్యూనిస్ట్ పార్టీ ప్రవేశించింది. ఓట్ల రూపంలో చెప్పాలంటే 1957 నాటికి 30 శాతం కమ్యూనిస్టు ఓటు బ్యాంకుగా ఉంది.)

1970ల తర్వాత ప్రారంభమైన రెండవదశ భూ సంస్కరణలు కేవలం నక్సల్బరీ రాజకీయ ప్రభావాన్ని నిరోధించడం కోసం చేసిందే అయినా భూస్వామ్య వ్యవస్థను కదిలించలేకపోయింది. తెలంగాణ ప్రాంతంలోని రెడ్డి, వెలమ, బ్రాహ్మణ భూస్వాములు కాంగ్రెస్‌పార్టీకి రాజకీయ పునాదిగా ఉన్నారు. అందుకే ఏ రూపంలోనూ వారికి నష్టం కలిగించకుండా పేదవర్గాలను భ్రమలల్లో ఉంచేదెలా అనేదే నాటి ఇందిరా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెసు కార్యక్రమం. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, గరీబీ హఠావో లాంటి అనేక ఆకర్షనీయ నినాదాలు ప్రకటించినా వాటి వెనుక భారత భూస్వామ్య వర్గాల ప్రయోజనాన్ని కాంగ్రెస్ దాచలేకపోయింది. తెలంగాణ సాయుధ పోరాటంతో పట్టణాలకు పారిపోయిన భూస్వామ్య శక్తులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని, గాంధీ టోపీలు పెట్టుకొని కచ్చురాలపై నెహ్రూ సైన్యాలతో గ్రామాలకు ప్రవేశించడం చరిత్రలో సజీవంగా కదలాడుతున్న దృశ్యం పేదరైతులను శాశ్వతంగా భూమిలేనివారిగా మార్చివేసింది.

సంక్షిప్తంగా చెప్పాలంటే నాటి సాయుధ పోరాట కాలం నుండి నక్సలైట్ల నాయకత్వంలో జరిగిన భూ పంపిణీ వరకు దాదాపుగా 20 లక్షల ఎకరాలు భూమిపై ప్రజలకు ప్రత్యక్షంగా భూ యాజమాన్యం లభించిందని ఒక అంచన. లబ్దిపొందిన వారిలో సామాజికంగా అట్టడుగున ఉన్న గిరిజన శూద్ర, దళిత కులాలే అధిక భాగం ఉన్నాయి. పాలకవర్గాలు చెప్పే భూ సంస్కరణలు ఒట్టి బూటకమని అవి దోపిడీ దొంగల నాటకమనే విషయం అనేకసార్లు రుజువైంది.

దళిత, గిరిజనుల భూమి సమస్య గురించి మాట్లాడాలంటే భూ పరాయీకరణ గురించి కొంచెం లోతుగా మాట్లాడుకోవాల్సి ఉంటుంది. '1960 నుండి నేటి వరకు సుమారు 42 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వం పంచింది. అయితే పంచిన భూమిలో గణనీయమైన భాగ పేదల స్వాధీనంలో లేదన్న విషయం, చట్టాలను అమలు పరిచి భూమి పేదల నుంచి చేజారకుండ చూడవలసిన యంత్రాంగ వైఫల్యాన్ని సూచిస్తుంది'. (కోనేరు రంగారావు భూ కమిటీ నివేదికలో) ముందు చూపిన చట్టాలు వాటి అమలు పరిశీలిస్తే అగ్రకుల భూస్వామ్య పెట్టుబడిదారులు ఎంత పగడ్బందీగా వ్యవహరించారో అర్థమైతుంది

భూ సంబంధాల్లో స్వల్ప మార్పు

వంద సంవత్సరాల క్రితం 80-90 శాతం భూమి అగ్రకుల ముఖ్యంగా రెడ్డి, వెలమ, బ్రాహ్మణ భూస్వాముల ఆధీనంలో ఉండేది. ఆంధ్రప్రదేశ్ భూకమతాల్లో కలిగిన మార్పులను పరిశీలిస్తే '1956-2001 నాటికి భూకమతాల సైజ్ సగటు హెక్టార్‌లో 2.43 నుండి 1.2[illegible]కు తగ్గింది. ఈ లెక్కన చూస్తే 1956 నాటికి 38.58 శాతం ఉన్న సన్నకారు రైతుల (మార్జినల్) కమతాలు 2000-01 నాటికి 60.90 శాతం పెరిగాయి. వీరి చేతిలో భూమి 7.89 శాతం నుండి 21.56 శాతంకు పెరిగాయి. అలాగే చిన్నకారు రైతుల చేతిలో కమతాలు 7.75 శాతం నుండి [illegible]1[illegible] శాతానికి, భూమి 6.67 శాతం నుండి 24.76 శాతానికి పెరిగింది. ఈ కాలంలో సన్న చిన్నకారు రైతుల చేతిలో 57 నుండి 83 శాతానికి కమతాల శాతం పెరగ్గా, మొత్తం భూమిలో సుమారు సగం భూమి వీరి చేతిలో ఉంది. మరోవైపు భూస్వాముల కమతాలు [illegible] శాతం సాగు భూమిలో తగ్గుదలకు వచ్చింది. మధ్యతరగతి రైతాంగం కమతాలు రెట్టింపు అయి 7.75 లక్షల నుండి 14.24 లక్షలకు పెరిగాయి'. పేజీ 25 ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలు, [illegible] 2012

2014 నాటికి వివిధ భూసంస్కరణల కింద తెలంగాణ, ఆంధ్ర రాయలసీమ ప్రాంతాలు కలిపి ఉమ్మడి రాష్ట్రంలో నలభై రెండు లక్షల రెండు వేల కుటుంబాలకు 75 లక్షల మూడు వేల ఎకరాల భూమి పంపకం (పాలకులు వారి ప్రయోజనాల కోసమే అయినా తప్పని ఎప్పుడు అబద్దపు, తప్పుడు లెక్కలే చెపుతారు. వీటిని పరిగణలోకి తీసుకోవడం సాధారణంగా ప్రజలకు అనివార్యం అవుతుంది, అయినప్పటికీ ప్రభుత్వ గణాంకాలు (2011) చెపుతున్నాయి.

భూగరిష్ఠ పరిమితి చట్టాన్ని ఎలా తప్పించుకోవచ్చో ఇప్పటికే మారి భూస్వాములకు బాగా తెలుసు కనుక బయటకు ఎలాగో ఫ్యూడల్ కాలంలో మాదిరిగా భుస్వాముల భూములు వందల వేల ఎకరాలు బయటకు కనిపించవు. ఆ సాకుతోనే భూస్వాములు ఎక్కడున్నారో చూపించండి? మిగులు భూములు ఎక్కడున్నాయి? అంటూ దబాయింపు ప్రశ్నలు భూమిలేని నిరుపేదలకు ఎదురవుతున్నాయి. భూమి ఎంత ఎక్కువగా ఉంటే అంత సామాజిక హెూదా, గౌరవం కనుక భుస్వామ్య లక్షణం ఉన్న సమాజంలో భూమి తేలికగా చేతులు మారడం కష్టమైంది. ప్రజాస్వామిక రేక భూస్వామ్య శక్తులు తేలికగా కొద్దిపాటి లాభాల కోసం భూములు వదులుకునే స్వభావం కలిగిలేరు. ఇప్పుడు భూమి ప్రజానుకూల సంబంధాలుగా మారడంలేదు కాని చేతులు మారుతునే ఉంది. భూమి మార్కెట్ సరుకుగా మారింది. కొనడం కోసమే అమ్మకం, అమ్మకం

కోసమే కొనడం అనే విధానం వేగవంతం అయింది. (భూమి సరుకుగా మారడమే రియల్ ఎస్టేట్.) భూమిని పండే పంటల ఆధారంగా విలువ కట్టకుండా దాని చుట్టున్న పరిశ్రమలు, పట్టణాలు ఇతర వనరుల ఆధారంగా విలువను గుర్తించే క్రమం మొదలైంది. ఈ క్రమంలో ఎలాంటి శ్రమచేయకుండా పరాన్నబుక్కులుగా జీవించే దళారీలకు అనేక అద్భుత అవకాశాలు కలిగినాయి. భూమి చేతులు మారే క్రమంలో పేదల భూములను మధ్య దళారులు కొనుగోలు చేసి సంపన్నులకు కట్టబెట్టడం తద్వారా కమీషన్లు సంపాదించడం సాధారణ వ్యాపారంగా మారిపోయింది. ఇలా పల్లెల్లో , పట్టణాలలో కొత్తగా అవతారం ఎత్తిన మధ్య దళారులు వేలమంది వరకు తయారైనారు.

ప్రస్తుతం తెలంగాణలో వ్యవసాయ భూమి స్థితిగతులు

తెలంగాణలోని దళితుల పరిస్థితి చూస్తే 9,38,207 కుటుంబాలు 9,352 గ్రామాల్లో నివసిస్తున్నారు. వీరిలో 2,90,971 కుటుంబాలకు సెంట్ భూమి కూడా లేదు. మరో మూడు లక్షల పై చిలుకు కుటుంబాలు ఒక ఎకరా లేదా రెండెకరాల భూమితో ఉన్నాయి. 5,52,034 ఎస్టి కుటుంబాలలో 1,03,779 కుటుంబాలకు అసలే భూమిలేదు. అంటే దాదాపు 4 లక్షల కుటుంబాలకు ఎస్సి, ఎస్టిలకు అసలే భూమి లేదని 2010 సెర్ప్ సర్వే తెలుపుతున్నది. 'ఎన్ఎస్ఎస్ 2003 డేటా ప్రకారం భారతదేశంలో గ్రామీణ ప్రాంతంలో 46.6 శాతం గ్రామీణులకు ఇళ్ల స్థలాలు తప్ప ఇతరత్ర భూమి లేదు. భూమిలేని పేదలు దళితుల్లో ఎక్కువ శాతం ఉన్నారు. ఆదివాసులు, ఆదివాసేతరుల కంటే దళితుల్లోనే భూమి లేని పేదలు ఎక్కువగా ఉన్నారు. దళితుల్లో 56.5 శాతం, ఆదివాసుల్లో 37.5 శాతం, ఆదివాసేతరుల్లో 37.8 శాతం భూమిలేని పేదలు అన్నారు' (పేజీ నెం 27, భారతదేశంలో ఉత్పత్తి విధానం ఉత్పత్తి సంబంధాలు, విరసం ప్రచురణలు).

మహిళలకు కేవలం పన్నెండు శాతం మాత్రమే వ్యవసాయ భూమిపై యజమాన్యం ఉంది. కాని పురుషులకన్నా అధిక నిష్పత్తిలో స్త్రీలు వ్యవసాయంపై ఆధారపడుతున్నారని అనేక సర్వేలు తెలుపుతున్నాయి. భూమితోని ఉండే సజీవ సంబందం మహిళలకే అధికం కనుకనే అనేక భూ నిర్వాసిత వ్యతిరేక పోరాటాలలో మహిళలే గట్టిగా నిలబడి పోరాడుతున్నారు. '2010-12 వ్యవసాయ జనాభా లెక్కల ప్రకారం, దేశంలోని మొత్తం సాగుబడి కమతాలలో మహిళల సాగుబడి కమతాల వాటా 12.79 శాతం మాత్రమే. పైగా మొత్తం సాగులో ఉన్న విస్తీర్ణంలో వారి వాటా కేవలం 10.36 శాతం మాత్రమే. ఇక భూయాజమాన్యాన్ని చూస్తే, గ్రామీణ భారతంలోని మొత్తం కుటుంబాలలో 6 శాతం కుటుంబాలలో మాత్రమే భూయాజమాన్యం ఉన్న మహిళ కనీసం ఒక్కరైనా ఉన్నారని ఇటీవలి నివేదికలు సూచిస్తున్నాయి. అంతో ఇంతో భూమి ఉన్న గ్రామీణ కుటుంబాలలో 11 శాతం కుటుంబాలలో మాత్రమే భూమి ఉన్న మహిళ కనీసం ఒక్కరైనా ఉన్నారు.

భూమిని కలిగి ఉన్న 89 శాతం గ్రామీణ కుటుంబాలు మహిళలకు భూమిపై ఎలాంటి హక్కులూ లేకుండా దూరంగా ఉంచుతున్నాయి. భారత మహిళలలో అత్యధికుల అస్తిత్వంలో వ్యవసాయం, భూమి అత్యంత ముఖ్య భాగంగా ఉన్నాయి. అయినా ఆ ఆస్తులపై ఎలాంటి హక్కులూ అందకుండా వారిని దూరంగా ఉంచుతున్నారు. (పేజీ 11. తెలంగాణలో మహిళా రైతులు - భూ యాజమాన్యం ప్రభుత్వ పథకాల అందుబాటు, ఎస్. ఆశాలత, ప్రచురణ: డిసెంబర్ 2015. గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్, తార్నాక, హైదరాబాద్)

2015 ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రస్తుతం తెలంగాణలో సగటు కమతం 1.11 హెక్టార్లు. 62 శాతం కమతాలు ఒక ఎకరం కన్న చిన్నవైన నామ మాత్రపు కమతాలు వీరి ఆధీనంలో ఉన్న భూమి కేవలం 25 శాతం మాత్రమే. ముప్పై లక్షల మంది రైతు కుటుంబాల చేతిలో సగటుగా కనీసం 30 గుంటలు కూడా భూమి లేదన్నమాట. ఒకటి రెండు హెక్టార్ల మధ్యనున్న కమతాలు 23.9 శాతం కింద 30.30 శాతం భూమి ఉన్నది. 10.9 శాతం గల కమతాల కింద 25.5 శాతం భూమి ఉన్నది. ఇక మిగిలిన 3.3 శాతం కమతాల కింద 15 శాతం భూమి ఉన్నది. కేవలం 0.3 శాతం కమతాల కింద 4 శాతం భూమి ఉన్నది. ఆ విధంగా రాష్ట్రంలోని మొత్తం కమతాలలో నామ మాత్రపువి, చిన్నవి కలిపి 85.9 శాతం ఉన్నాయి. మిగిలిన 14 శాతం కమతాల కింద 45 శాతం భూమి అనగా 70 లక్షల ఎకరాల భూమి ఉన్నదన్న మాట. ఈ రకమైన భూములు కలిగి ఉన్న వారిలో అధిక శాతం ఇతర ఆదాయ మార్గాలు కలిగి ఉన్నవారే. 'వ్యవసాయంలో ప్రధానంగా శ్రమ దోపిడీకి పాల్పడే భూస్వామ్య, ధనిక రైతు తరగతుల కమతాలు మొత్తం కుటుంబాలలో సుమారు 6 శాతం. ప్రాంతాలవారిగా చూస్తే దక్షిణ తెలంగాణలో ఎక్కువగా అంటే 10 శాతం, ఉత్తర తెలంగాణలో కొంత తక్కువ అంటే 4 శాతం ఉన్నాయి.' (పేజీ 2, గ్రామీణ తెలంగాణ, సామాజిక, ఆర్థిక దృశ్యం. కూర్పు; శోధన, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం, 2016)

బలమైన భూస్వామ్య వ్యతిరేక పోరాటాల మూలంగా సాపేక్షికంగా ఉత్తర తెలంగాణలో భూస్వాముల నిష్పత్తి తక్కువగా ఉన్నది. భూస్వాములు 0.85, ధనిక రైతులు 3.40, మధ్యతరగతి రైతులు10.40, చిన్న రైతులు 17.80, సన్నకారు 22.77, వ్యవసాయ కార్మికులు 24.38 శాతాలుగా ఉన్నారు. 40 ఎకరాలున్న కమతాన్ని భూస్వామిగానూ, 20-40 ఎకరాలున్న కమతాన్ని ధనిక రైతుగానూ నిర్ధారించినట్లయితే భూస్వామి సగటు కమతం 72 ఎకరాలు, ధనిక రైతు సగటు కమతం 28 ఎకరాలున్నది. భూస్వామ్య కమతాలలో 67 శాతం అగ్రకులాలకు చెందినవే అనే విషయాన్ని బట్టి ఇంకా అగ్రకుల భూస్వామ్యం కొనసాగుతున్నదని తేలికగా అర్థంచేసుకోవచ్చు.

ఇదిగో భూమి... పంచండి

2004లో ప్రభుత్వానికి మావోయిస్టులకు మధ్య చర్చలు జరిగిన సందర్భంగా మావోయిస్టులు ప్రకటించిన లెక్కల ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో కోటి ఇరవై లక్షల ఎకరాల భూమిని పంచవలసి ఉన్నది. దీనిలో ఒక్క కరీంనగర్ జిల్లాలోనే పన్నెండు లక్షల ఎకరాలున్నట్లు పేర్కొన్నారు. బలమైన ప్రజాపునాదిగల సంస్థల ద్వారా, లోతైన పరిశోధన ద్వారా పాలకుల దొంగలెక్కలను ఎండగడుతూ భూమి ఎవరిచేతులలో ఉన్నదో ఇంకా తేల్చితే తప్ప మరోరకంగా అసలు లెక్కలు ఏనాటికి బయటపడవు.

ఈ నేపథ్యంలో వర్తమానంలో భూమి పంపకం ఆవశ్యకతను - స్థూలంగా పరిశీలిస్తే 2011 జనాభా లెక్కల ప్రకారంగా తెలంగాణలో మొత్తం కుటుంబాల సంఖ్య 83. 58 లక్షలు, జన సంఖ్య 3,51,93, 978గా ఉంది. 61.33 శాతం గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారు. జనాభా దళితులు 15.44 శాతం, గిరిజనులు 9.34 శాతం మైనారిటీలు 15 శాతం ఉన్నారు. బిసిలను కలుపుకుంటే 90 శాతం వరకు వెనుకబడిన వర్గాలే ఉంటాయి. రాష్ట్ర జనాభాలో దాదాపు 55.49 శాతం మంది జీవనోపాధికోసం ఏదో విధంగా వ్యవసాయ కార్యకలాపాల మీద ఆధారపడి జీవిస్తున్నారు.

'రాష్ట్రంలో మొత్తం భూ విస్తీర్ణం 114.84 లక్షల హెక్టార్లు, దానిలో అడవులు 27.43 లక్షల హెక్టార్లు (23.89 శాతం), దాదాపు సాగు విస్తీర్ణం 49.61 లక్షల హెక్టార్లు (43.20 శాతం), పడావు భూములు 9.60 లక్షల హెక్టార్లు (8.36 శాతం), వ్యవసాయేతర ప్రయోజనాల కోసం 8.95 లక్షల హెక్టార్లు (7.79 శాతం) బంజరు, సాగు యోగ్యం కాని భూములు 6.15 లక్షల హెక్టార్లు (5.36 శాతం), ఇతర పడావు భూములు 7.17 లక్షల హెక్టార్లు (6.24 శాతం) మిగిలిన 5.16 శాతం వ్యర్థం కింద ఉన్నాయి. (పేజీ నెం 24, సామాజిక ఆర్థిక చిత్రణ- తెలంగాణ ప్రభుత్వం -2015)

ఈ ప్రకారంగా పచ్చికబయళ్లు, బంజరు భూములు, మొదలైనవి ప్రభుత్వ లెక్కలలో సరిగ్గా చూపనివి సుమారు 14. 44 లక్షల హెక్టార్లు ఉంటుంది. అంటే సుమారు 43 లక్షల ఎకరాల మిగులు భూమి ఈ ప్రకారం లెక్కలు తేలాల్సి ఉంటుంది. కోనేరు కమిటీ నివేదిక ప్రకారంగా నైనా అన్యాక్రాంతం అయిన పంపకానికి యోగ్యమైన భూమి ఉమ్మడి రాష్ట్రంలో40 లక్షల ఎకరాలు ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షలుంటుంది. భూస్వాములు, పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధీనంలో లక్షల ఎకరాలు తేలుతుంది. ఇతర ఆధాయ మార్గాలుండి వ్యవసాయ భూములపై యాజమాన్యం కలిగి ఉన్నవారి చేతిలోనున్న భూమి 70 లక్షల ఎకరాల నుండి చాలా భూమిని ప్రత్యేక చట్టం ద్వారా పేదలకు పంచవచ్చు. రాష్ట్రంలో వ్యవసాయ కమతాల సంఖ్య 2010-11 ప్రకారం 55.54 లక్షలు. ఈ కమతాల కిందనున్న భూమి విస్తీర్ణం 61.97 లక్షల హెక్టార్లు. అందుబాటులోని ప్రభుత్వ లెక్కల ప్రకారం సాగులో ఉన్న భూమి 61.97 హెక్టార్లు (కోటిన్నర ఎకరాలు). ఈ భూమిని సమాన నిష్పత్తిలో 55.54 లక్షల కమతాలు పంచితే ఒక కుటుంబానికి లేదా కమతానికి సుమారుగా 3 ఎకరాల వరకు రావాల్సి ఉంటుంది.

కౌలుదారి విధానంలో భూ సంబందాలు

'ఉత్పత్తిలో ఏమీ పాత్రలేని ఆస్తిదారునికి సరుకు ఉత్పత్తి ధరలో కొంతభాగం స్వాధీనం కావడానికి భూమిపై ఆస్తి అనేది కారణం. అది పెట్టుబడిదారు నుండి భూస్వామికి బదిలీ అవుతుంది. ఈ విధంగా దక్కిన ధరలో భాగాన్ని ఉత్పత్తి చేయడానికి భూమిపై ఆస్తిహక్కు కారణం కాదు. అత్యంత నాసిరకమైన భూమిని సైతం ఉత్పత్తి ధర కంటే అదనంగా కౌలును ఉత్పత్తి చేయనప్పుడు సాగు చేయలేరు. అప్పుడు ధరలో ఈ పెరుగుదలకు భూమిపై ఆస్తి క్రియాశీలమైన కారణం అవుతుంది. భూమిపై ఆస్తి అనేదే కౌలును సృష్టించిం'దని పెట్టుబడి గ్రంథాన్ని ఉటంకిస్తూ ఉత్సా పట్నాయక్ అన్నారు. (పెట్టుబడి 3వ సంపుటం అధ్యాయం 45)' (పేజీ33, మార్క్సిస్టు మహానేతల రచనల్లో వ్యవసాయ సమస్య, రచయిత: ఉత్సా పట్నాయక్ ప్రచురణ: జూలై, 2013 ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్)

ఆంధ్ర మహాసభ ఇచ్చిన చైతన్యం ప్రజలలో నిప్పు రాజుకున్నది దేశంలో స్వాతంత్ర్య పోరాటం జరుగుతున్న సందర్భంలో అనివార్య స్థితిలో 1937 నాటి నిజాం రాజు ఎం.ఎస్ భరుచా కమిటీని నియమించాడు దీని సూచన ప్రకారం అసామీ షక్మీ చట్టం వచ్చింది. 12 సంవత్సరాలు కౌలు భూమి తన స్వాధీనంలో ఉంచుకోగలిగితే రైతు శాశ్వత కౌలుదారు అవుతాడు. అది సాధ్యంకాదు కాబట్టి దాదాపు కౌలు రైతులందరూ ఎలాంటి రక్షణ లేని కౌలుదారులే. 1944 హైద్రాబాద్ అసామీ షక్మీ చట్టం రైతాంగానికి ఎలాంటి భద్రత ఇవ్వలేదు. న్యాయం చేయలేదు కౌలుదారీ విధానం భూమి యజమానులు రైతుల్ని పీడించడం, దోపిడీ చేయడం సర్వ సాధారణం. కౌలుదార్లను దోపిడీ నుండి కాపాడడం కోసం, వారికి రక్షణ కల్పించడం కోసం ప్రభుత్వం శాసనాలు చేసింది ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి 1956లో ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) కౌలుదారీ చట్టం చేసింది. ఈ శాసనం ప్రకారం, కౌలుదారుని చట్ట ప్రకారంగా తప్ప భూముల నుండి తొలగించడానికి వీలులేదు భూస్వామి, సొంతంగా సాగు చేసుకోవడానికి తప్ప కౌలుదారు నుండి భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీల్లేదు. 1974లో ప్రభుత్వం ఈ చట్టానికి సవరణ చేసింది. ఈ సవరణ కౌలుదారుడు, భూస్వామి భూమిని కొనడానికి వీలు కల్పించింది. స్పెషల్ ఆఫీసర్ భూమి ధరను నిర్ణయిస్తాడు. కౌలుదారుడు పది సమాన వాయిదాల్లో ధరను చెల్లించవచ్చును. ఒక తెలంగాణ ప్రాంతానికి సంబంధించి 1950లో ప్రభుత్వం ఒక చట్టం చేసింది.

భూ సంబంధాలు స్వల్ప మార్పు - సామాజిక ప్రతిఫలనం

భూమి సాగుచేయకుండా హక్కు దారునిగా ఉండేవారికి భూమిపై హక్కు ఉండకూడదు. ఇతర ఆదాయ మార్గాలుండి భూములు కొని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ఇతర పారిశ్రామిక అవసరాలకు, పెద్ద పెద్ద వ్యవసాయ క్షేత్రాలకు ఇతర రూపాలలో భూమి కేంద్రీకరణ కావడాన్ని నిరోధించగలిగితే భూసంస్కరణల స్ఫూర్తికి న్యాయం చేకూరుతుంది అన్ని కులాలు, వర్గాలు సమాన స్థాయికి చేరుకోవడానికి భూ సంబంధాలు ఉపయోగపడాలనే స్ఫూర్తి ఎక్కడుంది?.

అసైన్డ్ భూముల బదిలీ నిషేద చట్టాన్ని(9/77) సైతం వేలాది సార్లు ఆధిపత్య శక్తులు ఉల్లంఘించాయి. సాగుకు అనుకూలమైన ప్రభుత్వ భూములను అనర్హులైన వారు ఆక్రమించుకోవడం / సాగు చేసుకోవడం, సాగుకు అనుకూలమైన ప్రభుత్వ భూములను అర్హులైన పేదలు సాగు చేసుకుంటున్నా వారి పేర్లను సాగు లెక్కలో నమోదు చేయకపోవడం, వారికి పట్టాలు ఇవ్వకపోవడం. ఆ విషయాన్ని కోనేరు రంగారావు కమిటీ ప్రస్తావించింది. దళితుల అసైన్డ్ భూమిని ఆక్రమించని రాజకీయ నాయకుడు, భూస్వామి, పెట్టుబడిదారుడు ఒక్కరు కూడా కనిపించడు మరీ దళితులకు ఎలా దక్కుతుంది. జీవితమే పోరాటమైన చోట

అనివార్యమైనప్పుడు ఆ చారెడు భూమిని అమ్ముకుంటేనో తాకట్టుపెట్టనిదో తప్పని పరిస్థితి వస్తే దానికికారణం ఎవరు? ఎస్.సి. ధూభే ఇలా అన్నాడు. హరిత విప్లవం సహా '70శాతం లాభాలు సంపన్న, పలుకుబడిగల రైతులకు చేరాయి. పేదరైతులకు అందినవి స్వల్పమే. ప్రభుత్వాధికారుల పట్ల అనుమానంతో ఉన్న వీరు ప్రభుత్వం నుండి తరచు సహాయం కోరలేదు. గ్రామంలో వీరికంతగా పలుకుబడి లేనందున సహాయం అందలేదు.' (పేజీ 355, భారతీయ గ్రామీణ సమాజ శాస్త్రం, తెలుగు అకాడమీ, రెండవ సంపుటి, ఎఆర్ దేశాయ్)

అయితే భూమి కావాలనే రైతు కాంక్షకు అనేక సామాజిక అనుకూలతలు ఉంటేనే భూమిని నిలుపుకోవడం సాధ్యమవుతుంది. ప్రతికూల పరిస్థితుల మూలంగా అట్టడుగు కులాలలోని నిరుపేదలు భూమిని కాపాడుకోలేకపోతున్నారు. రాజకీయాధికారాన్ని నియంత్రిస్తూ వచ్చిన వర్గాలు, రాజకీయ క్రమాలు భూసంస్కరణల అమలు కోసం ప్రయత్నించలేదు. మూడు ప్రణాళికల వరకు పాడిందే పాటగా భూసంస్కరణలను ప్రస్తావిస్తూ వచ్చి, ఆ తర్వాత దాన్ని ఒక ముఖ్యమైన విధానంగా ప్రస్తావించడం మానేశారు. ఆర్థికంగా గిట్టుబాటు కాదనే కారణం మీదనే భూ సంస్కరణలను అమలుచేయలేదని ఇప్పుడు వాదించడం భూసంస్కరణల రాజకీయ కోణాల్ని విస్మరించే సమర్థన మాత్రమే.' (పేజీ 30, కొత్తచూపు, ఆర్.ఎస్. రావు) 1960-70ల నాటికి 'గ్రామాలలో తమ అధికారం కొనసాగించుకోవడం కోసం గ్రామాలలో అధిపత్యకులాలకు చెందిన ప్రాభల్యవర్గాల పాలక కుటుంబాలవారు తమ ఆర్థిక, ప్రాదేశిక ప్రయోజనాలను విస్తరింప జేసుకునేందుకు గాను పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలు అందించిన కొత్త రాజకీయ యుద్ధ భూములలోకి విద్యావంతులైన తమ కుటుంబ సభ్యులను పంపేవారు. గ్రామీణ నాయకత్వం నుండి ఎదిగిన ఈ కులీన వర్గాలవారు రాజకీయ పార్టీలలో చేరి శాసన సభ్యులుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లుగా, పంచాయితీ సమితి అధ్యక్షులుగా, గ్రామ సర్పంచ్‌లుగా ఎన్నిక అయ్యారు.' (పేజీ 63, తెలంగాణలో భూస్వామ్య వర్గం, ఆంధ్రప్రదేశ్ రాజకీయ వ్యవస్థ- తెలంగాణ రాజకీయాలు, హ్యూగ్రే) 80ల తర్వాత భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు పెద్దఎత్తున ఊపందుకోవడంతో ఆదిపత్య శక్తులు బలహీనపడసాగాయి. అగ్రకుల భూస్వామ్యం పునాదులు సాపేక్షికంగా కదిలాయి. ఆర్థిక రాజకీయ రంగాలలో ఆ ప్రభావాలు చాలా స్పష్టంగా కనిపించాయి.

1975లో సిరిసిల్ల, జగిత్యాల తాలూకాల్లో వందల వేలాది ఎకరాల భూస్వాములున్నారు. దేశంలో, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారమున్నది అనేదానితో సంబంధం లేకుండా ఇక్కడి గ్రామాల్లో అమలయ్యే ఏలుబడి భూస్వాములదే. చట్టానికి చిక్కకుండా ఉన్న భూములు అలా ఉంచి పట్టా లెక్కల్లోకి వచ్చేవే 100 ఎకరాల నుంచి వేల ఎకరాల వరకు ఉన్న భూస్వామ్య కుటుంబాలు 24, ఇక్కడ పేరుకు ప్రభుత్వాధికారులు ఎవరైనా ఆర్థిక, సాంఘిక, రాజకీయ అధికారం భూస్వాములదే.' కాని ప్రజల సంఘటిత శక్తితో పట్టణాలకు దొరలు పారిపోయారు. 'ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో మరింత మార్పులు చోటు చేసుకున్నాయి. కొంత పెట్టుబడిదారీ సంబంధాలు ఏర్పడటంవల్ల, ప్రజా ఉద్యమాలతో తగిలిన దెబ్బల వల్ల అర్థ ఫ్యూడల్, అర్థవలస భారతదేశంలో కొత్తకుల-వర్గ సమీకరణలు చోటు చేసుకున్నాయి. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో బ్రాహ్మణ, క్షత్రియ కులాల ఆధిపత్యం తగ్గి, ఆ స్థానాన్ని ఒకప్పటి శూద్రకులాల్లోని పై వర్గాలు ఆక్రమించాయి.' (పేజీ నెం 9, భారతదేశంలో కులసమస్య, అనురాధా గాంధీ, విరసం ప్రచురణలు)

నాటి దొరల గడీలే నేటి ఫామ్‌హౌస్‌లు - రూపం మార్చుకున్న భూస్వామ్యం

1990ల తర్వాత అమలు జరుగుతున్న నూతన ఆర్థిక సంస్కరణల ఫలితంగా వ్యవసాయం పరిశ్రమగానూ భూమి మార్కెట్ సరుకుగానూ మారిపోయిన నేపథ్యంలో భూ పంపిణీ తెరమరుగైపోయి కార్పోరేట్ భూస్వామ్యానికి దారులు ఏర్పడ్డాయి. దొర అంటే వందల వేల ఎకరాల భూమి కలిగి ఉండి ప్రజలందరిని ప్రత్యక్షంగా నిర్దాక్షిణ్యంగా దోపిడిచేసే ప్రజా పీడనకు ప్రతీకగా ఉండేవాడు. గతంలోవలే జన్నారెడ్డి ప్రతాపరెడ్డికి లక్షా యాభైవేల ఎకరాలు పలానా నలభై గ్రామాలలో ఉందని చెప్పినంత తేలికగా నయా భూస్వామ్యాన్ని గురించి చెప్పడం కష్టంగా మారింది. భూమి కేంద్రీకరణ తేలికగా కనిపించే రూపంలో లేకపోవడం వలన సామాన్య ప్రజలకు స్పష్టంగా తెలియడంలేదు. జిఎమ్ఆర్ (గ్రంది మల్లికార్జునరావు)కు 15000 వేల ఎకరాల భూమి ఎలా ఎవరిచ్చారని, సచిన్ టెండుల్కర్‌కి రంగారెడ్డి జిల్లాలో వందల ఎకరాల భూములు ఎందుకని సామాన్యులకు ఎలా తెలుస్తుంది. అయితే అదృష్టవశాత్తు అవినీతి సొమ్మును విదేశాలలో దాచినట్లు భూమిని ఎత్తుకుపోయి దాచిపెట్టడం సాధ్యంకాదు కనుక ఆక్రమణకు గురైనా భూమి ఒకరోజు ఆలస్యంగానైనా నిజం మాట్లాడుతుంది. ఇలాంటి రూపాలు మారుతున్న కార్పొరేట్ నయా భూస్వామ్యాన్ని నిర్దిష్టమైన ఉదాహరణలు వందలాదిగా చూడవచ్చు. ఇలాంటి నయా భూస్వామ్యాన్ని ఆధారాలతో ఎత్తిచూప దానికి కూడా ఎక్కువసార్లు దోపిడీ ప్రభుత్వ లెక్కలే ప్రధానంగా అవసరం అవుతున్నాయి.

ఎమ్ఎన్‌సిలకు , సెజ్‌లకు ఇతర పెట్టుబడి దారులకు రియల్ ఎస్టేట్ దారులకు ప్రభుత్వాలు అందించిన మద్దతుతోని వేల ఎకరాల నయా భూస్వామ్యం కొత్తరూపంలో ముందుకు వచ్చింది. ఒకనాడు గ్రామ నడిబొడ్డున అధికార కేంద్రాలుగా నిరంకుశ అధికారాన్ని చెలాయించిన బ్రాహ్మణీయ అగ్రకుల భూస్వామ్యం నేడు ఊరి బయట ఫాంహౌస్‌లకు మారి అన్ని రంగాలలో పెత్తనం చెలాయిస్తుంది. 'కొంతమంది డాక్టర్లు, లాయర్లు, పెద్ద హొటల్ యజమానులు పెద్ద భూస్వాముల కింద ఉన్న అటవీ భూముల పట్టాలను కొని 20-100 ఎకరాల వరకు సంపాదించారు. ఈ భూముల్లో మామిడి, జీడి, నీలగిరి ప్లాంటేషన్స్ నాటారు. పెద్ద రహదారుల వెంట బ్యూరాక్రాట్‌లు, దళారీ బూర్జువాలు చౌకధరలకు భూములు కొనుగోలు చేసి, ప్లాంటేషన్స్ పెంచడం, ఫామ్ హౌజ్‌లు కట్టడం సర్వసాధారణం అయింది. హైవేల వెంబడి భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెడుతున్నారు. సినిమా యాక్టర్లు కొందరు గోదావరి తీరంలో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో వందల ఎకరాల భూమిని కలిగి ఉన్నారు. కోస్తా నుండి వచ్చిన కమ్మ, రెడ్డి ధనిక రైతులు తెలంగాణలో ముఖ్యంగా నీటి ప్రాజెక్టుల కింద చౌకధరలకు భూములు కొని భూస్వాములుగా ఎదిగినవారు ఉన్నారు. మన రాష్ట్రంలో లంబాడీలను ఎస్‌టిలుగా గుర్తించిన తర్వాత వీరిలో అతి కొందరు

అటవీ భూములను నరికి లేదా స్థానిక ఆదివాసుల భూములను అక్రమంగా లేదా కొద్దిపాటి డబ్బులు ఇచ్చి లాక్కొని ధనిక, భూస్వాములుగా మారారు.

బూర్జువా భూస్వామ్య రాజకీయాధిపత్యాన్ని ఉపయోగించుకొని ఎదిగిన నూతన భూస్వామ్య వర్గం టిడిపి కాలంలో రాజకీయ ప్రాబల్యాన్ని ఉపయోగించుకొని వెనుకబడిన కులాలు, ఉన్నత కులాల నుండి కొంతమంది మధ్య, ధనిక వర్గం నుండి నూతన ధనికవర్గంగా (నియోరిచ్) అభివృద్ధి చెందారు. రాష్ట్రంలో జరిగిన ఆర్థిక, రాజకీయ సామాజిక మార్పుల్లో ముఖ్యంగా టిడిపి రాష్ట్రంలో అధికారానికి వచ్చిన తర్వాత పాత పెద్ద భూస్వాముల స్థానంలో బూర్జువా – భూస్వామ్య పాలకవర్గాల రాజకీయాధికారాన్ని ఉపయోగించుకుని, ఉన్నత వెనుకబడిన కులాల్లోని ధనిక రైతాంగం నూతన భూస్వాములుగా ఎదిగారు. వీరు ప్రభుత్వ కాంట్రాక్టర్లుగా, అడ్తి, వడ్డీ వ్యాపారులుగా, రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ప్రభుత్వ రుణాలు, ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని భూమి, పెట్టుబడిని సంపాదించారు. ప్రభుత్వ సారా కాంట్రాక్టర్లు మొదలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు వీరికి మరిన్ని లాభాలు సంపాదించి పెట్టాయి.' (ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలు. విరసం ప్రచురణలు)

మన రాష్ట్రంలో గత 40 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వాలు సుమారు 30 లక్షల మంది పేదలకు 52 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశాయి. పంపిణీ చేసిన భూముల్లో ప్రభుత్వ భూములు, భూదాన భూములు, సీలింగ్ మిగులు భూములు ఉన్నాయి. ఈ 30 లక్షల మందిలో 15 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు సుమారు 25 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారు. అంటే మొత్తం భూమి పంపిణీలో 50 శాతం కన్నా తక్కువ భూమిని ఎస్‌సి, ఎస్‌టిలకు పంపిణీ చేశారు. నిజానికి దళితులు, ఇతర బలహీనవర్గాల వారు ప్రభుత్వం పంచిన భూములపైనే ఆధారపడి ఉండడానికి కారణం వీరికి సొంత భూములు లేకపోవడమే. 2005 ప్రభుత్వ లెక్కల ప్రకారం దళితుల చేతుల్లో ఉన్న మొత్తం భూమి 28 లక్షల ఎకరాలు కాగా, దీనిలో సుమారు 14 లక్షల ఎకరాలు ప్రభుత్వం వివిధరూపాల్లో పంపిణీ చేసినదే. మొత్తం ప్రభుత్వ భూములున్న దళితులు 7 లక్షల మంది ఉంటే, సాగుదార్లుగా 6 లక్షల మంది మాత్రమే ఉన్నారు. అంటే వారి భూమి వారి చేతుల్లో లేదని, అది అన్యాక్రాంతమై వారు రోజువారీ కూలీలుగానే మిగిలిపోయారని తెలుస్తోంది.

ఆదివాసులు – భూ పరాయీకరణ

1996 పిసా చట్టం (పంచాయితీ రాజ్ ఎక్స్‌టెన్షన్ టు ది షెడ్యూల్డ్ ఏరియాస్ యాక్ట్) 2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు చేయబడ్డాయి. అయినప్పటికీ పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఆదివాసులు రోజు రోజుకు భూమికి దూరం అవుతున్నారు. మరో వైపున సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనా అమలుకు, వనరులు కొల్లగొట్టడానికి షెడ్యూల్డ్ ఏరియాలు కేంద్రాలుగా మారడం వల్ల రాజ్యాంగం (5వ షెడ్యూల్) రక్షణ కూడా ఎగతాళి అయింది. భూమి 50 నుంచి 70 శాతం ఆదివాసేతరుల అధీనంలో ఉంది. కోనేరు కమిటీ '48 శాతం భూమి నేడు గిరిజనేతరుల చేతుల్లో ఉంది. ప్రతి సంవత్సరం వందలాది ఎకరాల భూమి గిరిజనేతరుల చేతుల్లోకి పోతుంది. గట్టి పాలన చర్యలు తీసుకోకపోతే, కొంతకాలానికి గిరిజనుల చేతుల్లో భూమి లేకుండా పోయే ప్రమాదం ఉంది' అని చెప్పింది. దేశంలోని 5వ షెడ్యూల్ ప్రాంతాలలో మరెక్కడా లేని విధంగా ఇక్కడ 1/70 చట్టం ఉన్నప్పటికీ, ఆ చట్టం కింద నమోదైన కేసులలో 50 శాతం గిరిజనేతరులకే అనుకూలంగా పరిష్కారమైనాయి. 1970ల తర్వాత పూర్వ ఖమ్మం జిల్లాలోని ఆదివాసుల భూమి 7,71,605 ఎకరాలు ఉండగా 4,07,368 ఎకరాలు అంటే 52.93 శాతం భూమి అన్యాక్రాంతం అయింది. మొత్తంగా ఆదివాసీల భూమి రోజురోజుకు వారి చేతుల నుండి దూరమవుతుంది. ఒక ఉట్నూరులోనే 21 వేల ఎకరాల గోండుల భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారని స్వయాన ప్రభుత్వం ఏర్పాటు చేసిన గిరిగ్లాని కమీషన్ తన నివేదికలో పేర్కొంది.' (దున్నేవారికే భూమి ఒక్కటే విముక్తి లేదు. సిపిఐ మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ, 2015)

ఉట్నూర్, భద్రాచలం ప్రాంతాల్లోకి 111 శాతం వలసలు పెరిగాయి. ఏటూర్ నాగారం, ములుగు, ఇల్లందు, నర్సంపేట ఆదిలాబాద్, అచ్చంపేట మొదలగు డివిజన్లలో 'స్వతంత్ర జీవితం గడిపిన ఆదివాసులు పరాధీనులుగా మార్చివేయబడ్డారు. 1976లో ఇందిరాగాంధి రాజకీయ ప్రయోజనార్థం లంబాడీలను ఎస్‌టి జాబితాలో చేర్చడం వల్ల లంబాడీల కన్న వెనుకబడ్డ తెగలు ఏ రంగంలోనూ వీరితో సమానంగా నిలదొక్కుకో లేకపోవడానికి దారితీసింది. మహారాష్ట్ర నుండి వలస వచ్చిన లంబాడీల లోని సంపన్నవర్గం అతికొద్ది మంది గిరిజనేతర ఆధిపత్య శక్తులతో కలిసి ఆదివాసులు పోరాడి సాధించుకున్న హక్కులు పొందడంలో దళారీలుగా మారినారు. స్థూలంగా ఆదివాసీ ప్రాంతాలలో భూ పరాయీకరణకు మూలకారణం ఆధిపత్య వర్గాల చొరబాటుకు పాలకుల ప్రోత్సాహమే.

దీనిని అంగీకరిస్తూ కోనేరు రంగారావు భూ కమిటీ నివేదిక ఇలా పేర్కొంది. 'ఆదివాసీ భూముల పరిరక్షణకు శక్తివంతమైన సాధనంగా ఉండవలసిన ఎల్‌టిఆర్ చట్టం నిరుపయోగంగా మారింది. వాస్తవం ఏమిటంటే ఎల్‌టిఆర్ చట్టం కింద నమోదైన 70,183 కేసులకు (3,15,132 ఎకరాలు) గానూ 33,073 (1,33,636 ఎకరాలు) కేసులు మాత్రమే గిరిజనులకు అనుకూలంగానూ, 33,319 (1,62,839 ఎకరాలు) కేసులు గిరిజనేతరులకు అనుకూలంగానూ పరిష్కరించినారు. చట్టంలో నిర్దిష్టమైన ప్రొవిజన్స్ ఉన్నప్పటికీ గిరిజనేతరులే ఏ విధంగా లబ్ధి పొందుతున్నారో ఇది తెలియ జేస్తుంది.

'1990 నాటికి ఒక్క ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసుల భూములను ఆక్రమించుకున్న వందల, వేల ఎకరాల భూస్వాములు 60 మందికి పైగానే ఉన్నారని అంచనా. వంద సంవత్సరాల క్రితం వెలమలు, కాపు, మరాఠీలు, బ్రాహ్మణులు, కోమట్లు, ముస్లింలు, వాణిజ్య పరస్పర విషయాలలో ప్రవేశించి గ్రామాలనే స్వాధీనంలోకి తెచ్చుకున్న ఉదాహరణ ఆదిలాబాద్ జిల్లాలో చూడొచ్చు.' (పేజీ 28, భూ పోరాటంలో హస్తినా వక్రీకరణలు, పరమేశ్వర్, విరసం ప్రచురణలు, 2002 ...) కులాల్లోని సంపన్న వర్గాలే ఇప్పుడు అన్ని రంగాలను శాసిస్తున్నాయి. స్థూలంగా లక్షల ఎకరాల భూమి గిరిజనేతర భూస్వాముల చేతుల్లో చట్ట విరుద్ధంగా వున్నది. 2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం

ఆదివాసులకు భూయాజమాన్యం కల్పించాల్సి ఉండగా వారిపై కేసులు పెట్టి భూములు గుంజుకునే స్థితి భూపరాయీకరణ పరాకాష్టకు చేరిన స్థితిని సూచిస్తున్నది.

దేశంలో 2016 జూన్ 30 నాటికి 41,82,643 దరఖాస్తులు అటవీ హక్కుల చట్టం కింద స్వీకరించబడ్డాయి. వీటిలో 40,72,161లు వ్యక్తిగతమైనవిగానూ, 1,10,482 కమ్యూనిటీ దరఖాస్తులు ఉన్నాయి. కాని కేవలం 16,35,469 వ్యక్తిగతమైన 44,551 కమ్యూనిటీ హక్కుల పత్రాలు కలిపి మొత్తంగా 16,79,920 పట్టాలు మాత్రమే మంజూరు చేయబడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో జూన్ 30, 2016 నాటికి 2,11,973 మంది వ్యక్తిగత, 3769 కమ్యూనిటీ దరఖాస్తులతో కలిపి 2,15,742 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. వీటిలో 99,486 వ్యక్తిగతమైన 761 కమ్యూనిటీ అప్పుపత్రాలతో కలిపి 1,00,247 హక్కుల గుర్తింపు పత్రాలు మాత్రమే మంజూరు చేయబడ్డాయి. 99,377 దరఖాస్తులు తిరస్కరించ బడ్డాయి. పట్టాలు పొందిన భూములు ఎకరాలలో పరిశీలిస్తే 8,18,090 ఎకరాల భూమి వ్యక్తిగత హక్కుల కింద 12,74,327 ఎకరాలు కమ్యూనిటీ హక్కుల కింద కలిపి 20,92,418 ఎకరాలు కేటాయించబడ్డాయని ప్రభుత్వ అధికారిక గణాంకాలు చెపుతున్నాయి. 'గిరిజన భూములు గిరిజనేతరులు ఆక్రమించకూడదని, గిరిజనులకు గిరిజనేతరులు ఇచ్చిన అప్పులన్ని రద్దు చేయబడతాయని, గిరిజనులలో ప్రబలిన అసంతృప్తి పోరాటాలను, చల్లార్చుటకు సర్కార్ చట్టాలు చేసి ప్రకటించినా ఆ గిరిజన సంక్షేమ చట్టాలు ఏవీ అమలు కాలేదు సరికదా మరింత కట్టుదిట్టంగా దోపిడీకి గురి అవుతున్నారు.' (పేజీ 79, జగిత్యాల జంగల్‌మహల్. విప్లవోద్యమ చారిత్రక రచనలు, విరసం, ఏప్రిల్, 2012)

2006 అటవి హక్కుల చట్టం ప్రకారం తమకు పట్టాలివ్వాలని ఏటూరునాగారం ఐటిడిఏ (గిరిజన సమగ్ర అభివృద్ధి సంస్థ) పరిధిలో పదిహేడు మండలాలకు చెందిన 155 గ్రామాలలో 32,755 మంది హక్కుదారులు పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 17,252 మందికి పట్టాలివ్వకుండా అటవి హక్కుల కమిటీ తిరస్కరించింది. అక్కడి నుండి సబ్‌డివిజన్ కమిటీ స్థాయికి వెళ్లే సరికి మరో 3939 దరఖాస్తులు తిరస్కరించబడినాయి. మళ్లీ రెండవసారి కూడా 7242 మంది పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రెండు దశలలోనూ 50 శాతం మందికి కూడా అటవి హక్కుల పట్టాలు అందలేదు. గత సంవత్సరం ఖమ్మం, వరంగల్ జిల్లాలోని ఫారెస్టు అధికారులు సృష్టించిన బీభత్సానికి రైతాంగం కేసులకు దాడులకు గురైనారు. తిరిగి ఈ ఏడాది మళ్లీ హరితహారం పేరుతో పోడు భూములపై తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా రైతాంగాన్ని భయభ్రాంతులకు గురిచేస్తూ పచ్చని పంటపొలాలను అర్ధరాత్రులలో దున్నిస్తున్నది. రైతాంగానికి భూమిపైగల హక్కులను కాలరాస్తున్నది.

భూ నిర్వాసితం – రాజ్య విధానం

అభివృద్ధి పేరుతో భారీ కారిడార్లు, మౌలిక వసతుల ప్రాజెక్టులు, డ్యాములు, హైవే రోడ్లు, ప్రత్యేక ఆర్థిక మండళ్లు, ఓపెన్ కాస్ట్‌లు, మైనింగ్ జోన్లు, నగరీకరణ, పార్కులు, అభయారణ్యాలు, పర్యాటక కేంద్రాలు మొదలైన రూపాలలో ప్రజలు తమ ఆవాసాలను వదిలి భూములు ఖాళీ చేయవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో ఉన్నవాళ్ల వలసలను అరికట్టాలనే ఉద్దేశంతో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇది ప్రవేశపెట్టినప్పటికీ కూడా, ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుండి లక్షలాదిగా వలసపోతున్నారనేది వాస్తవం. వలస పోవడం ఏదో బాగా సంపాదించుకోవడానికి కాదు. కడుపు చేతబట్టుకు పోతున్నారు. అక్కడ అనేక ఇక్కట్లకు లోనవుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత పాలకుల విధానాన్ని కొనసాగించడం మూలంగా అభివృద్ధి ముసుగులో పెద్దఎత్తున సాగిస్తున్నటు వంటి జీవన విధ్వంసం సామాన్య ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇందుకు వేరు వేరు రూపాలలో చట్టాలను, జిఒలను ఉపయోగించుకుంటూ రాష్ట్ర పాలకులు ప్రజలను భూముల నుండి బయటకు నెట్టివేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం జిఒ 41, 123ల ద్వారా ఓపెన్‌కాస్టు, సాగునీటి ప్రాజెక్టులు, హరితహారం, రోడ్ల నిర్మాణం, ఫార్మా కంపెనీలు, సెజ్‌లు మొదలైన వాటికింద రైతాంగం పెద్ద ఎత్తున నిర్వాసితులైతున్నారు. 'పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానమంటే వనరులను వ్యక్తుల మధ్య పునః పంపిణీ చేయడంలో మార్కెట్లు ప్రధాన పాత్ర వహించే ఉత్పత్తి విధానం. తొలినాటి ప్రణాళికలలో అభివృద్ధి అనేది ఒక పరివర్తన క్రమంగా రాజ్యపు కర్తవ్యాలలో ఒకటిగా ఉండింది. కాని కాలం గడిచిన కొద్దీ, ఆ పరివర్తనా క్రమం పూర్తి కాకుండానే, అభివృద్ధి స్థానాన్ని వృద్ధి ఆక్రమించింది. రాజ్యం స్థానాన్ని మార్కెట్ ఆక్రమించింది.' (పేజీ 239 మార్క్సిస్టు తత్వశాస్త్రం. న్యూ విస్టాస్ పబ్లికేషన్స్). వృద్ధి అంటే నిజమైన అర్థం పెట్టుబడిదారుల భూస్వాముల అభివృద్దే. దానికి అవసరమైన భూములను తీసుకోవడమే. విధాన నిర్ణయాల మీద కార్పొరేట్ వ్యవసాయం అనే భావన రాజ్యం చేస్తోంది. కార్పొరేట్ పెట్టుబడికి తలుపులు బార్లా తెరిచి పెడుతోంది. 'భూపరిమితి చట్టాలకు సవరణ చేసో, రద్దు చేసో, కార్పొరేట్లకు మార్గం సుగుమం చేస్తోంది. రైతులు ఉత్పాదకాలను కొనడంలో, ఉత్పత్తులను అమ్మడంలో కార్పొరేట్లపైనే పూర్తిగా ఆధార పడేటట్టు ప్రభుత్వం చేసింది. ప్రత్యేక ఆర్థిక మండలాల చట్టం చేసి వ్యవసాయ భూములను ఆక్రమించడానికి అవకాశం కల్పించింది. రైతాంగాన్ని తమ భూముల నుంచి బేదఖలు చేస్తోంది. ప్రభుత్వ ఆశిస్సులతో, ప్రోత్సాహంతో కొత్త జమీందారీలు తయారవుతున్నాయి.' (201, ప్రపంచీకరణ – వ్యవసాయరంగం. ప్రొ. కె.ఆర్. చౌదరి)

నయా భూస్వాములను తయారుచేయడానికి రాజ్యం అనేక పాత కొత్త వాదనలు ముందుకు తెస్తుంది. 1) భూమిపై రాజ్యానికి సుప్రీం టైటిల్ వుంది. అదే 'ఎమినెంట్ డొమైన్' అనే భావన 2) ప్రజా ప్రయోజనాల కోసం వ్యక్తులకు ఇదివరకు ఇచ్చిన 'శాశ్వత' (సెటిల్‌మెంట్) హక్కులను రద్దు చేసి భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. 3) భూమిని స్వాధీనం చేసుకొనే సమయంలో 'ఆసక్తిగల' వ్యక్తులు ఎవరైనా వచ్చి నష్టపరిహారానికి దరఖాస్తు చేయవచ్చు. 4) దరఖాస్తుదారులలో ఎవరు అర్హులు అన్నది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. 5) నష్టపరిహారపు అంచనా, చెల్లించే పద్ధతిని ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. 1894 నాటి చట్టాన్నే తిరిగి ఏదో ఒక రూపంలోఅమలు చేస్తూనే ఉన్న రాజ్యానికి భూమి, సహజ

సంపదపై అపరిమిత అధికారంకోసం మరింత కఠినమైన చట్టాలు అవసరమైనాయి. ఇటీవల కాలంలో మోదీ సర్కారు ఇలాంటి చట్టం కోసం ప్రయత్నం చేసి ప్రజల ప్రతిఘటనతో తాత్కాలికంగా వెనక్కి తగ్గింది.

వాల్టర్ ఫెర్నాండేజ్ అధ్యయనం ప్రకారం 1951-1990ల మధ్యలో నిర్వాసితులైనవారు 2.13 నుండి 3.5 కోట్లమంది. అందులో 40 శాతం మంది ఆదివాసీలే. వివిధ రకాల విధ్వంసం ద్వారా నిర్వాసితులవుతున్న వారిలో ప్రధానంగా ఆదివాసీలు, దళితులు, ఇతర వెనుకబడిన కులాలే అధికంగా ఉన్నారు. ప్రభుత్వాల అప్రజాస్వామిక విధానాలు, భూ ఆక్రమణల మూలంగా మిగులు భూములు పంచాలనే డిమాండ్ చేయవలసిన చోట కనీసం మా భూములు మాకు ఉంచండనే పరిస్థితి దాపురించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సేకరించే భూముల వివరాలు - వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు 131 చోట్ల 59,013 ఎకరాలు. ఇవి కాక తెలంగాణ ఐఐసి సేకరించింది 1,46,590 ఎకరాలు. తెలంగాణలో సేకరించిన మొత్తం భూమి 3,99,537 ఎకరాలు. ఓపెన్‌కాస్టు, మల్లన్న సాగర్, హరితహారం లాంటి పేర్లమీద లక్షలాది ఎకరాలు ప్రభుత్వం కబ్జా చేయాలని చూస్తుంది. భూ సాధన కోసమే కాదు, ఉన్న భుముల పరిరక్షణ కోసం పోరాడవల్సిన అవసరం ఉన్నది.

వ్యవసాయ సంక్షోభం సామ్రాజ్యవాద దళారీ పాలకుల కుట్ర

భూస్వామ్య వ్యవస్థ స్థానంలో పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు వచ్చాయి కనుక భూ పంపకానికి అంతగా ఆవశ్యకత లేదనే సూత్రీకరణలు చేస్తున్న వారిని కూడా మనం చూస్తున్నాం. ఈ ప్రచారాన్ని పాలకులు పెంచిపోషిస్తున్నారు. భూమి ఉత్పత్తి సాధనం అది పంపిణీ చేయడమంటే అధికార మార్పిడి అనే అర్థంలో చూడాలి. భూ సంస్కరణలు అమలు చేయని పాలకులు దాని ప్రాధాన్యతను తగ్గించే ప్రచారాన్ని ప్రోత్సహిస్తున్నారు. వాస్తవంగా పాలక వర్గాలు గతంలో ఎన్నడూ లేనంత దూకుడుగా భూమిపై తమ పట్టును పెంచుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందుకు అనుగుణమైన భూ దోపిడీ చట్టాలను కూడా తీసుకొస్తూనే ఉన్నాయి,

తెలంగాణలోని 33 లక్షల కుటుంబాలకు భూమి లేదు. 21 శతాబ్దంలో భూమి పంపకం గురించి డిమాండ్ చేయడం అర్థంలేని పనని ఉపాధి అవకాశాలు పెరిగాయని కొందరంటున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి 'చిన్న, సన్నకారు, కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయ రంగంలో సంక్షోభం ఇక తగ్గే అవకాశమే లేదు. కనుక కార్పొరేట్ వ్యవసాయ దశలో భూ పంపకం అనే మాట మరచిపోవాలి. భూమి పంచినా రైతు స్వతంత్రంగా వ్యవసాయం చేసుకొని జీవించే పరిస్థితిలేక ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుంది. అలాంటప్పుడు భూ పంపకం చేయాలనే డిమాండ్ ఎందుకు? కూలీలు కనీసం వలసపోయి ఏదో ఒక బతుకీడుస్తున్నారు. కాని రైతులే చస్తున్నారు కదా!' అనే వాదన చేసేవారూ ఉన్నారు. వీరి వాదన ప్రకారం అయితే ఈ నేటి రైతే రేపటికి ప్రాణాలు కోల్పోబోయే మనిషన్న మాట. కాని ఇది సరైనది కాదు పైగా ఈ వాదన పాలక వర్గాలకు లాభం చేస్తుంది. ఆలోచించవలసింది ఏమిటంటే గత 25 సంవత్సరాలలో చావులోనికి నెట్టబడ్డ వ్యాపారస్తులు, మార్కెట్ దళారులు ఎంతమంది ఉన్నారు? రైతులే చనిపోవాల్సిన స్థితి ఈనాడు వ్యవసాయరంగంలో ఉన్న సంక్షోభాన్ని వెల్లడి చేస్తున్నది. సంక్షోభం అంటే రైతులు అప్పుల్లో మునిగిపోవడం కాదు అని అర్థం.

'న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2004లో వ్యభిచారిణల్లో 70 శాతం మంది వ్యవసాయ కుటుంబాల నుండే వచ్చారని తెలిపింది. ఎంత అవమానకరం! ఎంత దిగజారుడుతనం! వ్యవసాయ సంక్షోభం మానాన్నే కాదు, ప్రాణాలను కూడా తీసింది, తీస్తోంది. (పేజీ నెం. 1 వ్యవసాయం - ప్రపంచీకరణ. కె.ఆర్. చౌదరీ)

రైతులకు కావలసిన విత్తనాలు 30 శాతం-బహుళజాతి కంపెనీల చేతుల్లో ఉన్నాయి. ఎరువులు 50 శాతం వారి చేతుల్లో ఉన్నాయి. పురుగు మందులు 90 శాతం వారి చేతుల్లో ఉన్నాయి. ఈ కంపెనీలపై ప్రభుత్వానికి ఏ విధమైన నియంత్రణ లేదు. లేకపోగా ప్రపంచీకరణ విధానంలో భాగంగా వీటిని ప్రభుత్వం తీసుకొని అమలు చేస్తున్నది. ఇవి మన రైతులకు, మన ప్రజానీకానికి అనుకూలంగా ఉండే విధానాలు కావు. వ్యవసాయరంగంపైన పెట్టే ఖర్చులను తగ్గించమని ప్రపంచ బ్యాంక్ చెపుతున్నది. సామ్రాజ్యవాద దేశాలు 70-80 శాతం సబ్సిడీలు తమ దేశాల్లో ఇస్తుండగా ఈ దేశంలో ఉన్న 45 శాతం సబ్సిడీలు కూడా తొలగించమని ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశిస్తోంది.

వ్యవసాయరంగంలో పెట్టుబడులు తగ్గాయి. ప్రణాళిక బడ్జెట్ కేటాయింపులు తగ్గిపోతున్నాయి. ఉద్దేశపూర్వకంగా వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత తగ్గిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ, వ్యవసాయం పైన ఆధారపడుతున్న అసంఖ్యాకమైన ప్రజలను ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ప్రభుత్వ విధానాల మూలంగా వ్యవసాయ ఉత్పాదకాల ధరలన్నీ పెరిగాయి. పంటల మద్దతు ధరలు కావాల్సినంతగా పెరగలేదు. అందువల్ల, రైతుల ఆదాయాలు తగ్గాయి. భారీ నష్టాలతో వ్యవసాయం చేస్తున్నారు. 'వాళ్ల మూలెక నలభై మంది పేదరికంలో ఉన్నారని చెప్తూ ఉంటే సురేష్ టెండుల్కర్ అనే ప్లానింగ్ కమిషన్ సభ్యుడు 40 శాతం కంటే ఎక్కువగ పేదరికం ఉంది అన్నారు. ఎన్.సి సక్సేనా 60 శాతం మన దేశంలో దారిద్ర్యం ఉందని అన్నారు. అక్షయ సేన్ గుప్తా అనే ఆయన అసంఘటిత కార్మికుల స్థితిగతులను అధ్యయనం చేస్తే 70 కోట్ల మంది ప్రజలు- ముఖ్యంగా అసంఘటిత రంగంలో ఉన్నవారు, ఎక్కువగా వ్యవసాయ రంగంలోను వారు రోజుకు 20 రూపాయల కంటే తక్కువ వేతనం పొందుతున్నారన్నారు.' (పేజీ 193 ప్రపంచీకరణ - వ్యవసాయరంగం. కె.ఆర్ చౌదరి)

భూసంస్కరణలు వాటంతటవే (భూ పంపిణీకి మాత్రమే కట్టుబడి ఉంటే) సమస్యకు శాశ్వత పరిష్కారం కాజాలవు. రైతులకు ఉపయోగప సంస్థాగతమైన, మౌలిక వసతులు కల్పించే సమగ్రమైన వ్యావసాయి సంస్కరణల కార్యక్రమం చేపడితే తప్ప సంస్కరణలకు అర్థం ఉండదు. వాస్తవంగా రైతాంగానికి స్వతహాగా ఉన్న భూమి కాని, ప్రజా పోరాటాలలో సాధించుకున్న భూములు కాని లేదా కంటి తుడుపుగా ప్రభుత్వాల 'ఇచ్చిన భూమి రైతులు నిలబెట్టుకోలేని పరిస్థితి, నిలబెట్టుకున్నా ఉత్పత్తి సాధించలేని పరిస్థితి, నిలబెట్టుకుని ఉత్పత్తి సాధించినా మిగులు ఉత్పత్తిని తయారు చేయలేని పరిస్థితి ఉండడంతో భూ పంపకాలు నిరర్థకం అనే అభిప్రాయం ఏర్పడింది'. (పేజి. 218 కొత్త చూపు , ఆర్.ఎస్. రావు

భూమి విలువ విపరీతంగా రోజు రోజుకు పెరుగుతుంది. అయినప్పుడు భూపంపకానికి ప్రాధాన్యత లేదనడం, భూమి ద్వారా లాభదాయకమైన ఉత్పత్తి సాధ్యం కాదని చెప్పడం అంటే పాలకవర్గాల వైఫల్యాలను సమర్థించి వారి వాదనను పరోక్షంగా అంగీకరించడమే అవుతుంది.

'ఒకప్పుడు ఆధిపత్య వర్గాల చేతిలో వ్యవసాయం ఉన్నపుడు అది లాభదాయకమైంది. ఇప్పుడు వ్యవసాయం అంటేనే అనివార్యమైన స్థితిలో ఉన్నవారే చేసేస్థితి' ఎందుకు ఏర్పడిందో రానున్న కాలంలో ప్లాంటేషన్, హార్టికల్చర్, ఆక్వఫామ్ లాంటి రూపాలలో కార్పొరేట్ వ్యవసాయం మళ్లీ బడా బడా కంపెనీలకు ఎలా లాభాలు చేకూర్చనున్నాయో అనేక విశ్లేషణలు వస్తున్నాయి. ఈ విషయంపై జరిగిన సూత్రీకరణలకు, వాదనలకు తగిన జవాబులు కూడా ఇప్పటికే వచ్చాయి. అయినప్పుడు భూపంపకానికి ప్రాధాన్యత లేదనడం, భూమి ద్వారా లాభదాయకమైన ఉత్పత్తి సాధ్యం కాదని చెప్పడం అంటే పాలకవర్గాల వైఫల్యాలను సమర్థించి వారి వాదనను పరోక్షంగా అంగీకరించడమే అవుతుంది. తెలంగాణ ప్రభుత్వం ఎకరాకు 32 లక్షల సబ్సిడీ ఇచ్చి (హైద్రాబాద్ చుట్టూ వంద కిలోమీటర్ల పరిదిలోగల రైతులకు మాత్రమే. పేద రైతుకు బలవంతపు మరణానికి పాల్పడితే నష్టపరిహారానికి డబ్బు లేదనే పాలకులు 500 కోట్లు రెండేళ్లలో గ్రీన్ హౌస్ కల్టివేషన్‌కు కేటాయించారు) ప్రోత్సహిస్తున్న గ్రీన్‌హౌస్ వ్యవసాయం ఒక సూచికగా అర్థం చేసుకోవాలి.

భూమి ఉన్నంత వరకు భూమిపై హక్కుకోసం పోరాటం ఉంటుంది

దున్నేవారికే భూమి – నినాదానికి చారిత్రకత ఉందా అని ప్రశ్నించిన రమేష్ పట్నాయక్, సాగుతున్న భూ పోరాటాలను, భూ నిర్వాసిత వ్యతిరేక పోరాటాలనే కాదు భూమితో మనిషికున్న సంబందాన్ని కూడా సరిగ్గా అర్థం చేసుకోలేదు.

'ఒక రైతు తరతరాలుగా భూస్వామి భూమిని కౌలుకు చేస్తూ ఉన్నట్లయితే, ఆ భూమి మీద రైతుకు వారసత్వపు హక్కుతో కూడిన సాగు హక్కు ఉన్నట్లయితే, ప్రతి పంటలో కొంతభాగం, సగం లేదా మూడవ వంతు భూస్వామికి కౌలు/శిస్తుగా చెల్లించడం చాలా కష్టమనిపిస్తుంది. అటువంటి రైతులకు ఆ భూమి తమదే అయిపోతే, కౌలు చెల్లించనవసరం లేకపోతే బాగుంటుందనే కోరిక బలీయంగా ఉంటుంది. ఈ రైతు దున్నేవారికే భూమి అనే నినాదానికి బాగా స్పందిస్తాడు. అది న్యాయమని భావిస్తాడు. అందుకోసం సరియైన నాయకత్వం ఉంటే ప్రాణాలకు తెగించైనా పోరాడుతాడు. మరి ఇప్పటి పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నంగా ఉంది. కౌలుకు చేస్తున్న రైతు ఆసామితో ఏ సంవత్సరానికా సంవత్సరం ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంటాడు. యజమాని రైతులను మారుస్తూ ఉంటాడు. తరతరాలుగా గాని, సంప్రదాయంగా గాని ఆ భూమిపై రైతుకు ఎటువంటి సాగు హక్కులు ఉండవు. ఆ భూమి చట్టపరంగా, వస్తుపరంగా ఆసామి ప్రైవేట్ ఆస్తి, ఆ భూమి తనది కావాలని రైతు ఎంత మాత్రమూ ఆశించడు. అటువంటి ఆలోచన అనైతికమని భావిస్తాడు. అందుకే ఈ ఆధునిక కౌలుదారులు దున్నేవారికి భూమి అన్న నినాదానికి కనీసంగా స్పందించరు. అది సాధ్యమని నమ్మరు. కౌలు రేట్లు తగ్గించాలి. కౌలుదార్లకు ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులపై సబ్సిడీలు, సంస్థాగత రుణాలు ఇవ్వాలన్న డిమాండ్లకు మాత్రమే స్పందిస్తారు. అందుకే 'దున్నేవారికే భూమి' నినాదానికి చారిత్రక సందర్భం ఉందా అన్న ప్రశ్న తలెత్తుతుంది.' (పేజీ 27, 28 భారత వ్యవసాయ రంగంలో భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలు ఏ స్థాయిలో ఇంకా కొనసాగుతున్నాయి? రమేష్ పట్నాయక్, మార్చి 2013, లెఫ్టిస్ట్ స్టడీ సర్కిల్, గుంటూరు, హైదరాబాద్)

దున్నేవారికే భూమి – నినాదానికి చారిత్రకత ఉందా! అనే వాదనను వివిధ రూపాలలో చేసే అనేక మంది వాస్తవంగా ఈ వాదన పరోక్షంగా సారాంశంలో పేదలకు రైతులకు భూమిపై హక్కు అవసరం లేదనే వాదన చేస్తున్న దళారీ పాలక రాజ్యానికే దోహదం చేస్తుంది.

'వాస్తవానికి వర్ధమాన దేశాలలో నేటి ఆర్థిక వ్యవస్థలు ఏవీ పూర్తి స్థాయి పెట్టుబడిదారీ ఉత్పత్తి వ్యవస్థలు కావు. ప్రత్యేకించి వ్యవసాయరంగంలో ఇది మరింత వాస్తవం. ఈ రంగంలో పెట్టుబడిదారీ పూర్వ సంబంధాలు, పెట్టుబడిదారీ పరివర్తనా దశ సంబంధాలు బలంగా నెలకొని ఉన్నాయి. ఏ మాత్రం శ్రమ చేయకుండా ఆదాయం పొందే భూస్వామ్య విధానం, చిన్న తరహా కౌలు విధానం, భూదాన, కట్టుబానిస శ్రమ, వడ్డీ వ్యాపారుల పెత్తనం లాంటివి కొనసాగుతున్నాయి. ఇవన్నీ అంతకు ముందు ఉన్న పెట్టుబడిదారీ పూర్వ సంబంధాల పునాదిపైన ఆధారపడి వాణిజ్యీకరణ, మార్కెట్ కోసం ఉత్పత్తి ప్రభావంచే రూపుదిద్దుకున్నాయి. వాణిజ్యీకరణ, మార్కెట్ కోసం ఉత్పత్తి అనేవి వలసపాలనా కాలంలోను, స్వాతంత్ర్యానంతర కాలంలోను చోటు చేసుకున్నాయి.

వెనుకబడిన వ్యవసాయం గురించి అధ్యయనం చేసే నేటి మేధావులు మార్పు చెందిన పెట్టుబడిదారీ పూర్వ సంబంధాల గురించి నొక్కి చెప్పినప్పటికీ వాటిని విశ్లేషించగలిగిన సైద్ధాంతిక సరంజామా వారివద్ద ఉండడం లేదు. చివరికి వారు అసంబద్ధమైన సూత్రీకరణలకు చేరుకుంటున్నారు. చిన్నతరహా ఉత్పత్తిని, భూస్వాముల ఆధిపత్యం కింద కౌలు రైతుల చిన్న తరహా ఉత్పత్తిని వివరించేప్పుడు ఆయా అంశాల సారాంశాన్నిబట్టి వారు నయా ప్రజాకర్షక, నయా సంప్రదాయ ఆర్థిక సిద్ధాంతాలను ఆశ్రయిస్తున్నారు.' (పేజీ 10, మార్క్సిస్టు మహానేతల రచనల్లో వ్యవసాయ సమస్య, ఉత్సా పట్నాయక్ ప్రజాశక్తి, హైదరాబాద్ జులై, 2013)

'సంక్షిప్తంగా చెప్పుకోవాలంటే ప్రకృతికి మానవుడికి మధ్య జరిగే సంఘర్షణ ఫలితంగానే ఉత్పాదకశక్తి, ఉత్పత్తిశక్తులు అభివృద్ధి చెందుతాయి. ప్రకృతిని స్వాధీనంలోకి తీసుకోవడం, అది విధించే పరిమితులలోనే స్వాధీనం చేసుకోవడం అంటే సంపదని, ఆస్తిని పెంపొందించుకోవడమే. శ్రమ విభజన ఈ క్రమానికి కారణమూ, ఫలితమూ కూడా. ఈ అభివృద్ధివల్లే ఆస్తి సంబంధాలలోనూ, ఆస్తి రూపాలలోనూ కూడా మార్పులు వస్తాయి. ఇక్కడ కూడా మార్పులు సంఘర్షణ ఫలితంగానే వస్తాయి. పాత రకం సంబంధాలకి కొత్తరకం సంబంధాలకి మధ్య సంఘర్షణ ఫలితంగా సామాజిక మార్పు సాధ్యమవుతుంది' (పేజీ 239, మార్క్సిస్టు తత్వశాస్త్రం. న్యూ విస్టాస్ పబ్లికేషన్స్). అసమానత ఉన్నంతవరకు పోరాటం తప్పక ఉంటుంది. మళ్లీ మళ్లీ ఎన్నిసార్లు అణిచివేతకు గురైనా భూమి ఉన్నంతవరకు భూమికోసం పోరాటం లేచివస్తూనే ఉంటుంది.

(2017 ఆర్‌ఎస్ రావు స్మారక సదస్సులో సమర్పించిన పత్రం)

(రచయిత తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షులు)

క్యూబా విప్లవ నేత ఫిడెల్ కాస్ట్రో

క్యూబాలో బటిస్టా కొనసాగించిన దోపిడీ పై దండెత్తి అమెరికా సాగించిన దుర్మార్గాలను ఎదురొడ్డి క్యూబా ప్రజలను విప్లవం వైపు మళ్లించి ప్రజల జీవితాల్లో మౌలికమైన మార్పుకు కాస్ట్రో చేసిన కృషిని వివరిస్తున్నారు సంతోష్

క్యూబా విప్లవ నేత ఫిడెల్ అలెజాండ్రో కాస్ట్రో రూయిజ్ నవంబర్ 25 రాత్రి 10.29 గంటలకు రాజధాని హవానాలో తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో క్యూబా కన్నీరు మున్నీరవుతోంది. ఆయన వయస్సు 90 ఏళ్లు. కాస్ట్రో తాడిత పీడిత వర్గాల ప్రతినిధి, విప్లవం ముద్దు బిడ్డ, అగ్రరాజ్య అమెరికాకి సింహస్వప్నం. అమెరికా సామ్రాజ్యవాదం నుంచి క్యూబాకు విముక్తి సాధించిన ఉద్యమనేత, విముక్తి ఉద్యమాలకు స్ఫూర్తి ప్రధాత. క్యూబా లాటిన్ అమెరికాలో చిన్న ద్వీపం అమెరికాకు 90 మైళ్ల దూరం ఉండి స్పెయిన్ దేశపు వలసగా 1898 వరకు ఉంటూ నిత్యం దోపిడీకి గురి అవుతుండేది. స్పానిస్ అమెరికా యుద్ధం తరువాత 1898లో అమెరికా సైన్యం జోక్యం చేసుకుంది. ఆ తర్వాత అమెరికన్ కార్పొరేట్లు, వ్యాపార సంస్థలు క్యూబాలో ప్రవేశించాయి. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలను అమెరికా తన గుప్పిట్లో పెట్టుకుంది. అమెరికా బంటు జనరల్ ఫుల్‌గెన్సియా బటిస్టాను 1952లో క్యూబా పాలకునిగా చేసింది. బటిష్టా నాయక్వంలోని నియంతృత్వ ప్రభుత్వం కూడ అమెరికా కనుసన్నల్లో ఉండేది. ప్రజా ప్రయోజనాల కోసం రాకుండా అమెరికా ఆర్థిక దోపిడీ లక్ష్యంగా నిర్మితమైన క్యూబా ఆర్థిక వ్యవస్థ దేశాన్ని పేదరికంలోకి నెట్టింది. దేశంలో ప్రజలు దారిద్ర్యం, నిరుద్యోగంలో చిక్కుకొని విలవిల్లాడారు.

కాస్ట్రో ఆగస్ట్ 13, 1926న క్యూబాలో జన్మించాడు. చిన్నతనం నుంచే విప్లవ భావాలను పుణికిపుచ్చుకున్న కాస్ట్రో పదమూడేళ్ల వయస్సులోనే తండ్రి వ్యవసాయ క్షేత్రంలో సమ్మెను నిర్వహించాడు. ఆయన సామాజిక ఆచరణ విద్యార్థి దశలో 'ఆర్థోడాక్స్' పార్టీ సభ్యునిగా ప్రారంభమయింది. తల్లిదండ్రులిద్దరూ నిరక్షరాస్యులైనప్పటికీ, ఫిడెల్‌ను బోర్డింగ్ పాఠశాలకు పంపారు. ఫిడెల్ కాస్ట్రో తెలివైన - చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నాడు. హవాన వర్సిటీలో న్యాయ, సామాజిక శాస్త్రంలో పట్టా అందుకున్నారు. చదువు పూర్తయిన తరువాత హవానాలో న్యాయవాదిగా జీవితం ప్రారంభించాడు. నిరంతరం బీద-పేదల కేసులే వాదించడానికి ఒప్పుకోవడం వలన ఆర్థికంగా ఎదగలేక పోయాడు. ఈ నేపధ్యంలో క్యూబాలో నెలకొన్న ఆర్థిక అసమానతలను అర్థం చేసుకోసాగాడు. దేశాన్ని నియంత్రిస్తున్న అమెరికన్ వ్యాపారవేత్తల ఐశ్వర్యాన్ని, అంతస్తును అసహ్యించుకోసాగాడు. తిరుగుబాటు భావాలు పెరగసాగాయి.

కాస్ట్రో 21 సంవత్సరాల వయస్సులో, 1947లో క్యూబన్ పీపుల్స్ పార్టీలో సభ్యత్వం తీసుకున్నాడు. అవినీతికి, అన్యాయానికి, పేదరికానికి, నిరుద్యోగానికి, చాలీచాలనీ జీతభత్యాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆ పార్టీ భావాలు ఆయనకు నచ్చాయి. ఐదేళ్లలోనే, 1952లో, ఆ పార్టీ పక్షాన ఎన్నికలలో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయ్యే ప్ర... సహజంగా మంచి వాగ్ధాటి కలిగిన కాస్ట్రోకు పార్టీలో ... కల మద్దతు బాగా లభించింది. క్యూబన్ పీపుల్స్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్న తరుణంలో జనరల్ ఫుల్‌గెన్సియో బటిస్టా సైన్యం తోడ్పాటుతో అధికారాన్ని పూర్తిగా హస్తగతం చేసుకుని ఎన్నికలు కుట్ర పూరితంగా రద్దు చేసాడు. అమెరికా కంపెనీలతో బటిస్టా లాలూచి పడి దోపిడీలో భాగస్వామిగా మారాడు. ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి, ఆగ్రహం పెల్లుబికాయి. ఆ దశలో ... తిరగబడింది. శాంతియుత పద్ధతుల ద్వారా పరిపాలనలో మార్పు కోసం చేసిన కృషి విఫలమైంది. వృత్తిరీత్యా లాయరైన ఫిడెల్‌కాస్ట్రో ఆయన సోదరుడు రావుల్ కాస్ట్రో కోర్టుల ద్వారా చేసిన న్యాయపోరాటం, బటిస్టాను తొలగించమని చేసిన విన్నపం నిరాకరించబడింది. చట్టబద్ధమైన, శాంతియుత పోరాటం ద్వారా నియంతృత్వా... తొలగించడం అసాధ్యమని స్పష్టమైన తర్వాత ఫిడెల్ కాస్ట్రో సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చారు. ఆసమయంలోనే ప్రభవించిన విప్లవశక్తులు ఫిడెల్ కాస్ట్రో నాయకత్వంలో క్యూబా విమోచనకు సమాయత్తమైనాం...

క్యూబా పోరులో కాస్ట్రో వెంట నడిచినవారు డాక్టర్ ఎర్నెస్టో చే గువేరా, అప్పుడే లాటిన్ అమెరికాలోని బొలీవియాలోనూ విప్లవం (1952) చెలరేగింది. యావత్తు లాటిన్ అమెరికా దేశాలను సందర్శించిన అనుభవంతో కాస్ట్రోతో ఆయన చేతులు కలిపారు. 1953లో క్యూబాలో శాంటియాగోలో ఉన్న బటిస్టా సైనిక కేంద్రం 'మంకాడా', ... సైనిక శిబిరం మీద 125 మంది కార్యకర్తలతో సాయుధ దాడి జరిగింది. క్యూబా విమోచన విప్లవానికి అంకురార్పణ జరిగింది. దీనికి కాస్ట్రో నాయకత్వం వహించారు. ఈ దాడి విఫలమైంది. కొందరు పోరాటంలో నేలకొరిగితే, ఇంకా అనేక మందిని అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసి చంపారు. ఉపనాయకుడు అబెల్ సాంటోమారియాను అరెస్టు చేసి అదేరోజు కాల్చి చంపారు. అప్పటికి తప్పించుకున్న కాస్ట్రో సోదరులను తర్వాత అరెస్టు చేశారు. దేశద్రోహ నేరం కింద వారిపై పెట్టిన కేసు రాజకీయ సంచలనమైంది. కాస్ట్రోను జైల్లో తీవ్ర నిర్బంధానికి గురి చేశారు.

న్యాయ సహాయం నిరాకరించబడినందున ఫిడెల్ కాస్ట్రో తన కేసును తానే స్వయంగా వాదించుకున్నాడు. రాజులు, నియంతలు, ప్రభుత్వ అధినేతలు ప్రజలను నిరంకుశంగా పరిపాలిస్తే, ప్రజలకు తిరగబడే హక్కు ఉందని, వారిని తొలగించడం న్యాయబద్ధమని తర్కబద్ధంగా వాదించాడు. ప్రపంచంలో విభిన్న దేశాల తత్వవేత్తల వాదనలు ... తన

వాదనలో మేళవించాడు. "మీరు నాకు శిక్ష విధించవచ్చు", "చరిత్ర నన్ను విముక్తుణ్ణి చేస్తుంది" అని తన వాదన ముగించాడు. ఆ అద్భుతమైన వాదన పుస్తకంగా ప్రచురించబడింది. కోర్టు ఫిడెల్ కాస్ట్రోకు 15 సంవత్సరాల జైలుశిక్షను, రావుల్ కాస్ట్రోకు 13 సంవత్సరాల శిక్షను విధించింది. వారిని విడుదల చేయాలని దేశ వ్యాపితంగా పోరాటం జరిగింది. బటిస్టా ప్రభుత్వం 1955లో చివరకు రాజకీయ ఖైదీలందరితో పాటు కాస్ట్రో సోదరులను విడుదల చేసింది. 1956లో క్షమాభిక్షతో జైలు నుంచి విడుదలకాగానే మెక్సికోకు వెళ్లిపోయారు.

అనతికాలంలోనే విప్లవకారులను సమకూర్చుకుని మెక్సికో అఖాతం మీదుగా గ్రాన్మా అనే నౌకలో క్యూబాపై 82 మంది గెరిల్లాలు దండెత్తారు. మళ్లీ తన సహచరులను కోల్పోయారు. దీంతో క్యూబా తూర్పు ప్రాంతంలోని సియెర్రా మేస్ట్రా పర్వతాల్లో తలదాచుకున్నారు. మళ్లీ దళాలను పునర్నిర్మించారు. గెరిల్లా పోరాటానికి కాస్ట్రో మూడు బృందాలుగా విడిపోయి బటిస్టా ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. 1957 నుండి 2 సంవత్సరాల పాటు తిరుగుబాటు పోరాటం జరిగింది. విప్లవకారులు కొన్ని వందల మంది, బాటిస్టా సైన్యం, పోలీసులు 37,000 మంది, అయినా మొక్కవోని ధైర్యంతో పోరాడారు. వారికి ప్రజల మద్దతు లభించింది. సాయుధ దళాలను ఓడిస్తూ 1959 జనవరి ఒకటి నాటికి పెద్ద విజయాలు సాధించారు. క్యూబా రాజధాని హవానాలో కమ్యూనిస్టు పార్టీ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. సైన్యం ఓటమి, ప్రజల సమ్మెతో కంగుతిన్న బటిస్టా అర్ధరాత్రి విదేశాలకు పారిపోయాడు. మరుసటి ఉదయం విప్లవకారులు దేశ రాజధానిలో అడుగుపెట్టారు. 1959 జనవరి 8న క్యూబా రాజధానిని స్వాధీనం చేసుకున్నారు. క్యూబా విప్లవం విజయవంతమైంది. రెవల్యూషనరీ డెమోక్రట్‌గా ఉన్న ఫిడెల్ కాస్ట్రో తన జూలై 26 ఉద్యమాన్ని క్యూబా కమ్యూనిస్టు పార్టీలో విలీనం చేశాడు.

1952-59 వరకు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ పోరాడి 1959 జనవరి 8న క్యూబా రాజధాని హవానాను స్వాధీనం చేసుకున్నారు. బటిస్టా దేశం విడిచి పారిపోయాడు. ప్రధానిగా ఫిడెల్ కాస్ట్రో బాధ్యతలు స్వీకరించాడు. తొలుతగా వారు కమ్యూనిస్టులు కాకపోయినా, పీడిత తాడిత ప్రజల పక్షాన నిలిచి ప్రజా పోరాటాలలో రాటుదేలిన ఫిడెల్ కాస్ట్రో, అతని అనుచరులు తప్పనిసరిగా కమ్యూనిజం వైపు ఆకర్షితులయ్యారు. విదేశీ పరిశ్రమలను స్వాధీనం చేసుకున్నారు. భూ సంస్కరణలు అమలు చేశారు. జాత్యాహంకారాన్ని తుదముట్టించారు. తమదేశంలోని 90 శాతం పైగా వ్యవసాయ భూముల్ని, మొత్తం పంచధార, పొగాకు వ్యాపారాల్ని తమ గుప్పెట్లో పెట్టుకున్న అమెరికా సామ్రాజ్యవాదానికి, క్యూబా స్వతంత్ర్య దేశంగా, అందునా సోషలిస్టు దేశంగా అవతరించడం సుతరామూ ఇష్టం లేకపోయింది. అమెరికా పెట్టుబడిదారుల అధీనంలోని వ్యవసాయ భూములను, పరిశ్రమల్ని జాతిపరం చేయటంతో, అమెరికా అగ్గిమీద గుగ్గిలమైంది.

సామ్రాజ్యవాద అమెరికా 1961లో కొన్ని ఓడలలో ఒక చిన్న సాయుధ దళాన్ని 'బే ఆఫ్ ఫిగ్స్'లో చొరబాటుదారులుగా క్యూబా విప్లవసేనల పీచమణచమని పంపింది. అమెరికా సేనలను చిత్తుగా క్యూబా ఓడించింది. దానితో అమెరికా క్యూబాను తన బూట్ల కింద నలిపి వేయాలనే దురుద్దేశ్యంతో పెద్ద ఎత్తున ప్రత్యక్ష దాడికి సన్నాహాలు 1961లో ప్రారంభించింది. సోవియట్ యూనియన్ హుటాహుటిన అణు మిస్సైళ్లను క్యూబా భూతలం పై ఉంచి, 'క్యూబాను ముట్టుకున్నావో ఖబర్దార్, అమెరికాలోని నగరాలను ధ్వంసం చేసేస్తాం' అని క్యూబా హుంకరించింది. ఈ సంఘటన ప్రపంచాన్ని భయాందోళనకు గురి చేసింది. మూడవ ప్రపంచ యుద్ధం జరుగుతుందా అని ప్రపంచమంతా గజగజలాడిపోయింది. ఐక్యరాజ్యసమితిలో అమెరికా ఒంటరి అయింది. ఇక చేసేదేమీలేక అమెరికా వెనక్కి తగ్గి, క్యూబాతో నిర్యుద్ధ సంధి చేసుకోక తప్పనిసరి అయిన పరిస్థితి వచ్చింది. మిస్సైల్ సంక్షోభం అమెరికా, రష్యా చర్చలతో సద్దుమణిగింది. కాని అమెరికా తన కక్ష తీరక క్యూబా ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మ అయిన పంచధార, ఇతర వ్యవసాయ ఎగుమతులు ప్రపంచంలో ఎవరూ కొనకుండా కట్టడి చేసింది. ఆర్థికంగా అమెరికా వేధించినప్పటికీ, దూరం పెట్టినప్పటికీ, ఒంటరిని చేసినప్పటికీ క్యూబా అమెరికాకు లొంగుబాటు ప్రదర్శించలేదు. అదంత ప్రజల సహకారంతో కాస్ట్రో నిర్వహించిన ధృఢమైన పట్టుదలగా చెప్పక తప్పదు.

కోటిన్నర లోపు జనాభా కలిగిన చిన్నదేశం క్యూబా. స్పెయిన్, అమెరికా పెట్టుబడిదారుల వ్యవసాయ భూముల్లో, పంచధార ఫ్యాక్టరీల్లో పనిచేయటానికి ఆఫ్రికా నుండి బానిసలుగా తీసుకురాబడిన నల్లజాతి వారు, స్వతహాగా క్యూబావాసులైన ఆదివాసులు, స్పెయిన్ జాతికి చెందిన ప్రజలు కలగలిపి, క్యూబా ప్రజానీకం ఏర్పడ్డది. దేశ జనాభాలో 99 శాతం పైగా నిరుపేదలు, దోపిడీకి గురైనవారే. విప్లవానంతరం విప్లవ నిబద్ధతతో, త్వరితగతిన తమదేశ ప్రజానీకాన్ని దారిద్ర్యం నుండి విముక్తి కల్పించవలసిన తక్షణ అవసరం విప్లవ ప్రభుత్వం ముందు ఉన్నది. కాస్ట్రో ఆప్తమిత్రుడు, సహచరుడైన చే గువేరా ఆ విప్లవోద్యమ ముఖ్య నాయకులలో ఒకడు. సోషలిస్టు నిర్మాణం అంటే ఆర్థిక వ్యవస్థ నిర్మాణం ఒక్కటే కాదు. మొత్తం ప్రజల సర్వతోముఖాభివృద్ధిని సాకారం చెయ్యగలిగిననాడే సోషలిజం అర్థవంత మవుతుందనీ ఆయన దిశా నిర్దేశం చేశాడు. అతిస్వల్ప కాలంలో ఆ దేశంలో నూరు శాతం అక్షరాస్యత సాధించబడింది. విద్య, వైద్యం ప్రజల ప్రాథమిక హక్కుగా చేసి, ఎంత ఆర్థిక భారమైనా భరించి, ప్రజలందరినీ ఆరోగ్యవంతమైన విద్యావంతులుగా క్యూబా చెయ్యగలిగింది. స్త్రీ, పురుష బేధం, జాతి తారతమ్యాలు లేకుండా ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక సమానత్వం సాధించగలిగారు. దేశ జనాభాలో 84 శాతం ప్రజలకు సొంత ఇళ్లు సమకూర్చగలిగారు.

క్యూబా ఎదుర్కొన్న కష్టాలు, వాటిని అధిగమించడానికి కాస్ట్రో చేసిన కృషి అనితర సాధ్యమైంది. బలమైన శత్రువుల దొంగదాడిని, ప్రకృతి విపత్తులను సమర్థంగా అధిగమించింది. మూడు భయంకర తూపాన్లు కలిగించిన కష్టనష్టాల నుంచి బయటపడడంలో ఆయన అభివృద్ధి పంథానే దారిచూపింది. క్యూబన్ విప్లవం సామ్రాజ్యవాదం, జాత్యహం కారానికి, వర్గవివక్షతకు, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న జాతీయోద్యమాలకు స్ఫూర్తిగా నిలిచింది. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాల విప్లవోద్యమాలకు అండగా నిలిచి అంతర్జాతీయతను చాటుకుంది. స్వాతంత్ర్యాన్ని కాంక్షించే ప్రజలకు ఫిడెల్ కాస్ట్రో, క్యూబా విప్లవం ఒక ఉత్తేజం. 1965లో అల్జీరియా వామపక్షనేత అహ్మద్ బెన్‌బెల్లాకు మద్దతు ఇచ్చారు. ఆఫ్రికా ఖండంలోని మొజాంబిక్, అంగోలా, గినీబిసాల్, దక్షిణాఫ్రికా తదితర దేశాల స్వాతంత్ర్యోద్యమాలకు అండగా క్యూబా సైనిక, నైతిక అండదండ లిచ్చింది. దక్షిణాఫ్రికా

జాత్యహంకార ప్రభుత్వాన్ని ఓడించి స్వాతంత్ర్యం సాధించడంలో నెల్సన్ మండేలాకు ఫిడేల్ కాస్ట్రో ఇచ్చిన సహకారం ఆఫ్రికా ఖండంలో స్వాతంత్ర్యోద్యమాలకు ఊపునిచ్చింది.

సోవియట్ యూనియన్ పతనం తర్వాత వియత్నాం మాదిరిగా క్యూబా కూడా మార్కెట్ ఆర్థికవ్యవస్థతో కూడిన మెతక సామ్యవాద ధోరణిని అవలంబిస్తుందని ఎదురుచూసిన నేతల దురాశలపై నీళ్లు చల్లారు. తన మార్గం ఒక్కటేనని, అదే ప్రజా సంక్షేమమని సుదృఢంగా నిలిచారు. క్యూబా విప్లవ విజయం లాటిన్ అమెరికా, కరేబియన్, సెంట్రల్ అమెరికా విప్లవోద్యమాలకు ఊపిరిపోసింది. ఆయా దేశాల నియంతలను, సైన్యాధికారులను అడ్డం పెట్టుకుని సహజ వనరులను దోచుకుంటున్న అమెరికా కార్పొరేట్లకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు ఎగిసిపడ్డాయి. వెనుజులా, ఎల్‌సాల్వడార్, అర్జెంటీనా, బ్రెజిల్, హైతి, పనామా, నికరాగువా తదితర దేశాలలోని వామపక్ష సామాజికోద్యమాలకు కాస్ట్రో సంపూర్ణ మద్దతు ప్రకటించాడు. అమెరికా సిఐఎ ఏజెంట్ల ద్వారా మితవాద రాజకీయనాయకులకు, హంతక ముఠాలకు ఆయుధాలు, నిధులు అందజేయగా, దానికి ప్రతిగా క్యూబా సాయుధ వాలెంటీర్స్‌ను పంపడంతో పాటు, గెరిల్లా శిక్షణ ఇచ్చి అమెరికన్ సామ్రాజ్యవాదుల జోక్యందారీ విధానాలను ఓడించింది.

కాస్ట్రోకు రణవ్యూహం బాగా తెలుసు. అందుకే శత్రువును అంచనా వేయడంలో చాలా నిక్కచ్చిగా ఉంటారు. కాబట్టే 638 సార్లు హత్య యత్నాలు జరిగినా సురక్షితంగా ఉండగలిగారు. సామ్రాజ్యవాద రాక్షస వ్యూహంలో ప్రత్యర్థులను మట్టుబెట్టడం నిరంతర ప్రక్రియ. అయినా ఫిడెల్ కాస్ట్రో అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొంటు ఆఫ్రికా లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలకు విద్య, వైద్య రంగాలలో సహకారం అందించి మానవతను చాటుకున్నాడు. 2001లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జాతివివక్షతకు వ్యతిరేకంగా జరిగిన సమావేశంలో కాస్ట్రో మాట్లాడుతూ ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల ప్రజలు అమానవీయంగా దోపిడీ చేయబడుతున్నారని, పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యతకు గురౌతున్నారని నిర్మోహమాటంగా చెప్పాడు. నేడు మానవాళి ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలకు కాస్ట్రో చెప్పిన మాటలు అద్దంపడుతున్నాయి. అలాగే తన మరణానంతరం స్మారక స్థూపాలు, మందిరాలు నిర్మించవద్దని కోరాడు. తదనుగుణంగా కాస్ట్రోపై ఉన్న అపార గౌరవంతో ప్రభుత్వం స్మారక మందిరాలు, స్థూపాలు నిర్మించకూడదని చట్టం చేస్తుంది.

సుమారు 60 ఏళ్ల క్యూబా ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చింది? కాస్ట్రోను మనం ఎందుకు గుర్తుంచుకోవాలీ అంటే - ఆయన ఎక్కడా ఆర్థిక విధానాలతో రాజీపడకుండానే ప్రజల శ్రేయస్సుకు నిజమైన అభివృద్ధి అంటే మానవ అభివృద్ధి అని నిరూపించాడు. మానవ అభివృద్ధిలో క్యూబా 67వ ర్యాంకులో నిలువగా భారతదేశం 134వ ర్యాంకులో ఉంది. మానవ అభివృద్ధి అంటే జాతీయాదాయంలో లెక్కకాదు. [illegible] ఆదాయం ద్వారా నిర్ణయించే ఒక ఆర్థిక సూచిక. దీని ప్రకారం లాటిన్ అమెరికా దేశాల్లో 8వ ర్యాంకులో క్యూబా ఉంది. [illegible] కాస్ట్రోదే. అందుకు ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, ఉచితంగా అందించాడు. ప్రతి వెయ్యి మందికి 5.3 హాస్పిటల్ బెడ్స్ ఉన్న దేశంగా తీర్చిదిద్దాడు. లక్ష జననాలకు 39 మరణాలు, సగటు క్యూబా మనిషి 79 ఏళ్లు జీవిస్తున్నాడు. ఇది మనకంటే 10 సంవత్సరాలు [illegible]. అంతేకాదు సగటు ఆదాయం పదివేల అమెరికన్ డాలర్లు [illegible]

రష్యా-చైనా మధ్య తలెత్తిన సిద్ధాంత విభేదాల సందర్భంలో రష్యా వెంట ఉన్నాడు. అయినా రష్యా అనుసరిస్తున్న విధానాలు సోషలిజం నిర్మాణానికి వ్యతిరేకమని స్పష్టం చేశాడు. వ్యక్తిగత, రాజకీయ, విదేశాంగ విధానాలలో కొన్ని లోపాలు ఉన్నట్టు అనిపించినా అమెరికా[illegible] దశాబ్దాల పాటు స్థిరంగా ప్రతిఘటించి నిలిచిన మహత్తర సామ్రాజ్యవాద వ్యతిరేక స్ఫూర్తికి చిహ్నంగా కాస్ట్రో కలకాలం నిలుస్తారు. తొమ్మిది పదుల నిండు జీవితంలో సామ్రాజ్యవాదంపై అలుపెరుగని యుద్ధం చేసి, జన క్యూబాను నిర్మించిన ఫిడెల్ కాస్ట్రోను ప్రపంచ సోషలిస్టుగా, చిగురించిన కమ్యూనిస్టుగా శ్రామిక ప్రజలు నిరంతరం స్మరించుకుంటారు. కాస్ట్రో భౌతికంగా లేకపోయినా ఏ ఆశయాల కోసం ఆయన జీవితాంతం పోరాడాడో, జీవితాన్ని అంకితం చేశాడో, ఆశయాలు సామ్రాజ్యవాద అణచివేత ఉన్నంతకాలం, బలహీనులను బలవంతులు దోపిడీ చేస్తున్నంతకాలం ప్రజలను పోరాటోన్ముఖం చేస్తూ ఉంటాయి. ఎందువల్లనంటే ఒక బలమైన మట్టికాళ్ల మహాశక్తిని ఒక గడ్డిపోచ కూడా ఎదిరించి నిలువగలదని, మానవ శక్తి ముం[illegible] కూడా ఓడిపోక తప్పదని తన జీవితంతో, పోరాటంతో రుజువు చేశాడు కాస్ట్రో క్యూబా విప్లవం బహుముఖ ప్రభావాన్ని చూపింది. ఆ స్ఫూర్తి ప్రేరణ కొనసాగించడం, సామాజిక, ఆర్థిక, దోపిడీ, నిరంకుశ [illegible] వ్యవస్థల మీద నిరంతర పోరాటంలోనే క్యూబా విప్లవ శో[illegible] కాస్ట్రో ఆచరణ ఒక క్రాంతిరేఖ, ఒక మార్గదర్శి, అదే పోరాట స్ఫూర్తి ఆ విప్లవ సేనాని ఆదర్శాలను పునికిపుచ్చుకుందాం, విప్లవ పంథాతో ముందుకు పయనిద్దాం. అదే ఆయనకు సరైన నివాళి.

(రచయిత ఉపాధ్యాయులు)

వచ్చే సంచికలలో...

- కాపిటల్‌కు 150 ఏళ్లు - ఎన్. వేణుగోపాల్
- ఆంధ్రప్రదేశ్ రెండున్నరేళ్ల పాలన
- బోరేవాలా ముస్లింల బతుకు చిత్రం - షేక్ ఇబ్రహీం
- కార్ల్ మార్క్స్ తాత్విక బోధనలు - డా. కత్తి పద్మారావు
- డచ్ రోగం.... జనతన వాక్సిన్ - వెన్నెలకంటి రామారావు

ప్రత్యేక సంచిక, తక్షణ రాజకీయార్థిక పరిణామాల ఒత్తిడి వల్ల, గతంలో ప్రకటించిన కొన్ని వ్యాసాలు ప్రచురించడంలో ఆలస్యం జరుగుతున్నది. రచయితలు అర్థం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

రాంగూడ సంఘటన - ఆర్థిక, రాజకీయ నేపథ్యం

మావోయిస్టు గెరిల్లాలను, సాధారణ ఆదివాసులను కనీవినీ ఎరగని రీతిలో చంపిన మల్కన్‌గిరి మారణకాండ నేపథ్యంలో ఆ ప్రాంతపు రాజకీయార్థిక స్థితినీ, పోరాట క్రమాన్నీ వివరిస్తున్నారు వి.ఎల్. ఏసు

2016 అక్టోబర్ 24న ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన గ్రేహౌండ్స్, ఎస్ఒజి పోలీసు కమాండో బలగాలు సంయుక్తంగా ఉదయం 6 గంటలకు మల్కన్‌గిరిజిల్లా, రాంగూడ వద్ద అకస్మాత్తుగా దాడి జరిపి 31 మందిని హత్య చేసారు. ఈ మారణకాండలో పార్టీ, పిఎల్‌జిఎకి చెందిన 22 మంది మావోయిస్టు కార్యకర్తలతో పాటు వివిధ ప్రజా నిర్మాణాలలో పని చేస్తున్న, నిరాయుధంగా ఉన్న తొమ్మిది మంది యువత అమరులైనారు. మరి కొద్దిమంది గాయపడ్డారు. ఈ సంఘటన సందర్భంగా ప్రభుత్వ సాయుధ బలగాలు చట్టపరమైన, నైతికపరమైన విలువలను ఉల్లంఘించడంపై ప్రజాస్వామికవాదులు, ప్రజా నిర్మాణాలు, మేధావులు, నిజనిర్ధారణ చేపట్టి ఖండిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం చేత ప్రేరేపించబడిన కొద్దిమంది విప్లవోద్యమానికి వ్యతిరేకంగా, రాజ్యానికి మద్దతుగా పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరు నిజ నిర్ధారణ కోసం ప్రయత్నిస్తున్న వారిని అడ్డుకుంటున్నారు. అయితే ఈ సందర్భంగా జరుగుతున్న చర్చగానీ, నిజాన్ని రాబట్టేందుకు చేస్తున్న కృషి గానీ సంఘటనకే పరిమితమవుతున్నాయి.

ఈ పరిమితమైన కృషి ప్రజాస్వామిక విలువలను కొంతమేరకు కాపాడేందుకు దోహదపడే మాట నిజమే అయినప్పటికీ, రాంగూడ సంఘటన తాలూకు ఆర్థిక, రాజకీయ నేపథ్యాలను తెలుసుకోగలిగితే సంఘటనలోని పైపై నిజాలనే కాకుండా సారాన్ని (సత్యాన్ని) కూడా ఆవిష్కరించి ఒక నిర్దిష్టమైన వైఖరిని తీసుకోగలుగుతారు. ఇటువంటి కృషి కూడా కొంత జరుగుతున్నప్పటికీ దానికి మరింత సమగ్రత చేకూరేందుకు కొంత సమాచారాన్ని ఇక్కడ పొందుపరుస్తున్నాం.

రాంగూడ పది ఇళ్లు మాత్రమే ఉన్న ఒక చిన్న ఆదివాసీ గ్రామం. ఇది ఒడిశా రాష్ట్రం, మల్కనగిరి జిల్లా, గుమ్మా బ్లాక్, ఒంద్రపల్లి పంచాయితీలో ఉంది. గుమ్మా బ్లాక్‌లో తొమ్మిది పంచాయితీలు ఉంటే ఏడు పంచాయితీలను కటాఫ్ ఏరియా అంటారు. ఈ ప్రాంతం సీలేరు నది ద్వారా ఒడిశా భూభాగం నుండి విడివడి ఒంటరి ప్రాంతంగా ఉండటంతో దీన్ని కటాఫ్ ఏరియా అంటున్నారు. వాస్తవంగా ఈ ప్రాంతం 2009 దాకా ప్రభుత్వం చేత అత్యంత తీవ్రంగా నిర్లక్ష్యానికి గురైన ఒంటరి ప్రాంతంగానే ఉంది. అంటే 2009 తర్వాత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పట్టించుకున్నదని అర్థం కాదు. 2009కి ముందు ఆ ప్రాంతంలో ఒడిశా ప్రభుత్వానికి ఏ ఆధిపత్య సంబంధాలు కొనసాగుతూ వచ్చాయో అవే నేడు మరింతగా పెరిగాయి. కాకపోతే 2009 నుండి ప్రజలను విప్లవోద్యమం నుండి దూరం చేసేందుకు బూటకపు సంస్కరణలను మరింతగా గుప్పిస్తున్నది. ఈ సంక్షేమ కార్యక్రమాలనే సామ్రాజ్యవాదుల భాషలో 'మానవ ముఖం' అంటున్నారు. [illegible] ముఖం ఉద్యమ ప్రాంతాలలో మరింత నాటకీయంగా ఉ[illegible]

ఇక్కడ 2009ని ప్రత్యేకంగా ఎందుకు ప్రస్తావిస్తున్[illegible] సంవత్సరమే మా పార్టీ ఉద్యమ కర్తవ్యాలను నిర్వహి[illegible] ప్రాంతంలోకి ప్రవేశించింది. యాదృచ్ఛికమే అయిన[illegible] సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ గ్రీన్‌హంట్ [illegible] దాడిని ప్రారంభించాయి. ఈ దాడి కటాఫ్ ఏరియాలో కూడా 2009[illegible] ప్రారంభమై క్రమంగా పెరుగుతూ వచ్చింది. కేంద్ర ప్రభుత[illegible] ఆంధ్ర - ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీపై అ[illegible] ఈ గ్రీన్‌హంట్ సైనికదాడిని సమర్థించుకునేందుకు మావో[illegible] అభివృద్ధి నిరోధకులుగానూ, ప్రజా వ్యతిరేకులుగానూ, శాంతి [illegible] క్షీణింపజేసే వారిగానూ, ఉనికి కోసం చర్యలు చేపడుతున్న వా[illegible] చిత్రిస్తున్నాయి. అయితే వీరు చెబుతున్న కుంటి సాకుల [illegible] అసలు ఉద్దేశాలు ఏమిటో తెలుసుకోవడం అవసరం.

2009కి చాలా సంవత్సరాలు ముందే ఒడిశా - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తమ 'అభివృద్ధి నమూనా'లో భాగంగా బోలాపుట్ సీలేరు నదులపై అనేక హైడ్రల్ ప్రాజెక్టులు నిర్మించి లక్షలా[illegible] ఆదివాసీలను విస్థాపితుల్ని చేసాయి. ఈ సందర్భాలలో వి[illegible] లక్షలాది ఆదివాసీలకు ఒక్క పైసా కూడా నష్టపరిహారం ల[illegible] వీరు చెట్టుకొకరు, పుట్టకొకరు అన్నట్టు ఎక్కడికెక్కడికో వెళ్లి [illegible] ఏర్పర్చుకున్నారు. అలా వెళ్లిన వారిలో గణనీయమైన సంఖ్య[illegible] కటాఫ్ ఏరియాలో కొత్త గ్రామాలను నిర్మించుకుని స్థిరపడ్డారు. అయితే [illegible] సమస్యలు వెన్నాడటం ఆగలేదు. వారి రక్తం తాగే పరాన్న[illegible] ప్రభుత్వ పరిపాలనా శాఖలు, ఆదివాసేతర భూస్వాములు, నిరంకుశులైన కొందరు తెగపెద్దలు, పంచాయితీ వ్యవస్థ, మతం, స్వచ్ఛంద సంస్థలు అక్కడ కూడా ప్రత్యక్షమైనాయి. ఇవి వాళ్లను సర్వనాశనం చేస్తూ[illegible] ఈ శ్రమజీవుల సర్వస్వం జీవనోపాధి భూమే.

గతంలో ఆ భూమిని ప్రభుత్వ 'అభివృద్ధి నమూనా' వల్ల కోల్పో[illegible] విస్థాపితులైన తర్వాత తిరిగి కష్టపడి భూమిని సంపాదించుక[illegible] భూమికి కూడా అదే గతి పట్టింది. ప్రతి సంవత్సరం బలిమె[illegible] బ్యాక్‌వాటర్‌లో వందలాది ఎకరాల భూమి ముంపుకు గురై [illegible] నాశనమవుతుంటాయి. దీనిపై వాళ్లెప్పుడూ ప్రభుత్వాన్ని ప్రశ్ని[illegible] కూడా లేదు. ప్రభుత్వం తమకన్న బలీయమైన శక్తి కనుక దానికి త[illegible] ఉండాలనే భావనే వాళ్లలో ఉంది. మరోవైపు ఆదివాసేతర భూస్వా[illegible] దౌర్జన్యంగా, వందలాది ఎకరాల భూములను ఆక్రమించారు [illegible]

గ్రామాలలో నిరంకుశులైన తెగ పెద్దలు సైతం వివిధ పద్ధతులలో ప్రజల భూములను కబ్జా చేసి, సాంప్రదాయంగా వచ్చిన కొన్ని సౌకర్యాలను వినియోగించుకొని వారిపై ఆధిపత్యాన్ని నెరుపుతూ వచ్చారు. ఇక ప్రభుత్వం అంటే వాళ్లకు ఎక్కువలో ఎక్కువ తెలిసింది ఫారెస్ట్ శాఖ, వాళ్ల దౌర్జన్యాలు మాత్రమే. ప్రభుత్వం నుండి విద్య, వైద్యం, రవాణా నామమాత్రమనే చెప్పుకోవాలి. వాళ్లు ఒడిశాలోని మిగిలిన ప్రాంతాలకు వెళ్లాలంటే నదిలోనే వెళ్లాలి. ప్రయాణానికి తగిన ఏర్పాట్లు లేవు. ఉన్న ఒక్క లాంచి ఉదయం వచ్చి సాయంత్రం వెళ్తుంది.

ఇక ప్రభుత్వంతో వాళ్లకున్న మరో సంబంధం ఏమిటంటే ఈ దేశ 'ప్రజాస్వామ్యం'లో భాగంగా ఐదు సంవత్సరాలకొక పర్యాయం వాళ్ల ఓట్ల కోసం వచ్చే రాజకీయ పార్టీలు, వాటి ప్రచారం మాత్రమే. అందుకే వాళ్లెప్పుడూ ఈ ప్రభుత్వాన్ని తమదిగా భావించలేదు. తమకన్న బలమైన శక్తిగా మాత్రమే భావించారు. భయంగా బతుకులీడుస్తూ వచ్చారు. ఈ దేశ పాలకవర్గాలకు కావాల్సింది కూడా ఇదే. ఎందుకంటే ప్రజలు దైన్య స్థితిలో ఉంటేనే వాళ్ల ఆర్థిక లక్ష్యాలకనుగుణంగా ఈ దేశ సంపదను సామ్రాజ్యవాదులకు ధారాదత్తం చేస్తూ తమ బొక్కసాలు నింపుకోగల్గుతారు. తమ రాజకీయ లక్ష్యానికనుగుణంగా నిరంకుశ దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాల నియంతృత్వాన్ని కొనసాగించగల్గుతారు. ప్రజల ఈ దైన్య స్థితినే వారు శాంతియుత వాతావరణంగా చిత్రీకరిస్తూ వచ్చారు. అప్పుడు వాళ్లకు అక్కడ తమ విధ్వంసకర అభివృద్ధిని అడ్డుకునే వారెవరూ కన్పించలేదు. మావోయిస్టులు ఆ ప్రాంతంలోకి ప్రవేశించడంతోనే పాలకవర్గాలు, వారికి అమ్ముడుపోయిన మేధావులు - తమ అభివృద్ధి నమూనాకు ఆటంకాలేర్పడుతున్నాయనీ, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నదనీ గగ్గోలు పెడుతున్నారు. అందుకే వాళ్లు మావోయిస్టులను నాశనం చేయాల్సిందే అంటూ ఉన్మాదుల్లా కేకలు పెడుతున్నారు.

మావోయిస్టు పార్టీ రూపొందించుకున్న ఆర్థిక, రాజకీయ లక్ష్యాలు పాలకవర్గాల ఆర్థిక, రాజకీయ లక్ష్యాలకు పూర్తిగా వ్యతిరేకమైనవి, నష్టపరిచేవి కూడా. ఈ దేశ సంపదను సామ్రాజ్యవాదుల నుండి, దళారీ నిరంకుశ బూర్జువా భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొని, అధికారాన్ని ప్రజలపరం చేయడమే మావోయిస్టు పార్టీ ఆర్థిక లక్ష్యం. దళారీ నిరంకుశ బూర్జువా భూస్వాముల నుండి అధికారాన్ని ప్రజలపరం చేయడమే ఆ పార్టీ రాజకీయ లక్ష్యం. ఈ లక్ష్యాలకనుగుణంగా వ్యవసాయ విప్లవం ఇరుసుగా కలిగిన నూతన ప్రజాస్వామిక విప్లవం ఆ పార్టీ కార్యక్రమంగా ఉంటుంది. ఈ కార్యక్రమం దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మార్గంలో కొనసాగుతుంది. తద్వారా బ్రాహ్మణవాద హిందుత్వతో విడదీయరాని విధంగా పెనవేసుకుపోయిన అర్ధ భూస్వామ్య, అర్ధ వలస సామాజిక వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసి నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించడమే ఈ దశకు సంబంధించి వారి ప్రధాన లక్ష్యంగా ఉంది.

ఈ ఆర్థిక, రాజకీయ లక్ష్యాలకనుగుణంగానే మావోయిస్టు పార్టీ 2009 నుండి కటాఫ్ ఏరియాలో విప్లవోద్యమాన్ని నిర్మిస్తూ వచ్చింది. సాధారణంగా బయట నుండి వచ్చిన వారిని చూస్తే మళ్లీ ఏ 'అభివృద్ధి పథకం' తెచ్చి తమని విస్థాపితుల్ని చేస్తారో అని భయపడే కటాఫ్ ఏరియా ఆదివాసీ ప్రజలు మావోయిస్టు పార్టీని ఆహ్వానించడానికి వారికున్న భూమి సమస్యతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో ఆ పార్టీ నేతృత్వంలో జరుగుతున్న ఉద్యమ ప్రభావం వారిపై పడటం కూడా ముఖ్య కారణాలుగా పనిచేసాయి.

పార్టీ కార్యక్రమాన్ని సొంతం చేసుకొని కార్యోన్ముఖులైన ప్రజలు ప్రారంభంలోనే తమ భూముల ముంపు సమస్యను పార్టీ ముందుకు తెచ్చారు. తమ భూముల ముంపుకు కారణమైన బలిమెల డ్యాంను కూలగొట్టాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలో అంతర్లీనంగా ప్రభుత్వంపై ప్రజలకున్న ఆగ్రహాన్ని పార్టీ అర్థం చేసుకుంటూనే అందులోని సాధక బాధకాలను వారికి అర్థం చేయించింది. ముంపు భూములకు బదులుగా మరో చోట భూములివ్వడంతో పాటు విద్య, వైద్యం, రవాణా, బోట్లు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికై ప్రజలను పెద్ద ఎత్తున చిత్రకొండకు కదిలించింది. ఈ పోరాటంలోకి కదిలిన వేలాది మంది ప్రజలు విచ్చినాంజల్ పోరాట కమిటీలలోకి సంఘటితపడ్డారు. ఈ పోరాట కమిటీల నేతృత్వంలో 30 నుండి 50 వేల మంది ప్రజలు రెండు పర్యాయాలు 3 నుండి 5 రోజుల పాటు చిత్రకొండలోని ప్రభుత్వ యంత్రాంగాన్ని దిగ్బంధించారు. అయినా దున్నపోతు మీద వర్షం పడినట్లు ప్రభుత్వం స్పందించింది నామమాత్రమే. ఇప్పటికీ భూమి సమస్య పరిష్కారం కాలేదు. విద్య, వైద్యం, రవాణా బోట్లవంటి ఇతర మౌలిక సమస్యల పరిష్కారం కూడా అంతంత మాత్రమే.

ఈ పోరాటం ద్వారా చైతన్యవంతమవుతున్న ప్రజలు ఒకవైపున ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే మరోవైపు ఆదివాసేతర భూస్వాములు అక్రమంగా ఆర్జించిన వందలాది ఎకరాల భూములపై తమ దృష్టిని సారించారు. ఒక్క గుర్రసెట్టు గ్రామంలోనే అక్రమంగా ఆర్జించిన సొండి భూస్వామికి చెందిన 300 ఎకరాలకు పైగా భూమిని ప్రజలు పోరాడి సాధించుకున్నారు. అతడి దౌర్జన్యాలకు తాళలేక గ్రామం నుండి అతడిని బహిష్కరించారు. ఈ పోరాటాలు వాళ్ల సంఘటిత శక్తిపై వారికి విశ్వాసాన్ని కలిగించాయి. వారికి అందిన రాజకీయ చైతన్యం, తమ భవిష్యత్‌ను తమ చేతుల్లోకి తీసుకునేలా చేసింది. ఈ పరిణామాలతో వాళ్లు తమ తెగ నిర్మాణంలోని ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా సైతం పోరాటం ప్రారంభించారు. అనేక గ్రామాలలో తెగ ఆధిపత్య శక్తుల నుండి అక్రమంగా ఆర్జించిన భూములను స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రజా నిర్మాణాలను ఏర్పాటు చేసి వారి ఆధిపత్యాన్ని దెబ్బతీసారు. పాత తెగ పెత్తందారి ఆధిపత్యం స్థానంలో ప్రజల ప్రత్యామ్నాయ అధికారాన్ని నెలకొల్పారు.

గత దశాబ్ద కాలంగా ఆ ప్రాంతంలో జరుగుతున్న వర్గపోరాటం పాత సామాజిక సంబంధాలను ఒక కుదుపు కుదపటంతో పాటు ప్రజల శక్తిని, చొరవను, సృజనాత్మకతను వెలికితీసింది. ప్రజల మెదళ్లను బంధించి ఉన్న, వెనుకబడి ఉన్న భావాలను దాస్యశృంఖలాలను బద్దలుకొట్టింది. వాళ్లు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా వందలాది మంది కదిలి చెక్ డ్యాంలు నిర్మించుకున్నారు. ఉత్పత్తి సాధనాల (నాగళ్లు, ఎడ్లు.. వగైరా) సమస్యను పరిష్కరించుకునేందుకు సహకార గ్రూప్‌లు ఏర్పర్చుకొని సకాలంలో అన్ని భూములలో విత్తనాలు పడేలా కృషి చేశారు. కొన్ని గ్రామాలలో భూములన్నింటిని కలిపి సమష్టి వ్యవసాయం చేశారు. గంజాయి పంటను నిరుత్సాహపరిచే విధంగా

కొన్ని నిర్ణయాలు తీసుకొని వాటిని ఆచరణలో పెట్టారు. ఇంకా వ్యవసాయపరంగా ఎదురవుతున్న అనేక సమస్యలను (పశువుల మరణాలు, భూమికోత, విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధరలు, అధిక వడ్డీ రేట్లు) పరిష్కరించుకునేందుకు పంచాయితీల వారీగా రైతాంగ సదస్సులు నిర్వహించారు. స్థానిక యువకులకు వైద్యం నేర్పి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవడం ప్రారంభించారు. ఈ కార్యక్రమాలన్నీ నల్లేరు మీద బండిలా సాగటం లేదు. స్థానిక ఆధిపత్య శక్తులకు, వారికి అండగా ఉన్న ప్రభుత్వ సాయుధ బలగాలకు వ్యతిరేకంగా పోరాటం చేపడుతూనే పోరాటం కొనసాగిస్తున్నారు.

ఈ పోరాటం కేవలం సమస్యల పరిష్కారానికీ, హక్కుల సాధనకూ జరుగుతున్న పోరాటం మాత్రమే కాదు. పైన చెప్పుకున్నట్లుగా రెండు ఆర్థిక లక్ష్యాల మధ్య, రెండు రాజకీయ లక్ష్యాల మధ్య జరుగుతున్న పోరాటం. పీడిత రైతాంగం వ్యవసాయ విప్లవాన్ని కోరుతుంటే పాలకవర్గాలు సామ్రాజ్యవాద అనుకూల ప్రపంచ అభివృద్ధి నమూనాను వారిపై రుద్దుతూ వ్యవసాయక విప్లవ వ్యతిరేక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కోరుతుంటే పాలకవర్గాలు దళారీ నిరంకుశ బూర్జువా భూస్వామ్య వర్గాల నియంతృత్వాన్ని అమలు చేస్తున్నారు. ఈ వైరుధ్యాలే ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడికి కారణమైనాయి. ఈ వైరుధ్యాలే రాంగూడలో జరిగిన ప్రభుత్వ నరహంతక గ్రేహౌండ్స్, ఎస్‌ఒజి పోలీసు మూకల అమానవీయ దాడికి కారణమైనాయి. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వాస్తవాలను పక్కకు పెట్టి మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులుగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారుగా, ఉనికి కోసం చర్యలు చేస్తున్న వారిగా ఉండటం వల్లనే శాంతి భద్రతల రక్షణకు తాము దాడి చేయవలసి వచ్చిందని చెప్పడం పచ్చి అబద్ధం.

ఇక సంఘటనకు సంబంధించిన నిర్దిష్ట విషయాలను కూడా ఒకసారి పరిశీలిద్దాం. ప్రజలు మావోయిస్టు పార్టీ నేతృత్వంలో పోరాటం చేపట్టడాన్ని అక్కసుగా చేసుకొని ఒక వ్యక్తి 2014 డిసెంబర్‌లో మావోయిస్టు పిఎల్‌జిఎకు చెందిన సమాచారాన్ని పోలీసులకు అందించాడు. దాంతో పోలీసులు 'ఆపరేషన్ ఆలౌట్' పేరుతో కొదిలిబంద గ్రామం వద్ద ఉన్న పిఎల్‌జిఎ బలగాలపై పెద్దదాడికి ప్లాన్‌చేశారు. కానీ పోలీసుల సమాచారం ప్రజల ద్వారా మా పిఎల్‌జిఎ బలగాలకు ముందుగానే అందడంతో వారి దాడిని తిప్పికొట్టారు. ఆ దాడి తర్వాత ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను ఛేదించే క్రమంలో ఆ వ్యక్తి బయటపడ్డాడు. అతడిని ప్రజల ముందు విచారించగా, తన తప్పును ఒప్పుకుంటూ ఇక నుండి బుద్ధిగా ఉంటానని ఒప్పుకున్నాడు. ఈ సందర్భంగా ప్రజలు అతని ఆర్థిక, రాజకీయ ఆధిపత్యాన్ని దెబ్బతీయడంలో భాగంగా అతని భూమిని స్వాధీనం చేసుకొని భూమిలేని ప్రజలకు పంచారు. అతడు పిల్లలకు చదువు చెప్పడం పేరుతో ఆ గ్రామంలోనే ఉంటూ వచ్చాడు. తర్వాత కాలంలో మొబైల్ ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం అందిస్తున్నాడని ప్రజలకు అనుమానం వచ్చి మళ్లీ ప్రజాపంచాయితీ నిర్వహించారు. ఈసారి తన వద్ద మొబైల్ ఫోన్ ఉంది, సిమ్ లేదని బొంకాడు. కాని ప్రజలు ఇంట్లోకి వెళ్లి వాడు దాచుకున్న మరో సిమ్ కార్డ్ మొబైల్ ఫోన్‌ను వెతికి తెచ్చారు. ఈసారి కూడా ప్రజలు అతణ్ని క్షమించి చివరి ఛాన్స్‌గా వదిలేసారు.

అప్పటికే ఆ ప్రాంతంలో సాయుధ వ్యవసాయ విప్లవం తీవ్రతరం కావడంతో కొంతమంది పెత్తందారులు, వారి అనుయాయులు పారిపోయి రాజ్యం పక్షాన చేరారు. ముఖ్యంగా 2015 జనవరి నుండి, అంటే ఆపరేషన్ ఆలౌట్ దాడి తర్వాత ఆ ప్రాంతంలో ఆంధ్రా, ఒడిశా పోలీసుల దాడి తీవ్రరూపం దాల్చింది. ప్రజల అరెస్టులు, నిర్బంధాలు నిత్యకృత్యమైనాయి. పోలీసులు లక్షలాది రూపాయల ప్రజల ధనాన్ని కూడా గ్రామంపై పడి దోచుకుంటున్నారు. ఇంతకు ముందరి వ్యక్తి కారణంగానే ఇదంతా జరుగుతుందని చర్చ జరిగి అతన్ని గ్రామం నుండి పంపేయడం జరిగింది. ఇక అతని కుటుంబం గురించి చర్చ జరిగి, అతడి కార్యకలాపాలతో వారికి సంబంధం లేదని, వారు గ్రామంలోనే ఉండవచ్చునని అయితే సంఘానికి తెలియకుండా సంతకు గానీ, టౌన్‌కు గానీ వెళ్లరాదని షరతులు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కానీ కొద్దిరోజుల తర్వాత అతని భార్య పారిపోయి అతనిని చేరింది. మొత్తంగా ఆ ప్రాంతంలో విప్లవ యుద్ధంతో పాటు విప్లవ ప్రతిఘాతుక యుద్ధం కూడా తీవ్రరూపం దాల్చింది. దీనికి తోడు ప్రత్యేకంగా రాంగూడ (ఒండ్రుపల్లి పంచాయితీ) ప్రాంతానికి మూడు వైపుల నీరు ఉండి ప్రభుత్వ సాయుధ బలగాల దాడికి అనుకూలంగా ఉంది.

ఈ విషయాలు దృష్టిలో ఉండి విప్లవ నిర్మాణాలు తమ కదలికలను కార్యక్రమాలను ప్రజలపై ఆధారపడి, జాగ్రత్తగా ఒక పథకం ప్రకారం రూపొందించుకుంటూ వచ్చాయి. ఈ క్రమంలోనే అక్టోబర్ 23 ఉదయానికి పార్టీ, పిఎల్‌జిఎ శ్రేణులు రాంగూడ ప్రాంతంలో డేరా వేసాయి. అదే రోజు ఉదయం అనుమానిక వ్యక్తి తల్లి లాంచ్ ఘాటీ వద్దకు వెళ్లితే ప్రజలు పట్టుకొచ్చి విచారించారు. ఆ సందర్భంగా ఆమె 'తాను లాంచ్‌కి వెళ్లాలనుకోలేదనీ, తన మనవరాలిని స్కూల్ పంపేందుకు లాంచ్ ఘాటీ వద్దకు వెళ్లాన'ని చెప్పింది. దీంతో ప్రజలు ఈ విషయాన్ని పెద్ద లోతుగా తీసుకోలేదు. కాని పార్టీ, పిఎల్‌జిఎ సమాచారం పోలీసులకు అందటానికి ఇదొక ముఖ్య సోర్స్ కావచ్చు. 23 సాయంత్రమే ఆ డేరాను ఖాళీ చేసి వేరే ప్రాంతానికి వెళ్లాలనుకున్న పార్టీ, పిఎల్‌జిఎ బలగాలు కొన్ని ఇతర పనులు పడటంతో, ఆ రాత్రికి అక్కడే ఉన్నారు.

ఎప్పటి నుండో, అంటే కనీసం రెండు సంవత్సరాల నుండీ ఆ ప్రాంతంలో నాయకత్వం దొరికే ఏ చిన్న అవకాశం ఉన్నా పెద్ద దాడి చేయాలనే ఉద్దేశంతో రెండు రాష్ట్రాల పోలీసు అధికారులు ప్రణాళికపై కేంద్రీకరించి పూర్తి చేసుకున్నారు. వీరికి ఈ మధ్య పార్టీ నుండి దిగజారిపోయిన కొద్దిమంది విప్లవ ప్రతిఘాతకులు తోడైనారు దీంతో వాళ్లకు అన్ని అనుకూలతలు తోడైనాయి. 23 సాయంత్రం నుండే కొన్ని రెక్కీ టీంలను అత్యంత రహస్యంగా డేరా సమీపానికి పంపారు. ఎంపిక చేసిన కొద్దిమంది కమాండో బలగాలను 23 రాత్రికే పిఎల్‌జిఎ బలగాలు తప్పుకోవడానికి వీలులేని విధంగా డేరాకు సమీపాన ఉన్న ఎత్తైన గుట్టపైకి పంపారు. 24 ఉదయం 6 గంటలకల్లా వందలాది పోలీసు బలగాలు డేరా సమీపానికి చేరి చుట్టుముట్టి పిఎల్‌జిఎ బలగాలను నష్టపె నెట్టేందుకు ప్రయత్నించారు. ఇటువంటి పరిస్థితులలో ఆ సమయానికి పిఎల్‌జిఎ బలగాల రక్షణ వ్యవస్థ బలహీనంగా ఉండడంతో శత్రువును గుర్తించలేకపోయారు. దీంతో శత్రువు ఏకంగా రోల్‌కాల్‌పై దాడిచేసి

ఒక్కళ్లను కూడా వదలొద్దంటూ కేకలు పెడుతూ సర్‌ప్రైజ్‌కు గురిచేశాడు. ఈ సర్‌ప్రైజ్ నుండి మరుక్షణంలోనే తేరుకున్న పిఎల్‌జిఎ బలగాలు ప్రతిఘటిస్తూ దాడిని తిప్పికొట్టే క్రమంలో అనివార్యంగా పోలీసు వలయాన్ని గండి కొట్టవలసి వచ్చింది. ఈ క్రమంలోనే మొత్తంగా అమరులైన 31 మంది మెజారిటీ అక్కడికక్కడే అమరులైనారు. కొద్దిమందికి గాయాలైనప్పటికీ 54 మంది కామ్రేడ్స్ సురక్షితంగా ప్రజల సహకారంతో బయటపడ్డారు.

అయితే పోలీసులు కేవలం పార్టీ, పిఎల్‌జిఎ బలగాలపై మాత్రమే కాల్పులు జరపలేదు. క్యాంపుకు వచ్చిన నిరాయుధులైన 9 మంది యువతను పట్టుకొని కాల్చి చంపారు. ఆ దాడిలో గాయపడి క్యాంపు పరిసరాల్లో పడిపోయిన ముగ్గురు పిఎల్‌జిఎ వారిని కూడా పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చిచంపారు. ఈ దాడి సందర్భంగా పోలీసు అధికారులు పెద్ద తలలను కొడితే ఎక్కువ డబ్బులు వస్తాయని ప్రోత్సహించడాన్ని పిఎల్‌జిఎ బలగాలు విన్నారు. ఈ మారణకాండ అక్టోబర్ 24 నుండి 27 తేదీ దాకా కొనసాగింది. ఇదే సందర్భంగా పోలీసులు రాంగూడ గ్రామంలోని ఒక ఇంటిపై కాల్పులు జరిపారు. డొంగ (పడవ)ల్లో పారిపోతున్న ప్రజలపై కాల్పులు జరపగా ఒక రైతుకు గాయాలైనాయి. ఈ దాడిలో పాల్గొన్న కమాండో బలగాలు ఎటువంటి విలువలు లేకుండా డబ్బులకు అమ్ముడుపోయిన ఆరాచకపు గుండా గుంపుల్లా వ్యవహరించారు. వీరి 'ధీరోదాత్తమైన' చర్యకు హెలికాప్టర్‌లలో విస్కీ సీసాలు వచ్చాయి. ఆ ప్యాకేజీలు ఇప్పటికీ అక్కడే పడి ఉన్నాయి. ఆ ప్రాంతానికి వెళ్లిన వాళ్లు ఎవరైనా వాటిని చూడవచ్చు.

ఈ దాడి అక్కడి ప్రజానీకాన్ని కొంత భయోత్పాతానికి గురిచేసినప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాస్తవంగా ఎవరి పక్షాన ఉన్నాయో ఈ దాడి ద్వారా ప్రజలకు మరింత బహిర్గతమైంది. పోలీసులు ఈ దాడిలో విజయవంతమైనప్పటికీ ప్రజలను గెలుచుకోలేకపోయారు. ప్రజలు ఈ దాడికి ముందూ తర్వాత కూడా విప్లవోద్యమంతోనే ఉన్నారు. ఈ సంఘటన సందర్భంగా ప్రజలు నిర్వహించిన పాత్ర చూస్తే పోలీసులు తమ దాడికి చూపెడుతున్న కుంటిసాకుల బండారం బహిర్గతమవుతుంది.

పోలీసు అధికారులు ప్రచారం చేస్తున్నట్లుగా మావోయిస్టులు ప్రజా వ్యతిరేకులు, అభివృద్ధి నిరోధకులు అయితే 28 కిలోమీటర్ల దూరం వాళ్ల కమాండో బలగాలు ఏ ఒక్క మనిషికి కనబడకుండా దొంగతనంగా ఎందుకు ప్రయాణం చేసినట్లు? మావోయిస్టుల డేరాకు దగ్గరలో ఉన్న గునంపాదుర్ గ్రామ ప్రజలు సమాచారం ఇచ్చేందుకు పరుగెత్తుకుంట వస్తుంటే పోలీసు బలగాలు వారిని ఆపి బెదిరించి ఎందుకు పంపినట్టు? ఈ విషయాలు నిజంగా ఎవరు ప్రజా వ్యతిరేకులో, ఎవరు అభివృద్ధి నిరోధకులో బహిర్గతపరుస్తాయి. పోలీసులు ప్రచారం చేస్తున్నట్లు విప్లవకారులే అభివృద్ధి నిరోధకులు, ప్రజా వ్యతిరేకులు అయితే పోలీసులకు అన్ని కుట్ర పద్ధతులు అవసరమై ఉండకపోయేవి. ప్రజలు విప్లవోద్యమంతో ఉన్నారు కాబట్టే గ్రామ గ్రామాన సెంట్రీలు పెట్టుకొని పార్టీని రక్షించుకునేందుకు ప్రయత్నం చేస్తుండబట్టే పోలీసులు దొంగదెబ్బ తీయాల్సి వచ్చింది.

ఇక మరో హాస్యాస్పదమైన విషయమేమిటంటే పోలీసులు శాంతిభద్రతలు రక్షించడానికే దాడి చేసారని ఏపి డిజిపి ప్రవచిస్తున్నాడు. అయితే ఎవరి శాంతి భద్రతలో ఆయన వివరిస్తే బాగుండేది. ప్రభుత్వాధికారులు, ఆదివాసేతర భూస్వాములు, కొందరు నిరంకుశ తెగ పెద్దలు, మత పెద్దలు అక్కడి ఆదివాసీ ప్రజలపై తీవ్రంగా దాడిచేసి వాళ్ల శాంతికి, భద్రతకు విఘాతం కల్పించినప్పుడు వారేమైనారు? అప్పుడు వారికి చట్టాలు, బాధ్యతలు గుర్తురాలేదా? ప్రజలు తమ హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఈ దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే పోలీసులకు శాంతిభద్రతలు గుర్తుకు వస్తాయి. ఇప్పుడు వచ్చాయి కూడా. మళ్లా ఒకసారి పోలీసు వ్యవస్థ ఈ దోపిడీ పాలకవర్గాల చేతిలో సాధనమనే విషయాన్ని రుజువు చేసుకున్నది.

మరో విషయమేమిటంటే వివిధ గ్రామాలకు చెందిన యువత ఎవరి వద్ద ఆయుధాలు లేవు. అంతేకాదు పార్టీకి చెందిన విద్య, వైద్యం, వ్యవసాయం వంటి శాఖలలో పనిచేస్తున్న కొద్దిమంది కార్యకర్తల వద్ద కూడా తుపాకులు లేవు. మరి పోలీసులు 9 మంది యువతతో పాటు వివిధ శాఖలకు చెందిన నిరాయుధులను పట్టుకొని చిత్రహింసలు పెట్టి ఎందుకు కాల్చిచంపినట్లు? పోలీసులు దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారు కనుక "ఒక్కరిని కూడా వదలొద్ద"ంటూ కేకలు పెడుతూ దాడిచేశారు. ఇక చట్టాల గురించి మాట్లాడడంలో అర్థమేమున్నది? అందుకే పోలీసులు ప్రజాస్వామ్యం గురించి ఎంత మాట్లాడినా రాజీపడని వర్గ వైరుధ్యాల పర్యవసానంగా ఏర్పడిన రాజ్యంలో దోపిడీ వర్గాల చేతిలో ఒక సాధనం అనే విషయం ఎంత దాచినా దాగని సత్యం.

అమరులైన వారిలో మెజారిటీ వ్యవసాయ కూలీ పేద రైతాంగానికి చెందిన వారు. కొద్దిమంది మాత్రమే మధ్యతరగతికి చెందినవారు, సామాజిక రూపాల రీత్యా చూస్తే ముగ్గురు వెనకబడిన కులాలకు చెందిన వారైతే మిగిలిన వారంతా ఆదివాసీలు, దళితులు. ఈ వర్గ సామాజిక సంపుటి మావోయిస్టు పార్టీ ఏ వర్గ ప్రజల ప్రయోజనాల కోసం అంకితమై పని చేస్తున్నదో తెలియజేస్తున్నది. అంతేకాదు, ఈ సంపుటి ఆ పార్టీ పీడిత వర్గ స్వభావాన్ని కూడా తెలియజేస్తున్నది. వారిలో మెజారిటీగా భూమి కోసం పోరాడుతూ సాయుధ వ్యవసాయ విప్లవ రాజకీయాలతో సాయుధులైన వాళ్లే. ఈ నష్టం మావోయిస్టు పార్టీకీ, పీడిత ప్రజలకు తీవ్రమైనదే. వెంటనే పూరించుకోలేనిదే. అయితే వ్యవసాయ విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజాయుద్ధ రాజకీయాలతో సంఘటితపడిన ప్రజా నిర్మాణాల బలమైన ప్రజా పునాది నుండే తిరిగి నాయకత్వం ఉద్భవిస్తుంది. ఇది చారిత్రక సత్యం. వీ

(రచయిత సామాజిక కార్యకర్త)

పాఠకులు ఫిర్యాదులు, సమాచారం కోసం వీక్షణం కార్యాలయానికి పనిదినాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 6.00 గంటలలోగా స్వయంగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు. మిగతా సమయాల్లో ఫోన్ చేస్తే అది ఫ్యాక్స్‌లోకి వెళ్లి మీకు జవాబు రాదు. అప్పుడు మీరు ఫోన్ ఎత్తికూడా మాట్లడడంలేదని అనుకునే అవకాశం ఉంది. ఇది గమనించగలరు. - సం.

రంగనాయకమ్మ తత్వ శాస్త్ర పరిచయం గురించి -2

తోలేటి జగన్మోహన్ రావు

వీక్షణం, నవంబరు, 2016, సంచికలో, జె.యు.బి.వి. ప్రసాద్, యు. హెచ్. ప్రీతమ్ ల వ్యాసాలు చూశాను. నా పుస్తకం, 'మేం మళ్లీ వస్తాం'మీద, రంగనాయకమ్మ విమర్శకు 'ప్రతీకారంగా', ఇప్పుడు, నేను, రంగనాయకమ్మ పుస్తకం, 'తత్వ శాస్త్రం - చిన్న పరిచయం', మీద విమర్శ రాశానని, ప్రసాద్ ఆరోపించారు. రంగనాయకమ్మ పుస్తకాన్ని నేను విమర్శించడం, 'కక్ష తీర్చుకునే చర్యగా', వర్ణించారు.

నా పుస్తకం మీద రంగనాయకమ్మ విమర్శకు ముందు, ఆవిడ మార్క్సిష్టు అవగాహన ఎంత 'లోతైనదో' నాకు తెలియదు. రంగనాయకమ్మ, ఎంతో కష్టపడి, కేపిటల్ పరిచయం, చాలా గొప్పగా రాశారని, నా మిత్రులు చెబుతుంటే, నిజమే అనుకున్నాను. రంగనాయకమ్మ ప్రతిభగల రచయిత్రి. పదునైన కలం ఉంది. ఆ కలం శ్రామిక వర్గం తరపున నిలుస్తోందని విన్నప్పుడు సంతోషించని మార్క్సిస్టు అభిమానులెవరుంటారు? నేను నిజంగానే చాలా సంతోషించాను.

నిజంగానే - నా పుస్తకం మీద ఆవిడ చేసిన విమర్శ, నాకు ఒక 'షాక్' లాగా తగిలింది.

'షాక్ లాగా తగిలింది', అంటున్నది - ఆవిడ నా పుస్తకాన్ని విమర్శించినందుకు కాదు. నా పుస్తకంలో, చాలామంది మార్క్సిస్టులు అంగీకరించలేని వివాదాస్పదమైన అంశాలున్నాయనీ, అవి తీవ్ర విమర్శకు గురవుతాయనీ, నాకు తెలుసు.

'షాక్ లాగా తగిలింది', అంటున్నది - ఆవిడ ప్రయోగించిన పరుషమైన భాషా, వెటకారాలూ, వెక్కిరింతలూ, చూసి కాదు. ఆవిడ కలం దురుసుతనం గురించి నాకు బాగా తెలుసు. తనకు నచ్చని వారిని విమర్శించేటప్పుడు ఆవిడ ఎటువంటి భాష ప్రయోగిస్తారో, అంతకు ముందు, అనేక సందర్భాలలో, చూశాను.

'షాక్ లాగా తగిలింది', అంటున్నది - ఆ విమర్శలో వెల్లడయిన ఆవిడ సైద్ధాంతిక స్థాయిని చూసి. ఈ విమర్శ వెలువడే వరకూ, రంగనాయకమ్మ, మార్క్సిజాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకున్నారు, అని నేను అనుకునే వాడిని. కాని, చాలా పేలవమైన ఆ విమర్శ చూశాకా, అదనపు విలువ, శ్రమ దోపిడీ, అంటుందే కాని, ఆవిడకు మార్క్సిజం లోతుపాతులు తెలియవు, అనిపించింది. ఆవిడ విమర్శకు, నేను, 'వీక్షణం'లో, రెండు సంచికల్లో (జనవరి, మార్చి, 2014), సమాధానం ఇచ్చాను. ఆ తర్వాత, మార్క్సిజం గురించి రంగనాయకమ్మ రాసిన రచనలు కొన్ని చదివాను. కేపిటల్ పరిచయం, ఆ పరిచయం మీద బ్రహ్మాచారి-దిలీప్ ల విమర్శా, కూడా చదివాను.

ఈ మధ్య ఒక మిత్రుడు కలిసినప్పుడు, 'రంగనాయకమ్మ తత్వ శాస్త్ర పరిచయం అంటూ ఒక పుస్తకం రాశారు. మీరు చూశారా?' అని అడిగారు. ఆ పుస్తకం గురించి విన్నాను కాని చదవలేదు. వెంటనే ఆ పుస్తకం తెప్పించి చదివాను. నా సందేహం పూర్తిగా తీరిపోయింది. రంగనాయకమ్మకు మార్క్సిజంలో ఓనమాలు తెలియవని స్పష్టమైంది.

వీక్షణం, నవంబరు సంచికలో, లింగ మూర్తి గారు అన్నట్లు, తత్వ శాస్త్ర పరిచయం ద్వారా రంగనాయకమ్మ, తన సైద్ధాంతిక స్థాయిని బహిరంగంగా వెల్లడించినందుకు, ఆవిడకు నిజంగా కృతజ్ఞతలు. 'మేం మళ్లీ వస్తాం' మీద ఆవిడ విమర్శా, తత్వ శాస్త్ర పరిచయం - ఈ రెండూ చదివితే, మార్క్సిజం గురించి ఏ మాత్రం అవగాహన ఉన్న వారికైనా, ఆవిడ స్థాయి తెలిసిపోతుంది.

మార్క్సిజం పేరుతో, రంగనాయకమ్మ, అవాకులూ, చెవాకులూ, రాస్తుంటే, దానికి సమాధానమివ్వడం, విమర్శించడం, 'కక్ష' తీర్చుకోవడంగా, 'ప్రతీకార చర్య'గా, ప్రసాద్ లాంటి వాళ్లు భావిస్తే, నేను భవిష్యత్తులో కూడా, ఆవిడ అటువంటి రాతలు రాసినప్పుడు తప్పకుండా 'పగ' తీర్చుకుంటాననీ, 'ప్రతీకారం' చేస్తాననీ, స్పష్టం చేస్తున్నాను. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని, ఎవరైనా తన ఇష్టం వచ్చినట్లు వక్రీకరిస్తే, ఒక మార్క్సిస్టు అభిమానిగా, నేను చేతులు ముడుచుకు కూర్చోను. నా శక్తి మేరకు ప్రతిఘటిస్తాను.

నేను, నా విమర్శలో, చాలా కొద్దిగా మాత్రమే చెప్పగలిగాను, కాని, తత్వ శాస్త్ర పరిచయంలో, ప్రతీ పేజీలోనూ, అవాకులే, చవాకులే. తనకు ఏమాత్రం అర్థంకాని ఒక శాస్త్రాన్ని, వెటకారాలతో, వెక్కిరింతలతో, వ్యంగ్యంతో, విమర్శించడానికి సాహసించారు రంగనాయకమ్మ. పొసుకెక్కి ఒకడు, కళ్లముందు బొటన వేలుంచి, ఎవరెస్టు శిఖరాన్ని చూస్తూ, 'నా బొటన వేలంత లేదు, ఇదా ఎవరెస్టు శిఖరం?' అని ఈసడించాడట. అలాగే, ఈ పుస్తకంలో, బొటన వేలంత మనిషి, ఎవరెస్టు శిఖరాల్లాంటి హెగెల్, మార్క్స్, ఏంగెల్స్ లను ఈసడించింది, పరిహసించింది.

సత్యం ఎల్లప్పుడూ నిర్దిష్టంగా ఉంటుంది, అనిర్దిష్టంగా ఉండదు, అనే సూత్రీకరణను, మంచినీళ్ల గ్లాసు-సారా గ్లాసులతో పోల్చి, హేళన చేస్తుంది రంగనాయకమ్మ (త.ప. పే. 134)

'ఈ రోజు సత్యంగా గుర్తించబడిన దానికి అసత్య పార్శ్వం కూడా ఒకటి ఉంటుందని....అదే విధంగా, ఈ నాడు అసత్యంగా గుర్తించబడిన దానికి సత్య పార్శ్వం కూడా ఒకటి ఉన్నదని....' అని వివరించే ఏంగెల్స్ సూత్రీకరణను, 'దాటవేసే సూక్తిగా' వర్ణిస్తుంది (త.ప. పే. 131

ఈ ప్రపంచాన్ని తయారుగా ఉన్న వస్తువుల సముదాయంగా కాక ప్రక్రియల సముదాయంగా చూడాలనీ, పైకి స్థిరంగా ఉన్నట్లు కనిపించే వస్తువులూ, మన ఆలోచనలలో ఆ వస్తువుల చిత్రాలూ - అంటే భావాలూ - ఎడతెగకుండా మారుతుంటాయనీ, వస్తూ, పోతూ ఉంటాయనీ, చెప్పే ఒక ముఖ్య గతి తర్క సూత్రీకరణ మీద వ్యాఖ్యానిస్తూ - 'ఒక పచ్చగడ్డి మొక్క తయారీ, ఒక స్థాయిలో ఆగి వుండక పోతే, దాని గుణాలు మారి మారి ఒక లక్ష సంవత్సరాల్లో అది 'పచ్చగడ్డి చెట్టు' అవుతుందా? చీమ ఎప్పటికీ చీమలాగే, పచ్చగడ్డి ఎప్పటికీ పచ్చగడ్డి లాగే, ఆగవా?' అంటుంది (త.ప. పే. 124). పరిణామ సిద్ధాంతం గురించి కనీస అవగాహన ఉన్న ఏ వ్యక్తి అయినా ఇలా మాట్లాడుతారా?

'ఉనికిలో ఉన్న ప్రతీదీ నశిస్తుంది' అనే గతి తార్కిక సూత్రీకరణను తన స్వంత భాషలో, 'జీవించే ప్రతీదీ మరణిస్తుంది', అని చెప్పి ? 'పుల్లయ్యకి తెలీదా ఇది? దీన్ని చెప్పిన వాడు ఎంత పేరు గల తత్వ వేత్త అయినా, అతనూ పుల్లయ్యే', అంటుంది. (త.ప. పే. 135)

చలనంలో ఒక వైరుధ్యం ఉంది కనుక, చలనంలో ఉన్న వస్తువు, ఒక సమయంలో, ఒక స్థలంలో ఉంటుంది, ఉండదు, అని రెండు జవాబులుంటాయని, హెగెల్, మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ లు చెబుతుంటే, ఈ సూత్రీకరణను తనకు తోచిన రీతిలో చెప్పి, 'పిచ్చి వాగుడు' (త.ప. పే. 134) అంటుంది.

జ్ఞానం. అంతిమ సత్యం అనే దాన్ని ఎన్నడూ చేరుకోకుండానే, దిగువనుంచి ఎగువకు, పురోగమిస్తూ ఉంటుందనీ, తత్వ శాస్త్ర జ్ఞానానికే కాకుండా ఈ సూత్రీకరణ అన్ని రకాల జ్ఞానాలకు, ఆచరణలకూ వర్తిస్తుందనీ, ఏంగెల్స్ చెబితే – ఈ సూత్రీకరణను, 'పరిపూర్ణమైన పరిస్థితులనేవి ఉండవు', అని తన స్వంత భాషలో చెప్పి, 'ఎవడు వీడు ఇలా చెప్పిన పాగల్?' అని వ్యాఖ్యానిస్తుంది. (త.ప. పే 124).

'గతి తార్కిక భౌతిక వాదం, మతిహీనుల మాయాజాలం', అన్నారు ముదిగొండ శివప్రసాద్. ఆయన ఆరెస్సెస్ కవి. ఆయన అలా అనడంలో ఆశ్చర్యం లేదు. ముదిగొండ శివప్రసాద్ లా, రంగనాయకమ్మ కూడా, గతి తర్కాన్ని పిచ్చివాగుడు, తుక్కుశాస్త్రం, మతిహీనుల మాయాజాలం, అని అనుకుంటుంటే, ఆ విషయం స్పష్టంగా చెప్పవచ్చు, మార్క్సిజానికి విడాకులివ్వవచ్చు. ఆ తర్వాత, రంగనాయకమ్మ గతి తర్కాన్ని ఎంత తీవ్రమైన భాషలో విమర్శించినా, మార్క్సిస్టులు పట్టించుకోనక్కర్లేదు. ఆవిడ అభిప్రాయాలు ఆవిడవి, అని వదిలెయ్యవచ్చు.

కాని, రంగనాయకమ్మ, మార్క్సే నా గురువు, మార్క్స్ చెప్పేదే నేను చెబుతున్నాను అంటూ, తనను తాను ఒక మార్క్సిస్టుగా చెప్పుకుంటూ, మార్క్సిజానికి ప్రాణప్రదమైన అంశాలన్నింటినీ తిరగదోడుతుంటే, మార్క్సిస్టులు, ఆవిడని నిర్దాక్షిణ్యంగా బహిరంగం చెయ్యాలి. ఇందులో అభిమాన, దురభిమానాలకూ, మొహమాటాలకూ, తావు లేదు.

పోనీ, తత్వ శాస్త్రం రంగనాయకమ్మకు తెలియలేదు, తను పరిచయం చేసిన కేపిటల్ అయినా ఆవిడకు పూర్తిగా అర్థమైందా?

అంతకు ముందున్న వ్యవస్థల కంటే, పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రత్యేకత ఏమిటి?

బానిస వ్యవస్థలో బానిస శ్రమ శక్తి అంతా బానిస యజమానిదే; బానిసే ఒక సరకు. ఫ్యూడల్ వ్యవస్థలో, రైతు అర్ధబానిస; అతను భూమికీ, భూస్వామికీ,బందీ. భూమిని వదలి పోయే స్వేచ్ఛ అతనికి లేదు. అతను భూస్వామి భూమిలో వెట్టిచాకిరీ చెయ్యాలి. భూస్వామి అతనికి ఏమీ చెల్లించడు. భూస్వామికే అతను పన్ను, కౌలు, చెల్లిస్తాడు. ఈ రెండు వ్యవస్థలలోనూ, శ్రమ దోపిడీ, చాలా స్పష్టంగా, ఎటువంటి ముసుగూ లేకుండా, నగ్నంగా కనిపిస్తుంది.

పెట్టుబడిదారీ వ్యవస్థ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, నినాదాలతో ఉనికిలోకి వచ్చింది. ఇక్కడ కార్మికుడు స్వేచ్ఛా జీవి. అతనిని ఎవ్వరూ పని చెయ్యమని నిర్బంధించరు. ఇక్కడ కార్మికుడు స్వతంత్ర జీవి. బానిస మీదా, అర్ధబానిస మీదా నిర్బంధాలున్నట్లు, అతని మీద నిర్బంధాలుండవు. ఇక్కడ కార్మికుడు తన ఆస్తికి – తన శ్రమ శక్తికి – తనే యజమాని. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆస్తిగల వారందరూ మార్కెట్లో సమానులే. ఆ కారణంగా, మార్కెట్లో, అతనూ, పెట్టుబడిదారుడితో సమానుడే.

కాని, ఉత్పత్తి సాధనాలను కోల్పోయిన కార్మికుడు, బతకాలంటే తన శ్రమ శక్తిని మార్కెట్లో అమ్ముకోవాలి. అంటే, అంతవరకూ తన స్వంత ఉత్పత్తి సాధనాలతో తయారు చేసిన వస్తువులను అమ్ముకున్న ఉత్పత్తి దారుడు, తానే ఒక సరకుగా మారిపోయి, కాని బానిసలా 24 గంటలూ అమ్ముడు పోకుండా, తన 'ఆస్తి'ని తన వద్దే ఉంచుకుంటూ, తనను తాను, ముక్కలు, ముక్కలుగా, మార్కెట్లో అమ్ముకోవలసి వస్తుంది. కార్మికుడి శ్రమ శక్తిని కొనడానికి, ఉత్పత్తి సాధనాలూ, జీవనాధారాలూ, తన గుప్పెట్లో పెట్టుకున్న పెట్టుబడిదారుడు, మార్కెట్లో అతనికి ఎదురవ్వాలి. ఈ రెండు పరిస్థితులూ ఏర్పడినప్పుడు, ఫ్యూడల్ ఉత్పత్తి విధానానికి భిన్నమైన ఒక కొత్త ఉత్పత్తి విధానం ఉనికిలోకి వస్తుంది.

కార్మికుడి శ్రమ శక్తిని కొనడానికి మార్కెట్లో అడుగుపెడుతూ, పెట్టుబడి, ఒక నూతన యుగం – పెట్టుబడిదారీ యుగం – ప్రారంభమైందని, వెల్లడిస్తుంది. శ్రమ శక్తి సరకుగా మారి, అమ్మకానికి మార్కెట్లో ప్రవేశించకపోతే, ఈ నూతన యుగం లేదు.

శ్రమ శక్తిని సరకు అనీ, మార్కెట్లో పెట్టుబడిదారుడు, కార్మికుడి శ్రమ శక్తిని కొంటున్నాడనీ, మార్క్స్ చెప్పడం వల్ల, శ్రమ దోపిడీ అన్న వాదన బలహీనపడిపోతోంది, అని రంగనాయకమ్మకు చికాకుగా ఉంది. మార్క్స్ చేసినది పొరపాటేనని భావించి; ఆ తప్పును సరిదిద్దే ఉద్దేశంతో ఆవిడ కలం ఎత్తారు, కాని, తను ఎత్తిన కత్తి, మార్క్సిజం పీక మీదే దిగుతోంది, అని ఆవిడకు అనుమానం కూడా రావడం లేదు.

'శ్రమ శక్తి' ఉపయోగపు విలువ గురించి..' అనే శీర్షికతో రంగనాయకమ్మ రాసిన వ్యాసంలో (వీక్షణం, జూన్, జులై, 2013 సంచికలలో), 'శ్రమ శక్తి ఒక సరకు అయితే, సరకుని కొన్న వాడే దాన్ని ఉపయోగించుకోవడం న్యాయమైన హక్కు అయితే, అది శ్రమ దోపిడీ ఎలా అవుతుంది?' అనే సందేహం వెలిబుచ్చారు. ఒక సందేహం వెలిబుచ్చి, చర్చకు పెట్టడంలో తప్పులేదు. కాని వ్యాసం చివరికి చేరేటప్పటికి, రంగనాయకమ్మ సందేహం తీరిపోయింది. అక్కడ పెట్టుబడిదారుడుకీ, కార్మికుడుకీ, మధ్య ఒక సంభాషణ ప్రవేశపెట్టారు రంగనాయకమ్మ.

కార్మిక వర్గ చైతన్యాన్ని అవమానపరిచే, జుగుప్సాకరమైన, ఈ సంభాషణలో, యజమాని వేసే ప్రశ్నల వర్షంలో తడిసిముద్దయిన కార్మికుడు, 'శ్రమ దోపిడీయే లేదని దోపిడీదారుడు విర్రవీగుతోంటే, నోరెత్తలేని స్థితిలో శ్రామికుడు పడిపోయాడంటే కారణం, నా గురువు పొరపాటే' అంటూ మార్క్స్ పొరపాటు చేశాడని అంగీకరిస్తాడు. 'శ్రమ శక్తి ఉపయోగం అంతా, దాన్ని కొన్న వాడిదే అని మార్క్స్ చెప్పాడా లేదా?' అన్న యజమాని ప్రశ్నకు, కార్మికుడు 'ఒక ఉద్యమకారుడు ఎంత చిన్న పొరపాటు చేసినా అది శత్రువుకే ఉపయోగపడుతుందని ఇప్పుడే నాకు బాగా అర్థమైంది. నా శ్రమని దోచే మనిషి, నాతో ఇంత ధైర్యంగా ఎందుకు మాట్లాడగలుగుతున్నాడు? నా తప్పు వల్ల,' అని తలవంచుతాడు.'శ్రమ శక్తి అనేది సరకు కాదు. అది అలా కనుపడుతుంది. అంతే. దాన్ని నేను అమ్ముతున్నాననీ, నువ్వు కొంటున్నావనీ, ఇన్నాళ్లూ అలా అనుకున్నాను....అది పెద్ద పొరపాటు. నీ వల్ల జరిగేది శ్రమ దోపిడీ కాదని నువ్వు వాదించడానికి నా పొరపాటు నీకు ఎంత సాయపడిందో, నీకు ఎంత ధైర్యం ఇచ్చిందో, నాకు ఇప్పుడు తెలుస్తోంది...' అంటాడు.

అసహ్యకరమైన ఈ సంభాషణలో, కార్మికుడు కనపరిచిన ఈ నిస్సహాయత, ఈ అజ్ఞానం, కార్మిక వర్గానివి కావు; కార్మికుడిని అవహించి, అతని చేత ఆ మాటలు పలికించిన రంగనాయకమ్మవి. 'నోరెత్తలేని స్థితిలో పడిపోయినది' కార్మికుడు కాదు, రంగనాయకమ్మ.

వర్గ చైతన్యం ఉన్న కార్మికుడు ఎలా మాట్లాడుతాడో కాపిటల్ చూస్తే తెలుస్తుంది:

'....అప్పుడిక పెట్టుబడిదారుడు సరుకుల మార్పిడి నియమాన్ని తన

వైఖరికి ఆధారం చేసుకుంటాడు. మిగిలిన కొనుగోలుదారులందరిలాగే అతడు కూడా తన సరకు ఉపయోగపు విలువనుంచి సాధ్యమైనంత ఎక్కువ ప్రయోజనం పొందాలనుకుంటాడు. ఉత్పత్తి ప్రక్రియ యొక్క ఆటుపోట్లలో అణగి పోయిన కార్మికుని కంఠం, ఇంతలో హఠాత్తుగా పైకి లేస్తుంది.

నేను నీకమ్మిన సరకు మిగిలిన సరకుల గుంపు కంటే భిన్నం. దాని వినియోగం విలువని సృష్టిస్తుంది, తన సొంత విలువకి మించిన విలువని సృష్టిస్తుంది. అందుకే నువ్వు దాన్ని కొన్నావు. నీ దృష్టిలో పెట్టుబడి యొక్క స్వయంజనిత విస్తరణగా కనిపిస్తున్నది, నా దృష్టిలో శ్రమ శక్తి అదనపు వ్యయం. మార్కెట్లో నీకూ, నాకూ తెలిసింది ఒకే నియమం. అదే సరకుల మారకపు నియమం. ఒక సరుకు అనుభోగం దానిని వదులుకున్న అమ్మకందారునిది కాదు, దానిని పొందిన కొనుగోలుదారునిదే. కనుక నా రోజువారీ శ్రమ శక్తి నీకే చెందుతుంది. అయితే ప్రతీ రోజూ నువ్వు దానికి చెల్లించే ధరతో నేను దాన్ని రోజూ పునరుత్పత్తి చేయగలగాలి, మళ్లీ అమ్మగలగాలి. వయసు పైబడటం వగైరాల వల్ల కలిగే ప్రకృతి సిద్ధమైన బలహీనతనలా వుంచి, నేను రోజూ ఉదయం, ఈ రోజులాగానే, అదే శక్తితో, అదే ఆరోగ్యంతో, అదే తాజాతనంతో పనిచేయగలగాలి. నువ్వెప్పుడూ నాకు 'పొదుపు', 'మిత వ్యయం' అనే ధర్మసూత్రాలు బోధిస్తుంటావు. మంచిది! నేను వివేకవంతుడైన పొదుపరి యజమాని లాగా నా ఏకైక సంపద అయిన శ్రమ శక్తిని కాపాడుకుంటాను, దానిని మూర్ఖంగా వృధా చెయ్యకుండా జాగ్రత్త తీసుకుంటాను. ప్రతి రోజూ నేను దాన్ని దాని మామూలు వ్యవధికీ, ఆరోగ్యకరమైన అభివృద్ధికీ అనుగుణంగా ఉన్న మేరకే వ్యయం చేస్తాను, చలనంలో ఉంచుతాను, పనిలో పెడతాను. నేను మూడు రోజుల్లో పూరించగలిగిన శ్రమ శక్తి కంటే ఎక్కువ పరిమాణాన్ని నువ్వు పని దినాన్ని అపరిమితంగా పెంచడం ద్వారా ఒక్క రోజులో ఉపయోగించేయవచ్చు. శ్రమ రూపంలో నువ్వు పొందింది, శారీరక రూపంలో నేను కోల్పోతాను. నా శ్రమ శక్తిని ఉపయోగించడం వేరు, దాన్ని కొల్లగొట్టడం వేరు.... (గణాంకాలతో దోపిడీ ఎల్లా జరుగుతోంది చెప్పి)....అంటే ప్రతీ రోజూ నా సరకు విలువలో 2/3వ వంతు దోచుకుంటున్నావన్న మాట. నువ్వు నాకు చెల్లిస్తోంది ఒక రోజు శ్రమ శక్తికి మాత్రమే కాగా, నువ్వు ఉపయోగించుకుంటోంది మాత్రం మూడు రోజులది. అది మన ఒప్పందానికీ, మారకపు నియమానికీ విరుద్ధం. కనుక మామూలు పొడవున్న పనిదినాన్ని నేను డిమాండు చేస్తున్నాను. పైగా నీ హృదయానికి మొరపెట్టుకోకుండానే ఈ డిమాండు చేస్తున్నాను. ఎందుకంటే, డబ్బు వ్యవహారాల్లో హార్దిక భావాలకు స్థానం లేదు. నువ్వొక ఆదర్శ పౌరుడివయుండవచ్చు. జీవ కారుణ్య సంఘ సభ్యుడివయుండవచ్చు. చాలా పవిత్రుడవనే ఖ్యాతి కూడా నీకుండవచ్చు. అయితే నాకు నువ్వు ముఖాముఖిగా నిలబడినప్పుడు నీవు దేనికి ప్రాతినిధ్యం వహిస్తున్నావో, దాని (పెట్టుబడి - తోలేటి) రొమ్ములో హృదయం లేదు. అక్కడ కొట్టుకుంటోంది నా గుండె మాత్రమే. నేను మామూలు పని దినాన్ని డిమాండు చేస్తున్నాను. ఎందుకంటే నేను మిగిలిన అమ్మకందార్లందరి లాగానే నా సరుకు విలువని డిమాండు చేస్తాను.

సాగదీయడానికి ఎంతో వీలున్న హద్దులు తప్ప, పని దినానికీ, అదనపు విలువకీ, సరుకుల మార్పిడి స్వభావం స్వయంగా ఎటువంటి పరిమితుల్నీ విధించదన్న సంగతి మనం గమనిస్తాము. పెట్టుబడిదారుడు పని దినాన్ని సాధ్యమైనంత సాగదీయటానికి ప్రయత్నిస్తున్నప్పుడూ, సాధ్యమైనప్పుడల్లా ఒక పని దినంలో నుండి రెండు పని దినాలను రాబట్టడానికి ప్రయత్నిస్తున్నప్పుడూ, ఒక కొనుగోలుదారుడుగా తన హక్కు కాపాడుకుంటున్నాడన్న మాట. మరో వైపున అమ్మబడిన ఈ సరుకుకున్న విశిష్ట స్వభావం దాని అనుభోగంలో కొనుగోలుదారునికి పరిమితులు విధిస్తుంది. కార్మికుడి పని దినాన్ని మామూలు కాల పరిమితికి కుదించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఒక విక్రేతగా తన హక్కును కాపాడుకుంటున్నాడు. కనుక ఇక్కడ ఒక వైరుధ్యం, హక్కుకు వ్యతిరేకంగా హక్కు తలెత్తిందన్న మాట. ఈ రెండు హక్కులకూ మారకపు నియమం యొక్క విరోధ పద్ధ ఉంది. సమాన హక్కుల మధ్య వైరంలో బలప్రయోగమే నిర్ణేత. పెట్టుబడిదారీ ఉత్పత్తి చరిత్రలో పని దినం అంటే ఏమిటి అన్న దాని నిర్ధారణ, సమష్టి పెట్టుబడికీ, సమష్టి శ్రమకీ మధ్య, అనగా పెట్టుబడిదారీ వర్గానికీ, కార్మిక వర్గానికీ మధ్య జరిగిన పోరాటం యొక్క ఫలితంగా దర్శనమివ్వడానికి గల కారణం అదే.'(విశాలాంధ్ర విజ్ఞాన సమితి ప్రచురణ - 'పెట్టుబడి - I - అధ్యాయం పది - పని దినం - పే. 211-212).

కార్మిక వర్గ చైతన్యాన్ని అవమానించే, అసహ్యకరమైన సంభాషణ ప్రవేశ పెట్టిన రంగనాయకమ్మకు, కేపిటల్ లో ప్రతిధ్వనించిన ఈ కార్మికుడి గొంతు వినిపించిందా?

సరకుల మధ్య సంబంధంగా కనుపించే విషయం, వాస్తవంగా, సరకుల మధ్య సంబంధంగా కాక, సమాజంలో వ్యక్తుల మధ్య సంబంధంగా ఉంటుంది. ఇక్కడ శ్రమ శక్తి మారకం, పెట్టుబడిదారులు, కార్మికులు అనే రెండు వర్గాల మధ్య సంబంధంగా, వైరుధ్యంగా, ఉంటుంది.

పెట్టుబడిదారుడు, రాజ్య యంత్రాంగం - పోలీసులు, కోర్టులు, జైళ్లు, సైన్యం - సహాయంతో తన హక్కును అమలు జరుపుతాడు. కార్మికులు సమ్మెలు, తిరుగుబాట్లు, ద్వారా తమ హక్కును కాపాడుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ వైరుధ్యం పరిష్కారం కావాలంటే, మనం ఆర్థిక రంగాన్ని వదలి, రాజకీయ రంగంలోకి ప్రవేశించాల్సి ఉంటుంది. బలప్రయోగంతో కూడిన కార్మిక వర్గ విప్లవాల ద్వారానే ఈ వైరుధ్యానికి పరిష్కారం లభిస్తుంది కాని, శ్రమ శక్తిని సరకు అనడం వలన మన వాదన బలహీన పడిందా లేదా, అని తర్కించడం ద్వారా కాదు. వాదనలోని లోపాలన్నింటినీ జాగ్రత్తగా సవరించి, ఇబ్బందికరమైన విషయాలను పక్కకు తప్పించి, ఒక తెలివైన న్యాయవాది, తన వాదనను న్యాయస్థానంలో వినిపించి, కేసు గెలవడం లాంటిది కాదు, ఈ సమస్య.

పెట్టుబడిదారీ సమాజంలో, వాస్తవంగా, ఆచరణలో తలెత్తిన ఒక వైరుధ్యం, ఆచరణలోనే ఎలా పరిష్కారమవుతున్నదో పరిశీలించి, ఆ పద్ధతిని వెల్లడించడమే గతి తార్కిక పద్ధతి - మార్క్స్ అనుసరించిన పద్ధతి.

'గతి తర్క సూత్రాలు ఎంత బాగా తెలిసినా సోషలిజం రాదు, (శ పే. 153) అనే రంగనాయకమ్మకు ఇదంతా అర్ధమవుతుందా?

చివరగా..... 'మార్క్స్ విడిగా రాసిన రచనల్లో గానీ, మార్క్స్ ఎంగెల్సులు కలిసి చేసిన రచనల్లో గానీ, శత్రు వర్గాలూ, శత్రు వైరుధ్యాలూ, పోరాటాల్నీ, అంటే వర్గాల రాహిత్యాన్నే, సమాజానికి చివరి స్థిర రూపంగా (కింది గీత నాది - తోలేటి) చెపుతారు...' అని రాశారు రంగనాయకమ్మ (త ప. పే 214). జె.యు.బి.వి. ప్రసాద్ కూడా తన వ్యాసంలో ఈ కొటేషన్ ఇచ్చారు.

ఎడతెగని మార్పు తప్ప, గతి తర్కంలో శాశ్వతంగా ఉండేది ఏదీ లేదు, అని చెప్పే గతి తర్కానికి విరుద్ధమైన భావన ఇది. మార్క్స్, ఏంగెల్స్ లాంటి గతి తార్కిక భౌతిక వాదులు, 'సమాజానికి చివరి స్థిర రూపం', అనే ప్రశ్నే లేదు. ఇది రంగనాయకమ్మ కల్పితం లాగే కనుపిస్తోంది.

ఇది కల్పితం కాకపోతే, రంగనాయకమ్మ గాని, ప్రసాద్ గాని, మార్క్స్ - ఏంగెల్స్ లు, ఎక్కడ అలా 'చివరి స్థిర రూపం' అని చెప్పారో, చూపిస్తారా?

❖

మానవీయ విలువల చిరునామా శివరామకృష్ణారావు

- తోట జ్యోతీరాణి

దిగజారిపోతున్న మానవీయ విలువలు, పతనమవుతున్న ఉన్నత విద్యా ప్రమాణాలు, భ్రష్టుపట్టిపోతున్న గురు-శిష్య సంబంధాలు, సామాజిక చైతన్యం, సామాజిక స్పృహను కోల్పోతున్న పరిశోధనలు, అంతరిస్తున్న నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి, కులం, మతం, ప్రాంతం, జెండర్ ప్రాతిపదికగా ఏర్పడుతున్న రకరకాల వైరుధ్యాలు బలోపేత మవుతున్నాయి. ఈ సందర్భంలో మానవీయ విలువలకు చిరునామాగా నిలిచిన, జీవించిన మా గురువుగారు, ఆచార్య శివరామకృష్ణారావు గురించి మాట్లాడుకోవలసిన అవసరం ఉంది. మాది గురు-శిష్య సంబంధమే కాదు, తండ్రీ-బిడ్డల వంటి సంబంధం కూడా. గత నాలుగు దశాబ్దాలుగా నేను గమనించిన మా గురువుగారి ఔన్నత్యం గురించి చెప్పవలసిన బాధ్యత నామీద ఉన్నది.

ప్రజలందరూ గౌరవంగా, హుందాగా బతికే పరిస్థితులు ఏర్పడాలని, అందరి మధ్య మానవీయ, ప్రజాస్వామిక సంబంధాలు ఆవిష్కరించ బడాలన్న ఆకాంక్ష దిశగా నా ఆలోచనలు, ఆచరణ మీద గురువుగారి ప్రభావం బలమైందే. ఇటువంటి వ్యక్తికి 1968లో వరంగల్ సుబేదారిలోని విశ్వవిద్యాలయ సాయం కళాశాలలో అధ్యాపకుడిగా ప్రవేశించడంతో వరంగల్‌తో అనుబంధం ప్రారంభమైంది. 1974లో అర్థశాస్త్ర విభాగం ప్రారంభమైనప్పటి నుండి 2015, డిసెంబర్ 4న తుదిశ్వాస విడిచేవరకు అర్థశాస్త్ర విభాగంలో, కాకతీయ విశ్వవిద్యాలయంతో, వరంగల్‌తో సార్ అనుబంధం బలపడుతూనే ఉన్నది. పదవీ విరమణ చెందినా, జీవిత సహచరి మరణించినా , అమెరికాలో కొడుకులతో ఉండడానికి గ్రీన్‌కార్డు మంజూరైనా వరంగల్‌ని విడిచి పెట్టలేదు. వరంగల్ శాశ్వత చిరునామాగా మా అందరికీ పెద్ద దిక్కుగా నిలిచాడు.

వ్యక్తిగతంగా చూస్తే ఆడంబరాలు, ఆర్భాటాలు, అహంభావం, అందలం ఎక్కాలన్న ఆకాంక్ష, స్వార్థం, పదవులు, స్వప్రయోజనం ఇవి ఏవీ సార్ దరిదాపులకు కూడా పోవు. పదవులు, ఆర్థిక హోదా, ఉద్యోగ హోదా వేటికీ ప్రాధాన్యత నివ్వలేదు. ప్రతీ వ్యక్తిని సాటి మనిషిగా గుర్తించేవాడు. 'శ్రమ విలువ' తెలిసిన మనిషి ప్రతీవారి కష్టాన్నీ తన కష్టం అని అనుకునేవాడు, పరిష్కరించే ప్రయత్నం చేసేవాడు. కులాన్ని, మతాన్ని, హోదాను, ప్రాంతాన్ని, జెండర్‌ను బట్టి కాకుండా సమస్యను బట్టి స్పందించే వారు. బాధితుల పక్షాన నిలబడేవారు. అందువల్లనే ఆయనను అభిమానించడానికి ఆయన ప్రాంతం, కులం ఏవీ అడ్డుగోడ కాలేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న తుమ్మల పాపిరెడ్డి, కె. సీతారామారావు మొదలైన వాళ్లంతా మాతోపాటు సార్ ఎక్కడికీ వెళ్లొద్దని, వరంగల్‌లోనే ఉండాలని సార్‌తో పోట్లాడినవాళ్లే.

కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో ప్రజాస్వామిక విలువలు ఏర్పడడంలో, గురు-శిష్య సంబంధాలు ఉన్నతీకరించ బడడంలో, బోధన నిరంతరాయంగా కొనసాగడంలో, సమాజానికి అవసరమైన పరిశోధనలను ప్రోత్సహించడంలో సార్‌దే కీలకపాత్ర.

క్లాసులు అయిన తర్వాత నిరంతరం కొనసాగే చర్చల వల్ల ఒకవైపు పరిశోధన మరొకవైపు సమిష్టితత్వం బలపడ్డాయి. ప్రధానంగా సార్ సుబేదారి పి.జి. కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసినప్పుడు సార్‌తో పాటు, నేను, తుమ్మల పాపిరెడ్డి, ఇక్బాల్ అలీ, బుర్ర రాములు నిరంతరం సబ్జెక్టు దృష్ట్యా, సమాజం గురించి, సమాజిక, ఆర్థిక, రాజకీయ నిర్మాణాల గురించి చర్చించుకునేవాళ్లం. పతనమవుతున్న విలువల గురించి ఆవేదన పడేవాళ్లం. సెమినార్లకు సమష్టిగా పత్రాలు రాసేవాళ్లం, కలిసివెళ్లే వాళ్లం. ఏ సెమినార్‌కి వెళ్లినా సామాజిక ప్రయోజనం దృష్ట్యా మా పత్రాలే గుర్తింపు పొందేవి.

1989లో త్రివేంద్రంలో జరిగిన ఆల్ ఇండియా ఎకనామిక్ కాన్ఫరెన్స్‌కు వెళ్లిన అనుభవం మరపురానిది. సార్, నేను, తుమ్మల పాపిరెడ్డి, ఇక్బాల్ అలీ, సుదర్శన్, రేవతి - మా సహచరులతో పదిమందిమి పదిరోజులు వెళ్లాం. సెమినార్‌లో నోబెల్ బహుమతి ఇంకా అప్పటికి రాలేదు - అమర్త్యసేన్ - మాట్లాడిన తర్వాత మేము ఆయన ప్రతిపాదనలను, ఆచరణ సాధ్యాసాధ్యాల గురించి చర్చే చర్చ. అక్కడి నుండి కన్యాకుమారికి వెళ్లినప్పుడు, అక్కడ లాడ్జింగ్‌లో ఉండాలంటే మా ఆర్థికస్తోమత సరిపోదు. ఒక ఆశ్రమంలో అరుగుకు అద్దె చెల్లించి, నిద్రపోయాం. అప్పటికే సార్ సీనియర్ ప్రొఫెసర్. అయినా మాతోపాటు కష్టపడడం కష్టమే అనుకోలేదు. 'అందరమూ కలిసి ఉండడమే ఇష్టం' అనుకునే ధోరణి మాలో చాలామందికి సార్ నుండి వారసత్వంగా వచ్చిందే.

విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు ఏరోజు, ఏ టైముకు వచ్చినా అందుబాటులో ఉండడం వంటి 'స్టూడెంట్-ఫ్రెండ్లీ' లక్షణాలు మా అందరికీ సార్ నుండి సంక్రమించినవే. వీలైతే అవసరాన్ని బట్టి ఆర్థికంగా సహాయం చేసేవాళ్లం. దీనికి విరుద్ధంగా ప్రస్తుతం యూనివర్సిటీ పరిశోధన విషయంలో చోటు చేసుకుంటున్న ఆర్థిక లావాదేవీల గురించి మేమే కాదు, సార్ కూడా చాలా చాలా ఆవేదన చెందేవాడు.

ఇక మరొక ముఖ్యమైన అంశం 1981లో ప్రధానంగా యూనివర్సిటీ అధ్యాపకులతో 'స్త్రీ జనాభ్యుదయ అధ్యయన సంస్థ' ఏర్పడడం. ఏ బయటి నిధులు లేకుండా మేమే మా జీతాల నుండి డబ్బు ఖర్చుపెట్టి నడిపే సంస్థ. రాజకీయార్థిక దృక్పథంతో స్త్రీ సమస్యను, సమాజాన్ని అధ్యయనం చేయడం ఒకవైపు, ఎక్కడ స్త్రీకి అన్యాయం జరిగినా, అది యూనివర్సిటీ ఆచార్యుడైనా సరే మేమంతా వెళ్లడం, నిజనిర్ధారణ కమిటీలు, చైతన్య కార్యక్రమాలు - ఎన్నో ఎన్నో - వీటిలో మాకు పెద్ద దిక్కు శివరామకృష్ణ సర్, మురళీమనోహర్ సర్. నేను, పాపిరెడ్డి, బుర్ర రాములు, జనార్ధన్ రావు, సీతారామారావు, శోభ, గిరిజ, దేవవ్రత్, మనోహర్ ఇంకా ఇంకా చాలామందిమి - ఇక ఉన్నతమైన స్త్రీ-పురుష సంబంధాలను ఆవిష్కరించాలన్న తపనతో సీరియస్‌గా పనిచేశాం. ఏ సమస్య గురించైనా సంతులిత దృక్పథంతో విశ్లేషణ దిశగా మమ్మల్ని నడిపించాడు సర్. స్త్రీ

జనాభ్యుదయ సంస్థలో చురుకుగా పాల్గొన్న వారందరూ ప్రస్తుతం పదవీ విరమణ చేసినప్పటికీ సామాజిక చైతన్యంతో ప్రగతిశీల భావాలను వ్యాప్తి చేయడంలో, సమాజాన్ని ఉన్నతీకరించుకోవడంలో వివిధ రూపాలలో తమవంతు కృషి చేస్తూనే ఉన్నారు.

ఈ నేపథ్యం నుండే 1987 లోనే 'ఎకనామిక్స్ ఆఫ్ ఉమెన్ స్టడీస్' అనే పేపర్‌ను ఎం.ఎ (ఎకనామిక్స్) ఫైనల్ సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేక పేపర్‌గా పెట్టాలన్న తపనతో నేను సిలబస్ తయారుచేసినప్పుడు నన్ను ఎంతో అభినందించాడు, ఆ పేపర్‌ను ప్రవేశ పెట్టగలిగింది సర్ సహకారంతోనే. ఇది నిజానికి కాకతీయ యూనివర్సిటీలోనే కాదు, అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటి 'ఉమెన్ స్టడీస్' పేపర్ ఎం.ఎ స్థాయిలో ప్రవేశపెట్టిన ఘనత చారిత్రాత్మకమైందే.

'స్త్రీ సంఘటన' త్రైమాసిక పత్రిక సంపాదకవర్గంలో నేనూ ఉన్నాను. 2 సంవత్సరాల క్రితం దానికి సంబంధించి జరిగిన సమీక్షా సమావేశంలో, అందులోని అన్ని వ్యాసాలను చదివే సార్ మమ్మల్ని అభినందించారు. విశ్లేషణ ధోరణి సరియైనదని 'కితాబు' ఇచ్చారు. ప్రచారం కావడానికి, ఈ పత్రిక నలుగురికీ తెలియాలన్న దిశగా కృషి చేయాలన్న సూచన నిచ్చారు. ప్రతీ సందర్భంలోనూ సార్ నిష్పక్షపాత వైఖరి స్పష్టమవుతుంది.


సార్ అధ్యక్షతన జరిగిన వ్యవసాయిక సంబంధాల మీద పరిశోధన ప్రాజెక్టులో మేము భాగస్వాములం. ఆ సందర్భంగానే ప్రజల పోరాట పటిమకు దర్పణంగా నిలిచిన 'మల్లారెడ్డిపల్లి' వంటి గ్రామాలకు నేను, నా అధ్యాపక మిత్రులు - తుమ్మల పాపిరెడ్డి, బుర్ర రాము [illegible] మొదలైన వాళ్లం కలిసివెళ్లాం. ఉద్యమ స్ఫూర్తి ఆగిపోవడం [illegible] విషయాలను చర్చించుకున్నాం. ఇవన్నీ నిన్న, మొ[illegible] కళ్లముందు కదలాడుతున్నవి.

ప్రపంచంలో జరిగిన పరిణామాలన్నింటినీ - [illegible], గ్లాస్‌నాస్ట్, జర్మనీ యూనిఫికేషన్ - అన్నింటిమీద మేమంతా [illegible] నిత్యకృత్యమే. నా ఆలోచనలు పదునెక్కటంలో ఈ చర్చల [illegible] చేశాయన్నది వాస్తవం.

సార్ నిత్య విద్యార్థి. నిరంతర అధ్యయనం ఆయన లక్ష[illegible] విద్యార్థులతో, యువక అధ్యాపకులతో సన్నిహిత [illegible] కొనసాగడం అద్భుతమే. మోహన్‌రెడ్డి, దేవోజీ, రాజేశ్, [illegible] మొదలైన వాళ్లంతా ఎప్పుడూ సార్‌తో వుండేవాళ్లు. సార్‌కి [illegible] లేనేలేదు.

శివరామకృష్ణ ప్రజల మనిషి, పరిపూర్ణ మానవతావాది. [illegible] విలువల ప్రతిబింబం. దిగజారుతున్న విలువల మధ్య మానవ[illegible] నిలవటం ఆయన బలమైన వ్యక్తిత్వానికి చిహ్నం. మానవత్వం [illegible] కాకుండా, సార్వత్రికం కావటానికి ఎటువంటి సమాజ [illegible] అవసరమో, వాటిని నిర్మించే దిశగా మనందరి గమనం సార్‌కి [illegible] నిజమైన నివాళి

(రచయిత రిటైర్డ్ ప్రొఫెసర్, కాకతీయ విశ్వవిద్యాలయ[illegible]




❖ **దిగంబర కవులు** - మూడు కవితా సంకలనాల ఏకైక సంపుటి - సాహితీ మిత్రులు - 286 పేజీలు, 1/8 క్రౌన్, వెల రు. 200




❖ **ధిక్కారవాదం దిగంబర కవిత్వం** - డా. జూపల్లి ప్రేమ్‌చంద్ - సాహితీ మిత్రులు - 88 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 80



❖ **పుట్టుమచ్చ** - ఖాదర్ మొహియుద్దీన్ - సాహితీ మిత్రులు - 72 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 100
పై మూడు ప్రతులకు: సాహితీ మిత్రులు, 28-10-16, మసీదు వీధి, అరండాల్‌పేట, విజయవాడ-2; ఫోన్: 0866-2433359; అన్ని ప్రముఖ పుస్తక షాపులు



❖ **ఆనందార్ణవం** - కొండవీటి సత్యవతి - 60 పేజీలు, 1/8 క్రౌన్, వెల రు. 200, ప్రతులకు: భూమిక, ఎచ్ఐజి II, బ్లాక్ 8, ఫ్లాట్ I, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-44; ఫోన్: 9618771565



❖ **ఇంటిదీపం** - కవిత్వం - అన్నవరం దేవేందర్ - సాహితీ సోపతి - 124 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 125, ప్రతులకు: ఎదునూరి రాజేశ్వరి, ఫ్లాట్ నం.406, మారుతి హెవెన్స్, భగత్‌నగర్, కరీంనగర్ - 505 001; తెలంగాణ



❖ **శిలాలోలిత** - పరిణత కవయిత్రి - సౌభాగ్య - శిలాలోలిత ప్రచురణలు - 151 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 80, ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్; అన్ని ప్రముఖ పుస్తక షాపులు




❖ **నేటి ప్రపంచీకరణలో తెలంగాణ భాష-తెలుగు భాష-గిరిజన భాషలు** - ప్రామాణికత - అమలు - అస్తిత్వం - సంపాదకుడు: డా. కె. ముత్యం - తెలుగు విభాగం, శాతవాహన విశ్వవిద్యాలయం - 214 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 150, ప్రతులకు: తెలుగు విభాగం, శాతవాహన విశ్వవిద్యాలయం, మల్కాపూర్ రోడ్, కరీంనగర్-505 001



❖ **సాంస్కృతికోద్యమ సేనాని కా. ప్రభాకర్ జ్ఞాపకాలు** - ప్రజాకళా మండలి ప్రచురణలు - 272 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 25, ప్రతులకు: ఇ.నం. 298, టిఆర్‌టి కాలనీ, విద్యానగర్, హైదరాబాద్ - 500 044; అన్ని ప్రముఖ పుస్తక షాపులు



❖ **మలుపు తిప్పిన మహా ఉద్యమం** - చైనా సాంస్కృతిక విప్లవంపై సమకాలీన వ్యాఖ్య - విలియం హింటన్, అనువాదం: సిఎస్ఆర్ ప్రసాద్ - విరసం ప్రచురణ - 107 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 60, ప్రతులకు: పాణి, డోర్ నం.50-348-1, 19/బి2, సెకండ్ ఫ్లోర్, అరోరా నగర్, బి క్యాంప్ (పోస్ట్), కర్నూలు-2; అన్ని ప్రముఖ పుస్తక షాపులు



❖ **బోల్షివీకరించడంపై కొన్ని వ్యాసాలు** - శ్రామికవర్గ ప్రచురణలు - 40 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 20, ప్రతులకు: వరవరరావు, ఫ్లాట్ నం.419, హిమసాయి హైట్స్, ఆంధ్రాకేఫ్ రోడ్, జవహర్‌నగర్, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ దగ్గర, హైదరాబాద్ - 500 020; అన్ని ప్రముఖ పుస్తక షాపులు



❖ **సింగరేణి కార్మికోద్యమ చరిత్ర** - నెత్తుటి త్యాగాలు - కార్మిక ప్రచురణలు - 274 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 80, ప్రతులకు: చిక్కుడు ప్రభాకర్, హైకోర్టు న్యాయవాది, 1-8-7/13, కృపా విలాసం, కరోనా లేన్, చిక్కడపల్లి, హైదరాబాద్-500 020;
సహచర బుక్స్ స్టాల్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్



❖ **పడుగు పేకలు** - చేనేత కథలు - సంపాదకులు: మేడికుర్తి ఓబులేసు, వెల్దండి శ్రీధర్, సంగిశెట్టి శ్రీనివాస్ - ఫోరం ఫర్ కన్సర్న్‌డ్ బీసీస్ ప్రచురణ - 568 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 300, ప్రతులకు: సంగిశెట్టి శ్రీనివాస్, ఫ్లాట్ నం.212, నందనవనం అపార్ట్‌మెంట్స్, అత్తాపూర్, హైదరాబాద్ - 500048; ఫోన్: 9849220321; అన్ని ప్రముఖ పుస్తక షాపులు




❖ **సింగారవ్వ** - చంద్రశేఖర కంబార, అనువాదం: కె. సురేష్ - కావ్య పబ్లిషింగ్ హౌస్ - 176 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 110



❖ **హైదరాబాదు వారసత్వ సంపద** - పిల్లల నుంచి పిల్లలకు - మధు వాత్రి - అనువాదం: కె. సురేష్, మంచి పుస్తకం - 198 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 135
పై రెండు ప్రతులకు: మంచి పుస్తకం, 12-13-450, వీధి నం. 1, తార్నాక, సికింద్రాబాద్ - 500017; ఫోన్: 94907 46614; ఇమెయిల్: info@manchipustakam.in; www.manchipustakam.in



❖ **బుచ్చిబాబు సాహిత్య వ్యాసాలు** - మొదటి సంపుటం - తెలుగు రచయితలపై వ్యాసాలు - నవచేతన పబ్లిషింగ్ హౌస్ - 237 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 180



❖ **బుచ్చిబాబు సాహిత్య వ్యాసాలు** - రెండవ సంపుటం - ఆంగ్ల రచయితలపై వ్యాసాలు - నవచేతన పబ్లిషింగ్ హౌస్ - 245 పేజీలు, 1/8 డెమీ, వెల రు. 150
పై రెండు పుస్తకాల ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, గిరిప్రసాద్ భవన్, జి.ఎస్.ఐ పోస్టు, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-500 068, తెలంగాణ
ఫోన్ : 040-24224453/54

ఎంఆర్‌పిఎస్ ధర్మయుద్ధ సభ

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎస్‌సి వర్గీకరణ కోరుతూ సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో నవంబర్ 27న ధర్మయుద్ధ మహాసభ నిర్వహించింది. ఈ సభలో అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్ప అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు పాల్గొని ప్రసంగించారు. వర్గీకరణ జరగడం వల్ల మాదిగ ఉప కులాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ ప్రక్రియ న్యాయబద్ధంగా జరిగేందుకు ప్రయత్నిస్తామన్నారు. వర్గీకరణ ప్రక్రియ ఇప్పటికే ఆలస్యమైందన్నారు. పార్లమెంట్‌లో బిల్లుపెడితే మద్ధతునిస్తామన్నారు. ఈ సభకు వివిధరాష్ట్రాల నుండి పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అధ్యతన ఈ సభ జరిగింది.

వనరుల దోపిడీ కోసమే ఎన్‌కౌంటర్

ఎఒబిలో జరిగిన ఎన్‌కౌంటర్ పై ఘటనా స్థలానికి వెళ్లిన వివిధ యూనివర్సిటీల విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీలోని ఐఎస్ఎస్ఆర్ హాల్‌లో డిసెంబర్ 2, 3 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా పెట్టుబడిదారుల కోసం పనిచేస్తున్నాయన్నారు. బెజింగ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ ఖనిజ వనరులకోసమే జరిగిందన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో కనీసమైన రవాణా, విద్య, వైద్యం సౌకర్యాల పట్ల శ్రద్ధ చూపని ప్రభుత్వాలు ఆదివాసీలకు అండగా నిలుస్తున్న మావోయిస్టులను ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపుతున్నాయన్నారు. ఈ ఎన్‌కౌంటర్ పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

గిరిజనుల గుడిసెల తొలగింపు

జయశంకర్ జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెంలో అటవీశాఖ అధికారులు డిసెంబర్ 1న గిరిజనుల గుడిసెలను బలవంతంగా తొలగించారు. అడ్డుకున్న గిరిజనులపై దౌర్జన్యం ప్రదర్శించారు. గుడిసెవాసులు తెలిపిన వివరాల ప్రకారం బోర్లగూడెం శివారులో గాజరాంపల్లి గ్రామంలో గిరిజనులు 200 గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారు. డిసెంబర్ 1న సుమారు 300 మంది అటవీ శాఖ సిబ్బంది వచ్చి గుడిసెలను తొలగించారు. అడ్డుకున్న గుడిసెవాసుల్ని ఈడ్చివేసి నిత్యావసర సరుకులు, వంట సామాగ్రిని బయట పడవేయడంతో ఉద్రిక్తత ఏర్పడింది.

కాంట్రాక్ట్ అధ్యాపకుల ఐక్య కమిటీ సమ్మె

పాలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కాంట్రాక్ట్ అధ్యాపకుల ఐక్య కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 2 నుండి కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో పాల్గొంటున్నారు. తమ డిమాండ్లు 1. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీం కోర్టు తీర్పు అమలు. 2. పదవ పి.ఆర్.సి అమలు 3. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో చేర్చిన ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరణ చేయడం అనే డిమాండ్లతో సమ్మె కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే డిసెంబర్ 28 నుంచి నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తామన్నారు.

ఎన్‌కౌంటర్ హత్యలపై ఎపిసిఎల్‌సి సభ

బెజింగిలో అక్టోబర్ 24న జరిగిన ఎన్‌కౌంటర్ పై 'ఎన్‌కౌంటర్‌లన్నీ ప్రభుత్వ హత్యలేనంటూ' పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిసెంబర్ 2న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహించింది. సభలో వక్తలు ఒడిశా, చత్తీస్‌గడ్‌లలో ఉన్న ఖనిజ వనరులు సామ్రాజ్యవాద కంపెనీలు కొల్లగొట్టకుండ జాతీయబావంతోనే మావోయిస్టులు కాపాడుతున్నారని అన్నారు. దేశ సంపదను కాపాడడం కోసం ప్రాణాలర్పిస్తున్న మావోయిస్టులు దేశభక్తులు కాదా...అన్ని ప్రశ్నించారు. అమెరికా సామ్రాజ్యవాదం సద్దాంను ఉరితీసిన తరువాత కాశ్మీర్‌పై దృష్టి పెట్టిందన్నారు. ఈ సభకు ప్రొ. హరగోపాల్, ప్రొ. పి.ఎల్. విశ్వేశ్వర్‌రావు, జీవన్‌కుమార్, పద్మకుమారి, నలమాస కృష్ణ, ప్రజాస్వామిక వాదులు పాల్గొన్నారు. ఈ సభకు సిఎల్‌సి కార్యదర్శి నారాయణరావు అధ్యక్షత వహించారు.

నిరుద్యోగ గర్జన సభ

సూర్యపేటలోని స్థానిక పబ్లిక్ క్లబ్‌లో డివైఎఫ్ఐ నిరుద్యోగ గర్జన సభ డిసెంబర్ 17న నిర్వహించింది. ఈ సభకు వక్తగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొ. ఖాసీం తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అన్నారని సిఎం కెసిఆర్ ఆ మాటను విస్మరించారని విమర్శించారు. టిఎస్‌పిఎస్‌సి ప్రారంభించిన వన్‌టైం రిజిస్ట్రేషన్‌లో 10,04,427 మంది నిరుద్యోగులు నమోదు చేసుకున్నారని వివరించారు. ఇది రాష్ట్రంలోని నిరుద్యోగ తీవ్రతను తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలో లక్షల్లో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

నగదు కోసం బీడీ కార్మికుల ర్యాలీ

వేతనాలను బ్యాంకు ఖాతాలో వేయకుండా, నగదు రూపంలో చెల్లించాలని, కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జగిత్యాల జిల్లా కేంద్రాల్లో సిఐటియు ఆధ్వర్యంలో బీడీ కార్మికులు డిసెంబర్ 21న ఆందోళన చేపట్టారు. అందులో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్లను ముట్టడించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ జాయింట్ కలెక్టర్లకు వినతిపత్రం అందజేశారు.

దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసులో నిందితులకు ఉరి శిక్ష

దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో ఐదుగురు ఇండియన్ ముజాహిద్దీన్(ఐఎం) మిలిటెంట్లకు ఉరిశిక్షను విధిస్తూ ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు డిసెంబర్ 19న తీర్పు వెల్లడించింది. ఈ తీర్పు అత్యంత అరుదైనదిగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. చర్లపల్లి కేంద్ర కారాగారంలోని కోర్టు హాల్‌లో ఎన్ఐఎ కోర్టు న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ వద్ద జరిగిన జంట బాంబు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్న రియాజ్ భత్కల్ (ఎ1), అసదుల్లా అక్తర్(ఎ2), జియాఉర్ రహమాన్ (ఎ3), మహ్మద్ తహసిన్ అక్తర్ (ఎ4), మహ్మద్ యాసిన్ భత్కల్ (ఎ5), ఎజాజ్ షేక్(ఎ6)లపై అభియోగాలు రుజువైనట్లు న్యాయమూర్తి తెలిపారు.

టఫ్ కార్యాలయం సీజ్‌ను వ్యతిరేకిస్తూ సభ

అరుణోదయ, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టఫ్) కార్యాలయాన్ని పోలీసులు సీజ్ చేయడానికి వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 19న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బహిరంగ సభను నిర్వహించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన టఫ్ సహాయ కార్యదర్శి భీంభరత్‌ని విడుదల చేయాలని, టఫ్ కార్యాలయానికి వేసిన తాళం తీయించాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ ఉండాలన్నారు.

డిటిఎఫ్ రాష్ట్ర వైజ్ఞానిక మహా సభలు

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) నాల్గవ రాష్ట్ర వైజ్ఞానిక మహాసభలు డిసెంబర్ 10,11,12 తేదీల్లో నల్గొండలోని దేవరకొండ రోడ్‌లో శివాంజనేయ పంక్షన్ హాల్‌లో జరిగాయి. 'కామన్ స్కూల్ విద్యావిధానం - వ్యాపారీకరణ కాదు - కాషాయీకరణ కాదు' అనే నినాదం కేంద్రంగా ఈ మహాసభలు జరిగాయి. మూడు రోజుల సభల్లో విద్యారంగానికి, వివిధ సామాజిక రంగాలకు సంబంధించిన 11 అంశాలపై వక్తలు ప్రసంగించారు. నల్గొండ పట్టణంలో ఊరేగింపు నిర్వహించి బహిరంగ సభ జరిపారు

పెద్దనోట్ల రద్దు సరైనది కాదు అమర్త్యసేన్

పెద్దనోట్ల రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయాన్ని నోబెల్ అవార్డు గ్రహీత అమర్త్యసేన్ తీవ్రంగా విమర్శించారు. భారత్‌లో నివసించే ప్రతి ఒక్కరి దగ్గర నల్లధనం ఉందని మోదీ ప్రభుత్వం అనుమానిస్తోందని మండిపడ్డారు. దీనివల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ నిర్ణయం నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చేందుకు ఏ మాత్రం సహాయపడదని నవంబర్ 26న ఓ ఆంగ్ల వార్తాఛానెల్‌లో నోట్ల రద్దుపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

పంజాబ్‌లో జైలుపై దాడి

పంజాబ్‌లోని పటియాలా సమీపంలోని నభా కారాగారంపై నవంబర్ 27న కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడిచేసి ఖలిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ చీఫ్ హర్మిందర్ సింగ్ అలియాస్ మింటూతో పాటు మరో ఐదుగురిని తమ వెంట తీసుకెళ్లారు. దీంతో పంజాబ్‌తో పాటు ఉత్తరాది రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించారు. పది కేసుల్లో నిందుతుడైన మింటూను 2014లో పోలీసులు అరెస్టు చేశారు. ఘటనకు సూత్రధారి అయిన పర్మిందర్ సింగ్‌ను యుపి పోలీసులు అరెస్టు చేశారు. తప్పించుకున్న వారిలో ఖలిస్తాన్ చీఫ్ హర్మిందర్‌తో పాటు గ్యాంగ్‌స్టర్‌లు విక్కీ గౌండర్, అమన్‌దీప్ దోహ తియాన్, గుర్‌ప్రీత్ సెకోన్, నీతా డియోల్, కశీరా సింగ్‌లు ఉన్నారు.

తమిళనాడు సిఎం జయలలిత మృతి

తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత(68) డిసెంబర్ 6న చెన్నైలోని అపోలో ఆస్పత్రితో మృతిచెందారు. జయలలిత అప్పటి మైసూరు రాష్ట్రంలోని మాండ్య జిల్లా మెల్కొటేలో 1948, ఫిబ్రవరి 24న జన్మించారు. చెన్నైలోని చర్చ్‌పార్క్ కాన్వెంట్‌లో పదవ తరగతి వరకు చదువుకున్నారు. సినిమాల ద్వారా కలిగిన సాన్నిహిత్యంతో జయలలితను ఎంజిఆర్ 1983లో తమిళనాడు రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. 1984లో ఆమెను రాజ్యసభకు పంపారు. 1989లో తొలిసారి ఎంఎల్ఏగా గెలిచి 29 మంది ఎంఎల్ఎలతో ప్రతిపక్ష నాయకురాలయింది. 1991లో అన్నాడిఎంకె అధికారంలోకి వచ్చి జయలలిత ముఖ్యమంత్రి అయ్యారు. జయలలిత తమిళనాడుకు ఆరు సార్లు ముఖ్యమంత్రిగా చేశారు.

చెన్నైలో తుఫాన్ తాకిడికి 10 మంది మృతి

బంగాళఖాతంలో ఏర్పడిన తుఫాను డిసెంబర్ 12 మధ్యాహ్నం చెన్నై రేవు వద్ద తీరాన్ని తాకింది. సుమారు మూడు గంటల పాటు జోరు వర్షం, 120-150 కిలోమీటర్ల వేగంతో హోరుగాలులు బీభత్సం సృష్టించాయి. దీంతో తొమ్మిది వేల భారీ వృక్షాలు కూకటి వేళ్లతో సహా నేలకొరిగాయి. కార్లు కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంబాలు వంగిపోయాయి. వందలాది ఇళ్లు పేకమేడల్లా కూలిపోయాయి. దీంతో నిలువ నీడలేని నిర్వాసితులకు ప్రభుత్వం 97 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, పది వేల మందికి ఆశ్రయం కల్పించింది.

బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కుర్సం సాయన్న (65) అలియాస్ జగత్, మరో గుర్తుతెలియని మావోయిస్టు మృతిచెందారు. జయశంకర్ జిల్లా వాజేడు మండలం కొంగాలకు చెందిన సాయన్న 1989లో తన భార్య చిన్నక్కతో కలిసి పీపుల్స్‌వార్‌లో చేరాడు. సాయన్న ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు.

జమ్మూ కశ్మీర్‌లో మిలిటెంట్ల కాల్పుల్లో జవాన్ల మృతి

జమ్మూకశ్మీర్ పుల్వామా జిల్లాలోని శ్రీనగర్ జమ్మూ జాతీయ రహదారి వద్ద ఆర్మీ కాన్వాయ్‌పై మిలిటెంట్లు డిసెంబర్ 17 దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు మృతిచెందినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ప్యాంపోర్‌లోని కద్లాబల్ ప్రాంతంలో సైనికులతో వెళుతున్న వాహనాలపై మోటర్ సైకిల్లపై వచ్చిన మిలిటెంట్లు కాల్పులు జరిపారని తెలిపారు. ఘటనా స్థలం నుంచి ఎకె 47, 20 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గుజరాత్‌లో 5 వేల మందికి ఐటి నోటీసులు

పెద్దనోట్ల రద్దు నేపథ్యంలో తమవద్ద ఉన్న పాతనోట్లను బ్యాంకుల్లో జమచేశారు. గుజరాత్‌లో చాలా మంది పెద్ద మొత్తంలో జమచేశారు. దీంతో అనుమానస్పద లావాదేవీలు జరిగిన బ్యాంకు ఖాతాలపై రూపాయలు ఒక కోటి, అంతకంటె ఎక్కువ మొత్తం డిపాజిట్ చేసిన 5 వేల మందికి నోటీసులు ఇచ్చినట్లు ఐటి అధికారి తెలిపారు. అహ్మదాబాద్‌లో 500 మందికి, రాజ్‌కోట్‌లో మూడు వేల మందికి నోటీసులు ఇచ్చినట్లు గుజరాత్ కాంగ్రెస్ సిఎ సెల్ ప్రెసిడెంట్ కైలాష్ గద్వీ తెలిపారు.

నోట్ల రద్దును వ్యతిరేకిస్తూ రైల్‌రోకో

500, 1,000 రూపాయల నోట్ల రద్దును నిరసిస్తూ డిసెంబర్ 20న బిహార్‌లోని జన్ అధికార్ పార్టీ అధినేత, ఎంపి పప్పూ యాదవ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగారు. పట్నాలోని ఒక రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలపై కూర్చుని ఢిల్లీ వస్తున్న శ్రమజీవి ఎక్స్‌ప్రెస్‌ను అడ్డుకున్నారు.

కాంట్రాక్టర్ శేఖర్‌రెడ్డి, హవాలా లోధా అరెస్ట్

టిటిడి మాజీ సభ్యుడు, చెన్నై కాంట్రాక్టర్ జె. శేఖర్‌రెడ్డిని, ఆయన స్నేహితుడు శ్రీనివాస్‌రెడ్డిని సిబిఐ డిసెంబర్ 21న అరెస్ట్ చేసి మద్రాస్ హైకోర్టు ప్రాంగణంలో ఉన్న సిబిఐ కోర్టులో హాజరు పరిచింది. డిసెంబర్ 9, 10 తేదీల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు జరిపిన సోదాల్లో శేఖర్‌రెడ్డి బృందం నుంచి 180 కోట్ల నగదు, 178 కిలోల బంగారం పట్టుబడింది. ఇంకా వందల కోట్ల విలువ చేసే ఆస్తుల డాక్యుమెంట్లు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 33 కోట్లకు పైగా రెండు వేల కొత్త నోట్లు ఉన్నాయి. శేఖర్‌రెడ్డికి, ఢిల్లీలో సుప్రీంకోర్టు లాయర్ రోహిత్ టాండన్‌కు కోట్లకు కోట్లు కొత్త నోట్లు హవాలా వ్యాపారి లోధా సమకూర్చిపెట్టినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. ఆయనపై ద్రవ్య అక్రమ చలామణీ నియంత్రణ చట్టం కింద కేసు పెట్టింది. లోధాను ముంబై విమానాశ్రయంలో ఇడి అధికారులు అదుపులోకి తీసుకుని ఢిల్లీకి తరలించి అరెస్ట్ చేసినట్లు డిసెంబర్ 22న ప్రకటించారు.

బ్యాంకు అధికారులు ఆందోళన బాట

దేశవ్యాప్తంగా బ్యాంకు అధికారులు ఆందోళన బాట పట్టారు. అన్ని ప్రధాన నగరాల్లోనూ ఉన్న ఆర్‌బిఐ కార్యాలయాల ముందు డిసెంబర్ 21న నిరసనకు దిగారు. బ్యాంకుల్లో నోట్ల కొరత, పాత పెద్ద నోట్ల డిపాజిట్లపై ఆర్‌బిఐ ఆంక్షలతో వినియోగదారుల నుంచి తమకు పెద్ద ఎత్తున సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొంటూ అఖిల భారత బ్యాంకు అధికారుల సంఘం (ఏఐబిఓసి) ఆధ్వర్యంలో అధికారులు ఆందోళనకు దిగారు. ముంబైలోని మింట్ రోడ్‌లో ఉన్న ఆర్‌బిఐ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న ఏఐబిఓసి నాయకులు అన్ని బ్యాంకులకు మరింత నగదు పంపాలని, పాత నోట్ల డిపాజిట్‌పై విధించిన ఆంక్షలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీ

ఆస్ట్రియాలో అధ్యక్ష ఎన్నికలు

ఆస్ట్రియాలో డిసెంబర్ 4న అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి అలెగ్జాండర్ వాన్‌డెర్ బెల్లెన్ విజయం సాధించారు. ఆయనకు 53.5 శాతం ఓట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థి ఆస్ట్రియన్ రైట్‌వింగ్ ఫ్రీడమ్ పార్టీ (ఎఫ్‌పిఒ) నేత హోఫర్‌కు 46.4 శాతం ఓట్లు వచ్చాయి. ప్రస్తుత అధ్యక్షుడు హెయిన్జ్ ఫిషర్ రెండు పర్యాయాలు అధ్యక్ష పదవి ఉన్నారు. మరోమారు కొనసాగేందుకు ఆయన అనర్హులు. అధ్యక్ష పదవికి తొలి విడత ఎన్నికలు 2016 ఏప్రిల్ 24న నిర్వహించారు. మలి విడత మే 22న నిర్వహించారు. మేలో జరిగిన ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణ వచ్చిన నేపథ్యంలో ఓట్ల లెక్కింపు నిలిపివేశారు.

ఇటలీలో రాజకీయ సంక్షోభం

ఇటలీలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. 1948లో రూపొందించిన ఇటలీ రాజ్యాంగానికి చట్ట సంస్కరణలు చేయాలా? వద్దా? అన్న అంశంపై డిసెంబర్ 5న ప్రజాభిప్రాయ సేకరణ (రెఫరెండం) నిర్వహించారు. దాదాపు ఐదు కోట్ల మంది ఈ ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ ఓటింగ్‌లో సవరణలకు వ్యతిరేకంగా 60 శాతం మంది ప్రజలు ఓటు వేశారు. 40 శాతం మంది సవరణలకు ఆమోదం తెలిపారు. దీంతో ప్రజాభిప్రాయ సేకరణలో అధికార పార్టీ ఓడిపోయిన కారణంగా ప్రధాని మాటియో రెంజీ రాజీనామా చేశారు.

ఫ్రాన్స్ ప్రధానిగా బెర్నార్డ్

ఫ్రాన్స్ ప్రధానమంత్రిగా బెర్నార్డ్ కజెనూవ్ నియమించబడ్డారు. ఈ మేరకు డిసెంబర్ 6న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోలాండే ప్రకటన చేశారు. బెర్నార్డ్ ప్రస్తుతం ఫ్రాన్స్ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్నారు. ఫ్రాన్స్ ప్రధాని మాన్యుల్ వాల్స్ తన పదవికి రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో బెర్నార్డ్‌ను నియమించారు.

ఇండోనేషియాలో భూకంపం

ఇండోనేషియాలో డిసెంబర్ 7న భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.5గా నమోదైంది. ఈ భూకంపంలో 104 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. భారీ ఆస్తినష్టం సంభవించింది. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. దాదాపు ఎనభై వేల మంది నిరాశ్రయులయ్యారు. వారికి తాత్కాలిక టెంట్‌లలో ఆవాసం కల్పించారు. సుమత్రా దీవుల సమీపంలోని సిగిల్ పట్టణానికి 18 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం కేంద్రీకృతమైంది.

పాకిస్తాన్‌లో విమాన ప్రమాదం

పాకిస్తాన్‌లో డిసెంబర్ 7న విమాన ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 48 మంది మరణించారు. పాకిస్తాన్ అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్‌కి చెందిన పికె-661 విమానం 48 మందితో చిత్రాల్ నుంచి ఇస్లామాబాద్‌కు బయలుదేరింది. విమానం ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లోని హవేలియన్ పట్టణ సమీపంలోని పర్వత ప్రాంతంలో కూలిపోయింది. విమాన ఇంజిన్‌లో సాంకేతిక సమస్యతో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు.

దక్షిణ కొరియా అధ్యక్షురాలి తొలగింపు

దక్షిణ కొరియా తొలి మహిళా అధ్యక్షురాలు పార్క్ హై గెయిన్‌పై పెట్టిన అభిశంసన తీర్మానం కొరియా పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. డిసెంబర్ 9న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆమెకు వ్యతిరేకంగా పెట్టిన తీర్మానంపై 300 సభ్యులలో 234 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు. పార్క్ స్వంత పార్టీ సేన్యూరీకి చెందిన 56 మంది సభ్యులు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. పార్క్‌పై అవినీతి ఆరోపణలు, అధికార దుర్వినియోగానికి పాల్పడడం వంటి అభియోగాలు ఉన్నాయి. దీనిపై ప్రజలు పెద్దఎత్తున వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ప్రతిపక్ష పార్టీలు చేపట్టిన ఆందోళనకు ప్రజల మద్దతు లభించింది. దక్షిణ కొరియా రాజ్యాంగ కోర్టులో తొమ్మిది మందితో కూడిన ధర్మాసనం పార్లమెంట్ తీర్మానాన్ని విచారిస్తుంది. ఆరుగురు న్యాయమూర్తులు తీర్మానానికి ఆమోదం తెలిపితే పార్క్ హై పదవి పోతుంది.

నైజీరియాలో ప్రమాదం

నైజీరియాలోని ఓ చర్చిలో డిసెంబర్ 11న జరిగిన ప్రమాదంలో 60 మంది మరణించారు. ఉయోలోని రీగనర్స్ బైబిల్ చర్చిలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున క్రైస్తవ మతస్తులు హాజరై ప్రార్థనలు చేస్తున్న సమయంలో హఠాత్తుగా చర్చి పైకప్పు కూలడంతో ఈ ప్రమాదం జరిగింది.

ఇయు, క్యూబా మధ్య చారిత్రక ఒప్పందం

క్యూబాలో సామ్యవాద ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి ఇయు సభ్య దేశాలు సహకరించేందుకు ఇయుకు, క్యూబాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ మేరకు డిసెంబర్ 12న 28 సభ్య దేశాలతో కూడిన యూరోపియన్ కూటమి కౌన్సిల్ ప్రకటించింది. క్యూబాలో రాజకీయ సమస్యల పరిష్కారానికి ఇయు సహకారం లభించనుందని క్యూబా విదేశాంగ మంత్రి పరిల్లా తెలిపారు. అయితే ఈ ఒప్పందాన్ని ఇయు పార్లమెంట్‌తో పాటు, క్యూబా నేషనల్ అసెంబ్లీ కూడా ధ్రువీకరించాల్సి ఉంది. లాటిన్ అమెరికా దేశమైన క్యూబా, ఇయుల మధ్య కొన్ని దశాబ్దాల తరువాత ఒప్పందం కుదిరింది.

అలెప్పో సిరియా సైన్యం స్వాధీనం

గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ఐఎస్ఐఎస్ దళాల ఆధీనంలో ఉన్న సిరియాలోని రెండో అతి పెద్ద నగరం అలెప్పోను సిరియా సైన్యం తిరిగి స్వాధీనం చేసుకుంది. డిసెంబర్ 13న ఒక ప్రకటనలో ప్రభుత్వ సైనిక అధికారులు తెలిపారు. దీంతో అక్కడి ప్రజలు వీధుల్లోకి వచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఐఎస్ దళాల నుంచి పదమూడు వేల మందికిపైగా బందీలను విడిపించారు. 700 మందికి పైగా ఐఎస్ తిరుగుబాటు దారులు సైన్యానికి లొంగిపోయారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఐఎస్ దళాలకు ప్రభుత్వ సైన్యానికి మధ్య జరిగిన పోరులో లక్షలాది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

యెమెన్‌లో ఆత్మాహుతి దాడులు

యెమెన్‌లోని అడెన్ ఓడరేవు నగరంలో డిసెంబర్ 10న సైనిక స్థావరం వద్ద సైనికులు జీతాలు తీసుకుంటున్న సమయంలో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో నలభై ఎనిమిది మంది సైనికులు మరణించారు. ముప్పై మందికి పైగా గాయపడ్డారు. మరోమారు డిసెంబర్ 18న జరిగిన ఆత్మాహుతి దాడిలో దాదాపు యాభై మంది సైనికులు మరణించారు. అనేకపై మందికి పైగా గాయపడ్డారు.

2016లో 75 మంది జర్నలిస్టుల హత్యలు

2016 సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా 75 మంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. అంతకు ముందు 2015లో 110 మంది హత్య చేయబడ్డరు. ముఖ్యంగా సిరియాలో 11, మెక్సికోలో 9, ఇరాక్‌లో 7, యెమెన్‌లో 5, అఫ్ఘనిస్తాన్, బ్రెజిల్, లిబియా, గ్వాటెమాలలో ముగ్గురు చొప్పున భారత్, పాకిస్తాన్‌లో ఇద్దరు చొప్పున హత్య చేయబడ్డారు. వందలాది మంది అదృశ్యం కావడం, లేదా బందీలుగా ఉన్నారు.

టర్కీలో రష్యా రాయబారి హత్య

డిసెంబర్ 19న టర్కీ రాజధాని అంకారాలో రష్యా రాయబారి ఆంద్రే కార్లోవ్‌ను హత్య చేశారు. ఓ ఫొటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొని మీడియాతో మాట్లాడుతుండగా ఆయన బాడీగార్డ్‌గా వెనకాల నిలబడి ఉన్న టర్కీ పోలీసు కార్లోవ్‌ను అతి సమీపం నుంచి కాల్చడంతో ఆయన అక్కడికక్కడే చనిపోయారు. కాల్పులు జరిపిన తరువాత ఆ పోలీసు అధికారి 'అలెప్పో.. రివెంజ్' అంటూ నినాదాలు చేశాడు. అనంతరం ఆ వ్యక్తి పోలీసు కాల్పుల్లో మరణించాడు.

రష్యా విమాన ప్రమాదం

రష్యా రక్షణ శాఖకు చెందిన సైనిక విమానం డిసెంబర్ 25న నల్ల సముద్రంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న మొత్తం 92 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. విమానంలో అలెక్జాండ్రోవ్ మిలిటరీ బ్యాండ్ బృందం, తొమ్మిది మంది రిపోర్టర్లు, సైనికాధికారులు ఉన్నారు.

అసహజ మరణాల సూచి

సంకలనం: ఎస్. వెంకటేష్

మరణం ఎప్పుడయినా విషాద సూచకమే. మృతుల బంధువులకూ, మిత్రులకూ విచారకరమే కాని అందులోనూ మరణించిన మనిషి నిండు జీవితం గడిపి వయోభారంతోనే మరణిస్తే దాన్ని సహజ మరణంగా అంగీకరించి ఊరట పడవచ్చు. సగటు ఆయు ప్రమాణంలో సగం కూడా అనుభవించక ముందే మరణిస్తున్నారు. ఈ అసహజ మరణాలకు లెక్కలేనన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణాలున్నాయి. మన పక్కనే మనతోనే ఉండే మనుషులు అర్ధాంతరంగా అసహజంగా అకాలంగా అదృశ్యమైపోతున్నారు. ఇటువంటి అసహజ మరణాలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇవి సామాజిక సంక్షోభానికి, సమాజం దిగజారుడుకు ఒక చిహ్నం. మన రాష్ట్రంలో సాలీనా ఈ రకంగా చనిపోతున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని అంచనా. నిజానికి అసహజ మరణాలన్నీ అసహజ మరణాలుగా నమోదు కావడం లేదు గనుక ఈ సంఖ్య వాస్తవంలో ఒక భాగం మాత్రమే కావచ్చు. పత్రికలలో అచ్చయిన ఇటువంటి ఘటనలన్నిటినీ ఒక్కచోట నమోదు చేయాలని భావిస్తున్నాం. ఈ శీర్షిక ప్రతి నెల ఉంటుంది. అయితే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న సంఘటనలన్నీ ఇక్కడ రిపోర్ట్ కాకపోవచ్చు. కొన్నయినా మనల్ని ఆలోచింపజేస్తే, మనం మనచుట్టూ ఉన్న మనుషుల కోసం ఇంకాస్త బాధ్యతగానూ, జాగ్రత్తగానూ వ్యవహరిస్తూ మొత్తంగా పరిష్కారాలవైపు వెళ్లడానికి ఏమయినా తోడ్పడితే ఈ శీర్షిక విజయవంతమైనట్లే.

(నవంబర్ 1 నుండి నవంబర్ 30, 2016 వరకు తెలంగాణలోని 10 జిల్లాలు (935), ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో (832) అసహజ మరణాల పాలైన వారి సంఖ్య 1767)

జిల్లా	ఆకలి	ఆత్మహత్యలు				చికిత్స అందక, అనారోగ్యం			గుర్తు తెలియని		హత్యలు		ప్రమాదాలు				పోలీసు కాల్పుల్లో		పోలీసులు, సైన్యం	మిస్సింగ్/ లాకప్ మరణాలు	ప్రకృతి వైపరీత్యాలు
		వ్యవసాయ రంగం	చేనేత రంగం	ఇతరాలు									పనిచేసే స్థలంలో	కరెంట్	రహదారి	ఇతరాలు	ఉద్యమ కారులు	ఇతరులు			
				స్త్రీ	పు.	స్త్రీ	పు.	పి.	స్త్రీ	పు.	స్త్రీ	పు.									
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)	(15)	(16)	(17)	(18)	(19)	(20)	(21)	(22)
ఆదిలాబాద్	-	2	-	23	27	8	10	5	3	2	3	2	1	4	26	28	-	-	-	2	-
హైదరాబాద్	-	-	-	8	9	2	3	2	-	1	2	5	4	2	17	12	-	-	-	-	-
కరీంనగర్	-	3	1	7	6	2	2	1	-	-	1	2	-	2	26	9	-	-	-	-	-
ఖమ్మం	-	-	-	11	9	4	5	3	-	-	-	2	-	3	35	11	-	-	-	-	-
మహబూబ్‌నగర్	-	4	-	7	4	3	1	1	1	3	1	2	19	13	35	2	-	-	-	-	-
మెదక్	2	4	9	12	7	12	22	1	12	14	19	22	19	22	42	21	-	-	-	2	1
నల్గొండ	-	6	-	3	5	3	4	1	-	2	2	4	1	4	22	13	-	-	-	-	-
నిజామాబాద్	-	2	-	8	9	1	3	3	-	1	4	2	-	4	11	15	-	-	-	-	-
వరంగల్	-	6	-	2	7	1	3	1	-	1	-	3	2	5	17	12	-	-	-	-	-
వికారాబాద్	-	2	-	4	9	2	2	1	-	-	4	2	1	2	9	7	-	-	-	-	-
తెలంగాణ	**2**	**29**	**10**	**85**	**92**	**38**	**55**	**19**	**16**	**24**	**36**	**46**	**47**	**61**	**240**	**130**	**-**	**-**	**-**	**4**	**1**
అనంతపురం	-	5	4	16	20	3	3	3	2	6	1	-	8	2	40	-	-	-	-	-	-
చిత్తూరు	-	1	-	3	4	5	8	-	-	-	2	3	4	1	15	-	-	-	-	-	-
కడప	-	-	-	10	7	1	-	1	2	2	1	2	1	6	20	9	-	-	-	-	-
గుంటూరు	-	1	-	2	7	-	3	1	1	2	1	2	1	3	18	15	-	-	-	-	-
కృష్ణా	-	-	-	3	3	-	4	1	-	1	-	5	-	2	19	12	-	-	-	-	-
కర్నూలు	-	2	-	4	4	5	4	7	3	2	2	1	8	4	25	19	-	-	-	-	-
తూర్పు గోదావరి	-	-	-	4	12	3	5	2	5	3	4	1	2	2	26	20	-	-	-	-	-
ప్రకాశం	-	-	-	6	7	-	5	1	2	2	-	1	2	3	24	15	-	-	-	-	-
శ్రీకాకుళం	-	-	-	-	4	7	4	14	2	-	2	-	2	7	4	22	3	-	-	-	1
పశ్చిమ గోదావరి	-	-	-	5	3	3	7	-	-	1	1	3	-	5	17	12	-	-	-	-	-
నెల్లూరు	-	-	-	3	7	1	2	1	1	1	2	-	2	5	15	9	-	-	-	-	-
విజయనగరం	-	-	-	2	3	1	5	-	-	1	-	-	-	1	14	6	-	-	-	-	-
విశాఖపట్నం	-	-	-	3	10	-	1	-	-	-	1	2	3	-	14	11	-	-	-	1	-
ఆంధ్రప్రదేశ్	**-**	**9**	**4**	**61**	**91**	**29**	**51**	**31**	**18**	**21**	**17**	**20**	**33**	**41**	**251**	**150**	**3**	**-**	**-**	**1**	**1**

VEEKSHANAM Telugu Monthly Journal of Poli... Society - 186 - January 2017 • ISSN 2231-6892
• RNI Regn.No.APTEL/2003/11482 • Published on 27/12/2016 • Postal Regn. No. L II/RNP/HD/1100/2014-16
Date of Posting : 29th, 30th

Edited, printed, published and owned by N. Venugopal Rao, Printed at Charitha Impressions, Azamabad, Hyderabad - 500 020 and Published at 3-6-394, Mythri Residency, Street No. 3, Himayatnagar, Hyderabad 500 029. Editor : N. Venugopal Rao



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA105M171
పుస్తకం పేరు	వీక్షణం
తారీఖు	07 February 2025
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	101
పెద్ద సైజు పేజీలు	Nil
ఖాళీ పేజీలు	Nil
లేని పేజీలు	Nil
తయారు చేసినది	Hema
పేజీలు విడదీసినది	Vedavalli
స్కాన్ చేసినది	akshaya
పరీక్ష చేసినది	THASIN
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	